ప్రబంధరత్నావళి

చెన్నపురి, 1918

Record no. 105

Prabandharatnāvaḷi

Cennapuri, 1918

Record no. 105

Bibliographic Record Target

ప్రబంధరత్నావళి / వేటూరి ప్రభాకరశాస్త్రిచే సంపాదింపఁబడినది. - చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1918.

28, 190, vi p.

Record no. 105

Prabandharatnāvaḷi / Vēṭūri Prabhākaraśāstricē sampādimpam̐baḍinadi. - Cennapuri : Vāviḷḷa Rāmasvāmiśāstrulu amḍ Sans, 1918.

28, 190, vi p.

Record no. 105

శ్రీరస్తు.

ప్రబంధరత్నావళి

వేటూరి - ప్రభాకరశాస్త్రిగారిచే

సంపాదింపఁబడినది.

తిరువల్లిక్కేణి

కాజా - వెంకటశేషయ్యగారిచే

ప్రచురింపఁబడినది.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

చెన్నపురి.

సదానందనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1918.

శ్రీ గురుభ్యోనమః.

పీఠిక.

ప్రాచీనకావ్యాలంకారము లిప్పుడు కొన్ని బయల్పడుచుండుట మనయాంధ్రభాషావధూటియదృష్టవిశేష మనవచ్చును. చెల్లాచెదరు లై లోకమునం జేకుఱుచున్నయట్టి సుకవితాలంకారములు కాలక్రమమున వంకలుదీరి భాషాసౌభాగ్యమును బరిపుష్టపఱుపఁగలవు. క్రొంగ్రొత్తకవనములఁ గూర్చుటతోఁ బ్రాఁబడినకవనముల బయల్పఱుచుటయు భాషాసౌందర్యమునకుఁ బోషకమేగదా! గ్రంథరూపమును గైకొనకయ, లోకమునఁ జేకుఱుచున్న యాంధ్రకవితావాఙ్మయ మపారముగా నున్నది. అందుఁ గొంత భాషాయోషకుఁ బ్రాణప్రాయ మనఁదగినదికూడను; నా కిట్టివాఙ్మయమును సేకరించుటయందుఁ గోరిక కొండంత. ప్రాచీనకవీశ్వరరచితము లగుచాటుధారలను బెక్కింటి సమకూర్చి చాటుపద్యమణిమంజరి యనుపేర నింతకుముందు సంతరించితిని. మఱియు, నవకము, చవి, చక్కన కలిగి యాంధ్రతావాసనలఁ బరిమళించుమధురకవితలఁ బెక్కింటి సేకరించి వేఱొకగ్రంథమును వెల్వరింప నున్నాఁడను. ప్రాచీనకవీశ్వరకృతము లై యీనాఁడు దొరకకున్నప్రబంధములనుండి ప్రాచీనులే సేకరించియుంచిన పద్యసముదాయమును ‘‘ప్రబంధరత్నావళి’’ యనుపేర నిప్పుడు ప్రచురించితిని.

ఇందలిపద్యములను సంకలనము సేసినవా రిర్వురు. ఒకఁడు పెద్దపాటి జగన్నాథకవి; నారాయణస్తుతి, శంకరస్తుతి, త్రిపురవిజయము, అర్ధనారీశ్వరము నని మొదలువెట్టి యిట్టితెఱఁగునఁ బెక్కువర్ణనాంశముల నేర్పఱుచుకొని యైదాశ్వాసములుగాఁ ‘‘ప్రబంధరత్నాకర’’ మనుపేర నీతఁడు గ్రంథము సంధానించెను. పై గ్రంథమున మొదటిమూఁడాశ్వాసములుమాత్రమే తంజా

పురవు సరస్వతీపుస్తకభాండాగారమం దున్నది. కడమ గ్రంథ మెక్కడను గానరాలేదు. వేఱొక్కనిపేరు తెలియరాదు. అతనిసంధాన మాంధ్రసాహిత్యపరిషద్భాండాగారమునం దున్నది. ఆసంధానమునకుఁ బేరు లేదు. మొదలు లేదు. తుద లేదు. పరిషత్తువా "రుదాహరణపద్యము"లని పేర్కొన్నారు.* ఈ యిర్వురకూర్పులందలి పద్యములను గ్రుచ్చియెత్తి నే నీప్రబంధరత్నావళిని గ్రొత్త వెలయించితిని. పైయిరువుర సంధానములందుండినను నిప్పటికి ముద్రితము లై సుప్రసిద్ధము లై దొరకుచున్ననన్నయాదుల భారతాదులలోనిపద్యముల నిందుఁ జేకొనలేదు. కవులనుగావ్యములందలి పద్యములను గూడ నకారాద్యక్షరక్రమమునకుఁ దార్చితిని. భాషాకవిచరిత్రాద్యపేక్షకుల కీచేఁత మిక్కిలిసాహాయ్యక మగునని చక్కఁ జర్చించియే సల్పితిని. ఇర్వురసంధానములు వేర్వేఱుతెఱఁగులవి. ఆరెంటిని జేర్చుటలో విషయానుక్రమణికిఁ జిక్కు కలదు. పూర్వోత్తరసందర్భరాహిత్య మిప్పుడే కాక యప్పుడు నున్నది. ఆకూర్పులుకూడఁ గథాఘటితములు కావు. కావున నీమార్పుచేఁత కొంత చిక్కును దీర్చుటయే.

ప్రయోగరత్నాకరము† రంగరాట్ఛందము మొదలగుకొన్నిలక్షణగ్రంథములందుఁ బ్రాచీనకవికృతములుగాఁ గొన్ని ప్రబంధములపేళ్లతోఁ బద్యము లుదాహరింపఁబడియున్నవి. ఆ పద్యములనుగూడ నీ కూర్పునందుఁ జేర్పఁ జూచితిని గాని యాలోచింపఁగా నం దసత్యతాసంశయము సంఘటిల్లెను. గణపవరపు వేంకటకవిప్రభృతులు కొందఱు, తమకుసమ్మతము లగుకొన్ని ప్రయోగములను నిల్వరించుకొనుటకయి తమలక్షణగ్రంథములందు లక్షణకల్పనముచేసి లక్ష్యముగాఁ బ్రాచీనకవీశ్వరకృతు లైన ట్లేవో గ్రంథనామములును, పద్యములును సృష్టించియుందు రనితోఁచెను. నన్నయ ఇంద్రవిజయములోని దట యీపద్యము!

*ఇది నాకు శ్రీ. కే. వి. లక్ష్మణరావుపంతులుగారి మూలమున వచ్చినది.

†ఇది గణపవరపు వేంకటకవిది. తంజాపురపుస్తకశాలలో నున్నది.

"క. అంగజుఁ డనుమాసటి చ
క్కఁగను రాయంచయెనుఁగును నూఁకుచుఁ జే
చెంగలువ నేజచేఁ జెలి
చంగవనడుచక్కఁ గ్రుమ్మి సరగున నార్చెన్."

విశ్వాస్య మగునా? ఇట్లే భాస్కరునిసునందోపాఖ్యానము, సోముని హారవిలాసము, భీముని నృసింహపురాణము మొదలగునవి. కావున లక్షణగ్రంథములందలిపద్యముల నిందుఁ బొందింప మానితిని. అవియెల్ల వేఱొక కూర్పుగా వెల్లడించెదను.

పెద్దపాటిజగన్నాథకవి కృష్ణామండలమందలి యేలూరునకుఁ జేరువ నున్నపెదపాడునం దున్నవాఁడు. తన గ్రంథము నతఁడు నీలాచలమందు నెలకొన్న జగన్నాథస్వామి కంకితము సేసినాఁడు. ఆతనివంశస్థితి మొదలగునది యీ గ్రంథము ననుబంధమును జూచి యెఱుంగునది.

ఇర్వురుసంధాతలును గొంచె మించుమించుగా సమకాలమువారనియే తలఁపవచ్చును. మన మెఱిఁగినంతలో జగన్నాథకవి యుదాహరించినవారిలో మాదయగారిమల్లయ్య, తెనాలి రామలింగయ యును, రెండవసంధాత యుదాహరించిన వారిలో నల్లసాని పెద్దనార్యుఁడును నర్వాచీనులు. జగన్నాథకవికంటె నిర్వదేండ్లు రెండవసంధాత ప్రాచీనుఁడయినఁ గావచ్చును.

గ్రంథమున నకారాద్యక్షరక్రమమున నుదాహరింపఁబడిన యథర్వణాదు లగుకవులను గూర్చియుఁ దత్తత్కృతులనుగూర్చియు దెలుపఁదగిననూత్నవిషయముల నిఁక నిందుఁ గొండొక వివరించుచున్నాఁడను. ఇందు నేను పేర్కొననివారింగూర్చి భావికాలపరిశీలనములవలనఁ గాని, నేఁడే యింతకంటె హెచ్చు పరిశీలించియుండిన ప్రాజ్ఞలోకము మూలమునఁ గాని విశేషవిషయములు బయల్పడవలయును.

అథర్వణాచార్యుఁడు.—ఈతనిభారతము లాక్షణికు లుదాహరించెదరు. 'తృష్ణాతంతు' అన్నపద్యము లక్షణగ్రంథమందలిదే. ఈతఁ డాంధ్ర

ఛ్ఛందమ్ము నాకు లభింపలేదు. వికృతివివేక మనియు, త్రిలింగశబ్దానుశాసన మనియు సంస్కృతమున రెం డాంధ్రవ్యాకరణగ్రంథము లీతనిపేరఁ గానవచ్చుచున్నవి. ఈరెండును నథర్వణునిపేర నితీవలఁ గల్పింపఁబడినవే యని యూహ. "శ్లేషే సఖండనిర్ఖండోర్వే" రిత్యాదిలక్షణము లుండుటనుబట్టి యీయూహ యుక్తము కాఁ దోఁచుచున్నది. ఆరయఁగా, సంస్కృతమున నున్న యాంధ్రవ్యాకరణము లన్నియుఁ గొంతయసత్యకల్పనముతోఁ గూడినవి గనే కన్పట్టును. రా. బ. కందుకూరు వీరేశలింగము పంతులుగారు:—

*"ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణమ్" అని వికృతివివేకమున పేర్కొఁబడిన యకలంకుఁడు కర్ణాటకవ్యాకరణమును రచించిన యకలంకుఁడనియు, నాతఁడు క్రీ. శ. 1604-లో నుండెనుగావున నది యహోబలపండితుని కాలముననే సృష్టింపబడియె ననియుఁ గ్రొత్తవెల్వరించిన కవులచరిత్రమున విశేషవిషయము చేర్చినారు. ఇది సిద్ధాంతము కానేరదు. అకళంకుఁడు ప్రాచీనుఁ డున్నాఁడు. ప్రాకృతవ్యాకరణకర్తలలోఁ బూజ్యపాదుఁడు ప్రాచీనతముఁడు; ప్రసిద్ధుడు; క్రీ 1490 ప్రాంతమున †'నౌదార్యచింతామణి' యను ప్రాకృతవ్యాకరణము రచించిన శ్రుతసాగరుఁడు వీరిని పేర్కొన్నాఁడు. వికృతివివేకమునఁ బేర్కొనఁబడినవారు వీ రేలకారాదు? ఆశ్లోకము లివి:—

"సమంతభద్రై రపి పూజ్యపాదైః కలంకముక్తై రకలంకదేవైః
యదుక్త మప్రాకృత మర్థసారం త త్ప్రాకృతం చ శ్రుతసాగరేణ
శ్రీపూజ్యపాదసూరి ర్విద్యానందీ సమంతభద్రగురుః ।
శ్రీమదకలంకదేవో జినదేవో మంగళం దిశతు.

*జైనులకు:—శ్లో॥ ప్రమాణకలంకస్య పూజ్యపాదస్యశాసనమ్ । ద్విసంధానకవేః కావ్యం రత్నత్రయమిదంస్మృతమ్.

†ఇది విశాఖపట్టణమున శ్రీపరవస్తువారియార్ష పుస్తకశాలలో నున్నది.

శ్రీపూజ్యపాదనకలంకసమంతభద్ర
శ్రీకుందకుందజినచంద్రవిశాఖసంజ్ఞాః
శ్రీమాఘనందిశివకోటిశివాయనాఖ్యాః
విద్యాదనందిగురవశ్చ మమీ దిశంతు."

సమయసంకోచముచే నీవిషయ మింతట విడిచెదను. బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు,

"క. మగణమ్ముగదియరగణము
వగవకకృతిమొదుటనిలువు వానికిమరణం
బగునిక్కమం(డ్రు)మడియఁడె
యగునని యిడితొల్లిచెంక ణాదిత్యుఁడనిన్."

అను పద్య మథర్వణాచార్యుని ఛందమందలిదని కుమారసంభవ పీఠికలోఁ జేర్చినారు. వారు దీని నేదేని లక్షణగ్రంథమును జూచి కైకొనిరో యథర్వణఛందమును జూచియే కైకొనిరో చెప్పలేదు. ఇది యథర్వణుని దగునాఁ డాతఁడు నన్నిచోడునికంటెఁ దర్వాతివాఁడగును. మఱియు వారే క్రీడాభిరామమును ముద్రించుచు దానికి నాందిగా "అంబరసీమఁ దారలు" అనుపద్యము నతకరించి యది 'యథర్వణుని భారత విరాటపర్వమున మొదటి యాశ్వాసమునుండి' యెత్తఁబడినట్లు వ్రాసినారు. వారుదాని నథర్వణభారతవిరాటపర్వప్రథమాశ్వాసమునఁ జూచిరేమోగాని, యిందు 'దామరాజు సోమయభరత' మందలిదిగాఁ గూర్పఁబడియున్నది. ఏది సత్యమో?

అన్నమయ్యంగారు, తాళ్లపాక.—ఈతఁడు రా. బ. కం. వీరేశలింగము పంతులుగారి కవులచరిత్ర ప్రథమభాగమునఁ జేరవలసినవాఁడు. పదునాల్గవశతాబ్దిలో నించుమించుగా శ్రీనాథునికాలమున నున్నవాఁడు. తిరుపతితామ్రశాసనమునుండి యీ విషయ మెఱుఁగఁబడును.

అప్పన.—ఈతఁడు భోజమహారాజుచే సంస్కృతమున రచియింపఁబడిన చారుచర్యను దెలుఁగు సేసినవాఁడు. ఏనాఁటివాఁడో తెలియదు. రచనమును బట్టి ప్రాచీనుఁడని యూహించితిని. గ్రంథారంభ మిట్లున్నది.*

"క. ప్రత్యూహబహుళతిమిరా
దిత్యుఁడు శ్రీకీర్తిభారతీసంతతసం
పత్త్యున్నతుండు శ్రీహరి
నిత్యుఁడు నాగాంబపుత్త్రునికిఁ బ్రియమొసఁగున్

సీ. విద్వన్నుతుండు భారద్వాజగోత్రుఁ డా
పస్తంబసూత్రుండు పరమపుణ్య
విమలోజ్జ్వలాంగి గోవిందార్యునకుఁ గుల
ద్వయశిరోభూషణధర్మచరిత
నాగమాంబకుఁ గూర్మినందనుఁ డప్పయ
మణిమూల సింగనామాత్యుమేన
యల్లుఁడు ధార్మికుఁ డనఘుండు శ్రీవల్ల
భాచార్యుతమ్ముండు హరిపదాంబు

గీ. జాతషట్పదుఁ డుభయభాషాకవిత్వ
మానవైదగ్ధ్యుఁ డప్పనమంత్రివిదుఁడు
సంస్కృతంబున నొప్పారు చారుచర్యఁ
దెనుఁగు సేసెఁ దా నెంతయుఁ దేటపడఁగ.

ఉ. రాజహితంబుపొంటె సుకరంబుగ వైద్యసునీతిధర్మని
ర్వ్యాజపథానుసారమధురంబుగ నిర్జరభాషఁ దొల్లి యా

---

*ఇది శ్రీముక్త్యాలప్రభువు లగు శ్రీరాజావాసిరెడ్డి చంద్రమౌళీశ్వర ప్రసాదబహద్దరుగారి పుస్తకశాలలో నున్నది. తంజావూరు పుస్తకశాలలో గ్రంథారంభము కొంచె మున్నది.

భోజునిచేతఁ జెప్పఁబడి పొల్పగు నీకృతి నూత్నసత్కథా
భోజుఁడు మంత్రియప్పన ప్రబుద్ధుఁడు చేసెఁ దెనుంగు బాసఁగన్.

ఎఱ్ఱయ, కూచిరాజు.—*సకలకథానిధాన మని, కొక్కోక మని యీతనికృతులు రెండున్నవి. కొక్కోకము సర్వత్ర దొరకునదియే. ఇందలి సకలపురాణసారము మూఁడవది. ఇది యింతదనుక లభింపలేదు. సకలకథానిధానపుఁబీఠికలో నిది పేర్కొనఁబడినది. చూఁడుడు.

"సీ. శ్రీవత్సగోత్రవారిధిపూర్ణశీతాంశుఁ
డగుకూచమంత్రికి నాత్మజుఁడవు,
వివిధాష్టభాషాకవిత్వవాచాప్రౌఢిఁ
బూర్వకవీంద్రులఁ బోలినాఁడ,
వఖిలపురాణేతిహాసకావ్యస్మృతి
చయము రచించినచారుమతివి,
మాపినతండ్రి యామల్లమంత్రికిని గొ
క్కోకంబు సెప్పినకోవిదుఁడవు,

గీ. రసికు లభినుతిసేయఁ బురాణసార
మనుపమంబుగ నాకిచ్చినట్టిప్రోడ
వట్లు గావున నొకటి నిన్నడుగఁదలఁచి
యిచ్చటికిఁ బిల్వఁబంచితి నెఱ్ఱనార్య!"

కేతనప్రెగడ.—ప్రయోగరత్నాకరమందు "భాస్కరుని కేతన కాదంబరి" అని కలదు. దశకుమారచరిత్రకర్త మ్రానయకేతన కావున నాతఁడు వేఱగును. తిక్కనసోమయాజి పితృవ్యుఁ డొకకేతన కలఁడు. ఆతని తండ్రి భాస్కరుఁడే. దశకుమారచరిత్రమం దీవిషయము గానవచ్చుచున్నది. అందలి వర్ణనమునుబట్టిచూడఁగా నాభాస్కరునికేతనయుఁ గవిగా నెఱుఁగఁబడుచున్నాఁడు.

---

*ఇది ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో గ్రంథపాతములతో నున్నది. ముద్రింపఁదగినయుత్తమకావ్యము. ప్రత్యంతరము దొరకలేదు.

ఉ. కవితకు ముఖ్యుఁ డీతఁ డనఁ గామితవస్తువు లిచ్చువాఁడునా
నవరసభావకుం డితఁ డనన్ బురుషార్థపరాయణుండునా
నవునన రాజనీతివిషయజ్ఞుఁ డితం డనఁ గీర్తిచంద్రికా
ధవళితదిక్కుఁడై వెలసె ధన్యుఁడు కేతనమంత్రియిమ్మహిన్. దశకుమార.

కాదంబరీదశకుమారచరిత్రములందు రసవత్తర మగుకాదంబరిని వీడి రెండవది యగు దశకుమారచరిత్రమునే కేతన తెలిఁగించుటకుఁ గారణము తత్పూర్వమే యది తెలిఁగింపఁబడియుండుట యగునేమో? తనకృతికిఁ బతి యగుచున్న తిక్కనసోమయాజికృతులనే పేర్కొనని యీయభినవదండి యిఁక నాతనికిఁ బెద్దతండ్రి యగువాని కృతిని బేర్కొనకపోవుటలో నసందర్భమేమి యుండును? కాఁబట్టి యీకాదంబరీకర్త కేతన తిక్కన పెద్దతండ్రి కేతన కాఁ గూడును. ఇఁక నా కువలయాశ్వచరిత్రకర్త కేతనప్రెగ్గడ యెవఁడో? ఇదియెల్ల నానుమానికమే.

కొమ్మయ, నిశ్శంక.—(ఈతని వీరమాహేశ్వరము దొరకలేదు. *శివలీలావిలాసము రెండాశ్వాసములుమాత్రము చేకుఱెను.

గంగరాజు (గంగాధరుఁడు) చిరుమూరి.—రా. బ. వీరేశలింగముపంతులుగారు కవులచరిత్ర ప్రథమభాగ పీఠికలో నైరావతచరిత్ర మీతని కృతిగా వ్రాసినారు. ఐరావతచరిత్రప్రతులు రెండు నే నెఱుంగుదును.† రెండింటను బీఠికాగద్యములు లేవు. కృతి మంచిది. చిన్నది. కథ భారతేతిహాసప్రసక్తము. కాని సంస్కృతాంధ్రభారతములం దాకథ గానరాదు.

---

*ఇది నావద్ద నున్నది. తప్పులకుప్ప. ఆరంభము రెండు కాగితములు పోయినవి. మచిలీపట్టణములో నున్న యిమ్మానేని వీరేశలింగమునాయని గారి వలనఁ జేకుఱినది.

†ఒకటి ప్రాచ్యలిఖితపుస్తకశాలలో నున్నది. వేఱొకటి విశాఖపట్టణమున శ్రీపరవస్తువారి యార్షపుస్తకశాలలో నున్నది.

కర్ణాటభారతమందుమాత్ర మున్నది. ఆంధ్రమున వేఱుగ నున్నయీకృతి యత్కర్తృకమో నాకెఱుఁగరాలేదు. గంగరాజుకృతి యని మీ రెట్లు వ్రాయఁగల్గితి రని శ్రీవీరేశలింగముపంతులవారికి వ్రాసి కనుఁగొంటిని. శ్రీరామకృష్ణకవిగా రపూర్వవాఙ్మయపరిశోధన మనుపేరఁ బ్రచురించిన యుపన్యాసమునఁ జూచి వ్రాసితి మని బదులు వ్రాసిరి. *కవిగా రట్లుపన్యసించినచో నాధార మేమో? తెలియవలసియున్నది.

చిక్కయ, చందలూరి.—నాచికేతూపాఖ్యానము నిర్వురు తెల్గున రచియించినారు. ఈతఁడును, శ్రీనాథుని బావమఱఁది దగ్గుఁబల్లిదుగ్గనయును; ఈతఁ డేనాఁటివాఁడో! దుగ్గన నాసికేత (నాసికా+ఇత) పదమును బ్రాసమున 'స' వచ్చునట్లు సవ్యుత్పత్తికముగాఁ బేర్కొనుటచే నట్లే ముద్రించితిని. ఉపనిషత్తులయందు నాచికేతుపదమే కన్పట్టును. దుగ్గనకృతి శివకాంచీమాహాత్మ్యము దొరకలేదు. †నాసికేతోపాఖ్యానమున్నది.

చౌడయ, గంగరాజు.—కసువామాత్యున కంకితముగా నొకసాముద్రికమున్నది. అది యీతని దగునో? ఈతఁ డేనాఁటివాఁడో? నంద (న) చరిత్రము దొరకలేదు.

తిక్కన.—విజయసేనమునందలి దని యిందు వైశ్యవర్ణనము (156-వ పద్య) మున్నది. ప్రబంధమణిభూషణమున నీక్రిందిపద్యము తిక్కన విజయసేనములోని దని శ్రీకవిగారు వ్రాసినారు.

“సీ. అమ్మెడ ననినఁ బద్మాత్మకౌస్తుభ మైన
వెలవక కొనియెడువెరవు గలిగి,

---

* శ్రీవీరేశలింగముపంతులుగా రన్యదీయములగు విషయము లనేకములు స్వకపోలసాధితములట్లు కవులచరిత్రమునఁ జేర్చినారు. ఆయా విషయముల కాకరము తెలుపకుండుట భావిపరిశీలకులకుఁ జిక్కుఁ గల్గించును.

†ప్రాచ్యలిఖితపుస్తకశాలలో.

విభువ యిచ్చెద మని వేఁడినఁ బలిజున్నఁ
గన్నుపపిండియు నస్మఁ గలిగి,
యేవస్తు వెంతప్రా ద్దందఱు చమరించి
యెంతటి కడిగిన నెదురఁ గలిగి,
తమయింట లేనియర్థము లర్థపతియింట
నైన వెదకిన లే వనుట గలిగి,
గీ. తమకులాచారవర్తన [?] ము కొఱకు
సంగడులయొప్పనకును జేపారు మాట
గాని లాభమునకు నాట గావనంగ
వఱలుదురు పురవరమున వైశ్యవరులు.''

ఇది సువైశ్యవర్ణనమే. రెండుపద్యములును విజయసేనమందలివే యగునా?

తిమ్మయ్య, కుంటముక్కల.— *ఈతని శైవాచార సంగ్రహము దొరకియున్నది.

త్రిపురాంతకుఁడు, రావిపాటి.—ఈఁక వీశ్వరునికృతి† యుదాహరణముమాత్రమే సమగ్రముగా దొరకియున్నది. తారావళి, 'అంబికాశతకము, ప్రేమాభిరామము దొరకలేదు. క్రీడాభిరామమునకు సంస్కృతి మైనప్రేమాభిరామమును రచియించుటచేతనే యేమో యాతనిఁ గూచిరాజు-ఎఱ్ఱయ యిట్లు తనకోకకమునఁ బేర్కొన్నాఁడు

''సీ-గీ. ముని సనత్కుమారు ధనపతితనూభవు
నాశ్వినుల జయంతు నభినుతించి

---

*ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో;

†తంజావూరుపుస్తకశాలలో నున్నది. శ్రీరామకృష్ణకవిగారు ముద్రించినారు.

పృథివి రావిపాటి త్రిపురాంతకాదిశృం
గారకవుల నెల్ల గారవించి.''

ప్రేమాభిరామము శృంగారకావ్యమే యగును గదా! రామకృష్ణకవిగారు త్రిపురాంతకుఁడు మదనవిజయ మనుకామశాస్త్ర గ్రంథమును (వాత్స్యాయన సూత్రములకుఁ దెలుఁగుఁట.) రచియించె నని వ్రాసినారు.* దొరకినంతవఱకుఁ బరికింపఁగా నీతనియాంధ్రకవిత యతిప్రశస్తముగా నున్నది. ఈక్రింది రెండు పద్యములుగూడ నంబికాశతకమందలివి.†

''చ. బెడఁగగురత్నదర్పణముఁ జేరినవెన్నెల పోసి నిచ్చలం
దుడుపక బాలచంద్రమునఁ దోఁచి సుధాకరుమేనికందుఁ బోఁ
గడుగక నేరెటేటి సితకంజము ముంపక నైజకాంతి తోఁ
దొడరినఁ దల్లి! నీమొగముతోఁ సరిపోల్పఁగఁ జాలు నంబికా!

ఉ. ఉప్పలబోరుఁదల్పు లిసిలెంతలు నాఁడెడుచూపుఁ గుంచియుం
ద్రిప్పి తళుక్కనం దెలిచి తిన్ననిమోమునఁ గాయువెన్నెలల్
ముప్పిరిగొన్నవేడుకలు మూఁగినసిగ్గసియాడఁ బ్రీతి నీ
వప్పరమేశుఁ జూచి తనువర్ధముఁ గొంటి పొసంగ నంబికా!''

నరసింహభట్టు, ఆముదూరి.—ఈతని షోడశకుమారచరిత్రము దొరకలేదు; కాని, వేటూరికవి, వెన్నెలకంటిసూరనకుమారుఁ, డన్నయామాత్యుఁడు రచియించినషోడశరాజచరిత్ర మొకటి దొరకినది.‡ శ్రీబహుజనపల్లి సీతారామాచార్యులుగారు శబ్దరత్నాకరమున షోడశకుమారచరిత్ర మొకటి

---

*క్రీడాభిరామపీఠికాదులు చూడుఁడు.

†ప్రయోగరత్నాకరమునం దున్నవి. మా. రా. కవిగారు ఉదాహరణపీఠికలోఁగూడ నుదాహరించినారు. మొదటి పద్యము నర్థ మసందర్భముగా నున్నది. తుడువఁగ, కడుగఁగ, ముంపఁగ, తొడరినతల్లి, అనియుండఁగూడును.

‡ఇది నాదగ్గఱ నున్నది. గ్రంథపాతములతో నిండి యంపదుకులుగా నించుకమాత్రమున్నది.

యొల్లనవ్యతిముగా నుదాహరించినారు. వారుపరికించిన యాప్రతి యెక్కడ నున్నదో!

నాగనాథుఁడు, పశుపతి.— ఈతఁడు వెన్నెలకంటిసూరనకంటెఁ బ్రాచీనుఁడే కావలెను. శ్రీవీరేశలింగముపంతులుగారు వెన్నెలకంటిసూరన (విష్ణుపురాణకర్త) కాలము క్రీ. 1460-90 ప్రాంత మని యుపపత్తిసాధనములతో సిద్ధాంతపఱిచినారు. కాని తత్కృతిపతి యగు *బసవయ రాఘవుఁడు క్రీ. 1526-29 ప్రాంతమున నున్నవాఁ డగుటచే నాతఁడంతకుఁ గొంత తర్వాతివాఁడగును.

నన్నిచోడఁడు.— ఈకవికాలనిర్ణయాదికమును గూర్చి పెక్కురు చర్చించియున్నారు. అన్నిచర్యలపర్యవసానము నింతే. ఈకాలమువాఁడని నిర్ధారించుటకుఁ దగినసాధనములు లేవు. శ్రీచిలుకూరి వీరభద్రరావుగారాంధ్రులచరిత్రమున నిట్లు వ్రాసినారు. "క్రీ. 925-40 సం. ప్రాంతమున నున్నయీసత్యాశ్రయుని నన్నెచోడమహాకవి తనకుమారసంభవకావ్యమున నీక్రిందిపద్యములోఁ బేర్కొనియున్నాఁడు.

"క. మున మార్గకవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయమునఁ
జన సత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపుల్."

దీనింబట్టి నన్నయభట్టారకునకు నూఱేండ్లకుఁ బూర్వమే యాంధ్రకవితాసతి వర్ధిల్లుచున్న దని స్పష్ట మగుచున్నది."

శ్రీవీరభద్రరావుగారుగాని మఱియెవరుగాని, నన్నిచోడఁడు నన్నయకంటెఁ బ్రాచీనుఁ డని చెప్పఁజూచుటకును, గావచ్చు నని లోకము విశ్వసించుటకును నీపద్యమే ప్రధానాధారముగా నున్నది. శ్రీరామకృష్ణకవిగారు

---

*బసవయారాఘువుని శాసనము. (బట్టర్వర్తుగారి శిలాశాసనముల వాల్యూము 2 లో, నెల్లూరు జిల్లా, కనిగిరితాలూకా శాసనములలోఁ జూడుఁడు.)

ప్రచురించిన కుమారసంభవపుముద్రితప్రతిలో నీపద్య మిట్లున్నది. 1909 సం॥ దీనిని ముద్రించినారు. అప్పు డీపద్యమునకు వారుపాఠాంతరమును జూపలేదు. వారి యుచ్చునకు మాతృక యెక్కడిదో చెప్పను లేదు. కాని తంజావురపుసరస్వతీపుస్తకభాండాగారమునఁ దాటియాకులపై వ్రాయఁబడిన కుమారసంభవపుఁబ్రతి యున్నది. అక్కడఁ దక్క నింతవఱకుఁ బ్రత్యంతర మెక్కడను మనకుఁ గనరాదు. వినరాదు. ఆపుస్తకములోఁ బైపద్యమిట్లున్నది.

"క. మునుమార్గకవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గును నిలిపి రంధ్రవిషయం
బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్."

కవిగారికి "చన సత్యాశ్రయునిఁ దొట్టి చాళుక్యనృపుల్" అన్నపాఠ మెక్కడనుండి వచ్చినదో! వా రింక నెక్కడి ప్రతిసంపాదించినారో! ప్రథమభాగమును ముద్రించునప్పటికి వారికి తంజావూరుప్రతి నెఱుఁగనే యెఱుఁగరు గావలయు. ఎఱిఁగియుండురేని యనర్ఘ మగు నీపాఠమును జూపకుండుట కేమికారణము? తంజావూరుపుస్తకశాలలో నన్నిచోడనికుమారసంభవ మున్నదని యెల్లరు నెఱిఁగిన తర్వాత క్రీ. 1914-లో వీరు ప్రచురించినకుమారసంభవపు రెండవభాగమున "చాళుక్యరాజు మొదలుగఁ బలువుర్" అనుపాఠాంతర మున్నట్లు తెలిపిరి. కాని యిప్పుడయినను దంజావురపుఁ బుస్తకమును వీరు చూచినట్లు వ్రాయలేదు. కావున నీపాఠము మఱియొకప్రతిలోఁ జూచినారేమో? అత్యూహ లెందులకు? తంజావూరుపుస్తకపాఠముమాత్రమే మన కిప్పుడు గ్రాహ్యము: శ్రీకవిగారిపాఠము గలమాతృక బయల్పడువఱకును. అట్టిప్రత్యంతరము బయల్పడెనా యది పాఠాంతరముగాఁ గూర్చుకొందము. ఇఁకఁ "జాళుక్యరాజు మొదలుగ" నన్నప్పుడు రాజరాజనరేంద్రుఁడే యేల కారాదు? చోడఁడు నన్నయకంటెఁ బ్రాచీనుఁ డనుట కాధారములు తగినవి లేవు. శ్రీవీరేశలింగముపంతులుగారు నన్నిచోడనిభాషాప్రయోగములను

కూర్చి చేసినయాక్షేపములు నిలువఁజాలనివి.* వానినెల్ల నిర్వచించుట కిక్కడ స్థలము చాలదు. పాల్కురికిసోమనాథుఁడు 1160 ప్రాంతముల నున్నవాఁ డనుపంతులవారిసిద్ధాంతము పోలును. నన్నిచోడఁ డంతకు ముందటివాఁడో వెనుకటివాఁడో సిద్ధాంత మేర్పడలేదుగదా! ఈయిర్వురిలో నొకనిపుస్తకము నింకొకఁడు చక్కఁగా సంగ్రహించుకొన్నాఁడు. ఇది చదివిచూడుఁడు!

"ద్వి. సెట్టన నేలను నింగికి నూత్రి,
పట్టి ప్రోఁకాళ్లకు బట్టితలలకు
ముడివెట్టఁ దనసీడ గడపంగఁ బాఱ,
వడి నెండమావులకడగళ్లు కట్ట;
పాయక రెండుగాఁ బారెడునీరు,
వ్రేయఁ బుల్లున్న గోరో యని యమ్మ;
తూనార యెలువఁ జట్రాతిపైఁ గ్రుంక,
నేనుంగుపురు డోమ నిసుము త్రాడ్పేన;
లలిగొన దిసలు తాళములు వాయింపఁ,
జెలఁగుచు రోఁకటఁ జిగురులు గోయ;
కలి వెన్న పుచ్చఁ గొండలు నొత్తిఁ జేర్చ,
నిల మంచుఁ గుంచానఁ గొలువ రేఁబవలు
సేయ నాకసమునఁ జిత్రరూపములు,
వ్రాయ వాయువుఁ బట్ట వడగళ్లుగుళ్లు
గట్ట వెన్నెలగుంపుగాఁ జేయవచ్చి
పుట్టినప్పుడె నేర్చు బుద్ధులప్రోఁక."

"సీ. నేలయు నింగియుఁ దాళముల్ వాయింప
నెండమావులఁ బట్ట బండతలయు,

*ఆంధ్రకవుల చరిత్రము 1 భాగము.

ప్రోఁకాలు ముడివెట్ట రోఁకటఁ జిగురులు
గోయుఁ జట్రాతిపైఁ గ్రుంగ నిడుపు,
లేక చిత్రము వ్రాయ నాకాశమునఁ దాఁప
రము నిడ మంచుఁ గుంచములఁ గొలువ,
నేనుంగుపురు డోమ తూనార గొన గాలి
గంటిడ నిసుమున గట్టు దాల్ప,
గీ. నీరినడుము దెంప నేలఁ దిన్నుండి చే
వెల్పఁ గలియుఁ ద్రచ్చి వెన్న గొనఁగఁ
గడవ నేర్పు గలిగి కందువు మానెఁ దై
కత్తిగంటు లయిన యత్తగంటు." కుమా. భా. 2-135.

ఇట్టీయిర్వురగ్రంథములనుండియు వలసినన్నిసంవాదములు చూపవచ్చును. సులువుగా ద్విపదలో సోమనాథుఁడు కూర్పఁగా నన్నెచోడఁ డిట్లుసీసపద్యమునఁ జేర్చుకొన్నాఁడేమో! సుసూక్ష్మముగా నీయిర్వురకృతులను బరిశీలించినచో నీవిషయము బయల్పడఁగలదు. భాషావ్యుత్పత్తిలోఁ జోడఁడును సోమనాథుఁడునుగూడ సమాధికులే యని యాయాగ్రంథములఁ జక్కఁం జదివి యెఱిఁగినవారు భావింతు రని నానమ్మకము.

పెద్దిరాజు, పొన్నాడ.—ప్రబంధమణిభూషణపుఁ బీఠికలో శ్రీరామకృష్ణకవిగారిట్లు వ్రాసిరి. "విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణియుఁ* బ్రద్యుమ్నచరితయు రచియించెను. రెండవకృతిచాలఁ బ్రౌఢమయినది. దానిలోనుండి 113-వ పద్యము మాత్రమే గ్రహింపఁబడినది." కావ్యాలంకారచూడామణి కర్తయింటిపేరు విన్నకోట గదా! ప్రద్యుమ్నచరిత్రకర్తయింటిపేరు పొన్నాడ యని యిందున్నది. కవిగారిట్లు వ్రాయుటకేమి యాధారమో? ప్రద్యుమ్నచరిత్రము వారికడ సమగ్రముగానుండెను

*కావ్యాలంకారచూడామణి 7. ఉల్లాసములు మాత్రము ముద్రింపఁబడెను. ఇంకను మఱికొంతగ్రంథము ముద్రింపఁబడవలసియున్నది.

గారలోఁ గలవు. లేనిచో నవిచాలఁ బ్రౌఢమైనవనియు నస్ఫుటరచనఁబడికిఁ బైపడిన పద్యములు యక్షగానములో, యేకృతులలోనివో తమకెఱుఁగ రాకపోయిన యీ ప్రబంధమణిభూషణమున, 113-వ పద్యమొక్కటిమాత్రమే ప్రద్యుమ్నచరిత్రమునుండి గ్రహింపఁబడినదనియు నెట్లు చెప్పఁగల్గుదురు? కవిగారు ప్రబంధమణిభూషణ మనుపేరితోఁ బ్రచురించిన సంధానమునకుఁ బ్రతులు నాల్గయిదు తంజాపురపుఁ బుస్తకాలలోనున్నవి. కాని వానియందు లేనిపద్యములనేకములు వీరి ముద్రణమునఁ జేరినవి. వీ రే యేప్రతులను బట్టి యీ గ్రంథమును ముద్రింపఁగల్గినారో తెలియదు.

పోతరాజు.—ఈతఁడొక బేతాళపంచవింశతి రచియించెనట! శ్రీ రామకృష్ణకవిగారు తమకు దొరకిన కవిభల్లటుని విక్రమార్కచరిత్ర బేతాళ పంచవింశతి యందలి వని యుదాహరించిన పద్యములు కూచిరాజు ఎఱ్ఱయ రచించిన సకలకథానిధానమందలి బేతాళపంచవింశతి కథలలోనివే. ఇటీవల నొకబేతాళపంచవింశతి భాగము దొరకినది.* అది యత్కృతియో?

మల్లయ, నంది.—ఈతఁడును ఘంటసింగయయును గలసి జంటకవులుగదా! అఘోరశివాచార్య దక్షిణామూర్తిశివాచార్యులకు వీరు శిష్యులు. విద్యానగరమున 'శివాచార్య' పీఠమొకటి యాకాలముననుండెను. అందు వైరాగ్యశివాచార్యా ఘోరశివాచార్య దక్షిణామూర్తిశివాచార్యాదు లధిష్ఠాతలు. అఘోరశివాచార్యాదుల కృతులు శైవాగమగ్రంథములు శైవతత్త్వామృతాదులు పెక్కులున్నవి. లక్షద్వయాధ్యాపకుఁడట యఘోరశివుఁడు. మా. రా. కవిగారు క్రీడాభిరామపీఠికలో "......అవిరుద్ధ్యములుగావని నందిసింగన యుఘంట మల్లయయు - (ఇంటిపేర్లఁ బేర్లను దార్మారు.) గలసి యార్వీటి తిమ్మరాజున కంకితముగా షష్ఠస్కంధమును శృంగార షష్ఠమనుపేరుతో రచించిరి" అని వ్రాసినారు. నందిమల్లయ ఘంటసింగయలు ప్రసిద్ధులు. వారుగాక వీరు వ్రాసిన విధముగాఁగూడ నిర్ధారున్నారా? ఏమో? లక్షణగ్రంథకర్తలు

---

* ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో నున్నది.

రాచమల్లువారి శృంగారషష్ఠమని యుదాహరింతురు. ఇదియట్లో? ప్రబంధ రత్నాకరమున శృంగారషష్ఠమందలిదిగా నీపద్య ముదాహృతము.

"ఉ. చండాంశు ప్రభవీక్ష తిమ్మధరణీశా! తిమ్మ! విధ్వస్తపా
షండంబైన త్రిలింగభాగవత షష్ఠస్కంధభాగంబు నీ
కుంభక్ష్మాం జతురాననత్వమునయత్నశ్రీల వాణీమణీ
భండారోద్ధతి చూఱకారవియుఁ బ్రఖ్యాతి సార్థంబుగన్."

ఈసంధానమున మలయమారుతము సత్యాయు షష్ఠస్కంధ ముదాహరింపఁబడినది.

రామయ్య, ఆంధ్రకవి.—వావిరాజు రామయ్యయు నీతఁడు నొక్కఁడో? వేఱో? ఈతఁడు ప్రాచీనకవులను మాత్రమే స్తుతియించినాఁడు. అందు, "ఛందోనిబంధనచాతురీధౌరేయు వార్ధామువేములవాడభీము" ననుచున్నాఁడు - లాక్షణికులుగూడఁ బెక్కురు కవిజనాశ్రయము వేములవాడ భీమకవి రచితమని యుదాహరించెదరు.

"క. చను నుత్తమగండాధ, ర్వణహనుమదనంతనకవిరాక్షసజయదే
వనుతశ్రీధరగోక, ర్ణనీలకంఠాది భీమనచ్ఛందంబుల్"

అనఁగా "దశవిధచ్ఛందములు." రంగరాట్ఛందస్సు.

ఈ విషయము మిక్కిలి సందిగ్ధముగానేయున్నది. భీమకవియే రచియించి కోమటియగు మల్లియరేచనిపేరఁ బ్రకటించెనని నానుడి! ఆకోమటి మిక్కిలిగా నందుఁ బ్రశంసింపఁబడినాఁడు. వేములవాడ భీమకవియో కోమట్లను బడఁదిట్టినవాడు; వినుఁడు.

ఉ. "కోమటి కొక్కటిచ్చి పదిగొన్నను దోసములేద, యింటికిన్
సేమము మెచ్చింగి చిచ్చిడినఁ జెందద పాపము; వానినెప్పుడే
నేమఱుపాటున న్మతియు నేనియొనర్చిన లేద దోస; మా
భీమునిలింగమాన! కవిభీమునిపల్కులు నమ్మియుండుఁడీ.

చ. గొనకొని మర్త్యలోకమునఁ గోమటి పుట్టఁగఁ బుట్టెఁ దోనఁ బొంకును గపటంబు లాలనయుఁ గుత్సితబుద్ధియు రిత్తభక్తియున్

సోమవరమ్మునందు [illegible] శ్రద్ధాన మెక్కుచుండుటల్
గొనుటలు నమ్ముటల్ [illegible] గొంటువసంతును మూర్ఖవాద్యముల్.
వేములవాడభీమనయిట్లు [illegible] ప్రశంసించినాఁడు.
*ఉ. వేములవాడభీమ! భళిరా! కవిశేఖరసార్వభౌమ! నీ
వేమని యానతిచ్చితివి [illegible] గోమటి రత్నపాత్రికై
గోమటి కొక్కటిచ్చి వలదన్న [illegible] లేద యంటివా
గోమటి కొక్కటీక వలదన్నను [illegible] ధర్మపద్ధతిన్''

గోమటి సొమ్ముఁదిని కృతినమ్ముకొని యాతని నెంతో పెద్దగాఁ బ్రకటిం [illegible] యాగోమటి కొలము వారినిట్లు [illegible] ఏమో? కృతిచెప్పించు కొని వెల్లడించుకొని తుదకుఁ గోమటి ద్రోహముచేయఁగాఁ దిట్టినాఁడేమో! [illegible] లెందులకు? ''ఘనుఁడన్ వేములవాఁడవంశజుఁడ'' నిత్యాదిచాటు పద్యములకుఁ బ్రసక్తుఁ డగు భీమకవి కవిజనాశ్రయకర్త కానేరఁ డనియే నాతలంపు. అతఁడు శివభక్తిపరాయణుఁడు. ఐతిహ్యములు, చాటుపద్యములు, నితరకవికృతస్తుతులు, నీవిషయమును రాద్ధాంతపఱుచుచున్నవి. పార్వతీపరమే శ్వరులే తమకుఁ దల్లితండ్రులనుట శైవులసంప్రదాయము. ''ధర నుమా మాతా పితా రుద్ర యనెడు । పగపురాణోక్తి నీశ్వరకులజుండ ... బసవనిపుత్త్రుండ బసవ గోత్రుండ'' †పాల్కురికి సోమనాథుఁడు.

''ఇట్లే భీమకవియుఁ దాక్షారామభీమేశనందనుఁడ''నని చెప్పికొన్నాఁడు. ఇఁకఁ గవిజనాశ్రయకర్తగా గ్రంథమున నెఱుఁగఁబడు రేచన

*ఈ పద్యమున లేములవాడయనియొ కలదు. తక్కిన భీమకవి చాటువు లన్నిటిలోఁగూడ లేములవాడ, యను పాఠమున్నది. ఇది ప్రయోగరత్నాకర మున నుదాహరింపఁబడినది.

†కం. వీ. కవులచరిత్రమున, ''దీనినిబట్టి సోమనాథుఁడు లింగార్యుని ధాత్రుఁడయినట్టును బసవేశుని పుత్త్రుఁ డయినట్టును గనంబడుచున్నాఁడు'' అని యుండుట సరికాదు.

జైనుఁడు. శైవులకును జైనులకును బ్రచండవిద్వేషము. వీరికి వారికిఁ బొ చాల్లఁ బెట్టు. మతమున విశ్వాసము, పట్టుదల, పెట్టుకొని యున్న యా కాల మున మాఱుమతమువారిపేరఁ గృతివెల్లడించుటయే కాక యందుఁ, దనకు మిక్కిలివిద్వేషింపఁదగిన యామాఱుమతపు దేవరను బ్రశంసించుటయు 'భీమేశ నందనుఁడ'నని చెప్పుకొను స్వమతాభిమానికి భీమకవివంటివానికి సంభవింపదు. కవిజనాశ్రయమున జినదేవతాప్రశంసయే కాక స్తోత్రముకూడ నున్నది. *శ్రీ జయంతిరామయ్యపంతులుగారు దక్షిణదేశమునదొరకిన యొక్కప్రతిలో మాత్ర మున్నవని యేడుపద్యము లవతారిక యనుపేర గవిజనాశ్రయమునఁ బ్రకటించినారు. ఇంచుమించుగ ముప్పదినలువది కవిజనాశ్రయపుఁ దాళ పత్రప్రతు లాంధ్రదేశమునను దక్షిణదేశమునను బరిశీలించితినిగాని యా పద్యములు నాకెందును గానరాలేదు. పంతులుగా రాపద్యములనుగూర్చి యిట్లు వ్రాసినారు. ''ఈ యవతారిక యొక్కప్రతిలోమాత్ర ముండుటచేఁ బ్రక్షిప్త మని తోఁపవచ్చును గాని, కవితావైఖరినిబట్టి చూడ నది ప్రక్షిప్తము కాద నియే నా నమ్మకము'' పంతులుగారి యీ నమ్మక మసమర్థమని నా నమ్మకము. అనంతునిచ్ఛందమందలి మొదటిపద్యమే యీషద్భేదముతో నీయవతారికకు మొదటి పద్యముగా నున్నది.

క. శ్రీవల్లభు యతిగణసం, సేవితపాదారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం, దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

లేకపోయినను భీమేశనందనుఁ డగుభీమకవి యిట్లు 'మురారి' నిష్టదైవ ముగా స్తుతియించు నని నమ్మరాదు. కాన యిది యాతనిది కానేరదు. ఇంక

*కవిజనాశ్రయము శ్రీరామయ్యపంతులుగారిచేఁ బ్రకటింపఁబడి నది. అందు రెండవపద్యమున ''పరహితచరితుండ నాంధ్రపదభక్తి మెయిన్'' అనుపాఠ మున్నది. ఒకప్రతిలో 'జినేంద్ర' యని యున్నదనియు, నది కవి సమ్మత మైనచో 'జినేంద్ర' యని యుండవలె ననియు వారు వ్రాసిరి. అనేక తాళపత్రప్రతులలో 'జినేంద్ర' యన్నపాఠ మున్నది.

ఆఱవపద్యము: "క. శ్రీకరముగ శేవనపై
లోకంబున సుకవివరులు లోలతఁ బొగడన్
బ్రాకటముగ నీఛందము
లోకం బౌ ననఁగఁ దెలుఁగులో నొనరింతున్.

ఇందుఁ బ్రాసమునకై 'శ్రీకరముగ' 'లోకంబున' 'ప్రాకటముగ' 'లోకంబౌననఁగఁ' నని నాల్గు పడికాళ్లు పడినవి. యతికై 'లోలత' వచ్చినది. కవిజనాశ్రయమందలి శైలికి నీపద్యముల శైలికిని బోలికయే లేదు. ఈఛందము తెల్గులో నొనరింతునని రచింపఁబోవువాఁ డెట్లు చెప్పఁగూడును? రచింపఁబోవుదశలో 'నీఛంద' మనుటకుఁ బొసఁగుఁబా టెట్లు? కవిజనాశ్రయమును బఠించిన కవితాలుబ్ధుఁ డెవఁడో దాక్షిణాత్యుఁ డిటీవల నీ యవతారిక నైతిహ్యమును బట్టి కూర్చిన ట్టీపద్యమే చెప్పక చెప్పుచున్నది. ఇట్టికవితావైఖరినిబట్టి చూచి యట రామయ్యపంతులుగా రిది ప్రక్షిప్తముకాదని నమ్ముచున్నారు. 5, 6, 7, పద్యములుగూడ నస్వరస మగు కూర్పుతో నున్నవి. మఱియుఁ బంతులుగారు;

క. పరఁగిన విమలయశోభా,
సురచరితుఁడు భీమనాగ్రసుతుఁ డఖిలకళా
పరిణతుఁ డయ్యెను భూసుర
వరప్రసాదోదితధ్రువశ్రీయుతుఁ డై"

క. అసమానదానరవితన
యసమానోన్నతుఁడు వాచకాభరణుఁడు ప్రా
ణసమానమిత్త్రుఁ డీకృతి
కిసహాయుఁడు గా నుదాత్తకీర్తిప్రీతిన్.

అని గ్రంథమం దుండవలసినపద్యములను సాధుపాఠములుగల సముచితప్రతులతోడ్పాటు లేమిచేఁ గావలయు, "విమలయశోభాసురనిరతుఁడు"

"భూసురవరుఁడు ప్రసాదోదితధ్రువశ్రీయుతుఁడై" 'యాచకాభరణుఁడు' ననునపపాఠములతో గ్రహించి "ఈ పద్యము లనన్వయముగా నుండుటచేత నందుఁ బేర్కొనఁబడిన భీమునకును గ్రంథమునకును గల సంబంధ మిట్టిదని నిర్ణయింప వలను గాకున్న" దని పీఠికలో వ్రాసి ప్రక్షిప్తములట్లు గ్రంథమునఁ జేర్పక క్రిందఁ గూర్చినారు. పైపద్యము లనన్వితములుగావు గ్రంథమునఁ గూర్చుకొని చూచినచోఁ దేటపడఁగలదు. పాఠము తప్పుగా నున్నప్పుడు సమన్వయ మెట్లేర్పడును?

మఱియు, రామకృష్ణకవిగారు భీమకవిదేశము నైజాంరాష్ట్రమందలి వేములవాడయగునో యని నీతిశాస్త్రముక్తావళిపీఠికలోఁ దెలిపినతలఁపును రామయ్యపంతులుగారు కొన్ని యుపపత్తులతోఁ బొందించి బలపఱిచినారు. వాస్తవము కావచ్చును. నైజాంరాష్ట్రమందలి వేములవాడలో వెలసిన యీశ్వరునకు రాజేశ్వరుఁ డని సుప్రసిద్ధనామ మయ్యెను. మనభీమకవి తఱచుగాఁ దనయిష్టదైవమును 'భీమేశ్వర' 'భీమలింగ' నామములతోనే పేర్కొన్నవాఁడయ్యెను. ఆరాజేశ్వరునకుఁగూడ భీమేశ్వరుఁడని సుప్రతీతి కలదా? అక్కడ సుప్రసిద్ధమయిన రాజేశ్వరనామమును విడచి స్థలాంతరమున సుప్రసిద్ధమగు భీమేశ్వరనామమును బేర్కొనుట భీమకవి గోలకొండ రాష్ట్రవాస్తవ్యత్వమునకుఁ గొంతబాధకము. పద్యములలోనున్న వేములవాడ యన్నపేరు గోదావరీమండలమందలి వేములవాడకుఁ గుద్దురకపోవుట తత్రత్యత్వమునకు బాధకము. కవినిఁ గూర్చియుఁ గవికావ్యములను గూర్చియు నిద మిత్థ మనినిర్ధారణ మేర్పడనియప్పు డీస్థలమును గూర్చి యింతచర్చ యెందులకు?

మఱియు, రామయ్యపంతులుగారు 'ఘనుఁడన్ వేములవాడ' అన్నపద్యమున శ్రీరామమూర్తిగారు కల్పించిన 'వెలుంగాధీశ' యన్నపాఠమునకు బదులుగా వీరేశలింగముపంతులుగారు 'తెలుంగాధీశ' యన్నపాఠమును 'జెప్పి' రనియుఁ 'దెలుంగ్వధీశ' యని కాని 'తెలుంగధీశ' యని కాని యుండవలయునే కాని 'తెలుంగాధీశ' యనుట వ్యాకరణదుష్ట మనియు నట్లు భీమకవి ప్రయోగింపఁ

డనియు గర్హించి 'కళింగాధీశ' యని చేర్చుకొని "కళింగాధీశ యనుపాఠ మాత్రతిలి కనుగుణము, సర్వవిధముల నిర్దుష్టము; ఇదియే కవిప్రయుక్తపాఠ మై యుండవలయును" అని వ్రాసిరి. కాని యీపాఠము వీరి కెట్లువచ్చినదో చెప్పనొల్లకపోయినారు. కావుననే వీరేశలింగముపంతులుగారు "తెలుంగాధీశ యన్నపాఠము వ్యాకరణదుష్ట మగుటచే నది కళింగాధీశ యని యుండవలె నని యొక రనుచున్నారు" అని యది రామయ్యపంతులుగారు సంస్కరించినపాఠ మయిన ట్లభిప్రాయపడినారు. 'తెలుంగాధీశ' యనుట వ్యాకరణదుష్ట మనెడు వాదము గ్రాహ్యము కాదు. తద్భవ, దేశి, నామములకు డుప్రత్యయము పరమగుచో నకారాదేశము వచ్చును. రంగఁడు, లింగఁడు, మారఁడు, సూరఁడు, గురువఁడు, తిప్పడు, మొ. ఇట్లే తెలుఁగఁడు కూడను. తెలుఁగఁడే తెలఁగఁ డని కూడ మాఱును 'తెలుఁగుఁడు' అని యుండదు. 'తెలుఁగు' అన్నట్లుకూడఁ గానరాదు. సంస్కృతసమాసఘటిత మగునప్పు డాయుకారాంతరూపమే ప్రాతిపదిక మగును. కళింగగంగు, సాళ్వమంగు అనురూపము లున్నను గంగ్వధీశుఁడు, మంగ్వధీశుఁడు నని యుండదు. పంతులుగారు 'తెలుంగాధీశ' యనుట వ్యాకరణదుష్ట మనునప్పుడు, శ్రీనాథకవిసార్వభౌముని 'యత్తుయ్యాంబగు' పద్యమును మరచిపోయినారు. వీరేశలింగముపంతులుగారిపాఠము యుక్తమే. "సుచరిత్రాఢ్యుని వత్సవాయ తెలుఁగుక్షోణీశచూడామణిన్" అని కం. వీ. గారు ప్రముద్రించిరి గాని యదికూడ "వత్సవాయ తెలు (ల) గక్షోణీశచూడామణిన్" అనియే యగునని నానమ్మకము.

ఇఁక నా 'కళింగాధీశ' యన్నపాఠమును రామయ్యపంతులుగారు నా చాటుపద్యమణిమంజరినుండి గ్రహించియుండవచ్చును. ప్రాచ్యలిఖితపుస్తకశాలలోని యొకతాళపత్రప్రతిలోఁ జూచి దానిని చాటుపద్యమణిమంజరిలో 'తెలుంగాధీశ' యనుటకుఁ బాఠాంతరముగా ముద్రించితిని. లోకమువారు లందఱుఁ దెలుంగాధీశ యన్న పాఠమే పాడుకొనియుండుటనుబట్టియు శ్రీనాథునకుఁ గస్తూరికాభిక్షాదానము సల్పిన తెలుంగురాయని పేరె భీమకవికూడఁ గస్తూ

రికాభిక్షమే యాచించినవాని పేరుగా నుండుటలో సందర్భవిశేష ముండుఁ దగి యుండుటనుబట్టియుఁ ద్రోసిపుచ్చుటకు సాహసింపక ప్రధానపాఠముగా దీనినే యుంచితిని. ఈ పాఠము చరిత్యాజ్య మనుటకు వ్యాకరణదుష్ట మనెడుకారణము తగనిది. ఇతరవిధములఁ 'గళింగాధీశ' యన్నపాఠము పరిగ్రాహ్యతరము కావచ్చును.

మఱియు వీరేశలింగముపంతులుగారు "సోమగురువాక్యములు పెట్టి భీమసుకవి, గరిమ బసవపురాణంబు గణనచేసె" నని పిడుపర్తిబసవన బసవపురాణపద్యమును గొని వ్యాఖ్యానచాతుర్యముచే 'గణనచేసె' ననుటకుఁ గర్ణాటీకరించుటగా నర్థముఁ గూర్చి, పాల్కురికిసోమనాథుని యాంధ్రబసవపురాణమునుబట్టి కర్ణాటభాషలో భీమకవిచే రచియింపఁబడిన బసవపురాణము నుదాహరించి యీ యర్థమును స్పష్టపఱిచిరి. పిడుపర్తిబసవన బసవపురాణపుఁదాళపత్రప్రతులలో "గరిమబసవపురాణంబు కన్నడించె" నని యున్నది గావున వ్యాఖ్యానశ్రమ మక్కఱలేకయే యయ్యది కంఠోక్త మగుచున్నది. కాని యీ భీమకవియే వేములవాడభీమకవి యని పంతులవారు పల్కుటకుఁ బ్రమాణమో! లేదు. వేములవాడభీమకవి చాటుపద్యములలోఁ గూడ దాక్షారామభీమేశ్వరుని స్మరించియున్నాఁడు. కర్ణాటకబసవపురాణకర్త యాతఁడే యగునాఁ డందలియెన్మిదాశ్వాసములలో నెక్కడనేని భీమేశ్వరుని స్మరింపకుండునా? తెలుఁగుఁగవీశ్వరులచే స్తుతింపఁబడుట కాతఁ డేనేని తెలుఁగుఁగబ్బములను గూర్చియే యుండవలెనుగదా! ఏవోయవి చేకుఱవలసియే యున్నవి. ప్రయోగరత్నాకరమున వేములవాడభీమకవిన్నృసింహపురాణమం దలివని కొన్నిపద్యము లుదాహరింపఁబడినవి. ఎంతనిజమో! వీరేశలింగముపంతులుగా రీతఁ డారాధ్యబ్రాహ్మణుఁ డనిరి. కోవెలగోపురాజు నన్నయభట్టును భీమకవిని వేఱుగా స్తుతియించి, తిక్కనాదులను 'మత్కులచంద్రు' లని తర్వాతఁ జెప్పుకొన్నాఁడు. మీఁది చర్చవలన వేములవాడభీమకవి విషయము సర్వమును సందిగ్ధమే యగుచున్నది.

రామలింగయ్య, తెనాలి.—రామకృష్ణుఁడు వేఱు, రామలింగఁడు వేఱు గా మా. రా. కవిగారు వ్రాసినారు.* సత్యము కావచ్చును.†

---

*ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక.

† ఉ. గ్రాంథికసన్నుతప్రతిభఁ గాంచి రసజ్ఞత మించి యాదిమ
గ్రంథము లుగ్గడించి ఫణిరాట్పురికల్పితశాస్త్రవీథికిన్
బంధువు లైనసత్కవులఁ బ్రార్థన చేసిన సుప్రబంధసం
బంధకుహాంధకారఖరభానుఁ ధీరవహోమపర్చికన్.

సీ. పురహితమూలస్థానమల్లి కార్జునశిరస్థలచంద్రచంద్రికాధవళితంబు
చెవలువాటీపురశ్రీరఘూద్వహభుజాస్తంభరక్షణావిధాసంభృతంబు,
వేదండముఖలేటాకోదితపద్మ సౌగంధికగంధపాణింధమంబు,
రాజబింబాననారాజిత గాంధర్వమాధురీసాధురతీధరంబు,
గీ. కరటికటనిర్గళద్ధ్వాననిరవధికస మగ్రనూతనవృష్టిజంబాలితాఖి
లావనీపాలమందిరప్రాంగణంబు గురుసమృద్ధులనైదోడు కొండవీడు.

మ. పరగన్ వారిధివేష్టితాఖిలమహీభాగంబునన్ రెడ్డిభూ
వరసింహాసన మై శుభాయతన మై వర్ధిల్లెఁ దత్పట్టణం
బురుబాహాబలసంపదం బెనుమభద్రోర్వ్యాగి నాదెండ్లగో
పరసాక్షీశుఁ డశేషబంధుసముదప్రాలేయధామాకృతిన్.

గద్యము. ఇది శ్రీమదేకేశ్వరగురువరేణ్య చరణారవిందషట్పదరణ సకలకళాభరణ రామనార్యసుపుత్ర సుకవిజనమిత్ర కుమారభారవిబిరుదాభిరామ రామలింగయప్రణీతం బైన యుద్భటారాధ్యచరిత్రంబునం. ... ...
మన్మిత్రులు చల్లా. సూర్యనారాయణరావుపంతులుగారు దీనిని బంపినారు. పాండురంగమాహాత్మ్యకర్తయు, నేతత్కృతికర్తయు నొక్కఁడే యని గాని వే ఱనిగాని నిర్ధారింపఁ దేలకున్నది. అతఁడు నీతఁడును రామయపుత్రులే "శైవవైష్ణవపురాణావళీనానార్థరచనాపటిమైకరమ్యమతివి" కా

వల్లభరాయఁడు.—శ్రీ మా. రా. కవిగారు వల్లభరాయఁడు రచించినట్టున్న *క్రీడాభిరామ మను వీథినాటకమే శ్రీనాథునివీథినాటకము కావచ్చు ననిరి. శ్రీ కం.వీ.పంతులుగారది 'యతిసాహస' మనిరి. వానిశ్చయము తప్పక యది శ్రీనాథునికృతియే యగు నని; కారణసామగ్రి పుష్కలముగా నున్నది. ముద్రింపఁబడునా "శృంగారశ్రీనాథ" మనుగ్రంథమున నీచర్చ కలదు.

శేషనాథుఁడు.—ఈతనిపర్వతపురాణము ముద్రితము.

శ్రీనాథుఁడు.—వల్లభాభ్యుదయ మను శ్రీనాథకృతి యొక్కటియున్నట్టిందలి యొక్కపద్య మెఱిఁగించుచున్నది. వల్లభాభ్యుదయమునుగూర్చి శ్రీ మా. రా. కవిగారిట్లు వ్రాసినారు.* "వల్లభాభ్యుదయములోఁ గృష్ణాతీరమున నుండు శ్రీకాకుళస్వామితిరునాళ్లలో జరుగు నసభ్యములు దీనికంటెఁ బచ్చిగా నున్నవి. మఱియు నాంధ్రవల్లభుని తిరునాళ్లలోని విధవాదుర్వర్తనములు శ్రీనాథుఁడు విశదముగా వర్ణించియున్నాఁడు...... శ్రీనాథుఁడు శ్రీకాకుళాధీశ్వరుఁ డగు తెలుఁగురాయని దర్శించి యతని కంకితముగా వల్లభాభ్యుదయమును జెప్పెను గదా! అప్పుడు "అక్షయ్యంబుగ సాంపరాయని తెలుంగాధీశ "అని శ్రీనాథుఁడు చెప్పెను" ఈ వ్రాఁత శ్రీకవిగారు వల్లభాభ్యుదయమును జక్కఁగాఁ జదివి యెఱింగినవా రని చెప్పుచున్నది గదా! ఆ గ్రంథము శ్రీకాకుళాధీశ్వరుఁ డగు తెలుంగురాయని కంకిత మట! అతఁడే యట సాంపరాయని తెలుంగురాయఁడు! సాంపరాయని తెలుంగురాయఁడు

వున నాతఁడుకూడ నీశైవకథ రచియించియుండఁ దగును. అక్కడ రామకృష్ణుఁ డని యిక్కడ రామలింగఁ డని యున్నది. ఇక్కడఁ దెనాలి ప్రశంస కానరాలేదు. ఈయుద్భటారాధ్యచరిత్రముకూడ బయల్పడినఁ గాని యథార్థము తేలదు ఇం దుదాహరింపఁబడినపద్యమందు నాదెండ్లగోపమంత్రి పేర్కొనఁబడినాఁడు. ఈరామలింగనికిఁ గుమారభారవియని బిరుదు.

*క్రీడాభిరామపీఠిక చూడుఁడు.

కృష్ణాతీరమందలి శ్రీకాకుళము నేలినవాఁ డనుట కట్టుకతే. ఆధారము లేవియును లేవు. ఈ విషయమునఁ గల యాసందర్భములు పూర్ణముగా నా "శృంగార శ్రీనాథము"న వెల్లడింపఁబడినవి. ఇప్పటికి నలువదియేండ్లకుఁ బూర్వ మొకకవి శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యమును వల్లభాభ్యుదయ మనుపేరఁ దెల్గించినాఁడు. అది యున్నది. శ్రీనాథునివల్లభాభ్యుదయమునుగూర్చి యిందలి పద్య మొకటితక్క మన కేకనేమియుఁ దెలియదు. శ్రీకవిగారు గ్రంథమును జదివినట్లు వ్రాయుచున్నారు. వారు దానిని వెల్లడింపవలసియున్నారు.*

హరిభట్టు.—ఈతఁడు బహుగ్రంథకర్తగా నున్నాఁడు. ఈతని మాత్స్యవారాహపురాణములు దొరకియున్నవి. ఉత్తరనృసింహపురాణము దొరకలేదు. విష్ణుభాగవతము నేకాదశద్వాదశస్కంధములుగూడ నీతఁడు తెలిఁగించినాఁడు. ఆంధ్రసాహిత్యపరిషత్పుస్తకభాండాగారమున 'హరికభట్టు' రచించినట్టు పైరెండుస్కంధములు నున్నవి. హరిభట్టనుటకు హరికభట్టనుట వ్రాఁతగాని దోషమే.

నీతిసారము పంచతంత్రి †కామందకము మొదలగు కొన్ని గ్రంథ

---

*మా. రా. కవిగారు, క్రీడాభిరామపుఁబీఠికలోనే యిట్లు వ్రాసినారు. "చంద్రశేఖరుఁ డనునియోగిపుంగవుఁడు నరసింగరాయలమంత్రి యని సాళువాభ్యుదయమున నున్నది. కావున "చంద్రశేఖరుక్రియాశక్తి రాయలమొద్దఁ బాదుకొల్పితి సార్వభౌమబిరుదు" అనునది స్పష్టముగా నర్థమగుచున్నది." సాళ్వాభ్యుదయము ప్రాచ్యలిఖితపుస్తకశాలలో నున్నది. అం దెక్కడను నరసింగరాయలకుఁ జంద్రశేఖరుఁ డనునియోగిపుంగవుఁడు మంత్రిగా నున్నట్టు కానరాదు. వారు మఱెక్కడిప్రతిలో నట్టుచూచినారో! ఆచరణమున కట్టి యర్థము లేదు. శృంగార శ్రీనాథమందలి "కనకాభిషేకము" చూ.

†తంజావూరు పుస్తకశాలలో వేంకటరాజప్రణీత మగు కామందకము పద్యకావ్య మున్నది. అది యిది కానట్టున్నది.

ములకుం గర్త లెవరో యెఱుఁగరాదు. మఱికొన్నిపద్యము లేగ్రంథములందలివో కూడ నెఱుఁగరాక యున్నవి. ఇందుఁ బేర్కొనఁబడిన కవీశ్వరులు పెక్కురు ప్రాయికముగా కం. వీ. కవులచరిత్రము ప్రథమభాగమునఁ జేరదగినవా రగుదురు. ఇంతవఱకు నాంధ్రభాషలోఁ గవిజనాశ్రయముతక్క జైనప్రసక్త మగుకబ్బము కానరాలేదు. ద్రవిడకర్ణాటభాషలలో జైనకృతులు పెక్కులున్నవి. ఇందు జినేంద్రపురాణ మనియు నాదిపురాణ మనియు రెండు జైనప్రబంధము లుదాహరింపఁబడినవి. కాని వానియందలిపద్యము లెక్కువగాఁ జేకొనఁబడవయ్యెను. ఉన్నపద్యములం జూడఁగాఁ బ్రాచీనతర రచనముగాఁ దోఁపకున్నది.

సంస్కృతవాఙ్మయమున శార్ఙ్గధరుని పద్ధతి, జల్హణుని సూక్తిముక్తావళి, వల్లభదేవుని సుభాషితావళి మొదలగు సంధానగ్రంథములమూలమున నిప్పుడనుపలభ్యమానము లగు కావ్యములయుఁ గవులయు వృత్తాంతము లెన్నో గుర్తింపఁబడుచున్నవి. అట్లే యీసంధానములుగూడ నెందఱనో యపూర్వకవులను, నెన్నింటినో యపూర్వకావ్యములను బయల్పఱచినవి. ఇందుఁ గొన్నియేని మనభావిపరిశీలనమూలమున బయల్పడఁగల వని విశ్వసింతము. మఱియు నెఱ్ఱాప్రెగ్గడరామాయణము మొదలగు ప్రాచీనప్రబంధము లిందుఁగూడ ననుదాహృతములు పెక్కులు మనకు దొరకవలసియున్నవి. పేరుకూడలేకుండఁ గాలప్రవాహ మింక నెన్ని మంచికావ్యములను ముంచివైచినదో గదా!

ఈ సంధాతలు ప్రాచీనులే యగుటచే వారి కాయా కవీశ్వరులకావ్యములు దొరకియేయుండు ననియు వారు వానిని బఠించియే పద్యములను సంగ్రహించి రనియు విశ్వసింపఁగూడును. అయినను బ్రతివిలేఖకాదులమూలమున నిప్పుడు దొరకినప్రతులందుఁ గొన్నికావ్యములపేళ్లును గవులపేళ్లును దార్మా రయియుండవచ్చును. కొన్నిపద్యముల విషయమున నీ రెండుసంధానములకును ద్వైవిధ్య మేర్పడెను. ఈపద్య మీకావ్యమందలి దగును గాదని నిర్ధారింప నా

కావ్యములు దొరకినంగాని కుదురదుగదా! ఈసంధానములకుఁ బ్రత్యంతరము లేని లభింపవయ్యె.

ఈ గ్రంథము చెన్నపురిలో ముద్రింపఁబడుచుండుటయు నే నక్కడ నుండరాక యవిరతప్రయాణములతో దేశాటనము సల్పవలసియుండుటయు సంఘటిల్లుటచే నచ్చుపని చూడనేరాక పీఠికవ్రాయను వలసిన గ్రంథపరికరము పరికింపను గూడఁ గుదురుదయ్యెను. అయినను నా రెండుప్రాచీన సంధానములను జతకూర్చుట మొదలుగా నిట్లు ముద్రితమై వెల్వడుదాఁకఁ జెన్నపురిలో మన్మిత్రులు బ్రహ్మశ్రీ గన్నవరపు-సుబ్బరామయ్యగారు సల్పినతోడ్పాటు, పరిశ్రమము, మిక్కిలి పెక్కువ. వారితోడ్పాటు లేనిచో నే నిప్పుడీగ్రంథ మిట్లు ముద్రింపఁజాలను. మాముద్రణావసరమునఁగూడఁ గొన్నిపొరఁబాట్లు పొసఁగియుండవచ్చును. సందిగ్ధము లగుపద్యభాగము లట్లే నిల్పితిమి. ప్రయత్నపూర్వక మగు విపర్యయ మిందేదియు నుండదు. ప్రమాదములు సరిపఱుచుకొనఁ బ్రాజ్ఞులకు నమస్కారము.

వేటూరి-ప్రభాకరశాస్త్రి.

9—1—18.

శ్రీరస్తు.

ప్రబంధరత్నావళి.

అథర్వణాచార్యులు—(భారతము.)

తృష్ణాతంతునిబద్ధబుద్ధు లగురాధేయాదులం గూడి శ్రీ
కృష్ణుం గేవలమర్త్యుఁగాఁ దలఁచి మర్దింపంగ నుత్సాహవ
ర్ధిష్ణుం డయ్యె సుయోధనుం డకట ధాత్రీనాథ! యూహింపుమా
యుష్ణీషంబుగఁ గట్టవచ్చునె మదవ్యాఘ్రోగ్ర శుండాలమున్. 1

మ. నతనానావనినాథయూథమకుటన్యస్తాబ్జరాగోజ్జ్వల
ద్ద్యుతివిభ్రాజితపాదపీఠు లలనాదోశ్చామరోద్ధూతమా
రుతలోలాలివినీలకుంతలుఁ బ్రభారుద్ధాముఁ గేయూరశో
భితబాహాపరిఘున్ సువర్ణధరణీభృద్ధైర్యు దుర్యోధనున్. 2

మ. ప్రణతాశేషవసుంధరాధిపశిరస్స్రగ్గంధలుబ్ధభ్రమ
*త్క్వాణదభ్రభ్రమకృద్ద్విరేఫగణ ఝుంకారప్రదాబద్ధసం
[?] ప్రణవత్ప్యుత్ప్రథితప్రవర్ధితసమస్తక్షత్రసూయాధ్వర
క్షణసింహాసనభాసితున్ దృఢధనుశ్శ్లాఘానుజున్ ధర్మజున్. 3

సీ. రాజమండలపూర్ణరాజమండలవీథి
రత్నగర్భామలరత్నగర్భ,
గంధర్వగంధర్వగంధర్వనగరంబు
నాగపున్నాగపున్నాగవనము,

* 2,3 చరణముల యర్థము కుదురలేదు. మేము మార్పలేదు.

మార్గణమార్గణమార్గణపీఠ ము
త్తుంగభుజంగభుజంగభూమి,
కాంతకాంతారాతి కాంతకుంతస్థలి
వీరకుమారకుమారసరవి,
గీ. యనఁ బొగడ్త కెక్కు నలకాపురంబు దే
వేంద్రుపురము దానవేంద్రుపురముఁ
గ్రేణిసేయు లలితశోణాంశుమణిబద్ధ
గోపురంబు హస్తినాపురంబు. 4

అన్నమరాజు—కానుకొలను. (అమరుకము.)

చ. చులుకన్నఁ జాపముం దిగుచుచోఁ గటకాముఖపాణిమీఁదఁ బె
ల్లొలయు నఖాంశులం గదిసి యొప్పెడు కెంజిగురాకుగుత్తిచే
నలవడి కర్ణపూరమున నంటిన తుమ్మెదవోనిపార్వతీ
లలన కటాక్షదృష్టి మనలం జరితార్థులఁ జేయుఁ గావుతన్. 5

సీ. తివిరి రాశికి నెక్కి తిరుగు చక్రంబులు
మెట్టులఁ బదిలె మై మెఱయు తేరు,
బహుముఖంబుల నేర్పు పచరించుసారథి
వ్రాసి చూపఁగరానివారువములు,
గట్టి యై పీఁక నక్కుఱఁ దీర్చువిలుఁగమ్మి
శ్రుతిహితంబుగ మ్రోఁత చూపునారి,
విజయానుకూల మై విలసిల్లుబాణంబు
సరిలేనికోటులసంఖ్యబలము,
గీ. దనకు నబ్బుటయునుఁ బురత్రయము గెలిచి
పృథులవిఖ్యాతిఁ గైకొన్నరథికవరుఁడు
జయముఁ దేజంబు భూతియుఁ బ్రియ మెలర్ప
మనలఁ గరుణావిధేయుఁ డై మనుచుఁ గాత. 6

అన్నమయ్య—తాళ్లపాక. (తిరువేంకటేశ్వర శతకము.)

చ. అరిసెలు నూనెబూరెలును నౌఁగులుఁ జక్కెరమండెఁగల్ వడల్
బురుడలు వాలమండెఁగ లపూపము లయ్యలమేలుమంగ నీ
కరుదుగ విందువెట్టెఁ బరమాన్నశతంబుల నూపకోట్లతో
నిరతవినిర్మలాన్నముల నేతులసోనల వేంకటేశ్వరా! 7

అప్పన్న—(చారుచర్య.)

సీ. కఠిన మై దొడ్డచిక్కణము నై వత్సరా
ర్ధప్రమాణము ప్రాఁతదనము గలిగి
యుజ్జ్వలచ్ఛాయ మై యొత్తినతరవాయి
శశమాంసఖండంబుచంద మగుచు
నొగ రించుకయు లేక మిసులంగఁ దీపైన
క్రముకంబు; నొజ్జతై కమ్మవలచి
దళ మెక్కి పండినతాంబూలదళములు;
కాలోపలంబులు గాల్చి పడియ
గీ. నూని కట్టిచ్చి చూర్ణంబుగా నొనర్చి
భుక్తి గొనకముందట నాల్గు భోజనోత్త
రమున రెండును నటమీఁద రాత్రి యాఱు
మార్లు తమ్ముల మొప్పారు మంత్రియప్ప! 8
సీ. లఘుకారి క్రిమిదోషవిఘటనసంధాయి
దీపననిర్దోషదీప్తికరము,
పాషాణచూర్ణంబు; పైత్యవాతఘ్నంబు
శంఖచూర్ణము పైత్యశైత్యహరము;
చిప్పలసున్నంబు శ్లేష్మంబు నడఁగించు
గుల్లసున్నము వాతగుణముఁ జెఱచు,

శమనిమ్ముఁ జాల మత్యంపుఁజార్ఘము మార్గ
వర్ణ మాయువునకు బాధకంబు,
గీ. శుక్రమూలంబునను రోగ పటల ముందు
సగ్ర మది పాపముల కెల్ల నాలయంబు।
నడిమియానియ బుద్ధివినాశకరము
దీని వర్జించి తగఁ జేయు విడెయంబు. 9
చ. వదనవికాసశోభవివర్ధనకారి లసన్మదావహం
బుదరవిశేషసౌఖ్యకర ముద్గతదోషబలప్రహారి స
మ్మదజనకంబు తమ్మలము మానవతీపరిభోగవేళలన్
మదనపునర్భవీకరణమంత్రము తుల్యమె దీని కెద్దియున్. 10

అమరేశ్వరుఁడు—చిమ్మపూఁడి. (విక్రమసేనము.)

మ. అదె కైలాసము దృగ్విలాసము విహాయశ్చారిణీసమ్మద
ప్రదవిన్యాస ముదగ్రభాసము మరుద్భామాసదాధ్యాస మ
భ్యుదయన్యాస మసన్నిరాసము మయూరోదారనిధ్వానవి
భ్యదహివ్రాతకృతప్రవాసము త్రినేత్రావాస ముర్వీశ్వరా! 11
సీ. అరుణపుష్పావలి యగ్నిగా సంధించి
యళులనుల్కలుగాఁగ నావహించి,
దండడి వీతెంచుదక్షిణపవనంబు
భస్త్రానిలంబుగాఁ బరిఢవించి,
చిలుకలు పికములు చేదోడు సేయంగ
మాధవుం డనుకమ్మరి గడంగి,
యంగజుం డనుపతియానతిఁ బనిపూని
మొగడ లమ్ములుకుల మొనలు చఱచు
గీ. కొలిమిరొమ్మొకో యనఁగఁ గురియు పరాగంబు
విస్ఫులింగములుగ విరహులులుక

నేచి పూఁచియున్న యాయశోకమహీరు
హంబుఁ గంటి మాళవాధినాథ! 12
చ. అలకలు తేఁటిదాఁటులును, హస్తతలంబులు పల్లవంబులుం,
బలుకులు గీరపోతములభాషలు, మోములు బువ్వుఁదీగెలున్,
లలిఁ దమలోఁ దడంబడ విలాసవతుల్ మదనాధిరాజ్యల
క్ష్ములగతి నెల్లచో విరులు గోయుట చెన్నెసలారెఁ దోఁటలన్. 13
చ. అలరులపాన్పులం దలిరుటాకులసెజ్జల హర్మ్యవేదికా
తలములఁ దీవయిండ్ల సికతాశయనంబుల మున్నొయుక్తి మై
నలఁదురి వందుకందువుల నప్పటి కప్పటి కింపుఁ బెంపఁ గో
ర్కులు తనివారి వేడ్కపడఁ గూడిరి వేడుకతోడ దంపతుల్. 14
గీ. అలికలితపంకజము నొక్కయతివ దెచ్చి
చుట్ట మగునట్టి వనితకుఁ జూపుటయును
తనకురులు మోము నెదుట నద్దంబులేక
తోఁచె ననుచు నమ్ముగ్ధ యద్భుతముఁ బొందె. 15
చ. ఇతియుకుచంబులం దొకటి యించుక వీడ్వడ నొక్కకేల తేఁ
బొఱఁ గబళించి నిక్కుచును బూవున కెత్తినచేతిచంక క్రొ
మ్మెఱుఁగులు హస్తముం గడచి మీఁదికిఁ బ్రాఁకఁగ మున్న గన్నయా
గుఱుతులు డాసి కోసెఁ దుదిఁ గొమ్మల పూవులు కొమ్మ నెమ్మితోన్.
గీ. ఇత్తి హాయి ల్కుందేలు హత్తి యనుచు
జనులు కనుకని పలికెదుచందమామ
నడిమిమచ్చకు నెఱిఁగి పేరిడఁగ నేర్తు
రప్పురమున మేడలపయి నాడుసతులు. 17
సీ. ఏపునఁ జెలరేఁగి యేయుమనోజన్మ
చెఱకువిల్ రెండుగా విఱచిపైతుఁ,
బలువవై పలుకుచిల్కలనాలుకల ముల్లు
విఱిచి యూరములలో వెడల నడఁతు,

మదమున మ్రోయుతుమ్మెదలఁ జంపకలతాం
తములలోఁ మునుఁగంగ నిమురింతుఁ [?],
దగులమై వీతెంచుదక్షిణాశాగంధ
వహు మహేంద్రు నివాతఁ ద్రోతు,
గీ. నేటి కులికెదు నాయట్టిబోటి కలఁగ
వెలఁది! నీమతిలోపల వెఱవ కుండు
మమ్మ! ధైర్యంబు వదలకు మమ్మ! యెందుఁ
గత్తలము గల్గుమేనికిఁ గలదె బాధ? 18
చ. కటి వడఁకాడ నీల్గ నసికొను కరంబున నక్కలించి పి
న్నటతరళంబుతోడ నయనద్యుతి భ్రూలతలం దెలర్ప నుం
గుటములు మోపి నిక్కుచును గ్రొవ్విరిచన్నులచాయ మోముచ
క్కటి కెసఁగంగఁ జొచ్చె నొకకామిని తోయజషండ మిమ్ములన్. 19
గీ. కమలినీకాంత యెంతయుఁ గంది వంద
వారుణీసక్తుఁడై వసువ్యయము చేసి
యరిగినట్లు సరాగియై యంబరంబుఁ
దాఱఁగి పశ్చిమజలధిలో నుఱికెఁ దరణి. 20
సీ. కలయంగ నలఁదినకస్తూరి పెల్లున
జలముల నెల్లను గలఁగఁజేసి,
కుచమండలంబులకుంకుమచర్చల
నీ రెల్ల జేవురునీరుచేసి,
తనులిప్తసురభిచందన కర్దమంబున
వారినెల్లఁ బులకవండు [?] సేసి,
మాలల నవపుష్పమాలికావితతుల
వన మెల్లఁ దెట్టువ గొనఁగఁ జేసి,
గీ. యలక లలికవీథి నంటఁ గన్గవలఁ గెం
పెలయఁ గానుచిహ్న లెల్లఁ దెలయ

నలరువాతు లమర జలకేలి సాలించి
కొలనువెడలి రింతు లలసగతుల. 21
మ. కులశైలంబులలో సువర్ణగిరి దిక్కుంభీంద్రవర్గంబులో
బలభిన్నాగము లోకపాలకులలోఁ బర్జన్యుఁ డుగ్రోరగం
బులలో శేషుఁడు పెంపుఁ గన్నకరణిం బూజ్యాధిపశ్రేణిలో
వెలసెన్ విక్రమసేనభూవిభుఁడు దోర్వీర్యప్రతాపంబునన్. 22
సీ. కేలిదప్పము సేసి గ్రాలి లీలావతి
నీఁదించుచును నొక్కయింతి జాసి,
చే యిచ్చి యిందు విచ్చేయు మంచును దన్వి
నడిపించుచును నొక్కపడఁతి నాఁది,
ముదితచేకూడను ముత్తలాడుచు నొక్క
తరుణికి నిమ్ములఁ దమ్మ యొసఁగి,
రమణిపాపటఁ బుష్పరజముఁ బోయుచు నిదె
మిగిలెఁ గొమ్మని యొక్కమగువ కిచ్చి,
గీ. కదలఁ బడినట్టు లొక్కతెఁ గౌఁగిలించి
ముంపు మునిఁగిన ట్లొక్కతె మోవి యాని
లలితనాయకకేలీవిలాస మమర
లీల జలకేలి సలిపె భూపాలసుతుఁడు. 23
చ. కొలఁదికి మీఱఁ బెద్ద యగుకోటతనర్పున వస్తుసంతతో
జ్జ్వలతరసత్ప్రభాతరవిచంద్రరుచుల్ సొరనేర కున్న సం
ధ్యలు దివసత్రియామములు దత్పురిపౌరజనం బెఱుంగుఁ ద
మ్ములముచవిన్ విహంగగతిఁ బూవులతావి రతిప్రసంగతిన్. 24
గీ. క్రాలుఁగన్నులు ముద్దుమొగములు దమకు
నసదృశప్రభావమునఁ జెల్వాగుటఁ జేసి
మునిఁగి మీలను దలలెత్తి వనరుహములఁ
దూలపఱచిరి వనకేళివేళ సతులు. 25

ఉ. గోసయము తప్పినూల్ చెఱకుఁగోల ధనుర్లత పూవు లమ్ము లే
టును నొకమాటు తా నతనుఁడుఞ్ మును న్రగ్రు జయించి జీవరా
శి నొడుదు పేమి చెప్ప నని చేయునులుల్ తగు మోహనప్రవ
ర్తన గలకామఁ డీవుత ముదంబున మీ కిలఁ గామసౌఖ్యముల్. 26

ఉ. వనవున రెండు వక్త్రములు చన్నులపా ల్గుడువంగ నొక్క మో
ము నగఁగ నొక్కయాననము ముద్దు నటింపఁగ నొక్కయాస్యము
న్గనఁగ నిదేమి పల్కు దని యాలపనంబునఁ బెక్కులించు[?] ను
బ్బున నగుషణ్ముఖుం డెలమిఁ బొంది త్రిశక్తులు మాకు నీవుతఞ్. 27

సీ. చూపులకట్టు[?] పూఁదూపులఁ జేపట్టు
నబలలచూడ్కుల యాయుధములు,
తాయంబునకు గండుఁగోయిలఁ గూయించు
బాలలపలుకుల మూలమంత్ర,
మెదిరికిఁ దేఁటుల సెడయాట లాడించు
నబలలయలకల యాప్తబలము,
సవరణకుం జంద్రుఁ జాలించుమగువల
మొగముల సేనకుఁ దగిన మొగము

గీ. భావభవునకు; నటుగాక బల్మి బలము
గాఁగఁ దరిగనే వీనిచేఁ గానఁబడఁడే?
యనఁగ సౌందర్యసంపద లభినవముగ
వఱలుదురు దత్పురంబున వారసతులు. 28

క. తరుణవయస్కుల యౌవన
పరిపాకుల వృద్ధజనుల భటులను నిజసో
దరులను గురులనుగాఁ జా
తురు పురము పతివ్రతాసతులు పుణ్యవతుల్. 29

క. తరుణుం డగుశీతలకరు
మరగి విజుల్లక్ష్మి తన్ను మాని ముదుకఁడుఞ్

ఖరకరుఁడును నని ద్రొబ్బిన
కరణిఞ్ రవి పశ్చిమాద్రికడఁ గ్రుంక నృపా! 30

గీ. తరులు వడి యుత్తరాయణదక్షిణాయ
నముల రవితేర విడిసినసరవ లట్లు
మెఱయుఁ గనుఁగొనఁ గొమ్మలు మింటి కిడిన
పదురువిధమునఁ దనరారుకోటమీఁద. 31

సీ. దక్షిణపవనంబు తనుగంధమున నూని
మలయాచలముమీఁదిమరులు మానఁ,
దివిచి పట్టినలేఁతచివురులచాయకుఁ
గరతలంబులకాంతి వరము లొసఁగఁ,
గుసుమముల్ గోయుచో గోళ్ల మెఱుంగులు
తనిమొగ్గలకు గవుసెనియ లొసఁగఁ,
బలువగఁ జెలఁగెడుపలుకులు రాజకీ
రములకు నొజ్జతనములు సేయఁ,

గీ. గురులు నలులపిండు బెరయఁగ వనఘయూ
రములగతులు వేఁడ గమనలీల
ననఁగి పెనఁగి ప్రీతి వనకేలి సలిపిరి
వనజముఖులు వేడ్కఁ బనుపు సేయ. 32

సీ. దళమైనచీఁకటి గుళియలు సేసి ప
ద్మాసనుం డాయువు వోసె ననఁగఁ,
దొలుకారు మెఱుఁగులు కోలఁదికి నజేకి వి
రించి వాల్గనుల నూరించె ననఁగఁ,
జంద్రికాసార మబ్జజుఁడు గట్టిగఁ బద
నిడి యాణిపాణియుఁ బడసె[!] ననఁగఁ,
బాటించి విధి రాగపరమాణువునఁ బల్ల
వితమూర్తి గాఁగ నిర్మించె ననఁగఁ,

గీ. పోలుచునలులను మదనునమ్ములను ముత్తి
యముల విద్రుమవల్లిక నపహసించుఁ
దరుణి యలకలుఁ జూడ్కులు దశనములును
నధరమును బ్రస్తుతింప నాయలవి యెట్లు? 33

శా. దానానేకపబృంహితస్వనము గంధర్వావలీహేషిత
ధ్వానంబుల్ మృదువేదనాదమును గాంతానూపురారావముల్
గానాఘూనరవంబుఁ దూర్యబహుశంఖస్ఫారరావంబుఁ బె
ల్లై నీరాకరఘోషమో యనఁగ నిత్యంబుం జెలంగుం బురిన్. 34

సీ. ధర వియోగులనెల్లఁ బరిమార్పఁ బూని హృ
ద్భవుఁడు గట్టినవీరపట్ట మనఁగ,
విరహులపై దండు వెడలుచో మదనున
కెత్తినకెంజివురెల్లి యనఁగఁ,
దోయధి వెడఁ గ్రుంకఁ దోఁచుపురందర
కుంభిసిందూరితకుంభ మనఁగఁ,
గులిశాయుధుని పెద్దకొలువునఁ జెన్నొంద
దీపించుమాణిక్యదీప మనఁగఁ,

గీ. కుముదినీరాగరససిద్ధఘుటిక యనఁగఁ
గాముని నిరంజనౌషధికబళ మనఁగఁ
బొడుపుఁగెంపున బింబంబు పోలుపు మిగులఁ
జంద్రుఁ డుదయించెఁ గాంతినిస్తంద్రుఁ డగుచు. 35

సీ. ధమ్మిల్లభారముల్ కమ్మపూవులతోడఁ
బొదిగొని వెన్నులఁ బొలసి వ్రేల,
నలికతలంబులఁ బొలుచుకుంతలములు
ఘర్మజలంబులఁ గలసి యంటఁ,
గహ్లారదళములకాంతి మిన్నక కొన్న
చెన్నునఁ గనుఁగవ జేగురింప,

సోలెడువల్లులఁ బోలెడుమేనులఁ
బయ్యెంట గాలిచేఁ బ్రస్ఫురింప,

గీ. ఘనపయోధరములఁ గాశ్మీరచర్చలు,
గలఁగ నలసగతులు చెలువ మొందఁ
బువ్వుఁబోఁడు లంతఁ బుష్పాపచయకేలి
సోలి వచ్చి రానృపాలుకడకు. 36

సీ. ధరణీశ! లవణాబ్ధిపరివేష్టితక్షితి
వఱలిన నేరెడుగతితికోలఁది
నొక్కొక్కదిక్కున కొక్కొక్కలక్షయో
జనములు ధన్మధ్యమున సువర్ణ
సార మైయున్నది చతురుత్తరాశీతి
సాహస్రయోజనసంఖ్య మొదలి
వలము పదాఱువే ల్గలిగి వెడల్పు ము
ప్పదిరెండువేలుగాఁ బొఁతు లోఁతు

గీ. మొదలివలమునయంత రై తుదిఁ బదాఱు
నేసివేలుగా మేరువన్ శిఖరి యొప్పు
దానిపై బ్రహ్మపురి చతుర్దశసహస్ర
యోజనస్థితిఁ గనుఁగొనఁ దేజరిల్లు. 37

చ. నలువగురక్తి మించినమనంబున నుబ్బును లావు పుట్టి చెం
గలువవికాసవేళ మురుకంబు[?] నటింపఁగఁ బువ్వుఁబోఁడి మొ
క్కలమునఁ జేర్చి నాథునధికారముఁ గైకొని కేలి సల్పె న
చ్చలమున సిగ్గు చాలమియుఁ జన్గవహారము లోలిఁ జెప్పఁగన్. 38

గీ. నీర నగ్ని యునికి యారయ విస్మయం
బనుచు బాడబాగ్ని కదలి యప్పు
రంబుఁ జొచ్చెనొక్కొ రత్నాకరమువాణు
లనఁగఁ జెలువ మమరు నాపణములు. 39

గీ. నూఱుక్రతువులు సేయని పాఱు టిల్లు
కోటిపడగలు లేని కిరాటగృహము
జాతిరత్నంబు గానిపాషాణకులము
వెదకి చూపిన వీఁటఁ బన్నిదము గలదు. 40

సీ. తెలుపుగా విరియక నెగడు నెత్తావి తు
మ్మెదలచే మునుమును మీఁదు వోక,
యకరువు వెలియక మకరంద మొలుకక
నెఱిదప్పి వోరగక కలుకు లేక,
బింకంబు లొక్కింత ప్రిదులక జిగిసొంపు
చెదరక రేకులు చిక్కువడక,
పొరటతో రాయక పొలుపుసొం పెడలక
సుడియుక్రీగాలిచే సూరగిలక,
కరము శోభిల్లురుచిరమంజరులు గోసి
వనిత యొక్కర్తు తనదులావణ్యరసము
నెలమి నుద్యాన మొక్క క్రొత్తచెలువు దాల్ప
లతలలో నాడు జంగమ లతికవోలె. 41

మ. పరపై యొప్పెసలారుమానికపుసోపానంబులం బ్రజ్వల
ద్వరవజ్రోపలసైకతంబులను సౌవర్ణారవిందంబులన్
హరినీలాసితవారిజంబులను జక్రాంగాదివాఃపక్షివి
స్ఫురణం గల్గుసరోవరంబుఁ గనియెన్ భూవల్లభుం డయ్యెడన్. 42

చ. పరముఁడు కంథరస్థలముపై నిడి వేడుక ముద్దు లాడఁగాఁ
గరమున మౌళిగంగయుదకంబులు మెల్పునఁ బీల్చి యూఁది శీ
కరములు భూషణేందునకు కారవ [?] తాగకలీలఁ జేయుత
త్కరివదనుండు మత్కృతికిఁ దా సుముఖస్థితితోడఁ దోడగున్. 43

సీ. పరిణత ఫణిలతాపత్త్రంబుఁ గదిసిన
చివురునాఁ జెక్కునఁ జేయి చేర్చి,

కందర్పమదకరికరముపై జక్కవ
లెఱఁగినాఁ దొడఁ గుచ మిఱియ మోపి,
దవనంబుపొరకలఁ గవిసినమంచునాఁ
బలుచనిచెమట మైఁ గలసి మెఱయఁ,
గలువరేకులు మౌక్తికముల నీనెడి ననాఁ
గన్నుల బాష్పంపుఁగణము లురలఁ,

గీ. వేఁడి నిట్టూర్పుగాడ్పులు విరహవహ్ని
శిఖలు ప్రబలంగ వలవంతచింత నొగిలి
యేకతం బున్నదాని గాజేంద్రతనయఁ
గనిరి లతికాగృహంబులో వనజముఖులు. 44

చ. పలుచని చంద్రికారసము ప్రన్ననిసున్నని తేటక్రొమ్మెఱుం
గులతుదల న్విదిర్చి నెలకొమ్ములకాంతి పసిండినిగ్గుతోఁ
గలిపి యలంతి వన్నె యిడి కాయజునిల్పిన రత్నపుత్రిక
న్నలువ సజీవఁ జేసె నొకొ నాఁ దగు నాతివిభాతి చూడ్కికిన్. 45

సీ. పాంథులహృదయముల్ పల్లటంబులు సేయ
దర్పకుపనిచినదం డనంగ,
విరహిమృగంబుల మఱఁగింపఁ దివిరెడు
కాయసంభవునిమొక్కల మనంగఁ,
గడు నల్గి చైత్రునాగారంబు ముద్రింప
మనసిజు పనిచినయనుఁగు లనఁగ,
సహచరుం డగుగంధవహుఁ గానఁగా మీన
కేతనుపంచినదూత లనఁగ,
నభినవాకారసౌందర్యసుభగలీల
లతిశయంబుగ మెలఁగుచు నసమబాణు
పుష్పలావికాజనములపోలె నెఱసి
కోమలాంగులు పువ్వులు గోసి రెలమి. 46

ఉ. పూవులఁ బ్రోవు లై చిలుకబోదలు కోయిలపిండు మంద లై
తావులఁ గ్రొవ్వు లై యలివితానము గానము తానకంబు లై
కావను బండఁ జాలుటఁ ద్రికాలముఁ గల్గ వరంబుఁ గన్నయ
ట్లై వనరాజి పొల్పగుఁ బురాంతికభూముల నెల్లఁ జూడఁగన్. 47

చ. పొడవుగ నెల్లయుంగళులఁ బ్రోవులు వోసిననూత్నరత్నముల్
కడఁక ననేకవేషములు గైకొని వచ్చినయర్థికోటికిన్
బిడికెఁడు లాదిగాఁగ బలి వెట్టుచు రప్పురివైశ్యభామిను
ల్కడపక హస్తకంకణఝుళధ్వను లొప్పఁగ నెల్లయప్పుడున్. 48

సీ. ప్రత్యగ్రరచనాతి భాసురప్రాసాద
        నిర్జిత గోత్రావనీధరంబు,
ప్రాకారశిఖరాగ్రబంధురమణిగణ
        ద్విగుణితతారకావిభ్రమంబు,
పరిఖాజలాంతరప్రతిబింబితద్రుమ
        స్మారితపాతాళభూరుహంబు,
వరపుష్పసౌరభావర్జితమధుపళూ
        స్వీకృతాశావారణేంద్రగండ,
గీ. మప్సరస్స్పృహణీయలీలాతిశయవి
లాసినీజననేత్రవిలాసజనిత
కుసుమశరబాణవైహ్వల్య మసదృశార్ఘ
నిర్జితాలక ముజ్జయినీపురంబు. 49

సీ. ప్రాణంబు లెడల నభ్యాసంబు సేయుమా
        ర్గం బన నిట్టూర్పు గాడ్పు లెసఁగ,
గవ్యశాలగ నేయి గ్రమ్ముకైవడిఁ గామ
        శిఖిఁ గ్రాఁగి మైదీగె చెమట వొడమ,
మదమనమ్ములు నీరుపడను పెట్టినక్రియ
        వాలుఁగన్నులు బాష్పవారి మునుఁగఁ,

బగ లేదుటయు నెడఁబడురథాంగముచంద
        మునఁ జన్నులుముఖోద్గముగ వడంక,
గీ. ప్రాణ మెడలి నెఱపువడి యొడలు [?]
భూషణములతోడిపొత్తు విడిచి
లాఁతు లైరి సఖులు లలఁతులు వాయని
ప్రాఁత లైరి నిషధరాజసుతకు. 50

గీ. బలిమి రాహు సుధాంశుబింబంబు వెఱచి
పాఱఁ గడు డాసి వెనుకొనుపగిది నొక్క
యెడ సఖులు గూడి చెలరేఁగి యీఁదుచోట
నీలవేణియు మొగమును నెలఁత కొప్పె. 51

సీ. భట్టనారాయణభాషారమాదేవి
        లబ్ధవర్ణుల కర్థలబ్ధిఁ జేయు,
బాణవాగ్భామినీప్రసవమంజరి విశా
        రదుల కలంకారరమణఁ జేయు,
రాజశేఖరభారతీజహ్నుకన్యక
        సుకవీంద్రులకు భావశుద్ధిఁ జేయు,
మాఘవాణీశీతమారుతగతి సార
        మతులకు రోమోద్గమంబుఁ జేయు,
గీ. నని యెఱింగి వారియడుగులు దలఁచి న
మస్కరించి దండి మఱిమురారి
వామనుని గుణాఢ్యు క్షేమేంద్రు నిల నలం
కారవిదులఁ దలఁచి గారవమున. 52

గీ. భూమి నిండె మింటఁ బూర్ణమై కర్కట
మకరమీనరాశిమహిత మైన
హరియశస్సుధాబ్ధి యందులతుంపురు
లనఁగఁ జుక్క లొప్పె నాకసమున. 53

సీ. మకరధ్వజునివిల్లు మధుము వాయుని నిడి
    నము చెంపుగాఁ జేయు నల్లఁ జెఱకు,
మదనుబాణావళి మనము త్రుప్పట్టి పైఁ
    బొలుపారఁ దుఱిమెడుపుష్పచయము,
మనసిజాతునియొల్లి మనము వినోదార్థ
    మై వచ్చి యాడెడుమావిచిగురు,
మరుతేరిహయములు మనయిండ్లలోఁ బంజ
    రంబులఁ బొరలుకీరవ్రజంబు,
గీ. తా ననంగుఁ డట్టివానియలంచుట
యేమి? యతనికడిమి యేమి? యతని
బీర మేమి? ధరణిఁ బిచ్చుక* యలుకేమి
వాలఁగ...... నేమి వాలుఁగంటి[?] 54

సీ. మదవతీగండూషమదిరాభిషేచన
    వడి నంకురించినవకుళములను,
నతివలమృదుపాద హతినూత్నకోరక
    స్ఫురణఁ గైకొన్నయశోకములను,
సుదతులక్రేగంటిచూడ్కి పైఁ బాఱినఁ
    దిలకించి యలరినతిలకములను,
నన్నుల యవ్వీఁగుఁ జన్నుల సోఁకునఁ
    గొమరొందె ననిచిన కురవకముల,
గీ. నెరగఁ జరణములను నెఱికలు విరిసిన
మొగడలందునుండి మొఱయుతేఁటి
కొదమ లెలమిఁ బొంది ఘూర్ణిల్ల నధికవి
భూతిఁ దనరు చూతపోతములను. 55

* పా. యలుమేమి.

చ. మరలఁగఁబోదు రిండ్లకును మా పవునంతకుఁ జేలలోఁ బలం
దిరిగి యొకింత శేఁతవడదే రెడుకామములఁ జెన్ను సేయుచుక్
బిరిగొని క్రొలుగ్రుచులపెల్లునఁ జీఁకటి సెల్లఁ బాచినం
దెరువరు లర్థి గ్రాఁడఁ బఱతేరఁగఁ బామరభామినీజనుల్. 56

శా. ముత్తా కేకుజము ల్పడల్చె? మొగడ ల్మొ స్నేమహీజంబులం
దొత్తెం? బువ్వులు నిండఁగాఁ బెరిగె నే యుర్వీజముల్? పూఁపలక్
మొత్తంబై విలసిల్లె నేధరణిజంబుల్? కాయలం బండులం
జిత్తానందముఁ జేర్చె నేక్షితిజముల్ చెల్వొందఁగాఁ జెప్పుమా! 57

క. మొగములు విరిదమ్ములఁ గుచ
యుగములు గోకములఁ జూడ్కు లుత్పలముల మం
దగతులు హంసలఁ దోలన
రుగుగతిఁ జొచ్చిరి సతు ల్సరోవర మెలమిక్. 58

గీ. వామనానేకపము చక్రవాళకుధర
ధాతుతటము గోరాడుచోఁ దరులు వితిగి
కూలుటయు మింటి కెగసెడుధూళిపోలెఁ
బర్వె నెఱసంజ పడుమఱ పట్టుకొనుచు. 59

గీ. సతులు చల్లఁబోరాడుచో జలకణములు
నెతికురులమీఁద నిండి క్రిక్కిఱిసి చెలువ
మమరెఁ గనుఁగొన నింద్రనీలములతోడఁ
గలయఁ గ్రుచ్చినఁ మౌక్తికంబులునుబోలె 60

సీ. సారథిశతవృద్ధు చక్రంబు లోనగూడి
    జరగవు రథమున సంఘటించి,
యుదకంబుసోఁకున కోర్వనియరదంబు
    చేతికి బిరుసైనతాలివిల్లు,
గతితాఁకు కోర్వక గడగడ వడఁకుచు
    మువ్వంకఁ బోయెడిచివ్వ నారి,

మేను నీయను లేక మొదలాడ నోపక
వర్ణహీనం బైనవారువములు,
గీ. నిట్టిసాధనములు నీకు నెట్టు లొదవెఁ
త్రిపురముల నెట్లు గెలిచితి దేవదేవ!
యనుచు నగజాతచెలు లాడ నలరుశివుఁడు
చిత్త మిగురొత్త మనల రక్షించుఁ గాత. 61

సీ. సుదతులు డస్సినచో నలంతలు వోవ
సొబగుఁ డై చలిమిరి చూపి చూపి,
యువిదలు తిలకించి యున్నచో వేడుకఁ
గొలఁది మీఱఁగ నొజ్జఁ గుదిసి కుదిసి,
సుభగులపెనఁకువచోఁ దాన వలఁతి యై
యొఱుకువ వాసన కెక్కి యెక్కి,
వెలఁదులు ముదమున విహరించుచో సోయ
గంబున వీథులఁ గ్రాలి క్రాలి,
గీ. యతులితం బైనశృంగారరతుల నిజవి
భూతిపాం దాస సేసి తత్పురములోనఁ
జీవలు రేయును నుడుగక తవిలి తిరుగు
మిండఁడును బోలె మందానిలుండు లీల. 62

క. హారగిరి సురగిరి రోహణ
గిరు లీనినకొదమ లనఁగ గృహములు పురి న
చ్చెరు వగును గుడ్యరత్న
స్ఫురణను విలసిల్లి తగినపాడవులతోడన్. 63

ఎఱ్ఱయ—కూచిరాజు. (కొక్కోకము.)

సీ. ఒంట మోహమునఁ గన్గొంట చక్షుఃప్రీతి,
పలుమాఱు నది దలంపంగఁ జింత,

యుడివోనికోర్కిచే నుండుట సంకల్ప,
మొగి గుణస్తుతి నిద్ర యుడిగి పొగడ,
విరహతాపంబున వెగ డొందుటయె కార్శ్య,
మరుచి యేమిటిమీఁదియాశ లుడుగు,
టెంద ఱుండియు వారి నెఱుఁగమి నిర్లజ్జ,
గమనంబు తనయిల్లుఁ గదలి చనుట,
గీ. వలపు తల కెక్కి మది తన వశము గాక
పరవశత్వంబుచే డిల్లఁబడుట మూర్ఛ,
పొందు లేకున్నఁ బ్రాణంబు పోవు ననుట
మృతియు, నని దశావస్థలగతులు నొప్పు. 64

క. చూచుట తలఁచుట కోరుట
కాచుట కృశ మాట రుచులు గానమి సిగ్గున్
ద్రోచుట నడచుట మూర్ఛా
ప్రాచుర్యము మరణ మనఁగఁ బదియు నవస్థల్. 65

సీ. పట్టెకంకటి దూదిపఱుపు ముక్కాలిపీఁట
యగరుధూపము వెలు వైనదివ్వె,
పూలు గంధము గందవొడి పున్గుబరణియ
జాలవల్లిక వన్నెమేలుకట్టు,
తమ్మపడిగ పాన్పు తలగడ చిటిచాఁప
సానతా యడపంపుసంచి గిండి,
గొడుగు పావలు గాజుగుడిగి సున్నపుఁగ్రోవి
గందపుఁజిప్ప బొగాలబరణి,
గీ. గిండిచెంబును చిరుతేరగిన్నె బోన[?]
నిలువుటద్దము వీణియ చిలుక సురఁటి
మిద్దెయిల్లును ముంజూరు మిగిలినట్టి
పంచటోవరి గలకేళిభవనమునను. 66

సీ. పర్వతరయనదీపక్షినామంబుల
        నేకన్నెఁ బిలిచెద రింటివారు?
పొడవు గొంచెము వక్రమును బొందు నేకన్నె
        ...... వక్రములు తొడలు?
పెదధియు నధికంబు పింగళ మై గుంట
        కన్నులు గల్గి యేకన్నె మెలఁగుఁ?
గలకంఠమును బాదకమలంబులును గడుఁ
        గఠినంబులగుచు నేకన్నె కమరు?
గీ. నిదురవోవంగ నవ్వుచు నిడుదయూర్పు
లడర నేకన్నె లేడుతు రళనవేళ?
మీసములు గల్గి చనుదోయిమీఁద రోమ
ములును గల్గును నేకన్నె బొసఁగ దదియు. 67
సీ. పొగకంపు గలుగక మిగుల వెచ్చన గాక
        తెలు పైననీటను జలకమాడి,
కరము పల్చన నున్నఁ గాక పిప్పియుఁ గాక
        మృదు వైనగంధంబు మేన నలఁది,
గడితంబు జిలుఁగు గా కరవదుసైన[?]
        పంచపై వలిపదుప్పటముఁ గట్టి,
చెమ్మ వల్వక వన్నె చెదరక వాసనఁ
        గులుకుపువ్వులు దోఁపి కొప్పు ముడిచి,
గీ. మదనరతికోవిదులు పీఠమర్దకాది
విటులు సల్లాపములు చేసి వేడ్క సేయ
మోహనాకారుఁ డై మరుమూర్తి వోలెఁ
బల్లవుఁడు కేళిమందిరాభ్యంతరమున. 68
సీ. వనరుహానన మనోవాక్కాయకర్మల
        ధవుని దైవముఁ గాఁగఁ దలఁపవలయుఁ,

ప్రత్యుత్తరము లీక పని యేమి చెప్పినఁ
        జెవిఁ జేర్చి వేగంబె చేయవలయు,
నత్తమామలచోట నాప్తభృత్యులయెడ
        మాయాప్రచారము ల్మానవలయుఁ,
బ్రతివాసరంబు శోభితవృత్తిచే నిల
        యంబు గోమయముచే నలుకవలయు,
...   .
...   .
...   .
...   . 69
సీ. వలిపపయ్యెదలోన నిలువక వలిగుబ్బ
        చనుదోయి మెఱుఁగులు చౌకళింపఁ,
బగడంపువాతెఱపై నొకించుక డాఁగి
        మొగమునఁ జిఱునవ్వు మొలక లెత్తఁ,
గొలుకుల ననుగెంపుఁ జిలికించి క్రొవ్వాఁడి
        దిట్ట చూపులు దలచుట్టుఁ దిరుగ,
ననుగొప్పులోపల నునిచినపువ్వుల
        తావి పైకొని తుమ్మెదలను బిలువఁ,
గీ. దొడవులకు నెల్లఁ దొడ వైనతొడవుతొడ
వలపులకు నెల్లఁ దనమేను వలపుఁ దెలుపఁ
బరఁగు కామిని తనవామపార్శ్వమునను
గదియఁగా వేడ్క లెంతయుఁ గడలుకొనఁగ. 70
సీ. హేమవర్ణం బైన నిందీవరద్యుతి
        యైనను దనుకాంతిఁ బూనవలయు,
జరణంబులును హస్తసరసిజంబులు గోళ్లుఁ
        గనుఁగొనలును నెఱ్ఱ గలుగవలయు,

సరసముల్ మృదువు లై చక్రాబ్జము ల్మిన్న
కము లైనవరపాదకరయుగములు,
సమము బింకము నైన చనుదోయి, నల్ల నై
కడ లొక్కకొలఁ దైనకచభరంబు,
గీ. భోజనము నిద్రయును గొంచెమును మొగంబు
నుదరమును జాలఁ బలుచ నై మృదులతనువు
నధికశీలంబుఁ గలకన్య యర్ధాంగిగఁ
జాటి చెప్పిరి పరిణయశాస్త్రవిదులు. 71

ఎఱ్ఱయ—కూచిరాజు. (సకలపురాణసారము.)

ఉ. నీరజనేత్రకృష్ణమృగనేత్రనవారుణనేత్రదృష్టివ[?]
న్నీరదగాత్రు వేదగుణనిర్మలమాత్రుఁ బురాణభారత
స్ఫారకథాచరిత్రు ఘనపాపనికుంజలతాలవిత్రు దు
ష్పారతపస్సమాధిజితశత్రుఁ బరాశరపుత్త్రుఁ గొల్చెదన్. 72

ఎఱ్ఱాప్రెగడ—పెదపాటి. (కుమారనైషధము.)

సీ. ఆడియాసలే కొల్పి యఱవీసమును నీక
యాడుచుండును చేతి కందినట్లు,
మొనసి పద్దులఁ బ్రోకలను[?] వెంటబెట్టుక
మమ్మరించును తనయెమ్మె లెల్లఁ,
గప్పువెట్టినపండ్లు గానరాఁ బల్కుచు
నెఱవుసొమ్ములు చూపి మఱియు నుఱక,
యెన్ని లే వకట తా నీడేర్చినవి యిండ్లు
మాటికిఁ జెప్పుకో నేటి కనుచు,
గీ. రాగిపైఁ బూఁతపూసినరవణములును
* నెఱయలచ్చరిపండ్లకట్టలును చమిరి

* సరిగాలేదు.

నట్టిప్రాఁతల చుట్టలు పెట్టి పెట్టి
తగిలి వల దన్న మానక దాఁచఁబెట్టుఁ
జెప్ప రోఁతలువో వీనిసేఁత లెల్ల. 73

సీ. అలరెడు తెప్ప లల్లార్చినయందాఁక
ననిమిషకన్యఁ గా దనఁగ వశమె?
యమృతంబు చిలుక మాటాడినయందాఁకఁ
గనకంపుఁబ్రతిమ గా దనఁగ వశమె?
నడుఁగక యడు గెత్తి నడచినయందాఁక
గొనబుపూఁదీగె గా దనఁగ వశమె?
కలికి తనూరేఖఁ గదిసి కన్గొనుదాఁక
ఘనవనలక్ష్మి గా దనఁగ వశమె?
గీ. యువిద సఖిమీఁద వెడ వ్రాలి యున్నదాఁక
నొనరు తొలుకారు మెఱుఁగు గా దనఁగ వశమె?
వెలఁదిగుణములు సఖులచే వినినదాఁక
నంగసంభవుమాయ గా దనఁగ వశమె? 74

చ. అలికుల మెల్ల వేణియును హంసములెల్లను మందయానముల్
జలజము లెల్ల నెమ్మొగము జక్కవలెల్లను చన్నుదోయి యా
పులినము లెల్లఁ బెన్పిఱుఁదు పుష్పములెల్లను మేనివాసనల్
పొలఁతుక నాక్రమించుకొనిపోయె నవన్నియు నన్నివంకలన్. 75

సీ. ఈశుచేఁ గాంచి సాహిత్యవిద్య ధరిత్రి
నిల్పినయట్టి పాణిని భజించి,
శ్లోకార్థమునఁ జంద్రజాలు మెప్పించి యి
ష్టార్థము ల్గొన్నమల్లణు నుతించి,
గద్యంబుచెప్పి శంకరునిచేఁ గరములు
ప్రతిభతోఁ బడసినబాణుఁ దలఁచి,

శతకంబుఁ జెప్పి భాస్కరుని మెప్పఁగఁ జేసి
 యురు దేహుఁ డైనమయూరుఁ గొలిచి,
గీ. భవుని మెప్పించి కన్నులు బండిఁ దెచ్చి
వనిత కిచ్చినకాళిదాసునకు మ్రొక్కి
హరుని వినుతులచే బాస లాడఁ జేసి
నట్టిధట్టుని నన్నయభట్టుఁ బొగడి. 76
క. ఉడురాజు కొలువు దీరిన
నుడుగణపరివారసమితి నొఱపుగ ననుపన్
వడి వచ్చుకటికవాఁ డనఁ
బొడచూపెన్ వేగుఁజుక్క పురుహూతుదెసన్. 77
చ. కలసి యొకళ్లొకళ్లు కనుగొంచని వేడ్కలఁ జూచువేళ నె
ప్పలు మఱువయ్యెనే నవియ పాయుట, తత్సుఖపారవశ్యులై
పలుకకయుండు టేటి యలిగి పైకొనకుండుట, యంతె కాని తొ
య్యలియు విభుండుఁ బాయుటయు నల్గుట నాఁగ నెఱుంగ రెన్నఁడున్.
క. కురువిందవజ్రమయ గో
పురకాంతులవలనఁ బ్రొద్దు పొకలురాకల్
పరికింప నరిది యయ్యెను
సరసిజకైరవవికాససంపద దెలియన్. 79
సీ. కొమరువెన్నెలమోసు నమలి ప్రాణేశ్వరు
 కొసఁగి యింపొనరించు నొకచకోరి,
పరపువెన్నెల గుజ్జు బంతెనగూళ్లాడు
 నోలి నెచ్చెలులతో నొకచకోరి,
పాఁ బైనవెన్నెలతేటకేళాకూళి
 నోలలాడుచు నుండు నొకచకోరి,
గట్టివెన్నెల చల్దిగాఁ గట్టి వల్లభు
 నుడురాజుకడ కంపు నొకచకోరి,

గీ. చేగవెన్నెలక్రొవ్వు భంజించి విందు
లొనరఁ జేయును జుట్టాల కొకచకోరి,
పండువెన్నెలపేస మేర్పరచి పతికి
నుబ్బుగా నిచ్చు వేకువ నొకచకోరి. 80
సీ. తంగేడు జెముడుకుఁ దామ రుస్తిత్తకు
 గన్నేరువేళ్లకుఁ గరకకాయ,
ముసిఁడికి శుంఠియుఁ బసుపు సున్నమునకుఁ
 దెఱఁగొప్పఁ బొగడకుఁ దెల్లయుప్పి,
వట్టివేళ్లకుఁ బత్తి వావిలి కొడిసెకు
 నేయి పాలకును వేసీళ్లు దలఁప
జీడికి సెనఁగ మించినవసనాభికి
 జిట్టివేళ్లును నల్ల జీలకఱ్ఱ,
గీ. తైలశశులకు జిల్లేడుపూలసీళ్లు
పనసపంటికి నూనె యావడకు ముస్తి
మిరియ మరఁటికిఁ దెగడకు నరయఁ దుమ్మ
లడరువెలితుమ్మ నేలతంగేడుకు వైరి. 81
సీ. తొలిదొలి గోసినతోరంపుఁ గ్రొవ్విరు
 లించు విల్తునకు మీఁ దెత్తి మ్రొక్కి,
పద్మరాగంబుభసితంబు మంత్రించి
 పువ్వారుఁబోఁడికిఁ బొట్టు వెట్టి,
సంపంగి రేకుల సర్పంబు లిఖియించి
 రాజాస్యకరమున రక్ష గట్టి,
నెఱిఁ బచ్చనివి యెఱ్ఱనివి యైన వొనగూర్చి
 [?]బడసిపుష్పంబుల బడిమి పోసి,
గీ. మదచకోరంపుమఱక నేమఱక ద్రిప్పి
పడఁతికిని దిమ్మికప్పెర వెడలఁ జేసి-

చెలఁగి పూఁదేనియలఁ దేఁటిసిద్ధులకును
వెలఁది యెదుటను జాఱ గావించె నపుడు. 82

సీ. పులుసార చేదు సుప్పును దీపు నొగరును
గణుతింపఁ బానాధికములు గాక,
చిముడంగఁబాఱక చిక్కనై యిగురక
కాటువోవక మఱి కలఁత వడక,
యుడికియు నుడుకక యుండిని క్కమ్మక[?]
పసరువేయక పరిపాటిచెడక,
సంబారములతోడిసంబంధ మెడలక
పొగవువాసన విరిపోటుగాక;
గీ. వింత లై జిహ్వకును రుచు ల్విస్తరిల్లఁ
దగుపదార్థంబు లేడనెడఁ దాము తాము
భోక్తలకు భోజనాసక్తిఁ బొడమఁ జేయ
నిండువేడుకఁ గూరలు వండ నేర్తు. 83

సీ. మన్మథదివ్యాగమమున కోంకారంబు
భూతేశుపాదల పువ్వుదండ,
యల్పశృంగారరేఖార్గళకుంచిక
యధికతమోదంతి కంకుశంబు,
విరహిణీజనమర్మవిచ్ఛేదకర్తరి
యంబరక్రోడదంష్ట్రాంకురంబు,
తారకామౌక్తికతతికి నంచితశుక్తి
దగునంబునిధికి ముత్యాలజోగు,
గీ. మారుపట్టాభిషేకాఖ్యవారికుంభి
చిత్తజుని కోటలగ్గడంచెనపుగుండు
నాఁగ నానాఁటి కభివృద్ధి నారుకొనిన
చంద్రుఁ డుదయించెఁ గాంతినిస్తంద్రుఁ డగుచు. 84

సీ. లావణ్యరేఖావిలాసలీలాకళా
శాసితమానశరాసనుండు,
కుంభినీవహనవిజృంభదోస్స్తంభసం
భావితాశాంతదంతావళుండు,
* దారాత్త దానాంబుధౌతయాచక జాల
దుర్గమదుర్విధకర్దముండు,
నీహారసురవాహినీహారనారద
శారదనీరదస్వచ్ఛయశుఁడు,
గీ. వినుతిసేయంగఁ దనుజదిగ్విజయలటహ
పటహనిర్గుణనిర్ఘాతపటలచటుల
ఘోరనిర్ఘోషవినమితకుమతవిమత
కులకరన్యస్తవిస్తృతనలుఁడు నలుఁడు. 85

సీ. విరిదమ్మిసురఁటుల విసరకే యెలనాఁగ!
యుష్ణాంశుచెలు లవి యుడుకుచల్లు,
వెలఁదిముక్తాహారములు వైవకే సఖి!
యౌర్వాగ్నితోఁబుట్టు లవి యలంచు,
... ...
గీ. చెలఁగి పన్నీరు చల్లకే కలువకంటి!
రాహుదంష్ట్రలు సోఁకినరాజుమేని
కసటుచేఁ బ్రోదియగునవి కాదు మిగులఁ
గాన యువియొల్ల నబల సీగతికిఁ దెచ్చె. 86

సీ. శాత్రవభుజగభుజంగమశాత్రవ
శాత్రవనృపబలసంగరముల,

---

* ధారాత్త?

రిపుపద్మవనపద్మరిపురిపు ప్రళయధా
త్రీనాథపురవర త్రిపురములను,
విద్విష్టగిరిగిరివిద్విష్టవిద్విష్ట
మండలాధీశభూమండలముల,
వైరికైరవవనకైరవవనవైరి
వైరిభూపాలకాంతారములను,
గీ. బొం గడంపఁ ద్రుంపఁ బొగిమార్పఁ గాల్ప నౌ
ర్వానలుండు[?]వృపాంకబాణ
పటుతరానలుండు ప్రళయానలుఁడు ద
వానలుండు ధరణి నానలుండు. 87

సీ. శ్రీ బయల్పడకుండఁ జికురము ల్దనకప్పఁ
గుచచూచుకములకుఁ గొంత యిచ్చె,
లేమి దోఁపకయుండ లెస్సఁగా నడిమికిఁ
గుచములు తమకల్మిఁ గొంత యిచ్చెఁ,
దనువల్లి కనుదృష్టి దాఁక కుండఁగ సాధు
దంతముల్ తమకాంతిఁ గొంత యిచ్చెఁ,
[?]దరబసిరింత లై దాఁటకుండఁగఁ దమ
యలసత చూడ్కుల కంఘ్రు లిచ్చె,
గీ. సంగకము లొక్కమై నున్న సాంగములను[?]
కలిమిలేములు దమలోన సలకరించె
నరయఁ బుత్రోత్సవమున కాయత్తపడెనొ
యనఁగ సతిమేన గర్భచిహ్నములు దోఁచె. 88

సీ. శ్రీసిద్ధి రస్తు శాసితవైరిమండల!
విజయోఽస్తు భువనైకవీరవర్య!
అభ్యుదయోఽస్తు సాహసబలసామగ్ర్య!
కల్యాణ మస్తు నిష్కలుషహృదయ!

శుభమస్తు కారుణ్యవిభవసముజ్జ్వల!
బ్రహ్మాయురస్తు భూపాలతిలక?
అభివృద్ధిరస్తు మహౌదార్యభూషణ!
చిరకీర్తిరస్తు భాసురగుణాఢ్య!
గీ. తుష్టిరస్తు నిజాంకనిర్ధూతకలుష!
పుష్టిరస్తు జగత్త్రయీపూతచరిత!
భద్రమస్తు మహీభారభరణ! నీకు
నధికతేజోఽస్తు తే నిషధాధిరాజ! 89

ఎఱ్ఱాప్రెగడ—పెద్దపాటి (మల్హణచరిత్ర.)

సీ. కువలయకమలాభినవమనోజ్ఞం బయ్యుఁ
బంకజీవనపరిప్లవము గాక,
ఘనసారపున్నాగకమనీయ మయ్యును
గితవగుల్మలిత[?]సంయుతము గాక,
సాధుదానప్రౌఢియాధపం బయ్యును
విశ్రుతఖరసమన్వితము గాక,
రాజితోత్తమజాతిరత్నాంకితం బయ్యు
శృంగారవిటవిదూషితము గాక,
గీ. వరసరోవరచయమును వనచయంబు
నృపచయంబును దివ్యమంటపచయంబు
నెలమిఁ దనుఁ బోలె ననఁబొగడ్తలు వహించె
భువనసారంబు కల్యాణపురవరంబు. 90

చ. గము లగుపద్మరాగములఁ గ్రమ్మమరీచులు చౌకళింపఁగా
గమలవనంబు లెన్నఁడు వికాసము నొందవు వజ్రమౌక్తికా
సమరుచిచంద్రికం గుముదసంఘములం గసుగందకుండునాఁ
గొమ రగుదివ్యరత్నమయగోపురవైభవ మెన్న సేటికిన్. 91

సీ. పగడపుఁగంబాలపచ్చటోవరియును
నపరంజికాళంజి యలరుఁబాన్పు,
బంగారుసకినెలపట్టెమంచంబును
వజ్రపునునుజాలవల్లికయును,
గుంకుమతలగడ ల్గొజ్జఁగిపూఁదెరల్
దరమైనచంద్రకాంతంపుగిండి,
చౌసీతిరతముల సవరనిమేల్కట్టు
దీపించుమాణిక్యదీపకళిక,
గీ. పాసఁగఁ గర్పూరవేది కప్పురపుసురఁటి
నిలువుటద్దంబు రతనంపునెత్తపలుక
తళుకుదంతపు బాగాలు కలికిచిలుక
గలిగి యొప్పారుచవికెలోపలికి నెపుడు. 92

కసవరాజు—తేళ్లపూఁడి. (కళావతీశతకము.)

చ. గురుకుచకుంభము ల్గదలఁ గ్రుమ్మడి వీడఁగ్ర రాలఁ గ్రొవ్విరుల్
కరమణికంకణక్వణనకాచనగధ్వను [?] లుల్లసిల్లఁగా
భరతపుఁబిట్టుకైవడిని బాదికిఁ జేరడివెల్చెలాగునన్[?]
బరిపరిరీతులం జెలఁగు భంగులు మెత్తుఁగదే కళావతీ! 93
చ. ప్రకటితలీలఁ గీ లెడలి పాపటముత్తెపుఁ జేరు మోముపైఁ
దకపికలాడఁ గ్రక్కదలుదంతపుఁ గమ్మలకాంతి మొత్త మై
వికచకపోలభాగముల వెన్నెల గాయుచునుండ నీవు నన్
... ... లాగులు మెత్తుఁగదే కళావతీ! 94

కేతన—మూలఘటిక. (ఆంధ్రభాషాభూషణము.)

ఉ. మెచ్చుఁడు మెచ్చవచ్చునెడ, మెచ్చకుఁ డిచ్చకు మెచ్చు రానిచో,
మెచ్చియు మెచ్చు మ్రింగకుఁడు, మెచ్చక మెచ్చితి మంచుఁ గ్రుచ్చరై

మెచ్చకుఁ, డిచ్చ మెచ్చుఁ గని మెచ్చుఁడు, మెచ్చొకమానమైనచో
మెచ్చియు మెచ్చకుండకయు మెచ్చుఁడు, సత్కవులార! మ్రొక్కెదన్. *95

కేతనప్రెగడ—భాస్కరుని. (కాదంబరి.)

శా. గంధర్వాత్మజ రాజుఁ జూచెఁ బతియుం గాదంబరిం జూచెఁ ద
ర్పాంధీభూతమనస్కుఁడై మరుఁడు విల్లందెన్ బ్రసూనోల్లస
ద్గంధం బొప్పఁగ నెక్కువెట్టి గుణనాదం బాని పుష్పాస్త్రముల్
సంధించెన్ దగఁబాపి యేయఁ దొడఁగెన్ సవ్యాపసవ్యంబుగన్. 96
సీ. దీనిలోపలఁ గొన్నిదినము లుండిన నుష్ణ
కరుఁడైన నట శీతకరుఁడు గాఁడె?
దీనిలోఁ దెరిగినఁ దా నంబురాశిలోఁ
గా దని జలశాయి గాఁపురాఁడె?
దీనితీయనినీరు దివిజులు త్రావిచూ
చినఁ దమయమృతంబు చేఁదు నారె?
దీనితో యమ్ములఁ దీర్థమాడిన నెంత
పాపాత్ములును మోక్షపదవిఁ గనరె?
గీ. యనుచుఁ గొలనినీటియతిశయత్వంబునుఁ
బఱపు పెంపుఁ దీపుఁ బావనతయు
మనుజనాయకుండు గొనియాడి పడివాగె
త్రాట హయముఁ దిగిచి తటియఁ జొచ్చె. 97

కేతన—(కువలయాశ్వచరిత్ర.)

ఉ. కోటతనర్పు చూడ్కుల కగోచర మయ్యెనుఁ దేరు మీఁదఁ బ
ల్మాటున నేఁగుచోటఁ దగులంబడమిన్ రవిమండలంబు నీ

* ఈపద్యము ముద్రిత మగునాంధ్రభాషాభూషణమునఁ గానరాదు. తాళపత్రప్రతులందును గానరాలేదు.

పాటిద యుదయాశైలంబునకుఁ బట్టగుచున్నదిగాక దీనికిం
బాటి యనంగఁ గుజ్జనఁగ బట్టవె యయ్యుదయాస్తశైలముల్. 98

కొండయ—బొడ్డపాటి. (చాటువు.)

సీ. కడఁగి యొక్కడ నైనఁ గదలనియరదంబు
నరదంబుపై నిల్చినట్టివిల్లు,
వింటికిఁ గాఁపుగా విహరించుచక్రముల్
చక్రములను బ్రొద్దుజరపుశరము,
శరమునఁ బొడమినచక్కనిసారథి
సారథిమొగమునఁ జాఁగుహరులు,
హరులసామర్థ్యంబు నరసినశింజిని
శింజినిఁ దరిత్రాడు సేయుబలముఁ,
గీ. బొందువడఁ జేసి దైత్యులపురము లేసి
యఖిలజగములు రక్షించునట్టిజోద
వనుచుఁ గొనియాడుదురు నిన్ను ననుదినంబు
నంగభవభంగ! తిరుకాళహస్తిలింగ! 99

సీ. తొమ్మిదితునుకల నెమ్మిఁ గూర్చినతేరు
సరిజోకఁ గూడనిచక్రయుగము,
నొకముఖంబున గడ్ప నోపనిసారథి
రూపింప రానివారువపుసమితి,
బెడిదంపుదెగలకుఁ బెలుచైనవిలుకమ్మి
గాలిచేఁ బ్రొద్దులు గడపునారి,
పదివంకలై చాయఁ బాఱనిబాణంబు
పడిబత్తెమ్ములు లేనిభటగణంబుఁ,
గీ. బొందువడఁ జేసి దైత్యులపురము లేసి
యఖిలజగములు రక్షించునట్టిజోద

వనుచుఁ గొనియాడుదురు నిన్ను ననుదినంబు
నంగభవభంగ! తిరుకాళహస్తిలింగ! 100
సీ. దేహంబు మిక్కిలి తిరమైనరథము గా
ఘననేత్రయుగము చక్రములు గాఁగ,
నూర్పు లశ్వంబులై యొప్పారుచుండఁగ
[?]దారయుబల్లెంము నూతుండు గాఁగ,
సవ్యాంగ మతిఘోరసాయకంబది గాఁగ
సొరిదిఁ గుంతలములు జోడు గాఁగ,
దలమైనవిహారణస్థలము కార్ముకము గా
నలువైనహారంబు నారి గాఁగ,
గీ. నన్నియును నీమహత్త్వంబ యగుటఁ జేసి
లీలఁ ద్రిపురంబు లేసి గెల్చితివిగాక
నీకు నొరులు సహాయులై నిలువఁగలరె?
యంగభవభంగ! తిరుకాళహస్తిలింగ! 101

బొమ్మయ—నిశ్శంకుని. (వీరమాహేశ్వరము.)

సీ. ఎనిమిదిరూపంబు లేకమై కనుపట్టి
దీపించు నెవ్వానిదివ్యమూర్తి?
గణుతింపఁ దగుదేవగణములయాఁకలి
వెసఁ దీర్చు నెవ్వాని నొసలికన్ను?
రాజసంబునఁ జొరరానిచోటులు సొచ్చి
వడి మేయు నెవ్వానివాహనంబు?
నాణెమై యఱువదినాల్గుపీఠములందు
రాణించు నెవ్వానిరాణివాస?
గీ. మది గనుంగొని పాయ రానట్టిమోహ
మిచ్చు నొదవించు నెవ్వాని యిల్లు విల్లు?

చెరయు నెవ్వానిపలుకులు చేసి యగుచు?
నెందు నెవ్వాని సేవింతు రల్లసురులు? 102

సీ. కడిఁదియుద్ధంబులఁ గదిసి యాఁకలిదీర
మిండఁజూపుల నారగించువాఁడు,
గడియసేపైన నొక్కాడ నూరకుండక
త్రిభువనంబుల సంచరించువాఁడు,
నూఱుతంత్రులవీణె నూతనంబగుక్రియా
హేవాక మొప్ప వాయించువాఁడు,
గోర్లుష్ణదాఁటించి నిర్నిమిత్తంబు[?]
పీఁకునఁ బోరు గావించువాఁడు,

గీ. మునివరేణ్యుఁడు పద్మగర్భునికి నింపు
గొనలు సాఁగంగఁ బుట్టినకొడుకుఁగుఱ్ఱ
చనియె శర్వాణిఁ గొలువంగఁ దనువిలాస
శారదాంబుదవర్ణుండు నారదుండు. 103

మహాస్రగ్ధర. కని రాబ్రహ్మోచ్యుతాదుల్ఘనకనకలతా
గ్రంథిసంబంధిజూటా
వనిఖేలద్బాలచంద్రస్వయముపచయకృ
ద్వర్ణవర్ణప్రభాసం
జనిభాస్వత్ఫాలభాగస్థలసితభసిత
స్థాసకశ్రీసమగ్రా
ననపద్మున్ బుణ్యసద్మున్ జరణనతవిప
న్నాళు శానందికేళున్. 104

సీ. కమలజాండంబులు కందుకంబులు సేసి
యొండొండఁ దాటింప నోపువారు,
విలయవహ్నులఁ బట్టి వెస దండలుగ గ్రుచ్చి
యురమున ధరియింప నోపువారు,

తివిరి సంహారభైరవు నైనఁ బోరిపోవ
నొకమాత్ర వసిమాల్ప నోపువారు,
కాలచక్రక్రియాఘటనంబుఁ ద్రిప్పి యొం
డొకలాగు గావింప నోపువారు,

గీ. ప్రమథవీరులు వివిధరూపములతోడ
హసన లనుఘనతాపనాద్యలఘుగతులు[?]
వెలయఁ గోటానకోటులు కొలిచి వచ్చి
రతఁడు హరుఁ గొల్వ నేతెంచునవసరమున. 105

సీ. కఱకుఁజీఁకటులమూఁకలు నుగ్గునూచగా
నుఱిచి నూఱక త్రాగు నెఱతనంబు,
పొట్టేటిరాయని బొళియంబుఁ గదలించి
వాహ్యాళిఁ గదలెడువైభవంబు,
క్రతుభాగములు దెచ్చి కైతప్పు గాకుండ
వేల్పుల కందిచ్చువెరవుసొంపు,
మూఁడుమూర్తులు దాల్చి యురువుతో జన్నంపు
వేదిపైఁ గొలువుండువిభ్రమంబు,

గీ. నీకుఁ జెల్లు నొరుల నీతోడిసాటికిఁ
బేరు గ్రుచ్చి యెన్న లేరు జగతి
వశమె నిన్నుఁ బొగడ స్వాహావధూకుచా
భ్యున్నతప్రకాశ! యోహుతాశ! 106

సీ. కల్పాంతవార్ధి మోఁకాలిబంటిగ నేయ
తీశ్వరుఁ డొంటిమైఁ దిరిగినాఁడు?
వటపత్రవీథి నెక్కటియున్నబాలు నే
తాపసాధిపుఁడు ముద్దాడినాఁడు?
తనపేర నేతపోధనమౌళి సుస్థిర
స్థితిఁ బురాణంబు సంధించినాఁడు?

హరుని మెప్పించి సంహారకాలుని జయో
న్మాద మేమునిరాజు మాన్చినాఁడు?

గీ. కనియె నటువంటిసంయమీంద్రుని మహాత్ముఁ
దనయునిఁగ నమ్మృకండునిధర్మపత్ని
సహజశివభక్తిరతుని విశ్వప్రసిద్ధ
ననఘకీర్తి మార్కండేయుఁ డనెడువాని. 107

సీ. జడి పట్టుపడగలు, పడగలమీఁదిచోఁ
గదలెడికండ్లును, గండ్ల నడుపు
నూత్రించుజోడును, జోడుపైఁ జరియించు
బంట్లును, బంట్లకుఁ బాయరాని
ధనువును, ధనువుతోఁ దగిలినయరదంబు,
నరదంబుక్రిందికి నరుగునారి,
నారి నిద్రించుబాణము, బాణ మొదవించు
నూతుండ్లు, సూతసంజాతహరులు,

గీ. గాఁగ నద్భుతార్థకరపదార్థావళి
యుల్లసిల్ల నొప్పుచున్న దిపుడు
త్రిపురహరణకరణదృఢదత్తధీరమ
నోరథంబు దేవ! నీరథంబు. 108

సీ. తల్లిదండ్రులతోడి తగు లొల్ల కుండియుఁ
దల్లిదండ్రులతోడితగులు వఱచి,
కందర్పుమీఁదియక్కటికంబు సెల్లియుఁ
గందర్పుమీఁదియక్కటిక మొదవి,
సంసారకేళిప్రసక్తిఁ బోఁదట్టియు
సంసారకేళిప్రసక్తి గలిగి,
సగుణవిశేషయోజనము ఘటించియు
సగుణవిశేషయోజనము మఱఁగి,

గీ. సగము పురుషుండు కంజాక్షి సగము గాఁగ
నర్ధనారీశ్వరాకృతి ననువుపఱచి
హరుఁడు తల్లింగమధ్యంబునందు నుండి
హరివిరించుల కంతఁ బ్రత్యక్షమయ్యె. 109

సీ. దైతేయకాంతల తళుకుఁగెమ్మోవుల
వీటికాశ్రీలకు వీడుకోలు,
వేల్పుటిల్లాండ్రక్రొవ్విదపుఁ జన్నులమీఁది
యలువుఁబయ్యెదలకు నిలువ నీడ,
విశ్వజగత్త్రయీవిజయలక్ష్మీగాఢ
బిరుదోత్సవములకుఁ బెండ్లివిందు,
పరిపంథివాహినీపరిచితపరిభవ
ప్రాప్తిసంకటములపాయుత్రోవ,

గీ. సేసి యెయ్యది విలసిల్లుఁ జిత్రమహిమ?
నది ప్రయోగింప నెత్తె నయ్యచ్యుతుండు
విలయసమయసముద్భూతవిపులదహన
దారుణస్పర్శనంబు సుదర్శనంబు. 110

ఉ. నన్నయభట్టుఁ గావ్యరచనావిధిఁ, దిక్కనసోమయాజి న
చ్ఛిన్నమహత్త్వసంవిహితశేముషి, నెఱ్ఱయ ప్రెగ్గడన్, సము
త్పన్ననవప్రబంధరసభావన, నింపునఁ బ్రార్థనాంజలుల్
మున్నుగ నాత్మలోఁ దలఁతు ముప్వుర ముప్వురఁ బోలుపుణ్యులన్.

సీ. పులినంబుతోలుచూలు పుండరీకాక్షుని
యవతారభేదంబు కవులరాజు,
బహుపురాణగ్రంథభారతసంహితా
పరిగుంభనక్రియాపండితుండు,
కల్జీవన్నియవాఁడు కౌరవాన్వయకర్త
శ్రుతు లేర్పఱించినసూత్రధారి,

సిద్ధనీవారముష్టింపచాభ్యతుండు
శుకునికూరిమితండ్రి సకలవేది,
గీ. కాళికేయుండు యోజనగంధిపట్టి
తత్త్వనిర్ణేత ఘనతపోధర్మరాశి
నైమిశారణ్యమునిసభాభూమి కెలమి
నేఁగ నొకవాఁడు వ్యాసమునీశ్వరుండు. 112
సీ. పులుఁగురాయఁడు తమ్మికొలఁకులచెలికాని
బండిబోయనితోడిపాలివాఁడు,
పన్నగస్త్రీలను బాలిండ్లపసుపాస
మగిడింప నోపినమగలమగఁడు,
దంభోళి కొకయాకతాఁకుఁ గానిక సేసి
యమృతంబుఁ దెచ్చినయావఘుండు,
వినతముద్దులపట్టి వనధిచెంగట బోయ
పగకు నాఁకలి గొన్నభవ్యబలుఁడు,
గీ. పక్షములు దాల్చి వచ్చినపసిఁడికొండ
యట్టు విలసిల్లు మేటి వాహనము గాఁగ
నడచె హతశేషదేవసైన్యములు దాను
నసురకులమర్దనుండు జనార్దనుండు. 113
సీ. పైఁడిచాయలతోడిపక్షసంపుటముల
మెలఁగుతేజాలతేరు గలుగునతని,
మొక్కరితుమ్మెదలకు మకరందరసధార
లొసఁగుపీఠమునఁ గూర్చుండునతని;
సత్కవీంద్రుల మానసములలో విహరించు
కొమరాలి కింపులు గులుకునతని,
దిక్కులు నాల్గింట లెక్క దప్పక యొప్పు
నాననంబుల మాటలాడునతనిఁ,

గీ. గనిరి యింద్రానలాంతకదనుజవరుణ
పవనభవసఖేశానపూర్వకము గాఁగ
నమరు లందఱు మధుకైటభాసురేంద్ర
మదవిమర్దకనాభిపద్మజుని నజుని. 114
సీ. ప్రణవపీఠిక నెక్కి భాసిల్లు నేదేవి
యామ్నాయహేమహర్మ్యాగ్రవీథిఁ ?
జరియించు నేదేవి సహజారుణజ్యోతి
రానందమూర్తి యై బ్రహ్మనాడి?
నేదేవి తవణిల్లు నిచ్ఛాక్రియాజ్ఞాన
శక్తిభేదమున విశ్వంబు నిండి ?
తోడునీడయుఁ బోలెఁ దులకించు నేదేవి
యెల్లకాలంబు విశ్వేశుఁ గూడి ?
గీ. యట్టిదేవి జగన్మాత యఖిలవంద్య
నిఖిలవిద్యాకళేశ్వరి నిత్యమహిమ
నొకటియును శ్రీగళునిక్రేవ నుల్లసిల్లు
నలఘుకల్యాణశుభగాత్రి యద్రిపుత్రి. 115

గంగరాజు—చిరుమూరి. (కుశలవోపాఖ్యానము.)

క. హరిదాసుని వనవాసునిఁ
బరిచితపరమోపవాసు భాసురహాసున్
సురుచిరనిగమాభ్యాసున్
విరచితకాశీనివాసు వేదవ్యాసున్. 116
సీ. పదపద్మరజమునఁ బాషాణపుత్రికఁ
బూఁబోఁడిఁ జేసినపుణ్యుఁ డితఁడు,
బాలుఁ డై హరధనుర్భంగంబు సీతకు
నుంకువ సేయునిశ్శంకుఁ డితఁడు,

మణిమయం బైయున్న మాయాకురంగంబుఁ
గడఁగి చంపినవేఁటకాఁ డితండు,
కట్టాణిముత్యంబుకైవడి మున్నీరు
బాణాగ్రమున నిల్పుప్రౌఢుఁ డితఁడు,
గీ. ప్రబలదశకంఠపటుకంఠనిబిడవిపిన
దహనకీలాయమానదోర్దండచండ
చటులకోదండనిర్ముక్తశరనికాయుఁ
డితఁడు గాకుత్స్థవంశాబ్ధిహిమకరుండు 117

గంగాధరుఁడు—కాకమ్రాని. (బాలభారతము.)

గీ. అట యుధిష్ఠిరుఁ డప్పంకజాక్షి ధౌమ్య
దత్తవహ్నిధూమకందళితశిఖులు[?]
మగువఁ గూడిన రాయంచ మధుపశబల
నలినములఁ బోలెను బ్రదక్షిణంబు సేసె. 118
ఉ. ఆంధ్రకవిత్వతత్త్వసముపంచితకీర్తిం దిక్కయజ్వ నీ
రంధ్రతరప్రభావనిధిఁ బ్రస్తుతిసేయుదు [?] నుల్లస
త్సాంద్రగభీరమంజులతరగర్జితవిభ్రమభవ్యభంగిసై
రంధ్రిక యైనచాటుమధురస్ఫుటబంధురవాగ్విజృంభిగన్. 119
శా. ఆలజ్జావతి ధౌమ్యపంపున శిఖివ్యాలోలకీలాలిపై
నోలి న్వ్రేల్చినలాజరాజి పవనప్రోద్ధూతవారాశివీ
చీలోలోద్ధతవిద్రుమాటవి నధిక్షేపించుకట్టాణిము
త్యాలో నాఁ గనుపట్టె నట్టియెడ నవద్రాజహంసంబుగాన్. 120
క. ఇంద్రప్రస్థం బనుపురి
సాంద్రమహేంద్రాశ్మకాంతిసంతతులను ని
స్తంద్రం బై విలసిల్లెను
చంద్రాతపధవళచంద్రశాలాయుత మై. 121

గీ. ఇంద్రమణిజాలకములందుఁ జంద్రముఖుల
వాలుఁగన్నులు యమునయావర్తములను
మెలఁగి యాడెడువాలికమీ లనంగ
......కనుపట్టు నీపట్టణంబునందు. 122
సీ. కైవార మొనరింతు గంభీరసాహిత్య
ఘంటాపథోద్భాసుఁ గాళిదాసు,
వర్ణింతు నుద్వేలవాణీసుధాపూర
పాథోధిపరిబాణు భట్టబాణుఁ,
బ్రణుతింతు నుద్దండభాషాసమాక్షిప్త
హారబాహుకేయూరుఁ డగుమయూరు,
సన్నుతిఁగావింతుఁ జాటుధారాప్రౌఢిఁ
గోమలతాయత్తు సోమదత్తు,
గీ. భక్తి నంజలి రచియింతుఁ బ్రవరసేన
భాస శివభద్ర భవభూతి భట్టహర్ష
భారవి మురారి హేరంబ చోరులకును
మఱియుఁ దక్కినసుకవుల మదిఁ దలంతు. 123
శా. క్రీడాలోలత దంతకోరకశిఖం గీలించి భూచక్రమున్
గ్రోడగ్రామణి మించి యెత్తి ఘను లత్యుద్రానుమోదంబునన్
జూడాభోగము లెత్తి చూడఁగ దిశాశుండాలరాణ్మండలిన్
వ్రీడం బొందఁగఁ జేయుదంతిముఖు నిర్విఘ్నార్థ మై కొల్చెదన్.
శా. చంచత్కేళిసరస్తటీమరకతచ్ఛాయాకదంబంబు గ్రొ
మ్మించుల్ సోఁకినఁ దమ్మిలిమ్ములను గిమ్మీరంబు లై యుంట సం
ధించున్ వాసనఁ జంచరీకములు మందీభూతసందేహతన్
సంచారించుచు నల్లకల్వవిరులన్ ఝుంకారశంకారు లై. 125
శా. ధారాపాతవిభాతిశీతకరకాంతస్ఫారగేహంబు లీ
యూరం జంద్రిక మీఁదఁ బర్వ నురుచున్[?]వ్యూఢాంబుధారాళతన్

చేరన్ జాతకపంక్తి చిత్రములు రంజిల్లన్ మయూరంబులున్
సారస్యంబుల లాస్యము ల్మెఱయు నుత్సాహించి భూపాలకా! 126

సీ. పురుహూతవిస్ఫూర్తి భూమండలం బెల్ల
భుజవిటంకంబునఁ బూనినాఁడు,
గీర్వాణదుర్వారుఁ గేళిదానవుఁ గొట్టి
విజయలక్ష్మియుక్తి వెలసినాఁడు,
లచ్చిసెచ్చెలికాని లలితోరుపీఠికఁ
బొడమినపూఁబోఁడిఁ బొందినాఁడు,
నవయుగద్వీపభూనాథచూడారత్న
మిత్రశాసనలీల మెఱసినాఁడు,

గీ. విమలకీర్తిమందాకినీవీచినికర
పూరపాతాళమర్త్యవిబుధనివాసుఁ
డై కరం బొప్పు సోమాన్వయప్రభుండు
చారుకీర్తి పురూరవశ్చక్రవర్తి. 127

శా. మత్తారాతిమహాంధకారపటలీమార్తాండుఁ డుద్ధాటికా
దత్తోద్యత్తురగావళీఖురపుటోత్పన్నక్ష్మాధూళికా
యత్తాంభోధి యయాతిఁ జెప్పఁ దగు నుద్యద్వజ్రధారాప్రభా
జిత్తేజున్ సితకీర్తికైతకదళశ్రీనూతనాంభోదమున్. 128

గీ. వరుఁడు కెంగేల నక్కన్యచరణపుటము
సన్నెకంటిపై నిడ నొప్పె శత్రుయువతి
చూడమాణిక్యములమీఁదఁ గూడఁ జేయు
లీలఁ బ్రకటింపఁ బూనినకేళి మెఱయ. 129

క. శబ్దార్థరసవిశారదు
శాబ్దికమూర్ధన్యు శబ్దశాసనబిరుదున్
శబ్దాయమానవిస్ఫుర
దబ్దఘటారభటి నన్నపార్యునిఁ దలఁతున్. 130

శా. శ్రీరామాయణకావ్యకల్పనవిరించిన్ వేదఘంటాపథో
ద్ధారప్రౌఢమనీషిసర్గమునిమార్తాండున్ దపఃకీర్తిల
క్ష్మీరమ్యున్ భువనైకవంద్యుఁ డగువాల్మీకిం గవిగ్రామణిన్
ధారాళస్థిరభక్తియుక్తిఁ దలఁతున్ దత్త్వజ్ఞచూడామణిన్. 131

శా. సంసారార్ణవపారగుం బరమహంసవ్రాతచూడాపదో
త్తంసంబున్ శ్రుతిసంకరోద్దళనపాథఃక్షీరభేదక్రియా
హంసంబున్ జగదేకవంద్యు జలదశ్యాము న్మహాపాతక
ధ్వంసాభారతు భారతామృతనిధిన్ వ్యాసున్ బ్రశంసించెదన్. 132

గణపయ—రాయసం. (సౌగంధికాహరణము.)

శా. అంతంతం గబళింపఁగాఁ గడఁగె బాలార్కున్ ఫలభ్రాంతి, వే
శంతోల్లంఘనకేళి దాఁటెను సరస్వంతున్, మహాదానవా
క్రాంతారామమహీరుహంబుల నుదగ్రక్రీడఁ ద్రుంచెన్, హనూ
మంతుండున్ గపియు న్నవింగపులె సామాన్యాటవీచారముల్? 133

గౌరనకవి—(నవగ్రహస్తవము.)

ఉ. మ్రొక్కులయిక్క కాంతిగలముప్వురువేల్పులమూర్తి చీఁకటిన్
మెక్కెడిమిత్తి పద్మములమేలు నవగ్రహరాజు మింటిపై
నెక్కెడుమానికంబు దినమేలిక సింహవిభుండు ముక్తిపెన్
జక్కెర యిందుమిత్రుఁడు ప్రసన్నత మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడిన్.

చ. హరుతలపూ చకోరములయామని పాల్కడలుబ్బుమందు శ్రీ
వరునిమఱంది తారకలవల్లభుఁ డిందిరతోడఁబుట్టు వం
బురుహముదాయ కల్పలతప్రోది యనంగునిమామ యేవిభుం
డరయఁగఁగర్కటేశుఁడమృతాంశుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్.

చంద్రమౌళి—(హరిశ్చంద్రకథ.)

చ. అలసత టొంకు నాస్తికత యాయతచింత యయుక్తికారితా
కలనము దీర్ఘసూత్రము వికాసముఁ బొందమి దుర్వ్యయంబు పె

ల్లలుక నిరర్థకార్యరుచి యర్థమతిచ్యుతి మంత్రహాని ప్రా
జ్ఞాలవెలి శాంతసౌఖ్యకృతిశూన్యత నా నివి రాజదోషముల్. 136

చిక్కయ—చందలూరి. (నాసికేతోపాఖ్యానము.)

సీ. అమృతోపమానంబు లగునన్నములతోడ
బహువిధశాకసూపములతోడఁ,
బాయసాపూపజాంబాలికంబులతోడ
విమలహైయంగవీనములతోడ,
షాడబంబులతో రసావళ్లతోడను
ఘనశర్కరాపానకములతోడఁ,
గదళికాద్రాక్షాది మృదుఫలంబులతోడ
వడియాలతోడఁ బచ్చడులతోడఁ,
గీ. ప్రకటముగ దుగ్ధమథితతక్రములతోడఁ
బ్రియము దళుకొత్త షడ్రసోపేతముగను
భాసురంబుగ నారగింపంగఁ జేసె
నారఘుక్షోణివిభుఁడు బ్రాహ్మణుల నెల్ల. 137
సీ. ప్రాలేయకిరణబింబస్ఫూర్తిఁ దలఁపించు
విశదంపుఁదనుకాంతి దిశలు ప్రాఁక,
జిగి నిండఁ దొలఁకెడుచిగురుటాకులసొంపు
వాటించుఘనజటాభరము మెఱయఁ,
గాంచనమౌంజీవికాసంబు గెడగూడి
చెలువు సూపుచు మృగాజినము దనరఁ,
గమనీయకోమలకరపయోరుహమునఁ
బ్రకటితం బగువిపంచిక దలిర్ప,
గీ. హరికథాలాపశోభిత మైనయట్టి
యాననమ్ము ప్రసన్నత నలరుచుండ

గగనమునసుండి సమవర్తిసదను వచ్చె
నమరసంయమివరుఁడు విద్యాగురుండు. 138
సీ. బహువిధపరిమళభరితోదకంబులఁ
జెలువంబు శోభిల్ల జలకమార్చి,
నిండారుపండువెన్నెలసోయగము నవ్వు
పసిఁడికమ్ములవెల్లపట్టుఁ గట్టి,
కబరిభారంబునఁ గన్నెచెంగలువలు
పసమీఱఁ గొనలు దోఁపఁగఁ జెరివి,
తీండ్రించు పసిఁడిదీధితులచే నమరెడు
నవరత్నమయభూషణములు దొడిగి,
గీ. మృగమదము గుంకుమంబును మేళవించి
గంధసారంబు మైదీగెఁ గలయ నలఁది
శ్రీలు మెఱయంగఁ బరిణయోచితముగాఁగ
సఖులు కైసేసి తెచ్చిరి చంద్రముఖిని. 139
సీ. రాజితరత్నదర్పణతోరణంబులఁ
గడు శోభితము లైనకలువడముల,
మానితకనకరంభాస్తంభపంక్తుల
భాసురోజ్జ్వలపతాకాసమృద్ధి,
నిర్మలస్ఫురితమాణిక్యకుంభంబుల
మెండైనచిత్రంపుమేలుకట్లఁ,
బ్రకటితనూత్నమౌక్తికరంగవల్లుల
రమణీయపరిమళద్రవ్యసమితిఁ,
గీ. దనరు నగరంబు నుతనిరంతరవిభూతి
నతిశయంబుగఁ దగ నలంకృతు లొనర్చి
బహుపదార్థంబు లొడఁ గూర్చి పరిణయమున
కాయితముసేసి రంత వా రనుపమముగ. 140

సీ. లక్ష్మిఁ గొల్లాపురి లంక శాంకరి విశా
  లాక్షిఁ గాశికను వింధ్యమున దుర్గఁ,
గన్యఁ గన్యాకుబ్జఁ గామరూపంబునఁ
  గామాక్షిఁ గంచిని గామకోటి
మండలిఁ బుండ్రక మాణిక్య దత్తవా
  టమున నార్యావర్తకమునఁ ద్రిపుర,
జాలంధరంబున జ్వాల హేమచ్ఛత్ర
  పురి మహాయోగ శ్రీగిరిని భ్రమర,
గీ. విరజవిరజహుంకృతిపీఠ[?]సింహ
శమున నరసింహికను గాశ్మీరమున వాణి
నుజ్జయిని మహాకాళిని నున్నతముగఁ
జూచువారలు జముపురిఁ జూడ రెందు. 141

సీ. వర్ణితప్రాకారవప్రరత్నప్రభా
  వ్యూహకిమ్మీరితవ్యోమతలము,
వివిధవాదిత్రభైరవరావపూరిత
  ప్రవిమానతరదిశాభాగసమితి,
బహుళదంతావళప్రాలంబఘంటికా
  టంకృతోల్లాసిఘంటాపథంబు,
కమనీయరూపరేఖాకళావిభ్రమ
  ప్రకటితాబ్జాననారత్నపేటి,
గీ. సహజధర్మార్థకామమోక్షప్రసిద్ధి
సన్నుతౌదార్యఖేలనాజన్మభూమి
సకలసంపద్విలాసవిస్తారహసిత
రాజరాజపురంబు వారణపురంబు. 142

చౌడయ్య—గంగరాజు. (సాముద్రికశాస్త్రము.)

క. ఉదరంబు దర్దురోదర
సదృశం బై జఘన మతివిశాలం బైనన్
సుదతీరత్నంబున క
భ్యుదయంబుగ ధరణి యేలుపుత్త్రుఁడు పుట్టున్. 143

క. కడు నిడుదయుఁ గడుఁ గుఱుచయుఁ
గడు వలుదయుఁ గడుఁ గృశంబుఁ గడు నల్లనిదిన్
గడు నెఱ్ఱని దగుమెయి గల
పడఁతిని గీడనిరి మునులు వరమునిచరితా! 144

చౌడయ్య—గంగరాజు. (నందనచరిత్ర.)

సీ. కురులు వ్రాయుటయును గొదమతుమ్మెద లయ్యెఁ
  గన్నులు వ్రాయంగఁ గలువ లయ్యె,
నధరంబు వ్రాసిన మధురబింబం బయ్యె
  గళము వ్రాయుటయును గంబు వయ్యెఁ,
జనుఁగవ వ్రాసినఁ జక్రవాకము లయ్యెఁ
  జేతులు వ్రాసినఁ జివురు లయ్యె,
నడుము వ్రాయుటయును నవలత యై యొప్పెఁ
  బొలుపారఁ గటి వ్రాయఁ బులిన మయ్యెఁ,
గీ. దరుణితొడలు పాదతలములు వ్రాసినఁ
గరికరములు హల్లకములు నయ్యె
నేమి వ్రాయుఁ దలఁచి యేమి వ్రాసితి నని
మదనవిభ్రమమున మనుజవిభుఁడు. 145

క. కులమున బలమునఁ జలమున
నలవునఁ గార్యమున సదృశు లగువారలతో

బలిమి యొడిగి సామముగాఁ
దలకొని చేయుటది నీతితత్త్వజ్ఞులకున్. 146

గీ. దొడ్డముత్తియంబు తోరంపుఁబటికంబు
వెండిగుండు మొల్లవిరులచెండు
రసముగులిక కప్పురంబునకరుడు నా
సొంపు మిగిలి వేగుఁజుక్క వొడిచె. 147

సీ. బచ్చెనరయోవరి బంధాలమేల్కట్టు
సకినలమంచంబు జమిళిపఱుపు,
నిలువుటద్దము హరినీలపుగద్దియ
పటికంపుగిండి పొంబట్టుసురఁటి,
పసిఁడిపావలు వెండిపడిగంబు ముత్యంపు
జాలవల్లిక కెంపుసానతాయి,
పగడంపుదివియకంబము వజ్రములతట్టు
మరకతమయ మగుమధువుకుడుక

గీ. గరిగ పోఁకయొత్తు బరణి సున్నపుఁగ్రోవి
కప్పురంపుఁబెట్టె గాజుకోర
తనువు నునుపు గలుగుతడి యొత్తుమడుఁగులు
నాది యైనవాని నలవరించి. 148

చ. ముదిమికి మందు వాక్కలిమి [?] ముంగలిజిహ్వా తపఃఫలంబు స
మ్మదమునివాస మింపుగని మారవికారముప్రోది కామినీ
వదనవిభూషణంబు జనవశ్యము హాస్యరసాబ్ధి లాస్యసం
పదయుదరస్థలంబు మధుపానసుఖంబు జగత్త్రయంబునన్. 149

గీ. వికసితం బైనమోమున వెండికోరఁ
గదిసి మధు వొక్కయొత్తున సుదతి గొనిన
మగువమొగ మచ్చునను శశిమండలంబు
చెలువముగఁ జేయఁ బెట్టింప జేర్చినట్లు. 150

ఉ. వెన్నెలయూపుకప్పురపువేలుపువజ్రపుబొమ్మలెల్లఁ దాఁ
బన్నిన నొప్పులెప్ప మనఁ బంకజమధ్యమునందుఁ బొల్చి క్రే
గన్నుల బ్రహ్మఁ జూచి చిలుకం బలికింపుచు నున్నవాణి యు
ద్యన్నవశబ్దభావరసతత్త్వము మత్కృతి కిచ్చు నెప్పుడున్.[?] 151

తిక్కన—(విజయసేనము.)

సీ. అరిమానసమ్ములు పరికొని యేర్చు నె
వ్వనియుజ్జ్వలాకారవైభవంబు?
బుధుల లజ్ఞానతఁ బొందునట్లుగఁ జేయు
నెవ్వనిపాండిత్య మెసక మెసఁగ?
నెట్టిమాన్యుల నైన నెవ్వని వితరణం
బులు వంది (జనుల) చాపల మొనర్చు?
వనితాజనముమానధనముఁగోల్పుచ్చు వి
చ్చలవిడి నెవ్వానివిలసనంబు?

గీ. అట్టివిజయసేను నభిరామమూర్తి వి
ద్యానిరూఢమతి వదాన్యవరుఁడు
మధురవిభ్రమైకనిధి యను జగమెల్ల
నతఁడు చిత్రగుణసమగ్రుఁ డగుట. 152

ఉ. అల్లనఁ దొండ మెత్తి శివునౌదలయేటిజలంబు పుచ్చి సం
ఫుల్లతఁ బాదపీఠకముపొంతన యున్నసహస్రనేత్రుపైఁ
జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణ సేయునట్లు శో
భిల్లుగజాననుండు మదభీప్సితసిద్ధికరుండు గావుతన్. 153

శా. ఉత్సాహప్రభుమంత్రశక్తుల నజేయుం డై పరీక్షించినన్
దిత్సావ్యగ్రుఁడు గాక విగ్రహముచో దేశంబుఁ గాలంబు సం
పత్సామగ్ర్యముఁ జూపి శక్యము దెసన్ బ్రారంభి యై భూప్రజా
వాత్సల్యార్థమనస్కుఁ డైన (పతి) శశ్వచ్ఛ్రీసమేతుం డగున్. 154

క. కిసలయకదళీబిసబిం
బసుధాంశుప్రాయవస్తుబహువిధరూపో
ల్లసము మద ముద్రుప నజుఁ డొక
యసమాకృతిఁ దాల్చె ననఁగ నంగన యొప్పెన్. 155

చ. కొనిరొయద మున్న బండరులు కోటుల కమ్ముదు; రమ్మఁ బూని తె
చ్చినసర కెంతపెద్దవెల చెప్పినఁ గొంద్రు తగంగ నిచ్చి; న
చ్చినవెలతీర్చి లక్ష్మి తమచెప్పినయట్టులచేయుసొంపు పే
ర్కొన గణుతింపరాదు; పురికోమటులం బ్రణుతింప నొప్పదే? 156

శా. గీర్వాణాచలసాను వాత్మరదనక్రీడాహతం బైన న
య్యుర్వీరంధ్రమునం దనంతఫణరత్నోద్యత్ప్రభ లుర్వి దృ
క్పర్వం బై పొది గట్టి పేర్చిన మదిం గంబంబ యంచున్ గన
ద్గర్వోన్మీలితనేత్రుఁ డై మెఱయువేదండాననుం గొల్చెదన్. 157

క. పరధనపరాంగనాజన
పరిహారముపరమధర్మపథ మందురు స
త్పురుషులు మఱవక వీనిం
బరికింపుము వినకు మెపుడు పైశున్యంబుల్. 158

సీ. మదనవశీకారమంత్రదేవత దృష్టి
గోచరమూర్తిఁ గైకొనియె నొక్కొ?
సితకరబింబనిస్స్రుతసుధాధార ని
తంబినీరూపంబుఁ దాల్చె నొక్కొ?
విధికామినీశ్రేష్ఠవిజ్ఞానపరసీమ
భాసురతనులీలఁ బడసె నొక్కొ?
శృంగారనవరసశ్రీవిలాసోన్నతి
సుందరాకారంబు నొందె నొక్కొ?
గీ. కాక యొకవధూటికడుపునఁ బుట్టిన
భామ కేల యిట్టిరామణీయ

కంబు గలుగు ననుచుఁ గన్నియపై మహీ
పాలసుతుఁడు దృష్టి పఱపె నర్థి. 159

గీ. మహిమ చెడదు స్వామ్యమాత్యసుహృత్కోశ
రాష్ట్ర దుర్గ బలపరాయణులకు
నీవు నిదియు నెఱిఁగి కావింపు సప్తాంగ
సంగ్రహంబు నీతిశాస్త్రనిపుణ! 160

తిప్పరాజు—కుడిచెర్ల. (కాంచీమాహాత్మ్యము.)

గీ. అరుణమణిదీప్తు లంతంత నతిశయిల్ల
విమలశశికాంతరోచులు విస్తరిల్లఁ
గావ్యబుధగురుసంగతిగలిగి పురము
సూర్యసోమవీథులు కడు సొంపు మిగిలె. 161

గీ. కనకభూధరశిఖరానుకారు లగుచు
నాపురంబున నొప్పారు గోపురములు
సంతతాధ్వగమనపరిశ్రాంతు లైన
చంద్రసూర్యులవిశ్రమస్థలము లట్లు. 162

మ. జ్వలదగ్నిప్రథమానతేజుని భరద్వాజున్ వినిర్ధౌతవ
ల్కలభాస్వత్పరిధానుఁ బింగళజటాలంకారుఁ గృష్ణాజినో
జ్జ్వలసంవ్యానుఁ దపఃకృశీకృతతనున్ శాంతాత్ము బ్రహ్మైకని
శ్చలచిత్తున్ విజితేంద్రియున్ బ్రముదితస్వాంతున్ గృపావంతునిన్.

సీ. పద్మరాగప్రభాభాసురపటల మ
కాలసంధ్యారాగలీలఁ బెనుపఁ,
గాశ్మీరకనకనిర్గతదీప్తి యసమయ
బాలాతపస్ఫూర్తిఁ బరిఢవింప,
హరినీలరుచులు గస్తురిప్రోవులును నవా
రంభనీలాభ్రవిభ్రమముఁ జేయ,

వజ్రమౌక్తికహిమవాలుకాదీప్తులు
నిర్నిశాచంద్రిక నిర్వహింపఁ,
గీ. చతురబహువర్ణపట్టవస్త్రప్రభాతి
నిర్జలదజాలసముదీర్ణనిర్జరేంద్ర
చాపలక్ష్మి రచింపఁ బ్రశస్త (దీప్తి)
(వి)తతి నొప్పారు నప్పురి విపణివీథి. 164

సీ. మహనీయతరయాజమాన మంత్రంబులు
జపియించుముఖచతుష్టయము దనరఁ,
భావననవనీత పరిలేపనంబున
మెఱుఁ గెక్కియున్నత్రుమ్మేను వెలుఁగ,
బహుచిత్రమృదుసూక్ష్మపక్ష్మశోభిత మైన
హరిణాజినోత్తరీయంబు మెఱయ,
శ్రీవత్సలాంఛనశ్రీమూర్తిచింతన
సంభృతానందబాష్పములు దొరుగ,
గీ. శారదాదేవి, సావిత్రి, శ్రద్ధ, తుష్టి,
మతియుఁ, గుశసూత్రకాంచిదామములు వెట్ట
నెమ్మిఁ గొలువంగ దర్భాసనమ్ముమీఁదఁ
జూడ నొప్పెఁ బితామహసోమయాజి. 165

ఉ. సహ్యముఁ గాంచె వాణి వనసైరభ సామజ సింహ గండకా
సహ్యము సిద్ధసాధ్యసురచారణకిన్నరసన్మునీశ్వర
గ్రాహ్యము శృంగసంశ్రితకిరాతవధూశ్రుతదివ్యయోషిదై
తిహ్యము నగ్రభూసుఖితతిగ్మమయూఖరథోపవాహ్యమున్. 166

తిమ్మయ—కుంటముక్కల. (శైవాచారసంగ్రహము.)

సీ. కపిలవర్ణముగోవు కడు నొప్పు నంద నా
జనియించెఁ దద్గర్భమున విభూతి,

నల్లనిమొదవు వర్ణన కెక్కు భద్ర నాఁ
దద్గర్భమున భసితంబు పుట్టె,
వెల్లనిధేనువు వేపారు సురభి నాఁ
గలిగె భస్మంబు తద్గర్భమునను,
పాగ(డ)చాయ గలయావు పొలుచు సుశీల నా
క్షారంబు గలిగెఁ దద్గర్భసరణిఁ,
గీ. చిత్రతరవర్ణరుచులు ప్రసిద్ధిఁ దాల్చు
గిడ్డి సుమనోభిధాన మంగీకరించుఁ
బ్రభవ మొందెఁ దదీయగర్భమున రక్ష
పంచముఖముల ని ట్లుద్భవించె భూతి. 167

త్రిపురాంతకుఁడు—రావిపాటి. (అంబికాశతకము.)

ఉ. ఆదిమశక్తి యీతరుణి యాద్యకుటుంబిని యీకుమారి ము
త్తైదువ యీతలోదరి చిదాత్మక యీసతి విశ్వమాత యీ
పైదలి సర్వలోకగురుభామిని యీచపలాక్షి యంచు బ్ర
హ్మాదులు వచ్చి నిచ్చలు హిమాద్రికి ని న్నెఱిఁగింతు రంబికా! 168

ఉ. కూడెదు వెండ్రుకల్ నిడుదకూఁకటఁ బ్రోవుగ బొడ్డుపై వళుల్
జూడగ దోఁపఁ గ్రొమ్మొలకచన్నులు మించు దలిర్ప సిగ్గునన్
జూడఁగ నేరముల్ మెఱుఁగుఁజూపుల నీవ హిమాద్రియింట నీ
వాడుటశూలికిన్ మనమువాడుటగాదె తలంప నంబికా! 169

ఉ. భారతి వై సరోజభవుపాల వసించి రమావధూటి వై
నీరజనాభుఁ జెంది ధరణీధరనందన వై మహేశ్వరుం
గోరి వరించి తమ్మ! నినుఁ గొల్వక యూరక యేల కల్గు సం
సారసుఖంబు లీమనుజసంతతికిం దలపోయ నంబికా! 170

త్రిపురాంతకుఁడు—(ఉదాహరణము.)

ఉ. పాములు హారముల్ నెలయుఁ బాపటసేసయు నేఱు మల్లికా
దామము తోలు దువ్వలువు దట్టపుబూదియుఁ జందనంబు మై
పూమునఁ జాల నందముగ సన్నిధి సేసినజాడఁ గంటి నే
నామదిలోఁ గుమారగిరినాథుని శైలసుతాధినాథునిన్. 171

త్రిపురాంతకుఁడు—(తారావళి.)

మ. అమితధ్వాంతతమాలవల్లిలవనవ్యాపారపారీణదా
త్రము సౌగంధికషండకుట్మలకుటీరాజీసముద్ఘాటన
క్రమనిర్వాణధురీణకుంచికయొ నాఁగం బెంపున న్నీకళా
రమణీయత్వము చూడ నొప్పెసఁగుఁ జంద్రా! రోహిణీవల్లభా! 172

మ. చరమక్ష్మాధరచారుసింహముఖదంష్ట్రాకోటియో నాఁగ నం
బరశార్దూలనఖంబు నాఁగఁ దిమిరేభప్రస్ఫురద్గర్వసం
హరణక్రూరతరాంకుశం బనఁగ నుద్యల్లీల మీరేఖ ని
త్యరుచిన్ బోల్పఁగఁ బెంపగున్ విదియచంద్రా! రోహిణీవల్లభా! 173

మ. పొలకయ్యంబులఁ గల్గుముద్దుటలుకన్ బుష్పాయుధారాతి మ్రొ
క్కులఁ దీర్పన్ దలమీఁదఁ గాన నగునీ క్రుమ్మేను పుణ్యాంగనా
తిలకం బైనభవానిపాదనఖపంక్తిం జెంద డెందంబులోఁ
దలఁతా చుక్కలతోడిమక్కువలు చంద్రా! రోహిణీవల్లభా! 174

మ. రతినాథుం డనుమాయజోగి చదలం త్రైలోక్యవశ్యాంజనం
బతియత్నంబునఁ గూర్చి మౌక్తికమయం బైయున్న పాత్రంబునన్
మతకం బేర్పడఁ బెట్టి దాఁచె నన నీ మధ్యంబునన్ మచ్చ సం
తతమున్ గన్నులపండు వై వెలయుఁ జంద్రా! రోహిణీవల్లభా! 175

దుగ్గన—దగ్గుఁబల్లి. (నాసికేతోపాఖ్యానము.)

సీ. పాండ్యకేకయచోళబర్బరపాంచాల
బంగాళలాటనేపాళగౌళ,

గాంధారసౌవీరకాంభోజకాశ్మీర
హేహయాభీరబాహ్లీకవిదేహ,
మగధమద్రవిదర్భమాళవకేరళా
శ్మంతకకుంతలమత్స్యవత్స,
కరహాటవరహాట కర్ణాట శకలాట
కుకురకోసలకాశకురుకరూశ,

గీ. సుహ్మసౌరాష్ట్ర ఘూర్జరశూరసేన
చేదిసింధుయుగంధరచేకితాన
యవనబహుధానమలయాలకాంగవంగ
తెంకణాంధ్రకళింగాది దేశములకు. 176

దుగ్గన—దగ్గుఁబల్లి. (శివకాంచీమాహాత్మ్యము.)

సీ. క్షోణి నభంబులు మాత్రించిన ట్లింద్ర
చాపంబు చాప మై సంఘటింప,
బ్రహ్మాండభాండంబు పగిలించుగర్జలు
సింహనాదస్ఫూర్తిఁ జేయుచుండ,
సౌదామనీదామజాలము ల్దిక్కుల
స్వప్రతాపానలజ్వాలలుగను,
నాహార్యహారిణోద్యదశనిసంఘంబులు
దివ్యాస్త్రవితతులు తేజరిల్ల,

గీ. నాశుశరవృష్టిశరవృష్టి నఖిలలోక
బాధకోద్రిక్తభీష్మశుంభత్ప్రతాప
మార్చి నర్జునయుతశిఖండ్యభివర్ధ [?]
నాఖ్యవర్షర్తునారాయణాఖ్యమూర్తి. 177

సీ. బంధూక మడరించెఁ బరపయ్యె గేదంగి
కడిమి పుష్పితమయ్యెఁ గ్రంథి పూచె,

నర్జునం బలరాతి నరవిందములు కేర
భూస్థలి సేఱులు పుక్కిలించె,
గండూపదము లుబ్బెఁ గలఁగె హంసచయంబు
నటియించెఁ గప్పలు నమిలి చెలఁగెఁ,
జాతకంబులు మించె సాగరం బెడయించె
హరిగోపములతోడ నాడె లేళ్లు,

గీ. మత్తభృంగంబులకుఁ దేనె రిత్త యయ్యె
గండుఁగోయిల కూఁతలు గట్టుకొనియె
చూలుకొన స్వాతి చూటిఁబోదువ[?]
విష్ణునకు నిద్రపోయెడువేళ యయ్యె. 178

దేచిరాజు—రాపరది. (గ్రంథ మేదో?)

మ. ఘనవప్రోపరిభాగకేతుకషణన్ గంజారిబింబంబు కం
దిన దంచున్ బురిముగ్ధభామినులు ప్రీతిన్ గందువోఁ దోమఁ జం
దన మర్థింగొని లీల నీలరుచిమత్కాంతోరుహార్మ్యంబు లె
క్కిన నంభోదతటిల్లతావితతమాడ్కిం బొల్తు రుద్యద్గతిన్. 179

దేవరాజభట్టు—(హరిశ్చంద్రకథ.)

ఉ. అంబుధు లాలవాలము దిగంతము లాకులు కూర్మశేషవ
ర్ష్మంబులు కందమూలములు చక్రపుఁగొండలు కోట నాఁగ హ
ర్షంబున విష్ణువిగ్రహకుజంబునఁ జుట్టి పెనంగి మిన్ను పు
ష్పంబుగ నబ్జజాండ మనుపండును బండు ధరిత్రి వల్లి యై. 180

చ. సురనిచయంబు ద్రోచి నహుషుం డటు లేలక యున్న రాక్షసు
ల్వరుసల వచ్చి చూఱకొని వాసవు పట్టిఁ బట్టు కున్న శ
ర్వరి గనుమూయఁ గన్నఁ ద్రిదివం బనునారడి నల్పజీవ మై
యరుగక భూమి నున్న నమరావతి యూడగు నయ్యయోధ్యకున్. 181

నరసింహభట్టు—ఆమదూరి. (షోడశరాజచరిత్ర.)

శా. జంఘాలప్రతిభాను లార్షకవితాసంఘాతు లాశుక్రియా
సంఘుప్రష్టులు సంఘశఃకలశజుల్ సాహిత్యసర్వంకషుల్
సంఘుర్షార్తులు కాక కాకవులు లత్యుంబే హలిగ్రామఘా
ణంఘూణైర్యకళరణ్యబల్బజ[?]నిబంధల్ మత్కుటాక్షేక్షకున్[?] 182

నాగనాథుఁడు—పశుపతి. (శ్రీవిష్ణుపురాణము.)

ఉ. మాసర మయ్యె నంత మధుమాసము పాంథవిలాసినీజన
త్రాసము పుష్పబాణనవరాజ్యవిలాసము వల్లరీవధూ
హాసము మత్తకోకిలసమంచితపంచమనాదమంజిమ
వ్యాసము జీవలోకహృదయంగమసౌఖ్యవికాస మెంతయున్. 183

నన్నిచోడఁడు—(కళావిలాసము.)

క. తలపోయఁగ రుచు లాఱును
గలుగును వాతంబుఁ గ్రిమియుఁ గఫముం జెడు నాఁ
కలి పుట్టు దగయుఁ జెడుఁ ద
మ్ములము పదార్థంబు రాగమూలము ధరణిన్ 184

చ. తొడవులు పెట్టి సంభ్రమముతోఁ దిలకించు మడుంగు గట్టుఁ బై
పడఁ దడ వోప దిం పెఱిఁగి పట్టును నేర్పులు గట్టిపెట్టుఁ బ
ల్కెడు నెడఁ దొట్రుపా టొదవుఁ గింకకుఁ జేగిలు, మేన్ సమర్పఁగాఁ
జిడిముడి బొందుఁ గాంత పతిఁ జేరినఁ గూరిమి గల్గె నేనియున్. 185

సీ. పృథులవిశ్వంభరారథమున కెదురుగాఁ
బూన్పించె నెవ్వాఁడు పువ్వుఁదేరు?
కాంచనాచలకార్ముకమునకు సాటిగాఁ
జేపట్టె నెవ్వాఁడు చెఱకువిల్లు?

నవిరళపాశుపతాస్త్రమునకు వాఁడి
  మిగిలించె నెవ్వాఁడు చిగురుఁదూపు?
నతులితామరదానవాదిబలంబుల
  గెలిపించె నెవ్వఁ డయ్యళిబలంబు?
గీ. నట్టిజగజెట్టి మన్మథుం డఖిలలోక
ములకు వెఱగొంగ జీవులమూలకండ
యతనియిలు సొచ్చి వెడలనియతఁడుఁ గలఁడె?
యతనియమ్ములఁ బడకున్న యతఁడుఁ గలఁడె? 186

క. శ్రీమంతుఁడు గుణవంతుఁడు
ధీమంతుఁడు రూపయుక్తుఁడు ధీరుండు కళా
ధాముండును గావలయును
దా మహిఁ గాముండు కామతంత్రవివేకి! 187

పద్మకవి—(జినేంద్రపురాణము.)

సీ. హరినిలయంబును హరినిలయంబును
  విషధరాఢ్యంబును విషధరాఢ్య,
మప్సరోమయమును నప్సరోమయమును
  వనవిలాసమును బావనవిలాస,
మున్నతకరిశృంగ మున్నతకరిశృంగ
  మిందుకాంతప్రవ మిందుకాంత,
మురుకలనకులంబు నురుకలనకులంబు
  నంశుకాంతద్యోతితాంశుకాంత,
గీ. మొనర నవశతసాహస్రయోజనోన్న
తమును బదివేలుయోజనా లమరువలము
గలిగి కనకాద్రి కిన్నూటఁ గలిగి తనరి
ప్రథిత మై యొప్పు మందరపర్వతంబు. 188

పెద్దిరాజు—పొన్నాడ. (ప్రద్యుమ్నచరిత్ర.)

సీ. అమృతంబులోనికందంతయుఁ బోఁదోమి
  కొని పూర్ణచంద్రుండు దనరనేని,
విధుమండలంబున విధిచేత దళవంబు [?]
  గని పూవుఁదూపులు వ్రాలెనేని
శృంగారరససరసీజాతు లైనకో
  మలమృణాళంబులు వొలిసెనేని
పసిఁడికుంభములకు బ్రభవించి మించు జ
  క్కవకవ బోదలు గలిగెనేని,
గీ. మెలఁత నెమ్మోము చెన్నున మించవచ్చుఁ
బొలఁతిచూడ్కుల పొలపంబుఁ బోలవచ్చు
నింతిమృదుబాహువుల దొరయింపవచ్చుఁ
జెలువచనుఁగవ జిగి సరిసేయ వచ్చు. 189

శా. అవ్యాయామపురారు లక్షుభితపారావారు లక్షీణపు
ణ్యవ్యాపారసురేంద్రు లగ్రహణచంద్రాదిత్యు లస్థావర
ప్రవ్యక్తామరభూరుహంబు లచతుర్భావాననబ్రహ్మ లా
దివ్యద్వారవతీపురిం గలుగు ధాత్రీపాలు రెల్లప్పుడున్. 190

చ. ఇతవులయందు నెల్లతన మేపును సొంపును మవ్వమున్ జిర
స్థితిఁ జెలువొందనో చివురుసేనలకున్ బెనుప్రాపుగా సమా
తతముగఁ బెక్కు నిక్కడలు దాల్చినమాధవలక్ష్మియో యనన్
సతతము నొప్పెఁ జూడఁ బురనందనసుందరపాదపావలుల్. 191

చ. ఇలకు నుపేంద్రుతోఁ దగిలి యీశుఁడు వేల్పులపిండు వెండిగు
బ్బలికిని బైఁడికొండకును బాలెము నిచ్చలుఁ జేయు చంద్రసూ
ర్యుల నిలఁ దెచ్చిరో యనఁగ నొప్పగునప్పురిహేమరత్నమం
డలిఁ దగి నాగభోగపరిణాహము లయ్యెడి దేవగేహముల్. 192

సీ. కమనీయచిత్రసంగతగతిక్రమముల
దిగ్గజాదులనడ ధిక్కరించి,
లాలితగంభీరలఘుతరప్లుతముల
హరిణసంఘంబుల నపహసించి,
సవ్యాపసవ్యసంచరణమహోద్ధతిఁ
బంచాననక్రీడఁ బాడిచెఱచి,
మహితనిరాయాసమద్యాజవంబుల
ననిలప్రయాణంబు నతికరించి,
గీ. సముచితాన్వర్థపూర్ణవేగములచేతఁ
గెరలి వచ్చి తలంపులఁ గిక్కురించి
హేతిమాడ్కి నుప్పరముల నెసక మెసఁగి
పంచధారలఁ గలహయపంక్తు లడరు. 193
మ. కలయం గాడ్పునఁ దూలి పుప్పొడి దివిం గప్పందు మారుండు వే
డ్కల నారామరమావసంతులఁ గడంకం బెండ్లి సేయించుచో
వెలయం బట్టినయుల్లభంబుపగిదిన్; వేమాఱుఁ దద్భూమిపైఁ
జెలువొందింపుచు రాలుఁ బుష్పవితతుల్ చేకొన్నప్రాలో యనన్.
క. కోటలతుద మకరప్రభ
దీటుకొనం బర్వి పరులదృష్టికి నొప్పున్
పాటించి మేఱు దివి రవి
ఘోటకముల కఱుఁడు పసురుకొలిపినభంగిన్. 195
సీ. గజయాన మెలఁగినగతి యైనఁ బైపడ
గద్దించి తర్కించి కలఁక నొందు,
మానిని యల్గినమాడ్కిఁ దోఁచినఁ దేర్ప
నుంకించి భావించి యుమ్మలించుఁ,
చపలాక్షి కెమ్మోవిఁ జవిగొన్నయట్లైనఁ
జెమరించి చర్పించి చిన్నవోవు,

మదవతి కౌఁగిలి గదిసినయట్లైనఁ
బులకించి తేటి సంచలత నొందుఁ,
గీ. దన్ను నొఱసినఁ గోర్కులు తగులుగొలుపు
నోలిఁ దనలోన నన్నరపాలసుతుఁడు
మాన మాఁటాడ గంభీరమహిమ సడల
లజ్జ గడివోవ ధైర్యంబు లావు డిగఁగ. 196
క. ద్విజశుశ్రూషాపరవశు
లజనితపరివాదు లభినవాకృతులు[?]మహా
సుజనచరిత్రులు ధీరులు
భుజవిక్రమధనులు ఘనులు పురిశూద్రజనుల్. 197
సీ. నెలఁతుకచూడ్కి వెన్నెల గాసినఁ గుమారు
వీక్షణాంభోనిధి వెల్లివిరియఁ,
బతిచూడ్కి తామరల్ పరువంబు నొందఁ దొ
య్యలిచూపు టలులు చిట్టాడుచుండ,
సుదతిచూపమృతంపుసోన యై కురిసిన
వరుదృష్టి యనిమిషత్వమునఁ బొంద,
నధిపుదృష్టి ప్రవాహంబు పెల్లడరిన
నింతిదృక్మీనంబు లీఁతలాడ,
గీ. వధుసఁగౌతుకకల్లోలవలన మొలయ
రాగమకరందమత్తత ప్రజ్వరిల్ల
సంచితధ్యాన మనుప్రకాశము తలిర్పఁ
జిఱుతసి గ్గనువల్లలోనఁ జిక్కువడక. 198
సీ. పరువంపువిరులపైఁ బొరసి యొండొకవనం
బులసౌరభంబులఁ బొరపుసేయుఁ,
బక్కువాసినపువ్వుఁబదువుతోఁ జెరలాడి
యిలకు నేవ్యంకంబు లలవరించుఁ,

గ్రొవ్విరులను దిరుగుచువడి పుప్పొడిం
దలిరాకులకు నింతచెలు వొనర్పఁ,
దనుపారఁ గొలఁకులఁ దగ నాడి వనకేళి
జనులపైఁ బులకలఁ జాదుకొల్పఁ,
గీ. తేరి మకరందములఁ దొలఁకించి మించి
మొనసి తేఁటీగెలకుఁ జిఱు ముసురు గురియ
నప్పురారామముల నెల్ల నలసగతుల
మలసి సొంపారు నింపారుమారుతంబు. 199
క. పురగోపురశిఖరంబులఁ
గర మరు దై పద్మరాగకలశము లమరున్
జరమాచరమాద్రులపై
సరిఁ బున్నమఁ దోఁచుసూర్యచంద్రులభంగిన్. 200
సీ. బహువర్ణరత్నప్రభాతతి దివికి నొ
ప్పుఁగ వసంతశ్రీవిభాతి గాఁగ,
నగ్రస్థితాంగనాస్యామోదములు దివ్య
సరిదబ్జములకు వాసనలు గాఁగ,
రమ్యస్థలములు నిర్జరులచూడ్కికిఁ గొమ
రా [?] గదాకరములలాగు గాఁగ,
రజతకుట్టిమకాంతి రాజరోదుల కెదు
రరుగుచుట్టపుఁబిండువరుస గాఁగ,
గీ. సరసలీలావిలాసవిస్ఫురణ గలుగు
రమణిరమణులచే నిప్డు గొమరు మిగిలి
పొడవు సొబగును గలిగి యప్పురమునందు
ధర్మనిర్మితహర్మ్యము లొప్పిర్మి నడరు. 201
మ. బహువస్తుక్రయవిక్రయక్రియలు సంపత్ప్రాప్తికై కాకయున్
విహితాచారము లైనచందముల వర్ణింపంగ నింతంత నా

మహిలో రా దని చెప్ప నొప్పుదురు ధీమంతుల్ కుబేరాధికుల్
మహిమోదాహరణంబు లప్పురముకోమ టెల్ల లక్ష్మీస్థితిన్. 202
సీ. ప్రాఁతిరియే యింకఁ గల్గు శీతవెన్నెలనిగ్గు
లుగ్గువెట్టెద నీకు నూరకుండు,
మునుపుగ్గా నీకిత్తు మురువువెన్నెల సోఁగు
సంతసంబున నుండు జాలి మాని,
వేగిరింపకు నీకు వెలఁదివెన్నెలక్రొవ్వు
గుడిపింతుఁ జిన్నారికడుపు నిండ,
నిట్టిముచ్చట వాయ నీఁదింతుఁ బండువె
న్నెలవెల్లిఁ బలుమాఱు నిన్నుఁ జేరి,
గీ. కూయకుండు మీరు సంతుష్టిఁ గూరినపుడు
శీతలం బగువెన్నెల చిగురుఁబాన్పు
నందు నిడి నిద్రవుచ్చెద ననుచు నాద
రించె బిడ్డల నొకచకోరీపురంధ్రి. 203
సీ. మించినగతులు సాధించి యింద్రునికి మా
ర్కొని యున్నకాల్గలకొండ లనఁగఁ,
చేతనత్వంబులు చేకొని రవికిఁ గొ
మ్ములు చూపుచీఁకటిమొన లనంగఁ,
జే కల్గి యలుల కనేకదానము లిడ
మెలఁగుతమాలభూమిజము లనఁగఁ,
జిత్రరథోధర్యసిద్ధు లై [?]గాడ్పుతో
మోహరించినకారుమొగుళు లనఁగ,
గీ. నెల్లచందంబులను కడు నెసక మెసఁగి
పొగడు నెగడును బడసి యప్పురిఁ జరించుఁ
దమ్ముఁ జూచిన సిరియుఁ బుణ్యంబు నొసఁగఁ
దావలం బైనభద్రదంతావళములు. 204

గీ. రత్నగర్భగర్భరత్నంబు లవ్వీట
నర్థిఁ బుట్టుచుఁ గొనియాడ మరగి
వీథి వీథి నెప్పుడు విలసిల్లు నా నాప
ణముల వివిధరత్నసమితి వెలుఁగు. 205

గీ. రాయుచున్న ఘనపయోధరములు గలిగి
నడుము లోకకొంత బయ లయి బెడఁగు మిగిలి
చూడ నొప్పారురేఖలసొంపు మెఱసి
కోటకొమ్మ లమరు వీటికొమ్మలట్లు. 206

చ. లలితలతాంతపల్లవశలాటు ఫలాంకితభూజరాజి సం
కులబహుచిత్రవర్ణపటకూటకుటీపటలంబుగా లతా
మిళితవిలాసు లై చెలువుమీఱుఁ బురీవనముల్ జగజ్జయా
కలితరమాభిరామనవకామమహాశిబిరంబులో యనన్. 207

శా. లీలం గాముని నోమఁ బోవు నెడఁ గేళీనందనం బెంతయున్
జాలన్ వాసన కెక్కు, నొండొరువు లోజం బల్కుచోఁ జిల్కపిం
డాలో నాల్కలతొక్కఁ దక్కఁ, జని నీరాడంగ నంభోజినీ
రోలంబంబులు చొక్కు, వీటిసతులన్ రూపింప సామాన్యమే? 208

సీ. వలరాజు పోసినవిలునారువోలె బం
ధురము లగుచెఱకుఁ దోఁటలకును,
నలువచేఁ బెరిగి దీనుల కీగి యును లేని
కల్పకంబులు వోనిక్రముకములును,
మాధవుం డేదిన మవ్వపుఁబొరలయే
త్తైఱి నివ్వటిలునాకుఁదీగెలకును,
పర్జన్యసత్కృతిఁ బసిఁడి పండెడుచేల
నంగఁ జేర్చినరాజనంబులకును,
గీ. డెట్టుపలు గట్టి నీటితోఁ దేలిపాఱు
తమ్మిపుప్పొళ్లఁ బ్రోవు లై తనరుచుండు

ననిన నవ్వీటిచెఱువుల యతిశయంబుఁ
బుడమిలో నింక నేమని పొగడవచ్చు? 209

ఉ. శీలములీల, లంగములుచేకొని క్రాలెడు వేదముల్, కలా
జాలము మన్కిపట్లు, యతిసజ్జనసంపదలిట్టు, లర్థిపూ
జాలలితప్రభావములు, ...
వేలుపుఁబిండుపండువులు, వీట ధరామరు లుత్తమస్థితిన్. 210

పెమ్మన—భావన. (అనిరుద్ధచరిత్రము.)

గీ. అన్నిదినములు నీభంగి నఖిలలోక
సమ్మదావహ మై మహోత్సవము జరుగ
నుత్తమక్షత్రవిహితశాస్త్రోక్తసరణి
శాంతవిఘ్న మై పెండిలి సంపతిల్లె. 211

గీ. అభినవము లైనముక్తాఫలాక్షతములు
హస్తపంకేరుహముల నిండారఁ బట్టి
జాణజగజెట్టి యగుపంచబాణుపట్టి
చేరి నించె నుషాదేవి శిరముమీఁద. 212

క. అభిషేకోత్సవలీలా
విభవానంతరమునందు వెన్నునిమనుమం
డభినవవిలేపనాంబర
విభూషణస్రక్కలాపవిభ్రాజితుఁ డై. 213

సీ. అర్జునప్రీతియు నర్జునఖ్యాతియు
నిగిడింప ఘగిడింప నేర్పుగలిగి,
యక్రూరచరితంబు నక్రూరదురితంబు
భూషింప దూషింపఁ బొం దెఱింగి,
కుబ్జావలేపంబుఁ గుబ్జావరూపంబు
ధరయింప విరియింప నెరవు గలిగి,

గోపాలచయమును గోపాలభయమును
    బాలింపఁ దూలింపఁ జాలి వారి,
గీ. వారి కెదిరినరిపువీరవరుల నమర
మానినీహారనాయకమణులఁ జేయఁ
బటుపరాక్రమకేళిసంపదలఁ బొలిచెఁ
దరమె వర్ణింపఁ గృష్ణాభిధానవిధులు? 214

చ. అసమవతంసనీలజలజాకృతిఁ గైకొని యొప్పె నెంతయు
న్వసుమరహోమధూమములు నిర్భరలీలమెయిన్ హవిశ్శమీ
కిసలయలాజసౌరభవికీర్ణసమస్తదిశాముఖంబులై
కుసుమశరాసనాత్మజునకున్ రజనీచరరాజపుత్త్రికిన్. 215

క. ఆంగిరస భార్గవులునుం
జెంగట మంత్రంబు సెప్ప శ్రీపతిమనుమం
డంగనగళమునఁ గట్టెను
మంగళసూత్రంబు సర్వమంగళయొదురన్. 216

క. ఆసాయ మాప్రభాతము
వాసరయామినులు హృదయవర్ధితరాగ
వ్యాసంగంబునఁ దరుణియు
రాసుతుఁడు భజించి రెల్లరతిసౌఖ్యంబుల్. 217

గీ. ఇగముచే నంబరం బెల్ల నివముకొనఁగ
నుష్ణకరుఁడును గరము లొయ్యొయ్యఁ జాఁచి
తాను ననలాశఁ జరియింపఁ బూనె ననిన
నెంత యనవచ్చు నింక హేమంతమహిమ? 218

సీ. ఇరులు దర్పము మానఁ దిరముగా మంత్రించి
    జగముపై నడరినజడ నడంచి,
జలజాతగృహములతలుపు లొయ్యనఁబుచ్చి
    మెలపుమైఁ దేఁటుల మేలుకొలిపి,
సొంపున మెఱుఁగారుచుక్కలఁ బోఁజాగి
    పేర్చుకైరవములబింక మడఁచి,
రజనికిఁ బతి యైనరాజుపై కందించి
    చక్రవాకముల కుత్సవము నొసఁగి,
గీ. దెసల కెసకంపుఁదెలువులు దీటుకొలిపి
సకలజంతులు మోదసంజనకలీల
దనదు రుచిరారుణాంశులు వినుతి కెక్క
నుదయధరణీధరముమీఁద నొప్పె నినుఁడు. 219

సీ. ఉచ్చైశ్శ్రవంబును, నురుమదసురభిక
    పోలపాళీవిలోలాళికలర
వాన్వితమై వాలునభ్రశుండాలంబు
    వాహనంబులు, వీరవైరిభీష
ణాంశుల మించునూఱంచులకైదువు,
    కొమరారు పరివార మమరగణము,
పట్టణదేవియుఁ బౌలోమి, యాగతి
    నెల్లభోగములకు నెల్ల యగుచు,
గీ. విలసదమరీకరాంభోజవీజ్యమాన
చామరానిలసంచారచలితచారు
చికురభారుఁడై చూడఁగఁ జెలువు మిగిలె
వేయుఁగన్నుల నింద్రుఁ డీవిభుఁడు తరుణి. 220

సీ. ఉదయార్కరుచిఁ బోర నొలిచికొన్నట్టిమ
    వ్వమునఁ జెంగావిగోవణము మెఱయ,
వెన్నెల జరిగొన్న విద్యుల్లతలమాడ్కి
    యజ్ఞోపవీతంబు లఱుతఁ బొలయ,
నను కైనకుసుమఁ బెట్టినపల్లవంబుల
    చాయ సన్నపుగుజ్జుజడలు గ్రాలఁ,

గందువోఁ జనశేటఁ గడిగినశశిరీతి
　　నెడకేల ముత్తెంపుగొడుగు దనర,
గీ. జగతిఁ దనుకాంతి యసమయచంద్రికావి
భాతిఁ బ్రసరింప దివినుండి పార్థివేంద్రు
కొలువునకు వచ్చె సభయెల్ల నెలమిఁ జూడ
నారదుఁడు సర్వలోక విహారశీలి. 221
సీ. ఉప్పరం బెగయంగ నొదవినవెరవున
　　నడిసన్నరోహణశైల మనఁగ,
వినతాసుతాకృతి వినువీథి పర్వెల్లు
　　బాలభానుప్రభాపటల మనఁగఁ,
జైతన్యసంపదాస్పదభాతి దివిఁ బర్వు
　　శాతమన్యవచాపభూతి యనఁగ,
జలధి నుండక మింటఁ జరియించుటకుమూర్తి
　　బొలుపు దాల్చినరత్నపుంజ మనఁగ,
గీ. వివిధమండనభవవిభావిభవజటిల
నిఖిలదిక్చక్రవాళుఁ డై నిరుపమాన
జవసముల్లాసగగనసంచారగరిమ
చెలువు నెలవయ్యె నప్పు డప్పాలుఁగుఱేఁడు. 222
సీ. కమనీయవప్రసంకలితనానారత్న
　　ధామకిమ్మీరితవ్యోమతలము,
సౌధాగ్రవిహరణాసక్తబింబాధరా
　　విజితఖేచరవధూవిభ్రమంబు,
లీలావనీపుష్పలోలాళికలనాద
　　రచితమన్మథధనుర్జ్యారవంబు,
పరిఖాంబుపరివర్తకరవిడంబితవార్ధి
　　సంచారిజీమూతసంచయంబు,

గీ. మహితవితరణనృపతికుమారతిలక
హసితగీర్వాణసర్వంసహారుహంబు
విపులసౌభాగ్యపుష్పలావీవిలాస
కలితరథ్యాంతరము ద్వారకాపురంబు. 223
సీ. కరిముఖుండు లిఖించెఁ గల్యాణలేఖలు
　　కనకపట్టికల లోకముల కెల్ల,
వివిధశిల్పానల్పవిన్యాసరచనల
　　వేది శృంగారించె విశ్వకర్మ,
కైసేసి యప్సరఃకాంతాజనంబును
　　బెరిమతో నేతెంచెఁ బేరఁటంబు,
పంచమహాశబ్దభరిత మై విలసిల్లె
　　నంకురార్పణమహోద్యమవిభూతి,
గీ. భార్గవుఁడు దానవాన్వయప్రథమగురుఁడు
కాలసంసిద్ధికై నిల్పె గడియ (కొడుపు)
(శాస్త్రసరణిని) దేవతాసంయమీంద్రు
లాచరించిరి పుణ్యాహవాచనంబు. 224
చ. కలమవనప్రతానములు గాచుటకై చనుదెంచి యింపులం
జిలికెడుమంజురీతి విలసిల్లఁగ నార్చుచు ముద్దుఁబల్కులన్
జిలుకలఁ దోలి పైఁ జెమరు చెందఁ గొలంకుల కేఁగి చిల్కలం
జిలుకల నాడుచుందురు చెన్నుగఁ బామరబాలికాజనుల్. 225
క. కల్పితమణిఘృణిరచనా
కల్ప మగువివాహవేదికామధ్యమునన్
గల్పోక్తవిధానంబున
వేల్పించిరి యదుకుమారు వేల్పుందపసుల్. 226
ఉ. కాంతనితాంతరత్నపరికల్పితశిల్పములన్ ద్రికాలమున్
వింతతెఱంగులన్ దనరి విష్ణుపదోల్లిఖవైజయంతికా

సంతతము లుల్లసిల్ల సిరిచాను యుహార్నిశముల్ వెలుఁగ న
త్యంతముఁ జూడ నొప్పుఁ గను నప్పురిలోనిగృహప్రతానముల్. 227

చ. కులకుధరాపహాసిపురగోపురశేఖరరత్నదర్పణం
బుల వలరాచపోఁడుములు పోలఁగఁ జూచి తలంపు ప్రాణనా
థులదెసఁ గూర్చి యత్తఱిన తోడి వయస్యలు చూడ సిగ్గునన్
జెలు వెసలారఁగ న్నగుల జిక్కులు దీర్తురు సిద్ధకామినుల్. 228

సీ. కుసుమంబుఁబోలి పొల్పెసఁగు పొక్కిలిడిగ్గఁ
గుఱుపట్టుపుట్టంబు నెఱికఁ గట్టి,
కమనీయనవరత్నఖచిత మైయొప్పుప
సిండిపీఠమునఁ గూర్చుండఁ బెట్టి,
గన్నెరాకుశరంబు కరపల్లవమునకు
రక్షాప్రయోజనార్థముగ నిచ్చి,
దీవించి కాశ్మీరతిలకమధ్యంబునఁ
బుణ్యాక్షతలఁ జిట్టిబొట్టమర్చి,

గీ. భాగ్యసౌభాగ్యవతి యైనభామ యొత్తు
చన్నుఁగవభారమునఁ గొను జలదరింపఁ
దివిచి కొనగోరఁ దోఁచి బిందువు విదిర్చి
బాణతనయకు నంటె సంపంగినూనె. 229

సీ. కుసుమకోదండుండు గుణవంతుఁ డగు టెల్ల
యళులార! మీ ప్రాపుకలిమిఁ గాదె!
మరునియొక్కఁడు పెంపు మహిమీఁదఁ జెప్పుట
కీరంబులార! మీపేరఁ గాదె!
సంకల్పజన్ముండు సత్రాణుఁ డగు టెల్ల
మలయానిలంబ! నీమహిమఁ గాదె!
మీనకేతనుకీర్తి మిన్నందుకొను టెల్ల
శీతమయూఖ! నీచెలిమిఁ గాదె!

గీ. బాలఁ గారింపఁ దగ వనిపలుకఁ దగదె!
యేడుగడయును మీర గా లెంతద్రవ్వ
మాకుఁ బుష్పాస్త్రుఁ? డంచు ననేకగతుల
మధుప శుక మందపవమాన విధులఁ దలఁచి. 230

శా. క్షామక్షామముఁ గీకటప్రకటవక్షఃపీఠముల్ బాండుర
క్షామిశ్రావయవంబు నైనవికటాకారంబుతో నవ్వకై
చాముండాకరతాళకుక్షివలయస్థానంబుగా నుజ్ఝిత
హ్రీముద్రంబుగఁ షేరణీవిధము నర్తించెన్ మహాభ్యారిగియున్. 231

ఉ. ఖంజననేత్ర చన్నుఁగవ కంపముఁ బొందఁగ ధీరమేఖలా
శింజితకంకణక్వాణనజృంభణ మొప్పఁగఁ గొను నిక్కఁగా
వ్యంజితబాహుమూలముగ హర్షము లజ్జఁ దిరస్కరింపఁగా
నంజలి యొత్తి నించె విభునౌదల నిర్మలమౌక్తికాక్షతల్. 232

గీ. గురులపంపున వక్షోజభరము గదలఁ,
జెలువు వీక్షించి యొక్కింత సిగ్గువడుచుఁ
గంకణంబుల ఝుణఝుణత్కార మెసఁగ
సతివ లాజలు వోసె సప్తార్చియందు. 233

సీ. ఘనపక్షవిక్షేపజనితవాతాహతిఁ
బర్వతశ్రేణులుపాదు గదల,
విపులాస్యకర్ణికావిస్ఫురితదీప్తుల
మలయాద్రి యవ్వల వెలుఁగఁ బాఱ,
శతకోటిశతచండజవభవారవముల
శరధులు ఘూర్ణిల్లి బరలు గడవ,
వితతాద్భుతాపాదివిభ్రమోత్థితకాంతి
దెసల హోమద్యుతి దీటుకొనఁగ,

గీ. సిద్ధచారణగణనుతశ్రీఁ దనర్చి
మింటఁ బరఁగు టెక్కలతోడిమేరు వనఁగ

వచ్చెఁ దనరాక కఖిలంబుఁ బిచ్చరింపఁ
పక్షిదేవుండు పుండరీకాక్షుకడకు. 234

సీ. చంద్రమండలములే జలజాతములుగాక
కాకున్న నలు లేల కాఁపు లుండు?
నెలదమ్మితూఁడులే యలరుఁ దీగెలుగాక
కాకున్న నీకోరకములు గలవె?
క్రొక్కాఱు మెఱుఁగులే కుసుమాస్త్రములుగాక
కాకున్న నీవిండ్లు గలుగ వచటఁ,
గనకకుంభంబులే ఘనచక్రములుగాక
కాకున్నఁ దరగలఁ గదియ నేల?

గీ. యనుచు వదనాలకములు బాహానఖములుఁ
భ్రూలయుచూపులు బొమలుఁ జన్నులును వళులుఁ
జూచి జనములుఁ దమ్ము సంస్తుతులు సేయ
వఱలుదురు దత్పురంబున వారసతులు. 235

ఉ. చీటికిమాటికిన్ మొగుపుఁ జేతులు మోళి ఘటించి మ్రొక్కెదన్
హాటకగర్భబోటికి మహాకవికాంక్షితకల్పకాటవీ
వాటికిఁ దారకాహృదయవల్లభమంజులపుష్పమంజరీ
జూటికి వల్లకీస్ఫురితశుద్ధవరాటికి వాగ్వధూటికిన్. 236

చ. చెలువము లొప్ప రాజనపుఁ జేలకుఁ గావలియున్న కాఁపుఁగూఁ
తులనిడువాలుఁగన్నులునుఁ దోరపుఁజన్నులు చూచి ధైర్యము
ల్పలపలనైన మందగతులన్ జనుచుండుదు రంగజాస్త్రముల్
దలముగఁ దాఁక నధ్వగులు దన్నగరాంతికమార్గభూములన్. 237

మ. జలనైర్మల్యవిధాయి వింధ్యగిరిశిక్షాకేళిసంశీలుఁ డి
ల్వలదైత్యావరజన్మగర్వదళనావంధ్యక్షుధాఢ్యుఁ డు
జ్జ్వలతేజోనిధి కల్పితాయతపిపాసారిక్తవారాశి మం
జులహేలాగతిఁ దోఁచెఁ గుంభజుఁ డురుస్తోత్రైకపాత్రోన్నతిన్. 238

చ. తగులము పెక్కువం బురి సుధాధవళోన్నతహర్మ్యరేఖలన్
మగలునుఁ దారు మచ్చరపుమచ్చికమై వలరాచవేడ్కలన్
సాగియువధూజనంబుల తనూతనుఘర్మము లార్చు నిచ్చలున్
గగనతరంగిణీకమలగంధసుగంధమరుద్విహారముల్. 239

చ. తలిరులు దోఁచె నేతరుల దట్టము లై? నన లేధరారుహం
బులఁ దలసూపె మున్ను? వలిమొగ్గల నొప్పెడు నేయనోకహం
బులు? నవగుచ్ఛరాజి నగము ల్విలసిల్లెడు నెవ్వి? యన్నియున్
గలుగుట నేమహీజములు గన్నులపండువు లయ్యె? నామనిన్. 240

మ. తెర యొత్తించిరి దేవదానవగురు ల్దీక్షాకళాకోవిదుల్
తరుణీరాజతనూభవాంతరమునన్ దట్టంపుఁ గౌశేయమున్
తెర యొత్తించెను వార లిద్దఱునునోదేశంబులన్ గాముఁడున్
సరి నన్యోన్యముఖేందుమండలదిదృక్షాకౌతుకాంభోనిధిన్. 241

సీ. తెలుపులదాయ జారులకుఁ గట్టనియిల్లు
బలితంపుఁ జోరుల బ్రదుకుఁ దెరువు,
నలుపులమొదలు రేనెలఁత కస్తురిపూఁత
యఖిలంబుఁ గప్పెడునరిదిముసుఁగు,
గుణములమీఁదటిగణనవిజ్ఞానంబు
మఱుఁగు సందియములమనికిపట్టు,
కౌశికంబులచూపు క్రవ్యాదవితతిమ
న్నియము జక్కవదోల భయముప్రోఁక

గీ. యనఁగఁ గలవస్తువుల నెల్లఁ దనమయంబ
కాఁగఁ జేయుచు దెసలు నాకసము నిండ
సకలజనులకు మతుల విస్మయము లడర
నంధకార మంతంతకు నగ్గలించె. 242

శా. ధన్యం బై పితృదేవతానివహ మద్యత్ప్రీతి నర్తింపఁ బ
ర్జన్యాచార్యుఁడు భార్గవుండు శ్రుతిమంత్రంబుల్ పఠింపంగఁ బ్రా

ధాన్యం బొప్పఁగ శైలరాజసుత యత్యాసక్తి వీక్షింపఁగాఁ
గన్యాదాన మొనర్చెఁ బాణిఁ దనురాగస్ఫూర్తిఁ బ్రాద్యుమ్నికిన్. 243

ఉ. ధన్యవిభూతి శోభితుఁడు దామరనేత్రుఁ డొత్తె నూర్జిత
ధ్వన్యతులోగ్రతాదళితదానవసైన్యము భూతభూతమై
తన్యముఁ దోషితేంద్రముఖదైవతసంస్తుతిమాన్యము న్నదీ
జాన్యుదరాంతరస్థగితసన్నుతజన్యముఁ బాంచజన్యమున్. 244

సీ. ధూర్జటికోపాగ్ని ధూళిగాఁ గ్రాఁగిన
నాఁ డేల నీయమ్ము వాఁడిలేదు?
వాఁడికోఱల రాహు వడిఁ దోలి కఱచిన
నాఁ డేల నీరశ్మి వేఁడి లేదు?
శాపంబు శ్రీరామభూపాలుఁ డిచ్చిన
నాఁ డేల కూయవో పోఁడిగాను?
చనుపకముల కర్గి కనుకని డుల్లిన
నాఁ డేల మ్రోయరో? నేఁడు మీరు

గీ. మగువఁ బాయు టెఱిఁగి మగఁటిమి వాటించి
యేయఁ గాయఁ గూయ మ్రోయ నగునె?
మదన! చంద్ర! పికమ! కొదమతుమ్మెదలార!
నాఁడు నాఁడు నాఁడు నాఁడు లేరె? 245

సీ. నిర్భరవాంఛాఘనీభూతమానస
భంగీకృతాదయాలింగనంబు,
సురుచిరనఖరాగ్రపరిరంభితాలకం
బాస్వాద్యమానాధరామృతంబు,
బాహ్యక్రియాసార్ద్రభావనాళీకంబు
వితతమృదూరూరువేష్టనంబు,
వర్ధితమధురోక్తివాచాలవదనంబు
ఘర్మాంబుకణగణాకలితగండ,

గీ. మతితరంగితనిశ్వాస మాత్తపులక
మరుణితాక్రాంతలోచనాంబురుహయుగళ
మగుమనోహరకేళనం బతిశయిల్లఁ
దనరెఁ గామినీకాముకదంబకంబు. 246

సీ. పడఁతికన్నులయొప్పుఁ దడవుచో నది యెంత
వెలిదమ్మిరేకుల విలసనంబు?
పొలఁతి నెన్నడపెంపుపొగడుచో నది యెంత
కలహంసములయానగౌరవంబు?
ఉవిద నెన్నడుముతో నుపమింప నది యెంత
కొఱనెల నెలకొన్న నెఱుసుకలిమి?
వనితయూర్పులతావి కెనపోల్ప నది యెంత
యరవిరులందలిసురభిమహిమ?

గీ. లలనకరివంకబొమలయొప్పులు గణించు
చోట నది యెంత వెడవింటిసోయగంబు?
కాంతతనుకాంతి నరసేయ నెంతమాత్ర
వాలు మెఱుఁగుల సౌభాగ్యవైభవంబు? 247

సీ. పల్లవాధరతోడఁ బలుకులయింపుల
[?] నరయంగఁ బికము పోల్పనుట పికము,
నలినాక్షివేనలిచెలువుతో సరిసేయఁ
బురులెంత పురినెమ్మిపురులపొలుపు?
తనుమధ్యనడుముతో నెనవచ్చు ననిచూడ
బయ లగు నభిలంబు బయలుకలిమి,
సుదతిదంతద్యుతిసొబగు వర్ణించుచో
రుచులె మౌక్తికములరుచులు దడవ?

గీ. ననిన నభినవరామణీయకముమహిమ
యిజ్జగంబునఁ బ్రతిలేమి యేమి చెప్ప,

గరుడఖచరోరగామరకన్యలందు
నయ్యుషాకన్య నుపమింప నబల గలదె? 248

చ. ప్రమదవనాంతరంబుల విభాకమనీయములై యశోకము
లక్కజులిన నెల్లచోటఁ బ్రియలన్ గృతకప్రణయాపరాధవి
భ్రమముల నల్గఁ జేసి వెడవాసినపాంథులమీఁదికోపభా
రమున రతీశుకన్నుఁగవ రాలిననిప్పులప్రోఁకలో యనన్. 249

గీ. ప్రియముఁ గూర్చి ముత్తైదువ పేరఁటాలు
నలువపట్టంపుదేవి లేనగవు నగుచు
నగసుతాపద్మ లీక్షింప బిగియ ముడిచె
దంపతులయుత్తరీయవస్త్రములతుదలఁ. 250

చ. పొలుపు వహించి పెన్నురువు ప్రోఁకగతిన్ హరిదంతభాగముల్
గలయఁగఁ బర్వు మంచున దళంబుగ శైత్యముఁ దాల్చు క్రొత్తత
మ్ములచెలికాని నిందుఁ డని ముద్దొలుకంగఁ దదీయదీప్తు లు
య్యెలలుగఁ దూఁగుఁ బ్రీతి యెసలారఁ జకోరకిశోరసంఘముల్. 251

చ. భువిఁ దనివోక వెండియు నభోనదిపొందునకై కళిందసం
భవ బహువేణికావిభవబంధురతన్ దివియందుఁ బర్వె నా
నవిరళలీల నొప్పెసగు నప్పురివప్రనిబద్ధశాతమ
న్యవమణిజాయమానసముదగ్రతరాగ్రిమదీప్తిపూరముల్. 252

సీ. మకరందరసపానమత్తాలినీగాన
మంజులోద్యాననికుంజములను,
కలనినాదగభీరకాదంబసంచార
సముదీర్ణకాసార సైకతములఁ,
జందనామృతచంద్రచంద్రశేఖరచంద్ర
సదృశశోభాసాంద్రసౌధములను,
కమలాప్తహిమభానుకాంతశిలాభాను
మహితలీలాసానుమంతములను,

గీ. వినుతలావణ్యసంపద కనుగుణంబు
ప్రకటసామ్రాజ్యవిభవంబునకు ఫలంబు
నగుమనోజఖేలనమున నతిశయిల్లె
భోజనందనయును దానుఁ బుష్పశరుఁడు. 253

సీ. మత్తాలిసంగీతమాధుర్యములతోడి
కుసుమగుచ్ఛంబులు కోసి కోసి,
సంపుల్లమాధవీసదనవాటికలందుఁ
జిలుకల పెండిండ్లు చేసి చేసి,
కమనీయకమలినీఘనసైకతంబుల
నంచలఁ బట్టంగఁ బొంచి పొంచి,
సహకారవరతరుచ్ఛాయాతలంబుల
మేనులఁ జెమరార మెలఁగి మెలఁగి. 254

గీ. దర్పకునియాజ్ఞఁ దల మోచి తమక తమక
తమకముల నోలముల కల్లఁ దారి తారి
మఱియు బహువిధసంచారమహిమ లమర
నుల్లసిల్లిరి లీలామహోత్సవముల. 255

గీ. మందవాఃకణపరితాపమథితహృదయ
పాంథలోక మై తనవిజృంభణము దనర
శిశిరసంపద భువనలక్ష్మిదుకూల
కల్పితోపకుంఠనభాతిఁ గానఁ బడియె. 256

క. మధుపర్కము సేయించిరి
మధురిపుమనుమనికి సర్వమంగళయెదురన్
విధివిహితం బగుపథమున
నధిగతపరమార్థు లగుసురాసురమంత్రుల్. 257

చ. మరుతురగాలయంబు లన మన్మథు నమ్ములయిండ్లు నాఁగ శం
బరరిపునాట్యశాల లనఁ బంచశిలీముఖు నాతపత్రసం

దిరములు నాఁగఁ జారుశుకదీప్తలతాంతమరుచ్ఛటల్ లతా
సురుచిరపల్లవప్రతతి సొంపెసగం బురిలోఁట లెప్పుడున్. 258

సీ. రక్షోవధూవృత్తవక్షోజపరిలిప్త
కుంకుమక్షోభంబు క్రొవ్వడంచి,
శక్రారిమదవతీవక్త్రాలకాభోగ
ఘనతమఃపరిభాగగరిమ నడఁచి,
క్రవ్యాదయావనీగ్రైవేయమణిహార
కహ్లారదీప్తులగర్వ మడఁచి,
దైవతాహితవీరతరుణీసముల్లాస
దరహాసచంద్రికాదర్ప మడఁచి,
గీ. చటులసంవర్తపరివర్తచండకిరణ
శతశతాఖిలపరిదీప్తసారఘోర
దర్శనం బగునట్టిసుదర్శనంబు
గలుగ నీ కసాధ్యంబులు గలవె కృష్ణ! 259

మ. లలనల్ పాడఁగఁ గౌఁగిలింపఁగ సముల్లాసంబునం దాఁపఁ బైఁ
గలయం బుక్కిటికల్లు నింపఁ దిలకత్మాజాతకాండంబుఁ గ్రొ
వ్వు లశోకంబులుఁ గేసరక్షితిరుహవ్యూహంబుఁ దోడ్తోఁ గడున్
దిలకించెన్ బులకించె నవ్వె నలరెన్ దీపించె నుద్యానముల్. 260

సీ. వనరుహామోదిని చనుదోయిప్రాపున
ననులేపనములు వాసనకు నెక్కఁ,
బూఁబోణి నెఱివేణిపొందు సంధిల్లుట
నలరులు సౌమనస్యంబుఁ దాల్ప,
నంగనారత్నంబు నపఘనద్యుతుల సౌ
వర్ణమండనములు వన్నెకెక్కఁ,
ధవళాంశుముఖి మేనితళుకుగ్రమ్మించుల
వెలిపట్టుగుణరాజి నెలవుకొనఁగఁ,

గీ. చెలువ మసలారఁ బూని వేడ్కలు జనింప
ముడిచి బెడఁగుగఁ దొడిగి సొం పడరఁ గట్టి
గట్టి నేర్పులు దళుకొత్తఁ గంబుకంఠి
కాచరించిరి శృంగార మాత్మసఖులు. 261

సీ. వరుణుండు కానిక పురుహూతునకుఁ దెచ్చి
ప్రోవిడ్డనవరత్నపుంజ మనఁగ,
నుదయాద్రితటములో నున్నాళి పైమున్న
వికసించురక్తారవింద మనఁగఁ,
గాశ్మీరరసపూరకమనీయ మగుశచీ
సఖిచేతికల్యాణచషక మనఁగఁ,
బ్రాచి కందుకకేళిపరత మింటికి వైవఁ
బొల్పారుమందారపుష్ప మనఁగ,
గీ. నడరు కెంజాయ మండలం బతిశయిల్ల
నఖిలభూసురదత్తసంధ్యార్ఘ్యతోయ
దళితమందేహుఁడై జగంబులు వెలుంగ
భానుఁ డుదయించె దేదీప్యమానుఁడగుచు. 262

సీ. వరుణునిశృంగారవనములోఁ బెడఁగొందు
పగడంపుఁదీగలప్రాఁకనంగఁ,
జరమభూధరముపై సురగాలి సెగయింపఁ
దోతెంచు జేగురుధూళి యనఁగ,
నస్తాంబురాశిలో నంతకంతకుఁ గ్రాలు
బాడబానలశిఖాపటల మనఁగ,
నినురాక కపరదిగ్వనిత యెత్తించిన
రత్నతోరణవిభారాజి యనఁగ,
గీ. విరియ నుంకించుచెందొవవిరులయందు
వఱలు తేఁపలకాంతికి వన్నెవెట్టి

రమణరమణీజనానురాగములతోడ
నిగిడియె యుసంజ పడుమట నివ్వటిల్లె. 263

గీ. వారుణీస్పర్శమున నాదు వాఁడి దఱిగె
సకలతీర్థనిదాన మీజలనిధాన
మే నొనర్చెదఁ బావనస్నాన మనుచు
మునుఁగుగతిఁ బశ్చిమాంబుధి మునిఁగె నినుఁడు. 264

శా. విఘ్నధ్వాంతనిరాసవాసరపతిన్ వేదండరాజాననున్
విఘ్నాధీశ్వరునిన్ గపోలఫలకావిర్భూతదానచ్ఛటా
నిఘ్నాళిన్ నిరుపాధికాధికకృపానిత్యోదయోపఘ్నుఁ గ్రాం
చఘ్నజ్యేష్ఠు భజింతుఁ గావ్యరచనా చాతుర్యసంసిద్ధికై. 265

సీ. వికచారవిందదీర్ఘికల వినోదించి
తనిఁ గమ్మతావుల ననఁగి పెనఁగుఁ,
గుసుమితనవలతావిసరంబుఁ గదలించి
వలిఁ దేనియలసోనఁ దలముగొల్పు,
సహకారపాదపచ్ఛాయల కై యేఁగి
శశికాంతవేదుల సంచరించు,
సురతకేళీశ్రాంతి సొగియుముద్దియలపైఁ
జిట్టాడితనువులఁ జెమట లార్చుఁ,

గీ. చంచరీకంబురీతిఁ బర్జన్యభాతి
విరహపరితాపహరుమాడ్కి సురఁటిపోల్కి
నప్పురంబున సకలజనానుమోద
కరణదక్షుండు దక్షిణగంధవహుఁడు. 266

గీ. వెలయువెన్నెల నిఖిలంబు వెల్లివొడిచి
తనిసి చనుచోట నుడువీథిఁ దవిలియున్న
నురువుబుగ్గలు దోడ్తోన విరియుపగిదిఁ
దరతరంబ తారకములు విరియఁ దొడఁగె. 267

ఉ. "వేగుచువచ్చెఁ బాసె నిదె వెన్నెల యిన్నెల వింక నుండఁగా
వేగునె మాకు నీక్షణమ వేఁడివెలుం గుదయించు" నంచు ను
ద్వేగమునం దదీయపదవీపరివర్తన ముజ్జగింప వే
వేగమునం దొలంగుగతి విచ్చె నుడువ్రజ మంబరంబునన్. 268

ఉ. వేలుపుగిడ్డియుం బరుసవేదియుఁ గల్పకుజంబుఁ దోడరా
లాలితపావనూపురఝుళంఝుళనాదము లుల్లసిల్లఁ బై
చేలచెఱంగు దూలఁగ విశృంఖలవృత్తిఁ జరించుచుండు నీ
లాలక యన్నపూర్ణ యమృతాన్నము వెట్టుచుఁ బంక్తిపంక్తులన్. 269

శా. సీమాంతంబున ద్వారకానగరమున్ జేరన్ దటాకోత్తరా
రామశ్రేణిసమన్వితంబు లగుచున్ రాజిల్లి రాజన్యస
స్యామోదం బిడుకారునుం గలుగు భాండాగారవాటీమహా
గ్రామవ్రాతము నిచ్చెఁ గన్యకు హరిద్రాచూర్ణసంపత్తికిన్. 270

సీ. సుందరీయౌవనస్ఫురితోష్ణకుచకుంభ
పరిరంభలీలలఁ బరఁగకున్న,
బింబాధరాననాతాంబూలరససుధా
స్వాదఖేలనముల జరుగకున్న,
సీమంతినీజనస్నిగ్ధోరుయుగళసం
కలితపేషణములఁ గ్రాలకున్న,
రాజాననానేకరతికళావిర్భూత
సుఖవిజృంభణముల సొగియకున్న,

గీ. మఱి శరణ్యంబు గలుగునే మనుజతతికి?
ననఁగ హేమంతసంపద కంతటికినిఁ
దాన యగుచుఁ గుబేరదిక్తటమునందు
... ... 271

శా. సేవాయాతవధూమనోజ్ఞకలకాంచీకింకిణీకంకణా
రావంబుల్ సముదగ్రవాద్యపటలీరావంబులున్ గూడి భూ

దేవస్తోత్రనినాదమేదురము లై దిక్కూలముల్ నిండఁగా
దేవాగారము లొప్పు నప్పురములో దివ్యప్రభావోన్నతిన్. 272

సీ. హంసతూలికశయ్య లలరుఁబొత్తులాడ
శశికాంతమణిశిలావిశదధరణి,
తాంబూలపేటి యద్దము రాజకీరంబు
పన్నీరుచెంబులు పసిఁడిగిండి,
విరులచింద్రిక [?] రుద్రవీణామతల్లిక
వింజామరము వట్టివేళ్లసురఁటి,
గిలుకలపాగాలు క్రీడాసరోజంబు
కాళంజి ముత్యాలమేలుకట్లు,
గీ. చతురశీతిబంధసంయుతప్రతిసీర
యగరుధూపపాత్ర యాదిరైన
కామదీపనప్రకాశవస్తువులతో
నందమైనకేళిమందిరమున. 273

పేరయ—బొడ్డపాటి (అనంతమహత్త్వము).

సీ. తనయనురాగాభ్యుదయమూర్తి పద్మినీ
సతికిని ముఖవికాసం బొనర్పఁ,
దనదుర్నిరీక్షప్రతాపవైఖరి యరి
తమముల గిరిగుహాంతములఁ దార్పఁ,
దనకరవిదళితదానధారాశక్తి
కలయలోకులకు నాకండ్లు దీర్పఁ,
దనదుమిన్నందినఘనతరైశ్వర్యంబు
నకు విబుధాళి సన్నుతు లొనర్పఁ,
గీ. దేజరిల్లెదురా జన దినదినంబు
మూఁడుమూర్తుల జనులచే మ్రొక్కుఁ గొనెడు

పద్మినీవల్లభుని నాదుపాలివేల్పు
భక్తసులభునిఁ గొల్తు హృత్పద్మ మలర. 274

పేరయ—బొడ్డపాటి. (చాటువు.)

సీ. కాంతులఁ జూపట్టుకం డ్లమరించిన
తిర మైనవిపులవుఁ దేరునందు,
విద్యలప్రోఁక యా వృద్ధసారథి నిల్పి
యతఁడు శిక్షించుహయములఁ బన్ని,
తన్నివాసుల మించుతిన్నని ప్రావిల్లు
చొక్కఁబైనారి నెక్కువెట్టి, [?]
గరితోడఁగూడ నాకసపుమూటిని బాగు
నెమ్మేనుఁ బస నిచ్చునమ్ముఁ దొడిగి,
గీ. యమరభటు లార్వ దైత్యపురములు గెడపి
విజయ మొందినజోద వీవిశ్వమునను
వేల్పు లెవ్వరు నీసాటి విజయవాటి
మల్లికార్జునలింగ! యుమాప్రసంగ! 275

సీ. ఖండఖండంబుగఁ గదిసిన తేరును
భంగంపుటిరుసు బోసంగఁ గూర్చి,
విజ్జోడుపడి నిచ్చ వినువీథిఁ దిరిగెడు
చక్రంబు లొనగూడ సంఘటించి,
తలకొన్నభీతిఁ గొందలపడ బహుముఖ
భ్రాంతసారథి నేరుపరిగ నిలిపి,
పలుకఁ బదక్రమంబుల నలుకాడలఁ
బోలెడిగుఱ్ఱముల్ పూనుకొలిపి,
గీ. కుంటివింటను బలువంకకోలఁ దొడిగి
విషమలత్యంబు తెగతి త్రేసి తేఁయ్యా!

వేల్పు లెవ్వరు నీసాటి విజయవాటి
మల్లికార్జునలింగ! యుమాప్రసంగ! 276

సీ. బంట్లున్నపాలెంబు బలువిల్లు గాఁ జేసి
నవమణివలయంబు నారిఁ జేసి,
నుదుటివెన్నడిమికన్నును ములికి గాఁ జేసి
దక్షిణాంగంబ యస్త్రంబుఁ జేసి,
చేకోరతలవాని జోక సారథి సేసి
తనమూర్తి యొకటి రథంబు సేసి,
కనుదోయిఁ జక్రయుగ్మముగ యోజనచేసి
సమత నూరుపుల నశ్వములఁ జేసి,
గీ. యన్నియును నీయధీనంబు లగుటఁ జేసి
పురము లేసితి గాక నీకోరులు తోడె?
వేల్పు లెవ్వరు నీసాటి విజయవాటి
మల్లికార్జునలింగ! యుమాప్రసంగ! 277

పేరయ—బొడ్డపాటి. (పద్మినీవల్లభము).

గీ. ఆప్రదోషయ ... ములైయున్నసమయంపు
కంటవేఁటకానికరముదిల్పె
సొగవుద్రోచెఁ గ్రుంకె నగుప్రొద్దు పరసంధ్య
వెనుక నిరులు ముందు వెలుఁగు నగుట. [?] 278

క. ఒక యొనిమి దడఁగె దిక్కుల
మకరంబున కొకటి యోడె మలహారుచే ము
క్కొక టుడిగె ధిక్కరింపఁగ
నిఁక వేలని మాఱుమలయు వేసఁగులు పురికా. 279

సీ. కమలాకరమ్మార్తి కాసారములయందుఁ
దమయందుఁ గలుగంగఁ దనరుచుండు,
గంభీరజీవనక్రమ మగడ్తలయందుఁ
దమయందుఁ గలుగంగఁ దనరుచుండు,
ధారావిహార ముత్తమతురంగములందుఁ
దమయందుఁ గలుగంగఁ దనరుచుండు,
సుమనోవికాసంబు ప్రమదావనములందుఁ
దమయందుఁ గలుగంగఁ దనరుచుండు,
గీ. దానమహిమ సముత్తుంగదంతులందు
దమకరంబులఁ గలుగంగఁ దనరుచుండు
సిరులసంతోషమున ముఖ్యశీలవృత్తి
రణజయౌదార్యములఁ బురి రాజకులము. 280

సీ. గజములనడలుఁ దత్కరములజిగులుఁ ద
త్కుంభగౌరవములుఁ గూర్చికూర్చి,
జలజస్ఫుటములుఁ దచ్ఛదవిభ్రమములుఁ ద
త్కేసరసురభులు గిలిమి గిలిమి,
మరువిండ్లుఁ దన్మౌర్వీమధుకరరుచులుఁ ద
దస్త్రంబుమొనలును నలమి యలమి,
గనకవేదులు నందుఁ గాంతినుగ్గులును ద
త్సగిత(థ)సన్మణులును దార్చి తార్చి,
గీ. గతులు నూరుకుచములు మొగములు నేత్ర
ములును దనుగంధములు బొమ లలకములును
చూపులు నితంబములును రుచులును దళన
ములును విధి సేసె నా సుంద్రు పురిచెలువలు. 281

ఉ. పాయక కన్నె నాథుతలఁ ద్రొ లిడఁ బూన్చినయాణిముత్తెముల్
దోయిట పద్మరాగమణులో యన నించుక యొత్తి చూచుచోఁ
జాయల నింద్రనీలములచాయలు గాఁ బతిమ్రాలి మీఁదటన్
బోయఁగఁ బూవుమొగ్గ లనఁ బొల్చె విచిత్రవిలాసవైఖరిన్. 282

ఉ. సారసరఃప్రతీరవనసౌరభపుష్పరజోవిభూతి నొ
య్యారపుఁజొక్కు చల్లి మలయానిలుఁ డన్ గడిదొంగ వేకువన్
జోరనగండ్లఁ గన్నములఁ జొచ్చియు దివ్వెలు దూల్చి భోగభా
మారతితాంతఘర్మకణమౌక్తికపంక్తులు దార్చు నిచ్చలున్. 283

పేరయ—బొడ్డపాటి. (మంగళగిరివిలాసము.)

ఉ. హారతు లిచ్చువేయున......సారికిరాయనిగన్నతండ్రి కొ
య్యారి మెఱుంగుఁజూపులనె యారతు లిచ్చె నొకర్తు తజ్ఝణా
త్కారకరద్వయీవలయకాంతులు గుత్తపుఁజన్నుదోయి తా
హారగళించలన్నలుజాలతశ నెంతకురాయభాకాంతియై[?] 284

పేరయ—బొడ్డపాటి. (శంకరవిజయము).

చ. అడరి సరోజరాగమణు లామిషఖండము లంచుఁ గట్టుక
ట్లొడికము సేయువేడుకల నుజ్జ్వలసన్మణు లేర్చి నిప్పులం
దిడియును భల్లుకప్రజనిరీక్షణము ల్గని దివ్వెలంచు దేఁ
దడవుదు రొయ్య మార్గ్యమునఁ దద్గిరిసీమఁ గిరాతబాలికల్. 285

ఉ. ఆమని టెంకిపట్లు మలయానిలునిత్యవిహారసీమముల్
కాముని పాళెముల్ శుకపికంబులజీతపుటూళ్లు కామినీ
కాముకవిశ్రమంబులకుఁ గల్లని యోర్వకు[?] లాపురాంగనా
స్తోమమునందు నెంగు నెలతోఁటలు శైలశిలోన్నతస్థితిన్ 286

గీ. తనకు బలము గలిగి తన మంత్రిమిత్రాప్త
బలము దనకుఁ దోడుపడుట గలిగి
వైరిబలము దఱిగి వారిచుట్టము లెల్లఁ
గ్రిందు వడినవేళ గెలువవచ్చు. 287

చ. తనరుచిగానివేళ బెడిదం బగువేఁడి నినుండు దోఁచినన్
గనుమొఱఁగుంట రాజునకుఁ గర్జ మటం చెటయేనిఁ జన్నయ

ట్లనుచరులై వెలింగెడి గ్రహంబులుఁ దారలుఁ దోడరాఁగ వే
గన చనె వెల్లవెల్లని మొగంబుకళంకమునన్ శశాంకుఁడున్. 288

గీ. రాజురాకకుఁ దారహారములతోడి
యామినీపాత్ర నాడింప నేమి సమయ
నాటకుఁడు దోఁపు తెర వారినాఁ డనంగ
సాంధ్యరాగము పశ్చిమాశను దనర్చె. 289

సీ. సంజప్రొద్దున నాట సలుపునంబరకేశు
తలయేటిజలకణతతు లనంగ,
రజనీవధూద్విజరాజులపెండ్లి కే
ర్పఱచుముత్తెపుఁదలఁబ్రా లనంగఁ,
గాలవాణిజ్యుండు నీలాంబరస్థలి
స[?] జచరించువజ్రము లనంగ,
వేళాఖ్య పుష్పలావిక యిందుఁ డనురాజు
నకు నేరిచినప్రసూనంబు లనఁగఁ,

గీ. బాలవెల్లి మథించు తొల్కాలమునను
నమృతబిందువు లుదరి మిన్నందె ననఁగ
గగన మనుకొల నలమినతొగ లనంగఁ
గలయఁ జుక్కలు తోఁచె నాకాశవీథి. 290

మ. సములావణ్యము వన్నెఁగూడి రసముల్ సంధించి శృంగారవే
షముతోఁ జొక్కపుఁజూపు నవ్వొలయ నిచ్ఛాతూలికన్ భావచి
త్రము గాఁ బంచశరుండు రాగ రతిఁ జెంతం జూచుచున్ వ్రాసి ప్రా
ణము వాగీశ్వరు వేఁడి నించె నన మేనాపుత్త్రి యొప్పెం గడున్. 291

పేరయ—బొడ్డపాటి. (సూర్యశతకము.)

శా. ఈఁగల్పోలె వ్రణంబులే వెదకుచు న్స్వర్శ్యం బరున్ మెచ్చకే
మూఁగల్పోలె నిరంతరాస్యు లగుచున్ మూర్ఛించి తర్కించినన్

వీఁగ స్వైరవిదుష్కృతుల్ బ్రతుకనీ విక్రాంతులై వారినో
రాఁగం బోవఁగ నేల సత్కృపులు సూర్యా! పద్మినీవల్లభా! 292

పోతరాజు—(బేతాళపంచవింశతి.)

చ. అరయఁగఁ బూర్వదిగ్వనితయం దనురక్తుఁడు ముంద టిప్డు భా
స్కరుఁ డిట వచ్చి నాఁడసఁ బ్రశాంతముతో ననురక్తుఁ డయ్యె సు
స్థిర మిది యంచు నయ్యపరదిక్సతి రాగముఁ బొంద నాఁగ వి
స్తరముగ నిండఁ బర్వె నెఱసంజ నభంబునఁ బశ్చిమంబునన్. 293

క. ఇంటింటం జింతామణు
లింటింటం బరుసవేదు లింటింట నిధుల్
జంటగొని యుండు ధనపతి
యింటిక్రియన్ బురములోనియిండ్ల నెల్లన్. 294

ఉ. ఇందుల నున్న నగ్నిభయ మెందునుఁ గల్గ దటంచు మున్ సురా
నందన మైనఖాండవవనం బమరావతి వాసి వచ్చి పొ
ల్పొందఁగ మర్త్యలోకమున నుత్సవలీల వహించెనొక్కొ నా
నందవనంబు లొప్పెఁ బురినాలుగుదిక్కుల నున్నతస్థితిన్. 295

క. పురివిభవముఁ జూడఁగ న
త్కరమున[?] జలదేవి పెక్కుకన్నులు వెలయన్
ధరియించినట్లు వికసిత
సరసిరుహాకరము లొప్పు సౌరభలీలన్. 296

సీ. ప్రజ్వరిల్లుచు నున్నపసిఁడిశాఖలతోడ
వెలసినవనముల చెలువుదానిఁ,
గరిమకరగ్రాహకచ్ఛపంబులతోడఁ
బగిపూర్ణజలములపరిఘదాని,
మరకతవైడూర్యమాణిక్యములతోడ
హాటకమయ మైనకోటదానిఁ,

రమణీయకాంచనకలశాంగములతోడ
నమరిన దేవాలయములదానిఁ,
గీ. కనకఖచిత మైనకంబంపుగట్లతో
వెండిమాడులిండ్లు వెలయుదాని
జనమహోత్సవ మునఁ దనరిన యుజ్జయి
నీపురంబు సొచ్చె నృపవరుండు. 297

క. రవిఁ బొంది రాహుచేఁ బరి
భవములఁ బడ నోడి తద్గభస్తులు పురిను
క్కైవమునఁ జొచ్చినవిధమున
నవిరళరుచి వెలిఁగె దివియ లయ్యెయిండ్లన్. 298

ఉ. వ్యాళవిభూషణాళియు దిగంబరమున్ గదయున్ ద్రిశూలమున్
వ్రేలెడు కెంజడల్ గగనవీథికిఁ జాఁగిన యుగ్రరూప మా
భీలచతుర్భుజంబులు నభేద్యకరాసియుఁ జంద్రఖండమున్
ఫాలవిలోచనంబుఁ గలభైరవుఁ గాంచె విభుండు ముందరన్. 299

క. సురధరము పెక్కురూపులు
ధరియించి పురంబులోనఁ దనర ననంగా
స్ఫురితనవరత్నకాంచన
భరితము లై వివిధదేవభవనము లొప్పున్. 300

పోలమరాజు—(పర్వతపురాణము.)

చ. అరయఁగ లోకబాంధవుఁడ నై భువనత్రయకర్మసాక్షి నై
హరిహరపద్మసంభవమయాకృతి నై మను నాకు వారుణీ
పరిచయదోష మబ్బె నని భానుఁడు తద్దురితోపశాంతికై
శరనిధిఁ గ్రుంకెనా నపరశైలతిరోహితుఁ డయ్యె నయ్యెడన్. 301

సీ. ఒనరంగఁ గమలంబు నుపహారసంధియు
సంతానసంధియు సంగడంబుఁ,

జాల నుపన్యాససంధియు ...
...సంధియు యోగసంధికమును,
బుష్పాంతరాదృష్టపురుషనామకములు
నాదిష్టకంబును నాత్మమిషయు,
బంధురోపగ్రహసంధి పరిక్రియా
సంధియు నుచ్ఛిన్నసంధికంబు,
గీ. ననుపమపరదూషణాంచితస్కంధోప
నేయసంధు లనఁగ నిశ్చితముగ
షోడశప్రకారసునిశితసంధివి
ధాన మెఱుఁగవలయు ధరణిపునకు. 302

బద్దెభూపాలుఁడు—(నీతిసారము.)

శా. నానాశాస్త్రవిశారదుండు నయనానందాంగుఁడున్ సత్కుల
స్థానశ్రేష్ఠుఁడు నిస్పృహుండు పరచిత్తజ్ఞుండు వాక్శుద్ధుఁడున్
శ్రీనిత్యుండును లోకమాన్యుఁడును నిశ్చింతుండు నైయుండినన్
వానిన్ మానుగ రాజదూత యని చెప్పన్ వచ్చు నుర్వీస్థలిన్. 303
క. పతి కలిగి తానె పాలియును
బతి నలిగించు (టనుఁ) దనకె భంగము వచ్చున్
బతిమతమె కాని భటునకుఁ
బతితో నాగ్రహము చనదు బద్దెనరేంద్రా! 304
క. పతిచీర లట్టిచీరలు
పతితొడవుం బోలుతొడవుఁ బతిగతివేష
స్థితియును సేవకులకుఁ దగ
దతిధనయుతు లైన నసుఁగు లైనను సభలోన్. 305
సీ. బలుకావు వాకిళ్లఁ బగలు రేయును నిడి
కోటఁ బాళెముఁ దగుచోటఁ బెట్టి,

కనుమట్లనెల్ల[?] కావలి నియమించి
నడిమిచావడిఁ దగునరుల నునిచిఁ,
నగరిచుట్టును జాలె నడిపించి క్రంతలఁ
దిరుగుచుఁ దగఁ దలవరుల నునిచి,
దిన[?]...య్యఁ బాళెముల్ దృష్టి వెట్టుచుఁ గేల
దివియలు విడువక తిరుగఁజేసి,
గీ. దొరలు రాజులందు నరయుచు భటులందు
భేద మొదవకుండ నాదరించి
యుచితవృత్తిఁ గావకుండిన దుర్గంబు
నేలఁ గలఁడె భూమి నింద్రుఁ డైన? 306

బసువయ—అంగద. (ఇందుమతీకల్యాణము.)

మం. ఉదయస్తంభములోపలన్ వెడలి తా నుద్యత్తమోదైత్యునిం
గుదియంబట్టి గభస్తిమన్నృహరి సక్రోధంబునన్ వానిదు
ర్మదగాత్రంబు కరంబులం దునుమ ధారాళాస్రపూరంబు కా
వి దివిం బర్వినకైవడిన్ గలయఁబర్వెన్ సాంధ్యరాగచ్ఛవుల్. 307
ఉ. బీద శచీవిభుండు దితిబిడ్డలవార్యులు వారు పల్మఱున్
బాదలఁ బెట్టఁగాఁ జెఱలు వట్టఁగ నుండుట భార మంచు రం
భాదిమరున్నివాసలసదప్సరసల్ చనుదెంచి వచ్చిరో
నా దరఫుల్లపద్మవదనల్ విహరించుదు రప్పురంబునన్. 308
సీ. లాజవిమోక్షవేళాసముద్గతహోమ
ధూమవాసన మేనఁ దొంగలింప,
మృగనాభిమకరికారేఖ లై మృదుగండ
మండలి హోమధూమములు నిలువ,
హోమధూమశిఖాముఖోష్ణంబు సోఁకి పూ
ర్ణేందుబింబాననం బెఱ్ఱవార,

మాటికి హోమధూమంబుచే వెడలెడు
కన్నీటఁ గాటుక కరఁగి పాఱ,
గీ. గురుజనోక్తవిధానానుకూలచాల[?]
నిజవివాహవిలాసంబు నిర్వహించి
భోజుఁ డప్పుడు వేడుక బుధకవివి[?]
తానములతోడ నార్ద్రాక్షతములు సల్లె. 309

సీ. శశిమండలముమీఁద సాంద్రచంద్రికవోలె
నునుమొగంబునఁ దెల్లఁదనము నిల్చెఁ,
బసిఁడికుండలమీఁద బలభిన్మణులువోలె
వలిచన్నుముక్కుల నలుపు లాదవె,
నిఱుపేదమీఁదినిర్ణిద్రసంపదవోలె
మధ్యభాగంబున మహిమఁ దాల్చెఁ,
గదలినలత మీఁది కమ్మపూవులువోలె
నలవనిమేన సొమ్ములు దొలంగెఁ,
గీ. దరుణిగమనంబు మిగుల మాంద్యము వహించె
వనజపత్త్రాక్షికోర్కులు కొనలుసాఁగె
వనితనేత్త్రాంతములు వసివాళ్లువాడె
వనితతనువల్లి శయ్యల వ్రాలఁ గడఁగె. 310

సీ. హేమసింహాసనం బెక్క నుద్యోగించు
మణికల్పితాస్థానమంటపమున,
విసరించుకొనఁ జూచు వింజామరంబున
వైరివీరవిలాసవతులచేత,
నాటింపఁ దలఁచు నానాద్వీపసంధుల
గెలుపుఁగంబంబులు వలసినన్ని,
దుష్టరాక్షసకోటిఁ దునుమ విచారించు
మఘువన్ముఖాఖిలామరులు వొగడ,

గీ. సంతసము జహ్నుకన్యాతటాంతగముల
నధ్వరంబులు గావింప నలవరించు
నెలఁత నిచ్చలు నిజగర్భనివసదర్భ
కప్రభావపరిప్రాప్తి గొంగవిమున. 311

బసువయ్య—తులసి. (సావిత్రికథ.)

ఉ. అన్నగరంబుహర్మ్యములయందు ఘటించినపద్మరాగర
త్నోన్నతకాంతిమండలము లొక్కమొగిన్ జదలేటఁ బర్విన
కిన్నరకాంత లాత్మఁ దలకింతురు జంబునదీప్రవాహ మి
ట్లెన్నఁడు వచ్చె నింగి కని యెత్తినసంశయసంభ్రమమ్ములన్ 312

మ. అరవిందప్రియవాది ఘోరతిమిరవ్యాళవ్రజన్మూర్తికిన్
గరుడం డంచితదిక్సతీకుచతటీకాశ్మీరపంకంబు పు
ష్కరభాగాటవిధాగ్రపల్లవితమాకందంబు[?] మందప్రభల్
బెరయం దూర్పునఁ గుంటువేల్పు పొడసూపెన్ దీపదండాకృతిన్.

క. ఆపూర్ణశంఖపద్మమ
హాపద్మాధికధనాఢ్యులై పుణ్యజన
వ్యాపారవృత్తిపెంపున
నాపౌలస్త్యున్ గణింప రప్పురివైశ్యుల్. 314

చ. ఉరగవధూజనంబులు పయోధరసంభృతకుంకుమాంకముల్.
గరఁగ నిరంతరంబు నవగాహన మర్థి నొనర్చు చుండఁగా
నరుణరుచిం గనుంగొనఁగ నంద మగుం బరిఖాంబుతోయ మ
ప్పురి దనఘోరవీరరసముం బ్రకటించుచు నున్నకైవడిన్. 315

సీ. కమలకోరకనికాయములఁ జిక్కిన తేఁటి
గమిమ్రోఁత ప్రియు కూఁతగాఁ దలంచు
వికసన్నవోజ్జ్వలహల్లకరాశిలోఁ దూఁటి
దావానలం బని తల్లడిల్లు,

హంసఖండితమృణాళాంకురములు తళి
ప్రతిబింబితము లని పరితపించుఁ,
కల్లోలఘట్టనోద్గతఫేనపుంజంబు
ఘన మైనవెన్నెల యని కలంగు,
గీ. వెదకు నలుదిక్కులును జాల వెచ్చ నూర్చు,
తలఁకు బిసినీపలాశమధ్యమునఁ బొరలు,
జాలిఁ బడి తూలు దివసావసానవేళ
జడిసి ప్రాణేశుఁ బాసినచక్రవాకి. 316

చ. కరుణ దలిర్ప నిన్ గుటిలుఁగా మదిఁ జూడక జూటకోటిలో
నిరుపమలీలఁ జేర్చికొని నెమ్మది నున్నపురారిఁ బాండురు
స్ఫురితశరీరుఁ జేసితివి కంతుని వైరముఁబట్టి యక్కటా!
సరసిజవైరి! యీవిసపుజాతికిఁ బాంధవధంబు పెద్దయే? 317

గీ. గగనలక్ష్మివధూటికిఁ గలశవార్ధి
యొలమితోడ నుపాయనం బిచ్చినట్టి
క్రొత్తకట్టాణిముంగరముత్తె మనఁగఁ
జూడ నొప్పారి వేగురుఁజుక్క వొడిచె. 318

ఉ. గైరికమండనంబులు నఖర్వసమున్నతపాదపంక్తి యుక్
హారిమదాపరాళి యుపహార్యసమంచితసత్త్వరేఖయుక్
ధారుణి మీకు మాకు విదితంబుగ సాటియె పొ మ్మటంచు దు
ర్వారగతిన్ హసించు గిరివర్గముఁ దత్పరివారణౌఘముల్. 319

సీ. తనశాతహేతి మత్తవిరోధిశుద్ధాంత
మూర్ధాంతహృదయాగ్నిధూమరేఖ,
తనకీర్తి హుతవహస్తంభశంభుకిరీటి
తత్ఫుల్లమల్లికాస్తబకపంక్తి,
తననిరర్గళదానధార పంకజభవాం
డోదంచితావరణోదకంబు,

...   .
...   .
గీ. గాఁగ విలసిల్లు సకలదిక్చక్రవాళ
భరితతేజోబృహద్భాను భానుదళిత
చండభానుండు సంతతాఖండవిభవ
శాలి యగునశ్వసేన భూపాలవరుఁడు. 320

సీ. ధర్మభంగము విధూత్తంసవీరమునంద
ధర్మభంగము రణస్థలులయంద,
ఘనతమస్స్ఫూర్తియు [?] ర్యమునంద
ఘనతమస్స్ఫూర్తి యామినులయంద,
విక్రమోత్సేకంబు వీరయోధులయంద
విక్రమోత్సేకంబు విష్ణునంద,
బలగర్వహాతి గోత్రకులభంజనునియంద
బలగర్వహాతి రా ... [?]
గీ. (కా కిఁకే)చోట లేక నిష్కంటకంబు
గా మహీతల మేకచక్రముగ నేలె
రంతిదశరథనాభాగరఘుదిలీప
నయసమన్వితుఁ డశ్వసేనప్రభుండు. 321

సీ. పటుచండతాండవోత్పతితధూర్జటిజటా
మకుటాగ్రఫణిఫణామణి యనంగ,
నికటవాతాఘాతనిర్భగ్న మగుపశ్చి
మాచలధాతుశృంగాగ్ర మనఁగ,
సంధ్యాశ్రీప్రభిన్నరక్షఃకోటిపై వియ
చ్చరణుఁ జేసినసుదర్శన మనంగ,
ఘననిశాంబుధి జగం బనుకలం బెడలక
యుండంగఁ ద్రోచినగుం డనంగఁ,

గీ. దేశమంతయు శిఖియందుఁ దిరముకొల్పి
కడఁకఁ దల లెత్తి పటుమాంసకలశశంకఁ
బదరి జలచరపంక్తి పైపైఁ బడంగఁ
బడిరొ నపరాంబురాశిలోఁ బద్మహితుఁడు. 322

చ. పనివడి పాకశాసనునెపంబునఁ బంకజసంభవుండు నీ
తనువుఁ దొఱంగఁ జేసె నతిదారుణశాంభవరోషవహ్నిచే,
మనమున నాఁటియాగ్రహము మానక నీవును సంఘటించి తా
ఘనునిశిరంబుఁ ద్రుంచుతమకం; బితరుల్ తెలియంగనేర్తురే. 323

ఉ. పోకులఁ బోయి యన్యసతిఁ బొందినవాఁడు సదాకళంకి దో
షాకరుఁ డుగ్రమూర్తి సముద్రవిషాగ్నిసహోదరుండు ప
ద్మాకవిరోధి సంతతజినాత్ముఁడు మాసరిగాఁ డటంచు ను
త్సేకముతోడ రాజు నిరసింతురు రాజకుమారు లప్పురిన్. 324

సీ. బింబంబు హిమధామబింబంబు నడఁగించు
మధురాధరాననమండలములు,
మించులఁ బసిఁడి క్రొమ్మించులఁ దలఁపించు
నతిమనోహరకటాక్షాంగరుచులు,
నగములఁ గృష్ణపన్నగముల నగుఁ గుచ
ద్వితయరోమావళీవిభ్రమములు,
దమ్ములఁ దేటిమొత్తముల నిరసించు
నంఘ్రిద్వయీవినీలాలకములు,

గీ. కరము కేసరిఁ గేసరోత్కరముఁ దెగడు
మధ్యకోమలదంతాంశుమండనంబు
శౌర! నుతియింప నజునకు నైన వశమె?
యప్పురంబున నొప్పారునబ్జముఖుల. 325

క. భీరమునఁ బొదలి సమర
ప్రారంభమె పెండ్లియనుచు బలవర్ణమునన్

వైరులకు వెన్నుచూపని
శూరవ్రజ మప్పురమునఁ జూడఁగ నొప్పున్. 326

క. మందేహ దేహదహనా
మందక్షతజప్రవాహ మహనీయనదీ
సందేహదాయి యగుచును
గ్రందున నెఱసంజ మింటఁ గానఁగ నయ్యెన్. 327

ఉ. మాయపుఁదుంటవిల్తువెడమాయల మానినులార! ప్రాణముల్
వోయెడు నాఁడునాఁటి కిఁకఁ బో విడుఁ డీయలుకల్ నిజేశులన్
బాయకుఁ డీ యటంచుఁ బరిభాషలఁ జాటెడుభంగిఁ గొక్కొరో
కో యని కూఁత వేసెఁ దొలికోడి పురాంతరగేహదేహళిన్. 328

మ. లలితాహంకృతిచేత రాచిలుక తాళం బుగ్గడింపం గరాం
చలవాచాలవిపంచికారణనచంచద్గానముం గూడి యు
జ్జ్వలపాదాంబుజరత్ననూపురచలద్వాక్యంబు సొంపొంద వా
గ్జలజాతాక్షి యొనర్చు నాహృదయరంగక్షోణి నృత్యక్రియన్. 329

సీ. వదనాంబుజంబుపై వ్రాలినమదభృంగ
జాలంబు లబలనీలాలకములు,
రదనముక్తాఫలప్రకరంబుదాఁ(చిన)
(పవడంపుననుం)గ్రోవి పడఁతిమోవి,
యౌవనాంభఃప్రవాహములోనఁ దేలెడు
జక్కవకవ కాంతచన్నుదోయి,
నతనాభికూపసంగత యైననవజల
ద్రోణి పల్లవపాణిరోమరాజి,

గీ. ... ... రామణికి నిడిన
కమ్మపూదండ లబ్జాక్షికరయుగంబు
చరణపద్మముల్ మట్టంగఁ జాలునట్టి
కరికరంబులు నిడువాలుఁగంటితొడలు. 330

చ. విడిలినమోవికెంపులును ద్రేఁకపుటూరుపుగాలిసొంపులు
న్బడలినమేనిరొప్పులును నానదొఱంగినమాటతప్పులున్
సడలినకొప్పుబాగులును జంకెనచూపులవింతలాగులున్
దడఁబడ నభ్యసించిరి ముదంబున నిద్దఱుఁ గామతంత్రముల్. 331

సీ. సకలదిగ్దేశరాజన్యహారప్రభా
జాలంబు ఫేనపుంజంబు గాఁగఁ,
జంచలలోచనాజనకరాంచలచల
చ్చామరోత్కర మూర్మిచయము గాఁగ,
సముచితరత్నాసనము లంతరాకీర్ణ
బహుళభూధరకదంబములుగాఁగఁ,
బరనృపాలార్పితబాలాజనంబుల
మెఱుఁగుఁజూపులు గండుమీలుగాఁగ,

గీ. వందిసంస్తుతు లుద్ధతధ్వనులు గాఁగ
జయరమాకాంతకుద్భవస్థాన మగుచు
నంచితాజ్ఞామహావేల నంబురాశి
మహిమఁ జెలువొందు నాస్థానమండపమున. 332

సీ. సంతతిలేనిసంసారంబు నిస్సార,
మొగి నర్భకులు లేనియొప్పు తప్పు,
కొడుకుతోఁ గూడనికూడు కీడు, తనూజు
లెపుడు క్రీడింపనియిల్లు పొల్లు,
పుత్త్రరత్నము లేనిభోగంబు రోగంబు,
తనయుఁ గాననిదానితగవు నగవు,
పిన్నబిడ్డలు లేనిపెక్కువ తక్కువ,
మూను పైసోఁకనిమేను మ్రాను,

గీ. కాన యొబ్బంగి నైన సంతానలబ్ధి
కాన నగుత్రోవఁ బరికించి కానవలయుఁ

గాని యూరకయున్కి యుక్తంబు కాదు
జగతి సంతతి లే కున్న జన్మహాని. 333

సీ. సురవాహినీహేమసరసిజంబులు గోయ
జను లర్థి నిడిననిచ్చెన లనంగ,
నభ్రంబు పాథోధి యనుచు నేఁగఁగ నిల్చి
సాఁగినశరదభ్రచయము లనఁగ,
జవభిన్నరవిరథాశ్వములు నిల్వఁగ నోలిఁ
బన్నినపటికంపుఁ దిన్నె లనఁగ,
ఘనరత్నకుట్టిమోద్గతరసాతలశేష
ఫణిఫణాద్యుతికలాపంబు లనఁగ,

గీ. భూమికాంచితనవమణిస్తోమధామ
మండలాఖండలాచ్ఛకోదండఖండ
పటలనర్తితదేహాళీబర్హిణులము
అగుచు నప్పురి సౌధంబు లతిశయిల్లె. 334

సీ. సౌవీర మగధ కోసల భోసల పుళింద
లాట కేరళ మహాభోట చోట
సాముద్ర పౌండ్ర ఘూర్జర కుంత లావంతి
పాండ్య గాంధార నేపాళ గౌళ
కర్ణాట కుకురు కేకయ వత్స మత్స్యాంగ
బంగాళ సింధు కళింగ వంగ
కురు బాహ్లి కా[?]ది కొంకణ టెంకణ
సాళ్వ కాశ్మీర పాంచాళ చోళ

గీ. శక సుధేష్ణ త్రిగర్త దశార్ణ వార్ణ
శాల కాంభోజ దరద కంధాణ హూణ
సుంహ లోత్కళ బహుధాన శూరసేన
యవన మద్ర మరుద్రదేశాంధ్రవిభులు. 335

క. హరితురగమునరుణాంశుని
హరులుం గవ గూడె నేని యగు సరి లేదా
సరి గా వని యితరహయో
త్కరముల నగు నప్పురమునఁ గలహరు లెల్లన్. 336

సీ. హరినీలరుచిరమధ్యప్రభాభోగంబు
నంభోధరశ్రేణి నపహసింప,
శశికాంతకుట్టిమచ్ఛాయాకలాపంబు
వరబలాకావైభవంబు నెఱప,
నంగనాచటులకటాక్షపాతంబులు
సౌదామనీవిలాసములఁ జేయ,
నిబిడభేరీశంఖనినదసంరంభంబు
ఘనగర్జితప్రౌఢిఁ గైకొనంగఁ,
గీ. గలహవిగళితసౌధాగ్రగతవధూటి
కాప్రసూనాళి కరకాప్రక్రాంతిఁ బెనుప
మహిమ నేప్రొద్దు వర్షాగమంబు లేవ
దీపితం బయ్యె భోగవతీపురంబు. 337

మల్లయ—నంది. (మదనసేనము.)

గీ. అపుడు తానావసానంబునందు మధ్య
కీలితంబయి యొప్పెఁ గెంగేలు వలికి
నలియవు గదా యటంచు నానడిమితీగ
నుపచరింపఁగ వచ్చినదో యనంగ. 338

సీ. తళతళ మనుపతాకలతోడ రవికాంతిఁ
దలతల మనెడిరత్నములతోడఁ,
గనఁగన సొబ గధికం బైనపాఢ్వులతోఁ
గనకన మను హేమకాంతితోడఁ,

గలకలఁ బల్కుచిల్కలతోడ గృహదీర్ఘి
కలఁ గలహంససంఘములతోడఁ,
బరిపరిగతి నాడుబర్హులతో నిజో
పరిపరిగతిమేఘపంక్తితోడఁ,
గీ. దముల విహరించుపారావతములతోడ
భ్రమదళివ్రాతసుమవితానములతోడఁ
బ్రమదవనవాసనలచేతఁ బ్రమద మొసఁగి
యొనయునీమేడతోఁ బ్రతి యొనయఁగలదె? 339

సీ. పరిఫుల్లహల్లకప్రభలు నిండినచోట
సాంధ్యరాగద్యుతి చౌకళింప,
వికచనీలోత్పలప్రకరస్థలంబుల
గిఱిగొన్నచీఁకట్లు గ్రేళ్లుదాఁట,
నిర్ణిద్రకుముదవనీప్రదేశంబులఁ
దేటవెన్నెల పిల్లతీపు లాడ,
వికసితకనకారవిందబృందంబులు
బెరయునీరెండఁ బింపిళ్లుగూయఁ,
గీ. బగలు రేయును దమలోనఁ బగలుమాని
కలసి మెలసినబాగున గడలుకొల్పి
వివిధమహిమలఁ దనరు నావిమలసరసిఁ
జూచి నివ్వెఱపడి రాజసూనుఁ డపుడు. 340

సీ. మెఱుఁగుశృంగములందు మెదలక యున్నవి
నీలమేఘంబులు నీరజాస్య!
వెన్నెలపులుగులు వేకువచంద్రుపై [illegible]
దేలుచున్నవి చూడు తి[illegible]డి,
మింట నాగడపలు మెల్లమెల్లన [illegible]
కానరావయ్యె నోకలు[illegible]కంఠి!

పారిజాతపుఁదీఁగ బహువర్ణపుష్పభా
రంబు మోవఁగలేదు కంబుకంఠి!
గీ. యనుచుఁ దమలోన గర్భోక్తు లాడుకొనుచుఁ
దనకు నుపచారములు సేయు ననుఁగుఁజెలులఁ
జూచి నవ్వుచు సహాజన్య చూడ నొప్పెఁ
జారుదోహదలక్షణసహిత యగుచు. 341

మల్లయ—నందూరి. (హరిదత్తోపాఖ్యానము.)

చ. నవరుచిపల్లవస్థితిఁ దనర్చి లసత్సుమనస్సమృద్ధివై
భవమునఁ బొంది గంధబహుబంధురతం దగి యాశ్రితద్విజో
త్సవములఁ బొల్చి వారవనితామణిరీతిఁ ద్రివిష్టపంబుకే
వ వరగజంబుమాడ్కిఁ గ్రతువాటిగతిన్ బురితోఁట లొప్పుగన్. 342

మల్లయ—మద్దికాయల. (రేవతీపరిణయము.)

సీ. అమృతాంశుబింబంబు నవఘళింపఁగఁ జాలు
తీయనిపెదపెన తేనెపెరలు,
కలశాంబునిధితరంగలపిల్ల లనఁ జాలు
సాంద్రదీర్ఘనళక్షుచామరములు,
తారకంబులరొప్పిదములు గా దనఁజాలు
వైణవమౌక్తికవ్రాతములును,
పండువెన్నెలగుంజఁ బరిహసింపఁగఁ జాలు
పరిపరిగతులయబ్బురపుజొన్న,
[illegible]వస్తుసంఘాతులు దెచ్చి
యవనమండలపతి కుపా[illegible]ము లిచ్చి
విన్నపము చేసె నిట్లని వేడ్క[illegible]నదు
హెందమునఁ గందళింపఁ బుళిం[illegible]భుఁడు. 343

మ. కటకంఠాయన మంతనంతఁ జలువంగాఁ ద్రామ్రపర్ణీనదో
త్కటదానంబులు నిండి చెందుకొన కస్తుగ్రావకూటద్యుష
త్తటము ల్మెట్టఁగఁ జిర్కుబాఱ నవనీతంబుల్ వడింబాఱినా
బుట ద్వ్యాపృతుఁడు గ్రుంకెఁ బశ్చిమమహాంభోరాశిపూరంబునన్.[?]
చ. నిలమతమఃప్రతానము గణింప మఱుంగులుసొచ్చినట్టుగా
నరుపితిందినీడలు రతాంతదుకూలపరిగ్రహాత్వరా
కులవిలాసినీనివహకౌతుకహేతువు లై చెలంగ ను
జ్జ్వలరుచి మించె గేహముల సంపెఁగమొగ్గలవంటిదీపముల్. 345

మల్లుభట్లు—ఘటసాసి. (జలపాలిమహత్త్వము.)

సీ. అత్రిమునీశ్వరుం డడవి కేఁగినవేళ
హరిహరబ్రహ్మలు ధరకు వచ్చి,
యనసూయవర్తనం బరయఁ దలంచి వా
రతిథు లై యాహార మడిగినంత,
యవుఁగాక యని వేగ నన్నపానాదులు
వడ్డింపఁ దలఁచుచో వారికోర్కి,
తప్పకుండఁ బతివ్రతాప్రభావంబున
నకలంక యగుచు బాలకులఁ జేసి,
గీ. యంబరము లూడ్చి సకలపదార్థములను
బాత్రములఁ బెట్టి తొంటి (రూప)ములొనర్ప
సంతతం బంది తత్తదంశముల సుతుల
వరము లందె నయ్యాది పతివ్రతలమహిమ. 346
సీ. కచభరకృష్ణమేఘంబులఁ బ్రభవించు
మెఱుఁగుఁదీఁగలరీతి మేను లలర,
వదనేందుదరహాసవరశరచ్చంద్రిక
లక్షిచకోరంబు లనుభవింప,

నతులసౌందర్యాబ్ధి కధరబింబద్యుతుల్
పవడంపుఁదీఁగెలబాగు మెఱయ,
జగము గెల్వఁగ దక్షునగరంబు దోనసేసి
మరుఁడు దాఁచినదివ్యశరము లనఁగ,
గీ. సరసలీలావలోకనచతురగతుల
నప్సరస్స్త్రీసమూహంబు లభ్యసింపఁ
బద్మినీజాతిముఖ్యస్వభావములను
వన్నె మెఱయుదు రప్పరివారసతులు. 347

సీ. ధవళాంగుఁ డగుశంభుదత్తగర్భము గాఁగ
వనితదేహము పాండువర్ణ మయ్యెఁ,
బుత్త్రలాభానందపూరితకుక్షి యై
యఖిలభక్ష్యములందు నరుచి యయ్యెఁ,
జెలులు వచ్చినఁ జూచి సిగ్గున నున్నట్లు
పలుక నోపక యుండె నలసవృత్తిఁ,
దతి మరాళములకు గతి నేర్పకైవడి
నళినాక్షి మందయానము వహించె,
గీ. హేమకలశాగ్రములయందు నింద్రనీల
రత్నములరీతిఁ దక్కుచాగ్రంబులందు
నలుపు సొంపార గర్భచిహ్నములు గలుగ
నతివతల్లికసంతోషమావహిల్లె. 348

మాధవుఁడు—ఘణిధవు. (ప్రద్యుమ్నవిజయము.)

గీ. అత్రిమునికంటిపసుబిడ్డఁ డాకసమున
నడుగణము లాడకాడకు నొడ్డగిలిన
బాలభానుండు నలుఁగడఁ బర్వమీటు
వెండిగుం డన నుదయించె వేగుఁజుక్క. 349

చ. ఎడపక దివ్యవస్తువు లనేకము లుండుటఁ జేసి యేమిటం
గడమయుడంగ రానినిజగర్భభరంబున దేవతాపురిం
దొడరుట కప్పురంబు బిరుదుల్ గగనంబున కెత్తెనో యనం
బొడవున నాడుచుండు నృపపుంగవ! మారుతవై జయంతికల్ 350

సీ. గబ్బిబేడిసమీలు కన్నుల కెనవచ్చుఁ
బలుమాఱు నవి మిట్టిపడకయున్నఁ,
దొగలనెచ్చెలికాఁడు మొగమున కెనవచ్చు
నొకయింత మేనఁ గం దుండకున్నఁ,
గ్రొవ్వున జక్కవల్ గుచముల కెనవచ్చుఁ
బ్రొద్దువోయిన బాసిపోకయున్న,
మెఱుఁగులు మెత్తనిమేనుల కెనవచ్చుఁ
దళతళఁ బొడకట్టి తలఁగకున్న,
గీ. ననుచు సరసులు వర్ణింప నవయువాతి
విభ్రమవిలాసవిస్ఫూర్తి వినుతికెక్కె
గణన మీఱినమానినీ మణులు గలరు
... ... 351

గీ. గాఢతరకాంతి కై మ్రింగుకాంతు నంత
రిక్షకాపాలికుఁడు సంతరించినట్టి
గొప్ప యగుశుద్ధపారదఘుటిక యనఁగఁ
జొక్క మగుకాంతి వేగుఁజుక్క దనరె. 352

ఉ. చెంచెతగుబ్బచన్నుఁగవ శీఘ్రతరంబుగ నంతనంత వ
ర్ధించిన యౌవనోపగమజృంభణ మెక్కననంతకంతకో
షించెను దాని నెన్నడుము జీవితనాథుఁడు వానివిల్లునుం
జెంచులరాజులుం సవతిచేడియపిండును బక్కణంబులం. 353

గీ. తొలుత ముంగిళ్లఁ గస్తూరిధూళిఁ దుడిచి
సహజచందనజలములఁ జాఁపి చల్లి

చారుగృహములఁ గస్తురి నలికి
ముగ్గు లిడుదురు పురసతుల్ ముత్తెములను. 354

ఉ. దళదవదాతకంజదళధాతకనత్కలధౌతమల్లికా
వలులవికాసలీల శరవర్గమృణాళమనోజ్ఞహారవ
ల్లులరవణంబున౯ సకలలోకనుతోజ్జ్వలకందబృందకం
దళములచాయఁ జంద్రకిరణంబులకుం దెలుపెక్కె నంతట౯. 355

చ. నవకపుఁదెల్లముగ్గు జతనంబునఁ గూర్చి వియద్గృహంబున౯
దివురుచు రంగవల్లికలు దేవగణంబులు చూచి మెచ్చఁగా
సవరఁగఁ దీర్చి కాల మనుజక్కలముద్దుఁడు వేడ్కతో దివా
యవనికఁ బాయఁదట్టె నన నంచితలీల వెలింగెఁ దామరల్. 356

గీ. పట్టువడ కది చపలతఁ బాఱె మనసు
సూరిజననుత! రూపజి సుడిసె గాలి
యండగొనె నారి గట్టి రైయె యాశుగంబు
లప్పురముగుబ్బములవేగ మరసి చూడ. 357

ఉ. పొంకపుగుబ్బలం బునుఁగుఁబూఁతయుఁ దుమ్మెదకప్పుమేనులు౯
జంకెనచూపులు౯ జఘనసైకతసీమలఁ బారుటాకులు౯
మంకెనచాయమోములును మానితహస్తధనుశ్శరంబులు౯
కొంకక భిల్లకామినులకుం దగియుండుఁ బసిండిగుబ్బలి౯. 358

ఉ. పోలఁగ నందులం గలుగుపుష్పసుగంధుల రూపవైభవ
శ్రీ లరయంగఁ గోరి యట చేరినఖేచరయక్షదైవత
స్త్రీ లని సంశయింపఁగఁ బురీజను లద్భుతదర్శనప్రియా
చాలనదూరత౯ నెఱయు సౌధహిరణ్మయసాలభంజికల్. 359

గీ. మిక్కుటపుఁగాంతి నేగురుఁ జుక్క వొడిచె
బారెఁ దెక్కినయపుడు గన్పట్టియుండె
నినుఁడు నరుదెంచినను రాగ మెసఁగెఁ బ్రాచి
మురువుగాఁ దాల్చునాసికాభరణ మనఁగ. 360

క. మెత్తనిబంగరురవరవ
లొత్తెడుకరమూలరోచు లొలయంగను దా
రెత్తులు గట్టెడుమిషమునఁ
జిత్తిణితన మెల్ల బయలు సేయుదు రచట౯. 361

ముత్తరాజు—నెల్లూరి. (పద్మావతీకల్యాణము.)

క. నీ వెంత వేఁడుకొన్నను
గేవలపాతకుల కేల కృప వుట్టు మది౯
దేవుఁడు 'నహి' గురువు౯ 'నహి'
భావజచంద్రులకు వికచపద్మదళాక్షీ! 362

ముద్దమరాజు—రెడ్డిపల్లె. (అష్టమహిషీకల్యాణము.)

ఉ. రామకథాసుధారసము బ్రహ్మపయోంబుధి మున్గి యుండఁగా
నేమునివాక్యమందరమహీధరసన్మథనంబుచే సము
ద్దామత సంగ్రహించి విబుధప్రకరంబున కిచ్చె నర్థిమై
నామహితుం బ్రచేతసునియాత్మజుఁ గొల్చెద నాదిసత్కవి౯. 363

శా. శ్రీవామాగృహాలిప్తసన్మృగమదశ్రీఁ బొల్చు వక్షంబున౯
శ్రీవత్సంబు వెలుంగఁ గౌస్తుభము లక్ష్మీదీప మైయొప్పఁ ద
ద్దేవీఖేలనలోలచిత్తుఁ డగు శ్రీదేవుండు కృష్ణుండు స
ద్భావం బొప్పఁ గృపావలోకనమున౯ బాలించుఁ ద్రైలోక్యము౯. 364

ముమ్మయ—జైతరాజు. (విష్ణుకథానిధానము.)

ఉ. అంగిటిగాల మాపదకు వ్యాధుల కెల్ల బొజుంగు భీతికి౯
గొంగ దరిద్రవృత్తిముకుఁ గొయ్య యఘంబులవేలు విత్తుదు
స్సంగతి వెన్నుసమ్మెట విషప్రకరంబులమిత్తి దేవ! నీ
మంగళనామధేయము సమాశ్రితభక్తివిధేయ యచ్యుతా! 365

చ. అమృతమువంటితల్లి కమలాసనుపట్టపుదేవి వేదశా
స్త్రములవిహారభూమి కలప్రాణుల కెల్లను పల్కుఁదోడు వి
శ్వమున సమస్తవిద్యల విశారద శారద వాడు వక్త్రప
ద్మమున వసించి సత్కృతిఁ జమత్కృతి పట్టుగఁ జేయుఁ గావుతన్. 366

చ. అరుణజటాచయంబును దిగంబరభావము సాంద్రధూళిధూ
సరితశరీరమున్ వెలపుచంద మెఱుంగమి యెల్లచోటులన్
దిరుగుచు నున్కియున్ గలిగి తెల్లము చేసె యశోదపట్టి దా
హరిహరు లేక మాటఁ దనయందతిశైశవవిభ్రమంబునన్. 367

క. అలకలును ముద్దుఁజెక్కులు
వలుదతొడలు మెఱలు నడలు వలసినయెడలన్
చెలువుగఁ బుడుకుచు వెన్నుఁడు
వెలఁదులఁ జొక్కించి పుడుకువేఁడుఱుఁ గొలిపెన్. 368

చ. అసదృశసర్వశాస్త్రనిచయంబుల క్రొవ్వు పురాణపంక్తిలో
మిసిమి సమస్తవేదములమీఁగడ మంత్రచయంబులోనియ
య్యసురు విశిష్టధర్మములయుక్కు తపంబులచేవ యంచు నిం
పెసఁగఁగ నీదు నామము మునీంద్రులు సెప్పుదు రర్థి నచ్యుతా! 369

ఉ. ఆడఁగఁ గెంజడల్ దొలఁకి యాడఁగ జాహ్నవి దిక్కు లెల్ల న
ల్లాడఁగ భూతధాత్రి యనియాడఁగ నాకము నాకసంబు నూ
టాడఁగ ముజ్జగంబుఁ గొనియాడఁగ నిచ్చట నీవు తాండవం
బాడఁగ గౌరి నిన్ సరసమాడఁగఁ జేరు నటా మహానటా! 370

శా. ఆడెన్ దాండవ మార్భటిన్ బటుహలీలాటోపవిస్ఫూర్జిత
క్రీడాడంబర ముల్లసిల్ల గరళగ్రీవుండు జూటాటవీ
క్రోడాఘాటకరోటికోటరకుటీకోటీలుఠత్సింధువీ
చీడోలాఘటలీపరిస్ఫుటతరస్ఫీతధ్వనిప్రౌఢిమన్. 371

సీ. ఆయు వగ్గలముగా నాశీర్వదించుచో
వేవుణ్యుఁ బురుడింతు రెల్లవారు?

జనులకు నేమహాత్మునిపురాణము సర్వ
వర్ణాశ్రమాచారనిర్ణయంబు?
ఏయయ్య చేసినయీశ్వరస్తోత్రముల్
పఠియించినను మృత్యుభయము వాయు?
... ... వీర
శివలింగములఁ బ్రతిష్ఠించి నెగడె?

గీ. నట్టిలోకైకమాన్య మహానుభావు
సుతునిఁగాఁ గాంచి వెలసినసుకృతమయుని,
ఘను మృకండుమునీంద్రునిఁ గరివిభుండు
గనియెఁ దొలుమేనిసుకృతపాకమునఁ జేసి. 372

సీ. అరఁగా బండినయల్లొనేరెడుపండు
మెఱుఁగున మెఱుఁగారుమేనివాఁడు,
వెడవెడ విరిసినవిరిదమ్మిఱేకులఁ
దెగడుకన్నులు గలమొగమువాఁడు,
మెండైన యేనికతుండంబు మెచ్చని
యిరుదోయిచేతులఁ బరఁగువాఁడు,
తొమ్మిదినూపులతుమ్మెద వాయని
పువ్వుఁదామర గలబొడ్డువాఁడు,

గీ. కలిమిముద్దియ యురమునఁ గలుగువాఁడు
గడఁగి మున్నేటిసెలలైనయడుగువాఁడు
వన్నె గలపైఁడిచీరలవన్నెకాఁడు
నేఁడు నాచూడ్కి చుట్టమై నిలిచె ననుచు. 373

శా. ఆహా కావ్యము! మేలుమే లనమి యస్వ్యాయంబు వో శారదా
ద్రోహం బేటికిఁ గట్టుకో ననుచు సంతోషించు నట్లుండు న
య్యూహాదుల్ విని సత్కవీంద్రుఁ డితరుం డొచ్చెం బపేక్షించు సం
దేహించుం దనసొమ్ము పోయినగతిన్ దీనత్వముం బొందుచున్. 374

సీ. ఉత్తుంగకర్కశవృత్తస్తనంబుల
నద్వైతభావన యతిశయిల్ల,
నత్యంతశూన్యతాయత్తమధ్యంబున
నాస్తికతత్త్వంబు విస్తరిల్ల,
స్నిగ్ధారుణారుణముగ్ధాధరంబునఁ
బ్రాభాకరాపూర్వశోభ దోఁక,
విటమనోవిదళనస్ఫుటకటాక్షంబు ల
భేదసిద్ధాంతంబు పెంపు మిగుల,
గీ. మేన వైశేషికప్రభ గానఁబడఁగ
నొప్పుదురు వారకామిను లిప్పురమునఁ
దలఁపఁ గేవలకామశాస్త్రంబె కాదు
నిఖిల శాస్త్రంబులును నిందు నెగడు ననఁగ. 375

సీ. ఊఁకరల్ గొట్టక యుబ్బసం బందక
వెఱవక దేహంబు విఱుచుకొనక,
నిడుచన విట్టక నిద్దొట ...
తరవాయి దప్పక తడవికొనక,
అక్షరాస్పష్టత యతిగీతనష్టత
కాకుండ నర్థంబు గానఁబడఁగ,
నర్యైరసంబున కనురూపముగఁ బెక్కు
రాగముల్ ఫణితులు బాగుపుట్టఁ
గీ. జెఱకుకొనను ... వుదోఁప
కంతకంతకు వేడుక లతిశయిల్లఁ
జదువుకొన్నారు వీరలచదువుఁబోలఁ
జదువలె దనిపొగడిరి సభికవరులు. 376

శా. ఓలక్ష్మీపతి! యోపురాణపురుషా! యోపుణ్యసంకీర్తనా!
యోలోకేశ్వర! యోగజేంద్రవరదా! యోద్వారకావల్లభా!

యోలీలామనుజావతారనటనా! యోకృష్ణ! యోయచ్యుతా
యోలిన్ నాదుమనస్సరోవరములో నోలాడవే యోహరీ!

చ. కదలదు తేరు రథ్యములు గట్టనశక్యము సూతుఁ డంటిమా
ముదుసలి చక్రముల్ సరసమోపుఘటిల్లని వల్ల నారియున్
గుదిగొను నమ్ము శార్ఙ్గమునకుం బనుపడ్డదిగాన వింతపెం
పొదవఁ బురత్రయంబు నెటు లోర్చితివో త్రిపురాంతకేశ్వరా! 377

చ. కమలజకృష్ణశంకరులు కాంచననీలపటీరవర్ణు లా
గమనగచంద్రధారు లఘుకంసపురారులు హంసతార్క్ష్యగో
గమనులు జన్మపోషలయకారులు వాక్కమలాంబికేశ్వరుల్
శమకరుణావిభూతిగుణసక్తులు ప్రోతురు మమ్ము నెప్పుడున్. 378

సీ. కమలజాతమ్ముఁడుఁ గొమరుండుఁ గూడి నీ
మూర్తియుఁ గీర్తియు మూదలింపఁ,
జతురాస్యచదువులు జననియుఁ గూడి నీ
యునికియు మనికియు నుపచరింప,
హరిశిరోమాల్యంబు వరధనుః ప్రభయు నీ
యడుగును మడుగును నంగవింప,
శివునిరథంబును జెవికుండలములు నీ
యునికియు మనికియు నుపచరింప,
గీ. ననుసరింపఁగ నేర్తు వీవఖిలజగము
జగము లాగిఁ బ్రోవ నిల్చినజగదధీశ!
ఈశ! వాణీశ! నిర్మల హృదయవాస!
వాసుదేవ! జగత్త్రయావాస! దేవ! 379

సీ. కమ్మలు నటియించుగతులకుఁ గడు మెచ్చి
చెక్కులఁ జిఱునవ్వు సేసచల్ల,
బిగువుచనుంగవబింకంబునకు మెచ్చి
లీలమైఁ జూపు నివ్వాళిసేయ,

జఘనంబు చేసినశౌర్యంబునకు మెచ్చి
    కేసరి తగఁ బుష్పవృష్టిఁ గురియ,
నూరుకాండంబువొయ్యారంబునకు మెచ్చి
    మొలమాలు కైవార మేలమిఁ జేయఁ,
గీ. జెమటఁ గరఁగినతిలకము చెదరఁ గురులు
గలఁగ వదనము విరిదమ్మిచెలువుఁ దెగడ
మదనసమ్మానమందలి మగతనమున
మెఱయుగోపాంగనలపొందు మెచ్చె శౌరి. 380
మ. కరథక్కారవవాద్య మింపొదవ గర్గాతుంగరంగత్తరం
గరవప్రస్ఫుటతాళసమ్మిళితతత్కాంజాతపుంజస్ఫుర
ద్వరపుష్పంధయమంజరధ్వనులు గీతం బొప్పఁ దౌర్యత్రికం
బిర వై యుండఁగ నీదుతాండవమహం బేపారు సర్వేశ్వరా! 381
ఉ. కాటుక చేతులన్ మొగము గాఁ బులుమాడుచుఁ దల్పవస్త్రముల్
చీటికిమాటికిం దరలి చింపఱపొందఱచేసి యాడుచున్
మీట నదల్ప నేడ్చుచును మెత్తనిమాటల బుజ్జగించి ము
ద్దాటకుఁ జొచ్చినన్ నగుచు నట్లమరెన్ హరి శైశవంబునన్. 382
సీ. చనుఁగవఁ బయ్యెద జాఱంగ జాఱంగఁ
    గరమూలమున నంటఁ గదిమి కదిమి,
వేనలి వెడవెడ వీడంగ వీడంగ
    నెలమి మూఁపునఁ జాల నెఱికి యిఱికి,
నుదుటిపై నలకలు చెదరంగఁ జెదరంగ
    నల్లని ముంజేత నదిమి యదిమి,
పొడలెంచుచెమటలు పొదలంగఁ బొదలంగ
    నడరునూర్పులచేత నడఁచి యడఁచి,
గీ. చన్నులును జేతికలశంబు సరసమాడ
నవ్వు నవ్యతంబుఁ దమలోన నవ్వులాడ

సిగ్గు తమకంబు వినయంబుఁ జెంగలింప
వెలఁదియమృతంబు వడ్డించె విబుధతతికి. 383

(గూఢచతుర్థి.)

సీ. చూడ్కి మోమున నాభి సువివారయోగ్యత
    వలరాజుబావి జావళము సేసి,
యొలయింత బొమల మైమెలఁకువ మాటల
    మరువింటిరసము లేఁబరము సేసి,
కళలఁ దనుప్రభ గతి నటనంబున
    శారదమెఱుఁగుగజంబు గెలిచి,
యొలమి నవ్వునఁ గుచముల నిటలంబున
    మొలకవెన్నెల మొగ్గముంపు దింపి,
గీ. పలుక నేర్చినరత్నంపుఁ బ్రతిమ లనఁగఁ
దిరుగ నేర్చినవెన్నెలతీగ లనఁగఁ
బొంద నేర్చినపుత్తడిబొమ్మ లనఁగ
నొప్పుదురు కామినీ మణు లప్పురమున. 384
మ. జయ నారాయణ పుండరీకనయనా! శార్ఙ్గి! జగన్నాయకా!
జయ పీతాంబర! భక్తవత్సల! విరించస్తోత్రపాత్రక్రియా!
జయ జంభారివిరోధివిక్రమకళాశ్లాఘావిఘాతక్రమా!
జయ గోవింద! ముకుంద! మందరధరా! శౌరీ! మురారీ! హరీ! 385
చ. తమకముతోడఁ దల్లియును దండ్రియు నొక్కట ముద్దువేడ సం
భ్రమమున వచ్చి తల్లిముఖపద్మముఁ దండ్రిముఖంబు లైదు వే
గమ తనయాఱుమోములను గైకొని ముద్దిడుమేటివేలుపుం
గొమరుఁడు నాదువాణికి నకుంఠితశబ్దము లిచ్చుఁ గావుతన్. 386
సీ. తీయ్యవెల్లువ యనుతెల్లదామరలోనఁ
    గొమరారునిద్దంపుగ్రుద్ద (గుబ్బ?) యనఁగఁ,

గోడుకుఁ జాడఁగ వచ్చి కడు నిరవైనను
నిలిచినమంచుగుబ్బలి యనంగ,
ముక్కంటికొండకు నెక్కుడుగాఁగ వె
న్నుండు పాటించినకొండ యనఁగ,
సేఱులనెలఁత నిండెలమి (?) వేడుకకు నై
పట్టినముత్తెపుబంతి యనఁగఁ,
గీ. బుడమిముద్దియ గందంపుఁబూఁతతోడి
చన్నుఁగవనాఁగఁ జుక్కలసంగడీల
గనిరొయికో యనఁ దెలుపులగద్దె యగుచుఁ
దెల్లమిగ నొప్పు నత్తెల్లదీవిమీఁద. 387

శా. ధాటీధూళియుఁబోలెఁ బుప్పరజముల్ దట్టంబుగా నుల్లస
ద్ఘోటీకోటులమాడ్కిఁ జాతతరువుల్ గ్రొవ్వారఁ జంచచ్చల
త్పాటీరానిలలోలపల్లవము లుద్యత్ఖడ్గసంఘంబుగాఁ
బాటిల్లెన్ వనవాటిఁ జైత్రుఁడు జితప్రాలేయసంరంభుఁడై. 388

సీ. నారాయణునకుఁ బ్రణామంబు గావింతు
నడుగుల కెరఁగుదు నచ్యుతునకుఁ,
గైటభారికి నమస్కారంబు వాటింతు
మ్రొక్కు సేయుదు నాదిమూలమునకు,
వందనం బొనరింతు వాసుదేవునకును
దండ మొనర్తు గదాధరునకుఁ,
బ్రణతిసంపాదింతుఁ బరిపూర్ణమూర్తికి
నంజలి ఘటియింతు నఖిలపతికి,
గీ. ననుచు సానందభరితు లై యమరదైత్య
మునినరోరగముఖ్యులు వినతు లగుచుఁ
గొలువ నొప్పుజగత్పతిఁ గొలుతు నిన్ను
నఖిలభూతాత్మ! యాదినారాయణాత్మ! 389

ఉ. పూర్వకవీంద్రులం గొలుచువానికి నిప్పటివారిఁ గొల్తు ని
గ్గర్వత నిక్కవీంద్రులు పురాణకవీంద్రులకంటెఁ దక్కువే?
యుర్విని నేఁటివా రగుట యొచ్చెమె? నేఁడును తామ్రపర్ణిలోఁ
బూర్వపుముత్తియంబులను బోలినమౌక్తికరాజి లేదొకో? 390

ఉ. భారవిఁ గాళిదాసు శివభద్రుని మాఘుని బాణు భామహుం
జోరు మయూరునిం దలఁచుచున్ మఱియుం గవులౌ విదగ్ధు లె
వ్వారలు వారి నెల్ల ననవద్యుల నాద్యులఁ బ్రస్తుతింతు సం
సారసుఖైకసారవిలసత్కవితావరవైభవార్థి నై. 391

చ. మదమును మందెమేలమును మందటయుం దమకంబు వేడ్కయుం
గుదిగొనియున్నజవ్వనపుఁగొమ్మలకాంక్షు లెఱింగి యెంతయున్
బ్రిదులనికౌఁగిలింతలను బింకపుఁగ్రీడ నఖక్షతాదులన్
మదనగురుం డనంగసుఖమర్మములం దనిపెం బ్రవీణుఁ డై. 392

సీ. మేరురోహణముఖభూరిమహాశైల
కులజనకాయితగోపురంబు,
సోమసూర్యాద్యనానామహస్సముదయ
జననీభవద్వప్రచక్రశతము,
అభ్రగంగాయమునాదిప్రవాహసం
ఘాతధాత్రీభూతకేతనంబు,
సౌదామనీశక్రచాపపురస్సర
ద్యుతిదేశికాయితతోరణంబు,
గీ. నిఖిలపాతాళపాతాళనిమ్నపరిఖ
మూర్ధ్వలోకోర్ధ్వలోకాయితోచ్చసౌధ
ముసదృశానేకశుభవిభవాస్పదంబు,
పుణ్యసులభంబు వైకుంఠపురవరంబు. 393

సీ. రాగంబు లగుశుద్ధరాగసాళగరాగ
సంకీర్ణరాగముల్ చక్కఁదీర్చి,

స్త్రీపున్నపుంసకరూపంబులను వాని
కేళలు మైత్రియు వెలయఁ జూపి,
తానప్రపంచవిస్తారంబు చూపుచోఁ
గ్రొత్తతానంబులు గొసరికొసరి,
స్వరమూర్ఛనాగ్రామజాతిశ్రుతులలక్షు
ణములకు నవుడులక్ష్యములుగ[?]

గీ. ......లింపు లొదవఁగఁదగినశుద్ధ
దేశమార్గములును రాణఁ దేటపడఁగ
సకలమోహనసంగీతచతురుఁ డగుచు
వేణుగానంబుఁ బ్రకటించె విశ్వగురుఁడు. 394

సీ. లసదురఃస్థలమునఁ బస నైనగళమున
విలసితలీల శ్రీ నిలిపినారు,
చరణంబుపట్టున జడలలోచుట్టున,
ననువొందఁగా గంగ నునిచినారు,
భవ్యగుణంబున దివ్యదేహంబున
నొఱపు మీఱఁగ భూతి మెఱసినారు,
తిరముగా మూఁపునఁ గర మొప్పురూపునఁ
బొలుపొందఁగా ధాత్రిఁ బూనినారు,

గీ. తెల్ల గలయిండ్ల నిలిచి వర్తిల్లినారు
ఇరువు రిరువురభార్యల నేలినారు
పెక్కుమొగములకొడుకులఁ బెనిచినారు
హరిహరులు వీరు సర్వలోకాధిపతులు. 395

(గూఢచతుర్థి.)

సీ. వలపుల బొమల మైనిలుకడఁ గన్నులఁ
బుష్పచాపధ్వజస్ఫూర్తి గలిగి,

కాంతి గంధంబునఁ గరములఁ దనువల్లిఁ
గనకపంకజదామగరిమఁ దాల్చి,
కురులను బొడ్డునఁ బిఱుఁదునఁ గుచమున
ఘనసరసీచక్రగతి వహించి,
నేర్పున నగవున నిగ్గున మొగమున
శారదామృతభానుసమితినొంది,

గీ. కాను నఖములసొబగును గల్గి చూపు
హరిమణిశ్రీసమానత నతిశయిల్లి
రూపశుభలక్షణమ్ముల నేపుమిగిలి
వెలఁదు లమరుదు రవ్వీట వేశ్యతోడ. 396

చ. వల పెటువంటిదో ముసలివాఁ డనవచ్చునె యద్దిరయ్య! ప
ల్కులజవరాలు దాఁ జదువులోన జపంబులలోనఁ బాయ ద
గ్గలముగ నెల్లప్రొద్దును మొగంబునఁ గట్టినయట్ల యుండు నీ
నలువకు నంచఁ గాముకులు నవ్వువిధాత శుభంబు లీవుతన్. 397

చ. వెడవెడఁ గౌఁగిలించుచును వేమఱుఁ జుంబనలీల మోవియుం
దొడుకుచు బుజ్జగించుచును దొంగలిచూపుల లోన సిగ్గుతో
సుడివడుభీతి వాపి మదిసోఁకునకున్ సొగియంగఁ జేసి యే
ర్పడ రతిసౌఖ్యముల్ మరపె బాలలకుం గమలాక్షుఁ డింపుగన్. 398

చ. వెనుకకుఁ బోక యీయనక నేసటఁ బొందక పంక్తిపంక్తికిన్
బెనుపక కానమిన్ బ్రమసి బెగ్గిల కంతయు మున్న చూచుచున్
గనుఁగొని యక్షరాక్షరముకందువ దప్పక యేకచిత్తుఁ డై
యనుపమభక్తితోఁ జదువునాతని వాచకుఁ డండ్రు భూవరా? 399

సీ. శృంగారవిభుఁ డని చెప్పంగ నేటికి
భావజుఁ గొడుకుఁగాఁ బడసె ననినఁ?
గారుణ్యనిధి యని గణుతింప నేటికి
సృష్టిరక్షణనిత్యశీలుఁ డనినఁ

చరమపావనుఁ డని ప్రణుతింప నేటికి
గంగఁ బాదంబునఁ గాంచి కనిన!
ఘనవైభవుం డని కొనియాడ నేటికిఁ
గలిమిముద్దియ కులకాంత యనిన?
గీ. విష్ణుఁ డఁట యడ్గ నేటికి విశ్వమూర్తి
యనఁగ? నచ్యుతుఁ డఁట నిత్యుఁ డనఁగ నేల?
యని మునీంద్రులు గొనియాడ నతిశయిల్లు
నమ్మహాత్ముండు సర్వలోకాధికుండు. 400
శా. శ్రీరామాస్పద మైన పేరురముపై శ్రీవత్సచిహ్నంబుఁ దా
నారూఢంబుగఁ దాల్చి శ్రీకిఁ దగుచిహ్నం బెల్లవాఁ డౌట సొం
పారం దెల్లమి సేయుదేవుఁడు కృపావ్యాసక్తుఁ డై మామక
ప్రారంభంబు నిరంతరాయశుభసాఫల్యంబుఁ గాఁ జేయుతన్. 401
శా. శ్రీనిత్యాశ్రయ మై మహామధురిమశ్రీపేర్మికిన్ సంతత
స్థానం బై యనపాయ మై యనఘ మై తాపఘ్న మై స్వచ్ఛ మై
యానారాయణుశుద్ధసత్త్వగుణ మీయాకారముం దాల్చెనో
నా నొప్పారుఁ బయఃపయోధి నిఖిలానందైకసంధాయి యై. 402
శా. శ్వేతద్వీపము దుష్కృతాంధతమసచ్ఛేదక్రియాదీప ము
ద్భూతాఖండసుఖస్వరూప మమరస్తోమాద్భుతాటోప ము
ఖ్యాతామర్త్యరిపుప్రతాపము నతధ్వస్తోగ్రసంతాప మ
జ్ఞాతాత్మప్రియరూప మార్యహృదయప్రక్షేప మొప్పుం దగన్. 403
క. సుతుఁడుఁ దటాకము దేవా
యతనము నల్లిల్లు నిధియు నారామము స
త్కృతియు ననుసంతతులయం
దతిశయము ప్రబంధ మెపుడు నక్షయ మగుటన్. 404
సీ. సూర్యునిఁ బోలుకౌస్తుభముపైఁ బ్రాలంబ
మనియెడుపరివేష మతిశయిల్ల,

మేఘంబుసరి యైనమేనిపైఁ బీతాంబ
రప్రభ యనుతటిత్ప్రభలు మెఱయ,
నిండుఁజందురు నవ్వు నెమ్మొగంబున సుప్ర
సన్నత యనుసుధాసార మమర,
జలజంబుఁ దెగడెడుచరణంబునను దివ్య
దీర్ఘిక యనుపూవుఁదేనె దొరఁగ,
గీ. హస్తముల శంఖచక్రగదాంబుజంబు
లమర ధర్మార్థకామమోక్షములమాడ్కి
నఖిలలోకేశుఁ డాద్యుఁ డవ్యయుఁ డమేయుఁ
డమ్మహాత్ముండు మెఱయు నారాయణుండు. 405
చ. స్ఫురదురుకర్ణతాళమునఁ బుట్టినగాడ్పున విఘ్నవారిదో
త్కరములఁ బాఱఁదోలి మదధారల విశ్వముఁ దొప్పదోఁచుచున్
గరివదనుండు దోడుపడుఁగాత! మహాగణనాథుఁ డర్థితోఁ
గరివదనస్తవంబు పని గైకొని సల్పిన నాదు సత్కృతిన్. 406

రంగనాథుఁడు.

చ. అదలని తేరు తేరునకు నాదరు వై తగువిల్లు వింటికిం
గుదు రగునారి నారిపయిఁ గూర్కు శరంబు శరంబు బొడ్డునం
బొదలినయంత యంతముఖముల్ నిజవాసము లైనగుట్టముల్
చెదరక నీకు నెట్టిపని సేయునయా! గిరిజాధినాయకా! 407
సీ. ఓజ చే ముట్టక యొగ్గానఁ బట్టక
చక్కఁగా దివిఁ బాఱుచక్రములును,
లాయానఁ గట్టక లలి మేఁత వెట్టక
వర్ణహీనం బైనవారువములు,
తవన వెట్టక జీవితము కాసు ముట్టక
సత్త్వసంపదఁ జూపుసారథియును,

కడచీలఁ దట్టెక ఘనముగా మెట్టెక
గంభీరసంపద గలుగునియముఁ,
గీ. గలిగి తనరారునరదంబుఁ గడఁక నెక్కి
త్రిపురవిజయంబుఁ జేకొన్న దేవదేవుఁ
డిందుశేఖరుఁ డానందమందిరుండు
మనలఁ గరుణావిధేయుఁ డై మనుచుఁ గాత! 408

ఉ. గోశతపంచవార్ధులును గోయుగవార్ధులు గోత్రివార్ధులున్
గోశరవార్ధులున్ విదితగోశత (వార్ధులు) పంచవార్ధు లా
కేశవతల్పపద్మభవకేకిపవాహనదానవేశదే
వేశుల కిచ్చునట్టిపరమేశ్వరుఁ డీవుత మా కభీష్టముల్. 409

రామయ్య—వాసిరాజు. (బృహన్నారదీయము.)

శా. అంభోజాసనమానసాంబుజభవుం డధ్యాత్మవిద్యోన్నతా
రంభుం డిద్ధతపోవిశేషశమితప్రస్ఫీతఘోరాఘసం
రంభుం డంచితశాంతిసంయుతుఁడు భారద్వాజమౌనీంద్రుఁ డు
జ్జృంభించెన్ వరసప్తసంయమిజనశ్రేణీసముద్భాసి యై. 410

సీ. మల్లికానవసముత్ఫుల్లపాటలపుష్ప
వల్లరీసౌరభ్యవాసితంబు,
కాసారనీరజవ్యాసక్తమధుకరీ
ఝుంకారముఖరితాశాముఖంబు,
పద్మాప్తకిరణప్రభావలీసంతప్య
మానసర్వంసహామండలంబు,
దహనహేతిచ్ఛటాదందహ్యమానదు
ర్గమఘోరకాంతారసముదయంబు,
గీ. చటులతరనిర్భరోష్ణసంసక్తవాత
శోషితాశేషనిమ్నగాస్తోమజంతు

సంచయంబును నగుఘర్మసమయ మేది
పర్వి నతిసాంద్ర మగుచు దిగ్భాగములకు. 411

సీ. విశ్వంభరాచక్రవిజయలక్ష్మీఘన
స్తనపరీరంభదోస్స్తంభయుతుఁడు,
బాడబానలశిఖాభంగభానుప్రభా
ద్యోతమానప్రతాపోజ్జ్వలుండు,
కుంభీనసాధీశగురుపద్మసంభవ
స్ఫుటకేనుషీకళాభూషణుండు,
సురసింధుశరదభ్రశుభ్రాభ్రకాదభ్ర
విభ్రమస్థిరయశోవిశ్రుతుండు,
గీ. విపులకోదండనిర్ముక్తవిశిఖనివహ
దారుణోదగ్రదహనదందహ్యమాన
సమదశాత్రవరాజన్యచటులవిపిన
సముదయుండు భగీరథత్మావరుండు. 412

రామయ్య—ఆంధ్రకవి (విష్ణుకాంచీమాహాత్మ్యము).

మ. అరుణస్ఫూర్తి సురేంద్రదిక్తటమహావ్యాప్తిన్ విజృంభింపఁగా
శిరసు ల్వంచెఁ జకోరవర్గములు హెచ్చెం జక్రవాకంబు లా
తురతం గైరవపంక్తి దూలెఁ గడు సంతోషించెఁ బద్మంబు లొ
క్కరిచే టొక్కరిమేలుపా మ్మనుట నిక్కం బైనచందంబునన్. 413

శా. ఇష్వాసక్రకచాదిసాధనపరాహీనప్రభాంగీకృతా
భిష్వంగద్యుమణిద్యుతిప్రకటుఁ డై పీతాంబరాలంకృతున్
విష్వక్సేనునిఁ గౌస్తుభాభరణు నుర్వీశ్రీయుతుం గొల్చి యా
విష్వక్సేనుఁడు సంచరించు గణరాడ్విఖ్యాతుఁ డాచక్కటిన్. 414

క. కాంచనబహువిధరత్నా
ళ్యంచిత మై చిత్రరచనబంధురతర మై

మించి సురాసురముఖ్యులు
కాంచి నుతింపంగఁ గాంచి కాంచిం బోలెన్. 415

సీ. గజకచ్ఛపంబు లె
    రనికుక్షిలోనికినిరాది(టి)[?] భిక్ష,
సకలలోకములు నేజవసత్త్వసంపన్న
    ఖురళికాయాత్రకు గోష్పదంబు,
బలభేదివజ్ర మేయలఘు ఱెక్కలలోనఁ
    జిక్కి పెంపే (ఁదిన) చిఱుతపుల్ల,
కద్రూతనూజవర్గంబు లేమహానీయు
    నాగ్రహంబునకుఁ జొక్కాకుపదువు,
గీ. లతఁడు హరిఁ గొల్వ నచ్చోటి కరుగుదెంచె
శంఖచూడసుదక్షిణత్వమపయోద
వాహనోద్ధారతాఖిలసాహసైక
జనితదాక్షిణ్యుఁ డైనట్టివినతపట్టి. 416

సీ. తనుఁ బట్టి విడువనితగవరి యితఁ డంచు
    మృడునకు నొకవంక మేలు సేసెఁ,
దనకుఁ బూర్వాశ్రితుఁ డని సురాధ్యక్షుని
    శతకోటిధనసమన్వితునిఁ జేసెఁ,
దనపాదములు నితాంతముఁ జేరి కొలువఁగ
    రాజీవశత్రుని రాజుఁ జేసె,
దనకు గుణంబుగాఁ దగిలియుండుట మాచి
    యహికులాధిపుని భోగాఢ్యుఁ జేసె,
గీ. ననుచు మిన్నక కొనియాడినను నిజంబ
యగుచుఁ దనయందుఁ గాన్పించు ననుదినంబు
జగతి నొప్పారు నీశైలచక్రవర్తి
యసమతరకీర్తి నిత్యకల్యాణమూర్తి. 417

శా. ద్రాక్షాపాకనవీనవైఖరిఁ బ్రబంధస్తోమముల్ సెప్పి య
ధ్యక్షుం డయ్యె మహాకవీంద్రులకు హాహా! యెట్టిపుణ్యాత్ముఁడో
సాక్షాద్భారతి గాక యీతఁడు మనుష్యవ్యక్తి యే యంచు సం
లక్షింపం దగు కాళిదాసుఁ గృతిలీలావ్యాసుఁ గీర్తించెదన్. 418

సీ. పడియలలోపలఁ బడి యలందుడుఁ గాక
    గండుమీనము లంబకముల సరియె?
పొదలు మాటుగ నేచి పొదలుట గనుఁగాక
    యలరుగుత్తులు కుచావళుల సరియె?
గహనంబులోననగహన మై చనుఁ గాక
    చమరవాలములు కేశములసరియె?
ఘనములయొద్ద నఘనము లై మనుఁ గాక
    తళుకులు మించుగాత్రములసరియె?
గీ. కలువ లొండెను జక్రవాకంబు లొండెఁ
దేఁటు లొండెను బువ్వారుఁదీగె లొండెఁ
గాక యని ప్రస్తుతింప నాకాంచిలోన
సతులు విలసిల్లుదురు హేమలతలఁబోలె. 419

చ. రసికత సోలిసోలి యనురాగరసంబునఁ దేలితేలి యా
కసములు మెట్టిమెట్టి తమకంబునఁ గాంతలఁ బట్టిపట్టి యా
దొసకులఁ జిక్కిచిక్కి కడుదూరముగాఁ జని తక్కితక్కి పై
కొస రెసఁగం జకోరికలు కోరిక లీరిక లొత్త మత్తిలున్. 420

సీ. రాలుకారాకులఁ గ్రాలుమాఱాకులఁ
    గలయ భూజము లెల్లఁ గానరాఁగ,
సతులడెందంబుల నతులకుందంబుల
    వికసనం బాత్మకు వ్రేఁగు గాఁగ,
బొలుచుదారకముల గెలుచుకోరకముల
    విరవాదితీగెలు విఱ్ఱవీఁగఁ,

జంపకజాలంబు నింపక యోలంబు
గొని దవ్వులను తేఁటికోలము లాఁగ,

గీ. సెంతయును వింత యిది యన నంతనంత
సంతతాక్రాంతమదననితాంతతాంత
కాంతకాంతాకదంబక స్వాంతములకు
సంతసము నింప వచ్చె వసంత మంత. 421

సీ. శబ్దశాసనకావ్యసంఘట్టనక్రమా
నందితబుధవర్యు నన్నపార్యు,
నుభయభాషారచనోన్నిద్రభద్రవ
చోరాజిఁ దిక్కనసోమయాజి,
లక్ష్యలక్షణకళాలంకారసౌభాగ్య
సత్కావ్యవిన్యాసు శంభుదాసు,
ఛందోనిబంధనచాతురీధౌరేయ
వాగ్ధాము వేములవాడభీము,

గీ. రసికజనపద్మదిననాథు రంగనాథుఁ,
బ్రకటకృతికర్మనిస్తంద్రు భాస్కరేంద్రు
నమితరసభావు శ్రీత్రిపురారిదేవు
సూక్తిమిధాము నాచనసోముఁ దలఁతు. 422

సీ. శ్రుతులును నిర్జరస్థితులును మగిడింప
నిగిడింపఁ జాలునీ నేర్పుకలిమి,
ధరణియు రిపుగర్వసరణియు ధరియింప
హరియింపఁ జాలునీ యలవుకలిమి,
భ్రాత నర్తిలిఁ గన్నమాతను బాలింప
లాలింపఁ జాలునీ లావుకలిమి,
గేహిని రవిసుతావాహిని సాధింప
భేదింపఁ జాలునీ ప్రేమకలిమి,

గీ. జనులఁ బాతకజనులను జరుప నురుప
నలరునీ నేర్పుకలిమి చిహ్నములు నీకు
మత్స్యకూర్మమహీధరమనుజసింహ
ఖర్వరామత్రయీబుద్ధకల్కిగతులు. 423

రామరాజు.—ఎలకుర్తి. (రామలింగశతకము.)

సీ. గంగాప్రవాహంబు కన్నెగేదఁగిరేకు
నమృతాంశురేఖ ముత్యాలసేస,
యురగేంద్రహారంబు కురువిందములపేరు
విసము కప్పురముతో వీడియంబు,
ప్రేఁతకంకటికాలు పంకసంజాతంబు
జింకపిల్లయు రాచచిలుకబోద,
యిభచర్మచేలంబు నింద్రగోపపుఁబట్టు
భూతిపుంజము నవ్యపుష్పరజము,

గీ. హేమగోత్రకోదండంబు నిక్షుధనువు
గలుగునర్ధనారీశ్వరాకారమునను
భువనజాలంబుభక్తులఁ బ్రోవుమయ్య!
రాజహంసరథాంగ! శ్రీరామలింగ! 424

రామలింగయ్య.—తెనాలి. (కందర్పకేతువిలాసము.)

ఉ. అక్కమలాక్షిఁ గన్గొనినయప్పటినుండియు నేమి చెప్ప నా
కెక్కడఁ జూచిన న్మదనుఁ డెక్కడఁ జూచిన రోహిణీవిభుం
డెక్కడఁ జూచినం జిలుక లెక్కడఁ జూచినఁ గమ్మగాడ్పు లిం
కెక్కడ వెట్ట యోర్వఁగల నీవిరహానలతాపవేదనన్. 425

ఉ. కామిని చంద్రుఁ జూచి మదిఁ గందు సరోరుహగంధి మందిరా
రామముఁ జూచి స్రుక్కుపడు రాజనిభానన సారెకున్ శుక

స్తోమముఁ జూచి యేకరును దోయ్యాలి కోకిలఁ జూచి కంటఁ గెం
పామదలీలఁ దాల్చు మదనానలతాపవిషాదవేదనన్. 426

సీ. తారామనోరంజనారంభ మేదొడ్డు
శిలలు ద్రవింపంగఁ జేయు ననినఁ
జాకోరహర్షయోజనకేళి యేదొడ్డు
పేర్చి యంభోధు లుబ్బించు ననినఁ,
గుముదౌఘతాపోపశమకృత్య మేదొడ్డు
సృష్టియంతయుఁ జల్లసేయు ననిన,
వరనిశాకామినీవాల్లభ్య మేదొడ్డు
వర్ణింప సత్కళాపూర్ణుఁ డనినఁ,

గీ. దనకు సర్వజ్ఞశేఖరత్వంబు గలుగ
హితసుధాహారవితరణం బేమిదొడ్డు
ననఁగ విలసిల్లె హరిదంతహస్తిదంత
కాంతినిభకాంతిఁ జెలువారి కంజవైరి. 427

ఉ. వారిజ! మీన! కోక! యళివర్గ! సితచ్ఛద! సల్లతావనీ!
మీరుచిరాస్య మీనయన మీకుచ మీయలకాలి మీగతిన్
మీరమణాంగి మత్ప్రియ నమేయగతిన్ విరహాతురాననన్
మీరను మీరు మీరు మఱి మీరను మీరను మీరుఁ గానరే? 428

రామలింగయ్య—తెనాలి. (హరిలీలావిలాసము.)

శా. ఆకరివేల్పుసామిచరణాబ్జములన్ జనియించినారు మం
దాకినితోడునీడ లయినారు నిజంబుగఁ గమ్మకట్టిఁడా
మై కమనీయకీర్తిమహిమాతిశయంబున మించినారు భ
ద్రాకృతు లద్రిధీరులు ప్రభాద్రులు మాద్రులు శూద్రు లప్పురిన్.

ఉ. ఆలఘృతంబు వేఁడి యగునన్నము నుల్చినముద్దపప్పు క్రొం
దాలిపుకూర లప్పడము ద్రబ్బెడచారులు శాకంబులున్

మేలిమిపిండివంటయును మీఁగడతోడి దధిప్రకాండమున్
నాలుగుమూఁడుతో యుముల నంజులు గంజదళాక్షి పెట్టఁగన్ 430

గీ. ఉడుపథం బసుములుదోసతోడిమయూడఁ
దామరసబంధుఁ డనుపండు తనకుఁ దాను
వికృతి గనుపింపఁ గనుపట్టువిత్తు లనఁగఁ
దనరె నెఱసంజఁ గెం పగుతారకములు, 431

ఉ. ఎంతయు రాజుతోడి పగ యేకొదవో? మధుపప్రసక్తి య
శ్రాంతముఁ గల్గుతమ్ములప్రచారము గాదని చూడ నోడి దే
శాంతర మేఁగె నాఁగ నపరాశఁ బతంగుఁడు దాఁగె నట్టి వృ
త్తాంత మెఱింగి సిగ్గొలసినట్టులు గందె సరోరుహంబులున్. 432

ఉ. ఏటిమహానుభావుఁ డిహిహీ జమదగ్నితనూజుఁ డేడుమ
మ్మాటులఁ గాని శత్రుమదమర్దనదక్షుఁడు గాఁడు గోత్రమే
తూఁటుగఁ జేతఁ దల్లిమెడఁ ద్రుంచెఁ గదా యని యీసడింతు రా
గాటపుపంతగాండ్రు కులగణ్యు లగణ్యులు పుణ్యు లప్పురిన్. 433

ఉ. కాలధనంజయుండు తనుఁ గాచి దివాకరమత్స్యయంత్రమున్
గీలెడలించి సంధ్య యనుకృష్ణ నుదంచితరూపవిభ్రమ
శ్రీలలితాంగినిం దగ వరించి తమోమయధార్తరాష్ట్రభూ
పాలకసేన నేయుసితభల్లములో యనఁ బర్వెఁ దారకల్. 434

ఉ. చంగునఁ దాఁటు ధే యనిన సప్తసముద్రములైన వేగ వా
గెం గుదియింప నిల్చు నడుగెంటనె శస్త్రనిపాతధీరతన్
సంగరరంగవీథిఁ దమస్వామికి గెల్పు ఘటించునట్టియు
త్తుంగతురంగరత్నములు తొంటిహయాకృతిశార్ఙ్గిపుట్టువుల్. 435

గీ. భానుశశిమండలంబుల లోనడంచి
యిరులుపెనువానఁ గురియుచు నేపు చూపు
రాత్రివర్షర్తువునఁ బుట్టెఁ బ్రతిగృహాక
రములఁ బటుదీపవైడూర్యరత్నసమితి. 436

చ. తెలతెలవాఱ నొయ్య నరుదెంచు నిశాంతరతాంతకాంత లా
చెలువల కింపుగా మెలఁగుఁ జెక్కులఁ గూరినచూర్ణకుంతలా
వళి సరసంబుగా జడియు వాడినసజ్జలమీఁది ప్రావిరుల్
దొలఁగఁగఁ జేయు మాడిగపుఁదొయ్యలులంబలె వేగుఁజమ్మెరల్. 437

సీ. నీరింకఁ దొడఁగె వెన్నెలమానికంబుల
వేఁడిరాతూపుల విడిచె వహ్ని,
కలఁగె జీవంజీవములనిండుమనములు
జక్కవపులుఁగులజాలి వదలెఁ,
గనుమూసెఁ గుముదకాననవిభావిభవంబు
శ్రీలక్ష్మి నిలిచె రాజీవపీఠి,
వాజివాఱఁగఁ జొచ్చె వరుణునిదిక్కున
నేర్పడి దీపించెఁ దూర్పువలను,

గీ. తార లుడివోయె వికసించెఁ దరుల విరులు
చంద్రికలు గందెఁ గొలఁకులు చాలఁ దేఱె
దీపరుచి డాఁగెఁ దలనూపె రేపకొండ
చందురుఁడు వ్రాలెఁ బొడిచెఁ గంజాతహితుఁడు. 438

ఉ. పున్నమచందమామఁ బొరపుచ్చి సుధారస మొయ్యఁజిల్కుచున్
సన్నముగాఁగ నూరి ఘనసారమునం బ్రతిపాక మిచ్చి మీఁ
ద న్నెఱయంగ నల్కినవిధమ్మున వెన్నెల గాయ నప్పురిన్
సున్నపుమేడ లభ్రపదమంటిశిరోగృహరాజి రాజిలున్. 439

క. పురనిధిరక్షకునై ఫణి
పురము వెడలి వెట్టివెట్టి పొంగారుఫణా
ధరపరివృఢుకరణి భయం
కర మగుఁ బ్రాకారపరిధి కడు నచ్చెరు వై. 440

సీ. మదభిన్నకటగళన్మౌక్తికంబులు తోట
తోట రాల మస్తవిధూననముల,

ఆనమత్కుతలంబు లగుపదక్రమముల
ఘణఘణంకృతి నాభిఘంట లులియఁ,
గీర్తిచంద్రికలయాకృతి దట్టమై ధళ
ధళఁ బర్వ దంతకుంతములరుచులు,
పుష్కరఫూత్కారముల నకాలపువాన
కారు లెల్లెడఁ దముతార కురియఁ,

గీ. దమకుఁ బరవాహినులలోను దఱియఁ జొచ్చి
క్రీడ లాడుట యుచితపుజాడ లనఁగఁ
బెరిఁగి సరయూజలంబుల సరసలీల
గ్రాలఁ జనుచుండు నప్పురి గంధకరులు. 440

సీ. ముదురుఁజీఁకటిమన్నె మూఁకకుఁ గైజీత
మొసఁగుకుంతలములయొప్పు వెలయఁ,
బండువెన్నెలరాజు బంటుగా నేలు చ
క్కనిమొగంబులనిక్కఁ గని భజింపఁ,
బసిఁడిగట్రేనిఁజేపట్టుకుంచము సేయు
జిగి మించుచన్నులబిగువు నిగుడ,
గబ్బియేనిఁకదొర గారాముగాఁగ మ
న్నించులేనడపుల నేర్పు మెఱయ,

గీ. నూరువులె గాదు రంభ మైమెఱుపుఁ దమవ
శమ్ము గావింపఁ, బద నఖచయమె కాదు
విలసనముఁ దార పాటింప, వీటఁ బద్మ
పత్రనేత్రలు చాలఁ జూపట్టుచుంద్రు. 441

చ. యుగములు వేయు వోవు నొకయుద్ధరువుల్ గణుతించు నంతకే
యుగములు లక్ష చెల్లుఁ బొరి నున్నధనంబు మితింప నమ్మహా
ముగశతకోటు లేఁగు నితరోన్నతవస్తువు లెన్నఁ గీస వె
ల్తిగ నలకాధినాథులగదే పురిలో మనువైశ్యపుంగవుల్. 442

ఉ. రాపి సహస్రభానుఘృణిరత్నములెల్లను బోవఁదన్నుచుఁ
వాసరభోగిఁ గాలఫణివైరి కడుఁ బడి నొక్కి నక్కఁగాఁ
జేసినఁ గ్రమ్మఱద్రుధిరశీకరపూరవిజృంభణం బనం
గా సముదగ్రతం బొలిచెఁ గ్రమ్మి జపోపమసాంధ్యరాగముల్. 443

సీ. వలమాన చంపకోత్పలమాలికాదిసం
గ్రథనచాతురి నెఱకవులఁ బోలి,
దళము గెలిచినసూత్రమున నూల్కొల్పునే
ర్పున యోధవీరులపోలువుఁ దెలిపి,
ఖండితత్వమున రాగము గలపల్లవా
వలిఁ గోయుటల వేశ్యవలపు నెఱపి,
పలుతావు లరసి యెత్తులు పచరించు పెం
పున జూదరుల శేవ పొడమఁ జేసి,
గీ. తమనిజాంగమరీచులు తత్తదన్య
పుష్పములఫావి నిక్కంపుఁబువ్వు లమరు
పేరఁ బేర్కొనుపొగులఁ గేరికేరి
నవ్వుదురు పుష్పలావికానలినముఖులు. 444

సీ. వినుతమాణిక్యవందనమాలికాకాండ
కల్పితరోహితాకారరేఖ,
జాలకాననిర్యదాలోలవాసనా
గరుధూపపోషితకంధరాళి,
చంద్రశాలాతిగర్జన్మృదంగధ్వాన
విరచితపరిఘోషవిభవలహరి,
సంభోగసంరంభసముదావిచ్ఛిన్నము
క్తాహారమణికృతకరకనికర,
గీ. మదనమదభారమంథరమత్తకాశి
నీదృగంచలసంచితనిబిడచంచ

లాలతాతల్లజయు నై యిలావివిక్త
వర్ష యననొప్పుఁ గాకుత్స్థవంశ్యనగరి. 445

ఉ. వేదపురాణశాస్త్రములు వేడుకవిద్యలు, సర్వయాజ్ఞసం
పాదనశక్తి నిత్యనిరపాయవిధిప్రతిపాలనంబు, దా
రాదిమతత్త్వముం గనుట హస్తగతామలకంబుఁ గంట, ధా
త్రీదివిజావతంసుల కరిందమ మప్పురిఁ గల్గువారికిన్. 446

చ. సరళదలత్సరోరుహసారపరాగపరంపరాపరి
స్ఫురితసువర్ణవర్ణమును బూరితదిఙ్ముఖహంసనాదమే
దురమును నై యగడ్త కనుదోయికిఁ బండువుసేయ ప్రోయుఁ ద
త్పురవరలక్ష్మి యెప్పుడును బూనెడు కాంచనకాంచియో యనన్. 447

చ. సరసులపొందు గల్దనఁగఁ జాలి బహూన్నతచారుశాఖలం
బెరఁగి మహాద్విజావనమె పేర్మి నిజాయతి గాఁ దనర్చి ని
ర్భరజనతాపసంహరణపాత్రము లయ్యు మహీజవాటికల్
పురివెలి నిల్చె మేటియు నపూజ్యుఁ డగున్ మధుపానుకూలతన్. 448

వల్లభరాయఁడు—(వీథినాటకము).

సీ. చంద్రఖండములతో సరివచ్చు ననవచ్చు
విమలదంష్ట్రాప్రరోహములవానిఁ,
బవడంపుఁగొనలతోఁ బ్రతి వచ్చు ననవచ్చు
కుటిలకోమలజటాచ్ఛటలవాని,
నింద్రనీలములతో నెన వచ్చు ననవచ్చు
కమనీయతర దేహకాంతివాని,
నుడురాజరుచులతో నొఱ వచ్చు ననవచ్చు
చంచన్మదాట్టహాసములవాని,
గీ. సిగ్గుమాలిన మొలవానిఁ జిఱుతవాని
నెల్లగాలంబు ములికినాఁ డేలువాని

నర్థి మోపూర నవతార మైనవాని
భైరవునిఁ గొల్వ వచ్చిరి భక్తవరులు. 449

వీరయ్య—పిల్లలమఱ్ఱి. (పురుషార్థసుధానిధి.)

సీ. కాశకర్పూరనీకాశఁగా భావింపఁ
గవితానిరూఢిఁ బ్రఖ్యాతి నెసఁగు,
యావకారుణదేహయష్టిఁ గాఁ జింతింప
మదకుంభియానల మరులుగొలుపు,
నీలజీమూతసన్నిభఁగా విలోకింప
సకలమాయాప్రపంచంబు నడచుఁ,
గనకచంపకధామగౌరిఁగా శీలింప
నంహస్సమూహంబు సంహరించు,
గీ. శంభుదేవి విశాలాక్షి సదనుకంప
యోగిజనసేవ్య యోగపయోదశంప
శ్రీకరకటాక్షలేశరక్షితనిలింప
ముజ్జగంబుల మొలపించుమూలదుంప. 450
సీ. భర్గభట్టారకుపర్యాయమూర్తికి
షాణ్మాతురునికూర్మిజనకునకును,
మేషరాజము నెక్కుమేటిరౌతున కమ
రాధీశుపొరుగుదిశాధిపతికి,
హరిణవాహునినెయ్యపుసంగడీనికి
సామిధేనీప్రియస్వాంతునకును,
యాయజూకులయిండ్లయనుఁగుఁజుట్టమునకు
స్వాహాస్వధాప్రాణవల్లభునకు,
గీ. దండములు వెట్టెదము మోడ్చెదము కరములఁ
సేవ యొనరించెదము మమ్ముఁ గావుప్రోవు

యాగవేదికి విచ్చేయు మారగింపఁ
ప్రథమజన్మలయింటికల్పద్రుమంబ. 451

వీరయ్య—పోతరాజు. (త్రిపురవిజయము.)

సీ. కపిలజటాజూటగంగాసముత్తుంగ
వీచీఘటలు మిన్ను వీఁకఁ దాఁకఁ,
ప్రబలబాహార్గళపరికంపితస్ఫార
ఢక్కాధ్వనిని దిశల్ పిక్కటిల్ల,
జ్వాలాకరాళభీషణశారదస్థూల
శూలయుద్ధప్రభల్ సూర్యుఁ బొదువఁ,
ప్రకటబంధురదీర్ఘపటువజ్రనిష్ఠుర
పదఘట్టనము లుర్వి యదర నొదవ,
గీ. విమలశార్దూలచర్మాంచలములు దూల
మహితమండనఫణిఫణామణులు గ్రాల
నసమరౌద్రరసావేశ మావహింప
నారభటి భూరితాండవం బాచరించె. 452
సీ. తమ్ముల బెదరించుతళుకువెన్నెలపాప
గన్నె గేదఁగి ఱేఁకు గారవింపఁ
బదినూఱుపడగలఁ బఱపైనపదకంబు
సవడిముత్తెపుబన్నసరముఁ బ్రోవ,
మిసమిస మన మించుభసితాంగరాగంబు
పరఁగుచందనచర్చఁ బరిఢవింప,
మెఱయుమువ్వన్నెలకఱలపుట్టముకొంగు
చెఱఁగుల నునుపట్టుచేలఁ బెనుప,
గీ. మించి తలమీఁద నురముపై మేనఁ గట్టి
యాడువోడుగ నుమతోడఁ గూడి జగము

లెల్ల రక్షించు నిను భజియింతు మ్రొక్కుదు
భయదదురితలతాదాత్ర! ఫాలనేత్ర! 453

సీ. తల్లిదండ్రులపొందు దప్పి యొండెడ నార్వు
రువిదలయొద్దను నెదిగినతఁడు,
కడు వడి బలుగొండఁ గాఁడిపాఱినమేటి
ఘనసాయకము కేలఁ గ్రాలునతఁడు,
కమియారఁగాఁ బాఁపకవణంబుఁ దిని యాడు
ఱెక్కలతురగంబు నెక్కినతఁడు,
భోగిపాన్పున నిద్ర భోగించుదేవునిఁ
దఱిమినరక్కసు నుఱిచినతఁడు,

గీ. సవడిమోములఁ జతురత సమకొనంగ
జోడుమాటలు సరివడ నాడునతఁడు
దంతిముఖుకూర్మితమ్ముఁడై తనరునతఁడు
కదలె బలముల నడిపింపఁ గ్రౌంచవైరి. 454

సీ. శూలి కన్నులఁ గెంపు చూపిన రౌద్రంబు
పొదల ముందఱిదెసఁ బొడమినతని,
భువనభయంకరస్ఫూర్తి పెంపెసలార
శరభావతారతఁ బరఁగినతని,
జన్నంపుసిరి కొనసాఁగఁ జూచినతాతఁ
జేకొని తలవంపు చేసినతనిఁ,
దళతళ మని మించుదులకించుకైదువుల్
కరములు పదిరెంటఁ గలిగినతని,

గీ. సురలు నసురులుఁ బలుమఱుఁ జూచి బెదర
బిరుదుపెండెంబు డాకాలఁ బెట్టినతని
భద్రకాళి మహాశక్తిఁ బరమభక్తిఁ
బాయకుండెడు శ్రీవీరభద్రుఁ దలఁతు. 455

శేషనాథుఁడు—(పర్వతపురాణము.)

ఉ. తత్తఱపాటుతో నిరులు తద్దయు మాన్పఁగఁ జాలు కన్ను న
వ్వొత్తున వేల్పుమూఁకలకు విందులు వెట్టెడుకన్నుదమ్మియున్
మొత్త మెలర్ప లచ్చికిని ముద్దుగఁ బుట్టినముద్దుపట్టి మే
నెత్తిలఁ జూచుకన్నుగల యిట్టిఁడివేలుపుఁ గొల్తు నిచ్చలున్. 456

శ్రీగిరన్న—చెనమల్లు. (శ్రీరంగమాహాత్మ్యము.)

క. కాలాగరుకుంకుమస
మ్మేళనబాలాకుచాగ్రమేదురపరిరం
భాలోలలీలచే హిమ
కాలముఁ గడపుదురు జనులు కౌతుకమతులై. 457

చ. తమము నుడువ్రజంబు భరితంబుగ నంతటఁ దూర్పుదిక్కునన్
హిమకరజన్మవేళ నుపయించినపాండిమ మించి పాఱెఁ బ
శ్చిమమున కభ్రలక్ష్మి కుచసీమఁ గురంగమదం బలంది హా
రము లిడి తా దుకూలమున రక్షగఁ బయ్యెద గప్పుచొప్పునన్. 458

సీ. దీపించు నేవేల్పుదివ్యాంగకంబులఁ
గాళీకుచాంగరాగంబు భూతి?
కొమరొందు నేవేల్పుగురుజటాభరసీమ
నమృతాంశుఖండంబు నభ్రగంగ?
కడు మించు నేవేల్పుగాత్రవల్లికచుట్టు
వ్యాఘ్రచర్మము వారణాజినంబు?
కర మొప్పు నేవేల్పుకంఠపీఠంబున.
భుజగేంద్రహారంబు పునుకపేరు?

గీ. అట్టివేలుపు శంకరుం డాదిమూర్తి
వేదవేదాంతవేద్యుండు విశ్వభర్త

వికసితోజ్జ్వలవదనారవిందుఁ డగుచు
నుచిత రీతిఁ బేరోలగం బున్నయంత. 459

శా. సంతోషంబునఁ బొంది యేలె విమలస్వాంతున్ మహాదానవ
ధ్వాంతవ్యూహవిదారణోజ్జ్వలవివస్వంతున్ యశఃపూరితా
శాంతున్ సాహసవంతు నిర్భరజయాయత్తైకవిశ్రాంతు ధీ
మంతున్ భర్మనగేంద్రకాంతుని హనూమంతున్ జవాత్యంతునిన్. 460

శ్రీనాథుఁడు——(వల్లభాభ్యుదయము.)

సీ. రజనీవధూకర్ణరజతతాటంకంబు
వలరాజుగవశోష్ణవారణంబు,
ప్రోషితయువతిహృత్పుటభేదదాత్రంబు
బహుచకోరకుటుంబపానపాత్ర,
మధుకైటభాసురమథనుదాఁపటికన్ను
చక్రవాకంబులచల్లచేఁపు,
దుగ్ధపాథోరాశితొలుచూలిసంతతి
రోహిణీదేవితారుణ్యఫలము,
గీ. చంద్రకాంతశిలానునిలకృపీట[?]
నిర్జరాంధోవ్యథామోక్షనియమవైద్యుఁ
డంధకారచ్ఛటాహాలహాలహరుండు
చంద్రుఁ డొప్పారెఁ గాంతినిస్తంద్రుఁ డగుచు. 461

సర్వదేవుఁడు——(ఆదిపురాణము.)

మ. సరసీజాతవిరాగకారి పురయోషావక్త్రహృద్యాతిసుం
దరకాంతిన్ దటిఁగించుఁ బో యని మదిం దర్కించి దోషాకరున్
బుర ముద్దండకరంబు లెత్తి చఱవం బొత్తైనయ ట్లొప్పు ను
ద్ధురసౌధాగ్రనిబద్ధకేతువు మహాదోలాభిరామంబుగన్. 462

క. హరినీలమణివిరాజిత
సురుచిరగోపురము దగిలి చూచి తమిస్రా
కరుఁడు విధుంతుదమండల
పరిశంకం జేసి పురముపైఁ జన నోడున్. 463

సర్వదేవుఁడు——(విరాటము.)

సీ. ఇక్షురసాబ్ధినీ రెట్టిదో యని మది
నూహించి యువ్విళులూరకుండ,
విరసంపుముదిమికిఁ బరిహారం బగురసా
యనముమీఁదికిఁ జిత్త మఱుగకుండ,
దివిరి దేహము దిధించుసిద్ధరసంబు[?]
కందువ యచ్చోటి కందకుండ,
నాయువుఁ జిరతరస్థాయిగాఁ జేయుసు
ధారసంబున వేడ్క దగులకుండ,
గీ. నఖిలజనులకుఁ బంకేరుహాసనుండు
సేర్చి యన్నింటిరుచు లొడఁగూర్చి తెచ్చి
సంచితంబులుగా సంగ్రహించె ననఁగ
భరితజలము లై పురసరోవరము లొప్పు. 464

సింగము——ఏర్చూరి. (కువలయాశ్వచరిత్ర.)

శా. ఆదిబ్రహ్మముఖాళి చాలక విహారార్థప్రయత్నంబుతో
వేదంబుల్ భువి ధర్మపోషణకు నై విఖ్యాతిగాఁ బుట్టెనో
కాదే నిట్టి మహత్త్వ మన్యులయెడం గానంబు నాఁ బొల్తు రా
భూదేవోత్తము లప్పురంబున మహాపుణ్యప్రభావంబులన్. 465
క. గిటగిట నగుసెన్నడుములు
పుటపుట నగుచన్నుఁగవలుఁ బున్నమనెలలోఁ

జిటచిట లాడెడు మొగములఁ
గటితటములయొప్పు శబరకాంతలకొప్పన్. 466

ఉ. గోపురగోపురప్రతిమగోపురముల్ చెలువొంద నప్పురిన్
మాపులు రేపు లంగనలు మంజులగీతవినోదకృత్యముల్
చూపఁగఁ గిన్నరాదు లవి చూచు నెపంబున వచ్చి నేర్తు రా
లాపవిశేషనర్తనవిలాసకలాపములన్ ముదంబునన్. 467

ఉ. చల్లనిపండువెన్నెలల సౌధతలోన్నతహేమవేదులం
దల్లన వల్లభుల్ గదిసినట్టిసుధాకరుఁ జూచి ప్రాణముల్
జల్లన రాహువుం దలఁచి సయ్యనఁ బాపుదు రంకసంగతో
త్ఫుల్లవధూముఖంబులను బొల్పగుకస్తురిపత్రభంగముల్. 468

సీ. తనజన్మ మప్పులఁ దలమున్క లని రోసి
పులిన మీపాంకంబు బొందె నొక్కొ?
పరికింపఁ దనపట్టు తిరిగెడిపాటని
పెన్నిధిసుడి మూర్తి బెరసె నొక్కొ?
బ్రతుకెల్లగతి బట్టబయ లాయె నని చూచి
గగన మీపుట్టువుఁ గనియె నొక్కొ?
పని లేకపాసెడిపాపంబుఁ దలపోసి
జక్కవ లీగీతి కెక్కె నొక్కొ?
గీ. యనఁగ లలనజఘన సంబుజముఖినాభి
చామనడుము బాలచన్నుదోయి
మహితరుచులఁ దెగడి మానవపతికన్ను
దోయిపండు వగుచు దొరసె నంత. 469

సీ. తమచూపు లొగిఁ బాంథతతులపైఁ బూనిన
భావజాకరవాలభాతు లనఁగఁ,
దమకురుల్ యువమృగేంద్రములకై తీర్చిన
మరునసమానంపుటురు లనఁగఁ,

దమహాసములు విటోత్కరమానములఁ బట్టు
వలరాజుపూవులవల లనంగఁ,
దమకాంతి పురుషులఁ దాపంబు నొందించు
రతిరాజుమోహనరస మనంగ,
గీ. జలజకాహళకదళికాపులినగహన
కోకబిసశంఖచంద్రాళికులముఁ దెగడు
పాదజంఘోరుకటిమధ్యపటుకుచోరు
బాహుగళవక్త్రకచములపణ్యసతులు. 470

సీ. తిమిర మంతయుఁ బాసి దిక్కులు తెలివొందె
నమృతాంశువులు పెంపె నభ్రవీథిఁ,
గువలయానంద మై కోరిక లిగురొత్తె
విబుధులమదిలోన వెట్ట లొదవె,
నక్తంచరశ్రేణి నయ మెల్ల దగజాఱెఁ
జిత్తజోల్లాసంబు చెలువుమిగిలె,
దివ్యనీరంబులతేట లల్లనఁ బర్వె
భువనాధిపతి వేడ్కఁ బొంగి పొరలె,
గీ. దీపికాజాలమెల్లఁ జిత్రించినట్టి
రమణఁ దోఁపంగ దృక్చకోరములు మెచ్చ
నమితతేజోవిరాజమానాత్ముఁ డైన
పుత్రచంద్రుఁడు జననంబు వొందునపుడు. 471

క. నిరుపమధర్మస్థితిచే
వరపాత్రిప్రత్యనిరతివైభవమున న
ప్పురిపుణ్యకాంత లమరిరి
గిరివత్పురివాణు లెల్ల కీర్తితగతులన్. [?] 472

శా. ప్రాచీనంబులు రత్నకాంతులు లసత్ప్రాకారముల్ హేమముల్
సూచింపన్ ఘనవేదికుట్టిమము లాశుభ్రాంశుకాంతంబు లై

యేచోటన్ వరరత్నజాలములచే నింపొంది సొంపొందుచున్
వాచాగోచర మై గృహంబు లమరున్ వస్తుప్రశస్తోన్నతిన్. 473

ఉ. మీఱినభద్రనాగములమీఁదికి దాఁటి తదీయకుంభముల్
జూఱలు వట్టి కేసరికిశోరనఖావళినుండి రాలి సొం
పారినమౌక్తికంబులు ప్రియంబున నేరి కిరాతబాలికల్
గీరనగింజ లాడుదురు గేలిఁ దలిర్పఁగఁ బక్కణంబులన్. 474

ఉ. వైరితమస్తమం బడఁగ వంశమహార్ణవ ముబ్బ బాంధవో
ద్ధారచకోరసంతతి ముదంబునఁ దేలఁగ నర్థివర్గస
త్కైరవజాత మెల్లను వికాసముఁ బొందఁగఁ బుత్త్రచంద్రజ
న్మారవచంద్రికానుభవ మబ్బినచిత్తము మిన్నుముట్టదే? 475

గీ. శేషఫణులకు మణు లైనఁ జేరి యమ్మఁ
గోరి రత్నాకరం బైన గుత్తగొనఁగఁ
జాలి వరవస్తుసంచయసమితి నొనరి
పరఁగుదురు వైశ్యవర్యు లప్పట్టణమున. 476

సిద్ధనప్రెగడ—(శాకుంతలము.)

ఉ. నీరజమిత్త్రుతో బయల నిల్చి చలంబునఁ గిట్టి మైమయిం
బోరుట దుర్లభం బనుచు భూరితమఃపటలంబు లొక్క మై
నూరిలఁ గోటవట్టి పొడనూపఁగనొక్కొ యెదిర్చె నాఁగఁ బ్రా
కారనిబద్ధనీలమణికాంతిఁ గనుంగొన నొప్పు నెంతయున్. 477

నూరయ్య—కంచిరాజు. (కన్నప్పచరిత.)

ఉ. కారణ మేమి? రక్కసు నఖంబుల వ్రచ్చితి నాఁడు నీకుఁ బెం
పారఁ గుఠార మబ్బదొ? పురారివిరించులు చేరి యేటికిం
గోరునఁ బోవుసేఁతలకు గొడ్డలి యన్నఁ దొలంగితో? వినం
గోరెద నన్నయిందిరకుఁ గోర్కుల నిచ్చుముకుందుఁ గొల్చెదన్. 478

ఉ. కొమ్మును దొండమున్ కఠినకుంభయుగంబును నయ్యుమాకపో
లమ్ములచారుకాంతిఁ దొడలన్ వలిచన్నులఁ బోలెఁ, బుత్త్రకుం
డిమ్ములఁ దల్లిఁ బోలి జనియించిననంచితభాగ్యవంతుఁ డౌ
నమ్మ! యటంచు సిద్ధసతు లక్కునఁ జేర్చుగజాస్యుఁ గొల్చెదన్. 479

మ. తమసౌభాగ్యము లంగసంభవునిభద్రశ్రీలసేవింపఁగాఁ
దమదృగ్జాలము లాలతాంతశరకుంతశ్రేణిఁ బాలింపఁగాఁ
దమవృత్తస్తనభారముల్ మరునిచిత్తస్ఫూర్తిసూచింపఁగాఁ
దమకం బారఁగఁ జేరి చూచిరి పుళిందగ్రామణిన్ బ్రేమడిన్. 480

సీ. శ్రుతిసుధాత్మాభక్తసురజననివధూ
మల్లశంకరధర్మమహితబుద్ధిఁ,
గగకూర్మకిటినరమృగకుబ్జరామరా
మానంతబుద్ధకల్క్యాహ్వయముల,
నముచిమందరకుదానవబలార్జునపంక్తి
ముఖముష్టికస్త్రీవిముక్తఖలులఁ,
దత్పుచ్ఛకర్పరదంష్ట్రాగ్రనఖపద
పరశుబాణహలాంగఖురపుటములఁ,

గీ. జెఱివి తాల్చి యెత్తి చీరి బంధించి ని
ర్జించి యేసి యేర్చి చెఱిచి మట్టఁ
గడఁగుచున్న శౌరి కరుణావిధేయుఁడై
మనలఁ గోర్కు లిచ్చి మనుచుఁగాత. 481

నూరయ్య—నూతనకవి. (ధనాభిరామము.)

చ. ఇరువదియాఱుపీక్షణము లెన్నఁగ నాలుగువక్త్రచేష్ట లిం
పరుదుగ నేడు భ్రూనటన లర్వదినాలుగుదోర్విలాసముల్
సరసతఁ జూపి హంసవృషసామజవాయసశుద్ధసంగతుల్
పరువడి ముట్ట నిల్పె సితపంకజలోచన పాడుచుండఁగన్. 482

సోమయ్య—దామరాజు. (భరతము.)

ఉ. అంబరసీమఁ దారలు జటాటవి మల్లెవిరుల్ భుజాంతరా
ళంబున హారసంతతు లిలాస్థలిఁ బూవులవర్షముల్ ప్రసూ
నంబులు సత్కృతాంజలి ననం దగి మౌక్తికతుల్యమాళి గం
గాంబుకణంబు లుట్టిపడ నాడెడుశంభుఁడు మిమ్ముఁ బ్రోవుతన్. 483

చ. అడుగుల్ ముప్పదియాఱిటన్ వెడలు పై హస్తత్రిషట్కంబుచే
నిడుపై యున్నత మై సమస్థలము నై నిర్మోకహస్తాంక మై
మృడ మిత్ర[?] పులందు వాకి లొక్క టై మించం గవాక్షంబు లిం
పడరన్ శాలను రాజు షడ్విధము నాట్యం బిట్టు సేయించుటన్. 484

ఉ. నందిమృదంగరావము ఘనస్తనితం బని మ్రోల నున్నయా
స్కందునివాహనం బగుశిఖండి యఖండితనృత్య మాడ భీ
తిం దనహస్తరంధ్రముగతిం జొరునాభరణాహిరాజి వో
వం దల యూచువిఘ్నపతి భాసురపూత్కృతి మమ్ముఁ బ్రోవుతన్. 485

సీ. ప్రాకారములయందుఁ బటుగోపురంబుల
దామరమ్యద్వారసీమలందు,
విపణిగృహంబుల వెలయు నాయుధహస్త
భటులను హి(తము)గాఁ బ్రౌఢి నిల్పి,
రక్షితం బొనరించి రాజబింబద్యుతుల్
మించి కాయుచు నున్నమంచివేళ,
మహిమ నాప్తసుబంధుమధ్యస్థలమునందుఁ
జెలఁగి రత్నాసనాసీనుఁ డగుచు,
గీ. నర్తకేళిలాస్యనటనాగతులచేత
శాస్త్రసమ్మతముగ జనులకెల్ల
వేడ్క నూపి మఘవవిభవుఁ డై కొలువుండ
వలయు విభుఁడు నిఖిలకలలు నెఱిఁగి. 486

సీ. మొదలిపుష్పాంజలి ముదమునఁ గావించి
కరబాళి మొగబాళిసరవు లెత్తి,
యురుపృథుబాళము లొగిఁ బిల్లమురువును
హస్తప్రకరణము లే ననువుచఱచి,
కడకట్టుశబ్దంబు కడఁగి దర్వును జిందు
బాగైనగీతప్రబంధములును,
కుండలిబహురూపదండలాస్యవిలాస
దేశిమార్గంబులతెరువు లెఱిఁగి,
గీ. నయము బిఱుసును, నరిగతుల్ కడిఁది గాను?
తిరువుమురువును నిలుకడ తిన్న నగుచు,
పాత్రఁ గొనిపించఁ గొనఁగను బ్రౌఢిరైన
వాఁడె నటుఁ డనఁబరఁగు నీవసుధయందు. 487

సోమయ—పెదపాటి. (అరుణాచలపురాణము.)

సీ. అంగయుక్తంబుగా నామ్నాయములు నాల్గు
చదువంగ నేరనిసద్ద్విజాతి,
బ్రాహ్మపాద్మాదిపురాణాగమేతిహా
సము లెఱుంగని బ్రహ్మసంభవుండు,
భాట్టవైశేషికప్రాభాకరాదిశా
స్త్రము లాఱు చూడనిధరణిసురుఁడు.
స్వకులోచితము లైనసప్తతంతువు లెల్లఁ
బార మెద్దింపని బాడబుండు,
గీ. కావ్యనాటకలసదలంకారముఖ్య
విద్య లన్నియు నెఱుఁగనివిప్రవరుఁడు
పంచయజ్ఞములును లేనిబ్రాహ్మణుండు
వెదకిచూచినఁ బొడమండు వీటిలోన. 488

క. తఱిమెదు రంతకునైనను
వెఱచఱవఁగ భద్రకరులవిఱుతురు హరి ను
క్కఱఁ బట్టి చట్ట లేరుదు
రుఱుకుదురు యుగాగ్నికైన నురుభటు లందున్. 489

ఉ. తారకజిచ్ఛిఖండి శివతాండవ మాడ నతండు మర్దళో
దారరవంబు మేఘనినదంబని చేరినఁ జూచి నాసికా
ద్వారబిలంబు జన్నిదపువ్యాళము చొచ్చినఁ దొండ మెత్తి ఘీం
కారము సేసి నవ్వువెనకయ్య కృతీశ్వరు మన్చుఁగావుతన్. 490

సీ. ప్రతిభావిలంఘితభారతబహుకథా
ఘట్టు నన్నయభట్టుఁ గడు భజించి,
యుభయభాషాప్రౌఢిమోద్యన్మహారాజ్య
భాజిఁ దిక్కనసోమయాజిఁ బొగడి,
వాక్ప్రతోషితదక్షవాటీమహాస్థాన
భీము వేములవాడభీముఁ గొలిచి,
భావబంధనిబంధపరమేశబిరుదప్ర
శర్మ నెఱ్ఱయశర్మ సన్నుతించి,
గీ. భారతీహారు భవదూరుఁ బ్రణుతి సేసి
సుకవికులసోము నాచనసోము నెన్ని,
నవ్యకవితాసనాథు శ్రీనాథుఁ దలఁచి
సరససకలాంధ్రకవుల కంజలి యొనర్చి. 491

ఉ. బంటుతనంబు వైభవము భాగ్యము తేజము చాలఁ గల్గ ము
క్కంటిని దమ్మికంటి నధికం బగుభక్తి భజించి కేలిమైఁ
గంటకులం జయించి కలకాలము నర్థులకోర్కిపంట లై
పంటలుఁ బాఁడియుం గలిగి పంటలు మీఱుదు రప్పురంబునన్. 492

సీ. భ్రమరకావళికప్పు ప్రసవగుచ్ఛభ్రమ
ద్భ్రమరకావళికప్పు బాంధవింప,

కరములకెంపును గమనీయహల్లకో
త్కరములకెంపు సఖ్యంబు సేయ,
ముఖసౌరభములు నమోఘాతిముక్తక
ముఖసౌరభంబులు మొనసి బెరయ,
హాసవిస్ఫూర్తులు నతులవర్ణప్రతి
హాసవిస్ఫూర్తులు ననఁగి పెనఁగ
గీ. సారము లగుతమ్ములవిలాసములు చూపి
వరుసఁ బువ్వులు జట్టికోవచ్చినట్టి
జనులమనసులు మును తారు జట్టికొంద్రు
పుష్పలావీవధూటు లప్పురమునందు. 493

ఉ. రాజులు విక్రమోగ్రమృగరాజులు విశ్రుతదివ్యకాంతి రే
రాజులు రూపరేఖ రతిరాజులు మానగుణంబునందు రా
రాజులు దానశక్తి ధనరాజులు వైభవభోగవృద్ధి స్వా
రాజు లనంగ నొప్పుదురు రాజితతేజులు దప్పురంబునన్. 494

చ. వలుఁదకుచంబులున్ బవడవాతెఱలున్ మెఱుఁగారుమేనులున్
బలుచనిచెక్కుటద్దములుఁ బద్మపుమోములుఁ గంబుకంఠముల్
కలువలఁ బోలుకన్నులు వికాసపునవ్వులుఁ జిల్కపల్కులున్
దలిరుల మించుపాదములుఁ దప్పురికాంతల కొప్పు నెంతయున్. 495

సీ. విపణికోరో యన్న విబుధాచలం బైనఁ
దెమ్మనఁ దేనివైదేహికుండు,
పులిజున్ను వలె నన్నఁ బొరుగిల్లు సూపక
యాక్షణంబున నీనియర్యవరుఁడు,
మహనీయకౌస్తుభమాణిక్యమున కైన
వెలఁద్రెంచనేరనివిద్వరుండు,
గురుతరహాటకకోటికిఁ బడగలు
గోటి యెత్తనివణిక్కుంజరుండు,

గీ. మందునకు నైన లేరు సమగ్రభోగ
భాగ్యసంక్రందనులు జగత్ప్రకటకీర్తు
లర్థిసంపత్ప్రదుల్ నిర్జితార్థపతులు
షష్టితో దారు లప్పారివైశ్యు లెల్ల. 496

సీ. వ్యాసుని వాల్మీకి వరరుచి వామను
బాణు క్షేమేంద్రునిఁ బ్రవరసేనుఁ,
గర్ణామృతు మయూరుఁ గాలాంతకుఁ గళింగుఁ
గవిదైత్యు శివదాసుఁ గాళిదాసు,
భట్టారహరిచంద్రు భట్టనారాయణు
భట్టగోపాలుని భట్టబాణు,
భాసు భామహు సార్వభౌముని శివభద్రు
భారవి భవభూతి భర్తృహరిని,
గీ. రాజశేఖరుఁ జోరుఁ మురారిఁ గృష్ణ
మిశ్రు జయదేవు దండి సౌమిల్లు సోమ
చంద్రు దిఙ్నాగు విజయవిశాలదేవు
హర్షుఁ జిత్రపు శాతవాహను సుబంధు
మాఘు మల్హణు బిల్హణు మఱియుఁ గలుగు
ప్రథితగీర్వాణకవులనుఁ బ్రణతి సేసి. 497

సోమయ—పెదపాటి. (కేదారఖండము.)

ఉ. కన్నియ రూపుఁ గోరుఁ, గనకంబులుగోరును దల్లి, బుద్ధిసం
పన్నతఁ గోరుఁ దండ్రి, కులభవ్యతఁ గోరును బంధుకోటి, ప
క్వాన్నఫలాదిభక్షణము లన్యులు గోరుదు రిట్టు లిన్నియుఁ
బన్నుగ నొక్కచో నొదవె, భాగ్యము సేసితిఁ, గన్య నిచ్చెదన్. 498

సీ. కక్షకటిస్కంధకుక్షిఫాలాస్యంబు
లాఱు నున్నతము లయ్యర్భకునకు,

లాజానుబాహునాసాక్షులు దీర్ఘముల్
హ్రస్వముల్ పృష్ఠ మేహనగళంబు,
అంగుళీజత్రుకేశాగ్రగుల్ఫములును
సూక్ష్మము లధరోష్ఠనఖరదృగంత
తాలుజిహ్వాకరతలరేఖర లెఱ్ఱన
స్వరనాభిసత్త్వముల్ సద్గభీర
గీ. ములు, సెమర్పవు మృదువు లంఘ్రులు, కరములు
కఠినములు శంఖచక్రాంకకలితములును,
నైదురేఖలు చెలువొందునలికతలము,
లక్షణము లింత యొప్పునే యక్షయములు. 499

సీ. కెంజాయజడముడి కేశపాశంబును
బూపచందురుఁ జూను బూవుదండ,
యురగకుండలమును దరళతాటంకంబు
వనజాప్తుఁ డగుకన్ను వాలుఁగన్ను,
ముదురుపుక్కలపేరు ముత్యాలహారంబుఁ
గడుఁ గొంచె మగుచున్న ఘనకుచంబుఁ,
బులితోలు దుప్పటి వెలిపట్టు చీరయుఁ
బాఁపపెండెంబును బసిఁడియందె,
గీ. మృదువుఁ దెలుపును నగుభూతి మృగమదంబు
నింత యొప్పారె కుడివంక నెడమవంక
నిమ్మహాదైవమున కని యిచ్చ మెచ్చి,
యర్ధనారీశ్వరునిఁ గొల్చి రఖిలజనులు. 500

సీ. చరియించువారికి సంకల్పసిద్ధిగా
నిర్మించె నెవ్వాఁడు నిజవనంబు?
సార్వకాలిక ఫలసస్యంబుఁ గల్పించి
వరమునిశ్రేణి నెవ్వాఁడు ప్రోచెఁ?

జీఁకటితప్పు సేసిన నెవ్వఁ డోదవించె
　　నింద్రునితనువెల్ల హేయముగను?
నుర్వీసురశ్రేణి కొరిమ లేకుండఁగఁ
　　బత్రిక నెవ్వఁడు ప్రతాపంబు మెఱసి?
గీ. యట్టిశ్రీవీరశైవాగమాదివేది
యైనగౌతమసంయమియాశ్రమంబు
పొంత నెంతయు నొప్పారి పొగడ నెగడు
ననఘమానస! శ్రీవైజయంతిపురము. 501

మ. పదలాలిత్యము వర్ణశుద్ధియును శబ్దస్థైర్యమున్ మంగళా
స్పదభావంబును రాజయోగ్యతయు దోషస్ఫూర్తిరాహిత్యమున్
సదలంకారవిశేషముం గలిగి విశ్వప్రాణసౌభాగ్యసం
పద మై తేజియ పోలి క్రాలవలదా! పద్యంబుహృద్యస్థితిన్. 502

సీ. అలిఁ గావ్యనాటకాలంకారములు చూచి
　　శబ్దప్రపంచంబుజాడఁ దెలిసి,
వర్ణోద్భవవ్యక్తివర్గగ్రహారిమి
　　త్రస్నిగ్ధరూక్షచింతనము లెఱిఁగి,
గణరూపదేవతాగ్రహమైత్రినక్షత్ర
　　మాతృకాపూజాదిమార్గ మెఱిఁగి,
జల్లి విక్రియ కాకు పొల్లు వ్యర్థము ద్రాభ
　　విరసంబు గ్రామ్యోక్తి పరిహరించి,
గీ. కవిత సెప్పినఁ దగుఁ గాక కవిని నోరి
కొలఁదు లివ్వల నవ్వలఁ గూర్చి తెచ్చి
దిట్టకూళతనంబున వట్టిబిగిని
గావ్య మని చెప్ప మెత్తురే కవిజనములు. 503

సీ. వనితయూర్పులచేత వావిలి వికసించెఁ
　　బాటఁ బ్రేంకణము లేఁబరువ మయ్యె,

నాతుక చూచిన నలువొత్తెఁ దిలకంబు
　　గొమరారె మాటలఁ గొండగోఁగు,
సతిముఖరక్తిచే సంపంగె సొంపెక్కె
　　నవ్విన సురపొన్న మవ్వ మలరె,
నెలనాఁగకౌఁగిట నిగురొత్తెఁ గురువకం
　　బంటినఁ జెలువొందె నామ్రతరువు,
గీ. పొలఁతిపుక్కిటిమధువునఁ బొగడ వొలిచెఁ
గాంతపదసంగమున నశోకంబు విరిసెఁ
గాననములోన జాతి యొక్కటియె తక్క
భూజములఁ దీగెలనుఁ బూచి పురువులయ్యె. 504

సీ. వేదాదు లగుమహావిద్యలన్నియుఁ గూడి
　　మూర్తిమంతంబు లై మొనసి కొలువఁ,
గ్రతుమరీచ్యంగిరఃకణ్వాదిసంయముల్
　　పలుమాఱుఁ గనుసన్నఁ బనులు సేయఁ,
సురసిద్ధకిన్నరగరుడవిద్యాధర
　　యక్షాదు లంతంత నభినుతింప,
నారదవిశ్వసనత్కుమారాంగిర
　　శ్శృతరుతు లుభయపార్శ్వముల మెఱయ,
గీ. భాషతోఁ గూడి యానందభరితుఁ డగుచు
సత్యలోకేశ్వరుం డందు సంస్తుతింప
నిమ్మహాసృష్టి కెల్లను నితఁడు కర్త
చూడుమీ! బ్రహ్మలోకంబు సుభగమూర్తి! 505

సీ. హరియురస్థలిఁ బోలెఁ గర మొప్పెఁ జూచితే
　　భాసురకమలాధివాస మగుచుఁ,
త్రిదివంబుఁబోలె నొప్పిద మయ్యెఁ జూచితే
　　మకరకచ్ఛపమహామహిమ గలిగి,

గగనంబువోలె నక్కజ మయ్యెఁ జూచితే
రాజహంసస్ఫూర్తి రమణఁ గలిగి,
యాకాశతటమువోలె నసలారెఁ జూచితే
బంధూకకుముదవిభ్రమము గలిగి,
గీ. యతిమనోహరమందమారుతవిహార
లోలకల్లోలమాలికాందోళకేలి
కలితబహువిధఖగసముజ్జ్వలత గలిగి
యమరెఁ జూచితె యీసరోజాకరంబు. 506

సోమయ—పెదపాటి. (త్రిపురవిజయము.)

సీ. భూరివిశ్వంభరా భూతంబు రథము, త
ద్రథమధ్యమునఁ బొల్చుఱాయి విల్లు,
విల్లువెంబడిఁ దిగ్గువెలుఁగులు చక్రముల్
చక్రారికులపతి చారునారి,
నారిఁ బట్టఁగఁ బాఱు నాగరకపు గఱి
గఱిమీఁద విహరించుఘనశరంబు,
శరము నాభిని గన్న శతవృద్ధుసారథి
సారథిమాటలు సైంధవములు,
గీ. గాఁగ నేఁగి వేగ గడఁకతోఁ బురములు
గెల్చి వచ్చి గెలుపు గిరిజతోడఁ
జెలఁగి చెలఁగి చెప్పి చెలువొందుశంభుండు
గాచుఁగాత! మనలఁ గరుణతోడ. 507

సోమయ—పెదపాటి. (శివజ్ఞానదీపిక.)

సీ. శవగూడి నడక సాఁగనిబండికండులు
దొమ్మిదితునుకలతోడుసు శేరు,

పెక్కుబ్రాహ్మణులచేఁ జిక్కినగుఱ్ఱమ్ము
చిలుకుట నఱిగినచివుకుటిరుసు,
బహుముఖవిభ్రాంతి బడలినసారథి
వినువీథి నఱమిన వీఁగువిల్లు,
పదిబ్రద్దలై యొడ్డువాసినబాణంబు
పార లెత్తిపోయిన బోలునారి,
గీ. పట్టఁ బస లేదు సాధనప్రకరశక్తి
విషమశబ్దంబు లైనట్టివిమతపురము
లెల్ల సాధించి గెల్చితి వేకహేల?
బాపు! త్రిపురాంతకేశ్వర! భక్తవరద! 508
సీ. బవరాన మాతుఁడై పార్థున కాతండు
నచ్చినాఁ డీతండు మెచ్చినాఁడు,
వంచత్కృపామూర్తిఁ బంచాస్త్రు నాతండు
పెంచినాఁ డీతండు నొంచినాఁడు,
శేషపన్నగరాజు సెజ్జగా నాతండు
వ్రాల్చినాఁ డీతండు దాల్చినాఁడు,
హాలాహలముఁ జూచి యల్లంత నాతండు
చెంగినాఁ డీతండు మ్రింగినాఁడు,
గీ. చక్రి యాతండు వసుమతీచక్రి యితఁడు
నవనపరుఁ డాతఁ డీతఁడు హరణపరుఁడు
విశ్వమయుఁ డాతఁ డీతండు విశ్వనాథుఁ
డనుచు హరిహరనాథుల నభినుతింతు. 509
క. సుకవులు పలుకఁగఁ గొశవులు
కుకవులు దా రఱతు రార! కొలఁకుల భ్రమర
ప్రకరము ఝుంకారింపఁగ
'బెకబెక' యన కేల మాను భేకము లవలన్. 510

సోమేశ్వరుఁడు—పాలపర్తి.

సీ. తలకమ్మికొండయు విలుకమ్మికొండయుఁ
గడయును నడుముగాఁ గలుగుతేరు,
సరసిజముకుళంబు సద్వాక్యసకలంబు
మాతయు నా లగుమాతలియును,
మిన్నులఁ జనువాఁడు కన్నుల వినువాఁడు
నంకపర్యంకంబు లైనశరము,
చల్లనిపవనంబు నెల్లైనభువనంబు
మేపును మోపుగా మెలఁగునారి,
గీ. కాఁక కోర్చువిల్లు గజగలగుఱ్ఱాలు
పగలు రేయుఁ దిరుగుబండికండ్లు
గలుగఁ బురజయంబుఁ గైకొన్ననిన్నుఁ గొల్తు
చిరశుభాంక! సోమశేఖరాంక! 511

సీ. వింటిక్రిందటికొమ్ము వికలించి పెఱికిన
భూకాంతకును నాభి పొలుపు మిగిలె,
నమ్ముపుచ్చుకొనఁగ నమితతరంగముల్
పాలసంద్రంబునఁ బ్రజ్వరిల్లె,
బండికండులు రెండు పం డ్లిగిలించినఁ
గలువలు దామరల్ చెలిమి చేసె,
వాజులఁ గొనివచ్చి వరరథంబునఁ బూన్పఁ
జిచ్చుకు నాఁకలిచిచ్చు పుట్టె,
గీ. నారి సంధింపఁ గశ్యపునారి వడఁకెఁ
గోల సంధింప లచ్చికి గోల పుట్టె
విల్లుఁ దెగఁ బాపి పురములు ద్రెళ్ల నేసి
తరిదివిలుకాఁడ వౌదు వోశరభలింగ! 512

హరిభట్టు. (ఉత్తరనృసింహపురాణము.)

సీ. మందారకుసుమంబుఁ జందురుండును గూడి
మౌళిభాగంబునఁ గీలుకొనఁగ,
ఫణిమండలంబును మణికుండలంబును
గండభాగంబునఁ గప్పుకొనఁగ,
వరచక్రశూలాబ్జవరదహస్తములందుఁ
గంకణభుజగకంకణము లమరఁ,
గనకకౌశేయంబు గజరాజచర్మంబు
మునుకొని కటిభాగమున నటింపఁ,
గీ. తిమిరమును జంద్రికయు జోక నమరినట్లు
పుండరీకోత్పలద్యుతు లొప్పదివినట్లు
నీలవజ్రంబు లొకచోట నిలిచినట్లు
హరిహరాకృతి త్రిభువనానంద మయ్యె. 513

అన్నదానమహత్త్వము.

గీ. ఆదిమూర్తి మహాలక్ష్మి యప్పురంబు
సొచ్చి నిల్చిన వారాశి చూడ వచ్చి
కోట సొర రాక కూఁతుపైఁ గూర్మిఁ జుట్టు
పాటియున్నటు లొప్పారి పరిఖ మెఱయు. 514

గీ. మహితసన్మార్గవర్తనమాన్యు లనఁగఁ
బొలుచునినరాజగురుకవిబుధుల నైనఁ
దగులువడఁ జేయుపెంపునఁ దనరువీటి
కొమ్మలను సాటి యై కోటకొమ్మ లమరు. 515

ఇంద్రసేనము.

ఉ. పుడిసిటిలోన డొంకి కడుఁ బొల్పతి యమ్మున నింకి చల్లినన్
గడపలఁ గాన వచ్చి వెసఁ గైకొని త్రచ్చిన రొల్లఁజొచ్చి య
జ్జడనిధి భంగపడ్డఁ గని ప్రష్ట యపాయము లేనివార్ధిఁగాఁ
గడఁగి యొనర్చెనో యన నగడ్త పొగడ్తల నొప్పు నప్పురిన్. 516

కామందకము.

క. అరుణుండు కిరణము(ల)సం
చరణంబుల వాయ కెపుడు చరియించుగతిన్
జరజనులచేత నృపతియు
నురుగతి జగమెల్ల నెఱిఁగియుండఁగవలయున్. 517

పంచతంత్రము.

గీ. అన్యదేశ మెల్ల నాత్మదేశంబ కా
తలచువాఁడు నెపుడు తలఁకు లేక
రమణ సేఁత యెల్ల రాజ్యంబు సేతగాఁ
దలఁచువాఁడు ప్రియుఁడు ధరణిపునకు. 518

చ. చెలువుగ దుష్కరంపుఁబని సేసియుఁ జేసితినాక, క్రూరతం
బలుమఱు ప్రేసినం గడవఁ బల్కిన నుల్లములోన నొందుగాఁ
దలఁపక, పల్కు చొప్పిదము తథ్యముగాఁ దగఁ బల్కు మోసలన్
బిలువక వచ్చియున్నతఁడు భృత్యుఁడు రాజున కెన్నిభంగులన్. 519

క. బలుకోఱడువోలె నెండకుఁ
జలికిని వానకును నోర్చి జనపతి నెవ్వం
డలవడఁ గొలుచును వానికి
వలనొప్పఁగ సిరులు దాన వచ్చి వసించున్. 520

క. మానుగఁ బతి పనిచినఁ దన
చే నది గా దనక వేగ సేకొని యనలం
బైనఁ జొరవలయు నంబుధి
యైనను నీఁదంగవలయు నర్థిని భృత్యుల్. 521

పురాతనచరిత్రము.

క. చీటికిమాటికి వెలువడి
హాటకమయవప్ర మెక్కి యహికన్యలు మి
న్నేట విహరింతు రనినను
గోటపొడవుఁ బరిఖలోఁతుఁ గొలఁదియె పొగడన్. 522

రంగనాథశతకము.

సీ. కురులూ తుంపెస లాడఁ గ్రమ్ముడి యరవీడఁ
గుచకుంభయుగళంబు గునిసియాడఁ,
గటియుగంబు నటింపఁ గౌను కంపముఁ బెంప
సరు లురంబున గల్లు చౌకళింపఁ,
గనుజంకె లోఱపెక్కు గగు రంగముల నిక్కఁ
గర్ణపత్రము లాటగతుల కెక్కఁ,
గంకణంబులు మ్రోయఁ గలనాద మెసపోయ
రశనాకలాపంబు రట్టుసేయ,
గీ. నటునిరీతి వీరభటునిచందంబునఁ
గమ్మవిలుతుకీలుబొమ్మ కరణి
నుపరిభాగకేలి నొప్పెఁదాఁ గావేరి
రంగవిభునిఁ గూడి రాజవదన. 523

గ్రంథనామము, కర్తనామము, తెలియరానివి.

సీ. అఖిలలోకానందుఁ డగుచంద్రుఁ డెందేనిఁ
గలిగె నుజ్జ్వలఫేనకంబుమాడ్కి,
నైరావతాదిమహాకరు లెందేనిఁ
బ్రభవించె మకరశాబములపగిదిఁ,
గమనీయసురతరుసముదయం బెందేని
జనియించె శైవాలచయముభంగి,
భువనైకమాత మాధవుపత్ని యెందేనిఁ
బొడమె మాణిక్యంపుబొమ్మపోల్కి,
గీ. నాదిమత్స్యకూర్మములు విహారలీలఁ
దనరు నెందేనిఁ బ్రకృతిసత్త్వములకరణి
నట్టియంభోధి యొప్పారు నద్భుతైక
సారమహనీయమహిమ కాధార మగుచు. 524

మ. అతిమాధుర్యమనోజ్ఞచూతఫల మాహారంబుగాఁ గల్గియున్
మతి గర్వింపక కోకిలంబు వలుకున్ మంజూక్తి, జంబాలమా
షితనీహారముఁ గ్రోలి భేక మఱచున్ జృంభించి యాకర్ణ (న)
స్థితిఁ గాఠిన్యము దోఁపఁగా 'బెకబెక' స్ఫీతాకులారావముల్. 525

మ. అనిలోద్ధూతపరాగరేఖలు సముద్యచ్చంచలాలీలఁగా,
ఘనమత్తాలిగభీరగానరవముల్ గర్జావిభూతిం దన
ర్ప, నమందంపుమరందబిందుతతి వర్షస్ఫూర్తి నొప్పారఁగాఁ
దనరెం గారుమొగిళ్లపెల్లున (న) నుద్దండోత్పల వ్రాతముల్. 526

సీ. అమరనాయకుకొలువుకూటమునయందుఁ
గరము విలసిల్లువెలిపట్టుఁ జెరయుపోలెఁ

కొలువ పై తూర్పుదిక్కునఁ దెలుపు దోఁచెఁ
బ్రజలకెల్లను గన్నులపండు వగుచు. 527

గీ. అమరు లమృతాబ్ధిలోపలి యమృతరసము
వెండిచేరులఁ బటికంపుఁగుండఁ గట్టి
చేఁదుకొనియెదరో నాఁగ శీతరోచి
మెల్లమెల్లన రుచులతో మిన్ను ప్రాఁకె. 528

ఉ. అరయక మున్ను పుష్పవతి యైనలతాసతిముట్టి యంబుజా
కరముల నీర్లు లాడి మఱిఁ గ్రమ్మఱ ముట్టెదమొక్కొ యన్వెఱం
బారిఁ బురవీథులం దిరలఁబోవక మెల్లనఁ బోవునట్టి వై
పరిమళశైత్యమాంద్య సులభంబుగఁ బల్మఱు వీచుఁ దెమ్మెరల్. 529

శా. ఆనందాశ్రుల నగ్ని నిల్చె నొకొనా నల్లాడు దృగ్దీధితుల్
మానం బుష్పమధుప్రసంగము కడున్ మత్తిల్లెనాఁ గ్రమ్మదుల్
జానై క్రాలఁగ మంథరస్థితి నిజేచ్ఛన్ షోడశావస్థలన్
బూనం బొందఁగఁ దద్దయొప్పి రరుణాంభోజాక్షు లున్మత్తలై. 530

ఉ. అరయ జీవనం బమృత, మల్లుఁడు దేవర, సొమ్ము లన్నియున్
సారపురత్నముల్, కొడుకు చంద్రుఁడు, కూఁతురు లక్ష్మి, యాలు భా
గీరథి, తాసముద్రుఁ, డని కీర్తన సేయుదు రెల్లవారు నా
క్షీరపయోధి, నన్యులకుఁ జెల్లునె యిట్లు సమస్తభాగ్యముల్. 531

శా. ఆరాజాస్యలు గాంచి రయ్యెడ సముద్యల్లోలకల్లోలసం
చారోద్ధూతనవీనఫేనదరహాసస్ఫారమున్ నిర్జరా
హారశ్రీకరవారిపూరము ఖగవ్యాపారవిస్తారమున్
బారావారగభీర మున్నతమహాపారంబుఁ గాసారమున్. 532

చ. ఇరవున గోపురాగ్రముల నెత్తినకేతనవాతిపూరణో
త్కరము వియన్నదీజలము గ్రాయుచు వాతహతిం దసంబుశీ
కరములఁ జల్లుటన్ జలదకాలముగాఁ గొని యాడు నెప్పుడున్
బురిని నెమల్ ప్రమోదగతి భూరిహిరణ్మయహర్మ్యవేదులన్. 533

ఉ. ఈఁకలు నల్లనైన వని యెంచి విశాలరసాలశాఖ యం
త్సేకముతోడ నెక్కి వికసించి ఫలంబులు నీవు మేయుచున్
గోకిలరీతి నుండు ననుకొన్నను నంటివి కాక పాపపుం
గాకమ! నీకు నమ్మధురగానము గల్గునె యెన్ని వక్కణన్? 534

గీ. ఉదయరాగ మించించుక యుజ్జగించి
నిండుచంద్రుండు కన్నులపండు వయ్యె
ధావనానంతరస్నిగ్ధదాక్షిణాత్య
రాజశుద్ధాంతదంతవజ్రములకాంతి. 535

ఉ. ఏచి తలిర్చి గొప్ప లగునెట్టినిపూవులతోడిబూరుగుల్
రాచిలు కర్థిఁ జేరి మధురంపుఫలంబుల నాస సేసినన్
జూచి నిరాశ లై చనిన చొప్పగు నల్పుల నాశ్రయించినన్
.. .. 536

గీ. కడలుఁ జేతు లార్చుచు ఫేనఘనతరాట్ట
హాసరుచితోఁ బ్రవాళజటాలి విచ్చి
... ...
... ... 537

సీ. కదళికాకాండయుగ్మముమీఁద నెట్టొకో
నిద్దంపుఁబులినంబు నెలవుకొనియె,
జలజాకరంబులో మొలచి యేగతి నొక్కొ
తోఁతెంచె మవ్వంపుధూమరేఖ?
బయలుపై నేమాడ్కిఁ బదిల మైనదియొక్కొ
కొమరారునవహేమకుంభయుగళి?
మొలకచందురుమీఁద నిలిచి యేక్రియనొక్కొ
బలసి క్రాలెడు నొలి నలఁతియిరులు?

గీ. జగతి నరు దనఁ దొడలును జఘనతలము
నాభియును నారు నడుముఁ జన్గవయు నుదురు

నలకములయొప్పు వర్ణింప నలవియగునె
రాజబింబాస్యచెలువంబు రాజతనయ! 538

మ. కనియెన్ దుర్గమసానురింఖణతురంగగ్రావణానూరువున్
దిననాథద్యుతిపుంజభంజనలసద్దీప్తిచ్ఛటాచారువున్
కనదభ్రంకషతుంగశృంగవిహరద్గాయన్మరుద్భీరువున్
దనుజారిస్థితి భద్రదారువును దద్వందారువున్ మేరువున్. 539

మహాస్రగ్ధర. కని రుగ్రగ్రాహనక్రగ్రహణఘుమఘుమా
కారకల్లోలడోలాం
చనబద్ధాందోళకేళీసరభసఫణభృ
చ్చారుజూటాగ్రజాగ్ర
ద్ఘనరత్నోదంచదత్యుత్కటకుటిలమయూ
ఖచ్ఛటాటోపమిథ్యా
జనితౌర్వారంభశుంభత్సలిలనివహాని
స్తంద్రు రత్నాకరేంద్రున్.

గీ. కన్నుఁగవఁ గాటుకయు బోటికచ్చడంబు
భూతి రుద్రాక్షమాల త్రిపుండ్రకములు
ధవళదంతవాటికాస్థాపుటములు
నంగవికృతియు నజ్జాతిభృంగిరిటికి. 540

చ. కమలిని యించుకేని యెసఁగం గనుమాయదు లోన నవ్వెడిం
గుముదిని రాగపల్లవితకోమలశీతలధాముఁ డంబరాం
తముఁ గబళింపఁ జొచ్చె నని తాను నవాంగనవోలె సిగ్గునన్
శమితము సేసె నల్లన నిశాసతి ప్రొద్దనుగేహదీపమున్ 541

చ. కలఁగినపూఁతయున్ నుదుటికస్తురి నంటినకుంతలంబులున్
బలసినయూర్పులున్ గలిగి పాన్పుఁ గరంబున నూఁది మూఁపునం
దలకభరంబు పూని గనయం బొకచే నమరన్ రతాంతవే
ళల శయనంబు దిగ్గుసతులన్ వనజాత్ముఁడు పొందె నెండియున్. 542

సీ. కలకంఠమదకీరకలకలధ్వనులతో
బెడఁగుగా వెలిపీడు విడిచె మరుఁడు,
మరుధనుర్జ్యావల్లి మొరపంబుగతి లతా
మంటపంబుల నించె మధురరవము,
మధుపరవోల్లసన్మంజరీమకరంద
సురభిగంధంబులు నెరసె దిశల,
దిశలెల్లఁ దాన రైయి తిరిగె బంధుశ్రేణి
కంపింప దక్షిణగంధవహుఁడు,
గీ. వనము లెల్లను గ్రొత్తజవ్వనముఁ దాల్చె
దళితహేమంతగర్వమై వెలసె నెండ
సతులహిందోళగానంబు లతిశయిల్లె
రాగకర మైననవవసంతాగమమున. 543

గీ. 'కాంత! నీమోముఁ బోలమిఁ గంద నిందుఁ
డీసువాఁ డని కినియకు మింక' ననుచుఁ
బ్రార్థనము సేయుచున్ మ్రొక్కునట్టి యుడుగ
ణంబొకో నాఁగ సతిపాదనఖము లమరు. 544

చ. కుసుమశరాళి బాసటము గొల్పినకైవడిఁ దమ్మిరేకులం
గసిబిసి సేసి క్రాలుతెలిగన్నులఁ గజ్జల మిడ్డ బ్రహ్మ న
ల్వొసఁగఁగ గండుమీల సృజియించుతటిన్ ఋజాలేఖ క్రొత్తయ
భ్యసనపు నీలినూ ల్మడఁచినట్లు మృగాక్షికి నొప్పు నెంతయున్. 545

సీ. కొండంత హేమకోదండంబు విలసద
హీనగుణంబున నెక్కువెట్టి,
హరినీలమణికాంతి యగునమ్ముశరధిపాం
దెడలించి వలచేత నేర్చిపట్టి,
స్వరముల సకిలించువారువంబుల గుణా
ధారభూతం బగుతేరఁ బూన్చి,

నలుదిక్కులును జూడ్కు లొలయంగ సకలంబుఁ
గనువాని సారథిగా నొనర్చి,
గీ. కడఁగి రథచక్రములు తనకన్ను లట్ల
రేమఱక యేఁగఁ ద్రిపురంబు లేర్చి సకల
లోకములు నెమ్మిఁ బ్రోచుపినాకపాణి
మనలఁ గరుణావిధేయుఁ డై మనుచుఁగాత! 546

మ. క్షయకాలంబున సీధుసాగరరసాస్వాదాతిరేకంబునన్
నయనాబ్జంబులు ఘూర్ణితంబులుగ సంధ్యాకాళరాత్రీకర
ద్వయతాళానుగతిం బ్రమోదమున మత్తల్లిమహానృత్యముల్
ప్రియ మొప్పారఁగఁ జేయుభైరవుఁడు గల్పించున్ మహైశ్వర్యముల్.

సీ. గండపాళికలును గన్నులుఁ దెలుపెక్కెఁ
దోరంబు లయ్యెఁ బెందొడలు నడుము,
గతియును దీపనస్థితియు మాంద్యముఁ దాల్చెఁ
బృథులత మించె నాభియును బిఱుఁదుఁ,
జనుముక్కులును నారుఁ జాల నీలిమ నొప్పె
సన్నంబు లయ్యె వాచవులుఁ దనువుఁ,
గోర్కులు నూర్పులుఁ గొనలు సాగఁగఁ జొచ్చెఁ
దలమూపె నిదురయు నలసతయును,
గీ. సిగ్గువదలెఁ బుట్టెఁ జిట్టుము లుప్పొంగె
వింతకాంతి యోకిలింత లడరె
నర్కవంశతిలక మైనకుశధ్వజు
నువిద కపుడు గర్భ మొదవుటయును. 548

గీ. గజ్జపరిద్రొక్కెఁ జూపె భాగడవిధంబు
గీతమున కాడెఁ జేసె సంకీర్తనంబు
పాడె సూళాదిగీతప్రబంధవితతి
భృంగి పంచాంగకం బైనపేరణమున. 549

సీ. గొజ్జంగివిరులపైఁ గుప్పించుఁ గుప్పించి
కన్నెగేదఁగులపై గంతుగొనును,
వకుళగుచ్ఛములపై వర్తించు వర్తించి
పున్నాగతతులపైఁ బూన్కి సెలవు,
గురువెంటపాదలపైఁ గ్రుమ్మఱుఁ గ్రుమ్మఱి
విరవాదితలపై విశ్రమించు,
మల్లికావలులపై మసలాడు మసలాడి
సురపొన్నతరులపైఁ బొరలు వెట్టు,
గీ. ననుదినము నిట్లు పుష్పవాసనలఁ దేలి
యంగజాభంగరతులందు ననఁగి పెనఁగి
యలసిపడియున్నజనముల యలఁతమాన్చు
మలసి యప్పురిఁ బ్రాభాతమారుతంబు. 550

మ. గ్రహయుక్తం బయి ఫేనతారకలచేఁ గన్పట్టి మందాకినీ
సహితం బై ధ్రువలక్ష్మిచే నమరుచున్ సర్వాతిరిక్తంబు నై
బహుభూతంబులఁ దాన లోఁగొనుచు శబ్దస్థాన మై యద్భుతా
వహ మై విష్ణుపదత్వ మేర్పడఁగ నవ్వారాశి యొప్పుం దగన్. 551

సీ. చందనం బలఁదినసౌభాగ్యలీల మైఁ
బూసినకస్తూరిపూఁతతోడ,
వికలి యై విరిసిననఖరేఖవ్రణముతో
వీఁగాడుకుచముల వ్రేఁగుతోడఁ,
జుంబించి విడిచిన బింబాధరంబుతో
మూలవదలుపుష్పమాలతోడ,
నన్నువనడుము దా ననీ యాడుచుండంగ
వదలినగనయంబు నదిమికొనుచుఁ,
గీ. దొడలు నడుగులుఁ దడఁబడఁ ద్రొక్కికొనుచును
దలుపుదెఱచియొక్కతెయు లతాంగి

సురతసుఖము లెల్ల సుభగున కొప్పించి
మారుతార్థి యగుచు మగుడి వెడలె. 552

ఉ. చుక్కలనెయ్యపుందగవు నూచిన యామినికూర్మి నూచినన్
జక్కన నాథు దీనతకుఁ జాలక ము న్కడు నస్తమించె న
మ్మక్క! శిలావిశేషముగదా! శశియక్ష్మము నీలరోచి గా
దొక్కొ కలంక నొల్లనని యోర్చెఁ దదీయవియోగదుఃఖమున్? 553

గీ. తనరి రాగిల్లి ముక్తుఁ డై తరతరంబ
నిర్మలత్వంబుఁ బొందుచు నీరజారి
పరమయోగియుఁ బోలె సత్పథమునందు
నడవఁగాఁ జొచ్చెఁ గువలయానంద మెసఁగ. 554

సీ. తమకు ముందఱ నింకఁ దలవంపు లౌ నని
నాతిచన్మొక్కలు నల్లనయ్యెఁ,
దనయౌవనార్థ మింతటఁ దీఱునో యని
పల్లవాధరమోము తెల్లవాఱెఁ,
దనయులు లే దని తరుణి రోసినమాడ్కి
నింతి కెంతయు నొక్కలింత లొదవెఁ,
దనవంక మిల్ల వర్ధన మొంగుతెఱఁగునఁ
బొలఁతి నెన్నడు మంతఁ బొదలఁదొడఁగె,
గీ. నడపు జడ నయ్యె వెడనిద్ర దొడఁకఁ జొచ్చె
దప్పి మోమునఁ జాలఁగ నుప్పతిల్లె
జెలువ యొప్పార నాగర్భచిహ్నలందుఁ
దేద పెన్నిధిఁ గాంచినప్రియుము దోఁప. 555

సీ. తస్కరశత్రుభూధవసర్పవృశ్చిక
శార్దూలభల్లుకసలిలపవన
వహ్నినవగ్రహవారణవిషరోగ
దివిజాంతకాసురవరమహోఘ

శాకినీబ్రహ్మరాక్షసభూతబేతాళ
కూశ్మాండధారిణీక్రూరశస్త్ర
దారిద్ర్యదుర్భిక్షదారుణదుస్స్వప్న
దుశ్శకునోత్పాతదుష్టమృత్యు
గీ. ఘోరసంసారభవభయాపారదుఃఖ
సమితి నిర్జించి రక్షింపఁ జాలు నీదు
భవ్యపంచాక్షరీమంత్రపఠనశక్తి
భానుశతకోటిసంకాశ! పాణికేశ! 556

సీ. తిమిరభూతమునోఁకు దెలియ జగత్త్రయీ
లలన దాల్చినరక్త తిలక మనఁగ,
సఖ్యంబునకు నిశాశబరి యిచ్చినఁ బ్రాచి
పాటించు గురివెందబంతి యనఁగఁ,
దోయధి వెడ గ్రుంకఁ దోఁచుపురందర
కుంభినీ సిందూరకుంభ మనఁగఁ,
కులిశాయుధునిపెద్దకొలువునఁ జెన్నొంద
దీపించు మాణిక్యదీప మనఁగఁ,
గీ. కుముదినీరాగరససిద్ధగుటిక యనఁగఁ,
గాముజనరంజనౌషధికబళ మనఁగఁ
బొడుపుఁగెంపున బింబంబు పొలుపు మిగులఁ
జంద్రుఁ డుదయించెఁ గాంతినిస్తంద్రుఁ డగుచు. 557

సీ. తుహినధాత్రీధరోత్తుంగగాత్రస్ఫూర్తిఁ
బరిపూర్ణచంద్రికాప్రభలు మాయఁ,
గళినబంధురతరస్కంధఘంటాధ్వని
నదిరి దిశావలి యెదురు మ్రోయఁ,
ఖరచండనిష్ఠురపటుపాదఖురహతిఁ
బటిపటి యై మహీభాగ మగల,

వరభోగభోగీంద్ర వాలవాతోద్ధతిఁ,
జెదరి ధారాధరశ్రేణు లవియ,
గీ. వర్ణితాయతశృంగతీవ్రక్షతములఁ
బెల్లుకొని పద్మజాండంబు బిల్లు లొలయఁ
జండగతి వచ్చుకైలాసశైల మనఁగ
నెసఁగు పడివాగెతో వృషభేంద్రుఁ డమరె. 558

చ. ద్విగుణసరోజ మయ్యె సుదతీజనచారుముఖవ్రజంబుచేఁ
ద్రిగుణితమీన మయ్యె యువతీజనలోచనపంక్తిచేఁ జతు
ష్ప్రగుణితకోక మయ్యె రుచిరప్రమదాసనరాజిచే నదం
బగణితషట్పదప్రకర మయ్యె సతీకుటిలాలకాళిచేన్. 559

చ. నెఱఁకులయందుఁ గ్రిక్కిఱిసి నిండినపొంపిరి నిక్కుపట్లు ద
గ్గఱుటయు నూరడించి తమకంబున నెవ్వరికన్న వేడ్కఁ ద
త్తఱ వెస మీచి పట్టుకొనుతొలము లొండొరుఁ జట్టుముట్టి త
న్మెఱుఁగని సంగమక్రియ మహీతలనాథుఁడు రాజపుత్త్రియున్. 560

గీ. పదియుఁ బదియును నింకఁబదియేను బదియేను
నిరువదేను నూటయిరువదేను
నూఱు నూఱు నూఱును న్నూఱు వన్నూఱు
తలలవాఁడు నిన్ను ధన్యుఁ జేయు. 561

చ. పరమవివేకసాగరుఁడు పంకజసంభవసంభవుండు ధూ
మరహితవహ్నితుల్యుఁ డసమానతపోనిధి విష్ణుభక్తిత
త్పరుఁ డఘదూరుఁ డాద్యుఁడు కృపారసచిత్తుఁడు దివ్యబోధసు
స్థిరుఁ డగునవ్వసిష్ఠుఁ డరుదెంచె దిలీపనృపాలుపాలికిన్. 562

చ. పలుకులయాస వాయువు నెపం బిడిపల్కు సఖీజనంబుతోఁ
బలికినమాత్రఁ జూడ్కులకు బ్రాఁతిగ వెన్నెలఁ బుక్కిలించిన
ట్లలువులవెల్గు గాంత. దశనాంశువిభాతికి వజ్రదాడిమీ
ఫలనవబీజమౌక్తికవిభాతికి రా జనుమాట పూజయే? 563

సీ. పలుకుల వెడలజ్జ గిలిగింత సేయుచు నొయ్యఁ
బళికించి చూడ్కికిఁ బట్టుకొలిపి,
చెంతకు నెఱయని చెయ్వులఁ బయిలోట
సడలించి వేడ్కలఁ గడకుఁ దెచ్చి,
నెపమునఁ జోఁకి పొన్నాదుకంపములు మాన్చి
డాసి వంచించి పొం దాసపఱచి,
యుపగూహనములకు నొఱపిచ్చి పురికొల్పి
చుంబనంబులఁ జవి చూపి రేచి,
గీ. మూరి బోయినమవ్వంపుఁగూరి మొసఁగఁ
గాయ్వు దనకంటెఁ జెయ్వులఁ గడవఁగఱప
బాలనవసంగమంబున నోలలార్చె
రాజనందనుఁ డారతిరాజు పోలె. 564

సీ. పసిఁడిక్రొమ్మొగులలోఁ బ్రభవించి యచలిత
శ్రీమించుచంచలరేఖ లైన,
వరసుధారససరోవరములో జనియించి
యనిశంబు నలరెడువనజ మైన,
నిక్షురసాబ్ధిలో నెలసి మార్దవమున
నతిశయిల్లుప్రవాళలతిక లైనఁ,
బరిపూర్ణచంద్రబింబం బనుకరసాన
నొరసిననురువాఁడిశరము లైనఁ,
గీ. బోల్ప నొకకొంత పోసఁగినఁ బొసఁగుఁగాక
ముదితనెమ్మేని మెఱుఁగును మోముచెలువు
నధరమును గటాక్షములసోయగము నందు
దొరయు నన నెందు నొండువస్తువులు గలవె? 565

సీ. పాటించు నెయ్యది బహుళనిర్మలధర్మ
గంభీర మగుమూర్తిగౌరవంబుఁ,

గావించు నెయ్యది కాంతిమై దిశలకు
వాడని చంద్రికావైభవంబు,
గర్జించు నెయ్యది ఘణిలుఘణిల్లున
ఘోరదైతేయులగుండె లదల,
మెచ్చించు నెయ్యది మీనకేతనవైరి
వాహ్యాళికావల్గువల్గనముల,
గీ. నది రయంబున నవ్విభునగ్రవీథి
నిర్భరాహ్లాది నొప్పఁ బ్రాదుర్భవించెఁ
బృగులపదపాతనిర్ఘాతభీతపన్న
గేశ్వరం బైన శ్రీవృషభేశ్వరంబు. 566

ఉ. పీడనతాడనగ్రహణభేదములన్ బహుబంధబంధన
క్రీడల హాస్యలీలఁ గిలకించితముఖ్యవిలాసలక్ష్మికిన్
జాడలు దీయునేర్పుల రసంబుల భావములం బ్రగల్భఁ డై
ప్రౌఢలఁ బొంది శ్రీవిభుఁ డపూర్వసుఖంబులఁ జొక్కఁ జేయుచున్.

ఉ. పీనసరోగి నిన్నుఁ దిలపిష్టసమానము చేసినంత నే
వానివివేకహీనతకు వందుర నేల కురంగనాభమా!
మానవతీకపోలకుచమండలమండితచిత్రపత్రికా
నూనవితానవాసనల నుండుట లోకము నిన్నెఱుంగదే! 568

చ. పురవనదౌత్యపానములు భూధరనాయకవిప్రలంభముల్
శరధియుఁ బెండ్లి యుద్ధము విచారము యానము పుత్రసంభవం
బిరవుగఁ జంద్రసూర్యు లుదయించుటయున్ జలకేళియున్ ఋతుల్,
సురతముఁ జెప్పఁగావలయు సొంపుగ సత్కృతులందు నేర్పునన్. 569

ఉ. ప్రేమముతోఁ జకోరశిశుబృందము ముక్కుల కెక్కకుండ జ్యో
త్స్నామృతధార వంచుటకు నై యుడురాట్కలశీముఖంబునన్
యామవతీవిలాసవతి యడ్డము వెట్టినహస్తమో యనం
గా మెఱసెన్ బరిస్ఫురితకజ్జలదీధితిచిహ్న మయ్యెడన్. 570

సీ. బడబానలం బనుఘాలేక్షణముచేత
నక్రాదిఫణిభూషణములచేతఁ,
బవడంబు లనియెడుబహుజటావలిచేత
నాతతఫేనవిభూతిచేతఁ
బ్రకటబుద్బుదచయస్ఫటికదామంబుచే
శుక్తిఖండార్ధేందుశోభచేత,
భాసురభంగకపాలమాలికలచేఁ
గమనీయమాధుర్యకలనచేతఁ,
గీ. దుహినకుధరసుతావాసమహిమచేతఁ
దనదుగంగాధరత్వంబు తథ్య మనఁగ
శౌరి కేప్రొద్దు సంతోషకారి యగుచు
నొప్పు నొప్పులకుప్ప నా నప్పయోధి. 571

ఉ. బాలముఖేందుబింబరుచి పద్మనిభాననయానలీల నీ
లాలకచన్నుదోయి రుచిరాంగిమనోజ్ఞవిలాసహాసముల్
లోలకురంగలోచనవిలోకనసంపద నెట్టువోల్చినన్
బోలినఁ బోలు నాగతముఁ బోలఁగ నీత్రయి నొండు గల్గునే! 572

శా. చేటంబై ధృతి పల్లటిల్లఁదొడఁగెన్ బ్రేమంబువట్రిల్లె నా
రాటం బుజ్జన మయ్యె లజ్జ యెసఁగెన్ రాగంబు వాటిల్లెఁ బు
ల్లోటం బుత్కటమయ్యెఁ గంపములపై నుప్పొంగెఁ బ్రస్వేద మ
జ్ఝోటిం జెప్పఁగ విన్నమాత్రఁ బతికిన్ నూనాస్త్రచేటంబునన్. 573

సీ. భసితంబు వేదోక్తపదనిరూఢం బగు
భసితంబు మునిజనప్రాణపదము,
భసితంబు సర్వేశభక్తి కాధారంబు
భసితంబు సకలశుభప్రదంబు,
భసితంబు దుర్తేఘుపటలానిలం బగు
భసితంబు లోకైకపావనంబు,

భసితంబు భవరోగభంజనౌషధ మగు
భసితంబు ప్రత్యక్షభర్గమూర్తి,
గీ. భసిత మనవరతాశేషభయహరంబు
భసిత మసమసుజ్ఞానవైభవకరంబు
భసిత మాభరణము యోగివిసరమునకు
భసితమహిమ వర్ణింపఁగ బ్రహ్మతరమె? 574

సీ. మొగమును మొగమును ముచ్చట లాడంగ
నగవును నగవును నవ్వియాడ,
మోవియు మోవియు ముద్దులు గురియంగఁ
జూపును జూపును దీపులాడ,
నొడలును నొడలును నొక్కటి యై యుండఁ
బులకలు పులకలుఁ గలయఁబడఁగఁ,
దొడలును దొడలును దొడరి పెనంగఁగ
నడుగులు నడుగులు నదిమికొనఁగ,
గీ. వరుసఁ గలయుంపిఁ జేతులు సరసమాడ,
నితరకరములు పైనొప్ప రతుల యెడల
సరస శయనించి పరిరంభసంభ్రమముల
ప్రేతలును దాను సుఖియించె విశ్వవిభుఁడు, 575

సీ. రాజకదంబవిరాజితం బగుఁ గాని
కంటకపార్థివోత్కరము గాదు,
పద్మాలయాతిశోభన మనం జనుఁ గాని
కుముదోదయాతిసంకులము గాదు,
స్నిగ్ధసువర్ణప్రసిద్ధాత్మమగుఁ గాని
వరచిత్రవర్ణసంకరము గాదు,
పరమౌషధిప్రభాభాసురం బగుఁ గాని
దుస్తృణద్యోతవిద్రుతము గాదు,

గీ. వరకులంబును సత్సరోవరకులంబు
చెలువ మగుహర్మ్యకులము సుక్షేత్రకులము
పోల నిన్నింటితోఁ దానిఁ బోలియున్నఁ
బ్రస్తుతం బగునోషధిప్రస్థపురము. 576

ఉ. రాజితతేజుఁ డైనదినరాజు తిరోహితుఁ డైనపిమ్మటన్
రా జుదయాద్రిపీఠము తిరంబుగ నెక్కెడుసందుకట్టునన్
భ్రాజితసత్పథంబులకు బాధ యొనర్చుచు జారచోరసం
పూజిత మై తమంబు గడుఁ బొంగె నధర్మముతోటి జోటియై. 577

ఉ. లేమికి లేఁత కాను ప్రతి లేమి కుదాహరణంబు రూపు మా
ర్లేమికి మచ్చుచూడ్కులగు లేమివిలాసము వల్లిచిత్రముం
దామరతూపులుం గలకతంబునఁ బోల్పఁ దలంచి లోకు లా
నామము లెన్న వాతెఱవ నాలుక యాడునె మై వడంకదే. 578

క. లోకమువిరహులకును శశి
భీకరుఁ డగు టరుదె? సురలు పీఁకుకతినఁగా?
నాకాశపిండ మై తిరి
గేకుటిలాత్మునకు నేడ కృప మదిఁ దలఁపన్. 579

సీ. విటసేన పై దండువెడలినవలతూని
గొల్లెనపై హేమకుంభ మనఁగఁ,
గాముకధృతివల్లికలు ద్రుంప నెత్తిన
శంబరాంతకుచేతిచక్ర మనఁగ,
మరుఁడు పాంథశ్రేణిమానాటవులు గాల్పఁ
గూర్చిననిప్పులకుప్ప యనఁగ,
విరహిమృగంబుల వేఁటాడ మదనుండు
దెచ్చినమోహానదీప మనఁగ,
గీ. పీఁకునునుపు గలిగి వృత్త మై యరుణ మై
కాంతితోఁ జకోరగణము లుబ్బఁ

బొడుపుఁగొండచక్కిఁ బొడిచెను రాకాచంద్ర
మండలంబు గగనమండనంబు. 580

చ. విరహుల కెల్ల సంధ్యవతి వేడుక జోతము సెప్పవచ్చుచో
నిరతముతోడ నక్షతలు నించి తగన్ గరపంకజంబునన్
మురియుచుఁ బట్టునా మెఱుఁగుముత్తెపుఁజిప్పన నొప్పెఁ జూడ్కికిన్
శరనిధిపుత్రునిన్ విదియచంద్రునిఁ గంటిరి పశ్చిమంబునన్. 581

సీ. విషమాస్త్రునకు వేఱ విండులు గలవట్టు
పొలఁతుక నెలవంకబొమలు గాక,
యంగజునకు వేఱ యమ్ములు గలవట్టు
తనుమధ్యలోలనేత్రములె కాక,
శంబరారికి వేఱచక్రంబు గలదట్టు
బింబోష్ఠిపృథుజఘనంబ కాక,
చిత్తజునకు వేఱ చిగు రెల్లి గలదట్టు
ధవళాక్షియధరపల్లవమ కాక,
గీ. కాయజునకు వేఱ కవదొనల్ గలవట్టు
తోయజాక్షిపిన్నతొడలు కాక
భావజునకు వేఱ పాశంబు గలదట్టు
తరుణికేల కాక ధరణినాథ! 582

సీ. వెన్నెలపుఁగులపెన్నెలపుంగంబు
చెఱకుసింగిణికాని చెలిమికాఁడు,
వేయికన్నులవానిపీటిపొత్తులమేఁత
జోడువాయనివారిచొక్కుమందు,
కలువచుట్టంబు చుక్కల కెల్ల మనుభాఁతి
వేడుకకాండ్రచేవెన్నతెఱటు,
మబ్బుమూఁకల కెల్ల నబ్బాచిపెనువేల్పు
తలపూవు రేకొమ్మవలపులాఁడు,

గీ. వరకులంబును సత్సరోవరకులంబు
చెలువ మగుహర్మ్యకులము సుక్షేత్రకులము
పోల నిన్నింటితో దానిఁ బోలియున్నఁ
బ్రస్తుతం బగునోషధిప్రస్థపురము. 576

ఉ. రాజితతేజుఁ డైనదినరాజు తిరోహితుఁ డైనపిమ్మటన్
రా జుదయాద్రిపీఠము తిరంబుగ నెక్కెడుసందుకట్టునన్
భ్రాజితసత్పథంబులకు బాధ యొనర్చుచు జారచోరసం
పూజిత మై తమంబు గడుఁ బొంగె నధర్మముతోటి జోటియై. 577

ఉ. లేమికి లేఁత కౌను ప్రతి లేమి కుదాహరణంబు రూపు మా
ర్లేమికి మచ్చుచూడ్కు లగు లేనివిలాసము వల్లిచిత్రముం
దామర తేకులుం గలకతంబునఁ బోల్పఁ దలంచి లోకు లా
నామము లెన్న వాతెఱవ నాలుక యూడునె మై యడంకదే. 578

క. లోకమువిరహులకును శశి
భీకరుఁ డగు టరుదె? సురలు పీఁకుకతినఁగా?
నాకాశపిండ మై తిరి
గేకుటిలాత్మునకు నేడ కృప మదిఁ దలఁపన్. 579

సీ. విటసేన పై దండువెడలినవల తేని
గొల్లెనపై హేమకుంభ మనఁగఁ,
గాముకధృతివల్లికలు ద్రుంప నెత్తిన
శంబరాంతకుచేతిచక్ర మనఁగ,
మరుఁడు పాంథశ్రేణిమానాటవులు గాల్పఁ
గూర్చిననిప్పులకుప్ప యనఁగ,
విరహిమృగంబుల వేఁటాడ మదనుండు
దెచ్చినమోహనదీప మనఁగ,
గీ. వీఁకనునుపు గలిగి వృత్త మై యరుణ మై
కాంతితోఁ జకోరగణము లుబ్బఁ

బొడుపుఁగొండచక్కిఁ బొడిచె రాకాచంద్ర
మండలంబు గగనమండనంబు. 580

చ. విరహుల కెల్ల సంధ్యవతి వేడుక జోతము సెప్పవచ్చుచో
నిరతముతోడ నక్షతలు నించి తగన్ గరపంకజంబునన్
ముకురుముచుఁ బట్టినా మెఱుఁగుముత్తెపుఁజిప్పన నొప్పెఁ జూడ్కికిన్
శరనిధిపుత్రునిన్ విదియచంద్రునిఁ గంటిరె పశ్చిమంబునన్. 581

సీ. విషమాస్త్రునకు వేఱ విండులు గలవెట్టు
పొలఁతుక తెలవంకబొమలు గాక,
యంగజునకు వేఱ యమ్ములు గలవెట్టు
తనుమధ్యలోలనేత్రములె కాక,
శంబరారికి వేఱచక్రంబు గలదెట్టు
బింబోష్ఠిపృథుజఘనంబ కాక,
చిత్తజునకు వేఱ చిగు రెల్లి గలదెట్టు
ధవళాక్షియధరపల్లవము కాక,
గీ. కాయజునకు వేఱ కవదొనల్ గలవెట్టు
తోయజాక్షిపిన్నతొడలు కాక
భావజునకు వేఱ పాశంబు గలదెట్టు
తరుణికేల కాక ధరణినాథ! 582

సీ. వెన్నెలపుఁగుఱుకులవెన్నెలపులుగంబు
చెఱకుసింగిణికానిచెలిమికాఁడు,
వేయికన్నులవానివీటిపొత్తులమేఁత
జోడువాయనివారిచొక్కమందు,
కలువచుట్టంబు చుక్కల కెల్ల మనుభాఁతి
వేడుకకాండ్రచేవెన్నతెఱటు,
మబ్బుమూఁకల కెల్ల నబ్బాచిపెనువేల్పు
తలపూవు రేకొమ్మవలపులాఁడు,

గీ. కలిమిముద్దియనైదోడు కడలిపట్టి
జక్కవలమిత్తి తామరచల్లఁజంపు
దొంగలకు గొంగ యలప్రాగ్గుసంగడీఁడు
పొడిచెఁ బున్నమ రేఱేఁడు పొడుపుఁగొండ. 583

చ. వెలయుకళాఢ్యుఁడైనశశి వేడుకఁజేయురతోత్సవంబునన్,
లలితరుచిస్ఫురద్గగనలక్ష్మి మనోహరహారమౌక్తికం
బులక్రియ నున్నతారకలు పూర్వసురాధిపుభాగ్యచిహ్నముల్
తొలఁగినమాడ్కి దృష్టిపథదూరము లయ్యెఁ గ్రమక్రమంబునన్. 584

చ. వెలువెలఁబాఱె దీపములు వెన్నెల వెల్లువ డొంకఁబాఱె ను
త్పలములజోకలెల్ల దిగఁబాఱె రథాంగము లించువేడ్కలన్
గలగొనఁబాఱెఁ దుమ్మెదలు కంజవనంబులు చేరఁ బాఱెఁ దా
రలరుచి మాఁగువాఱె సురరాజదిగంతము తెల్లవాఱెఁగన్. 585

చ. వెలువెలఁబాఱెఁ దూర్పు ననవిల్లు మనోభవుఁ డెక్కుడించెఁ దా
రలపొది విప్పఁజొచ్చె ననురక్తిఁ జెలంగె రథాంగదంపతుల్
జలజము లుల్లసిల్లె విలసద్గతి వీచెఁ బ్రభాతవాయువుల్
కలకల పల్కెఁ బక్షులు వికాసము కల్వలఁ బాసె నయ్యెడన్. 586

మ. సరి నుప్పొంగుచు వాహిను ల్బెరయఁగాఁ జక్రచ్ఛటాకుంతభీ
కర మై పోటును బాటునుం గలిగి సంగ్రామంబునుం బోలె నె
వ్వరికిం జొచ్చి మెలంగరాక ఘనసత్త్వప్రౌఢి శోభిల్లుచున్
ధరణీభృన్నికరంబు రాయ నమరెం దత్తత్ప్రదేశంబులన్. 587

సీ. సురలోనఁ దనరూపుఁ జూచి యెప్పుడు పొత్తు
నకు వచ్చితే యని నవ్వువారు,
అన్నినక్షైన నిట్లాడుమా నీ వని
నీడకుఁ గఱపుచు నాడువారుఁ,
జిలుకపలుకు విని యెలుఁగు నూపఁగ నేల
వలతేని రమ్మని పిలుచువారు,

ముఖసౌరభమునకు మొరయుతుమ్మెద మ్రోఁత
వించుఁ దోడన దాళగించువారు,

గీ. జాడ మునుకొని వెడమాట లాడువారుఁ
జేయితాళంబు లొండొరు వ్రేయువారు
నైరి కాదంబరీపానహర్షమున మ
నంబు లలరంగ ముదితేందుబింబముఖులు. 588

గీ. హరిమందసమీరవిహారలీల
వెలయుపుష్పావళ్లలో నలినికర మడరఁ
బొలుచుకెందమ్మికొలఁకులు పుష్పసాయ
కప్రతాపానలంబులగను లనంగ. 589

'రామా! రాజచూడామణీ' యను మకుటముగల పద్యములు.

శా. అజ్ఞానప్రబలాంధకార తరుణోద్యద్భానుతేజోనిధుల్
ప్రజ్ఞాపావనపుణ్యసద్గుణపయఃప్రస్ఫీతభాగీరథుల్
విజ్ఞానోజ్జ్వలచంద్రికామృతకరుల్ వీక్షింపఁగా నొప్పుబ్ర
హ్మజ్ఞాను ల్భవదీయసేవకులు రామా! రాజచూడామణీ! 590

శా. కంథాధారులు చర్మధారణపరుల్ కాపాలికుల్ దుష్ప్రియా
పాంఘు ల్నిమ్ము భజింపనేరక వృథాపాషండు లైనారు స
ద్గ్రంథార్థాప్రతిమానవాదనులు [?] సత్కావ్యప్రవీణుల్ మహా
మాంధాతుల్ భవదీయసేవకులు రామా! రాజచూడామణీ! 591

మ. కనకంబుల్ వెదచల్లువారు భయముం గైకొంచుమే నేదువా
రనురాగంబునఁ గామినీమణులతో నానందముం బొందువా
రనుకూలించినపుత్త్రపౌత్త్రతతులన్ హర్షించువా రెల్ల ము
న్ననసారన్ నినుఁగొల్చివారు రఘురామా! రాజచూడామణీ! 592

శా. చంకం గొల్లఁడు మేఁకపిల్ల నిడి తచ్ఛాయాకృతుల్ నీటిలోఁ
శంకం గన్గొని నూతఁ బడ్డగతి శాస్త్రంబు ల్వితర్కించి వా
త్సాంకేజంబున నిన్నుఁ గానక మనస్తాపంబున న్మూఢులై
మంకుల్ గొందఱు గాథఁ దప్పెదరు రామా! రాజచూడామణీ! 593

మ. తినదే చెట్టులయాకు మేఁక, గుహాగొందిన్ బాము నిద్రింపదే,
వనవాసంబునఁ బక్షులున్ మృగములున్ వర్తింపవే, నీటిలోఁ,
మునుఁగం జూడవె మత్స్యకచ్ఛపములున్, మోక్షార్థులై ముక్తికిన్
మనసే మూలము నీదుభక్తికిని రామా! రాజచూడామణీ! 594

మ. పరమార్థజ్ఞుఁడు సర్వభూతచయమున్ బ్రహ్మస్వరూపంబుగాఁ,
బరకాంతామణిఁ దల్లిగా నహితునిన్ బ్రాణోక్తబంధుండుగాఁ,
బరికించున్ సమలోష్టకాంచనమతిన్ భావింపఁ డాత్మన్ జరా
మరణక్లేశభయంబు నొంది రఘురామా రాజచూడామణీ! 595

మ. బుధధాత్రీజవికాసముల్ గుణలతాభోగప్రియావాసముల్
మధురస్త్రీసుఖహాసముల్ పికవచోమాధుర్యవిన్యాసముల్
విధురప్రాయతుషారభాసములు విద్విడ్భ్రాతిసంత్రాసముల్
మధుమాసంబులు నీవిలాసములు రామా! రాజచూడామణీ! 596

మ. రణరంగంబున వజ్రకాయమన సంరక్షించు సంసారదా
రుణబేతాళభయంబు పాఱనణఁచున్ రోగాగ్నిసంతాపమున్
క్షణమాత్రంబునఁ బాయఁ జేయవె భవత్కల్యాణనామావళుల్
మణిమంత్రౌషధసేవ పుణ్యులకు రామా! రాజచూడామణీ. 597

అనుబంధము.

సీ. శ్రీకర నవపుండరీకసంపదలకుఁ
గవ లైన నేత్రయుగ్మంబుతోడ,
శంఖశార్ఙ్గ స్ఫురచ్చక్రగదాశోభి
తము లైనహస్తపద్మములతోడ,
నూర్జిత మకుటకేయూరకౌస్తుభచారు
రమణీయమణిభూషణములతోడఁ,
బదియారు వన్నెలపసిమించుతళుకుల
వల నైనపసిఁడిదువ్వలువతోడ,
గీ. నిరతమును గూర్మి మీఱఁ బేరురమునందుఁ
గాఁపురం బున్నదుగ్ధాబ్ధికన్యతోడ
శ్రీజగన్నాథుఁ డెలమి నాశ్రితనిధాన
మూర్తిఁ గల నాకుఁ బ్రత్యక్షమైనవాఁడు.

సీ. నీలాచలాగ్ర సన్నిహితనిత్యనివాస!
వాసవార్చితదివ్యవస్తునిరత!
రతగోపకన్యకాచతురతాతత్పర!
పరతత్త్వవాసనాప్రకటసార!
సారసోద్భవనుత! శయనపారావార!
వారణోద్ధరదయావరవిశేష!
శేషాహితల్ప! సుస్థిరసచ్చిదానంద!
నందవ్రజస్ఫుటోన్నతవిహార!
గీ. హారకేయూరమకుటమంజీరవిసర
సరసభూషణభూషితస్ఫారరుచిర!

చిరదయాలోల! రక్షణస్నేహవిజయ!
జయ జగన్నాథ! దేవతాసార్వభౌమ! 2

గీ. అనుచు వినుతించునాదు నెమ్మనము సెలఁగ
ననఘుఁ డాద్యుండు పురుషోత్తమాఖ్యపురపు
శ్రీజగన్నాయకుఁడు సమాశ్రితనిధాన
మాదరంబున ని ట్లని యానతిచ్చె. 3

ఉ. ఆరయ రామప్రెగ్గడకులాగ్రణిగంగయమంత్రిజగ్గ! మా
పేరిటివాఁడ, వెప్పుడును బ్రేమ ఘనం బగు మాకు నీపయిన్,
గౌరవలీల నీవు సమకట్టినమేలిమికావ్యసార మిం
పారఁగ మత్సమర్పణము నన్వహకీర్తిగఁ జేయు నావుడున్ 4

వ. మనమునఁ బ్రమోదాయత్తుండ నై యిట్లని వితర్కించితి. 5

చ. జననుతు లౌకవీశ్వరులసత్కృతిసారము కావ్యసారవ
ర్ణన మని చేసి నీలగిరినాథునికర్పణసేయుటొప్పుఁ జ
క్కనిపదియాఱువన్నెకనకంబున వాసన కమ్మకస్తురిన్,
గనదురుకాంతియున్, జెఱకునన్ ఫల మబ్బుట భాగ్యమేకదా! 6

వ. అని కృతనిశ్చయుండనై జగన్నాథదేవకరుణాసుధాసారంబునఁ గా
వ్యసారం బొనరింపఁ బ్రారంభించి మదీయవంశావతారం బభి
వర్ణించెద. 7

సీ. తనప్రభుత్వము దేవతాప్రభుత్వమున కం
తయు నొప్పువేయునేత్రములవానిఁ,
దనలావుననె భూతధాత్రీతలంబెల్లఁ
దలఁ బూనుకొనువేయుఁదలలవానిఁ,
దనపేరుఁ దడవినజనులపాపౌఘముల్
మర్దించువేయునామములవానిఁ,
దనమూర్తి త్రిభువనతమస మాల సనంగఁ
దటిమెడువేయుఁబాదములవానిఁ,

గీ. దనదుకూరిమిసుతునిఁ గాఁ గనినవానిఁ
దరమె వర్ణింప సంతతోదారకీర్తి
ననుపమజ్ఞానమూర్తి దయానువర్తి
భవ్యగుణఖనిఁ గశ్యపబ్రహ్మమౌని. 8

శా. ఆమౌనీంద్రుశుభాన్వయప్రకటదుగ్ధాంభోధిసుభ్రాంశుఁ డౌ
రామప్రెగ్గడగంగరాజునకు విభ్రాజద్యశస్స్ఫూర్తి వ
ల్లామాత్యుం డుదయించి కాంచె నుదభవ్యాకారులన్ బేర్మి రా
మామాత్యాగ్రణి గంగరాయని సముద్యద్బంధుమందారులన్. 9

వ. అం దగ్రజుండు.

ఉ. దండెగు[?] త్రుత్తిపాటిపురధాముఁడు వల్లన రామమంత్రి తా.
నిండినవేడ్క నారరథినీపతిపీరమనున్ వివాహ మై
కొండయ తిమ్మమంత్రిమణికోవిదులం గనియెం బ్రసూనకో
దండజయంతతుల్యసముదంచితరూపవిలాసవంతులన్. 10

వ. తదనుజుండు. 11

చ. శరనిధికన్యకామణిని శౌరి వరించినసొంపునన్ మనో
హరగుణశాలి గంగసచివాగ్రణి సమ్మతిఁ బెండ్లియాడె నా
హరితపవిత్రగోత్రుఁ డగునబ్బురిలింగనకూర్మిపుత్రి సు
స్థిరగుణధాత్రిఁ జానమ నశేష శుభాంచితగాత్రి నుర్వరన్. 12

చ. సతతము సజ్జనార్థిబుధసన్నుతు లై విలసిల్లు నట్టిదం
పతులకు నుద్భవించితిమి పంకజనాభకృపాసమృద్ధిచే
ధృతి ననుబాద్రితుల్యు లగుతిమ్మయవల్లయలున్ సమున్నత
స్థితిఁ గవిమిత్రబాంధవవిధేయుఁడ జగ్గనమంత్రివర్యుఁడన్. 13

వ. అం దగ్రజుండు. 14

శా. భారద్వాజనితాంతగోత్రుఁ డని చెప్ప న్మించు నాదాతెపల్
నూరామాత్యునిపుత్రి నమ్మనసుసంశోభాంగి[?] నుద్వాహ మై

పాలోకాయఁడు తిమ్మమంత్రి గనియెన్ సత్పుత్రులన్ వేంగనన్
గారా మొప్పఁగఁ గొండమంత్రిమణి నాగంగయ్యచానార్యులన్. 15

వ. తదనుజుండు. 16

గీ. లలితతద్వ్యాజగోత్రుఁ డావెలఁగశేటి
కొండనామాత్యశేఖరుమూర్తిపుత్రి
వసుధ రామాంబఁ బెండ్లి యై వల్లమంత్రి
మనసుమూర్తి వీంగనామాత్యుఁ గనియె. 17

సీ. శాశ్వతవిక్రమైశ్వర్యసంపదలందుఁ
కపికేతు వృషకేతు గరుడకేతు,
భుజబలకారుణ్య భూరిప్రతిజ్ఞల
బలరాము రఘురాముఁ బశురామను,
సత్కార్యవితరణ సౌందర్యములయందుఁ
బాణుఁ బన్నగబాణుఁ బ్రసవబాణు,
ఘనతరమానసకాంతిపెన్నిధులందు
రారాజు ద్విజరాజు రాజరాజు,

గీ. సాటిసేయంగఁ దగుఁ జతుర్జలధివేష్టి
తావనీచక్రరాజసభాంతరముల
రమ్యతరభాగ్యగుణశాలి రామప్రెగడ
మంత్రిగంగయవల్లనామాత్యవరుని. 18

వ. తదనుసంభవుండు. 19

సీ. శ్రీపెదపాటిపురీ బాలగోపాల
కృష్ణప్రసాదితశ్రీల వెలసి,
ఘనవైష్ణవమతజ్ఞ కందాళతిరుమలా
చార్యకృపాకటాక్షమున నలరి,

కావ్యలక్షణలక్ష్యగణితాదిసత్కళా
ప్రజ్ఞావిశేషవైభవము గలిగి,
రాజవిద్వత్సభారసికబాంధవమాన
నీయధర్మాచారనియతి మెఱసి,

గీ. మల్లప్రెగ్గడవీరనామాత్యపుత్రి
రామ నభిరామగుణధామ రామనామ
కామినీమణిఁ బెండ్లి యై ఘనగృహస్థ
మహిమఁ జెలువొందుజగ్గనమంత్రివరుఁడు. 20

షష్ఠ్యంతములు.

క. శ్రీరమణీరమణునకును
నారదశుకజనకసనకనలినాసనహ్రా
న్నీరజనిరతోపాసన
కారణపదకమలయుగళకలితాకృతికిన్. 21

... ...

వ. ఏను విన్నవింపం బూనినప్రబంధరత్నాకరంబునకు వర్ణనాక్రమం బెట్టి దనిన నారాయణస్తుతియు, శంకరప్రభావంబును, త్రిపురవిజయాభిరామంబును, నర్ధనారీశ్వరంబును, హరిహరాత్మకంబును, బ్రహ్మస్తుతియుఁ, ద్రిమూర్తిస్తుతియు, లక్ష్మీగౌరీసరస్వతీప్రభావంబును, నష్టదిక్పాలకాదిదేవతాప్రార్థనంబును, వినాయకషణ్ముఖ మైలారగుణోత్కర్షయుఁ, జంద్రాదిత్యులప్రభావంబును, నైనతేయశేషవ్యాసవాల్మీకిశుకవిప్రశంసయుఁ గవిత్వలక్షణంబును, కుకవినిరసనంబును, మన్మథవిభ్రమంబును, బురవర్ణనయుఁ, బ్రాకారపరిఖాప్రాసాద ధ్వజ సాలభంజికాగోపురదేవాలయ గృహవిలసనంబును, బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజాతివిస్తారంబును, విపణివిభ్రమంబును, బుష్పలావికాభిరామంబును, వారాంగనావర్ణనయుఁ, జామరభామినీచతురతయుఁ, జెంచెతల యొప్పును, బణ్యాంగనాజనవిశేషంబును, నుద్యానవనసరోవరచ[illegible]భగంబును, మలయమారుతం

బును, గజాశ్వపదాతివర్గవిలసితంబును, (1 ఆ.) నాయకోత్కర్షయు, సభావర్ణన యు, నృత్తగీతవాద్యసాహిత్యసమంజసంబును, ఆశీర్వాదంబును, నీరాజనవిధా నంబును, ఛప్పన్నదేశంబులనామంబులును, రాజ్యపరిపాలనంబును, స్త్రీవర్ణనయు, నవలోకనంబులును, సఖ్యోన్యవీక్షణంబును, దశావస్థలును, స్త్రీ పురుషవిరహం బులును, విరహభ్రాంతియు, శిశిరోపచారంబులును, సఖీవాక్యంబులును, మన్మథ చంద్రాదిప్రార్థనంబులును, దద్దూషణంబులును, వైవాహిక పతివ్రతాలక్షణం బులును, నభ్యంగవిధియును, సూపకారవిరాజితంబులును, విషనిర్విషవిశేషంబు లును, భోజనమజ్జనతాంబూలాదులును, కేళీగృహంబులును, సురతప్రకారం బును, సురతాంత్యక్రమంబును, సంతానవాంఛయు, గర్భలక్షణంబును, పుత్త్రో దయంబును, బాలెంతలక్షణంబును, బాలక్రీడయు, శైశవంబును, యౌవన ప్రాదుర్భావంబును, సాముద్రికంబును, (2 ఆ.) రాజనీతియు, సేవకనీతియు, లోకనీతియు, సుజనప్రవర్తనంబును, కుజనవ్యాప్తియు, నన్యాపదేశంబులును, సూర్యాస్తమానంబును, సాంధ్యరాగంబును, సాయంకాల సమీరణంబును, దీపకళికావిధానంబును, విదియచందురునిచందంబును, దారకావర్ణనంబును, జక్రవాకవియోగంబును, విటవిడంబనలక్షణశృంగారంబులును, విటలక్షణం బును, వేశ్యాలక్షణంబును, కుటీవేశ్యాచేష్టలును, వేశ్యామాతృప్రగల్భంబులును, భద్ర దత్తక కూచిమార పాంచాల లక్షణంబులును, చిత్తినీ హస్తినీశంఖినీపద్మినీజాతి ప్రకారంబును, బాలాయౌవనాప్రౌఢాలోలాలక్షణంబులును, కూట ప్రకా రంబును, రతివిశేషంబును, రతివర్ణనంబును, కళాస్థానవిశేషంబులును, ప్రణయ కలహంబును, నంగుం గూర్తిగలుగుటయు, నంధకారంబులును, నిశావిడంబంబును, జారసంచార లక్షణంబులును, జంద్రోదయంబును, జంద్రకిరణలాంఛన చం ద్రికావిభ్రమంబులును, జకోరికావిభ్రమంబును, జకోరికావిహారంబును, వేగుం జుక్కపొడుచుటయును, కుక్కుటారవంబును, జంద్రతారకాస్తమానంబులును, ప్రత్యూషంబును, ప్రభాతమారుతంబును, నరుణోదయంబును, ప్రభాతరాగో దయంబును, (మూఁడవయాశ్వాసము) మధ్యాహ్నసూర్యవిడంబంబును, గ్రీష్మ

వర్షాశరద్ధేమంతశిశిరవసంతర్తువర్ణనంబులును, వనవిహారంబులును, దోహదంబు లును, నళికోకిలకీరహంసవిరావసంచారలక్షణంబులును, జలకేళియు, వస్త్రాభరణ వర్ణనంబును, మధుపాన సిద్ధపురుషప్రభావంబును, యోగినీప్రభావంబును, ద్యూతలక్షణంబును, మృగయావినోదంబులును, మృగలక్షణంబులును, సముద్ర వర్ణనంబును, దల్లంఘనవిధంబును, సేతుబంధంబును, నదీవర్ణనంబును, పుణ్య క్షేత్రప్రభావంబును, వ్రతమాహాత్మ్యంబును, గిరివర్ణనంబును, నారదాగస్త్యాది మహర్షిప్రభావంబులును, వైరాగ్యయోగతపోలక్షణంబులును, దపోవిఘ్నంబును, దేవతాప్రత్యక్షంబును, దండయాత్రయు, శంఖభేరీరవంబులును, గుణధ్వనియు, రథాస్త్రవేగంబులును, బాణపాతంబును, ప్రతిజ్ఞయు, వీరాలాపంబులును, దూత వాక్యంబులును, హీనాధిక్యంబులును, రణప్రకారంబును, మల్లయుద్ధంబును, రణభయంబును, రణాంత్యంబును, లోభదైన్యగుణంబులును, మనోవ్యథయు, ధని కదారిద్ర్యక్షుధార్తికలక్షణంబులును, రోదనంబును, శకునంబును, స్వప్నఫలం బును, దిగ్విజయంబును, ధర్మోపదేశంబును, శృంగారంబును, భావవిస్తారంబును, గీర్తియు, భూభరణంబును, గాంభీర్యధైర్యగుణంబులును, దానవిశేషంబులును, ధాటీచాటుధారావిశేషంబులును, బరోక్షంబును, గల్పితకల్పవల్లియుం, జక్రికా నాగ పుష్ప ఖడ్గ గోమూత్రికా మురజాదిబంధంబులును, పాదగోపన పాదభ్రమక పంచవిధవృత్త చతుర్విధగర్భకందవృత్త పంచపాదవృత్తంబులును, నిరోష్ఠ్యం బును, ద్వ్యక్షరియును, నవరసోత్పత్తియు ననువర్ణనంబులుం గలుగఁ గవీంద్ర కావ్యనామంబులతో వివరించెద. 22

ఈ పద్యములను గ్రంథమునఁ జేర్చుకొనుఁడు.

సర్వన్న—మలయమారుతము. షష్ఠస్కంధము.

సీ. పోఁడియావగమున్న పుదులు జక్కవ. లింక
నక్కట సెగసెగా కాడకున్నె,
సరిగాని నెంతయుఁ జలులలోఁ బడనున్న
గిరులెల్ల నీఁకఁ బెచ్చు పెరుఁగకున్నె,
పగిలి లోఁగరఁగెడు బంగారు కుండలు
తలకెక్కి యటమీఁదఁ జెలఁగ కున్నె,
కలఁగినమాలూర ఫలము లింకిటమీఁద
గిట్టితి దీవులఁ బెట్టకున్నె,
గీ. సదు...గ మైన నున్నతిఁ బాయవలసె
నక్కటా! మాకు నని యవి యార్తిఁగుంద
మునుపు చింతాంధకారంబు మొనసె ననఁగ
నలిన లోచన చనుమొనల్ నల్లనయ్యె.[?]

(నైషధమండలిదిగా నీపద్యము నాం.సా.గ్రంథసంధాత యుదా
హరించినాఁడు. నైషధమునఁ గానరాదు.)

సీ. మించి కన్నులఁ గోరగించురాజాన్నంబు
లోలుప యించుకలేని యొలుపుఁ బప్పు,
అభినవసంతప్తహైయంగవీనంబుఁ
బరువంపు రుచి నొప్పు పాయసములు,
నేతను మిరియాల నెనసిన కూరలు
ఖండశర్కరతోడఁ బిండివంట,
గ్రొజ్జుగాఁ గాఁచిన గోక్షీరపూరంబుఁ
బనసరంభాచూతఫలచయంబు,

గీ. ద్రాక్షపండులు ఖర్జూర మాక్షికములు
బహుసుగంధిరసావళు ల్పానకములు
పెక్కువిధములపచ్చళ్లు పెరుగుమజ్జి
గయును వడ్డించి రెంతయుఁ గ్రమముతోడ.

ఈ క్రింది పద్యము భాస్కరునిదిగా ఆం. సా, చె
నుదాహృతము.

సీ. తొలిపల్కు మునికోలఁ దోఁచువారువములు
వారువములఁ గన్న సారథిరథమును,
సారథిఁగన్న యస్త్రము నస్త్రమును పోచు
గరి గరితోడఁ దొడరెడునారి,
నారిమీఁదటి తేరు తేరిమీఁదటి విల్లు
నావిల్లు పైపట్ల నరుగు రథము,
మెఱుఁగుఁజిప్పలజోడు మెయిజోడుపై గతుల్
గతులపై విజ్జోడుకండ్లు గండ్ల,
గీ. సరివెలుఁగుచున్న మలికియు సంఘటించి
విషమలత్స్యము ల్సమదృష్టి విఱుగఁజేసి
జయముచేకొన్న విలుకాఁడు చక్రవర్తి
కరుణవలుకొత్త మనలను గాచుఁ గాత.

తిక్కన—విజయసేనము.

సీ. పద్మంబులును వప్రపద్మరాగప్రతి
బింబములును తగ బెరపి మెఱయఁ,
గల్లోలములును రంగన్మకరాయిత
తుండములును నటు తొట్రుపడఁగ,
బిసములు విహరణరససమాగతరసా
తలనాగశిశువులు చెలిమిసేయఁ,

చక్రయుగ్మంబులు జలకేళిలోలని
తంబినీ స్తనములు తడఁబడంగ,

గీ. సొంపు మీఱినట్టి పెంపును గంభీర
తయును బరవు (ఠోవు) వేడ్కఁ దగిలి జనులు
సంస్తుతింప నఖిల సన్నివేశస్థితి
నప్పురంబు పరిఖ యతిశయిల్లు.

చ. తరుణుల వీఁగుఁజన్నుఁగవతాఁకున మన్మథచక్రవాకబం
ధురగతిలీలఁ గామినుల తోరపుటూరుల ఘట్టనంబులన్
కరివరహస్తకాండపటుఘట్టనలన్ బరిఖాతరంగముల్
దిరుగుడువడ్డతీరములఁ దెట్టువుగట్టు సరోజరేణువుల్.

పోతరాజు—బేతాళ పంచవింశతి.

క. ధరమిన్ను దటిఁగివైచిన
కరణిఁ దటాకంబు లెల్లకాలమునందున్
బరిపూర్ణము లైయుండును
బురికి నవగ్రహభయంబు పొరయక యుండన్.

వసంత విలాసము—సోముఁడు.

శా. ప్రాలేయప్రతిసీరసేనఁబఱపెన్ బైపై వసంతం బిలన్
గాలోన్మీలితకోరకోదరపరాగప్రౌఢశోపాగ్నియై
హాలాపానవిహారపారమహిళాహంకార దోస్సారమై
హేలాపల్లవహేతిఖండితమహాహేమంత సామంతమై.

అనిరుద్ధచరిత్రము—(భావన) పెమ్మన.

గీ. పూని తిమిరారు లందఱు పొడిచిరేని
పంకమగ్నరత్నంబులభాతి నించు

మినుకు మినుకని యంతన పొనుఁగు వడరె
యనఁ బటుధ్వాంతజృంభణ మగ్గలించె.

కళావతీశతకము—కసవరాజు.

క. ఆకంజానన యుపరతి
కాకాశము వడఁకెఁ దార లటునిటువడియెన్
బోకైన(గి)రులు గదలెను
భీకర మగుతమము చంద్రబింబముఁ గప్పెన్.

చౌడన (గంగరాజు)—నంద(న)చరిత్ర.

శా. సారాచారవిచారు సత్తమకులున్ సౌజన్యధన్యున్ కృపా
పారున్ శూరు వికారదూరు ననఘున్ గంభీరు ధీరున్ మహో
దారున్ భవ్యు సమస్తకార్యవిదు నాప్తప్రాప్తు సర్వేంగితా
కారజ్ఞున్ హితు మంత్రిఁ జేసి పతి సౌఖ్యం బందుచుండం దగున్.

పెమ్మన (భావన)—అనిరుద్ధ చరిత్రము.

గీ. పొదలి యొండొండ దివియును భువియు దెసలుఁ
బొదివి కొనియెడి చీఁకటి ప్రోవువలన
మిక్కుటంబుగఁ గాటుక గ్రుక్కినట్టి
కరవటం బన జగదండఖండ మమరె.

పెదపాటి జగన్నాథ కవిమాత్రమే యుదాహరించిన కవులు, కావ్యములు.

1. అప్పన్న—చారుచర్య; 2. ఎఱ్ఱయ (కూచిరాజు)—కొక్కోకము, సకల పురాణసారము; 3. ఎఱ్ఱాప్రెగడ(పెదపాటి)—కుమారనైషధము, మల్హణచరిత్రము; 4. కేతన (మూలఘటిక)—ఆంధ్రభాషాభూషణము, దశకుమారచరిత్రము;* 5. కొండయ (బొడ్డపాటి)—చాటువు; 6. కొమ్మయ్య (నిశ్శం

కుని)–శివలీలావిలాసము; 7. గౌరనకవి–నవగ్రహస్తవము; 8. చంద్రమౌళి–హరిశ్చంద్రకథ; 9. చౌడయ్య (గంగరాజు)–సాముద్రికశాస్త్రము; 10. త్రిపురాంతకుఁడు (రావిపాటి)–తారావళి; 11. తిమ్మయ్య (ముక్కు)–పారిజాతాపహరణము;* 12. దుగ్గన (దగ్గుఁబల్లి)–నాసికేతోపాఖ్యానము; 13. ధర్మయ (చరిగొండ)–చిత్రభారతము;* 14. నరసింహభట్టు (ఆమదూరి)–షోడశరాజచరిత్ర; 15. నన్నిచోడఁడు—కళావిలాసము, కుమారసంభవము;* 16. పెద్దన్న (విన్నకోట)–కావ్యాలంకారసంగ్రహము;* 17. పేరయ్య (బొడ్డపాటి)—అనంతమహత్త్వము, చాటువు, పద్మినీవల్లభము, మంగళగిరివిలాసము, శంకరవిజయము, సూర్యశతకము; 18. పోలమరాజు—పర్వతపురాణము; 19. బసువయ (అంగర)–ఇందుమతీకల్యాణము; 20. బసువయ్య (తులసి)–సావిత్రికథ; 21. మల్లయ్య (నంద)–మదనసేనము; 22 మల్లయ (నంది), సింగయ (ఘంట)–ప్రబోధచంద్రోదయము;* 23. మల్లయ (నందూరి)–హరిదత్తోపాఖ్యానము; 24. మల్లయ (ప్రౌఢకవి)–రుక్మాంగదము;* 25. మల్లయ (మద్దికాయల)–రేవతీపరిణయము; 26. మల్లయ (మాడయగారి)–రాజశేఖరచరిత్ర;* 27. మల్లుభట్టు (ఘటసాసి)–జలపాలి మహత్త్వము; 28. మాధవుఁడు (ఫణిధవు)–ప్రద్యుమ్నవిజయము; 29 ముత్తరాజు (నెల్లూరి)–పద్మావతీకల్యాణము; 30. రామరాజు (ఎలుకుర్తి)–రామలింగశతకము; 31. రామలింగయ్య (తెనాలి)–కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము; 32. వల్లభరాయఁడు–వీధినాటకము; 33. శేషనాథుఁడు–పర్వతపురాణము; 34. శ్రీనాథుఁడు—వల్లభాభ్యుదయము; 35. సర్వన్న (మలయమారుతము)–షష్ఠస్కంధము;(చూ. అనుబంధము పే. 182) 36. సింగయ (ఏర్చూరి)–కువలయాశ్వచరిత్ర, భాగవతము (షష్ఠస్కంధము),* 37. సింగయ (మడికి)–వాసిష్ఠము;* 38. సూరయ్య (కంచిరాజు)–కన్నప్పచరిత; 39. సూరయ్య (నూతనకవి)–ధనాభిరామము;* 40. సోమయ్య (దామరాజు)–భరతము; 41. సోమయ్య (పెదపాటి)–అరుణాచలపురాణము, శివజ్ఞానదీపిక; 42. సోమేశ్వరుఁడు

(పాలపర్తి);† 43. హరిభట్టు–ఉత్తరనృసింహపురాణము, కామందకము, నీతిసారము, పంచతంత్రము.

ఆంధ్రసాహిత్యపరిషద్గ్రంథ సంధాత మాత్రమే యుదాహరించిన కవులు, కావ్యములు.

1. అథర్వణాచార్యులు—భారతము; 2. అనంతుఁడు—ఛందస్సు, 3. అన్నమరాజు (కానుకొలను)–అమరుకము; 4. అన్నమయ్యంగారు (తాళ్ల పాక)–తిరువేంకటేశ్వరశతకము; 5. ఎఱ్ఱాప్రెగడ–హరివంశము;* 6. కేతన–కువలయాశ్వచరిత్ర; 7. కొమ్మయ (నిశ్శంకుని)–వీరమాహేశ్వరము; 8. గంగాధరుఁడు (కాకమ్రాని)–బాలభారతము; 9. గణపయ (రాయసం)–సౌగంధికాపరిణయము; 10. చిక్కయ (చందలూరి)–నాసికేతోపాఖ్యానము; 11. తిప్పరాజు (కుడిచెర్ల)–కాంచీమాహాత్మ్యము; 12. తిమ్మయ (కుంటముక్కల)—శైవాచారసంగ్రహము; 13. దుగ్గన (దగ్గుఁబల్లి)–శివకాంచీమాహాత్మ్యము; 14. దేచిరాజు–రాపరది; 15. దేవరాజభట్టు–హరిశ్చంద్రకథ; 16. నాగనాథుఁడు (పశుపతి)–శ్రీవిష్ణుపురాణము; 17. పద్మకవి–జినేంద్రపురాణము; 18. పెద్దన్న (అల్లసాని)–మనుచరిత్రము;* 19. పోతరాజు–బేతాళపంచవింశతి; 20. భీమన్న,‡ 21. మారన–మార్కండేయపురాణము;* 22. ముద్దమరాజు (రెడ్డిపల్లె) అష్టమహిషీకల్యాణము; 23. రామయ్య (వాసిరాజు)–బృహన్నారదీయము; 24. రామయ్య (ఆంధ్రకవి)–విష్ణుకాంచీమాహాత్మ్యము; 25. వీరయ్య (పోతరాజు)–త్రిపురవిజయము; 26. వీరయ్య (పిల్లలమఱ్ఱి)–పురుషార్థసుధానిధి, శాకుంతలము.* 18. శ్రీగిరన్న (చెనమల్లు)–శ్రీరంగమాహా

---

† ఈ కవి యుదాహరించిన పద్య మేగ్రంథములోనిదో?

‡ పద్యసంఖ్య 481 జగన్నాథకవి కంచిరాజు సూరయ్యాదిగా నుదాహరించినాఁడు. "భీమకవి దశావతారపద్య"మని ఆం. సా. ప. గ్రంథసంధాత.

త్స్యము; 28. సర్వదేవుఁడు—ఆదిపురాణము, విరాటము; 29. సిద్ధన ప్రెగడ—శాకుంతలము; 30. సోమయ (పెదపాటి)—త్రిపురవిజయము; 31. సోముఁడు—వసంతవిలాసము (అనుబంధము చూ. 184 పే.); ఇంద్రసేనము, పురాతనచరిత్రము, రంగనాథశతకము.

ఇర్వురు నుదాహరించిన కవులు కావ్యములు.

1. అమరేశ్వరుఁడు (చిమ్మపూఁడి—విక్రమసేనము. (11,12,13,14, 15,16,17,19,20, 21,23,24,25, 27,28,29,30, 31,32,33,34,35,36,37,38, 39,40 41,42,45,46,47,48,49.51,52,53,55,56,57,58,59,60,61,62—ఆం) (18,26,43,44,50,54- జ.) (22,63—ఇ); 2. ఎఱ్ఱాప్రెగడ—నృసింహపురాణము.* 3. కసవరాజు (తెల్లపూఁడి)—కళావతీశతకము. (93—ఆం.) (చూ. 165 పే. అను II.-జ.)(94-ఇ.); 4. కేతన ప్రెగడ (భాస్కరుని)—కాదంబరి. (96-జ.) (97-ఇ); 5. గంగరాజు (చిరుమూరి)—కుశలవోపాఖ్యానము. (116-ఆం.) (117-జ.); 6. చౌడయ్య (గంగరాజు)—నందనచరిత్ర. (147, 148,149,150,151-ఆం.) (145. 146-జ.); 7. జక్కన్న (పేరమరాజు)—విక్రమార్కచరిత్ర;* 8. తిక్కన—విజయసేనము. (153,157,-ఆం.) (152,154,155,156,158,159,160-జ.);—ఉత్తరరామాయణము;* 9. త్రిపురాంతకుఁడు (రావిపాటి)—అంబికాశతకము. (168,169-ఆం.) (170-జ.); ఉదాహరణము (171-ఇ.) 10. నన్నయ్య—భారతము.* 11. పెద్దిరాజు (పొన్నాడ)—ప్రద్యుమ్నచరిత్ర. (206-ఆం.) (189,190,191,192,193, 194,195,196,197,198,199, 201,202,203,204,205,207,208,209,210-జ.) (200-ఇ.); 12. పెమ్మన (భావన)—అనిరుద్ధచరిత్ర. (211 మొ॥ 221 వఱకు, 223-224, 226-229, 231-236, 238-244, 246-262, 265-273-ఆం.) (222,230,245,-జ.) (225,237, 263,264-ఇ.) 13. పోతరాజు (బమ్మెర)—భాగవతము;* 14. భాస్కరుఁడు—రామాయణము;* 15.

భైరవుఁడు (పోతరాజు)—శ్రీరంగమాహాత్మ్యము;* 17. ముమ్మయ (జైతరాజు)—విష్ణుకథానిధానము. (365,368,369, 371,372,373,375,377, 377 (*a*), 379,380,381,385,387,388,389,391,392,393,398,402,403, 405—ఆం.) (367,374,376,378,382,383,390,394,395,396,399,400, 401,404,406-జ.) (366,370,384,388,397-ఇ.); 18. రంగనాథుఁడు (408-ఆం.) (407,409-జ); 19. వీరయ్య (పిల్లలమఱ్ఱి)—శాకుంతలము;* 20. సింగయ (మడికి)—పద్మపురాణము;* 21. సోమయ (పెదపాటి)—కేదారఖండము; (499,500,501,504,505,506-ఆం.) (499,502,503. జ.); 22. సోముఁడు (నాచిరాజు)—ఉత్తరహరివంశము;* గ్రంథనామము కర్త్రు నామము తెలియరానివి. (524,527-533,535,538-549,551,552,554,-560, 562-567, 569,571-578, 580-583,585,587-597—ఆం.) (525,526, 534,536,550,553,561,568,570,579,584.586. జ.)

111-వ ప. నిశ్శంకుని కొమ్మయ శివలీలావిలాసములోనిది.

203-వ ప. ఘణిధవు మాధవుని ప్రద్యుమ్నవిజయములోనిది.

218-వ ప. పోతరాజు భైరవుని శ్రీరంగమాహాత్మ్యములో నున్నది.

269-వ ప. శ్రీనాథుని కాశీఖండములోనిది.

302-వ ప. నీతిసారములోనిది. (ఈ నీతిసారము బద్దెభూపాలునిదిగా ముద్రించుట పొరఁబాటు.)

576-వ ప. నన్నిచోడని కుమారసంభవములోనిది.

---

*ఈగుర్తు గల గ్రంథములన్నియు ముద్రితములు.

ఆం.= ఆంధ్రసాహిత్య పరిషద్గ్రంథ సంఘాతచే నుదాహృతములు.

జ. = జగన్నాథకవిచే నుదాహృతములు.

ఇ. = ఇర్వురచే నుదాహృతములు.

దీనిని పీఠిక xiii-వ పుట 3-వ బంతితోఁ జేర్చి చదువునది:—

కవిగారు కుమారసంభవము రెండవభాగపుఁ బీఠికలో నిట్లు వ్రాసినారు. "కుమారసంభవ ప్రతులలో నొకటి నాకు నైజాము రాజ్యమునఁ బ్రాచీనశాసన శోధనార్థము పోవుచుండఁగాఁ గర్ణాటదేశముననే లభించెను. తక్కినవి రెండును శుద్ధద్రవిడదేశముననే యగపడెను" ద్రవిడకర్ణాటదేశము లందు మూఁడుప్రతులు దొరకినను [illegible]లోఁ బెక్కులు గ్రంథపాతము లుండుట వింతగానున్నది. ఆ మూఁడుప్రతులు నొక్కమాతృకకే పుత్రికలా యేమి? కాకున్నచో నవి పాఠభేదములులేకయు సమానగ్రంథపాతములు గలిగియు నుండుట వింత గాదా? పట్టికలో ముఖ్యపాఠభేదములని వారు చూపినవి ప్రాయికముగా ముద్రణానం దర్థానుగుణముగాఁ జేయఁబడిన సంస్కారములకు వ్రాఁతప్రతిలో నున్న తప్పుపాఠములుగా గోచరించుచున్నవి. కుమారసంభవప్రతులయొక్కయుఁ బాఠములయొక్కయు రహస్యము లింకను బయల్పడవలసియే యున్నవి.

అచ్చుతప్పులును, అర్థానుగుణముగాఁ జేయఁబడిన సవరణలు.

	పద్యసంఖ్య.	పాదసంఖ్య.	తప్పు.	ఒప్పు.
	x	7	వర్తన [?] ము	వర్తన క్రమము
పీఠి	,,	8	బేహారు	బేహార
	xvi	10	బేతాళపంచవింశతి	(బేతాళపంచవింశతి)
	xxiv	15	వర్ధిల్లెఁద	వర్ధిల్లుత
	1	4	యుష్ణీషరంబుగ	యుష్ణీషంబున
	16	5	దుదిఁగొమ్ముల	దుదికొమ్ముల
	21	8	దొట్టుప	దొట్టువ
	,,	10	లెల్లఁబెలయ	లెల్ల బెరయ
	23	1	కేలిదెప్పము . . . గ్రాలి	కేలిఁదెప్పము . . . క్రాలి
	,,	5	ముత్తలాడుచు	ముద్దులాడుచు
	24	2	భాత	భాతి
	,,	3	యామములు	యామలును
	26	2	జయించి	జయించె
	28	10	వీనిచేఁ	వీరిచే
	31	1	తరులు	తఱులు
	,,	2	విడిసిన నఅవ	విడిలిన నఱువ
	32	4	వేడ్కఁబనుపు	వేడ్క పనుపు
	33	7	పరమాణువునఁ	పరమాణువులఁ
	,,	10	నపహాసించుఁదరుణి	నపహాసించి తరుణి
	35	10	నినిరంజనౌషధి	జనరంజనౌషధీ
	39	10	కదలి	కడలి
	45	2	తుదల	తుదలు
	46	3	మఱిఁగింపఁ	సురిఁగింపఁ
	48	4	ద్వను	ధ్వను

పద్యసంఖ్య.	పాదసంఖ్య.	తప్పు.	ఒప్పు.
50	3	శాలగ	శాలను
55	7	యవ్వేఁగుఁ	నెవ్వేఁగుఁ
62	5	సుభగుల	సొబగుల
68	2	తెలుపైన	తెలివైన
70	9	తొడవుతోడ	పొడవుతోడ
71	5	చిహ్న	చిహ్న
72	2	గుణ	గణ
73	8	కనుచు	కనును
,,	10	చమిరి	జమిరి
75	2	చన్ను	జన్ను
76	9	బండిఁ దెచ్చి	పడసి తెచ్చి
79	3	యయ్యోను	యయ్యున
,,	4	సంపద దెలియక	సంపదఁ దెలియక
80	11	మేర్పరచి	మేర్పఱిచి
81	6	వేసీళ్లు	వెళ్ళిళ్లు
83	1	సోర	సొజ్జ
,,	2	బానా	భాగా
,,	8	పొగవు	పొగుపు
84	9	కాఖ్య	కార్ష
85	6	దుర్విధ	దుర్వ్యథా
86	11	నవి	నది
87	11	నలుఁడు	నలుండు
88	5	వల్లికను	వల్లికిని
,,	11	పడెనొ	పడనొ
91	2	నొందవు	గుందవు
,,	3	సంఘములం	సంఘనులుం
97	3	తెరిగినఁ	తెఱేఁగినఁ
,,	9	శయత్వంబును	శీతలత్వంబుఁ

పద్యసంఖ్య.	పాదసంఖ్య.	తప్పు.	ఒప్పు.
98	1	మయ్యును దేరు	మయ్యును తేరు
,,	2	ల్లాటున	ల్లాటును
,,	4	బట్టువె	(బట్టుతె
100	3	ముఖంబున	ముఖంబునక
101	3	చుండఁగ [?]...బల్లెరము	చుండఁగఁ . . . పల్లెరము
102	9	గొనిపాయ	గొనఁబాయ
103	1	ధీర	దీఱ
104	4	వ్గ	నీయ
105	6	వశి	సని
113	3	స్త్రీలను	స్త్రీలకు
,,	8	పుగకు	పల్లె
118	1,2	ధామ్యదత్తవహ్ని	తోడ ధామ్యహితవహ్ని
119	2	నిధి	నిధి
120	3	లోద్ధత	లోత్థిత
121	4	చంద్రా	జంద్రా
123	7	ప్రౌఢిఁగోమల	ప్రౌఢికోమల
,,	4	పరిబాణు	పరివాణు
126	2	నురుచుక . . . శతక	నురువుక . . . తతిక
128	1	మార్తాండుఁడు	మార్తాండును
131	2	స్గ	వర్య
133	4	గపియున్నలిం	గపి యున్నవిం
135	3	రే	రే
137	9	మధిత	మథిత
139	5	కబరిభారంబునఁ	కబరీభరంబునఁ
144	2	వలుద	వలుఁద
149	1	వాక్కలిమి [?]	వాకలిమి
,,	4	యుదర	యుదయ
151	1	వేలుపు . . . తెల్లఁగాఁ	వేల్పును . . . తెల్లగా

పద్యసంఖ్య.	పాదసంఖ్య.	తప్పు.	ఒప్పు.
151	2	క్రే	క్రేఁ
,,	3	బలికింపుచు	బలికించుచు
152	5	సెట్టిమాన్యుల	సేవదాన్యుల
155	4	దాల్చె	దార్చె
159	5	క్రేష్ఠ	సృష్టి
166	1	సైరభ	సైరిభ
169	2	జాడగ	జాడగఁ
171	1	బాఁపట	బాపట
,,	4	సుతాది	సుతాస
172	3	నిర్వాణ	నిర్వాహ
177	1	క్షోణి	క్షోణీ
,,	7	వారి	హర
,,	8	వితతులు	వితతులై
,,	11	సర్జున . . . ర్థ [?]	నర్జునాయుత...ద్యధికబద్ధ
178	1	మడరించె	మెఱమించె
179	4	వితత	వితతి
181	3	శర్వరి . . , నారడి	శర్వరిఁ, . . . నాఁ అడి
182	4	ఘూర్జైత్యక	ఘుర్జైత్రక
185	2	పట్టును	పట్టను
,,	3	జేగిలు . . . సమర్ప	జెంగిలు . . . సెమర్ప
,,	4	జిడిముడి	జిడిముడిఁ
186	10	కండయుతని	కందమతని
189	4	వ్రాలె	గ్రాలె
,,	6	పొలిసె	పొలిచె
,,	7	కుంభములకు	కుంభములకుఁ
191	2	నోచివురు	నోచి వరు
193	6	బాడిచెజేచి	బాహుసటేచి
,,	7	మద్యా	మథ్యా

పద్యసంఖ్య.	పాదసంఖ్య.	తప్పు.	ఒప్పు.
195	3	పాటించి	బాటించి
196	11	గంభీర	గాంభీర్య
199	4	శేద్యంకంబు	వేద్యంకంబు
200	3	చరమా	జరమా
201	10	రమణి	రమణ
204	7	జిత్ర .	జిత్రకుధాస్త్రరాస్త్రీర్ణులై
,,	9	కడు	గడు
209	1	[illegible]	నాఁ అు
,,	3	[illegible]	బెరిఁగి
215	1	[illegible]	వసంత
218	1	[illegible]	నిమురు
219	10	[illegible]	జంతుప్రమోద
220	1	ఉచ్చైచ్ఛ్రవంబును	ఉచ్చైశ్శ్రవంబును
,,	7	పట్టణ	పట్టంపు
221	3	[illegible]	జడి
222	8	[illegible]	పొలుపు
224	6	బెరిమ	బెరిమె
225	4	జిలుకల	జిలుకుల
230	5	సత్రాణుఁ	సప్రాణుఁ
,,	10	గా లెంత	కాలెంత
234	4	మలయాద్రి	వలయాద్రి
237	2	గన్నులనుఁ . . . చూచి	గన్నులును . . . ఁజూచి
249	2	ల్కామలిన	ల్తమిగొని
251	4	లు, య్యాలలుగఁ	లు, య్యాలలుగఁ
259	4	పరి	పర
263	1	బెడఁగొందు	బొగడొందు
266	2	తనిఁగమ్మ	తనిగమ్మ
,,	4	వలిఁదేనియ	వలిదేనియ

పద్యసంఖ్య.	పాదసంఖ్య.	తప్పు.	ఒప్పు.
276	3	వీధి	వీథి
283	3	బొడ్టపాటి	బొడ్డపాటి
285	3	లంచు	లంచుఁ
286	3	గల్లని	గట్టిని
289	3	వారి	వాటి
290	5	స్థలీ	స్థలి
,,	6	స [?] జ	సరిఁబ
307		అంగన	అంగర
318	3	ముంగర	ముంగఱ
340	10	బాగున	బాగునఁ
341	3	పులుగులు	పులుఁగులు
351	6	పోయిన	పోయినఁ
368	2	వలుద	లుఁద
370	2	నూ	నూఁ
375	7	కటాక్షంబు ల	కటాక్షంబుల
380	2	చెక్కులఁజిఱు	చె క్కులుచిఱు
381	3	మంధర	మంథర
446	4	మప్పూరి	మస్పురి
464	5	దేహము దిద్దించు	దేహమ్ము వేధించు
465		సింగము	సింగయు
500	6	చున్న	చన్ను
537	3	....	యార్వశిఖి ఫాలలోచనమ నఁగసింధు,వమరుఁదాండవ మాడెడు హరునిఁ బోలి.
558	10	బిల్లు	బెల్లు
565	1	క్రొమ్మొగులలో	క్రొమ్మొగులులో
592	1	వాయ . . . మేవేదు	వార . . . మేలందు

Printed at the Sadananda Nilaya Press, Choolai, Madras.—1918,

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము. 3

కవిజనాశ్రయము

ఛందశ్శాస్త్రము.



వేములవాడ భీమకవి.

ప్రథమముద్రణము ౧౯౧౭
ద్వితీయముద్రణము ౧౯౩౬
తృతీయముద్రణము ౧౯౫౯

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే ప్రకటితము.

వెల - రు. 1—50

శ్రీపతిముద్రణాలయము,
కాకినాడ—1959.

PREFACE

Kavijanasrayamu or the Refuge of the Poets is now being published for the first time in a complete form, although it is, perhaps, the oldest book extant on Telugu Prosody. The text is the result of the collation of ten manuscripts of which nine are written on palm-leaves and one on paper. The palm-leaf books are all in the library of the Andhra Sahitya Parishat (Telugu Academy) and they have been mostly found in the Tamil Districts of this Presidency. The paper copy is in the Brown Collection of the Government Oriental Manuscripts Library, Madras. Appakavi's remark that "perverse poets have interpolated many curious things into the Kavijanasrayamu" is fully borne out by the state of the manuscripts. I have tried my best to restore the original text. although there is possibly room for further pruning.

The book purports to have been written by Malliya–Recha (Recha son of Malliya or Mallaya) and dedicated to himself. One of the manuscripts "జ" contains a short preface of seven verses, which says that "Bhima Kavi, the beloved of the (God) Bhimesvara of Vemulavada" composed the book and dedicated it to Recha, making it appear, at the same time, that Recha composed it himself. This

Statement bears out the universal tradition which ascribes the book to Vemulavada Bhima Kavi. It has been recently suggested that the author of the book was Gokarna, brother of Bhima who was king of Vardhamanapura during the reign of Pratapa Rudra of Warangal; but this suggestion is entirely unsupported. I hold, therefore, subject to future correction that Vemulavada Bhima Kavi was the author of the book and I also hold, for the reasons detailed in the Telugu preface, that Bhima was a native of Vemulavada (*alias* Lemulavada) in the Karimnagar District of H. H. the Nizam's dominions and not, as is supposed by some, of a village of that name near Draksharama in the Godavary District.

The only material available for fixing the age of Bhima Kavi is furnished by two stray verses which tradition ascribes to that poet. It is said that the poet went to see king Kalinga Gangu, that he was told that the king was too busy to see him, that the poet got enraged and uttered a curse in the form of an extempore verse and that, as a result of this curse, the king was soon afterwards deprived of his throne and kingdom by his enemies and reduced to beggary. The poet happened to meet the king again while in this plight and, pitying his condition, he delivered himself of another extempore verse which led to the king's early restoration to his throne. Ordinarily, stray verses are

not the best kind of evidence; but they are the only evidence available in this case and I am aware of nothing which militates against that evidence. I, therefore, accept it subject to future correction.

Now, we have to see who this Kalinga Gangu was and when he flourished. Among the kings of Kalinga, there was only one king who was surnamed Ganga. That was king Anantavarma surnamed Chodakalinga Ganga, who was crowned in the Saka year 999 and reigned for 60 years (*a*). About this time, there was another king who bore the name Choda Ganga-*viz.* Raja Raja Choda Ganga of Vengi who was crowned in Saka year 1006 (*b*). He was the grandson of the great Chalukya king Raja Raja and governed the Vengi country on behalf of his father Kulotthunga Choda I. For our present purposes it is immaterial which of these two kings was the patron of Bhima Kavi but the appellation Kalinga Gangu appropriately belongs to Anantavarma.

This leads to the conclusion that the poet Bhima must have flourished about the close of the 11th century or the beginning of the 12th century A. D., and, therefore, subsequent to the time of Nannaya Bhatta who was the poet Laureate of Raja Raja. It was held by the late Mr. Gurazada

(a) Epigraphia Indica. Vol. 18.

(b) Epigraphia Indica. Vol. „

Sriramamurthi that Bhima Kavi was a contemporary of Raja Raja's father Vimaladitya (*a*). This view was based on an incorrect reading of another verse which is also attributed to this poet and, in the Telugu preface, I have exposed the untenability of this reading. On the other hand, Rao Bahadur K. Viresalingam Pantulu thinks that our poet must be referred to the 14th century A. D. (*b*). This view is sought to be supported by four verses which are all attributed to Bhima Kavi and three of which are assumed to belong to the present work. These latter verses really belong to a later work, Kavyalankara Chudamani of Vinnkota Peddanna and there is nothing reliable to show that the fourth verse was composed by Bhima Kavi. I have no hesitation, therefore, in rejecting both these theories (*c*).

We do not know much about Recha. His description as an ornament of the Sravakas, a disciple of Vadindra Chudamani and a friend of Jina Mata, shows that he was a Jain by faith and in two verses he is said to be a Komati or Vaisya by caste. He was evidently a patron of learning and like manyof his class aspired to authorship.

This is the only book so far discovered, which throws any light on the connection between Jainism

(*a*) Mr. Sriramamurthi's Lives of the Telugu poets.
(*b*) Lives of the poets.
(*c*) This argument is elaborated in the Telugu Preface.

and Telugu literature. The oldest works in Canarese were composed by Jains and I believe there are also some Jain books in Tamil. It is very probable that there was a Jain period in Telugu literature also, a supposition which derives additional support from the fact that some of the great Canarese Jain poets such as Pampa and Nagavarma emigrated from the Telugu Country, but, for some reasons which have yet to be ascertained, that literature has not come to light. Let us hope that it is uot lost for ever.

A perusal of the text will show that the book is modelled after some of the Canarese classics such as Kavirajamarga, Chandombudhi and Sabdamanidarpana. Some of the points of sfmilarity are noted in footnotes in their appropriate places.

I will now endeavour to give a short sketch of the general principles of Telugu Prosody:—

TELUGU PROSODY.

SYLLABLES:—Telugu prosody, like the Canarese prosody, is based on the Sanskrit model except in regard to the purely vernaculor metres. All these systems are founded on the quantitative values of syllables. The unit of quantity is a *Matra (Mora)* which is the measure of a *Laghu*(Short). In terms of letters a laghu may be defined as a short vowel

either standing by itself or superimposed on a consonant. Syllables longer than a laghu are *guru*. In this book, they are defined as syllables which end in long vowels or are succeeded by compound syllables or *anusvara* and are, at the same time, "stressed". By virtue of the last mentioned qualification, a short syllable occuring at the end oi a word remains short though followed by a word beginning with a compound syllable. In other words, the rule applies only to syllables occuring in the same word. Compounds must, of course, be taken as single words. The same qualification also accounts for a syallable preceding a compound syllable of which the sound *r* forms the second and penultimate element being *sometimes* counted as short. This definition of guru is not, however. exhaustive. It does not, for instance, cover cases of short syllables followed by consonants as *ral* in *varal* which is guru. The guru is said to contain two matras and the laghu one. This, again, is not strictly accurate. For, while a laghu can be neither more nor less than a matra, a guru may be anything above a matra. The syllable *tan* in *vanitan* contains 1½ matras (taking a consonant as equivalent to half a matra), while the syllable *gan* in *anagan* counts for 2½ matras, Dirgha is, of course, two matras but *pluta* is three. So, the correct way of stating the difference, in terms of matras, between a guru and a laghu

would be that a laghu contains a single matra and a guru more than one.

There is a rule in Sanskrit by which a short syllable occuring at the end of a *pada* or verse line is counted as a guru. This rule is also adopted in Canarese but rejected in Telugu.

Ganas:—The Sanskrit term *gana* corresponds to the English term foot, but, in Sanskrit prosody the idea of a foot (pada or charana) is appropriated to a verseline on the analogy of a four footed animal. Sanskrit verses being, as a rule, quatrains. Ganas are composed either of syllables (aksharas) or of matras. The former consist of three syllables each. If all the three syllable are guru, the gana is denoted by the syllable *ma* and if all the syllables are laghu, it is *na*. If the first, second or third sylable only is guru, the gana is called *bha*, *ja* or *sa* Similarly, if the first, second or third syllablle only is laghu, the gana is either *ya*, *ra* or *ta*. This gives us eight akshara ganas which are exclusively used in *Vritha* metres. None of these ganas can be substituted for another though of the same quantity.

There are twenty eight matra ganas which are used only in the *jati* metres. These ganas are composed of matras and may be substituted one for another of the same group. They are derived

by the process of *prastara* or permutation from two, three or four gurus as illustrated below. (*a*)

```
U U     U U U      U U U U
| | U   | | U U    | | U U U
U |     U | U      U | U U
| | |   | | | U    | | | U U
        U U |      U U | U
        | | U |    | | U | U
        U | |      U | | U
        | | | |    | | | | U
                   U U U |
                   | | U U |
                   U | U |
                   | | | U |
                   U U | |
                   | | U | |
                   U | | |
                   | | | | |
```

The first row gives four ganas, the second eight and the third sixteen. In Canarese, all these are adopted under the names of Brahma, Vishnu

(*a*) The process of prastara my be briefly described as follows:- Write down as many gurus as you want to permutate. This will be the first line, put a laghu below the *first* guru of the previous line and *reproduce* the syllables to the *right*. Repeat this in the third and subsequent lines but *reverse* the syllable to the left of the first laghu that you write in these lines. Continue this process till you get all laghus and prefix a laghu to each line which commences with a laghu.

and Rudra ganas respectively. In Telugu, the first two ganas of each group are eliminated and the rest adopted and are called the *Surya*, *Indra* and *Chandra* ganas respectively.

VRITTAS :—Metres are either Vrittas or Jatis. The former are composed entirely of akshara ganas. They may be divided into two main groups, ordinary and *uddharamala*. Ordinary vrittas are grouped into twenty six groups called *Chhandas* beginning with *Ukta* and ending with *Utkriti*. There are two vrittas in Ukta, each line of which consists of a single syllable guru or laghu. A verse of each succeeding group has one syllable to the line more than a verse of the immediately preceding group, so that a verse of the Utkriti group has twenty six syllables to the line. The number of metres in each group is determined by the permutation of the syllables in a verse line in that group. This gives a total of 134217726 metres for the twenty six groups. And this is only the number of the *Sama* or regular Vrittas—*i.e*—meters whose lines are uniform in regard to the number and order of ganas. There are also *arthasama* or semi regular and *vishama* or irregular vrittas. A semi regular vritta is that two lines of which belong to one metre and the other two to another metre. Where the two metres appertain to the same group or Chhanda, the Vritta is called Svasthanarthasama

vritta and where the two metres belong to two different groups, the vritta is called Parasthanarthasama vritta. Where each line of a vritta is of a different metre from the rest, that verse is called an irregular vritta It seems permissible to make the distinction of Svasthana and Parasthana in regard to irregular vrittas also. It will thus be seen that tha total number of ordinary metres in Sanskrit (and hence also in Canarese and Telugu) is well nigh incalculable. On the top of these, come the *Uddharamala* vrittas *i.e.* metres which contain more than twenty six syllables in a line. A well-known instance of these is the Dandaka metre.

JATIS :—*Jatis* which are made up of matra ganas seem to have been, in their origin, popular or *folk* metres, while vrittas were *learned* metres. They are either Sanskritic such as *Kanda* or purely Dravidian such as *Sisa*.

YATI OR CAESURA:—*Yati* in Sanskrit is a synonym for *Visrama* or *Virama* and means a pause. It indicates the place in a verse-line where the reader needs to stop for breath. As it is hardly convenient to stop in the middle of a word Yati has come to be defined as the breaking off of a word. (యతి ర్విచ్ఛేదసంజ్ఞకః).Pingala allows a deviation from this rule in rare cases in the interests of free flow of versification. There must always be yati at the end of a line. That is to say, every line

must end in a complete word; In addition to this, there is internal yati in the case of all metres whose lines contain ten or more syllables each. Some long metres contain more than one internal yati. No internal yati is prescribed for metres of the first nine groups for the evident reason that the lines are too short to necessitate a pause in the middle in reading. But it can, by no means, be said that the internal yati always marks the place where an average reader would need to stop for breath. These places seem more or less arbitrary.

In Telugu ther is no final yati and the internal yati indicates the recurrence of the initial syllable of the line or its equivalent rather than the breaking off of a word. In its essence, Telugu yati is more akin to alliteration than to Caesura. Sometimes, the two ideas are combined; but, as the combination is calculated, except in the case of masters, to impede the course of versification besides leading to the use of expletives, the expedient of using cognate syllables (Savarnaksharas) seems to have been hit upon. For purposes of yati, a syllable means the entire syllable *i, e*, consonant as well as vowel but where the alliterating syllables contain more than one consonant each, it is enough if any one of them in the one agrees with any one in the other.

The subject of yati has always been a fruitful source of discussion with the Telugu grammarians. The present work treats of ten kinds of yati. Vinnakota Peddanna describes twelve and Ananta fifteen sorts of yati, while Appakavi treats of no less than forty one kinds, A good many of thease can be grouped under *Akhanda* yati which the purism of Appakavi rejects as basbarous. Akhanda yati may be described as yati with a syllable which is the result of *Sandhi*, as *bha* fn *Vrishabhadhipa (Vrishabha+adhipa)*. Appakavi lays down that, for purposes of yati, you can only take the *a* in bha and not the whole syllable *bha* This would be yati in the Sanskrit sense. Some writers on prosody recognize Akhanda yati but it must be said that it is very sparingly used even by those who defend it.

PRASA OR RHYME:—*Prasa* corresponds to the English rhyme but occurs in the second syllable of each line of the verse. When it occurs also at the end of the line, it is called *antya prasa* but this is used only as an embellishment and very occasionally. It is the consonant that counts for prasa and the vowel does not matter. The same consonant or set of consonants must recur in all the lines. Canarese prosody allows the first four cousonants of each *varga* or class to rhyme with one another, but this is allowed only to a limited extent in Telugu. Even iu Canarese, the latitude allowed

by the rules is not avialed of to any large extent in practice. If the rhyming syllable is preceded by a long syllable or Anusvara in one line, it must be so in all the other lines.

The double restriction of yati and prasa, no doubt, renders versification in Telugu more difficult than in most other languages, but it is not without its uses. Besides rendering verses more melodious than they would otherwise be, yati and prasa afford an invaluable aid in investigating the morphology of words. Their disadvantage lies, as has already been stated, in limiting the scope for the choice of expression and leading to the use of inappropriate or unnecessary words. Both these evils are greatly minimized in standard classics not only by their authors possessing unlimited command of language-both Telugu and Sanskrit but also by the adoption of two expedients already referred to *viz.* the use of substitutes (Savarnas) and the elimination of the idea of pause in yati. That these restrictions are not felt as a great hardship is evident from the fact that there is perhaps more versification going on at the present time in Telugu than in any other language—at least in Southern India. It must be noted, moreover, that the full force of this restriction is felt only in vrittas and that much latitude is allowed in the composition of jatis.

J. RAMAYYA.

పీఠిక

గ్రంథప్రయోజనము

కవిజనాశ్రయ మనునది యీగ్రంథమునకు గ్రంథకర్త యిడిన పేరు. లోకములో దీనికి సర్వసాధారణముగా భీమన ఛందస్సను వాడుక కలదు. దీనికిఁ గారణము ముందు దెలియఁ దగును. ఈగ్రంథములోని పద్యములు కొన్ని సులక్షణసారము నందుఁ జేరియున్నవి, గాని, కవిజనాశ్రయ మింతవఱకు నెచ్చటను సమగ్రముగ ముద్రింపింపఁబడి యుండలేదు. ఆంధ్రచ్ఛందోలక్షణము సవిస్తరముగ నెఱుంగఁగోరువారల కప్పకవీయమునకు మించినగ్రంథము లేదని చెప్పవచ్చును, గాని, యది పెద్దది యగుటచేత ఛందోలక్షణము సంక్షేపముగ గ్రహింపవలయు ననువారికిఁ గవిజనాశ్రయ ముపయోగపడినట్లది యుపయోగపడదు. మఱియును, గవిజనాశ్రయ మాంధ్రచ్ఛందోగ్రంథములందెల్లఁ బ్రాచీనతమమయిన ట్లగపడుచున్నది, కావున, ఛందోలక్షణము కాలక్రమమున నెట్లు మాఱినదియుఁ దెలియఁగోరు విద్వాంసులకు మిక్కిలి యుపకరించును.

పాఠనిర్ణయము

ఈక్రింద వివరింపఁబడు పది వ్రాఁతపుస్తకముల శోధించి యీగ్రంథపాఠము నిర్ణయింపఁబడినది. అవి యేవియన—

క. "చిదంబరము పుస్తకము" అనుపేరుతో నున్నది. ఈప్రతి దోషాధికారాంతమును బూర్తిగ నున్నది. దానిపిదప ఛందోవిషయమైన సీసమాలిక గలదు. అది కవిజనాశ్రయములోఁ జేరినది కాదు. ప్రతి యంత ప్రాఁతదికాదు. అచ్చుటచ్చుటఁ దప్పులు కలవు. మొత్తముమీఁద మంచి ప్రతి. ఇది పరిషత్పుస్తక భాండాగారమం దున్నది.

చ. పరిషత్సంఖ్య 3. ఈ సంపుటములో మొదట నాంధ్ర కౌముదియు, బిదపఁ గవిజనాశ్రయమును గలవు. అంత మంచిప్రతి కాదు. అసంపూర్ణము. వేంకటేశయ్యగా రిచ్చినది.

ట. పరిషత్సంఖ్య 31. ఈ సంపుటములో లక్షణశిరోమణియును గవిజనాశ్రయమును గలవు. కవిజనాశ్రయము లయవిభాతిలక్షణమువఱకు నున్నది. అంత మంచిప్రతి కాదు.

త. పరిషత్సంఖ్య 34. ఈ సంపుటములో 1 కవిజనాశ్రయము, 2 ఆంధ్రభాషాభూషణము, 3 కవిజనాశ్రయము, 4 అంగజవిజయమును గలవు. అసంపూర్ణము.

ప. పరిషత్సంఖ్య 65. అక్కరలవఱకుమాత్ర మున్నది. మంచిప్రతి. పుదుకోట రత్నసామయ్య బి. ఏ. గా రిచ్చినది.

గ. పరిషత్సంఖ్య 164. ఈ సంపుటములో 1 ఆనందరంగరాట్ఛందము, 2 కవిజనాశ్రయము, 3 నానార్థనిఘంటువుఁ గలవు. కవిజనాశ్రయము మంగళమహాశ్రీవృత్తమువఱకు నున్నది.

జ. పరిషత్సంఖ్య 257. ఈ సంపుటములో నరసభూపాలీయము, కవిజనాశ్రయము నున్నవి. మిక్కిలి ప్రాఁతప్రతి. మత్తకోకిలవఱకు నున్నది. ఈగ్రంథము భీమకవి రచించినట్లున్న యవతారిక యీప్రతియందు మాత్రమే యున్నది. తొట్టియం బాలసుబ్రహ్మణ్యముగా రిచ్చినది.

డ. పరిషత్సంఖ్య 391. ఈపుస్తకములో 1 ఆంధ్రనామసంగ్రహము, 2 ఆంధ్రభాషాభూషణము, 3 కవిజనాశ్రయము, 4 అనంతునిఛందస్సు, 5 దేశితెనుఁగు మఱుఁగులు, 6 నానార్థనిఘంటువు, 7 రేఫఱకార నిర్ణయము, 8 కవిచింతామణి యను గ్రంథము లున్నవి. కవిజనాశ్రయ మసంపూర్తిగా నున్నది. వృత్తపాదములకుఁ బ్రస్తారక్రమము చూపఁబడినది.

ద. సి. పి. బ్రౌనుగారు వ్రాయించిన కాగితపుఁ బ్రతి. దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములో నున్నది. అసంపూర్ణము. ఈప్రతి బ్రౌనుగారి యొద్దనుండిన పండితులచే సంస్కరింపఁబడియున్నది.

బ. పరిషత్సంఖ్య 320. సమగ్రము పిళ్లపాళియం సుబ్రహ్మణ్యముగా రిచ్చినది.

ఈప్రతులలోఁ దొమ్మిది తాటియాకులమీఁద వ్రాయఁబడినవి. వీనిలో ననేకములు ద్రవిడదేశమున దొరకినవి. పరిషత్పుస్తకభాండాగారమునం దున్నవి. ద. యనునది కాగితపుఁ బుస్తకము. సి. పి. బ్రౌనుమహాశయుని యాజ్ఞానుసారముగాఁ బరిష్కరింపఁబడిన ట్లగపడుచున్నది. కాని, కొన్నిస్థలములయందుఁ బరిష్కర్తలు సంప్రదాయము తెలియక యొప్పులఁ దప్పులుగా దిద్దినారు. పైప్రతులలోఁ గొన్ని యసమగ్రములు. కొన్ని సమగ్రములు. వ్రాఁతతప్పు లన్నిటియందును గలవు. ఇది లేఖకప్రమాదజనితమా, లేక కవిప్రయుక్తమా యని నిర్ణయించుట కష్టమని తోఁచునట్టు లచ్చటచ్చట నున్నవి. కవ్యుద్దేశమునకు భంగము కలుగకుండ వ్రాఁతతప్పులనుమాత్రమె దిద్దవలయునను సంకల్పముతో నాబుద్ధికిఁ దోఁచినట్లు సవరణలు చేసినాఁడను. పాఠభేదము లున్నచో నాయా పుటలయం దడుగునఁ జూపినాఁడను. కొన్నిపద్యములు కొన్నిప్రతులయందు మాత్రమే యున్నయెడల నవి యేప్రతులం దున్నవో సూచించినాఁడ. అన్యగ్రంథములనుండి తెచ్చి యిందుఁ గలిపినపద్యములఁ బరిహరించినాఁడ. ప్రక్షిప్తము లని తోఁచినపద్యముల ననుబంధముగాఁ గూర్చినాఁడ. కన్నడఛందమునకును దెలుఁగుఛందమునకును గలసామ్యము లచ్చటచ్చటఁ గనఁబఱచినాఁడ. ఇవి జాత్యధికారమునం దధికముగా నున్నవి. వ్రాఁతపుస్తకములు శోధించు

టలో పోతుకుచ్చి వేంకటసుబ్రహ్మణ్యము ఎం. ఏ. గారును, ముద్రణకాలమందుఁ దప్పులు దిద్దుటలో మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారును సాహాయ్య మొనరించిరి, గాన, వారికి వందనము లర్పించుచున్నాఁడను.

గ్రంథకర్తృనిర్ణయము

ఈగ్రంథమునకుఁ గర్త యెవ్వఁడో, యిది యెప్పుడు పుట్టినదో నిర్ణయింపవలసి యున్నది. 'కవిజనాశ్రయుఁడు మల్లియరేచసుకవి' యీగ్రంథమును రచించినట్లు గ్రంథమునం గవిప్రతిజ్ఞలో నున్నది; కాని, "జ" యను ప్రతిలోఁ గల యవతారికలో రేచన రచియించినట్లుగ వేములవాడ భీమకవి యీగ్రంథమును రచించిన ట్లున్నది. ఈయవతారిక యొక్క ప్రతిలో మాత్ర ముండుటచేఁ బ్రక్షిప్తమని తోఁపవచ్చును, గాని, కవితావైఖరినిబట్టి చూడ నది ప్రక్షిప్తము కా దనియే నా నమ్మకము. దీని కనుగుణముగా లోకమం దెల్లెడల నీగ్రంథము వేములవాడ భీమకవికృత మనియే ప్రతీతి కలదు. అప్పకవ్యాది లాక్షణికుల మతముకూడ నిదియే. అనేకము లగువ్రాఁతపుస్తకముల యట్టలమీఁద "భీమనఛందస్సు" అని వ్రాయబడి యున్నది. "అనవద్యకావ్యలక్ష"ణేత్యాదిపద్యమునకుఁ బూర్వము "బ"ప్రతిలో నీక్రిందిపద్యములు రెండున్నవి.

1. పరగిన విమలయశోభా
సురనిరతుఁడు భీమనాగ్రసుతుఁ డఖిలకళా
పరిణతుఁ డయ్యేమ భూసుర
వరుఁడు ప్రసాదోదితధ్రువశ్రీయుతుఁ డై.

2. అసమానదానగవితన
యసమానోన్నతుఁడు యాచకాభరణుఁడు ప్రా
ణసమానమిత్రుఁ డీకృతి
కి సహాయుఁడుగా నుదాత్తకీర్తిప్రీతిన్.

ఈపద్యము లనన్వయముగా నుండుటచేత నందుఁ బేర్కొనఁబడిన భీమునకును గ్రంథమునకును గలసంబంధ మిట్టి దని నిర్ణయింప వలను గాక యున్నది.

కాకతీయ ప్రతాపరుద్రుని కాలమున వర్ధమానపురము నేలిన భీమరాజు తమ్ముఁ డైనగోకర్ణుఁ డీగ్రంథమును రచించి కల్యాణపురాధీశ్వరుఁ డైనజగదేకమల్లుని సేనాపతి యగు రేచభూపాలున కంకితము చేసె ననియు, వేములవాడ భీమకవి రచించినది నృసింహపురాణము, గాని, కవిజనాశ్రయముకా దనియు * "ఆంధ్రులచరిత్ర" మందు, చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసిరి; కాని, యావ్రాఁత కాధారము లేవియుఁ గనఁబఱిచి యుండలేదు. గ్రంథము రేచనకృత మని యొక్కటియు, భీమకవి కృత మని యొక్కటియు లోకమున రెండు ప్రతీతు లుండ నీరెంటికి భిన్నముగ మూఁడవత్రోవఁ ద్రొక్కిన వీరభద్రరావుగారందుకుఁ బ్రమాణ మేమియుఁ గనఁబఱుపకయుండుట వింతగా నున్నది. నిరాధార మగు నీసిద్ధాంతమును ఖండింపఁ బూనుట యనావశ్యకము గావున గ్రంథము భీమకవి కృతమే యను లోకప్రతీతి ననుసరింతము.

* మధ్యయుగము. పుట-164.

రేచనవిషయము

రేచన భీమన లెవ్వరో యేకాలమం దేదేశమం దుండిరో నిర్ణయింపవలసి యున్నది.

క. వేములవాడను వెలసిన
భీమేశ్వరకరుణ గల్గు భీమసుకవి నేఁ
గోమటి రేచనమీఁదను
నీమహిఁ గవులెన్న ఛంద మెలమి రచింతున్.

అను నవతారికాపద్యముం బట్టియు, దండకవృత్త లక్ష్యములోని "వణిగ్వంశచూడామణీ" యను సంబోధనముం బట్టియు రేచన వైశ్యుఁ డనియు, శ్రావకాభరణాంకుఁడును, వాదీంద్రచూడామణిశిష్యుఁడును, "జినమతహితుఁడు" (పుట 37, పద్యము 45) నని యుండుటచే జైనుఁ డనియుఁ దెలియుచున్నది. మఱియు నితఁడు ధనికుఁ డనియుఁ, గవుల కాశ్రయుఁ డనియుఁ గూడ నీగ్రంథమువలననే తెలియవచ్చుచున్నది. కాని యంతకంటె నధికముగా నతనింగూర్చి తెలిసికొనుట కాధారములు లభింపలేదు.

వేములవాడ భీమకవి జన్మభూమి నిర్ణయము

భీమకవి గోదావరీమండలమందు కాకినాడకు సమీపమం దున్న వేములవాడలో జన్మించె ననియు, వేములవాడ కామడదూరములో నున్న దాక్షారామగ్రామమున వెలసి యున్న భీమేశ్వరప్రసాదమున జన్మించుటచే భీమన యను నామ మతనికిఁ గలిగినఁ దనియు లోకములో నొక ప్రతీతి గలదు.

గురుజాడ శ్రీరామమూర్తిగారును, రావుబహదరు కందుకూరి వీరేశలింగము పంతులుగారును దాము రచియించిన కవిజీవితములలో నీప్రతీతినే యవిమర్శముగా గ్రహించినారు. దీనికి బలముగా

మ. ఘనుఁడ న్వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
దనుఁడ౯ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
మన నాపేరు వినంగఁ జెప్పితిఁ గళింగాధీశ కస్తూరికా
ఘనసారాదిసుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా.

అను చాటుపద్య ముదాహరింపఁబడినది. కాని, భీమకవి గోదావరీమండలములోనివాఁడు కాఁ డనియు, గోలకొండదేశములోని వేములవాడగ్రామమునకు సంబంధించినవాఁ డనియు నాయభిప్రాయము. ఈ వేములవాడ పూర్వము వెలిగందలజిల్లా యనియు నిప్పుడు కరీంనగరంజిల్లా యనియుఁ జేర్కొనిన మండలమం దున్నది. దీనికి లేములవాడ యనియు, లేమలవాడయనియు నామాంతరములు గలవు. ఆగ్రామ మందున్న కొన్ని శాసనములలో "లేమ్బలవాడ" యనుపేరు గనఁబడుచున్నది. "లేమ్బల" క్రమముగా లేమల, లేముల, వేముల యయి యుండవచ్చును. ఈ గ్రామమున కరకోసు దూరములో నామపల్లి యను నొక యూరు గలదు. నామపల్లియు వేములవాడయుఁ గలిసి పూర్వ మొక పెద్దపట్టణముగా నుండె ననియు, నచట రాజరా జను రాజు రాజ్యముచేసెననియు, నాకాలమునందు వేములవాడలో లేమలు (భోగస్త్రీలు) నివసించుటచే నాగ్రామమునకు లేమల

వాడయను పేరు గలిగిన దనియు వేములవాడ ప్రాంతమందుఁ బ్రబలమైన వాడుక గలదు. రాజరాజేశ్వరుఁ డను రా జీదేశము నేలినట్లు శాసనప్రమాణముకూడఁ గలదు. *

పూర్వోదాహృతావతారికాపద్యములో భీమన కిష్టదైవమైన భీమేశ్వరుఁడు 'వేములవాడను వెలసిన' ట్లున్నది, గాని, దాక్షారామములోని దేవుఁడని లేదు. వెలిగందలవేములవాడలో భీమేశ్వరుని యాలయ మొకటి గొప్పది యున్నది. భీమకవి యా యూరివాఁడే యైన ట్లాప్రాంతమందు దృఢమైన ప్రతీతి యున్నది. ఈ విషయముం గూర్చి యాగ్రామమందలి తగు మనుష్యులు కొందఱు—

"వేములవాడ భీమకవి యీగ్రామ నివాసి యని యీ గ్రామములో పరంపరా చెప్పుకొను వాడుక గలదు."

"భీమకవి యీగ్రామంలో జన్మించి ప్రబుద్ధుడై ప్రాగ్దేశమందు కళింగరాజు వుండే గ్రామమునకు పోయిసట్టు వినుకరి వున్నది."

"ఆ భీమకవి వైదీకుడే. పూర్వమందు మాకు వారికి సంబంధంబులు వుండెనని చెప్పంగ విని వున్నాము."

అని వ్రాసి, భీమకవి శాపముచే నన్నము సున్నము, పప్పులు కప్పలు నయ్యె నను కథ నుదాహరించి—

---

* సారంగధరచరిత్రములోని యితివృత్త మీనామపల్లియందే జరిగిన దని వేములవాడవాస్తవ్యుల నమ్మకము.

"యేయింటిలోపల ప్రయోజనం అనగా అన్నసంతర్పణ అయివుండెనో ఆయింటివారు నాటనుంచి అప్పాల (పప్పల) వారని పేరుగలవారై యున్నారు. అంతకుముందు వీరియింటిపేరు కొండపలక అని వుండెను. ఆవంశం పరంపరా యిదివరకు జరుగుతు వున్నది."

అని వ్రాసినారు. మఱియు, భీమన యిష్టదైవ మయిన భీమేశ్వరుని గూర్చి వారే యిట్లు చెప్పుచున్నారు.

"వేములవాడలో భీమాలయము మహాదండిది కలదు. రాజేశ్వరమహాత్మ్యములోపల యీ రాజేశ్వరుణ్నిన్ని భీమేశ్వరుడని చెప్పి వున్నది. ఆలయము మిక్కిలి విశాలమైనది. లింగము మిక్కిలి గొప్పది. ఇటువంటి దేవాలయ నిర్మాణము యెక్కడ లేదు. జైనవిగ్రహములు భీమేశ్వరాలయములో లేవు. అచ్చటి కోనేరును యేబది సంవత్సరముల కింద పూడ్చివేసినారు. ఆ కోనేరుయొక్క కణీలతెచ్చి రాజేశ్వరస్వామి సన్నిధియం దున్న సరోవరము తంతెలుగా నిర్మాణము చేసిరి. భీమకవివరప్రదాత యీభీమేశ్వరుడే" *

వీరు వ్రాసినదంతయు విశ్వాసపాత్ర మని చెప్పుట కవకాశము లేదు, గాని, భీమకవి యీప్రాంతమువాఁ డను ప్రతీతి యచట నిప్పటికి నున్న దనుట కిది ప్రబలప్రమాణము కాక

* భీమకవి వెలిగందల ప్రాంతమువాఁ డైనట్లుగ నచ్చటఁ బ్రమాణము లేమైన నున్న వేమో తెలిసికొని రావలయునని పరిషత్పక్షమున 1915 సం. జూలై నెలలో దూపాటి తిరుమల వేంకటరమణాచార్యులు గారిని బంపఁగా నాయన వేములవాడగ్రామనివాసులలోఁ గొందఱచే నొకపత్రము వ్రాయించి తెచ్చెను. ఆపత్రములోని భాగములే పై నుదాహరింపఁబడినవి.

పోదు. ఈప్రతీతిని దృఢపఱచుటకు వేఱొకసాధనము గూడఁ గలదు. రేచన జైనకోమటి గదా. పూర్వకాలమందు గోదావరీ మండలమునఁగూడ జైనమతము వ్యాపించి యుండె ననుటకు సందేహములేదు. కాని, భీమకవికాలమం దుండె నని చెప్పుట కాధారములు కనఁబడలేదు. వెలిగందల ప్రాంతదేశమం దిప్పటికిని జైనకోమ ట్లున్నట్లు కనుపట్టుచున్నది. ఈవిషయ మయి వేములవాడ గ్రామస్థులు:—

"యీగ్రామమందు వెన్కటికి జైనమతస్థులు చాలా వుండిరి. ఆజైనమతస్థాపనా అయిన దేవాలయములు వున్నవి. యెక్క డనగా మూడేపల్లిలో, విలాసవరంలో, కొత్తపల్లిలో, నగనూరిలో మొదలుగాగల గ్రామములలో వున్నవి. యీ గ్రామములు వేములవాడ సమీపగ్రామములు. ఆజైనమతస్థులైన కోమట్లు యిప్పటికి జగత్యాలలో, దోమకొండలో, బిక్కనూరిలో వున్నారు. ఆగ్రామములున్నూ వేములవాడ సమీపంగానే వున్నవి".

అని వ్రాయుచున్నారు.

భీమకవి వెలిగందలవేములవాడగ్రామనివాసి యని యీ ప్రాంతమందుఁ బ్రతీతి యుండుటంబట్టియు, గ్రంథావతారికలో భీమన తనయిష్టదైవము వేములవాడ భీమేశ్వరుఁడే యని చెప్పుటంబట్టియు, వెలిగందల వేములవాడలో భీమేశ్వరాలయ ముండుటవలనను, నాఁటికినేఁటికినిగూడ నాప్రాంతమందు జైను

లైన కోమట్లుండుటచేతను భీమకవి యాదేశమువాఁడే యని నిర్ణయించుట కాక్షేప ముండఁగూడ దని నాయభిప్రాయము.

> "ఘనుఁడ న్వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
> దనుఁడన్ ...."

అను చాటుపద్య మీసిద్ధాంతమును బాధించునట్లు స్థూలదృష్టికిఁ దోఁపవచ్చును; గాని, బాధింపదు. ఏల యన, వేములవాడక్షేత్రమాహాత్మ్యములో నాస్థలమునకు దక్షవాటి యను సంజ్ఞకూడఁ గలదు. దీనికిఁ బ్రమాణము.

శ్లో॥ ఏవం శ్రుత్వావచో దేవా వీరభద్రముఖేరితం,
ప్రణేముశ్చ శివౌ తత్ర పూజయామాసు రుత్తమా.
ఉపయాతౌ తతో భూయో మివపశ్శిఖరం శివౌ,
జనయామాసతు స్తత్ర శివలింగం సనాతనమ్.
దక్షవాట్యాం భీమలింగం యత్ర రాజేశ్వర శ్శివః,
అస్య లింగస్య మాహాత్మ్యం దృష్ట్వా సర్వే హావిర్ముఖాః.
పుపూజు స్సర్వకామైశ్చ వీరభద్రస్య సన్నిధౌ,
సదేవతాసై రపి పూజ్యమానం విలోక్య భీమేశ్వర మప్రమేయం,
అథోక్షజాద్యైరభినంద్య కామాన్ దదౌ మహాత్మా యివసద్గణేభ్యః.

ఇతి శ్రీభవిష్యోత్తరపురాణే రాజేశ్వరమాహాత్మ్యే శివస్వరూపదర్శనన్నామ చత్వారింశోధ్యాయః.

(అని యున్నది.)

ఈహేతువు లన్నిటింబట్టి భీమకవి వెలిగందలసీమవాఁడు, గాని, గోదావరీమండలమువాఁడు కాఁ డని యూహింపఁ దగి యున్నది.

భీమకవికాలనిర్ణయము

ఇఁక భీమకవికాలమును నిర్ణయింపవలయును. పూర్వోదాహృత మగు—

> మ. ఘనుఁడ న్వేములవాడవంశజుఁడ దాక్షారామభీమేశనం
> దనుఁడన్ దివ్యవిషామృతప్రకటనానాకావ్యధుర్యుండ భీ
> మన నాపేరు వినంగఁ జెప్పితిఁ గళింగాధీశ కస్తూరికా
> ఘనసారాదిసుగంధవస్తువులు వేగం దెచ్చి లాలింపురా.

అనుపద్యము మూఁడవపాదములోఁ గొంచెము పాఠభేదముఁ గల్పించి యదియే ముఖ్యాధారముగా భీమకవి నన్నయభట్టుకంటెఁ బూర్వుఁ డని గురుజాడ శ్రీరామమూర్తిగారును, ఈ పద్యమును మఱికొన్నిపద్యములను నాధారముచేసికొని భీమన పదునాల్గవశతాబ్దమువాఁ డని కందుకూరి వీరేశలింగముపంతులుగారును వ్రాసినారు. ఈరెండుమతములుగూడ నసమ్మతములే. శ్రీరామమూర్తిగారి పాఠముప్రకారము పైపద్యములో "భీమన నాపేరు వినంగఁ జెప్పితి వెలుంగాధీశ" యని యుండవలయును. "వెలుంగాధీశ" యనఁగా "విమలాధీశ" యని యర్థ మఁట! విమలాధీశుఁ డనఁగా రాజనరేంద్రునితండ్రి యఁట! ఈ హేతువుచే భీమన నన్నయభట్టుకంటెఁ బ్రాచీనుఁ డఁట! ఈవాదమం దెన్నిదోషము లున్నవో చూడుఁడు. రాజనరేంద్రునితండ్రి విమ

లాదిత్యుఁడు, గాని, విమలాధీశుఁడుగాఁడు. విమలాధీశుఁడన విమలాదిత్యుఁ డెట్లగునో తెలియకున్నది. విమలాధీశుఁ డన నర్థమేమి! ఇదియొకదోషము. విమలాధీశునకు వెలుంగాధీశుఁ డనుపే రెట్లు కలిగినదో తెలియదు. తెలుంగురాయఁ డనినట్లు వెలుంగురాయఁ డని కాని, వెలుంగురా జని కాని, రూఢనామ మున్నదా? లేదు. విమలశబ్దము విశేషణము. వెలుఁగుశబ్దము విశేష్యము. ఈరెంటికి నర్థములో భేదమున్నది. భీమనవంటిమహాకవి విమలాదిత్యునిసంబోధించు నవసరమున నతనిని సరియైన పేరుపెట్టియే పిలుచునుగాని యి ట్లవకతవకగా నేల మార్చును? ఇది రెండవ దోషము. వెలుంగాధీశ యనునప్పుడు సంధి యెట్లు కుదిరినది? వెలుంగు+అధీశ, యనికదా పదచ్ఛేదము. సంస్కృతసమాసముచేసినచో "వెలుంగ్వధీశ" యనికావలయును. తెలుఁగుసమాసముచేసినయెడల "వెలుంగధీశ" యగును, "వెలుంగ+అధీశ" యని రెండుపదములు సంబోధనాంతములే యన్నపక్షమున "వెలుంగయధీశ". యని యుండవలెను. "వెలుంగాయధీశ" యని యుండిన నుండవచ్చును. ఏవిధముగాఁ జూచినను "వెలుంగాధీశ" యని కానేరదు. ఇది మూఁడవదోషము. త్రిదోష సహితమయిన యీవాదము శ్రీరామమూర్తిగారిమనస్సున కెట్లునచ్చినదో తెలియకున్నది.

ఈపద్యములో "వెలుంగాధీశ" యనుటకు బదులుగాఁ "దెలుంగాధీశ" యనుపాఠమును జెప్పి, తెలుంగురాయఁడు 14వ శతాబ్దమువాఁడు గావున భీమనయు నాకాలమువాఁడే యని వీరేశలింగముగారు నిర్ణయించిరి. ఈపాఠమునకు శ్రీరామ

మూర్తిగారిపాఠమునకుఁ బట్టిన మొదటి రెండుదోషములును బట్టవు, గాని, మూఁడవదోషము తప్పక పట్టును. భీమకవి యిట్టి దుష్ప్రయోగము చేయఁడు. చేయునని యూహించుట యుసమంజసము.

ఈ హేతువులను బట్టి యీపాఠములు రెండును దప్పే యని నిశ్చయింపవలసి యున్నది. భీమకవి కళింగదేశపురాజు నాశ్రయించియుండెనని సర్వజనసమ్మతమైన ప్రతీతి గలదు. శ్రీరామమూర్తిగారు, వీరేశలింగముపంతులుగారును గూడ నీప్రతీతి సత్యమైన దని గ్రహించియున్నారు కళింగాధీశ యను పాఠమీ ప్రతీతి కనుగుణము. సర్వవిధముల నిర్దుష్టము. ఇదియే కవిప్రయుక్తమైన పాఠమై యుండవలయును.

ఈనిర్ణయమువలన భీమకవి నన్నయభట్టునకుఁ బూర్వుఁ డను శ్రీరామమూర్తిగారి సిద్ధాంతము పూర్వపక్షమైనది. వీరేశలింగముపంతులుగారి వాదమునకుఁ గల యితరప్రమాణముల విమర్శింతము. అవి రెండు. ఏవియన:—

(1) ఉ. చక్కఁదనంబుదీవి యగుసాహిణిమారుఁడు మారుకైవడిం
బొక్కిపడంగలండు చలముం బలముం గల యాచళుక్యపుం
జొక్కనృపాలుఁ డుగ్రుఁడయి చూడ్కులమంటలు రాలఁ జూచినన్
మిక్కిలి రాజశేఖరునిమీఁదికి వచ్చిన రిత్తవోవు నే.

అనుచాటువు భీమకవి చెప్పిన ట్లూహించి సాహిణిమారుఁడు ప్రతాపరుద్రునికాలములో నుండినట్లు సోమదేవరాజీయమునఁ జెప్పఁబడియున్నదనియు, నందువలన నాతఁడును భీమ

కవియుఁ గూడఁ బదునాల్గవశతాబ్దాదియం దుండినవా రని నిశ్చయింపవలసి యున్న దనియు వ్రాసినారు. ఈపద్యము భీమకవి చెప్పిన దనుట కప్పకవి సాక్ష్యముతప్ప వేఱొకసాక్ష్యము లేదు. అప్పకవి భీమనకాలమువాఁడు గాఁడు. సాహిణిమారుని కాలమువాఁడును గాఁడు. వారిరువురకు నెంతో తరువాతివాఁడు. నన్నయభట్టాంధ్రశబ్దచింతామణి కలియుగమునకాదిని రచియించెనని వ్రాసినయాతఁ డితఁడే. ఈతఁ డన్నమాత్రాన నాపద్యము భీమన రచియించినదే యని యెట్లు విశ్వసింపవలెనో తెలియదు. ఈయప్పకవియేకదా భీమకవియు నన్నయభట్టును సమకాలికులని వ్రాసెను. దానికిని దీనికిని నెట్లు సమన్వయముచేయవచ్చును! ఇట్టిసాక్ష్యమునుబట్టి తీర్మానములుచేసినయెడల సత్యము తేలదు.

కవిజనాశ్రయములోని యతిచ్ఛందోధికారమునందు—

(2) క. ద్వీపమునకు నాకమునకు, నాపై శాస్త్రోక్తి నచ్చు లాదేశసమా
నాపత్తి గలుగుటయు వళు, లాపాదింపుదురు కొంద ఱచ్చును హల్లున్.

అను లక్షణమును జెప్పి, లక్ష్యములుగాఁ గావ్యాలంకారచూడామణి నుండి—

ఉ. ద్వీపులఁ ద్రుంచి విశ్వజగతీపతి యుత్తమశక్తిజాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్మగఁ జేయుటయుం బ్రసన్నయై
గోపతిధేను వవ్విభునకుం దనవైభవ మిచ్చెఁ గాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధి వహించి రుర్వరన్.

క. నీకరవాలముపాలై, నాకంబున కరిగి రాజనారాయణ యా
భూకాంతులెట్టిచనవో, నాకవిటోత్తములఁ దూలనడుతురు లీలన్.

అను పద్యములను గవి యుదాహరించియున్నాఁడు. దీనిని బట్టి వేములవాడ భీమకవి కావ్యాలంకారచూడామణిని గృతి నందిన విశ్వేశ్వరరాజు కాలములోనో తరువాతనో యుండి యుండవలె" నని వీరేశలింగముపంతులుగారు వేఱొక హేతువు చెప్పినారు.

ఈలక్షణము లక్ష్యముంగూడఁ గావ్యాలంకార చూడామణిలోనివి గాని కవిజనాశ్రయములోనివి కావు. కావ్యాలంకారచూడామణి యచ్చుప్రతిలో నీపద్యము లాదేశవళికి లక్షణలక్ష్యములుగా నున్నవి. కవిజనాశ్రయమునం దాదేశవళి చెప్పఁబడలేదు. కవిజనాశ్రయము లిఖితప్రతులు కొన్నింటిలో నీపద్యములు దూర్పఁబడి యుండవచ్చును. అట్లయినచో నవి ప్రక్షిప్తములు. కవి లక్ష్యలక్షణములు రెంటిని దానే చెప్పెను గాని యితరులు రచించిన పద్యముల లక్ష్యములుగాఁ దెచ్చికొని యుండలేదు. "వికటకవులు కొన్నివింతలు గల్పించి, కవిజనాశ్రయమునఁ గలపినా"రని యప్పకవి వ్రాసినది యథార్థము. ఈయనర్థము ప్రాచీనగ్రంథముల కన్నిటికిం బట్టినదియే. చక్కఁగా శోధించి ప్రక్షిప్తముల నిరాకరించు భారము విమర్శకులయం దున్నది. ఈహేతువులం బట్టి వీరేశలింగముపంతులుగారు చేసిన కాలనిర్ణయము కూడఁ ద్యాజ్యమే.

భీమనకాలమును నిర్ణయించుట కాతఁడు కళింగగంగురాజునాస్థానమునం దుండె నని తెలుపు రెండుచాటుపద్యములు ముఖ్యాధారములుగ నున్నవి. ఆపద్యము లెవ్వియన:—

(1) * వేములవాడభీమకవి వేగమె చూచి కళింగగంగు తా
సామము మాని కోపమున సందడిదీరిన రమ్ము పొమ్మనెన్
మోమును జూడ దోష మిఁక ముప్పదిరెండుదినంబు లావలన్
జామున కర్ధమం దతనిసంపద శత్రులఁ జేరుఁగావుతన్.

(2) వేయిగజంబు లుండఁ బదివేలతురంగము లుండ నాజిలో
రాయల గెల్చి సజ్జనగరంబునఁ బట్టము కట్టుకో వడిన్
రాయకళింగగంగ కవిరాజు భయంకరమూర్తి చూడఁ దాఁ
బోయిన మీనమాసమునఁ బున్నమపోయిన షష్ఠినాఁటికిన్.

వీనిలో మొదటిపద్యముచే భీమన రాజును దిట్టి పదభ్రష్టుని జేసె ననియుఁ బిదపఁ గొంతకాలమునకు రెండవపద్యముచే దీవించి పదస్థుని గావించె ననియు గాథ కలదు. అది కవిజీవితములలోఁ జూడనగు.

ఈపద్యములును జాటువులే కాఁబట్టి ప్రబలప్రమాణములు కావని తోఁపవచ్చును. చాటువులేయైనను భీమనకృతములని యన్నిమతములవారు నేకగ్రీవముగ నంగీకరించి యుండుటచేతను, మొదటి పద్యములో భీమనపే రుండుటవలనను, నీపద్యముల ప్రామాణ్యమును బాధించు హేతువులు లేకుండుటనుబట్టియు వాని నాధారముగా గ్రహించుట కాక్షేపముండఁగూడ దని నాయభిప్రాయము. ఈపద్యములలోఁ గళింగగంగు, రాయకళింగగంగు నని పేర్కొనఁబడిన రా జెవ్వఁడో నిర్ణయింపవలయును.

* వేములవాడ భీము నవలీలనుజూచి- యను పాఠాంతరము గలదు.

999 వ శకాబ్దము మొదలు రమారమి యఱువదిసంవత్సరములు కళింగదేశము ననంతవర్మ యనునామాంతరముగల చోడకళింగగంగదేవుఁడు పాలించినట్లు శాసనములవలనఁ దెలియుచున్నది. ఈరాజుకాలమునఁ బుట్టిన మూఁడు తామ్రశాసనములు ఇండియన్ అంటిక్వేరీ (Indian Antiquary) అనుపత్రిక 18 వ సంపుటములోఁ బ్రకటింపఁబడియున్నవి. వానిలో నీతని పట్టాభిషేక కాల మిట్లు వివరింపఁబడినది.

శకాబ్దే నందరంధ్రగ్రహగణగణితే (999) కుంభసంస్థే దినేశే
శుచే పక్షే తృతీయాయుజి రవిజదినే రేవతీభే నృయుగ్మే
లగ్నే గంగాన్వవాయాంబుజవనదినకృద్విశ్వవిశ్వంభరాయా
శ్చక్రం సంరక్షితుం సద్గుణనిధి రధిప శ్చోడగంగోభిషిక్తః.

ఈకాలమునందే రాజరాజచోడగంగనురాజు వేంగిదేశమును బాలించుచుండెను. ఈతఁడు రాజనరేంద్రుని పౌత్రుఁడు. కాంచీపురము రాజధానిగా వేంగిచోళదేశముల నేకచ్ఛత్రముగా నేలిన కుళోత్తుంగచోళుని యగ్రపుత్రుఁడు. తండ్రి యాజ్ఞానుసారముగ వేంగిదేశమును బాలించెను. అతఁడు 1006 వ శకాబ్దమునం దభిషిక్తుఁడైనట్లు ఎపిగ్రాఫియా ఇండికా (Epigraphia Indica) యనుపత్రిక 6వ సంపుటమునఁ బ్రకటింపఁబడిన టేకిశాసనమునం దిట్లు చెప్పఁబడియున్నది.

"శాకాబ్దే రసఖాంబరేందుగణితే (1006) జ్యేష్ఠేథమాసే సితే
పక్షే పూర్ణతిథౌ దినే సురగురో ర్జ్యేష్ఠాం శశాంకే గతే

సింహే లగ్నవరే సమస్తజగతీరాజ్యాభిషిక్తో ముదే
లోక స్యోద్వహతిస్మ పట్ట మనఘః శ్రీరాజరాజో విభుః.

ప్రస్తుతవిచారమునకు భీమనకాశ్రయుఁడైన రాజు వీరిరువురిలో నెవ్వఁడైన నొక్కటియె. కాని, కళింగగంగనుసంజ్ఞ యనంతవర్మచోడగంగదేవునకే యన్వర్థ మగును. అతఁడు 999 శక సంవత్సరమాదిగా నించుమించు 60 సంవత్సరములు రాజ్యముచేసెను. భీమకవి యీతనిరాజ్యకాలము పూర్వభాగములో నుండె ననిన 924 వ శకాబ్దమునఁ బట్టాభిషిక్తుఁడైన రాజరాజు నాస్థానకవి యగు నన్నయభట్టునకు రమారమి 100 సంవత్సరముల తరువాతివాఁడగును. భీమకవి యనంతవర్మరాజ్యావసానదశయం దుండె ననుకొన్నచో మఱి ముప్పది నలువది సంవత్సరముల తరువాతివాఁడగును. కాని, శ్రీరామమూర్తిగారనుకొన్నట్లు నన్నయభట్టుకంటెఁ బ్రాచీనుఁడు కాఁడు. వీరేశలింగముపంతులుగా రెంచినట్లు 14 వ శతాబ్దమువాఁడును గాఁడు. 12 వ శతాబ్దారంభమువాఁడగును.

గ్రంథనిర్మాణకాలమును నిర్ణయించుటకుఁ గొంతవఱ కనుకూలపడు నంశములు రెండు కవిజనాశ్రయమునందే కలవు. ఈ గ్రంథమునందుఁ బదివిధములగు యతులు చెప్పఁబడినవి. కావ్యాలంకారచూడామణియందుఁ బదిరెండువళ్లు చెప్పఁబడినవి. "అనంతుఁ డిరువదినాల్గు విశ్రమములు నామీఁదఁ గొందఱు కవిగ్రామణు లిరువదియు నేడును" విశ్రమములఁ జెప్పిన ట్లప్పకవి చెప్పియున్నాఁడు. అప్పకవి నలువదియొక్క యతుల వర్ణించియు

న్నాఁడు. యతులసంఖ్య కాలక్రమమున వృద్ధియైనట్లు దీనివలనఁ దేలుచున్నది. కవిజనాశ్రయములోఁ జెప్పఁబడిన యతుల సంఖ్య యన్నింటికంటెఁ దక్కువది, కావున, నాగ్రంథమె యన్నింటిలోఁ బ్రాచీన మైన దని యూహింపవచ్చును.

మఱియు నీగ్రంథమున మధ్యాక్కరకు బ్రతిపాదమునందు నాల్గవగణము మొదట యతి విధింపఁబడినది.* ఇది యాధునికమతము. నన్నయభట్టుకాలమున యతి యయిదవగణము మొదట నుండినట్లు భారతమువలన విశద మగును. తిక్కనసోమయాజి కవిత్వములో మధ్యాక్కరలు నాకుఁ గనఁబడలేదు. కాని, యెఱ్ఱాప్రెగడకృతమగు నారణ్యపర్వశేషమందు యతి చతుర్థగణాదియందె యున్నది. ఈమార్పు నన్నయభట్టునకు నెఱ్ఱాప్రెగ్గడకును మధ్యకాలములోఁ గలిగియుండవలయును. ఈరెండుహేతువులంబట్టి భీమన నన్నయభట్టు తరువాతి వాఁడును విన్నకోట పెద్దనకుఁ బూర్వుఁడును నైనట్లు తేలుచున్నది. కళింగగంగు కాలనిర్ణయముగూడ దీనికి సరిపోవుచున్నది.

భీమకవిఖ్యాతి

భీమకవి రాఘవపాండవీయాది గ్రంథములు మఱికొన్ని రచియించినట్లు వాడుకయే గాని యాగ్రంథము లింతవఱకు లభింపలేదు. సరివారలలో నిరంకుశముగాఁ బ్రవర్తించుటయం దాంగ్లేయకవులలో జాన్సన్ (Dr. Samuel Johnson) కవి కెట్టిఖ్యాతి కలదో యాంధ్రకవులలో భీమకవి కట్టి ఖ్యాతిగలదు.

* ఇది లక్ష్యమును బట్టి గ్రహింపఁదగు

కవిజనాశ్రయమునకు జైనమతమునకును సంబంధము.

జైనసంబంధము గల యాంధ్రగ్రంథ మీకవిజనాశ్రయ మొక్కటియె కనఁబడుచున్నది. కన్నడభాషలోని ప్రాచీనగ్రంథము లించుమించుగా నన్నియు జైనులు రచించినవియే. అఱవభాషయందుఁ గూడ జైనకృతగ్రంథము లున్నట్లు తెలియుచున్నది. పూర్వకాలమందుఁ దెలుఁగుదేశమందును జైనమతము వ్యాపించి యున్నట్లు నిదర్శనములు గలవు. నాగవర్మ మొదలగు కొందఱు జైనకర్ణాటకకవులు తాము వేంగీదేశములోనుండి కన్నడదేశమునకు వెళ్లినట్లు చెప్పికొని యున్నారు. ఆకాలమందు జైనకృతాంధ్రగ్రంథములుకూడఁ గొన్ని పుట్టియుండవచ్చును. అవి యేకారణమువలననో యింతవఱకుఁ బైటికి వచ్చియుండలేదు.

కవిజనాశ్రయములోని కర్ణాటభాషాసంప్రదాయము

కృత్యాదిని సరస్వతీప్రశంస చేయుటయందును మఱికొన్ని విషయములందును నీగ్రంథము ప్రాచీనకర్ణాటగ్రంథములమర్యాద ననుకరించి యున్నది. ఈసామ్యముల నందందు గ్రంథమునం జూడనగు.

ఛందోవిషయము

గురులఘునిర్ణయము

గురులఘుసంయోగముచే గణములు పుట్టును. గణముల కూడికచేఁ బద్యము లగును. కావున గురులఘు నిర్ణయము

ఛందశ్శాస్త్రమున కెల్ల మూలము. దీర్ఘాక్షరములును, "జడ్డక్కరముల బొట్టులపిఱుందకడనూఁదినయక్కరములు"ను గురువులు. శేషించినవి లఘువులు. "ఊఁదిన" యను విశేషణసామర్థ్యమునఁ బదాదియందు సంయుక్తాక్షరముండి దానివెనుకనున్న భిన్నపదము చివర హ్రస్వాక్షర ముండినచో నాహ్రస్వాక్షరము లఘువే యని గ్రహింపవలయును. పూర్ణబిందువునకుఁ బూర్వమున్న యక్షరము లన్నియు నూఁది పలుకఁబడున ట్లూహించునది. "వారల్", "చెలఁగుక్" ఇత్యాదిస్థలములయందుఁ బొల్లులతోఁ గూడినహ్రస్వాక్షరములు కూడ సంయుక్తాక్షరపూర్వవర్ణతుల్యములె యని గ్రహింపవలయును. సంస్కృతములోఁ బాదాంతమందలి లఘువుకూడ వికల్పముగా (అనఁగా వలసినప్పుడు) గురువగును. ఈశాస్త్రము కన్నడమందును గలదు; గాని, తెలుఁగులో నిరాకరింపఁబడినది. "ఒక్కమాత్ర లఘువై ద్విమాత్రకము గురు వయ్యె" నని సామాన్యముగాఁ జెప్పినాఁడు; గాని, యీలక్షణము సర్వత్ర వర్తింపదు. లఘు వెప్పుడు నొక్కమాత్రయే యగును; గాని, గురువు రెండుమాత్రలకంటె నెక్కువగాఁ గాని తక్కువగాఁ గాని యుండవచ్చును. వ్యంజన మర్ధమాత్ర యను న్యాయముచే "వనితక్" అనునప్పుడు "తక్" అను గురువు సార్ధమాత్రక మగును. "అనఁగాక్" అనుచో "గాక్" అను గురువు సార్ధద్విమాత్రక మగును. ప్లుతస్వరములో మూఁడుమాత్ర లున్నవి. కావున నొక్కమాత్ర గలయక్షరము లఘు వనియు నంతకంటె నధికము గల యక్షరములు గురువు లనియుఁ జెప్పవొప్పును.

గణనిర్ణయము

గురులఘువులు మూఁడేసి కూడిన నొక్కగణ మగును. మూఁడుగురువులైన మగణ మగును. అన్నియు లఘువులైన నగణము. ప్రథమద్వితీయతృతీయాక్షరములు మాత్రమే గురువులైనచో నాగణములకు భ, జ, స, లనియు, నాయక్షరములు మాత్రమే లఘువులైనచో వానికి య, ర, త, లనియుఁ బేళ్లు. ఇవి యన్నియుఁ జేరి యెనిమిదిగణము లైనవి. వీని కక్షరగణము లనిపేరు. వీనిలో సమానమాత్రకము లగుగణములు సయిత మొకదానికి వే ఱొకటి ప్రయోగింపరాదు.

అక్షరగణములకంటె భిన్నములైనవి మాత్రాగణములు. ఈగణములలో మాత్రాసంఖ్యయే ప్రధానముగాని, గురులఘువర్ణక్రమము ముఖ్యము గాదు. ఎట్లన:— సీసపద్యమం దింద్రగణములు సూర్యగణములు వచ్చును. ఇంద్రగణము లాఱును సూర్యగణములు రెండును గలవు. వీనిలో నేదియైనను బ్రయోగింపవచ్చును. ఆప్రకారమే చంద్రగణములును.

ఈమాత్రాగణములకు జాతులలో వినియోగము:— దేశ్యజాతులలో వచ్చుగణములు సూర్యగణము లనియు, నింద్రగణములనియుఁ జంద్రగణము లనియు మూఁడు విధములు. ఇవి వరుసగా రెండు, మూఁడు, నాలుగు గురువులఁ బెట్టి ప్రస్తరింపఁగాఁ బుట్టును. ఎట్లనిన:—

(1) రెండుగురువులు పెట్టి ప్రస్తరించినచో:—

U U
I I U
U I
I I I ఇట్లు నాలుగుగణములు పుట్టును.

(2) మూఁడుగురువులచేఁ బ్రస్తరించిన యెడల:—

U U U
I I U U
U I U
I I I U
U U I
I I U I
U I I
I I I I ఇట్లె నిమిదిగణములు పుట్టును.

(3) నాలుగు గురువులతోఁ బ్రస్తరించిన:—

U U U U	U U U I
I I U U U	I I U U I
U I U U	U I U I
I I I U U	I I I U I
U U I U	U U I I
I I U I U	I I U I I
U I I U	U I I I
I I I I U	I I I I I

ఇట్లు పదునాఱుగణములు పుట్టును.

ఆంధ్రకవు లీమూఁడువరుసల గణములలోను మొదటివి రెండేసి గణములు వదలి తక్కినవి గ్రహించి మొదటివరుసలో మిగిలిన రెండుగణములకు సూర్యగణము లనియు, రెండవవరుసలో మిగిలినయాఱుగణములకు నింద్రగణములనియు, మూఁడవ వరుసలో మిగిలిన పదునాలుగుగణములకుఁ జంద్రగణము లనియు సంజ్ఞలుపెట్టిరి. కన్నడకవులు ప్రస్తరింపఁగా వచ్చిన గణములన్నియు గ్రహించి మొదటివరుసలోని నాలుగుగణములకు బ్రహ్మగణము లనియు, రెండవవరుసలోని యెనిమిదిగణములకు విష్ణుగణము లనియు, మూఁడవవరుసలోని పదునాఱుగణములకు రుద్రగణము లనియు సంజ్ఞలు చేసిరి. సూర్యేంద్రగణములు దేశ్యజాతు లన్నిటియందును వచ్చును. చంద్రగణము లక్కరలు, షట్పదములు వీని యందుమాత్రము వచ్చును.

వృత్తములు

పద్యములు, వృత్తము లనియు జాతు లనియు రెండు విధములు. అక్షరగణనిబద్ధములు వృత్తములు. మాత్రాగణ నిబద్ధములు జాతులు. సామాన్యవృత్తము లనియు నుద్ధరమాలావృత్తము లనియు వృత్తములు రెండువిధములు. ఉక్తాచ్ఛందముమొదలుకొని యుత్కృతిచ్ఛందమువఱకును గల యిరువదియాఱుఛందములలోఁ బుట్టినవి సామాన్యవృత్తములు. ఈ వృత్తములలోఁ బాదమున కొకయక్షరము మొదలు ఛందఃక్రమమున నిరువదాఱక్షరములవఱకు నుండును. 'పాదమున కిరువదియాఱక్షరములకంటె నధికముగా నుండునవి యుద్ధరమాలావృత్తములు. మఱియు సమవృత్తము లనియు, నర్ధసమ

వృత్తము లనియు, విషమవృత్తములనియు వృత్తములు మూఁడు విధములు. గణసంఖ్యయందును, గణక్రమమునందును నన్నిపాదములు సమానముగా నున్నవృత్తములు సమవృత్తములు. రెండు పాదము లొకవృత్తమునకును మఱిరెండుపాదములు వేఱొక వృత్తమునకును సంబంధించినచో నావృత్త మర్ధసమవృత్తము. అట్టివృత్తములు రెండు నేకచ్ఛందములోఁ జేరినయెడల స్వస్థానార్ధసమవృత్త మగును. ఒకవృత్త మొకఛందములోనిదియు నింకొకటి యింకొకఛందములోనిదియు నయినపక్షమున నది పరస్థానార్ధసమవృత్తము. నాలుగుపాదములును బరస్పరభిన్నములుగా నున్నవృత్తము విషమవృత్తము. విషమవృత్తములకుఁ గూడ స్వస్థానపరస్థానభేదము కల్పింపవచ్చునని తోఁచెడును. సమవృత్తముల సంఖ్యయే ప్రస్తారక్రమమున 134217726 అగును. అర్ధసమవిషమవృత్తములం జేర్చిన మొత్త మెంతయగునో గణితజ్ఞులు గణింతురుగాక! వృత్తము లన్నియు సంస్కృతచ్ఛందము నుండి గ్రహింపఁబడినవియే.

జాతులు

మాత్రాగణములవలనఁ బుట్టినవి జాతులు. ఇందుఁ గందాదులు కొన్ని సాంస్కృతికములు. సీసాదులు దేశ్యములు. గీతాదుల కుపజాతు లనుసంజ్ఞ కూడఁ గలదు. దేశ్యజాతులలో సూర్యేంద్రచంద్రగణములు మాత్రమే వచ్చును. అక్కరలు మొదలగు కొన్ని దేశ్యజాతులు కన్నడమునందును గలవు.

అల్పాక్కర, అంతరాక్కర, మధురాక్కర, మధ్యాక్కర, మహాక్కర యని యక్కర లైదు తెఱఁగులు. అల్పా

క్కరకుఁ బాదమునకు మూఁడుగణములు. తరువాతివానికి గ్రమముగా నొక్కొక్కగణ మధికము. ఈయక్కరలకుఁ గన్నడములో, కిఱియక్కర, ఎడెయక్కర, నడువణక్కర, దొరెయక్కర, పిరియక్కర యనిపేళ్లు. తెలుఁగులో మధ్యాక్కర యనునది కన్నడములో దొరెయక్కర మైనది. దొరె యన సమానమని యర్థము. ఈయక్కరలో భాగమునకు రెండేసి యింద్రగణములు నొక సూర్యగణముచొప్పునఁ బ్రతిపాదమును రెండు సమానభాగములుగ విభజింపవచ్చును, గాన దీనికి సమానాక్కర యను పేరును, పాదమున కైదేసి గణములుగల యక్కర గణసంఖ్యచే నైదక్కరలకు మధ్యస్థానమున నుండుటచే మధ్యాక్కర మను పేరును నన్వర్థములుగా నున్నవి.

యతి

యతిపర్యాయపదములలో వడి యనునది తెలుఁగు. దానివ్యుత్పత్తి యూహ్యము. తక్కినపదములు సంస్కృతచ్ఛందశ్శాస్త్రమునుండి గ్రహింపఁబడినవి. యతిస్వరూపవిషయములో సంస్కృతమునకును దెలుఁగునకును జాల భేద మున్నది. సంస్కృతమున యతియనఁగా విశ్రమించుస్థానము. అనఁగాఁ బద్యము చదువునపుడు గ్రుక్కవిడుచుతా వని యర్థము. పదమధ్యమున గ్రుక్కవిడుచుట కనుకూలింపదు, గావున యతిస్థానమందుఁ బదము తెగిపోవలయును. కనుక యతియనఁ బదవిచ్ఛేద మని భావము. "యతి ర్విచ్ఛేదసంజ్ఞకః" యని వృత్తరత్నాకరము. ఈవిషయము పింగళసూత్రములలో నిట్లు చెప్పఁబడినది.

"అథాతు నామభేదేన విరమో విరతి ర్యతిః
స్వరసంధ్యాప్తసౌందర్యా త్తద్భేదేపీష్యతే క్వచిత్."

అనఁగా సాధారణముగా ధాతుమధ్యమందును బ్రాతిపదికమునందును విరతి యుండదు. స్వరసంధివలనఁ జెవికింపుగలుగ నప్పు డొకానొకచోట నీవిధికి భిన్నముగా యతి యుండిన నుండవచ్చు నని తాత్పర్యము. మహాకవుల కావ్యములలోఁ గూడ నచ్చటచ్చట యతిభంగము కన్పట్టుచున్నది. ఉదాహరణము.

"యాచ్ఞాదైన్యపరాంచి యస్య కలహాయంతే మిథస్త్వంవృణు
త్వం వృణ్విత్యభితోముఖాని స దశగ్రీవః కథం కథ్యతామ్."

అనర్ఘరాఘవనాటకము.

తెలుఁగులో వళియనఁగాఁ బాదాద్యక్షరమునకు సవర్ణమైన యక్షరము వచ్చుటయే. తుల్యాస్యప్రయత్నము లగు వర్ణములు సవర్ణములు. సవర్ణము పదాదియందైనను రావచ్చును. పదమధ్యమందైనను రావచ్చును. పదాదియం దున్నప్పుడు పద్య మధికశ్రావ్యముగా నుండుననుటకు సందేహములేదు. నన్నయభట్టు, బమ్మెర పోతరాజు మొదలగు కొందఱు మహాకవుల గ్రంథములలో నిట్టియతు లధికముగా నున్నవి. తిక్కనసోమయాజి కవిత్వములోఁ దఱచుగా యతి పదమధ్యమందే యుండును. మహాకవు లెందునకును సమర్థులే, కాని, సామాన్యకవులు యతిస్థానమందుఁ బదచ్ఛేదము చేయవలయునన్న ననావశ్యకశబ్దము లనేకములు ప్రయోగింపవలసివచ్చును. కవిత్వ మిమిడికగానుండదు.

"యతి కృతి కధికశ్రావ్యంబై పెడంగుగా నిడవలయుఁ" అని భీమన చెప్పినాఁడు. తొలుత వళియుఁ బ్రాసముఁగూడ శబ్దాలంకారములుగానే ప్రయోగింపఁబడి క్రమముగాఁ బద్యలక్షణములుగా మాఱినట్లు తోఁచుచున్నది. కన్నడమందు యతి లేదు. గాని ప్రాస మున్నది. ప్రాసమువలనఁ బద్యమునకు శోభవచ్చునని నాగవర్మ యిట్లు చెప్పెను.

క. నుతశబ్దాలంకారదొ
ళతిశయమదుకన్నడక్కె సతతంప్రాసం
కృతకృత్య మప్పుదెల్లర
మతదిందదుతప్పెకావ్యమేంశోభిపుదో ? (ఛందోంబుధి)

తెనుఁగులోని యతివంటియతి యఱవములో నున్నదఁట. ఆభాషలో దానికి "మోనై" యనిపేరు. కన్నడములో నేవిధమైన యతియు లేదు. కర్ణాటాంధ్రభాషల కనేకవిషయములలో నత్యంతసంబంధము కలదు. వీనికి యతి విషయములో నింతభేదమేల కలిగెనో యుభయభాషావేదులు నిర్ణయుంతురుగాక.

సంస్కృతములోఁ బదియవదియగు పంక్తిచ్ఛందము మొదలుకొనియే విశ్రమము విధింపఁబడినది. మొదటి తొమ్మిది ఛందస్సులలోఁ బుట్టినవృత్తములు చిన్నవిగావునఁ బాదమధ్యమందు విశ్రమస్థాన మనావశ్యకమని గ్రహించునది. ఈమర్యాదనే యాంధ్రకవులు నవలంబించిరి. వృత్తములకు సంస్కృతములో నెచ్చట నెచ్చట విశ్రమమో తెలుఁగునఁగూడ నచ్చటనే విధిం

పఁబడినది, గాని, కొన్నితావుల నించుకభేద మున్నది. నంస్కృతములో శిఖరిణీవృత్తమున కాఱక్షరముమీఁదను, బృథ్వీవృత్తమున కెనిమిదియక్షరములమీఁదను యతి. తెలుఁగులో వీనికిఁ బండ్రెండు, పదునొకండునక్షరముమీఁద యతి విధింపఁబడినది. ఇట్లే మఱికొన్నిస్థలములందును భేదమున్నది.

ప్రాసము

యతివలెనే ప్రాసమును మొదటఁ బద్యాలంకారముగాఁ బ్రయోగింపఁబడిన ట్లగపడుచున్నది. కాని, యది యిప్పు డఱవమందును, గన్నడమందును, దెలుఁగునందును గూడఁ బద్యలక్షణములలోఁ జేరియున్నది. అఱవములో దీనికి "యదుఘై" యని పేరఁట. ప్రాసమునకు వ్యంజనము ప్రధానము గాని స్వరము కాదు. యతికివలె సవర్ణాక్షరము ప్రయోగింపరాదు. కావున యతికంటెఁ బ్రాసము కవులకుఁ గష్టతరము. మొత్తముమీఁద యతిప్రాసనియమాధిక్యముచేత నితరభాషలయందుకంటెఁ దెలుఁగునఁ బద్యములు చెప్పుట కష్టతర మనుటకు సందేహము లేదు. ఈకారణముచే నీనియముల రెంటినిగూఁడ ద్యజింపవలయు నని కొందఱ కభిలాషము కలదు. యతిప్రాసలు పద్యాలంకారము లగుటయేకాక శబ్దస్వరూపము నిర్ణయించుట కత్యంతోపయోగకరములుగా నుండుటం బట్టియు, నేటిదనుక నాంధ్రవాఙ్మయాభివృద్ధి కీనియమములు బాధకములుగా నుండియుండక పోవుటం బట్టియు, నిప్పుడుగూడ నితరభాషలయందుకంటె నాంధ్రమందే కవితాప్రచార మధికముగా నుండుటం

బట్టియు, వృత్తనియమములఁ బాటింప శక్తిలేనివారు సీసాది జాతులలోనే పద్యము లల్లవచ్చును గనుకను, నందులకును జాలనివారు గద్యకావ్యములు రచించుట కాక్షేపములేదు గావు నను యతిప్రాసనియమము త్యజించుట కాంధ్రలోక మంగీకరించు నని తోఁపదు-

జయంతి రామయ్య

ద్వితీయ ముద్రణ పీఠిక

ఈగ్రంథము తొలుత 1917 వ సంవత్సరములోఁ బ్రకటింపఁబడినది. అప్పు డచ్చుపడిన ప్రతు లన్నియు వ్యయపడుటచే నిప్పుడు తిరుగ నచ్చు వేయింపఁబడినది. ఈద్వితీయ ముద్రణమునందు మూలపాఠములోఁ గొన్ని చిన్నిమార్పులు చేయఁబడినవి. అవి యేవి యనఁగా.—

అవతారికాపద్యములలో మొదటి పద్యము ప్రక్షిప్తములలోఁ జేర్పఁబడినది. వృత్తాధికారమందు 136 వ పద్యము తరువాత "పరస్థానార్థసమవృత్తములలో" అను శీర్షిక క్రొత్తగాఁ జేర్పఁబడినది. ఈక్రింద సూచింపఁబడు పద్యములలోఁ జిన్న

మార్పులు కొన్ని చేయఁ బడినవి. సంజ్ఞాధికారములో 38, 39, 72; వృత్తాధికారములో 137; జాత్యధికారములో 20.

గ్రంథకర్తృత్వమును గూర్చియు, నిర్మాణకాలమును గూర్చియుఁ గొందఱుపండితు లిటీవలఁ దమతమయభిప్రాయములను బ్రతికాముఖమునఁ బ్రకటించినారు. గ్రంథకర్త భీమకవి కాఁ డని కొందఱును, గ్రంథము ప్రథమపీఠికలో నేను సూచించినంత ప్రాచీనము కా దని కొందఱును వ్రాసిరి. ఈ యభిప్రాయముల సమబుద్ధితో నేఁ బరిశీలించినాఁడను. కాని, నే నిదివఱలోఁ బడిన యభిప్రాయమును మార్చుకొనుటకు హేతువు లేవియుఁ గానరా లేదు. కాని కాలనిర్ణయవిషయములో బ్రహ్మశ్రీ వరులు చినసీతారామస్వామిశాస్త్రిలుగారు చెప్పిన యొకమాటకుమాత్రము సమాధానము చెప్పవలసి యున్నది. మధ్యాక్కరలోని యతిస్థానవిషయము నెత్తుకొని పూర్వపీఠికలో నే నిట్లు నుడివితిని.

"మఱియు నీగ్రంథమున మధ్యాక్కరకుఁ బ్రతిపాదమునందు నాల్గవగణముమొదట యతి విధింపఁబడినది.* ఇది యాధునికమతము. నన్నయభట్టుకాలమున యతి యయిదవ గణము మొదట నుండినట్లు భారతమువలన విశద మగును. తిక్కనసోమయాజికవిత్వములో మధ్యాక్కరలు నాకుఁ గనఁబడలేదు. కాని యెఱ్ఱాప్రెగడకృత మగు నారణ్యపర్వశేష

---

* ఇది లక్ష్యమునుబట్టి గ్రహింపఁ దగు.

మందు యతి చతుర్థగణాదియందె యున్నది. ఈమార్పు నన్నయభట్టునకు నెఱ్ఱాప్రెగ్గడకును మధ్యకాలములోఁ గలిగి యుండవలయును. ఈరెండుహేతువులంబట్టి భీమన నన్నయభట్టు తరువాతివాఁడును విన్నకోట పెద్దనకుఁ బూర్వుఁడును నైనట్లు తేలుచున్నది. కళింగగంగు కాలనిర్ణయము కూడ దీనికి సరిపోవుచున్నది.”

దీనిని ఖండింపఁ దలఁచిన శ్రీ శాస్త్రిలుగారు రక్తాక్షిసంవత్సరాషాఢమాసభారతిసంచికలో— “మహాకవుల లక్ష్యములను బట్టియే లక్షణములు చెప్పఁబడుట లక్షణశాస్త్రసంప్రదాయ మగుటంజేసి నన్నయాక్కరలకు విలక్షణముగాఁ జతుర్థగణాదిని యతిని నిల్పవలె నని చెప్పుచున్న కావ్యాలంకారచూడామణి చతుర్థగణాదిని యతిని బ్రయోగించి యున్న యెఱ్ఱాప్రెగడకుఁ దర్వాతిదె యని నొక్కి వక్కాణింపఁ దగి యున్నది. ఇట్టి స్థితిలో లక్షణశాస్త్రసంప్రదాయవిరుద్ధముగా మ. రా. శ్రీ జయంతి రామయ్యపంతులుగారు “మఱియు...” అని యిట్లు వ్రాయుట మిక్కిలి వింతగ నున్నది.”—అని వ్రాసినారు.

లక్ష్యములను బట్టి లక్షణ మేర్పడుట శాస్త్రసంప్రదాయ మనుట నిర్వివాదాంశమే. కాని యాలక్షణమున కాధారము లయిన లక్ష్యము లేవి యై యుండు ననునది మిక్కిలి జాగరూకతతోఁ బరిశీలింపవలసిన విషయము. ఏదియో యొక్క

పద్యమును బట్టి లక్షణకర్తలు లక్షణ మేర్పఱిచి యుందు రనుట సాహసము. సుప్రతిష్ఠిత మైన లక్ష్యసంప్రదాయ మేర్పడియుండినఁ గాని యది లక్షణమున కాధారము కానేరదు. ఎఱ్ఱాప్రెగడ పద్యము తప్ప వేఱుపద్యములు మన కిప్పుడు కనఁబడకుండుటచేఁ బూర్వము లేవని నిర్ణయించుట సముచితము గాదు. యుద్ధమల్లుని శాసనము దొరకకపూర్వము ప్రాచీనసంప్రదాయమునకు నన్నయభట్టారకుపద్యములే కద యాధారముగా గణింపఁబడుచుండెను ?

మఱియు లక్ష్యములే మొదటిలక్షణమున కాధారము లయి యుండినను నాలక్షణము పుట్టినపిదప బయలుదేఱు లక్ష్యముల కాలక్షణమే విధాయక మగు ననుమాట యనుభవసిద్ధము. శ్రీ శాస్త్రిలుగారు పద్యములు చెప్పినప్పు డప్పకవ్యాది లక్షణగ్రంథముల ననుసరింతురు గాని పూర్వకవిప్రయోగముల వెదకరుగదా ! అలాగుననే తనకాలమందుఁ బ్రచారములో నున్న లక్షణము ననుసరించియే యెఱ్ఱాప్రెగ్గడ పద్యము చెప్పె నని యేల యూహింపరాదు ? శాస్త్రిలుగారి యాక్షేప మసార మని నామనవి.

జ. రామయ్య.

తృతీయ ముద్రణ పీఠిక

ఈగ్రంథ మీవఱకు రెండుమాఱులు ముద్రితమై సహృదయులైనపాఠకుల యామోదమునకుఁ బాత్రమై ప్రాచ్యభాషావిద్యార్థులకుఁ బాఠ్యగ్రంథమై తృతీయముద్రణము నందుభాగ్యము నేఁటికిఁ బడయఁగలిగినది. లాక్షణికగ్రంథముల నేక్రమమునఁ బరిష్కరించి ప్రకటింపవలయు ననువిషయమునకు మార్గదర్శకముగ వెలువడిన దీకవిజనాశ్రయము. ఇది యాంధ్రచ్ఛందోగ్రంథములలోఁ దొలుతటిది యగుటచే దీనిని దొలుతగా ముద్రించునవకాశము ఆంధ్రసాహిత్యపరిషత్తు గైకొనినది. దీనిని బరిష్కరించి ప్రకటించునాఁడు కీ. శే. జయంతి రామయ్యపంతులుగారు, ఇది ఛందోగ్రంథములలోఁ దొలుతటి దనియు, దీనిని వేములవాడ భీమకవి రచించె ననియు సప్రమాణముగ నిరూపించి యున్నారు. భీమకవి తరువాతి తెలుఁగు లాక్షణికు లందఱు నీగ్రంథమునందలి పద్యముల నుదాహరించుచు వానిని భీమనకృత మనియే తెలిపియున్నారు. ఈవిషయమునుగూర్చిన సంవాదము నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

"యతులు కవితామహత్త్వంబునం దాది భీమన్నగారిమతంబున దశవిధంబు లనఁబడియె. తదనంతరంబ యనంతన్న శ్రీధరాథర్వణాచార్యాదు లైనలాక్షణికదక్షుల లక్షణమ్ములఁ బదియే నిరువది నాలుఁ గన నెన్నఁ జెన్ను వహించె."

పొత్తపి వేంకటరమణకవి-లక్షణశిరోమణి-4 ఆ.

మఱియు నాతఁడే ఎక్కటివడికిలక్ష్యము నిచ్చుచు—"భీమనగారి కవిజనాశ్రయ మనుఛందంబున కందం 4వ పాదమున అకారమునకును రవ చగణమున రేఫకును ఎక్కటియతి ప్రయోగం లక్ష్యం" అని "కడు కవితా మహిమను..." ఇత్యాదిపద్యము నుదాహరించి యున్నాఁడు. ఈవాక్యములు

పరికించిన కవిజనాశ్రయము భీమనకృతమే యనువిషయము సుస్పష్టమగుచునే యున్నది. ఇది రేచనకృత మని యేయొక్కలక్షణగ్రంథమునందును బేర్కొనఁబడలేదు. ఇంతియగాక 'జ' యనుప్రతిలోఁ గానవచ్చిన యవతారికపద్యములనుబట్టి రేచనపేర భీమన రచియించినట్లు స్పష్టముగఁ దెలియవచ్చుచునే యున్నది. ఆంధ్రలాక్షణికు లందఱివాక్యములు భీమనఛంద మనియే తెలుపుచుండ రేచనకృత మనుట యెట్లు సరిపడునో, యెఱుఁగరాకున్నది.

ఇంతియగాక ఆంధ్రలక్షణగ్రంథములలో నీవఱకు ముద్రితమైన గ్రంథముల నుత్తమప్రామాణికగ్రంథములనుగాఁ జేయవలయు ననిన గాఢమైనపరిశోధన గావించి లక్ష్యలక్షణనిర్ణయము గావింపవలసి యున్నది. ముద్రితాముద్రితలక్షణగ్రంథముల నన్నిటిని బరికించి, వాని కన్నిటికి నేకవాక్యత యేర్పడునట్లు చూచుకొనిననాఁడు గాని యేలక్షణగ్రంథమునను సుపరిష్కృతమైన లక్ష్యలక్షణము లేర్పడఁజాలవు. ఛందోవ్యాకరణాలంకారశాస్త్రవిషయములందు పరిణిష్ఠితజ్ఞానము గలపండితులకుఁ గాక యన్యులకీపరిష్కారము దుస్సాధ మని నాయూహ. ఆంధ్రలక్షణములు పెక్కింటిలో నీమూఁడువిషయములుకూడఁ బ్రవేశించి యున్నవి. దీని కుదాహరణముగ నొక్కవిషయము నిటఁ గొంత వివరింతును.

భీమన పదివిధము లైనయతిభేదముల నంగీకరించె నని కవిజనాశ్రయమునందలి యీక్రింది పద్యగద్యములవలనఁ దెలియవచ్చుచున్నది.

క. స్వరవర్గాఖండప్రా
ద్యురుబిందుప్లుతములుఁ బ్రయుక్తాక్షరముల్
పరగఁగ నెక్కటి పోలిక
సరసలు నాఁ బదివిధములఁ జను వళ్లు మహిన్.

సంజ్ఞా-62 ప.

ఈపద్యమునకుఁ బుటయుడుగునఁ బాఠభేదములలో—"బ. సరసలు నాఁ బదియు వళ్లు చను నిద్ధాత్రిన్. వ. స్వరయతి, వర్గయతి, అఖండ

యతి, ప్రాదిబిందుప్లుతములు, ప్రయుక్తాక్షరయతి, ఎక్కటి, పోలిక, సరస యతి– ఈపదియును యతులపేళ్లు" అనియుఁ గలదు. దీనినిబట్టి భీమన పేర్కొనిన పదియతులలో అఖండయతి యొక్కటి యని తెలియవచ్చుచున్నది. దీనికి లక్షణలక్ష్యముల నెఱిఁగించుక్రమములోఁ బెక్కుప్రతులం దీక్రిందిపద్య ముదాహరింపఁబడినది.

ఉ. మానుగ విశ్రమాక్షరసమన్విత మై స్వర మూఁదినన్ దదీ
యానుగుణాక్షరంబె కొనినైనను జెప్పఁగ నొప్పు నీక్రియన్
భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్త మై
పూనినచో నఖండవడి పొల్పగు నాదికవిప్రసిద్ధ మై.

సంజ్ఞా-66.

ఈపద్యవిషయమున ముందుగ నొకసందేహము కలుగుచున్నది. కవిజనాశ్రయమునందుఁ బేర్కొనిన లక్షణలక్ష్యములలో వృత్తాధికారము నందుఁ దక్క మిగిలినతావులం దెల్ల జాత్యుపజాతులకుఁ జెందినపద్యములే కాని వృత్తము లెచ్చటను గానరావు. ఒక్క యీయఖండయతిస్వరూపము నెఱిఁగించుతఱి నీవృత్త మెట్లు లవతరించినది? కావున నీపద్యము భీమనవిరచితము కాదేమో? యనిపించును. ఈసంశయము నీక్రిందిలాక్షణికవాక్యములు బలపఱుచుచున్నవి. వెల్లంకి తాతంభట్టు తన కవిలోకచింతామణిలో నిట్లు తెలిపియున్నాఁడు.

"భీమన అఖండంబుమొదలయిన కొన్నివళులకు లక్షణలక్ష్యంబులు చెప్పెఁడు. ప్రజ్ఞాలవదుర్విదగ్ధు లసంగతంబుగాఁ బెనఁచి తగిలించినా; రతని యంకితంబులు లేవు గావున వానిం బ్రమాణింపఁ దగదు."

"మానుగ విశ్రమాక్షర..." ఇత్యాదిపద్యము 'రేచన' కంకిత మైనతీరు గానరాదు. మఱియు లక్షణశిరోమణిలో నీపద్యము పాల్కురికి సోమనాథునిదిగాఁ దెలుపుచు నీక్రిందిపాఠాంతరము చూపింపఁబడినది.

మానుగ నింద్రచంద్రగణమధ్యమునందు యతి ప్రణీత మై
కానఁగఁబడ్డఁ దత్స్వరవికల్పము సేయక యక్షరంబు కాఁ
బూన నఖండనామవడి పొల్పగు నాదికవిప్రణీత మై
భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్త మై.

ఇది యిట్లుండ, పరిషద్భాండాగారమునందలి 391 సంఖ్యగల తాటియాకుప్రతిలో—"వ. అందు వళ్లన్నవి స్వర వర్గ సరి ఎక్కటి సంయుక్తాక్షర ప్రాది కాకుస్వర నిత్యసమాస పోలిక అనుస్వార వళ్లనంగా పది విధము లయ్యె" అని కలదు. ముద్రితప్రతిలో నుండిన "స్వరవర్గాఖండ ప్రాది..." ఇత్యాదిపద్యము గానరాదు. ఇంతియగాక, అఖండవడికి మాఱుగా, మఱియు నిత్యసమాసవళ్లన్నవి—

నాస్తి యనఁగ నారాయ ణానంత బాద
రాయ ణానేకసిద్ధరసాయనాదు
లైననిత్యసమాసపదాఖ్యయతులు
జరుగు నీరీతిఁ గర్ణరసాయనముగ.

అని లక్షణలక్ష్యము లుదాహృతము లైనవి. దీనినిబట్టి భీమన అఖండయతిని బేర్కొనక దానికి మాఱుగ నిత్యసమాసయతినే పేర్కొనినట్టులు తెలియవచ్చుచున్నది. అనంతునిఛందోదర్పణమునందలి యీక్రిందివిషయమును బరికించిన నిత్యసమాసయతినే యానాఁ డఖండయతినిగా వ్యవహరించినట్టులు తెలియవచ్చుచున్నది.

నిత్యసమాసయతి—

గీ. పదము విభజించి చెప్పఁ జొప్పడనియదియు
నన్యశబ్దంబు గొని విగ్రహంబు చెప్ప
నదియు నిత్యసమాస మై యతిశయిల్లు
నట్టిసంధుల వచ్చు హ ల్లైన విరతి.

ఆ. స్వస్తి యనక మహి ననంతసంపదలు నా
రాయణుం డొసంగు రమ్య మగుర
సాయనంబు బుధుల కతఁ డన్న నిత్యస
మాసయతులు రెంట నంటి యుండు.

ఈనిత్యసమాసయతిపే రఖండయతి.

గీ. అట యఱను బోవుటకు నర్థ మగువట్టి
సంధి నిత్యసమాసోక్తి జరుగు వడులు
నసురవీరుల నెల్ల నొక్కట వధించె
భానుకులుఁడు రావణుని యే పఱ ననంగ.

ఛందోదర్పణము, ౧-౯౯-౧౦౩.

'అవిగ్రహో అస్వపదవిగ్రహో వా నిత్యసమాసః' అను వ్యాకరణోక్తినిబట్టి, విగ్రహము లేనివి, సమాసపదములతోఁ గాక యన్యపదములతో విగ్రహము గలవియు నగుసమాసములు నిత్యసమాసములు. అట్టిసమాసములలో సంధివశమున నుత్తరపదాద్యచ్చుతోఁ గలిసినచోట, అచ్చునకు హల్లునకు యతి చెల్లించిన నది నిత్యసమాసయతి యనియు, స్వస్తి నారాయణ అనంత రసాయన ఇత్యాదిసంస్కృతనిత్యసమాసములును, ఒక్కట ఏపఱ ఇత్యాది దేశ్యనిత్యసమాసములును వానికి లక్ష్య మనియుఁ బైపద్యములవలనఁ దెలియవచ్చుచున్నది. ఈనిత్యసమాసయతినే అఖండయతి యని పెక్కురు లాక్షణికులు వాకొనియున్నారు. వాని నుదాహరించుచున్నాను.

అధర్వణాచార్యులు—

క. ఆ నారాయణ లోకే
శానేకపదమ్ము లక్షరములు రూ
పైన తదక్షరమే వడి
గా నిడిన నఖండనామకం బగుఁ గృతులన్.

వార్తాకవి రఘునాథయ్యగారు లక్షణదీపికలో—

క. అల నిత్యసమాసములో
పలఁ జుమ్మీ దేశ్యయతులు ప్రభునామయతుల్
తలఁపఁగ నిత్యసమాసమె
యలరు నఖండం బనంగ నయ్యైయెడలన్.

చిత్రపు భీమన్నగారు—

ఉ. ఒక్కఱ నాఁగఁ దెమ్మె రన నొప్పఁగ నేపఱ యోలమాస నాఁ
గ్రక్కదలంగ నా మఱియుఁ గ్రచ్చఱ నాఁ జను నిట్టి వన్నియుఁ
నెక్కొన దేశ్యపున్యతుల నిత్యసమాసముల న్వచించినా
రొక్కమతంబునం దివియు నుర్వి నఖండము లండ్రు సత్కవుల్.

ఇట్టి వింకను బలువురులాక్షణికులవచనములు గలవు.

అప్పకవీయమునందు—

గీ. ఒక్కసమసనమున శబ్దయుగము గూడి
పదము లేర్పాటుగాఁ గానఁబడని ప్రాణ
సంధులకు నిత్యసమసనశ్రాంతులు న
ఖండవిశ్రమము లనఁగ రెండుఁ జెల్లు.

నైషధము తిమ్మకవి లక్షణమంజరి—

గీ. అద్భుతముగ సమాసంబులందు శబ్ద
యుగము గూడియు ఖండిప కొనర నట్టి
పదముల నఖండ మండ్రు నేర్పరులు నచ్చు
హల్లులకు వడి చెల్లుఁ గాత్యాయనీశ!

ఈపై నుదాహరించిన లాక్షణికవచనముల నన్నిటి నేకవాక్యతకుఁ గొనివచ్చినచో, సంస్కృతదేశ్యనిత్యసమాసములందు సంధివశమున నుత్తరపదాద్యచ్చుతోఁ గూడినచోట, నచ్చునకు హల్లునకు యతి చెల్లించిన నది

నిత్యసమాసయతి, అఖండయతి యని వ్యవహరింపఁబడు నని తేలుచున్నది. సమాసవశమునఁ బద మఖండ మై కానవచ్చినచోట యోగరూఢార్థవశమున నర్థముకూడ నఖండ మైయున్నచోటనే యీయతి చెల్లుచుండును. వృషభాధిపవంటి యోగరూఢశబ్దములందే యీయఖండయతి చెల్లు ననువిషయము 'మానుగ విశ్రమాక్షరే' త్యాదిపద్యమునందలి 'అర్థయుక్త మై పూనినచో' ననువాక్యము స్పష్టము చేయుచున్నది. ఏయేతావులం దిట్టియతి చెల్లునో, తత్పరిగణనముమాత్రము చేయుటకే అప్పకవి యుభయయతులను చేకొనినాఁడు.

ఇట్టితావులందుఁ గాక సంధివశమున నుత్తరపదాద్యక్షరముతోఁ గూడిన తావులం దెల్ల నచ్చుతోడను హల్లుతోడను యతి చెల్లింపరా దనియు, అది విషమాఖండ మనియు, అట్టియతి చెల్లించుట హానికర మనియు లక్షణకర్తలు పలువురు తెలిపియున్నారు.

సీ. గీ. నారికేళము లీయాదిగాఁగ సంజ్ఞ
లన్వితములును నిత్యసమాసములు న
ఖండములు నన వళి కొప్పుఁ; గార్యవశత
దగ్గరించిన స్వర మఖండంబు గాదు.

కవిలోకచింతామణి

గీ. తగు నఖండంబు దేశ్యపదప్రయుక్త
మగుచు స్వరయుక్తహల్ శుద్ధహల్లు వడికిఁ
దనర నది విషమాఖండ మనఁ జెలంగు
నృపతి కది గూర్చు హాని రా వృషగిరీశ !

యతిప్రాసవిలాసము

కూచిమంచి తిమ్మకవియు సర్వలక్షణసారసంగ్రమునందు విషమాఖండస్వరూపోదాహరణము లిచ్చి యది పరిగ్రాహ్యముకా దనినాఁడు. ఇట్టీయఖండయతిస్వరూపమునుగూర్చి చర్చించిన నిదమిత్థ మని నిర్ణయించుట

శ్రమసాధ్య మనిపించుచున్నది. ఇట్టితఱి నేలక్షణమునందైన నేదేని సవరణ చేయఁ దలపెట్టినచో దానికి బహుగ్రంథపరిశీలన మావశ్యకమగుట నెఱిఁగి, ఏమార్పును జేయక యీతృతీయముద్రణమును యథాతథముగనే కావించి యుంటిమి. లక్షణగ్రంథములందలి పాఠములను మార్చుట గాని సంస్కరించుట గాని బహుశ్రమసాధ్య మైనపని యని నానిశ్చయము.

మఱియొక్కమాట, 'ఆద్యోవళి ర్ద్వితీయో వర్ణః ప్రాసోఽత్ర పాదపాదేషు' అను సూత్రమునుబట్టి పాదాద్యక్షరమునకు 'వళి' యని సంజ్ఞ. విశ్రమస్థానమునకు యతి యని సంజ్ఞ. విశ్రాంతి విరతి విశ్రమాదులు తత్పర్యాయములు. వళివర్ణ మనఁగా విశ్రమస్థానమునకుఁ బోవువర్ణ మని యర్థము. గత్యర్థక మైన 'వల' ధాతువునుండి 'వలి, వళి' యనురూపము లేర్పడి, తెనుఁగున వడి యైనట్టు లూహింపనగును. ఈరెండింటికిఁ గలవిభేదము నెఱిఁగి, తత్ప్రయోగము నీకవిజనాశ్రయకర్త సక్రమముగఁ బ్రయోగించియున్నాఁడు. దానిని పాఠకులు గుర్తింతురుగాక యని మనవి. ఏభాషయం దైన నర్వాచీనకృతులకంటెఁ బ్రాచీనకృతులందు సంక్షేపగౌరవములు వెలయుచుండును. అట్టిగౌరవమే పరిమిత మైనరచనలో నపరిమిత మైనయర్థము నిమిడించిపెట్టిన యీకవిజనాశ్రయమునందు సమకూడి యున్నది. లక్షణగ్రంథముల కేలక్షణము లుండవలయునో, యవి యన్నియు నీగ్రంథమునఁ గలవు. కావున సహృదయు లైనయాంధ్రపాఠకులు సద్భావముతో నీగ్రంథమందలి విశిష్టతను గ్రహించెదరుగాత మని..

వికారి,
శ్రీకృష్ణజయంతి.

విన్నవించు బుధవిధేయుఁడు,
చిలుకూరి పాపయ్యశాస్త్రి.

కవిజనాశ్రయము

పీఠికానుక్రమణిక.

కవిజనాశ్రయము

[1]అవతారిక.

క. శ్రీకరముగ రేచనపై
లోకంబున సుకవివరులు లోలతఁ బొగడన్
బ్రాకటముగ నీఛందము
లోకంబొ నసఁగఁ దెలుఁగులో నొనరింతున్. 1

క. వేములవాడను[2] వెలసిన
భీమేశ్వరుకరుణ గల్గుభీమసుకవి నేఁ
గోమటిరేచనమీఁదను
సీమహిఁ గవు లెన్న ఛంద మెలమి రచింతున్. 2

1 ఈయవతారికలోఁ జేరినపద్యము లాఱును జ-యను ప్రతిలోమాత్ర మున్నవి, 2 వేమనవాడ యని మాతృక. వేములవాడ, లేములవాడ యని వ్యావహారిక నామములు. ఈగ్రామము హైదరాబాదు రాజ్యములోఁ బూర్వము వెలిగందల జిల్లా యనియు నిప్పుడు కరీంనగర్ జిల్లా యనియు వాడుక గల మండలమందు మహారాజా కిషన్ ప్రసాదుగారి జాగీరులో నున్నది. అందు సుప్రసిద్ధమయిన భీమేశ్వరాలయము కలదు.

శ్రీరస్తు

కవిజనాశ్రయము

సంజ్ఞాధికారము.

క. [1]శ్రీకాంతాత్మప్రియవా
క్ఛ్రీకాంత జగత్త్రయైకసేవితనుతవి
ద్యాకాంత దివ్యకావ్య[2]స
దేకాంత నితాంతకాంతి నీవుత మాకున్. 1

కవిప్రతిజ్ఞ

క. గురుయతిగణములపాదాం
బురుహంబుల కెఱఁగి సుకవిబుధజనముల నా
దరమునఁ దలఁచి తదాజ్ఞం
బరహితచరితుండ నాంధ్రపదభక్తి మెయిన్[3]. 2

1 పోల్చిచూడుఁడు. శ్రీవాగ్దేవిగె శబ్దది, నావావింద్ర యదవిషయ మంత్రశ్రోత్రదొళు, ద్భావిపనిర్మల మూర్తి గె, శావంద్యగె శాస్త్రముఖదొళ వనతనప్పెం. [కర్ణాటకశబ్దమణిదర్పణము.] 2 కొన్నిప్రతులలో 'దివ్యకాంత' యని యున్నది. 3 ద - బరహితచరితుఁడ జితేంద్రపదభక్తిమెయిన్. ఈపాఠమే కవిమతానుసారమైనచో "జితేంద్ర"కు బదులుగా 'జినేంద్ర' యని యుండవలెను.

క. లచ్చన మెఱుఁగనికవులను
జిచ్చీ యని సుకవివరులు చేపట్టరుగా
మెచ్చరు వివేకినృపతులు
మెచ్చిన యవివేకినృపులు మిడుకరె రేచా! 3

క. ఆచంద్రతారకంబుగ
భూచక్రములోన సుకవిపూజిత మగుచున్
ఏఛంద మమరుచుండును
నాఛందము నీదుపేర నమరును రేచా! 4

క. రేచన సంతోషింపఁగ[1]
భూచక్రములోన భీమపురహరుకృపచే
నేఛందము సుకవులు బ్రదు
కేఛందము తెరువు దాని నే రచియింతున్.[2] 5

క. నిను నీవె పొగడువైఖరి
నొనరించెదఁ దెనుఁగు బాస నొప్పఁగ ఛందం
బును గనక కవిత చెప్పిన
వినవే లచ్చనము వాఁడు వెంగలి రేచా![3] 6

1 మాతృక-సంతోషిల్లఁగ. 2 మాతృక-ఏఛందము సుకవులంబ్రదికే చందము తెరువు దాని నే రచియింతున్. 3 ఈపద్యము పిదప "నెఱయంగా నీఛందము" అనుపద్యమును దరువాతిపద్యములు నున్నవి.

క. [1]అనవద్యకావ్యలక్షణ
మొనరంగాఁ గవిజనాశ్రయుఁడు మల్లియ[2] రే
చనసుకవి[3] కవిజనాశ్రయ
మనుఛందముఁ దెనుఁగుబాస నరుదుగఁ జెప్పెన్. 3

ఛందః ప్రశంస

క. నెఱయంగా నీఛందము
తెఱఁగెఱుఁగక కవిత చెప్పుధృష్టాత్ముఁడు ద
బ్బఱచీఁకు చీఁకుగుఱ్ఱముఁ[4]
బఱపినక్రియ నిఖిలహాస్యపదనిరతుఁ డగున్. 4

క. [5]కడుఁ గవితామహిమకుఁ దివి
రెడుకవి కిచ్చదువు[6] తెఱఁగెఱింగినఁగా కె

1 ఈపద్యమునకుఁ బూర్వమం దీక్రిందిపద్యములు రెండును ఖ - ప్రతిలోఁ గనుపడుచున్నవి. (1) పరగిన విమలయశోభా, సురనిరతుఁడుభీమనాగ్రసుతుఁ డఖిలకళా, పరిణతుఁ డయ్యెను భూసుర, వరుఁడు ప్రసాదోదితధ్రువశ్రీయుతుఁ డై. (2) అసమానదానరవితన, యసమానోన్నతుఁడు యాచకాభగణుఁడు ప్రా, ణసమానమిత్త్రుఁ డీకృతి, కి సహాయుఁడుగా నుదాత్తకీర్తిప్రీతిక్. 2 ద - లో 'మల్లియ'కు బదులుగా నన్నిచోట్ల 'మల్లయ' యని యున్నది. 3 జ - దాను. 4 జ - లం, బరచీఁకుగుఱ్ఱమును వడి. ద - న, బ్బర సెక్కి గుడ్డిగుఱ్ఱము. ద - చెప్పఁదివిరెడుకవి ద, బ్బఱచీఁకటిగుఱ్ఱమునక్. శబ్దరత్నాకరమందు. దివురునతఁడు ద, బ్బఱచీఁకుచీఁకు గుఱ్ఱముఁ బఱపినగతి. 5 పోల్చిచూడుఁడు. ఛందము నఱియదె కవితెయ, దందుగ దోళ్ తోళలినులివడుకవియె కురుడం, ముండెకవల్వాట్టెయిర, ల్కుందు మణింపదమనిడలదేంగెయ్దపనో. (కర్ణాటచ్ఛందోఽంబుధి.) 6 ద - కవికిఁ జదువు - ఖ - తివిరెడువానికిఁ జదువు.

క్కుడనుండి వచ్చు బెడఁగడ
రెడుకబ్బము సెప్ప నురుపరిజ్ఞానమిలన్. 5

క. అతిశయముగఁ జెప్పినస
త్కృతి కవుల కుదాత్తఫలముఁ గీర్తియుఁ జేయుక్;
మతి నెఱుఁగక[1] చెప్పినదు
ష్కృతి కవుల కుదాత్తఫలముఁ గీర్తినిఁ జెఱచున్. 6

క. అమరఁగ వేల్పులచేఁ గ
బ్బము[2] సెప్పియ కాదె వరము వడసిరి మును బా
ణమయూరాదులు, సత్కా
వ్యము సెప్పిన బడయరానివస్తువు గలదే[3]. 7

క. [4]కమనీయసమస్తకళా
గమములకును[5] జన్మభూమి కావ్యము, కావ్యా
గమవిదుఁడు సర్వవిదుఁ డని
సమయచతుష్టయమునందుఁ జదివిరి మొదలన్[6]. 8

క. [7]కావునఁ గవిత్వతత్త్వము
భూవలయములోనఁ దద్ద[8] పూజ్యం బని స

1 జ - మతివగవున. మఱికొన్నిప్రతులలో 'మతివగవక'. 2 జ - అమరంగా నొక్కొకకా, వ్యము. ఖ - అమగంగ విభులచేఁ. ద - అమరంగా నొక్కొకక, బ్బము. 3 ఖ - సత్కావ్యమునం బడయంగ రాని వస్తువు గలదే? 4 ఈపద్యము ట - గ - లలో లేదు. 5 ద - క్రమముల కును. 6 క - సభలక్. 7 ఈపద్యము ప - జ - ద - లలో మాత్ర మున్నది. 8 ప - ద - బెద్ద.

ద్భావమునఁ జెప్పెఁ[1] గావ్యక
ళావేదులు వొగడఁ గావ్యలక్షణము మహిన్. 9

కా వ్య వి భా గ ము

క. హృద్యానవద్యకావ్యము
గద్యము పద్య మని చెప్పఁగా ద్వివిధ మగున్;
గద్యం బపాదపదనిక
రద్యోతితనవరసార్థరచనలఁ జెల్లున్. 10

క. నాలుగుపాదంబులచే[2]
నాలుగుప్రావళ్లు గూడినం[3] బద్యము, ప
ద్యాలియు నిరుదెఱఁగై చను
నోలిని వృత్తములు జాతు లొనరం[4] గృతులన్. 11

ప ద్య వి భా గ ము

క. కమనీయ[5] వృత్తములు గణ
సమకనిబద్ధములు; శేషజాతులు మాత్రా
సమకనిబద్ధము లగు; నొ[6]
క్కమాత్ర లఘు వై ద్విమాత్రకము గురు వయ్యెన్[7]. 12

1 జ - తెలుపు. 2 ద - పాదంబులలో. 3 చ - గలిగినన్ ప - చెప్పినన్, ద - ప్రావడులఁ జెప్పినన్. 4 ద - నోలిని జాతు లుప జాతు. బ - నోలిన వృత్తమును జాతియును వనఁ గృతులన్. 5 ద - రమణీయ. 6 ద - సమకనిబద్ధమ్ము లగుచు జరుగున్ దగుక, బ్బములందు నెన్నఁగా నొ. 7 ద - నొ, క్కొక్కమాత్ర లఘు వై ద్విమాత్ర గురు వై నెగడున్.

గు రు ల ఘు వి వే క ము

క. గురువులు నిడుదలు జడ్డ
క్కరముల బొట్టుల పిఱుంద కడ నూఁదినయ
క్కరములుఁ; బెఱయవి లఘువులు;
గురులఘువులు మూఁడుఁ గూడికొన[1] గణ మయ్యెన్. 13

క. [2]నీచిత్తంబున మెత్తు స
దాచారుల ననినఁ బిఱిఁదియవి[3] గురువు లగున్;
నీచిత్త మిఁగుచుఁ[4] బ్రకటస
దాచారుల ననినఁ బిఱిఁదియవి లఘువు లగున్. 14

క. [5]తరుణతరశశిరకరసుర
చిరరేఖాకారముగను జెలువుగ వ్రాయన్[6]
గురువు; మఱి లఘువు నిశిత
స్మరశరనిభ మైనవ్రాయి[7] మల్లియరేచా! 15

గ ణ స్వ రూ ప ము

క. ఒనరఁగ మూఁడేడలను మొద
ల నడుమఁ దుదిఁ గదియఁగ గురులఘువులు నేతెం

1 చ - ట - చేర్చికొన. జ - ద - చేసికొన. 2 చ - గ - లలో లేదు. 3 ప - మెఱ్ఱుచి, తాచారుల కనిన మొదలియవి. 4 ద - మెనయు. 5 ట - జ - లలో నీపద్యము "నీచిత్తంబున" పద్యముకంటెఁ పైఁగా నున్నది. బ - ప్రతిలో "గురువులు నిడుదలు" పద్యముకంటెఁ బైఁగా నున్నది. 6 ట - రేఖాకార మగుచుఁ జెలు వలరినవ్రాల్. జ - రేఖాకార మగుచుఁ జెలు వదరినవ్రాల్. 7 ద - నిభ మగును వ్రాయు,

చిన మ భ జ స న య ర త నా
మనిరూపితగణము లయ్యె[1] మల్లియరేచా! 16

క. [2]గురువులు మూఁ డిడ మగణము,
పరగంగా నాదిగురువు భగణం బయ్యెన్;
సరి మధ్యగురువు జగణము,
సరసగుణా యంత్యగురువు సగణం బయ్యెన్[3]. 17

క. [4]లఘువులు మూఁ డిడ నగణము,
లఘు వాద్యం బయ్యెనేని[5] లలి యగణ మగున్,
లఘుమధ్యం బగు రగణము,
లఘు వంత్యము[6] తగణ మయ్యె లాలితకీర్తి! 18

---

1 ద-రతలన, మనుచుండును నీగణాళి. ఈపద్యంబునకు ముందు వెనుకల నీక్రిందిపద్యములు బ-ప్రతిలోఁ గనుపట్టుచున్నవి. (1) ద్విత్రిచతుర్గురుభవములు, ధాత్రిని రెండేసి దక్కఁ దక్కినగణముల్, మిత్రేంద్రచంద్రు లనఁదగు, మాత్రాదిగణంబు మొదల మాత్ర లిడంగన్. (2) మొదల నడుమ నుదుద గురు వొదవెనేని, 'భజస' లగు నట్లు లఘువును బరగెనేని, 'యరత' లగు నట్లు మూఁడేసిగురువు లున్న, లఘువులున్నను మగణంబు నగణ మగును. (శ్లో. ఆదిమధ్యావసానేషు యరతాయాంతి లాఘవమ్, భజసా గౌరవం యాంతి మనౌతు గురులాఘవౌ. అను దీనికిఁ బైపద్యము తెలుఁగు.

2 ఈపద్యమునకు ముందు చ - ట - జ - లలో. "చంద్రవహ్ని సూర్యవత్సుఁ డౌరుద్రుని, మూఁడుకన్నులందు మూఁడుగురువు, లుదయ మయ్యె దాన నొప్పారె మగణంబు, నందుసప్తగణము లలరఁ బుట్టె" అను పద్య మున్నది. 3 జ-విరచితముగ నంత్యగురువు విను సగణ మవున్. 4 బ-ప్రతిలో దీనికి బదులుగా, నగణంబు మూఁడులఘువులు, యగణంబున కాదిలఘువు యమతినయనిభా! రగణాంబు మధ్యలఘు వగుఁ, దగణంబున కంత్యలఘువు దానవివిసూదీ! అనియున్నది. 5ద-లఘువాదినినుండె నేని. 6 (అయ్యెనేని, అధ్యాహార్యము).

క. [1]గగ మాయె రెండుగురువులు,
సగణంబును నొక్కలఘువు సల మనఁ బరగున్,
నగణము లఘువును నల మగు,
నగణంబును నొక్కగురువు నగ మనఁ బరగున్. 19

క. [2]గగణ మన నొక్కగురు వగు,
లగణం బన నొక్కలఘువు లాలిత్యముగా[3],
వగణ మన లఘువు గురువును,
హగణం బన గురువు లఘు వహర్పతితేజా.

క. [4]పరువడి గురులఘు లఘుగురు
గురులఘువులు గల వ హము లగున్; మఱి దీర్ఘ
స్వరయుత మైయున్నగణా
క్షరములు[5] తద్గణము రెండుగా[6] నెన్నఁబడున్. 21

క. [7]భ ర త నగ నల సలంబులు
వరుసనె యియ్యాలు నెన్న వాసవగణముల్;
మరి న హము లినగణంబులు,
సరవిం దక్కినవి యెల్లఁ జంద్రగణంబుల్.[8-9] 22

---

1 ప - జ - లలో లేదు. 2 ట-త - ద - జ -లలో లేదు. 3 ప - లక్ష్యము గొనఁగా. 4 క - డ - ద - లలో మాత్ర మున్నది 5 ద - క్షరమును. 6 ద - రెట్టిగా. 7 క - డ - ద - లలో మాత్ర మున్నది. ప - లో నీపద్యమునకు బదులుగా, భరతనగనలసలంబులు, సురపతిනామములు నహాలు సూర్యుని పేళ్లా, గురుముఖ లఘుముఖ చతుర, క్షరపంచాక్షరము లిందుసంజ్ఞలఁ బరగున్. అని యున్నది. 8 క - ఉరుతరసత్కీర్తిహార యున్నతచరితా! 9 ఈపద్యమునకు ముందు చ-జ-లలో నీక్రింది పద్య

గణాధిదేవతలు

క. మ భ జ స న య ర తగణముల
కభిమతముగ భువియు శశియు నర్యమపవనుల్
బుభునిలయ సలిలపావక
నభములు దేవతలు బుధజనస్తుత రేచా![1] 23

గణఫలములు

క. శుభ సుఖ రుక్ క్షయ ధన కన
క భయైశ్వర్యములఁ జేయుఁ గ్రమమునఁ గావ్య
ప్రభులకుఁ గవులకు మొదలిడ
మ భ జ స న య ర తగణములు మల్లియరేచా! 24

క. [2]సరసాన్న రుచిరభూషణ
పరితాప స్థానచలన బహుదుఃఖ రుజా
పరమాయు రచలలక్ష్మీ
కరములు మ య ర స త జ భ న గణములు వరుసన్. 25

ములు రెండును గలవు. (1) చను మగణము శ్రీనాథా, యనిన ముకుందా యనంగయగణము రగణం, బన నొప్పుమాధవా యనఁ,జనునో వరదా యనంగ సగణం బగుచున్. (2) తగణము శ్రీకృష్ణయనఁగ, నగు జగణంబును మురారి యనఁగా జగతిన్, భగణము శ్రీపతి యనఁగా, నగణం బగు నృహరి యనంగ నలినదళాక్షా! ఇందు మొదటిపద్యము అనంతుని ఛందమునందును గలదు. జైనుఁ డగుకవి విష్ణుప్రతిపాదకము లగుపద్యముల రచించుట యసంభవము. కనుక నీపద్యములు ప్రక్షిప్తములని యూహింపఁ దగును.

1 ట - నభములు నధిదైవతములు నవ్యగుణాఢ్యా! ఉ - నభములు నధిపతులు రేచ! నయతత్త్వనిధీ! ద - బుధజనస్తుతచరితా ! 2 ట-జ-లలో మాత్ర మున్నది.

గణవర్ణములు

క. గారుత్మత గోరోచన
సారంగ పిశంగ కుముద చందన రక్తాం·
భోరుహ కనకప్రభలను
నారయ మగణాది యగుగణావలి వొల్చున్.[1] 26

గణగ్రహములు

క. ధరణిజ శశి రవి బుధ గురు[2]
సురరిపుగురు మంద ఫణులు సౌరిదిగ్రహంబుల్
పౌరి మ భ జ స న య ర త గణ
సరణికి ఛందోమతంబు చర్చింపంగన్. 27

గణకులములు

క. మగణంబు శూద్రకులజము,
భగణం బగు వైశ్యజాతి, బ్రాహ్మణజాతుల్
సగణయగణములు, రగణము
జగణము నృపజాతి యంత్యజంబులు నతలున్.[3] 28

1 ట - జ - దారతను మభజసనయగత గణంబులకున్. 2 ద - ధర బుధ శశి రవి కుజ గురు. 3 క - తగణము యగణము రగణము, జగణము నృపజాతి యంత్యజము సగణంబొ. జ - నగణయగణములు రగణము, జగణము నృపజాతి యంత్యజంబులు సతలున్ . ద - నగణ తగణములు యరలున్ , జగణము నృపజాతి యంత్యజము సగణం బొ.

గణగోత్రములు

ఆ. కాశ్య[1]పాత్రికపిలకౌశికవాసిష్ఠ
గౌతమాంగిరోజకణ్వామునుల[2]
గోత్రముల్ ప్రసిద్ధపాత్రముల్ మగణాది
నెన్నఁబడిన గణము లెనిమిదికిని.[3] 29

గణోత్పత్తి

ఆ. చంద్రవహ్నిసూర్యచక్షుఁ డౌరుద్రుని
మూఁడుకన్నులందు మూఁడుగురువు
లుదయ మయ్యె; దాన[4] నొప్పారె మగణంబు,
నందు సప్తగణము లమరఁ బుట్టె. 30

క. [5]భగణము సగణము నగణము
తగణంబు మరుద్గణములు తనరంగ మను
ష్యగణంబులు జ య గణములు
మగణంబును రగణ మరయ మహి రాక్షసముల్. 31

గణనక్షత్రములు

తే. జ్యేష్ఠ మృగశిర యుత్తర చెలఁగు స్వాతి
సరవి రేవతి పూర్వాషాఢ కృత్తి

1 ద - కశ్య. 2 గౌతమాంగిరాఖ్య కణ్వు లనెడి - మఱియొకపాఠము గలదు. 3 ద - లన్నిటికిని. 4 ద - వాని, 5 క - ట - ద - భగణము సగణము తగణము, నగణంబును దేవగణము నరునిగణంబుల్, జగణము యగణము లయ్యెను, మగణంబును రగణ మొప్ప మఱి రాక్షసముల్.

కయును బుష్యమి యనెడునక్షత్రపంక్తి
కదియు మ భ జ స న య ర త గణములకును. 32

గణరాసులు

క. అళి వృషభ సింహ తుల యుగ[1]
జలచర చాపాది కటక[2]సంజ్ఞకరాసుల్
లలి మ భ జ స న య ర తగణ
ముల కయ్యెను జగతిలోను మోహనరూపా. 33

గణయోనులు

ఆ. హరిణ సర్ప వృషభ హయరిపు కుంజర
మర్కటాజ చారు[3] మహిషములును
మలసి యోను లయ్యె మ భ జ స న య ర త
గణసమూహమునకు గుణగణాఢ్య. 34

గణగుణదోషవిచారము

తే. [4]మొదల సంయుక్తవర్ణంబు పొందెనేని
మఱవ కారెంటికిని గ్రహమైత్రి వలయు;
నిది విచారింపలేని కృతీశ్వరుండు
పిడుగు మొత్తినగతిఁ గూలు బిట్టబిట్టు. 35

క. మగణం బెప్పుడు శుభగణ
మగు, నెన్నం గ్రూరగణము మఱి డాసినచోఁ

1 వర. 2 ద-చాపాజమకర. 3 వ - నీల. 4 ప - లోమాత్ర మున్నది.

దెగఁ జంపు, [1]బుధుఁడు క్రూరం
బగుగ్రహముం గదిసి క్రూరుఁడై చనుమాడ్కిన్. 36

క. [2]మగణంబు పద్యముఖమున
సగణముతోఁ గూర్చి చెప్పఁ జనుఁ గృతి యొండెం
దగుపద్య మొండెఁ గర్తకు
యగణాంతము[3] చెప్ప శుభము లయ్యెడుకొఱకున్. 37

క. మభనయలు పద్యముఖమున
శుభ సుఖ ధన జయము లొసఁగి సొం పొనరించుం;
బ్రభునాశము జతరస లవి
సభలం బద్యాది[4] నిడఁగఁ జన దెయ్యెడలన్. 38

క. నయలం జెప్పిన శుభ మగు,
జయలం జెప్పినను బతికి జయకీర్తు లగున్,
మయలం జెప్పిన సౌఖ్యము,
రయలం జెప్పినను బెంపు రయమున నిచ్చున్.[5] 39

క. పొగడొందఁ బద్యముఖమున
రగణము యగణమును గూడి రాగిల్లిన నీ
జగ మంతయు నేలెడువాఁ
డగుఁ గృతిపతి విభవయుక్తుఁ డగుఁ గవివరుఁడున్. 40

1 తెగిచంపు. 2 ఇది మొదలు "రాజాన కాదిన్" అను పద్యము వఱకుఁ గలపద్యములు క - ద - లలో మాత్ర మున్నవి. 3 ద - యగణాదిగఁ జెప్పు. 4 ద - బద్యాళి. 5 ద - చెట్ట రయమున వచ్చున్.

క. రసలం జెప్పినఁ జిచ్చగు,
జసలం జెప్పినను దెవులు చయ్యన వచ్చున్,
తసలం జెప్పిన మే లగు,
మసలం జెప్పినను గర్త మండల మేలున్. 41

క. మునుకొని పద్యముఖంబున
ననిలగణం బిడిన నాయురారోగ్యంబుల్
కొనసాగు, దానిముందట
ననలగణం బిడినఁ బతికి నలజడి[1] సేయున్. 42

క. తగణంబు తొలుతఁ బిమ్మట
భగణంబును గదిసి యుండఁ బద్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు
నగణితముగ నొసఁగు[2] నాయు రైశ్వర్యంబుల్. 43

క. నగణంబు గదిసి శుభకర
మగు యగణము గూడి యొసఁగు నర్థము సిరులున్;
నగణయుత మైన భగణము
జగణంబును గూడి భాగ్యచయముల నిచ్చున్. 44

క. రజతలఁ గూడిన నూరక
గజిబిజి గావించుఁ, గావ్యకర్తకు సంప
ద్విజయములఁ జేయు భగణము,
నిజముగ నయరసల డాసి నిలిచిన చోటన్. 45

1 ద . నలమట. 2 ద - నొసవు.

క. సభలం జెప్పిన విభవము
రభలం జెప్పినను జెట్ట[1] రయమున వచ్చుఁ;[2]
శుభ మగు రయలం జెప్పిన,
నుభయము వర్ధిల్లు నందు రుత్తమచరితా ![3]

క. రాజున కాదిఁ మగణము
నోజం గదియించి సుకవు లొసఁగెడిపద్యం
బౌజులజయ మీఁ జాలదె
తేజులు నేనుఁగులు భటులుఁ దేరులు సేనల్.[4]

క. అనిలానలసంయోగం
బనుపమకీలాకరాళ మగువహ్నిభయం
బొనరించుఁ గర్త[5]గృహమున
కను[6]మానము లేదు దీన నండ్రు కవీంద్రుల్.[7] 48

క. తగణంబు గదిసి చంపును,
రగణము దా భీకరంపురణ మొనరించున్,
సగణం బిడక నొకచిత్రము
మగణముతోఁ గూడఁ గాలమానము పలికిన్. 49

క. *అగినిగణంబున కిరుదెస[8]
సగణముతోఁ గూర్చి చెప్ప[9] సత్కవి మదిలో

1 ద - చేటు. 2 నిచ్చుళ్, పాఠాంతరము. 3 ద - గండా! 4 ద - సేలన్. 5 ద - గర్తృ. 6 ద - నను. 7 ప - కనుమానము లేదు దీని నంటరు రేచా! * ఇందు, అగ్ని, భగ్నశబ్దములకు, అగిని, బగనము ననుతద్భవములు కనుపడుచున్నవి. 8 ద - గడ. 9 ద - యెప్పుడు.

నగి[1] యైనఁ దిట్టి యైనను[2]
బగనము గాకుండఁ గమలభవుఁడో శివుఁడో ? 50

క. ఏగణముఁ గదిసె నగణం
బాగణము సమస్తమంగళావాప్తం బై[3]
రాగిల్లు నినుము పరుసపు[4]
యోగంబునఁ బసిఁడివన్నె నూనినకరణిన్. 51

అక్షరగుణదోషవిచారము

క. [5]శ్రీకారము గలపద్యము
ప్రాకటముగ లచ్చి యొసఁగి పతి కనవరతా
స్తోకజయము లొనగూర్చును
మాకరుణారక్షితాంగ మల్లియరేచా ! 52

క. [6]పాఫాబాభామాలను
పాపాక్షరసంజ్ఞ లేనుఁ బద్యముమొదలన్
రూపించి నిలిపి చెప్పిన
నాపద్దశలకును మూల మండ్రు కవీంద్రుల్.

1. ద-దెఁగి. 2. చెప్పిన. 3 క - ద - బాగుగ యగణము గదిసిన, నాగణము సమస్తమంగళావాప్తం బై. 4 ద - పరుసము. 5 ప - లో మాత్ర మున్నది. 6 మొదటిపాదములోని వ్యంజనములపయి దీర్ఘస్వరము లుచ్చారణసౌకర్యార్థమని యెంచఁగునది. ఇట్టి యుచ్చారణము లోకవ్యవహారమునందును గలదు. ఈపద్యమునందు, పఫలకుఁ బ్రాసము విధింపఁబడినది.

గ ణ లిం గ ము లు

క. [1]ఇలఁ దగణ రగణ జగణం
బులు పురుషగణములు, భగణమును యగణంబుల్
లలనాగణములు, నగణము
పొలుచు మగణ సగణములు నపుంసకగణముల్. 54

అ క్ష ర ని ర్ణ య ము

క. [2]ఆదులు పదియే ననఁగాఁ
గాదులు దా మిరువదేను గణుతింపంగా
యాదులు పది యని చనఁగా
నీదెస నక్షరము లమరు నేఁబది యనఁగన్. 55

---

1 క - లోమాత్ర మున్నది.

ప - మగణము నగణముఁ బురుషులు
జగణరగణసగణముల్ నిజంబుగ నింతుల్
యగణము తగణము భగణము
నగును నపుంసకము లత్తయాదిఫలంబుల్ .

2 గ. ఆదులు పదియా అనఁగాఁ, గాదులు తా మిఱువదేను(గాఁగన్) బరగున్, యాదులు లో మ్మిది యనఁగా, నీదాన నక్షరము లమరు నేఁబది యనఁగన్.. అం, అః, అనుస్వారములకు రుద్రుఁ డధిదేవత. సమదైవత్వా[illegible] [illegible] విసర్గాక్షరములు విడిచిన ఆదులు [illegible], కాదులు [illegible] [illegible], మకార సంయుక్తం [illegible] భిన్నదైవత్వంబును ప్రత్యేక ఫలకంబు నగుటం జేసి క్షతోఁగూడ యాదులు ౧౦. అంతు ౫౦ అక్షరములు.

బీ జా క్ష ర ము లు

సీ. [1]అ ఇ ఉ ఋ ఌ ను నైదు నాదీర్ఘవర్ణంబు
[2]లైదు నేకారాదు లైదు నిలిపి
వరుసగ వర్గాదివర్గపంచకమును
యాదు లైదును షాదు లైదుఁ గూడఁ
బదివర్గములు[3] వర్ణపఙ్క్తుల నొండొంటి
క్రిందఁ బొందుగ నిల్ప[4] నందులోనఁ
బ్రథమాక్షరంబులు పవనబీజంబులు
నవలివి దహనబీజాక్షరములు
గీ. అవనిబీజంబు లగుఁ దృతీయాక్షరములు
వరుణబీజంబు లగుఁ దరువాతిపదియు
గగనబీజంబు లైదవకడల వెల్ల[5]
వాని మేలును గీడును వలయుఁ దెలియ.[6] 58

మ. క్షితిబీజంబులసంపదల్[7] పొదలుఁబోషించుం బయోబీజము
ల్సతతంబుం బ్రమదంబొనర్చు శిఖిబీజంబు ల్మృతుంజేయుమా
రుతబీజంబులు శోకవారిధిఁ బడం ద్రోచు న్నభోబీజముల్
పతి సత్యంతదరిద్రుఁ జేయు మొదలంబద్యాలినొందించినన్.[8]

---

1 క - ప - జ - ద లలో నున్నది. 2 ద - లైదును నవలివి యైదునిలిపి. 3 క - వర్గములు. 4 ప - జ - పొందుగా నొండొంటి క్రిందఁ బోవఁగ నిల్పి. ద - నిల్చినందులోన. 5 ప - జ - ధరణిబీజంబు లగు వాని దాక్షరాలు, వారి బీజంబు లాతరువాతిలిపులు. 6 ప-జ-వాని ఫలముల్ తెలియంగ వలయు రేచ. 7 క - ప - జ - సంపదన్. 8 ప - జ - నెపుడుం బద్యాది నొందించి

వ ళ్లు

క. [1]విశ్రాంతి విరతి విశ్రమ
విశ్రామ విరామ విరమ విరమణ లనఁగా
విశ్రుత మగు యతి కృతి కధి
కశ్రావ్యం బై బెడంగుగా నిడవలయున్. 60

క. [2]చరణాద్యక్షరమే వడి
చరణంబు ద్వితీయవర్ణసమితియె ప్రాసం
బరయఁగఁ బ్రాసం బొక్కటి
చరణంబుల వళ్లు వేఱ జగతిం జెల్లున్. 61

వన్. ద - మొదలం బద్యాది నొందించిరఁ. ఈపాఠంబు సమంజసముగా లేదు. ఈపద్యమునకుఁ దరువాత, ప - జ - లలో :— "పరగఁగ అ ఆ ఏలును, వరుసఁ గ చ ట తపయవలు ధ్రువంబుగఁ బదియున్, ధరఁ బవనబీజములు గో, వరవాహన దహన వసుధ వన నభము లగున్." అను పద్య మున్నది. ప-లో నీపద్యమునకుఁ బిదప "ఇది శ్రీకవిజనాశ్రయచ్ఛందంబునందు సంజ్ఞాధికారము సంపూర్ణము. ఇఁక వళ్లు" అనియున్నది. మఱియు జ - లో నీస్థలమున నక్షరఫలములఁ గూర్చిన పద్యములు కలవు.
1 చ - డ లలో నున్నది. క - ద - ప్రతులలో — గీ. విరతి విశ్రమ విశ్రాంతి విరమ విరమ, ణాభిధాన విరామము లనెడిపేళ్లు, యతికిఁ బర్యాయపదములై యమరుఁ గృతిని, యుక్తపదములఁ గృతులయం దునుపవలయు.— అనియు, ప - ప్రతిలో గీ. విరతి విశ్రమ విశ్రాంతి విరమణయతు, లనఁగఁ బర్యాయశబ్దంబు లగుచు నుండు, యతుల కొప్పగునక్షరతతుల నెల్లఁ గృతుల నిలుపఁగ రేచన కీర్తి గలుగు.— అనియున్నది. 2 క- ప- ద-ల లో నున్నది. చ - డ - ప్రతులలో, క. విలసత్పాదాద్యక్షర, ములు వళ్లగు నాద్వితీయములు ప్రావళ్లు, న్నిలకొని తమ తమ పాదం, బుల యతిపై నన్నిపాదములఁ బ్రా లమరున్. అని యున్నది.

యతి భేదములు

క. [1]స్వరవర్గాఖండప్రా
ద్యురుబిందుప్లుతములుఁ బ్రయుక్తాక్షరముల్
[2]పరగఁగ నెక్కటి పోలిక
[3]సరసలు నాఁ బదివిధములఁ జను వళ్లు మహిన్. 62

స్వర యతులు

క. [4]అఆ లై ఔలకు మఱి
ఇఈలు ఋకారసహిత మెఏలకు నౌ
[5]ఉఊ ల్తమలో నొడఁబడి
ఒఓలకు వళ్లగు స్నయోన్నతచరితా! 63

క. [6]స్వరగణము కకారాద్య
క్షరములతో సంధి చేసి కదియించినఁ ద
త్స్వరము కొని చెప్పునది వ
ళ్లరవిందజసదృశ కవిజనాశ్రయ కృతులన్. 64

---

1 క-ప-ద- లలో నున్నది. 2 బరువడి. 3 ప-సరసమనవ్. బ-సరసలు నాఁ బదియు వళ్లు చను నిర్ధాత్రిన్. వ. స్వరయతి, వర్గయతి, అఖండయతి, ప్రాది బిందు ప్లుతములు, ప్రయుక్తాక్షరయతి, ఎక్కటి, పోలిక, సరసయతి, ఈపదియును యతులపేళ్లు. 4 క-ప-డ-ద- లలో నున్నది-ఈపద్యంబున-అ ఆ-ఇ ఈ-ఉ ఊ-ఎ ఏ-ఒ ఓ- అనుచోట్ల ద్వితీయాక్షరములు ద్విత్వాక్షరములవలె నుచ్చరింపఁబడును; గావున వానిముం దున్న హ్రస్వాక్షరములు గురువులుగాఁ బ్రయోగింపఁబడిన వని యూహించునది. మఱియు నిందుఁ గేవలస్వరములకుఁ బ్రాసము విధించుట విశేషము. 5 ద-నుఊ లొడఁబడి తమలో. 6 క-డ-ద-లలో నున్నది.

వర్గయతులు

క. [1]నిక్కన మయ్యెఁ వర్గపు
టక్కరముల వళ్లు నిలుప నగు జఞణనమల్
తక్కఁ బెఱనాలుగింటికి[2]
దిక్కరిసన్నిభుఁడ రేచ ధీజనవినుతా ! 65

అఖండయతి

ఉ. [3]మానుగ విశ్రమాక్షరసమన్వి[4]త మై స్వరమూఁదిరన్ దదీ
యానుగుణాక్షరంబె కొనిన్నైనను జెప్పఁగనొప్పు[5] నీక్రియన్
భానుసహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
[6]పూనిన వో నఖండయతి పొల్పగు నాదికవి[7]ప్రసిద్ధమై. 66

ప్రాదియతులు

క. ప్రపరాపసమనుసుప్ర
త్యపినిర్దురధిన్యుపాభ్యుదాఙ్న్యత్యనప
ర్యుపసర్గవింశతికి[8] వ
ళ్లుపరిస్వరయుక్తమైన నుభయము చెల్లున్.[9] 67

---

1 క-ప-డ-ద-లలో నున్నది. 2 నాలుగింటను. 3 క-ప-ద లలో నున్నది. 4 సమంచిత మై. 5 ద-బ- వచ్చు. 6 ద-పూని యఖండనామ యతి పొల్పగు. 7 ద-ప్రణీత మై. 8 ద- చయమునకు. 9 ద- ప్రపనిదురన్వవసంప్రతి, నిపరానూదత్యుపాధినిరపాభివాఙ్మాఙ్లపు లనఁ బ్రాదులవళ్లకు, నుపరిస్వరయుక్తమైన నుంచం జెల్లున్.

బిందుయతి

క. [1]కచటతప లనఁగఁ బరగిన
ప్రచురం బగు నేనువర్గపంక్తుల పిఱుఁదన్
రుచిరముగ బిందు వూఁదిన
నచలం బై వళ్లు చెల్లు నంత్యాక్షరముల్. 68

గీ. ఙాకు వడి చెల్లు రత్నకంకణ మనంగ
ఞాకు వడి చెల్లు బర్హిపింఛం బనంగ
ణాకు వడి చెల్లుఁ గనకమండప మనంగ
నాకు వడి చెల్లు దివ్యగంధం బనంగ
మాకు వడి చెల్లు విజితశంబరుఁ [2]డనంగ. 69

ప్లుతయతి

క. [3]దూరాహ్వానమునందు మ
హారోదనగానసంశయార్థములతుదన్[4]
[5]జేరువఁ దగ నాద్యచ్చుల
[6]నారూఢిగఁ బ్లుతమువడి మహాత్త్వము నిల్పున్. 70

---

1 బ-దీనికి బదులుగా, క. పంచకవర్గాక్షరములు, పంచమవర్ణములఁ గూడి పరగఁగ నిలుచున్, వంచింపఁగఁ బెఱనాలుగు, నంచితముగఁ బిఱుఁద నున్న లంటినచోటన్. 2 ప-దివిజవంశం బనఁగ. 3 ద-లో నీపద్యమునకు ముందు, క. ప్లుత మనఁ బరగుఁ ద్రిమాత్రా, న్వితవర్ణము దానిమీఁద వితతస్వరముల్, కృతిపై యక్షరమునఁ జనుఁ, జతురాననచతుర (యతులు) వళ్లు చక్కటిఁ జెల్లున్. అను పద్య మున్నది. 4 ద- ముల తుదిన్. 5 ద- జేరువతో. 6 ద-తో రూఢిన్ బ్లుతమువడి యెదుర్కొని నిలుచున్. ప-లో నీపద్యమునకు లక్ష్యముగా 'ఏ జనకాత్మజన్' అను భాస్కరరామాయణపద్య ముదాహరింపఁబడినది.

సంయుక్తాక్షరయతి

క. *[1]నరకృతులను సంయుక్తా
క్షరములలో నెద్ది యైనఁ జను వడి యిడఁగా
గురుబుధజనవరదాయక
స్మరసన్నిభసుభగమూర్తి మల్లియరేచా! 71

ఎక్కటిపడి

క. ధర జఞ లను నీ రెండ
క్షరములు విన్నయది లేదు శబ్దముమొదలన్
[2]మరఱలవము లనునేన
క్షరములు తమతమకె వళ్లు కమలాధీశా! 72

పోలికవడి

క. పోలఁగ, పుఫుబుభులకు మూ
పోలికవడి శీల ముల్లమున కైన యనఁగా[3]
శీలం బుల్లం బనఁగా
భూలోకం బమరలోక[4]మున కైన యనఁగన్. 73

1 ద-క. వెలయఁగ సంయుక్తాక్షర, ములలో నెద్దియును జనును మునుకొని వడిగా, నిలుపం దగుఁ బాదంబుల, నలఘుపరాక్రముఁడ రేచ యసదృశవిభవా. గీ. పాదముల నాది జడ్డ లై పరఁగుచున్న, వళ్లె రెండక్షరంబుల వలసినదియు, నిలుపఁదగు వళ్లపట్టున నిశ్చలాత్మ, బుధజనప్రియ కవిరాజభూషణాంక. 2 ద-యరమగవలవడు. బ-మరవన లను నీ యే నక్కర. 3 ద-మున మెత్తు రనన్.

* రెండుమూఁడుయతులు గల మహాస్రగ్ధరాదివృత్తములం దెఱుంగునది.

సరసయతి

క. [1]అయహలు చఛజఝశషసలు
నయసంయుత ఞణలు[2] రేచనా సరసగుణ
ప్రియ యివి యొండొంటికె ని
శ్చయముగ వళ్లయ్యె సర్వశాస్త్రవిధిజ్ఞా.

సంఖ్యావాచకపదములు

క. ౧ [3]హిమకర ౨ కర ౩ వైశ్వానర
౪ సముద్ర ౫ బాణ ౬ ఋతు ౭ ముని ౮ భుజంగము ౯ నందా
ద్యమితగణితోక్తిసంజ్ఞా
క్రమ మెఱుఁగఁగ వలయు నెన్నఁగాఁ దగునెడలన్. 75

1 ప-ద-లలో మాత్ర మున్నది. 2 ద-నయసన్నుతవళ్లు. ఈపైని వివరింపఁబడిన యతులు గాక-క-లో (1) అభేదయతి (2) వృద్ధియతి (3) ఆదేశయతి యను మూఁడును -ప-లో నివిగాక- (4) నిత్యసమాస యతి (5) కాకుస్వరయతి (6) హాశవర్ణయతి (7) ప్రాసయతి యను నీయేడుయతులు నధికముగా వివరింపఁబడినవి-ఇవి ప్రక్షిప్తము లని యెఱుంగునది. మఱియును, పదివళ్లను వానిలక్ష్యములను జెప్పుచు రామస్తుతిగా నున్న భీమనచాటు వని కవిజీవితములో నీక్రిందిపద్యము కనఁబడుచున్నది. సీ. అబ్జగర్భ శివ 'స్వరా'ధ్యపూజ్యపదాబ్జ। కమలాక్ష మాని 'వర్గ' ప్రసన్న, వైభ 'వాఖండ' దేవాదిదేవ కృపాబ్ధి యఖిల దిక్పాలక 'ప్రాది'నిలయ, నుత పుణ్యావాస 'బిందు' యుతానవాంభోజ యతిదయా 'ప్లుత' నిజాత్మ మహాశ్త్ర, స్వచ్ఛపౌరుషకీర్తి 'సంయుక్త' సంచార మహిమ 'నెక్కటి' యైన మాన్యచరిత. గీ. పోల్పనీ 'పోలిక'కు దైవములును గలరె, 'సరస' మతిపాత్ర భక్తరంజనచరిత్ర, 'ప్రాస' నిర్భిన్న చండతరాసురేంద్ర, యలఘు యతిగణ్యా రఘురామ యఘవిరామ. 3 క-ద-లలో మాత్ర మున్నది.

ప్రాసములు.

క. భాసురము లగుచు సుకర
ప్రాసానుప్రాస దుష్కరప్రాసాంత్య
ప్రాస ద్విప్రాస త్రి
ప్రాసము లన షడ్విధములఁ బరగును [1]కృతులన్. 76

వ. అందు సుకరప్రాసం బన్నది సులభాక్షరములు ప్రాసం
బిడి చెప్పునది.[2]

క. పరమోపకార ధరణీ
సురవరసురభూజ [3]సుగుణసుందర తరుణీ
స్మరనిభ సుకరప్రాసం
బరుదుగఁ గృతులందు నొప్పు నభినుతచరితా! 78

వ. దుష్కరప్రాసం బన్నది విషమాక్షరంబులు ప్రాసం బిడి
చెప్పునది.

క. స్వఃకాంతాసమ యోషిదు
రఃకృతరతిచిహ్న దుష్కరప్రాసం బా
విఃకృత మగు నిట్లు సుపు
త్రః కులదీపక యనంగఁ దగుచు మహాత్మా! 80

వ. మఱి ద్విప్రాసం బన రెం డక్షరంబులు ప్రాసం బిడి చెప్పునది.

క. దోసంబు లేక వస్తు ని
వాసం బై వెలయఁ జెప్పవలయును ద్వంద్వ

1 ప-రేచా. 2 ఈ వచనము ద-లో లేదు. 3 ద-వణిజ.

ప్రాసం బుచితాక్షరవి
న్యాసంబుగఁ గృతుల రేచ నయ[1]తత్త్వనిధీ. 82

వ. మఱి త్రిప్రాసం బన మూఁ డక్షరములు ప్రాసం బిడి
చెప్పునది. 83

క. దానమున సత్యమున నభి
మానమునం బోల్ప నీసమానము ధరణిం
గాన మనం ద్రిప్రాసము
[2]దాన మనోహర మగును బుధస్తుతచరితా! 84

వ. మఱి యనుప్రాసం బన్నది ప్రాసాక్షరంబు పెక్కెడల
నిడి చెప్పునది. 85

క. విత్రస్తాఘపవిత్రచ
[3]రిత్ర జితత్రిదశవర ధరిత్రీసుతస
న్మిత్రాంబుజమిత్రగుణా
మత్ర యనుప్రాస మిదియ మల్లియరేచా! 86

వ. మఱి యంత్యప్రాసం బన్నది మొదటిపాదము కడపటియక్ష
రంబు నాలుగుపాదంబుల కడపట నిడి చెప్పునది. 87

క. జననుత భీమతనూజా!
సునయార్పితవిభవ[4]తేజ సుభగమనోజా!

1 ద- నయవినయ. 2 దానమనోహర మగు. 3 ద-రిత్రత్రిదశవరవర ధరిత్రీసుతస. 4 ద- విభవ రేచ.

వినుతవిశిష్టసమాజా !
యన నంత్యప్రాస మగు[1] నహర్పతితేజా ![2] 88

వ. మఱియుఁ బ్రాసాక్షరలక్షణవిశేషం బెట్టి దనిన ?[3] 89

క. వలసినచో ళకారములు డళ
[4]ములు మఱి ఋక్రాంతవర్ణములు ప్రాసము లై
యలవడు సత్కవికృతులకు
నిలుపం దగు వానిఁ దెలిసి నియతప్రీతిన్. 90

క. తాళము తాలము నాఁ జనుఁ
జోళుఁడు చోడుండు నాఁగ సొం పగుఁ గృతులన్
వ్యాళము వ్యాలము వ్యాడము
నోలిని సమరూఢిఁ బ్రాసయుక్తము లయ్యెన్. 91

గీ. భీకరాకారుఁ డయ్యు నభీకృతుండు
మేదురక్రోధి యయ్యు ననాదృతుండు
[5]పావనాత్మకుఁ [6]డయ్యు ఖలావృతుండు
నాఁగఁ బ్రాసములకు సమానంబు లెపుడు. 92

1 ద-ప్రాస మిది యహ. 2 ఇంతవఱకుఁ బ్రాసములను గూర్చిన పద్యములు క-డ-ద-బ-లలోమాత్ర మున్నవి. 3 ఈవచనమును దీనిపిదప వచ్చుపద్యములు మూఁడును క-డ-ద-లలోమాత్ర మున్నవి. ఈపద్యములు విన్నకోట పెద్దన్న కావ్యాలంకారచూడామణియందుఁ గూడఁ గన్పట్టుచున్నవి. కావున నిందుఁ బ్రక్షిప్తము లైనవేమో యని సంశయింపఁదగి యున్నది. 4 క-ములు మఱియును నేర్పవర్ణములు. 5 ద-పావకా. 6 ద-డయ్యునలా.

[1]గద్యము. ఇది[2] వాదీంద్రచూడామణిచరణసరసీరుహమధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైనకవిజనాశ్రయం బనుఛందంబునందు సంజ్ఞాధికారము.[3]

*

1 ప-ఇతి. 2 ద.వాగీంద్ర. 3 ప-ఇతి, కవిజనాశ్రయచ్ఛందంబునందు యతిచ్ఛందోఽధికారము సంపూర్ణము. డ-లో, సంజ్ఞాధికారమునకు బదులుగా యతిచ్ఛందోఽధికార మని యున్నది. బ-లో, ప్రథమాశ్వాస మని యున్నది.

శ్రీరస్తు

కవిజనాశ్రయము

[1]వృత్తాధికారము.

సమవృత్తములు

క. [2]పరమాత్మముఖారుణసర
సిరుహావినిర్గతసమస్తసిద్ధాక్షరపం
క్తి రసావహమృదుపదసుం
దరతరకృతిరచన లీవుతను దయ మాకున్. 1

క. [3]సమవృత్తములఁ జతుష్పా
దములం దొక్కక్షరము మొదలుగా నెక్కన్
గ్రమమున గణాక్షరంబులు
సమాన మై యిరువదాఱు ఛందములందున్. 2

1 ద-వియతిచ్ఛందో౽ధికారము. ఈ యధికారమునకు, క-ప-డ-ద-లు మాతృకలు. 2 డ-ద-లలో మాత్ర మున్నది. 3 క. సమవృత్తములఁ జతుష్పా, దముల నొకత్తరము మొదలు తలఁపఁగ నెక్కన్, గ్రమగణిత వృత్తములకును, సమమై చను నిరువదాఱు ఛందములందున్.

వ. [1]అవి యెవ్వి యనిన—ఉక్త, అత్యుక్త, [2]మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, [3]ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పఙ్క్తి, త్రిష్టుప్, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, [4]సంకృతి, అభికృతి, [5]ఉత్కృతి, యన నిట్లు సమవృత్తంబు లను నుత్తమరత్నంబులు పుట్ట నాకరం బైనసాగరవేలయుం బోలె నొప్పుచున్న యీయిరువదాఱుఛందంబుల వేఱువేఱ వివరించెద. 3

క. [6]వృత్తములకుఁ దగుపేళ్లును
వృత్తగణాక్షరము లెడల విశ్రమములు నా[7]
వృత్తార్థముననె చెప్పుదు
వృత్తసమూహంబు కృతుల వెలయుచు నుండన్. 4

వ. [8]ఉక్తాఛందంబునకు నొక్కక్షరంబు పాదంబుగా రెండువృత్తంబులు పుట్టె. అందు,

శ్రీయనువృత్తము.— శ్రీ
శ్రీర్
జే
యర్. 5

1 డ-అ దె ట్లనిన? 2 ద-ద-మధ్యమ. 3 ఉష్ణిహ. 4 ప-సుకృతి. 5 ప-ద-వ్యుత్కృతి. 6 ఈపద్యము-క-డ-ద-లలో స్థానాంతరముల నున్నది. 7 ప-విశ్రామములున్, వృత్తార్థములం జెప్పుదు. 8 ద-లో లేదు.

వ. అత్యుక్తాఛందంబునకు రెం డక్షరములు పాదంబుగా నా లుగువృత్తంబులు పుట్టె. అందు,

[1]శ్రీపెంపువృత్తము.—శ్రీపెం
ఖోపున్
బ్రాపున్
గాపున్. 6

వ. మధ్యాఛందంబునకు మూఁ డక్షరంబులు పాదంబుగా నెనిమిదివృత్తములు పుట్టె. అందు.

వినయవృత్తము.— వినయం
బునయం
బునయ
జ్ఞునకుఁ. 7

[2]మృగీవృత్తము.—
విన్మరే
ఘన్మృగీ
మున్మగాఁ
జిన్మయా. 8

[3]నారీవృత్తము.—
నారీవృ
త్తారంభం
బారున్మా
కారంబై. 9

1 దం.మధ్యమా. 2-3 బి.లో నున్నవి.

వ. ప్రతిష్ఠాఛందంబునకు నాలు గక్షరంబులు పాదంబుగాఁ బదు నాఱువృత్తంబులు పుట్టె. అందు,

బింబవృత్తము.— పంబి భకా
రంబు గకా
రంబునుగా
బింబ మగున్. 10

సుకాంతివృత్తము.—
జకారమున్
గకారమున్
సుకాంతి కొ
ప్పకుండునే. 11

[1]కన్యావృత్తము—పొత్తై గాగా
పత్తిం గన్యా
వృత్తం బయ్యెన్
జిత్తం బారన్.

వ. సుప్రతిష్ఠాఛందంబున కై దక్షరంబులు పాదంబుగా ముప్పది రెండువృత్తంబులు పుట్టె. అందు,

సుందరీవృత్తము.—చెందొ భకారం
బొంద గగంబుల్
సుందరి యన్నే
రందురు సూరుల్. 13

1 బి.లో నున్నవి.

ప్రగుణవృత్తము.—

సగణం బొందన్
గగముం జెందన్
ప్రగుణం బ న్పై
రగు నీధాత్రిన్. 14

అంబుజవృత్తము.—

ఇంబుల భకా
రంబును లగం[1]
బుం బొనరఁగా
నంబుజ మగున్.[2] 12

వ. గాయత్రీఛంధంబునకు నా అక్షరంబులు పాదంబుగా నఱువది నాలుగువృత్తంబులు పుట్టె. అందు,

విచిత్రవృత్తము.—యయంబుల్ విచిత్రా
హ్వాయం బయ్యె ధాత్రిన్. 16

తనుమధ్యావృత్తము.—

[3]చంచ త్తయము ల్భా
సించుఁ దనుమధ్యన్. 17

1 ద.బుం భొరయఁగా. 2 ఈపద్యము తరువాత క.డ.ద.లలో ఇది వాదీంద్ర...విరచితం బైన కవిజనాశ్రయం బనుఛందంబునందు యతి చ్ఛందోఽధికారము, అనుగద్యమును దరువాత, క. ఛందోదేవత బుధజన, వందిత గాయత్రి మధురవచనామృతని, ష్యందంబు మన్మ తోంచువు, నం దొందించునది గాత మానందముగాన్. అను పద్యము నున్నవి. 3 ప.లో లేదు. ద.లో.ఎంచం దయము ల్పాఁ.

[1]సురలతావృత్తము.—పరగ నయంబుల్
సురలత కొప్పున్. 18

[2]వసుమతీవృత్తము.— అందంబుగఁ దసల్
పొందుఁ వసుమతిన్. 19

వ. ఉష్ణిక్ఛందంబునకు నే డక్షరంబులు పాదంబుగా ౧౨౮ వృత్తంబులు పుట్టె. అందు,

విభూతివృత్తము.— శ్రీఫలావిభూతికిన్
రేఫపై జగం బగున్. 20

మదనవిలసితవృత్తము.—

మదనవిలసితం
బుదిత [3]ననగముల్. 21

కుమారలలితవృత్తము[4].—

కుమారలలిత కం
ద మాయె జనగముల్. 22

సురుచిరవృత్తము.—భాసుర భసగల్ రే
చా సురుచిర మయ్యెన్. 23

[5]మదరేఖావృత్తము.—

కోపొందఁ మసగంబుల్
ప్రాపించుఁ మదరేఖన్. 24

1 ప.లో లేదు. 2 బ.లో నున్నది. 3 ద.బదియు వనగముల్. 4 ద. కుమారవిలసితము. కుమారవిలసితం, బుమాప జనగలన్. 5 బ.లో నున్నది.

వ. అనుష్టుప్ఛందంబున కెనిమిది యక్షరంబులు పాదంబుగా ౨౫౬ వృత్తములు పుట్టె. అందు,

విద్యున్మాలావృత్తము.—

ఉద్యన్మాగాయుక్తం బైనన్
విద్యున్మాలావృత్తం బయ్యెన్. 25

చిత్రపదవృత్తము.—సద్విధిఁ జిత్రపదం బౌ
భద్వయగద్వయ మొప్పన్. 26

మాణవకవృత్తము.—

మాణవకాఖ్యం బగు న
క్షీణ భతంబు ల్లగముల్. 27

ప్రమాణీవృత్తము.—అగుర్ జకార రేఫలున్
లగంబునుం బ్రమాణికిన్. 28

సమానీవృత్తము.— ఇంబుగా రజంబు వకా
[1]రంబు గా సమాని యగున్. 29

సింహరేఖావృత్తము.—

[2]శ్రీరజంబుపై గగంబుల్
చేర సింహరేఖ యయ్యెన్. 30

వ. బృహతీఛందంబునకుఁ దొమ్మిది యక్షరంబులు పాదంబుగా ౫౧౨ వృత్తంబులు పుట్టె. అందు,

భుజగశిశురుతవృత్తము.—

భుజగశిశురుత మాఁ బె
న్నిజముగ ననయముల్ గాన్. 31

1 ద-రంబునున్ సమాని కగున్. 2 ద-వేరజంబుపై గగంబుల్.

హాలముఖీవృత్తము.—

చిత్తజోపమ హాలముఖీ
వృత్త మయ్యెను రనసలన్. 32

ఉత్సుకవృత్తము.—

సుందర మై భభరంబు లిం
పొందిన నుత్సుక మై చనున్. 33

భద్రకవృత్తము.—

విద్రుతాఘ రనరంబులన్
భద్రకం బగు ధరిత్రిపై.[1] 34

య తి ని య మ ము

[2]క. వెలయ నిటఁబట్టి వళ్లిడ
వలయును విశ్రమము నిలుపనలయును గబ్బం
బులఁ గావున నే నెయ్యెడ
నిలిపితి నయ్యెడల నెఱిఁగి నిలుపుఁడు వానిన్. 35

1 ద-లో నీపద్యముతరువాత "ఇది వాదీంద్రచూడామణి...విరచితచ్ఛందోఽధికారము సంపూర్ణము" అని యున్నది. 2 బ-లో, "క. ఇట నుండి వళ్ళు విశ్రమ, ఘటనలఁ గల్పింపవలయుఁ గబ్బంబుల నె, చ్చట నే నిలిపితి బుధు లచ్చటఁ దగుఁ బరికించి నిలుప శాస్త్రప్రౌఢిన్. క. వృత్తము లకుఁ దగు పేళ్ళును, వృత్తగణాక్షరము లెడను విశ్రామంబుల్, వృత్తార్థము నన చెప్పుదు, వృత్తసమూహజ్ఞు లెల్ల వేడుకఁ బొగడన్. ఇది మొదలుగా యతులు గలవు." అని యున్నది.

వ. పఙ్క్తిచ్ఛందంబునకుఁ బది యక్షరంబులు పాదంబుగా ౧౦౨౪ వృత్తంబులు పుట్టె. అందు,

రుగ్మవతీవృత్తము.—

వాగ్మి! భమప్రవ్యక్తి సగంబుల్
రుగ్మవతీ సద్రూపక మయ్యెన్. 36

మత్తావృత్తము.—

మత్తావృత్తం బగు మభసం బు
ద్యత్తేజస్వీ! గయుతము గాఁగన్. 37

మయూరసారివృత్తము.—

పన్నగా రిజంబుపై రగంబుల్
సన్నుతా! మయూరసారిఁ జెప్పున్. 38

[1]శుద్ధవరాట్టీవృత్తము.—

[2]సంబుద్ధిక్ మసజంబుతోఁ గకా
రం బై శుద్ధవరాటి నాఁ జనున్. 39

పణవవృత్తము.—

యత్నం బై మనయగముల్ వాక్ప్రీ
పత్నీవల్లభ! పణవం బయ్యెన్. 40

వ. త్రిష్టుప్ఛందంబునకుఁ బదునొకం డక్షరములు పాదంబుగా ౨౦౪౮ వృత్తంబులు పుట్టె. అందు,

శాలినీవృత్తము.—

[3]వంద్యశ్రీసంసేవ్యవత్సా! మతాగా
నింద్యం బై నన్ శాలినీనామ మయ్యెన్. 41

1 ద-శుద్ధవిరాటి. 2 ద-సంబుద్ధీ. 3 ద-పద్యశ్రీసంసేవితా భామ తాగా, వేద్యం బైనన్ శాలినీవృత్త మయ్యెన్.

ఇంద్రవజ్రావృత్తము.—

ఇత్తాజగాసంగతి నింద్రవజ్రా
వృత్తం బగున్ సన్నుతవృత్త రేచా! 42

ఉపేంద్రవజ్రావృత్తము.—

సపద్మపద్మా[1]! జతజల్ గగం బీ
యుపేంద్రవజ్రాఖ్యము నొప్పుఁ జెప్పన్. 43

రథోద్ధతవృత్తము.—

నందితప్రియ! రనంబుపై రవం
బొంది వచ్చిన రథోద్ధతం బగున్. 44

చంద్రికావృత్తము.—

ననరవము వినమ్రవిద్విషా!
జినమతహిత! చెప్పుఁ జంద్రికన్. 45

స్వాగతవృత్తము.—

స్వాగతం బగు లసద్గుణలక్ష్మీ
భాగభోగి! రసభల్ గగయుక్తిన్. 46

కాంతావృత్తము.—

సారప్రభవాద్య! తజావము లా
కారస్మర! పొందినఁ గాంత యగున్. 47

శ్యేనీవృత్తము.—

శ్యేనికిన్ రజంబు చెందఁగా రవం
బానతారి! పొందు నంద మొందఁగాన్. 48

1 ద-జపాఢ్యరేచా.

వాతోర్మివృత్తము.—

వారశ్రీవల్లభ ! వాతోర్మికి నా
ధారం బయ్యెన్ మభతంబుల్ లగమున్. 49

[1]తోధకవృత్తము.—

శ్రీయుత ! భత్రయసేవ్యగగంబుల్
తోయజలోచన ! తోధక మయ్యెన్. 50

వ. జగతీఛందంబునకుఁ బండ్రెం డక్షరంబులు పాదంబుగా ౪౦౯౬ వృత్తంబులు పుట్టె. అందు,

భుజంగప్రయాతవృత్తము.—

జగద్గీతకీర్తీ ! భుజంగప్రయాతం
బగున్ రేచనా ! యద్వయద్వంద్వ మైనన్. 51

తోటకవృత్తము.—

తుదిదాఁక సకారచతుష్కముగా
విదితంబుగఁ దోటకవృత్త మగున్. 52

ఇంద్రవంశవృత్తము.—

సన్మానదానా ! తతజంబు రేఫతో
విన్మింద్రవంశాహ్వయవృత్త మై చనున్. 53

వంశస్థవృత్తము.—

సముజ్జ్వలాంగా ! జతజంబు రేఫతో
సమర్ప వంశస్థసమాహ్వయం బగున్. 54

ద్రుతవిలంబితవృత్తము.—

ద్రుతవిలంబితదుష్కరవృత్త మ
ప్రతిమ మయ్యె నభారగణంబులన్.

1 ద-ఖ-తోదకవృత్తము .దోధక మని కొంద ఱందురు.

[1]తోదకవృత్తము.—

జలరుహవక్త్ర ! నజాయుగణంబుల్
వెలయఁగఁ దోదకవృత్తముఁ జెప్పున్. 56

స్రగ్విణీవృత్తము.—

వాగ్వధూవల్లభా! వార్ధిరేఫావళిన్
స్రగ్విణీవృత్తవిశ్రామముల్ ధాత్రిపై. 57

జలధరమాలావృత్తము.—

మారాకారా! జలధరమాలావృత్తా
కారం బయ్యెన్ మభసమకల్పం బైనన్. 58

[2]ప్రియంవదావృత్తము.—

నయుతమై నెగడినం బ్రియంవదా
హ్వాయ మగున్ భజరవర్గ మిమ్మహిన్. 59

ప్రమితాక్షరవృత్తము.—

అమరంగఁ జేయు సజసావళితోఁ
బ్రమితాక్షరాఖ్యము నపారగుణా ! 60

జలోద్ధతగతివృత్తము.—

జలోద్ధతగతిన్ జసంబుల జసం
బు లొంది యెఱుఁగింపు భూజనుతా![3] 61

1 క-ద-లలో నోదక. 2 ద-ప్రియావరా. 3 క-భోజనినుతా.

[1]విశ్వదేవీవృత్తము.—

విద్వద్వందోద్యద్వృత్త! విన్మద్వయంబుల్
యద్వంద్వంబుల్ గావించు నవ్విశ్వదేవిన్. 62

వ. అతిజగతీఛందంబునకుఁ బదుమూఁ డక్షరంబులు పాదంబుగా
౮౧౯౨ వృత్తంబులు పుట్టె. అందు,

ప్రహర్షిణీవృత్తము.—

నీతిజ్ఞస్తుత! ధరణిన్ బ్రహర్షిణీ వి
ఖ్యాతంబుల్ మనజరగంబు లంబుజాస్యా! 63

[2]రుచిరవృత్తము.—

అనంగసన్నిభ! రుచిరాహ్వయం బగున్
ఘనంబుగా జభసజగంబు లొందినన్. 64

[3]మత్తమయూరవృత్తము.—

అన్వీతోద్యద్వాఙ్నిలయా! మత్తమయూరం
బన్వృత్తం బయ్యెన్ మతయంబుల్ సగయుక్తిన్.

మంజుభాషిణీవృత్తము.—

జగదేకమిత్ర! సజసంబుపై జగం
బగు మంజుభాషిణికి నంద మొందఁగాన్. 66

1 ద-లోఁ లేదు. క-ద-లలో దీనితరువాత నాశ్వాసాంతగద్యమును, పిదప "క. మందరధరనిభనిఖిల, చ్ఛందోఽర్ణవ పారగుండు సత్కవులకు నీ ఛందోలక్షణ మందఱ, బొందఁగ నాకవిజనాశ్రయం బొనరించెన్." అనుపద్యము నున్నవి. ఈపద్యము ద-లోఁగూడ నున్నది. 2 3 క-ద-బ-లలో మాత్ర మున్నవి.

[1]జలదవృత్తము.—

ఆభరణంబుపై భగురు వైనఁ గవీం
ద్రాభరణీయమాన! జలదాఖ్య మగున్. 67

[2]ప్రభాతవృత్తము.—

మొనసి నజారగముల్ సనం బ్రభాతం
బనియెడువృత్త మనంగసన్నిభాంగా! 68

వ. శక్వరీఛందంబునకుఁ బదునాలు గక్షరంబులు పాదంబుగా
౧౬౩౮౪ వృత్తంబులు పుట్టె. అందు,

వసంతతిలకవృత్తము.—

సారంబుగాఁ దభజజంబు వసంతరాజా
కారా! వసంతతిలకం బగు గాయుతంబై. 69

[3]పరాజితవృత్తము.—

ననరసలగముల్ పెనంగిన సద్యశో
ధన! వినుము పరాజితం బగు రేచనా! 70

[4]వనమయూరవృత్తము.—

నందితగుణా! భజసనంబులు గగం బిం
పొంది చనఁగా వనమయూర మగుఁ బేర్మిన్. 71

ప్రహరణకలితవృత్తము.—

[5]ప్రహరణకుశలా! ప్రహరణకలితా
సహజము అవఁగాఁ జను ననభనవల్. 72

1 క-చ-డ-బ-లలో నున్నది. 2 క-చ-ద-లలో నున్నది. 3 చ-ద-లలో అపరాజితము. 4 క-చ-ద-లలో నున్నది. 5 ద-ప్రహరణకలితం.

అసంబాధవృత్తము.—

[1]సారప్రజ్ఞాంభోనిధిపురుష ! యసంబాధా
కారాన్వితం బై చను మతనసగాయుక్తిన్. 73

భూనుతవృత్తము.—

శ్రీనివాస ! రసభావలిఁ జెంది గగంబుల్
భూనుతంబుగ నొడంబడి భూనుత మయ్యెన్. 74

[2]సుందరవృత్తము.—

సుందరరూపసమేత ! సుందరవృత్త మిం
పొందుచు భారసవంబు లొంది బెడం గగున్. 75

వ. అతిశక్వరీఛందంబునకుఁ బదునై దక్షరంబులు పాదంబుగా ౩౨౭౬౮ వృత్తంబులు పుట్టె. అందు,

[3]మణిభూషణశ్రీవృత్తము.—

శ్రావకాభరణ ! శుభ్రయశా ! మణిభూషణ
శ్రీ వెలుంగు రనభార విశేషగణంబులన్. 76

అలసగతివృత్తము.—

[4]పొలసి నసనంబు భయముల్ వెలయఁగా నిం
దలసగతి నొందుఁ గృతియందు నుతియందున్. 77

1 ద-సారప్రాగంభోనిధి. 2 ద-లో నున్నది. 3 ప-లో లేదు. 4 ద-మొలచి.

వ. *అష్టిఛందంబునకుఁ బదియాఱు అక్షరంబులు పాదంబుగా ౬౫౫౩౬ వృత్తంబులు పుట్టె. అందు,

పద్మవృత్తము.—

నభజజంబులు జగంబుఁ బెనంగి యతు ల్దిశా[1]
ప్రభవ మై కవిజనాశ్రయ! పద్మ మనం జనున్. 73

ప్రియకాంతావృత్తము.—

నయనయసంబుల్ గురువు పెనంగం బ్రియకాంతా
హ్వాయ మగు శిష్టామరతరువా! దిగ్యతి యైనన్.[2] 79

చంద్రశ్రీవృత్తము.—

కవీంద్రేంద్రద్యుమ్నజా! యమనసరగప్రాప్త మైనన్
గవీంద్రుల్ చంద్రశ్రీ యనిరి యతిగా రుద్రసంఖ్యన్.

మేదినీవృత్తము.—

నజభజముల్ రగంబులఁ బెనంగి దిగ్విరామ
ప్రజనిక లొప్పు మేదినికిఁ బంకజోపమాస్య ! 81

పంచచామరవృత్తము.—

[3]కసద్యశా! జరంబుతో జకారముల్ రజంబులున్
జనన్ గకారయుక్తిఁ బంచచామరం బగున్ ధరన్.

[4]మదనదర్పవృత్తము.—

శ్రీభసజరజల్ గయుక్తిఁ జెంది వచ్చినం గుమా
రాభ! మదనదర్ప మయ్యె నబ్జభూవిరామమై. 83

* ఇచ్చటనుండి యతిస్థానము వక్కాణింపఁబడినది. 1 ద-యతిన్ దశా. 2 ద-శిష్టాదగత దశావిశ్రమ మైనన్. 3 ప-చ-లలో 'జరల్ జరల్ జగంబు గూడఁజాలి రేచనా నిధి, స్ఫురద్విరామ మై ధరిత్రిఁ బొల్చుఁ బంచ చామరన్.' అని యున్నది. 4 బ-లో మాత్ర మున్నది.

వ. అత్యష్టిఛందంబునకుఁ బదియే డక్షరంబులు పాదంబుగా ౧౩౧౦౭౨ వృత్తంబులు పుట్టె. అందు,

శిఖరిణీవృత్తము.—

పురారాతిస్ఫూర్తీ! యమనసభవంబుల్ పెనఁగి సుం
దరం బై నగ్ రేచా! శిఖరిణి యగుగ్ ద్వాదశయతిన్.

[1]సుగంధివృత్తము.—

భాసురంబుగా రజద్వయంబుపై రవంబు గూడఁగా
నాసుగంధికిగ్ దిశావిరామ మంచితం బగుగ్ ధరన్.

హరిణీవృత్తము.—

నసమరసవప్రోక్తం బై రుద్రనవ్యవిరామ మిం
పెసఁగ హరిణీవృత్తం బయ్యెగ్ గవీంద్రజనాశ్రయా!

[2]పాలాశదళవృత్తము.—

కదియఁగ ననననసగగములకును బాలా
శదళ మనఁ జనునది దశమయతియుఁ గాఁగన్. 87

మందాక్రాంతావృత్తము.—

కాంతాకాంతా! మభనతతగా కాంతి సంక్రాంతి [3]మందా
క్రాంతం బన్నే రమరు దశమాశ్రాంతవిశ్రాంత మైనన్. 88

నర్కుటవృత్తము.—

నజభజజల్ వకారము పెనంగిన నర్కుటకం
బజితగుణాన్వితా! యతి దిశాన్విత మై పరగున్. 89

1 ఖ-లో మాత్ర మున్నది. 2 చ-లోమాత్ర మున్నది. దీని క్రిందే త్వరితపదగతి యను నామాంతరముగూడఁ గలదు. 3 చ-ఛ-సంకాశ.

[1]పృథ్వీవృత్తము.—

ప్రియం బగుచు రుద్రవిశ్రమము పృథ్వికాసంజ్ఞికా
హ్వాయం బగు జసంబుతో జసయవంబులుగ్ గూడినన్.

వ. ధృతిచ్ఛందంబునకుఁ బదునెనిమిది యక్షరంబులు పాదంబుగా ౨౬౨౧౪౪ వృత్తంబులు పుట్టె. అందు,

కుసుమితలతావేల్లితవృత్తము.—

అశ్రాంతత్యాగాన్విత! మతనయాయంబులగ్ రుద్రసంఖ్యా
విశ్రాంతం బై నగ్ గుసుమితలతావేల్లితావృత్త మయ్యెన్.

మత్తకోకిలవృత్తము.—

శ్రావకాభరణాంక! విగ్ రసజాభరేఫల దిగ్విరా
మావహంబుగ మత్తకోకిల యండ్రు దీనిఁ గవీశ్వరుల్. 92

[2]అతివినయవృత్తము.—

ననలు గలయఁగ ననలనసయుతము లగుచుగ్
దనరు నతివినయ కివి దశమయతి కృతులన్. 93

[3]త్వరితపదగతివృత్తము.—

సరసిరుహాభవసదృశచతుర! నననగాయల్
త్వరితపదగతి కమరు దశమయతియుఁ గాఁగన్. 94

వ. అతిధృతిచ్ఛందంబునకుఁ బందొమ్మిది యక్షరంబులు పాదంబుగా ౫౨౪౨౮౮ వృత్తంబులు పుట్టె. అందు,

శార్దూలవిక్రీడితవృత్తము.—

సారాచారవిశారదా! యినయతిగ్ శార్దూలవిక్రీడితా
కారం బై మసజమ్ము లిమ్ముగ సతాగప్రాప్త మై చెల్వగున్.

1 క-ఖ-లలో మున్నది. 2 క-లోమాత్ర మున్నది. 3 క-ఖ-లలో మాత్ర మున్నది.

మేఘవిస్ఫూర్జితవృత్తము.— [ఖ్యం

మృగేంద్రోద్యచ్ఛౌర్యా! యమనసముల్ మేఘవిస్ఫూర్జితా

బగు న్మీఁదన్ రాగంబొడఁబడిన సూర్యాంకవిశ్రాంత మైనన్.

తరలవృత్తము.—

ప్రవరరుద్రవిరామయుక్తి నభంబులున్ రసజాగముల్

గవిజనాశ్రయ! పొంది యందముగా మహిన్ దరలం బగున్.

చంద్రకళావృత్తము.—

శ్రావకాభరణాంక! దిశావిశ్రామముతోడ రసాతముల్

జావిలగ్న గకారయుతం బై చంద్రకళాహ్వయ మై చనున్.

భూతిలకవృత్తము.—

భారసజాగగణంబులన్ గుచభారసన్నమనఘామఖాం

భోరుహభాస్కర! రుద్రయుగ్యతిఁ బూని భూతిలకం బగున్.

[1]శుభికావృత్తము.—

సూరిస్తుత్యా! మభనసవిలసితసూర్యయతిన్ శుభికా

కారం బై యెల్లకృతుల వెలయును గల్పితభాగలచేన్. 100

వ. కృతిచ్ఛందంబున కిరువది యక్షరంబులు పాదంబుగా

౧౦౪౮౫౭౬ వృత్తంబులు పుట్టె. అందు,

మత్తేభవిక్రీడితవృత్తము.—

స్మయదూరా! విలసత్త్రయోదశయతిన్ మత్తేభవిక్రీడితా

హ్వాయ మయ్యెన్ సభరంబులున్ నమయవవ్రాతంబులున్

గూడినన్.

1 బ-లోమాత్ర మున్నది.

ఉత్పలమాలావృత్తము.—

భానుసమాన! వి న్భరనభారలగంబులఁ గూడి విశ్రమ

స్థానమునందుఁ బద్మజయుతంబుగ నుత్పలమాల యై చనున్.

అంబురుహావృత్తము.—

శ్రీరమణీప్రియ! మల్లియరేచ! విశిష్టకల్పమహీజ! భా.

భారసవంబుల నంబురుహం బగు భానువిశ్రమయుక్త మై.

[1]ఖచరప్లుతవృత్తము.—

అమితసాహస! రుద్రవిరామాయత్తము లైన నభామసా

నము లగున్ ఖచరప్లుతనామవ్యక్తి నియుక్త సమేత మై. 104

[2]ప్రభాకలితవృత్తము.—

వెలయు నజాభరసంబులున్ రవివిశ్రమంబులునుం బ్రభా

కలితకు నొప్పు నగ్యణపుణ్యా! లగంబుమీఁద ధరన్ గృతిన్.

వ. ప్రకృతిచ్ఛందస్సున కిరువదియొక్క యక్షరంబులు పాదం

బుగా ౨౦౯౭౧౫౨ వృత్తంబులు పుట్టె. అందు,

స్రగ్ధరావృత్తము.—

శ్రీమన్మూర్తీ! మకారాశ్రితరభనయయాసేవ్య మై సానుమద్వి

శ్రామం బై సానుమద్విశ్రమమునమరఁగా స్రగ్ధరావృత్త మయ్యెన్.

చంపకమాలావృత్తము.—

నజభజజల్ జరేఫలు పెనంగి దిశాయతితోడఁ గూడినన్

[3]ద్రిజగదభిస్తుతా! బుధనిధీ! విను చంపకమాల యై చనున్. 107

1 ద-ఖచప్లుతము. 2 క-ద-లలో నున్నది. బ-లో దీనికే భంగ్యంతరముగా లఘుప్రభాకలితవృత్తము గలదు. అమర నజాభరసంబులున్ లగమందు సూర్యవిరామమున్, గొమరుగఁ జెందు నవేందుమౌళి లఘుప్రభాకలితాఖ్యకున్. 3 ద-ద్రిజగదభీష్టదా.

¹లాటీవిటవృత్తము.—

సససామతయంబులు సూర్యయతిశ్రవ్యంబై లాటీవిటవృత్తం
బసమానయశా!నుతమానగుణా! యాశ్చర్యాన్వితంబగుధాత్రిన్.

వనమంజరీవృత్తము.—

నయుతజకారచతుష్క-భ రేఫగణత్రయోదశవిశ్రమా
శ్రయ మగు నవ్వనమంజరి రేచన ! సర్వశాస్త్రవిశారదా !

మణిమాలావృత్తము.—

కదియంగమూఁడుసజముల్ సకారయుతమైదిశాఖ్యయతిగా
మదనానుకారి! నిఖిలాగమజ్ఞ! మణిమాల యండ్రుసుకవుల్

²కరిబృంహితవృత్తము.—

మూఁడుభనములుగూడి రగణముమట్టికొనఁగరిబృంహితం
బొడవనము నిజార్థమునఁ గలయుం ద్రిదశయతి సర్కలన్.

వ. ³ఆకృతిచ్ఛందంబున కిరువదిరెం డక్షరంబులు పాదంబుగా
౪౧౯౪౩౦౪ వృత్తంబులు పుట్టె. అందు,

మహాస్రగ్ధరావృత్తము.—

అసదుద్యత్కీర్తివల్లీ లలితగుణగణాలంకృతాంగా! సతాన
స్సరాగంబుల్ మహాస్రగ్ధరకువసుమునిస్థానవిశ్రాంతినొప్పున్.

⁴సుభద్రకవృత్తము.—

మందరభృత్సమాన! నిఖిలాగమజ్ఞ! వెలయంగరుద్రయతితో
నందముగాభసంయుతరనత్రయాగ్రగురువై సుభద్రకమగున్.

---

1. [illegible] 2 బ-లో మాత్ర మున్నది. 3. క-ఆతికృతి 4. చ-ద-బ-లలో దీనికిఁ జంద్రక మను పే రున్నది.

మానినీవృత్తము.—

కారకముల్ క్రియ గన్గొన నేడు భ
కారము లొక్క- గకారముతో
గౌరవమై చనఁగా యతి పంద్రెటఁ
గల్గిన మానిని కామనిభా ! 114

¹తురగవృత్తము.—

నననన సజములను జగము దుద నాటుకొల్పిన రేచనా !
చనుఁ దురగ మన జగతి నిది మనుసంప్రయుక్తవిరామ మై.

వ. వికృతిచ్ఛందంబున కిరువదిమూఁ డక్షరంబులు పాదంబుగా
౮౩౮౮౬౦౮ వృత్తంబులు పుట్టె. అందు,

అశ్వలలితవృత్తము.—

నజగణముల్ భజద్వయముతోఁ బె
నంగి భవయుక్తమై ధరణి సూ
ర్యజ మగువిశ్రమం బమరియున్న
నశ్వలలిత మ్మగుఁ గుణనిధీ ! 116

కవిరాజవిరాజితవృత్తము.—

క్రమమున నొక్క- నకారము నాఱు జ
కారములుం బరగంగ వకా
రమును నొడంబడి రాఁ గవిరాజవి
రాజిత మన్నది రామనిభా ! 117

---

1 బ-లో మాత్ర మున్నది.

వ. [1]సంకృతిచ్ఛందంబున కిరువదినాలు గక్షరంబులు పాదంబుగా
౧౬౭౭౭౨౧౬ వృత్తంబులు పుట్టె. అందు,

సరసిజవృత్తము.—

మారాకారా! చారుచరిత్రా!
మతయనననస [2]మహియతిరచనన్
సారం బైనన్ సూరికవీంద్రుల్
సరసిజ మని వినఁ జదివిరి సభలన్.[3]

క్రౌంచపదవృత్తము.—

పంచశరాభా! సంచితపుణ్యా!
భమసభననయపరిమిత మైనన్,[4]
క్రౌంచపదాఖ్యం బంచిత మయ్యెన్
గ్రమయతి దశవసుకలితము గాఁగన్.[5] 119

వ. [6]అభికృచ్ఛందంబున కిరువదియై దక్షరంబులు పాదంబుగా
౩౩౫౫౪౪౩౨ వృత్తంబులు పుట్టె. అందు,

బంధురవృత్తము.—

అమరఁగ నననసభభభగయుతం
బై తిథివిశ్రమ మొంది చనన్
ప్రముదితకువలయ! పరహితచరితా!
బంధుర మన్నది వృత్త మగున్. 120

1 చ-సత్కృతి. ప-సుకృతి. 2 క-ద- మహితపురచవన్. 3 చ-ద-ద- మొదలన్. 4 క-ప- పరివృత మైనన్. 5 ప-రసదశకలితము గాఁగన్. 6 క-లో నీఛందమ్సు లేదు.

భాస్కరవిలసితవృత్తము.—

భాస్కరసదృశసముజ్జ్వలతేజా!
భాసుర భనజయభననసగంబుల్
భాస్కరవిరమణబంధుర మైనన్
భాస్కరవిలసిత మనిరి కవీంద్రుల్. 121

[1]జలదరవవృత్తము.—

నననననలు నసల నొడఁబడి
నయవినయనిధి! వినుము రే
చన! మనుయతిని నిలుపఁగ మహిని
జలదరవ మగు గురువుతోన్. 122

వ. [2]ఉత్కృతిచ్ఛందంబున కిరువదా అక్షరంబులు పాదంబుగా
౬౭౧౦౮౮౬౪ వృత్తంబులు పుట్టె. అందు,

భుజంగవిజృంభితవృత్తము.—

[3]ధీరాసారత్వోదారత్వస్థిరగుణ! వసు
దశమయతిన్ భుజంగవిజృంభితా
కారం బారంగాఁ దోఁచున్ సంగతమమతన
ననరసకార మై వయుతంబుగాన్. 123

2 బ-లో మాత్ర మున్నది. 2 ద-వ్యుత్కృతి. 3 ద-ధీరాధార త్వోదారత్వాదృత.

మంగళమహాశ్రీవృత్తము.—
శ్రీమహిత ! లోకహిత ! శిష్టజనసేవిత !
విశిష్టగుణ ! మంగళమహాశ్రీ
[1]నామ మగు నబ్భజసనంబులకడన్
భజసనంబులు గగంబులు పెనంగన్. 124

[2]క. కమనీయం బగు నీక్రియ
సమవృత్తము లిరువదాఱుఛందంబుల నీ
క్రమమున మల్లియరేచన
రమణీరమణీయరమణరమణుఁడు చెప్పెన్. 125

ఉద్ధరమాలావృత్తములు

క. పరఁగఁగ నిరువదియాఱ
క్షరముల కగ్గలము చెప్పఁగాఁ బాదము లు
ద్ధరమాలావృత్తము లై
పరగు లయగ్రాహి లయవిభాతి యనంగన్. 126

1 ద-నామమునకుఁ భజననంబులు పెనఁగు వసునామయతి శెట్టిగఁ దుదిన్ గాన్. 2 ఈపద్యముపిదపఁ జాలప్రతులలో నీక్రిందిపద్య మున్నది. చ. ఒగిఁ బదుమూఁడు కోటులను నొప్పగ నల్వదిరెండు లక్షలున్, దగఁ బదియేడు వేలు విదితంబుగఁ దా నట నేడునూటిపై, నగణితవైభవా! యిరువదాఱగుసంఖ్యఁ జెలంగి యొప్పెడున్, సగుణిత యిర్వదాఱు నగఛందదములన్ సమపాదవృత్తముల్. ద-లో 3, 4 పాదములు. అగణితవైభవా ! యిరువదాఱగు సన్నుతపాదవృత్తముల్, జగమున నెన్నిచూడఁగ విశాలయశోనిధి రేచధీమణీ !

లయగ్రాహివృత్తము.—
[1]ఇం బడరఁగా భజసనంబులకడన్ భజస
నంబులు భకారము నొడంబడి లయగ్రా
హిం బరగఁ జెప్పు కలశం బిడినయట్ల యగ
ణంబు కృతిమీఁద నమరుం బరహితార్థీ ! 127

లయవిభాతివృత్తము.—
నసననసనంబులును నసననసగంబులును
నెసఁగఁ గృతి పాదముల రసికతను జెప్పన్,
గుసుమశరవత్సుభగ ! యసదృశగుణా ! వినుత
రస ! లయవిభాతి యని రసమసుకవీంద్రుల్. 128

త్రిభంగివృత్తము.—
ననననలును ససభమలును సగయుక్తము లైనన్
మృదు వైనన్ బ్రస్తుత మైనన్
వనరుహభవనిభ ! మన మలరఁ ద్రిభంగిని జెప్పన్
వడి దప్పన్ బ్రాసము లొప్పున్. 129

[2]లయహారివృత్తము.—
పదునొకఁడునగణములతుద సగణమును గురువుఁ
గదిసి మృదుపదరచన నొదవి క్రియఁ బ్రాసా[3]
స్పదనిరతి ననుపఁ దగు నది సుకవివరులు పొగ
డుదు రసమబహుకృతుల విదితలయహారిన్. 130

1 ద-లో లేదు. 2 ద-లయవిహారి. 3 ద-వాచా,

దండకలక్షణము.—

అమరంగ ననహంబులం[2]దాదిగా నొండె, కాదేని నాదిన్
దకారంబుగా నొండె, లోనన్ దకారంబు లిమ్మైఁ గకారావ
సానంబుగాఁ జెప్పినన్, దండకం బండ్రు దీనిం గవీంద్రుల్ జగ
ద్గీతకీర్తీ!పురారాతిమూర్తీ! సదాచారవర్తీ! సముద్యద్గుణార్థీ!
వణిగ్వంశచూడామణీ! బంధుచింతామణీ! శిష్టరక్షామణీ!
సుందరీవశ్యవిద్యామణీ! రేచనా! కావ్యసంసూచనా[3]! 131

అర్ధసమవృత్తములు

[4]క. కమలాధీశుఁడు రేచన
కమలాసనకమలనాభకమలాప్రియవృ
త్తముల మహత్త్వము తేజ
స్సమేతుఁ డొనరించు నర్ధసమవృత్తములన్. 132

[5]క. ఆదిద్వితీయవిలస
త్పాదంబుల వేఱువేఱుభంగుల నిడ న
ప్పాదములఁ బోలఁ దక్కిన
పాదము లర్ధసమవృత్తపద్ధతి యొప్పున్. 133

1 ప.లో లేదు. 2 ప.అమరంగ ననహంబులన్. 3 డ-త్యాగవై రోచనా. క- చ- లలో దండకాంతమునఁ బ్రకరణాంతగద్య మున్నది. డ-లో "ఇది స్వస్థానపరస్థానవృత్తాధికారము" అని యున్నది. 4 క-ద- లలోమాత్ర మున్నది. 5 క - ప - ద -లలో నున్నది.

వ. అర్ధసమవృత్తంబు లన్నవి స్వస్థానార్ధసమవృత్తములు, పర
స్థానార్ధసమవృత్తములు నా రెండుదెఱంగు లయ్యె. స్వస్థా
నార్ధసమవృత్తము లన్నవి యుక్తాదిషడ్వింశతిచ్ఛందంబు
లలో నొక్కఛందంబున మొదలిపాదంబును [1]రెండవపాదం
బును మూఁడవపాదంబును నొక్కవృత్తముగా వ్యత్యా
సము చేసి చెప్పునవి. మఱి పరస్థానార్ధసమవృత్తము లన్నవి
మొదలిపాదంబును మూఁడవపాదంబును నొకఛందంబున
రెండవపాదంబును నాల్గవపాదంబును నొక్కఛందంబునఁ
జెప్పునవి.

స్వస్థానార్ధసమవృత్తములలో—

నారీప్లుతవృత్తము.—

[2]వారశ్రీసంసేవ్యవక్షా! మతాగా
కారంబు నిత్తాజగగస్వరూపం
బారంగం బూర్వాపరార్ధంబు లైనన్
నారీప్లుతం బన్నది నామ మయ్యెన్. 134

1 ద - నాఛందంబున నొక్కవృత్తంబున రెండవపాదంబును మూఁడవపాదంబును నాల్గవపాదంబును నిట్లు వ్యత్యాసముగాఁ జేసి చెప్పునది. మూలము స్పష్టముగా లేదు. వృత్త మంతయు నొకఛందమునకే చేరి యుండి బేసిపాదము లొకవృత్తమునకును సరిపాదములు వే ఱొకవృత్తమునకును సంబంధించి యున్నచో నది స్వస్థానార్ధసమవృత్త మగు నని భావము. 2 క - ప - ద - లలో నున్నది. ఈవృత్తము త్రిష్టుప్ఛందములోనిది. బేసిపాదములు శాలినీవృత్తలక్షణమునకును సరిపాదము లింద్రవజ్రవృత్తలక్షణమునకును సరిపడును.

రతిప్రియవృత్తము.—

[1]ఖ్యాతం బై మనజరగవ్రజంబుతో సం
గతంబుగా జభసజగంబు లూర్జిత
శ్రీతస్త్రీప్రముదితచిత్త! చిత్తజాభా!
రతిప్రియం బనిరి తిరంబుగాఁ గవుల్. 135

[2]అజితప్రతాపవృత్తము.—

సజసాగణాళివికసన్నవనీ
రజముఖా! నభజరవ్రజంబుతో
నజితప్రతాప కుభయార్ధము లై
నిజముగాఁ దగు ననుం దిరంబు గాన్. 136

పరస్థానార్ధసమవృత్తములలో—

కోమలీవృత్తము.—

జననుతకీర్తి! నజాయగణంబుల్
ఘనంబుగా జభసజగవ్రజంబుతో

1 క - శ - లలో మాత్ర మున్నది. ఈవృత్త మతిజగతీఛందస్సులో నిది. బేసిపాదములు ప్రహర్షిణీలక్షణమునకును సరిపాదములు రుచిరవృత్త లక్షణమునకును సరిపడుచున్నవి. 2 క - ద - లలో మాత్ర మున్నది. ఇది జగతీ ఛందములోనిది. బేసిపాదములు ప్రమితాక్షరావృత్తలక్షణమునకును సరి పాదములు ప్రియంవదావృత్తలక్షణమునకును సరిపడుచున్నవి.

ననుపము లై యుభయార్ధములందుఁ
బెనంగఁ గోమలి యనుపే రొండంబడున్. 137

మనోహరవృత్తము.—

[1]చారిత్రనిదాన! తజావము లు
ద్ధుర మయ్యె సకారచతుష్కముతో
నారంగఁ బడ న్నుభయార్ధములఁ
విరచింప మనోహరవృత్త మగున్. 139

మణివితానకాంతివృత్తము.—

[2]సంబుద్ధీ! మసజంబుతో గకా
[3]రంబుతో రనమురంబునుఁ వకా
రం బొందఁ గవిరాజితోభయా
ర్ధం బగుఁ మణివితానకాంతికిన్. 139

1 బేసిపాదములు త్రిష్టుప్ఛందస్సులోని శాంతావృత్తలక్షణము నకును, సరిపాదములు జగతీఛందస్సులోని తోటకవృత్తలక్షణమునకును సరిపడుచున్నవి.

2 విషమపాదములు పంక్తిఛందస్సులోని శుద్ధవిరాటివృత్తమున కును, సమపాదములు త్రిష్టుప్ఛందస్సులోని రథోద్ధతవృత్తమునకును జేరు చున్నవి. ఇది క - ద - లలో నున్నది.

3 రంబుతో రసరం బందు పైవకా, అని పాఠాంతరము.

క. ఇప్పాటఁ దొల్లి పింగళు
చెప్పినక్రియఁ దప్పకుండఁ జెలు వలరంగాఁ
జెప్పఁబడె వళ్లు ప్రాసలు
తప్పక యర్ధసమవృత్తతతి విదితముగాన్. 140

గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైన కవిజనాశ్రయం బనుఛందంబునందు వృత్తాధికారము.

*

శ్రీరస్తు

కవిజనాశ్రయము

జాత్యధికారము.

క. [1]శ్రీకమనీయుఁడు వాణీ
శ్రీకమనీయుండు ధాత్రి రేచన కీర్తి
శ్రీకమనీయుఁడు సకలక
ళాకుశలుఁడు చెప్పు జాతిలక్షణ మొనరన్. 1

క. జాతులు మాత్రాసమక
[2]ఖ్యాతగణప్రతతిఁ జెప్పఁ గందము లయ్యో
గీతులు మొదలగునవి యుప
జాతులు భూతలవినూత్న జాతయశస్కా! 2

---

1 క-ద-లలో. శ్రీకాంతాసఖుఁడా శాం, తాకాంతనితాంతకాంతుఁ డగు రేచన వా, క్ఛ్రీకమనీయుఁడు (శేషము సమానము). ద-లో శ్రీకాంతాసఖుఁడును గాం, తాకాంతనితాంతకాంతుఁ డగుచు సదావా, క్ఛ్రీకమనీయుఁడు (శేషము సమానము) 2 క-ప-ద-లలో ఖ్యాతగణప్రతతిఁ జెప్పఁ గందము లార్యా, గీతులు మొదలుగఁ గలయవి (శేషము సమానము.)

కందము

క. ఆది గురు విడిన గురువే
పాదాదుల నెల్ల నిలుపఁబడుఁ గందములం
దాది లఘు విడిన లఘువే
పాదాదుల [1]నిలుపవలయుఁ బరహితచరితా ! 3

క. [2]వెలయఁగ గాభజసనలం
బులు నేనును గాని కందమున కొండు గణం
బులు చొరవు, వానిపాదం
బుల నిడు నది మూఁడు నేను మూఁడు న్నేనున్. 4

క. [3]హిమకరపురశరనగముల
నమరుపఁగాఁ జనదు జగణ మందలి రెండ
ర్ధములన్ నల మొండె జకా
ర మొండె నాఱవయెడం దిరము గావలయున్.[4] 5

1 ద-నిడఁగ. 2 ప-ద-లలో లేదు. గిరిశంధూర్జటి శర్వం, పురారి మఖరిపు వెనిప్పవింతెల్లయుగణం, బరె శశిపురవిషయాద్రియొ, ళిరదిర్కె పురారి యెంబగణమబ్జముఖీ. (కర్ణాటకచ్ఛందోంబుధి) 3 శశిపురబాణాద్రిగళొళ్, బిసజముఖీ ! మధ్యగురుగళాగల్ కందం, పుసియత్తె? సందనిల్లద, శశివదనెగె గర్భ మాద తెలనొళ్ కెడుగుం, (క-ఛం.) 4 ఈ పద్యము తరువాత ప-ద-లలో ద్వాదశమాత్రలు మొదలిడఁ, బాదం బగు నాద్వితీయపాదంబునకున్, ద్వాదశమాత్రలు చన యతి, కాఁదగు పనుమాత్ర లర్ధ కందము లేచా! అను పద్య మున్నది.

క. [1]కందము త్రిశరగణంబుల
[2]నందును, గాభజసనలము లైదునె గణముల్;
పొందును నాఱిట నలజము,
లొందుం దుది గురువు, జగణ మొప్పదు [3]బేసిన్. 6

క. [4]నెల వెఱిఁగి నిడుదపాదం
బుల నాలవగణము మొదలఁ బొదలఁగ నిడఁగా
వలయును వ ల్లాపాదం
బులతుద గురు వమరఁ గందమున కిడవలయున్. 7

ఆర్య

క. [5]క్రమమునఁ గందము రెండ
ర్ధములతుదన్ గురువు లుంచి, తప్పక కడయ
ర్ధము నాఱవయెడ లఘు విడ
నమితగుణైశ్వర్యధుర్య ! యది యార్య యగున్. 8

1 కందము త్రిశరగణంబుల, నందము గాభజసనలము లట నడి మూఁటన్, బొందును నలజల నాఱిట, నొందుం దుదగురువు జగణ ముండదు బేసిన్ (సులక్షణసారము). 2 ప-నందముగా భజసనలము లట ముని యతిపై. ద- నందము గగభజసనలము లైదే గణముల్. 3 ద- ముండదు. 4 ప- లో లేదు. 5 లక్ష్మైతత్సప్తగణా గోపేతా భవతి నేహ విషమే జః। షష్ఠోయం చ నలఘువా ప్రథమేర్ధే నియత మార్యాయాః, షష్ఠే ద్వితీయలాత్పర కేన్లే ముఖలాచ్చ సయతి పదనియమః। చరమేఽర్ధే పంచమకే తస్మా దిహ భవతి షష్ఠో లః. (వృత్తరత్నాకరము). మిగదేల్ గణముంబకాన్, ర్యాగముంతం దిరియె కొంద గురుతాంబంది, న్నగలద పదార్ధదొళ్ శశు, మృగాక్షి!, లఘు

గీతి, ఉపగీతి, ఉద్గీతి

క. [1]అమరఁగ నార్యాపూర్వా
ర్ధమునన చెప్పనది గీతి, తత్క్రియ నపరా
ర్ధమున నుపగీతి, తద్వ్య[2]
త్క్రమమున నుద్గీతి యగు జగద్గీతయశా! 9

వొందె బందు నిల్కుంరపదొళ్. మొదలొళ్ పన్నెరడె రడనె, యదఱొళ్ పది నెంటు మూఱఱొళ్ పన్నెరడం, త్యదపాదదల్లి పదినె, ధ్యదుమాత్రా నియమ మార్యె యొళ్ వనజముఖీ. (కర్ణాటచ్ఛందోంబుధి). కందపద్యము ద్వితీయ చతుర్థ పాదాంతగణములకు బదులుగా నొక్కొక్కగురువును, చతుర్థపాదమం దాఱవగణమునకు బదులుగా నొక్కలఘువును బెట్టినచో నది యార్య యగును. ఆర్యప్రథమతృతీయపాదములకుఁ బన్నిండేసిమాత్రలును, ద్వితీయపాదమునకుఁ బదునెనిమిది మాత్రలును, చతుర్థపాదమునకుఁ బదియేను మాత్రలు నుండును.

1 ఆర్యా ప్రథమార్ధమును బోలియే ద్వితీయార్ధముకూడ నుండిన నది గీతి యనియు, ఆర్యాద్వితీయార్ధమును బోలి ప్రథమార్ధముకూడ నుండిన నది యుపగీతి యనియు, ఆర్యాప్రథమార్ధమును బోలి ద్వితీయార్ధమును, ద్వితీయార్ధమును బోలి ప్రథమార్ధము నుండినచో నది యుద్గీతి యనియు నర్థము. ఈలక్షణములు వృత్తరత్నాకరమునందలి లక్షణముల ననుసరించి యున్నవి. వృత్తరత్నాకరమం దార్యాగీతి యను నింకొకగీతి చెప్పఁబడినది. దానిలక్షణము:—ఆర్యాపూర్వార్ధం యది గురుణైకే నాధికేన నిధనే యుక్తమ్, ఇతరత్తద్వన్నిఖిలం దలం యదీయ ముదితేఽయమార్యాగీతిః. ఇది కంద పద్యలక్షణమునకు సరిపోవును. ఛందోఽంబుధిలో గీతిమాత్రము చెప్పఁబడి యున్నది. 2. ద.తత్క్రియఁ బశ్చా, ర్ధమునందుఁ జెప్పఁగా నీ. వీనితో ప్రాంసక్ర్పతికజాతులు సమాప్తము.

తెనుఁగు జాతులు 1

క. [2]వెలయంగఁ దెనుఁగుబాసకుఁ
దల మయ్యెడు సీసములును దర్వోజలు గీ
తులు నక్కరలును ద్విపదలు
పొను పొందఁగ రేచఁ డిష్టమున నొనరించున్.[3] 10

సీసములు

క. *ధాత్రిఁ గవిత్వతత్త్వము
పాత్రతఁ గడు నొప్ప వెలయుఁ (బ్రాజ్ఞులచేతన్)
మాత్రోక్తి నష్టగణముల
మాత్రలు సీసముల కెల్ల మల్లియరేచా![4] 11

క. [5]నలనగసలభరతలలో
పల నాలును మీఁద రెండు పద్మాప్తగణం

---

1 ఈశీర్షిక మాతృకలో లేదు. 2-మూ.అర్ణవ జాతానానె సం,పూర్ణతెయిం సకలవిషయ భాషాదిగళం, నిర్ణయమాగఱుపిదనాం, కర్ణాటక బాషెయుందమం కేళ్ పేళ్వెం. (కర్ణాటకచ్ఛందోంబుధి.) 3 చ. లో దర్వోజలు నం, దుల షట్పదములు నక్కరములు ద్విపదలు రేచఁ డిష్టముగ నొనరించున్. ప - 4వ పాదము. బలురగడలు మంజరియును బలుకుదుఁ గృతులన్. 4 క - ప - లలో, మాత్ర వను దశమ నవమ, ణ్మాత్రలు సీసముల కెల్ల మల్లియరేచా. మతియొకపాఠము. మాత్రోక్తి దశమ నవమ, ణ్మాత్రలు మాత్రలకు నెల్ల మల్లియరేచా. 5 చ - నలనగసలభరతగణం, బులు గూడఁగ వానిపాదములు నొక్కొదలన్, గలయ నహంబులు రెండున్ గలయన్ సీసము బెడంగుగా నిడవలయున్.

* సీసమునం దష్టవిధము లగుమాత్రాగణము లుండు నని యీపద్యము నుత్తరార్ధము భావము.

బులుగా నాలుగు పదములఁ
జెలు వగు నొకగీతితోడ సీసం బమరున్. 12

క. నలనగసలభరతగణం
బులు నొడఁబడి వాని పాదముల నొక్కటి యై
కలయ[1] నహంబులు నట్లన
కలయ నొడంబడి పెనంగుఁగాఁ దమలోనన్. 13

వ. సీసంబు లన్నవి విషమసీసంబులు, సమసీసంబులు నన రెండు దెఱంగు లయ్యె. అందు,

విషమసీసం బెట్టి దనిన.—

[2]ఊహ నేడుగణములుగను నొనర నగణ మొండెఁ ద
త్సాహచర్య మొండె గురుకసహితముగ నొనర్ప ను
త్సాహ మయ్యె నిదియునుం బ్రశస్తముగ నొనర్ప ను
ర్వీహితోరుచరిత యదియ విషమసీస మై చనున్.
బ్రాలు వళ్లు లీల నొలిని నిలిపి యా
గణమ కాని యొండుగణము లిడక
యభినుతార్థరచన యభినుత మై యుండఁ
జెప్ప విషమసీస మొప్పుఁ గృతుల. 14

1 ద-గలుగు. 2 క-లో, ఊహ నాలు విసులగణము లొనర రగణ మొండఁ ద, త్సాహచర్య మాదిగురువుసహితముగ నొనర్ప ను, త్సాహ మయ్యె నిది వినం బ్రశస్తముగ రచింపను. (నాలుగవపాదము సమానము.) గీతము లేదు.

వ. మఱి సమసీసంబు లన్నవి అవకలిసీసంబు, ప్రాససీసంబు, అక్కిలిప్రాససీసంబు, వడిసీసంబు, అక్కిలివడిసీసంబు నా నేను దెఱంగు లయ్యె[1]. అందు,

అవకలిసీసము

పాదంబు నాలుగుపాదముల్ గాఁ జేసి[2]
మొదలిమూఁటికి లోకవిదిత మైన
యలయూఱు[3]గణములు వెలయ (నిర్) మూఁ డిడి
మూనుగాఁ దక్కసవానియందు
సగణముల్ రెం డిడి తగఁ గూడఁ బాదముల్
నాలుగు నిప్పాట నొలి నిలిపి
సమసీసములు చెప్పఁ డమరంగ రెంటికిఁ
బ్రాసముల్ వేఱుగాఁ జేసి యొనర

గీ. సలలితముగ నిట్లు విలసత్పదంబుల
రసిక మైనరచన లెసఁగి యుండఁ
గవిజనాశ్రయాంకుఁ డవకలిసీస మి
ప్పాటఁ జెప్పఁ బనిచెఁ[4] దేటపడఁగ[5]. 14

ప్రాససీసము: అక్కిలిప్రాససీసము

ప్రాసంబు నాలుగుపాదంబులందును
బన్నుగా నిడి పెఱపాదములను

1 ద-లో అంకిలిసీస మొక్కటి యధికముగాఁ జేర్పఁబడినది. 2 ద-పాదంబులుగఁ జను. 3 చ-డ-ద-నలనామ. 4 ద-దొడఁగె. 5 చ-ప్పాటఁ జెప్పెఁ గృతులఁ దేటపడఁగ.

ప్రాసంబు లిడక తత్పాదంబులం దెల్లఁ
బన్నుగా వళ్లట్లు [1]పరగ నిలిపి
దేసితెనుంగులఁ[2] దియ్యనినొడువులఁ
దెల్లంబుగా నర్థదృష్టి దెలుపు
ప్రాససీసము దీని పశ్చిమార్ధంబునఁ
బ్రాసంబు వే ఱొక్కప్రాస మైన
గీ. [3]శ్రీసమేతుఁ డైన జినపాద[4]పంకజా
వాసమధుకరుండు వాసవప్ర[5]
హాసభాసి[6] రేచఁ డనవద్యుఁ డక్కలి[7]
ప్రాససీస మనుచుఁ[8] బరగఁ జెప్పె. 16

వడిసీసము: అక్కలివడిసీసము

వివిధచతుష్షష్టివిద్యల నజుఁ డని
వినుతనయోపాయవిమలబుద్ధి
నమరేంద్రగురుఁ డని యధికతేజంబున
నాదిత్యుఁ డని సుందరాంగయుక్తి
నంగజుఁ డని యోగి నంగాధిరా జని
యలవున నభిమన్యుఁ డని సమస్త
జనులు ముదంబున శ్రావకాభరణాంకు
సత్కవిఁ గవిజనాశ్రయు గుణాఢ్యుఁ

1 చ-పదిలపఱచి. 2 క-చ-దేసితెనుంగున. 3 ఈగీతము ప-లో లేదు. 4 ద-శ్రీపాద. 5 క-వాసవసర. 6 చ-భాస. 7 ద- రేచఁ డనుపండితుం డిట్లు. 8 చ - సీసములను. ద-సీస మరసి.

గీ. బొగడుచుండుదు రని యి ట్లపూర్వరచన
నలరఁ జెప్పిన వడిసీస మయ్యె; దీని
పశ్చిమార్ధంబు వడి యొండు పాట నిలుప
నదియె యక్కలి[1]వడిసీస మయ్యెఁ గృతుల.[2] 17
వృత్తంబునకు వలె వెలయు నాల్గడుగుల
వెసఁ బ్రాసములు నిల్పి విరతు లునుపఁ
బ్రాససీసం బగుఁ, బశ్చిమార్ధము నట్లు
భాసిల్ల నక్కలిప్రాససీస
మమరు; మఱి గైకొన్నయతి పాదమం దెల్ల
నడరిన వడిసీస మనఁగఁ బరగు,
నర్ధమర్ధమునకు యతులు వేఱైచనఁ
జెప్ప నక్కలివడిసీస మయ్యె;
గీ. నవకలికి నిట్లు ప్రాసంబు లతిశయిల్లు,
యతులు ప్రాసంబు లిష్టసంగతుల నడవ
నదియె సమసీస మలరును; దుదను గీతి[3]
పరగ విషమసీసం బగు భానుతేజ![4] 18

1 ద-యంకిలి. 2 ద-లో నీపద్యము పిదప—సీసము రెండుగణంబులఁ, బ్రాసం బై మఱియు నిధివిరామం బైనన్, భాసిల్లు దీనిమీఁదను, జేసిననియమములచేత సీసము లయ్యెన్- అను పద్య మున్నది. 3 ద-నదియె సమసీస ముత్సాహతుదను గీతి. 4 ప-యును విషమసీస మిఁక విను ముత్తమగుణ, ఈపద్యము పిదప, ప-లో "ఈక్రమావఁ బ్రాససీసము, అక్కలిప్రాససీసము, వడిసీసము, అక్కలివడిసీసము, అవకలిసీసము, సమసీసము అనఁగా నాలు తెఱంగు లయ్యె" ననియుఁ, బిదప "ఊహ నాలు నినులగణము లానర" ఇత్యాది పద్యమును గలవు.

త రు వో జ

[1]నలనామగణము లినగణంబుతోడ
నాలుగుగాఁ జేసి నాఁటించి యిట్లు
కలయంగ నెనిమిది గణము లై రెండు
గణములతుద యతిగా నిల్పి యమర
నెలయంగఁ బాదముల్ విరచింప వళ్లు
వేర్వేఱ నిప్పాట విదిత మై యుండ
సలలితగతిఁ గృతి చనఁ జెప్పఁ డనియె
జానుగాఁ గవిజనాశ్రయుఁడు తరోవ్జ. 19

గీ తు లు

వ. మఱి గీతు లన్నవి విషమగీతులు, సమగీతులు నన రెండు తెఱంగు లయ్యె. [2]అందు విషమగీతులు ఎత్తుగీతి, ప్రగీతి, మేలన[3]గీతి యనం బరగె. అందు,

ఎ త్తు గీ తి

[4]శ్రీదయితాధిపా న
యోదయ నల నన్తత్ర

1 ద-లో "సీ. నలనామషట్కమినగణద్వయంబుతో నాలుగుగాఁ జేసి నాఁటి యిట్లు, కలయంగ నెనిమిదిగణము లయ్యెను రెండు గణములతుద యతి గాఁగ నమర, వెలయంగఁ బాదముల్ విరచించి వళ్లు వేర్వేఱ నిపాటను విదితముగను, సలలితగతిఁ గృతి చనఁ జెప్పఁ దనియెను జానుగాఁ గవిజనాశ్రయుఁడు దనర." ఇది సీసపద్యలక్షణము గాని తరోవ్జలక్షణము గాదు. 2 "అందు విషమగీతులు వైతండికంబు లనం బరగె" నని కొన్నిప్రతులలో నున్నది. 3 ద- మెలకగీతి. 4 లక్షణ మస్పష్టము. ఒక యింద్రగణము రెండు సూర్యగణములు చేరి యొకపాద మని లక్ష్యము తెలుపుచున్నది. ప్రాస మున్నది.

యోదిత మైన నెత్తు
గీదియ యొప్పఁ గృతుల.[1] 20

ప్ర గీ తి

[2]మూఁడు నేసినగణములు[3] రెండు నలములు
మూఁ డినగణములును మొగి నహంబు
పోఁడి గాఁగ నర్ధమున కగు మీఁద ని
[4]ట్లుండఁ జెప్పవలయు నొగిఁ బ్రగీతి. 21

మే ల న గీ తి

[5]ఒనర నేడ యైన[6]గణము లొప్పఁ బెరసి యుండ
ఘనతరముగ వళ్లు నిట్లు గలసి యుండ నిలిపి

యతి లేదు. సురనాథుమీఁద సూరు లిరువురు రెంట విరతి, ధరణిఁ బ్రాసంబు దనరు నెత్తుగీతియందు.—అప్పకవీయము (వావిళ్లవారిప్రతి). ఇందు నాల్గవపాదమున గణభంగ మున్నది. రెండవపాదమందు యతి లేదు.

1 క-గీతి యయ్యెఁ గృతులందు. 2 ఈలక్షణ మాటవెలఁదికిని జెల్లును, గాని యందుఁ బ్రాసము లేదు. 2, 4 పాదముల చివర నగణము నుండవచ్చును. దీనినే యప్పకవి పవడగీతి యని వాడెను. 3 నేసి+ఇనగణములు. 4 ప్రాసము విచారణీయము. మూఁడు, పోఁడి శబ్దములు పూర్ణానుస్వారమధ్యములుగా గ్రహించినచోఁ బ్రాసము సరిపోవును. 5 క-ద-లలో మాత్ర మున్నది. క-లో 2, 3 పాదములు- ఘనతరంబు గాఁగ నిట్లు గలసి యుండ నిలిపి, వినుత మేలగీతి విస్తరంబు గాఁగ (రెండవపాదమం దొకగణము

వినుత మేలన మనుగీతి విస్తరంబు గాఁగ
జననుతుండు చెప్పె వరవిశాలకీర్తియుతుఁడు. 22

1 ఆటవెలఁది; తేటగీతి

ఇనగణత్రయంబు నింద్రద్వయంబును
హంసపంచకంబు నాటవెలఁది;
సూర్యుఁ డొకనిమీఁద సురరాజు లిద్దఱు
దినకరద్వయంబు తేటగీతి. 23

అక్కరలు

క. [2]వినుతద్విత్రిచతుర్గురు
జనితగణంబులు రవీంద్రచంద్రాఖ్యము లై
చను నక్కరజాతుల కె
ల్లను, నాదిమ(లఘువు) మొదల లఘు విడవలయున్.

లోపించినది.) ద-1వ పాదము. ఒనర నయినగణము లొప్పఁ బెరసియుండ. (ఒకగణము లోపించినది). 4 ఏడు + అ=ఏడ. ఐనగణములు = ఇనసంబంధగణములు. హగణ మైనఁ జాలు నగణ మైనఁ జాలు హగణ, నగణములను రెండు గలసి నాటి యంఘ్రి కేడు, తగినవిరతి నాలుగింటఁ దనరఁ బ్రాస మొదవి, మిగుల మెఱయుచుండుఁ గృతులఁ గమలనాఖ్యగీతి. (అప్పకవీయము) నాల్గవపాదమందు యతిభంగ మగుటచేఁ గవియభిప్రాయము "మేలనాఖ్యగీతి" యని యైనఁ గావచ్చును.

1 దీనికి ముందు ద-లో "అందు సమగీతులలక్షణంబు లెఱింగించెద" నని యున్నది. 2 రెండుగురువులతోఁ బ్రస్తరించినచో నాలుగుగణములును, మూఁడుగురువులతోఁ బ్రస్తరించినయెడల నెనిమిదిగణములును, నాలుగు గురువులతోఁ బ్రస్తరించినఁ బదియాఱుగణములును బుట్టును, వీనిలో మొదటి

వ. అవి మహాక్కర, మధ్యాక్కర, మధురాక్కర, అంతరాక్కర, అల్పాక్కర లను నేను తెఱంగు లయ్యె. అందు,

1 మహాక్కరము

[2]అమరఁ బ్రావళ్లు రెండు నాఁ జెలఁగి నా
ల్గగుచోట విరతి యాదిత్యుమీఁద
నమరపతి రెండు మూఁడు నాలైదు నా
ఱగుతావులను నిల్పి సొబగు మీఱ

రెండేసి గణములు విడిచి, తక్కినగణములలో నాదిని లఘు వున్నగణముల యాదిని మఱియొకలఘు విడిన రెండు సూర్యగణములు, నాలుగింద్రగణములుఁ, బదునాలుగు చంద్రగణములు నైనవి. ఈగణములే యక్కరలయందు వచ్చును. విడిచిపెట్టిన యాఱుగణములు కలిపికొనినచోఁ గర్ణాటచ్ఛందోనుసారముగ నాలుగు బ్రహ్మగణములు, నెనిమిది విష్ణుగణములుఁ, బదియాఱు రుద్రగణములు నగును. చూ:—ఎరడుం మూఱుం నాల్కుం, గురువిం ప్రస్తరిస లంబునిధిగజ ధరణీశ్వరగణ మొగెగుమవర్కం, సరసిజభవ విష్ణు రుద్ర సంజ్ఞెగళక్కుం. కరపురవార్ధియాగె గురువాగిరె తద్గురువిందదోధసా, గిరె లఘుయుగ్మమాత్రమదె ముంతెసమం కడెవట్టు బిణ్పినోళ్, బరెలఘుదొందె; పింతెలఘు; ముంతెసమం ; మొదలిం తగుర్ద్దపం, కరుహాదళేక్షణే! గణమనింతిదు సర్వలఘుత్వమప్పినం. (కర్ణాటచ్ఛందోంబుధి).

1 దీనికి ముందు ద-లోఁ జంద్రసూర్యేంద్రగణవివరణ మున్నది. ప-ప్రతి యింతటితో సరి. 2 ఈపద్యము ద-లో మాత్ర మున్నది. ఈగణ నియమము కన్నడములోని పిరి(పెద్ద)యక్కరగణనియమమునకుఁ జేరియున్నది. చూ. మొదలొళ్ జగణం కుందదె బక్కత్తుమొగ్గొగణంగళె విష్ణువక్కుం, తుదియొళెంబ తాణదొళెల్లియుం కందర్పరిపుగణం నెలసినిలక్కె, పదదొళెరడెంబసంఖ్యెయొళాఱటొళ్ జగణం సనువాయ మప్పాదక్కుం, పద మళేందునిభాననే! కర్ణ్ణవినిష్టదినరిదు పిరియక్కరం (కర్ణాటచ్ఛందోంబుధి).

నమరఁ జేయుచుఁ జంద్రు నే డగుచోట
నదికిన యేడుగణములలోనఁ
గ్రమము తప్పక యప్పాటఁ బెద్దయ
క్కర మొప్పఁ గవిజనాశ్రయుఁడు సెప్పె. 25

మ ధ్యా క్క ర ము

[1]సురరాజు సురరాజుఁ గూడి
సూర్యుతో నొడఁబడి మఱియుఁ
గర మొప్ప నిప్పాట నాఱు
గణములు మధ్యాక్కరంబు
విరచింపఁ బంపెఁ బ్రావళ్లు
వెలయఁ గవిజనాశ్రయుండు
సురుచిరముగను సుశబ్ద
శోభితం బగునట్లు గాఁగ. 26

మ ధు రా క్క ర ము

[2]రవి దివిజరాజ [3]గీర్వాణరాజ దేవాధిదేవ
కువలయప్రియు లిప్పాటఁ గూడ నేనుగణములు
నవిరళముగఁ[4] బ్రావడి మధురాక్కరంబు ధరలోనఁ
గవిజనాశ్రయుం డెఱిఁగించెఁ గవుల కింపు జనియింప. 27

2 చ-డ-లలో నాల్గవపాదము లేదు. 2 క-చ-డ-ద-లలో నున్నది. 3 ద-రవియు దివిరాజు. 4 డ- నవిరతముగ. గణనియమమున మధ్యాక్కర కన్నడములో దొర (సమాన) యక్కరమునకును, మధురాక్కర నడువ(మధ్య)ణక్కరమునకును జేరి యున్నవి. వాని లక్షణములు. సర

అ ం త రా క్క ర ము

[1]ఇన సురేంద్ర చంద్రంబు లిప్పాట వచ్చి
పొనరి యుండంగఁ బ్రావళ్లు పూర్వభంగి
న నగణంబులు నాలుగింటం బెనంగ
ననుపమానాంతరాక్కర మయ్యె రేచ. 28

అ ల్పా క్క ర ము

[2]ఇంద్రుండు మఱియొక్కయింద్రుఁ గూడి
చంద్రుతో నొడఁబడి చనిన సత్క[3]
వీంద్రు లల్పాక్కరం బిది యందురు[4]
చంద్రాస్య ! కవిజనాశ్రయకవీంద్రా ![5] 29

సిజోదరగణ మెరడ జనుమల్లి నెరెదిక్కె-మత్తం, సరసిజోదరగణ మెరడ జను మక్కెగణముమా ఱక్కం, సరసిజలోచనె! దొరె వెత్తగణదిం దొరె వెత్త పెస రిం, దొరెయాగి సందుదు దొరెయక్కర మదనతిపుదీదెఱదిం. జలజసంభవ గణమక్కె మొదలొళే వదు వెమాఱుం, జలరుహోదరగణమక్కె కామాం తకగణమక్కం, తిలకదంతిర తలెయొళేబందిక్కె కామబాణా, వళియపాంగె ద్దొ గణమక్కె నడువణక్కరకె సఖీ ! (కర్ణాటకచ్ఛందోంబుధి.)

1 ప్రథమపాదమందు యతి విచార్యము. ఇది కన్నడమం దెడె (అంతరము) యక్కరకుఁ జేరి యున్నది - వనజసంభవగణమక్కె మొదలొళత్తల్, వనరుహోదరగణయుగళమదక్కె రు, ద్రనదఅంత్యదొళ్ బందిక్కె నాల్కెగణ, వినితె, వనితె ! కేళ్ ఎడెయక్కరక్కెనిసుం. (క. ఛం) 2 చ- ఇంద్రుఁడు మఱియొక్కయింద్రుతోడఁ, జంద్రుతోఁ గూడఁగాఁ జను సత్క. 3 ద-చనినసుం గ. 4 ద - బిది యనిరి. 5 ఈలక్షణము కన్నడములో కిఱి (చిన్న) యక్కరలక్షణముం బోలియున్నది. పొడెయలరిర్వరుం మొదలొళిక్కె, జడెయ శంకరనొర్బం తుదియొళిక్కె, మదవది! కేళ్ మూరుగ్ ఆమె పెదిక్కె, గడ, కిఱియక్కరక్కెద లక్షణం. (క. ఛం.)

ద్విపద

ఇంద్రగణములు మూఁ డినగణం బొకటి
చంద్రాస్య! ద్విపదకుఁ జనుఁ జెప్ప రేచ![1] 30

త్రిపద

[2]త్రిదశేంద్రు లా అగు పది యగు నెడనన్
గదియ రెంటను మూఁటను
నడుకుడుఁ ద్రిపదకు నమరు. 31

చౌపద

నలగాభస లను నాల్గిటిలోనన్[3]
వలసిన నాలుగు[4] వడిగాఁ బూనన్
వెలయ గణద్వయవిశ్రమ మైనన్[5]
అలవడుఁ జౌపద కన్వితమైనన్. 32

1 ద-కృతుల. 2 ఇది కన్నడలక్షణమును బోలియున్నది. బిసరుహోద్భవగణం రసదళస్థానదొళ్, బిసరుహనేత్రే! గణమెరడక్కెళిదవు, బిసరుహనేత్రే! త్రిపదిగే. (క. ఛం) 3 ద-నలగాభజసల నైదిఁటిలోనన్. 4 త్రిగణము- అనిపాఠాంతరము. 5 చ-ద-లలో వలసిన త్రిగణము వడిహగణానన్, వెలయ గుణధ్వనివిశ్రుత మైనన్. 6 ద-చౌపద కాఖ్య యొసంగున్. చౌపదతరువాత ద-ప్రతిలో రగడలు, మంజరి, ఉదాహరణము, గీతము వీనికి లక్షణములు, లక్ష్యములు చెప్పఁబడినవి. ఇవి తఱచుగా విష్ణుపరముగా నుండుటచేఁ బ్రక్షిప్తములుగా నెంచఁదగియున్నవి. ఈపద్యములు షట్పదలక్షణము తరువాత క-ప్రతిలోఁగూడఁ గన్పట్టుచున్నవి. కన్నడచౌపది లక్షణము, మదనన తందెయముం, దొదవిద శంకరనొళ్, పుదిదిఱెసందుదునూ, డిదు, సతి! చౌపదిగే. (క. ఛం).

[1]షట్పదము

[2]త్రిదశేంద్రగణములు వెలయ (నిర్) మూఁడిడి
కదియ నంత్యంబునఁ జంద్రుఁ గూర్చి
[3]తుది యిట్లుగా మదిఁ జె (ప్పిన నదియ) ష
ట్పద మగు మల్లియరేచ(నాఖ్య). 33

గద్యము. [4]ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహమధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైన కవిజనాశ్రయం బనుఛందంబునందు జాత్యధికారము.

*

1 కొందఱు లాక్షణికులు షట్పదపాదమునకుఁ ద్విప్రాసము విధించిరి. యతి యెందును లేదు. 2 చ-ద-లలో మాత్ర మున్నది. కన్నడములో నాఱువిధముల షట్పదము లున్నవి. వాని సామాన్యలక్షణము తోఱువమాత్రెయ షట్పది, గాఱాఱడియొరగడల్లి యొందే నియమం, మూఱక్కొందు తదర్థం, బేఱేశం కడెయొళెల్లమీ తెఱవక్కుం. 3 తుది యిట్లుగా మదిఁ జెప్పట యును షట్పద యగు మల్లియరేచన వినవే. (అని మాతృక) 4 ద-లో మాత్ర మున్నది.

శ్రీరస్తు

కవిజనాశ్రయము

షట్ప్రత్యయాధికారము.

క. శ్రీనారీప్రియకరుఁ డఖి
లానందకరుండు[1] కవిజనాశ్రయుఁడు ధరి
త్రీనుతుఁడు సమస్తకళా
నూనుఁడు షట్ప్రత్యయంబు లొగి నెఱిఁగించున్.[2] 1

క. క్రమమునఁ బ్రస్తారము న
ష్టము నుద్దిష్టమును వృత్తసంఖ్య యనంగా
నమరు లగక్రియ యన న
ధ్వము నన షట్ప్రత్యయములు తనరుఁ గృతులన్. 2

క. ఇడి గురువుక్రింద లఘు వ
క్కడ సదృశము సేసి, పిఱుఁదఁ గదిసినగురువం
దిడఁ బ్రస్తారము; రెం డిడి
మడుప నగును వృత్తసంఖ్య మల్లియరేచా! 3

1 ద-శ్రీనారీప్రియుఁ డఖిలబుధానందకరుండు. 2 ద-లొప్పుగఁ జెప్పున్. ద-ప్రతి యింతటితో సరి.

క. [1]ధర వృత్తసంఖ్యలో సవ
మురుముం జేసినను గూడ మొక్కడ లఘువుల్[2]
గురువులు సమవిషమంబులు
విరచింపఁగఁ జెడినయట్టివృత్తము వచ్చున్. 4

క. [3]ఒక్కటి మొద లిడి మడుపుచు
నక్కడఁ దుదదాఁక లఘువులందలి లెక్కల్
లెక్కించి కూడఁ బడపడి
యొక్కటి మఱి యందుఁ గూడ నుద్దిష్ట మగున్. 5

క. తరతరమ దొంతివృత్తా
క్షరములు లెక్కాదికంబుగా నిల్పి యధో
క్షరము లుపర్యక్షరములు
పరువడిఁ గూడుచు నుపాంతపర్యంతముగాన్. 6

క. కలయ నుపాంతాధోక్షర
ము లుపాంతములందు నిల్పి మునుగూడిన నొ
క్కలగక్రియ (తత్పిండిత)
మలవడ సద్వృత్తసంఖ్య మల్లియరేచా![4] 7

1 క-వృత్తసంఖ్యార్థమున్ దుదివిషమ మైన, గురువు లిడుచును నొక్కటి గూర్చి మఱియు, దళము చేయుచు సమసంఖ్య దగఁగ లఘువు, దవర నిడినను నష్టవృత్తంబు వచ్చు. 2 ఈపాదము సమన్వయముగా లేదు. 3 ద-లో నున్నది. క-ఆది రెం డిడి మడుపుచు నలర గురువు, లున్న నొక్కటి దరపుచు నన్ని యక్క, రముల నీరీతి మడుపంగఁ గ్రమముతోడఁ, దెలిసి సుకవులు దీని నుద్దిష్ట మంద్రు. 4 క-లో "నొక్కలగక్రియ" యనువంత వఱకుమాత్రమే యున్నది.

క. అగు నర్ధ మేకరహిత
ద్విగుణితసంఖ్యాంగుళీకృతివ్యాపక మి
ద్ధగుణాఢ్య ! కవిజనాశ్రయ !
జగజ్జనాధార ! ధీర ! చారుచరిత్రా ! 8

[1]గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహామధుకరాయమాన శ్రావకాభరణాంకవిరచితం బైన కవిజనాశ్రయం బనుఛందంబునందు షట్ప్రత్యయాధికారము.

★

1 మూలములో లేదు.

శ్రీరస్తు

కవిజనాశ్రయము

[1]దోషాధికారము

క. శ్రీశ్రితవక్షుఁడు విద్యా
శ్రీశ్రితముఖుఁ డఖిలజనవిశేషితకీర్తి
శ్రీశ్రితభువనుఁడు సుకవిజ
నాశ్రయుఁ డెఱిఁగించుఁ గృతుల నగుదోషంబుల్. 1

క. [2]రూపితపునరుక్తివ్య
ర్థాపార్థవిసంధిసంశయచ్ఛందోభం
గాపక్రమయతిభంగవి
రూపోక్త్యపశబ్దములు విరోధము కృతులన్. 2

1 క-చ-డ-లలో నున్నది. ఈయధికారము ఛందశ్శాస్త్రమునకు సంబంధించినది కాకపోయినను, ప్రక్షిప్త మనుటకుఁ దగిన యితర కారణములు కనఁబడకుంటచే నీగ్రంథములోని భాగముగా గ్రహింపఁబడినది.
2 చూ. 1 యతిభంగ మర్థశూన్యం, సతతవిరుద్ధార్థ, ముక్తపునరుక్తార్థం, చ్యుతియాథాసంఖ్యంవ్యవ, హితమచ్ఛందం విసంధికం నేయార్థం. 2 అగమ సమయన్యాయవి, భాగకళాకాలలోకదేశవిరుద్ధం, భోగివిషం బోల్ప్రాణ, త్యాగమనాగినుగు మమళీకృతివధు గినితుం. (కర్ణాటకవిరాజమార్గము.)

క. అని యిట్లు దశవిధము లగు
మునిమతమునఁ గావ్యదోషములు; వాని నెఱుం
గనివారి కిప్పుడు నెఱుం
గు నుదాత్తకృతిప్రసంగగుణదోషములన్. 3

క. మును సెప్పినశబ్దమె చె
ప్పునేని కొఱ లేక శబ్దపునరుక్తి యగుఁ;
మును సెప్పినయర్థమె చె
ప్పునేని కొఱ లేక యర్థపునరుక్తి యగున్. 4

క. దినకరుఁ డని మఱి దినకరుఁ
డనఁగా శబ్దపునరుక్తి యనఁ జనుఁ గృతులఁ;
దినకరుఁ డని యాదిత్యుం
డనఁగా నర్థపునరుక్తి యనిరి కవీంద్రుల్. 5

క. [1]అయనయసమేత! కమనీ
యయశా! పునరుక్తి యయ్యు నమరుఁ బదావృ
త్తియు మఱి వీప్సాభీక్ష్ణ
క్రియాసమభిహార మైనక్రియలఁ గృతులన్. 6

క. వినుఁ బడతి పడతి దవ్వఁ దు
వినఁ బడనఁగా వీన్న, వచ్చి వచ్చి చనుం దా

1 చూ: [illegible] [illegible]క్రియాసమభిహార[illegible] [illegible] (శబ్దమణిదర్పణము)

ననఁగను నభీక్ష్ణ, మి మ్మి
మ్మనఁగాఁ గృతులఁ గ్రియాసమభిహార మగున్. 7

క. తనసత్యము తనశౌచము
తనశౌర్యము తనవిశిష్టదానము చతురా
ననునకుఁ బొగడఁగ మిక్కిలి
యని యీక్రియఁ జెప్పినది పదావృత్తి యగున్. 8

క. మొదలిక్రియతో నమర్పక
విదితవిరుద్ధార్థయుక్తి విపరీతం బై
తుదఁ గ్రియరాఁ జెప్పిన వ్య
ర్థదోష మని రఖిలకావ్యతత్త్వవిధిజ్ఞుల్. 9

క. [1]పొడిచి మొదవంగఁ బగఱను
గడుఁ గరుణాపరుఁడ వీవు కావున నీ క
్లెడువారు లేరు పగ తె
క్కడ నని యిప్పటఁ జెప్పఁగా వ్యర్థ మగున్. 10

క. తనకడకు వలచి యేఁ బో
[2]యిన నొల్లం డొల్లఁ డింక నే నాతనిఁ గా
మిని! గవయ నేమి నోఁచితి
నన విరహిణి కమరు నీక్రియఁ[3] వ్యర్థం బై. 11

1 చూ: అరినృపబలమంగెల్దర్, పరాక్రమక్రమద శౌర్యమం ప్ర కటిపునీం, వరమహితా నినగే నహి, ఠరు మొళరే సతత పరహితాచార పరా. (కవిరాజమార్గము.) 2 క-నీక్రియలు. 3 క-యిననో ల్లానఁ డొల్ల డింక.

క. వన మిదియె కంటె తోడ్పడు
మన వన మని యొండు రెండు మడుఁగులు గాఁ జె
ప్ప నపార్థదోష మగు; నది
చను మత్తోన్మత్తబాలచరితములందున్.[1] 12

క. తలరమి నీతో మేరువు
అలవి యగుం గాక యొరులు అలవియె వర ఉ
జ్జ్వలతేజ యనఁగ సంధిం
గలయనినొడువులు విసంధికము లనఁ బరగున్. 13

క. ప్రియమున నే నిన్ను మనః
ప్రియుపాలికిఁ బుచ్చఁ బోయి బింబాధర! పా
డియె యిట్లు చేయ నని సం
శయార్థముగఁ జెప్పఁ గృతుల సంశయ మయ్యెన్. 14

క. భూభాగనభోభాగది
శాభాగప్రవర్తికీర్తి సత్కృతికృతిచ్ఛం
దోభంగ మిట్లుగా ఛం
దోభంగం బనుప్రధానదోషం బయ్యెన్. 15

క. దినకరుఁడును హిమకరుఁడును
మనసిజుఁడును బోల్ప నీసమానులు సత్కాం

1 చూ. స్థిర మర్థశూన్య మెంబుదు, దురుక్తమిదనింతు పేర్ద్దెల్ల పీనం, తుడుఖుం ముదిరాపగవళ, శరీరఖుం పేర్గు మతివనావం పేర్గం. (కవిరాజమార్గము.)

తి నుదాత్తతేజమున సాబ
గున ననిన నపక్రమం బగుఁ వ్యుత్క్రమ మై. 16

క. వినుతచ్ఛందంబునఁ జె
ప్పినయెడ నిలుపక కడలను దప్పి నిలుచుచో
ప్పునఁ జెప్పిన నది యతిభం
గనామదోష మగుఁ గృతి జగజ్జనవినుతా! 17

క. వెలయంగ లక్ష్యలక్షణ
ముల సిద్ధము లై నశబ్దములు గాని కుసం
ధులు మొదలై నవిరూపో
క్తు లెల్ల నపశబ్దనామదోషము లయ్యెన్. 18

క. పరగ నికారోపరిత
[1]త్స్వరము యికారంబుతోడ సదృశముగా నె
వ్వారియి ల్లిది యి ట్లన కె
వ్వారి ది ల్లి ట్లనఁ గుసంధివర్గం బయ్యెన్. 10

క. స్వరగణము కూడి కృతిఁ ద
త్స్వర మైననకార మొంది వ్రా యై[2] చనఁగా
[3]దొర వీవు నజుఁడు ననకయు
దొర వీవు న్నజుఁడు ననిన దుస్సంధి యగున్. 20

1 క - త్వరమయికారంబుతో ధ్రువం బమరంగ నె. 2 క-వ్రా లై. 3 క-దొర యీవనుజుం డనకయు, దొర యీమనుజుండు అనిన దుస్సంధి యగున్.

క. [1]నొడువులకు సంధి నెగ్గులు
[2]వొడమిన శ్రుతి దుష్ట మయ్యె; భూతలమున ని
చ్చెడునెడ నినుమడి సిరి యనఁ,
[3]బడు నీజో డనినఁ జుట్టుప్రా వగుఁ గృతులన్.[4] 21

క. తుద వేఁలు సేసి మఱి చ
క్కఁదనపుఁదెనుఁగున నమర్చి కల వంబుజముల్
పదియు ననక కల వంబుజ
పది యని కృతిఁ జెప్ప వైరిపద మనఁ బరగున్.[5] 22

క. [6]వెలయఁగఁ [7](జెఱకు) విలు గొని
[8]యలరమ్ములు చేతఁ బట్టి యంగజుఁడు విరా
హుల నేయు నేర్పుకడిమిఁ
దోల మెలయఁగ ననినఁ గాకుదోషం బయ్యెన్. 23

1 చ-నుడువు లగు సంధి నెగ్గులు. 2 డ-పొడమిన నతిదుష్ట మయ్యె. 3 చ-బడునిచోట్టులను. 4 ఈపద్యముతరువాత చ-లో, ఇందు కుదాహరణము. అవనిపుండు పుట్టె నమరకుజము భంగి, బుధులు గురులు నమల బుద్ధిఁ దలఁప, నిచ్చు నష్టసుతుల నితనికి శ్రీవాసు, దేవుఁ డనినఁ జుట్టుప్రావ కృతుల- అని యున్నది. 5 చ-వైరివర్గం బరయన్. వైరిపదమునకుఁ గన్నడమం దరిసమాస మని పేరు. "పదఱిధికన్నడకంస,క్కదక్కమిల్లాద్యరింది సందువనతెది, ర్పుమబిరుదావళియో శ్లే, ళ్ళుదు పెఱవలొళాగదిదు విరుద్ధసమాసం" (శబ్దమణిదర్పణము.) 6 డ-వెలసినచెఱకువిలుగొని, యలవడఁ ద్రిప్పుచును వచ్చె నంగజుఁడును విర, హుల నేయ ననినఁ గాఁమిన్, దొల మొలయఁగ ననినఁ గాకుదోషము లయ్యెన్. 7 మూలములోఁ జిగురా కని యున్నది గాని యది పొరపాటు. 8 క-యలమరు ద్రిప్పుచును వచ్చి యంగజుఁడు విరా, హుల నేయు నమలికలమని, దొలమిగులఁగ ననినఁ గాకుదోషం బయ్యెన్.

క. ఈతఁడు "నృపస్య నగరం
యాతి" యనం జనిన సుప్తిజంతంబులు, "కృ
త్వా తీర్త్వా జిత్వా" యన
బ్రాఁతిగ నీక్రియలు చొరవు [1]భాషాకృతులన్. 24

క. వితతసుకవివాక్యం బవ
గతమై 'కవయో వదంతి కావ్యం' బని స
త్కృతి నీక్రియఁ బెట్టించిన
నతిశయ మై యుండు సుప్తిజంతం బయ్యున్. 25

క. ఇవి మొదలగునొడువు లనే
కవిధగ్రామ్యోక్తు లెన్ని కల వన్నియు స
త్కవు లపశబ్దము లని త
త్కవితల మెచ్చరు కవీంద్రకల్పమహీజా ! 26

క. శ్రీదేవీపతి కేచఁడు
గాదిలి యై చనఁగ దేశకాలకళాలో
కాదివిరోధస్థితుల స
మాదరమునఁ దెలియఁ జెప్పు నఖిలజనులకున్. 27

క. కలహంసలు క్రొమ్మావిడి
తలిరులలోఁ గోకిలాళి తామరవిరిపు
వ్వులలో నాడెడు నను ను
క్తులు దేశవిరోధనామదోషము లయ్యెన్. 28

1. ఇచ్చట భాష యనఁగా సంస్కృతముకంటె భిన్న మయిన దేశభాష. ఈశబ్ద మీయర్థమం దుత్తరదేశమునందు వ్యవహరింపఁబడుచున్నది.

క. [1]చినికెడుఁ బురి నెమిళులు ముద
మున నాడెడు నింద్రగోపములు పాఱెడు నా
మనికాల మయ్యె నిలలో[2]
ననఁ గాలవిరోధదోష మనిరి కవీంద్రుల్. 29

క. అసమగజము లందలములు[3]
కొసమాత్రకుఁ దెచ్చు నట్టిగుఱ్ఱంబుల నం
కుస మిడక యెక్క ననఁగా
హాసనీయకళావిరోధ మనిరి కవీంద్రుల్. 30

క. విను కరహీనుఁడు తగ వ్రా
సినపత్త్రము దెచ్చి యొక్క చెవిటి వినఁగ బో
రనఁ జదివె మూఁగ సభలో
నన లోకవిరోధదోష మనిరి కవీంద్రుల్. 31

క. [4]ఘనదండకాష్ఠకృష్ణా
జినములు సొగయింప నొక్క జినముని చనుదెం
చె ననఁగ సమయవిరోధం
బని కవులకుఁ జెప్పెఁ గవిజనాశ్రయుఁ డొనరన్. 32

1 చ-చినికడుభువి. 2 ద-మనికాల మయ్యెఁ బొ మ్మిట్లన. 3 చ-అసమగజంబుల దవ్వుల. ద-అసమగజంబులు పూవులు. 4 చ-లో లేదు. చూ-అమరఁగఁ బులితోలును మ, స్త్రమునం బలుజడలు దాల్చి సొగతుఁ డొప్పెన్, హిమకర శేఖరుగుడి నన, సమయవిరుద్ధార్థమగుచుఁ జను సత్కృతులన్. (కావ్యాలంకారచూడామణి)

క. [1]జినమతధర్మ మహింసయ
యనుమతమున వితతముగ గజాసురుఁ బాపం
బని చంపఁ డయ్యె నీశ్వరుఁ
డన నిది యాగమవిరోధ మనిరి కవీంద్రుల్. 33

క. అని యిట్టివి దశదోషము
లనఁ జనుఁ గృతి నివియ వెండి యతిశయతరమై[2]
చనుఁ గొన్ని యెడల ధీరుల
మన మలరఁగఁ జెప్పిరేని మల్లియరేచా! 34

క. జయదేవాదిచ్ఛందో
నయమున సంక్షేపరూపునం జెలువుగ మ
ల్లియరేచన సుకవిజనా
శ్రయుఁ డీఛందంబుఁ జెప్పె జనులకుఁ [3]దెలియన్. 35

[4]గద్యము. ఇది వాదీంద్రచూడామణిచరణసరసీరుహమధుకరా
యమాన కవిజనాశ్రయశ్రావకాభరణాంక[5]విరచితం బైన
కవిజనాశ్రయచ్ఛందంబునందు దోషాధికారము.[6]

1 చ-లో లేదు. 2 ఉ-అనుసీదశవిధదోషము, లనఁ గృతులం దివియ వెండి యతిశయకర మై. 3 క-నొనరన్. 4 ద-లో లేదు. దీనికిఁ బూర్వము చ-లో నీక్రిందిపద్య మున్నది. సకలమహీజనంబులకు సంతస మయ్యెడు సౌఖ్య సంపదల్, సకలధరాధినాథులు నిజస్థితి దప్పక భూమి నేలఁగా, సకలదిక్కు లన్ సొగడఁ జంద్రుఁడు సూర్యుఁడు గల్గునంతకున్, సకలధరిత్రిలో వెలసి ఛందము దద్ద వెలుంగుచుండెడున్. 5 చ-శ్రావకాభరణ. 6 సమస్తాధికార మని పాఠాంతరము.

*ప్రక్షిప్తపద్యములు

క. [1]శ్రీవల్లభు యతిగణసం
సే(వితపా)దారవిందుఁ జింతితఫలదున్
భావజగురు నలఘుచ్ఛం
దోవినుతు మురారి భక్తితో వినుతింతున్.

పఙ్క్తిచ్ఛందంబునందు:—

మనోరమావృత్తము.—
నరజగంబులన్ మనోరమన్
బరగు షడ్యతిం బఠింప నౌ. 1

మణిరంగవృత్తము.—
సప్రసాదరసాగము లొందన్
దీప్రబాణయతిన్ మణిరంగన్. 2

పంచకమలావృత్తము.—
పంచకమలాఖ్యన్ భయసల్గం
బంచితముగా షడ్యతిఁ జెందున్. 3

* 25 వ పద్యము క-లో నున్నది. 14 వ పద్యము ద-లో నున్నది. తక్కినవన్నియు బ-లో నున్నవి. 1 ఈపద్యము విష్ణుపరముగా నుండుట చేతను గొంచెము మార్పుతో ఛందోదర్పణములో నుండుట చేతను ప్రక్షిప్తము. 1 మొదలు 26 పద్యములలో యతిస్థానము చెప్పఁబడినది. ఈ ఛందస్సులక్రిందఁ బుస్తకములోని పద్యములలో యతిస్థానములు చెప్పఁబడలేదు. చెప్పకుండుటయే కవిమత మైనట్లు తోఁచుచున్నది. కావున నివి ప్రక్షిప్తములు. 27 వ పద్యములో శివసంబోధన మందుటచేఁ బ్రక్షిప్తము. 28 వ పద్యము, అనంతునిఛందస్సులోని పద్యమునం దుత్తరార్ధ మగుటచేఁ బ్రక్షిప్తము.

త్రిష్టుప్ఛందంబునందు:—

ఉపజాతివృత్తము.—
ఈ రెండువజ్రంబులు నిందుఁ గూడన్
సరోజనేత్రా! యుపజాతి యయ్యెన్. 4

మందారదామవృత్తము.—
ఆఱింట విశ్రాంతి యై తాతగాస్వా
ధారంబు మందారదామంబు రుద్రా! 5

సుముఖవృత్తము.—
నజజవమున్ శరవిశ్రమమున్
సుజననుతా! సుముఖం బెసఁగున్. 6

జగతీఛందంబునందు:—

పుటవృత్తము.—
నగయుతయతితో నాతయుతం బై
యగణము తగ ఫాలాక్ష! పుటం బౌ. 7

చంద్రవర్త్మవృత్తము.—
చంద్రవర్త్మ మగు సామజయతితోఁ
జంద్రజూట! రనభంబు సగణమున్. 8

కుసుమవిచిత్రవృత్తము.—
కుసుమవిచిత్రం గొను నయయుగ్మం
బసదృశషడ్యత్యభిహిత మైనన్.

ఉజ్జ్వలవృత్తము.—
స్మయరుచి తలషడ్యతి నుజ్జ్వలా
హ్వాయము ననభరావళిఁ జెందినన్. 10

అతిజగతీఛందమునందు:—

ప్రీతివృత్తము.—

సగణత్రయముఁ జగసంయుతంబుగా
నెగడు న్నిధివిశ్రమనీతిఁ బ్రీతికిన్. 11

సుమంగలీవృత్తము.—

నజసంబుతో సగము సంగతితో సా
మజవిశ్రమంబున సుమంగలి యయ్యెన్. 12

క్షమావృత్తము.—

ననతతగములఁ నవ్యభూభృద్యతిఁ
వినుత మయి క్షమావృత్త మొప్పు న్మహిన్. 13

శక్వరీఛందమునందు:—

జలంధరవృత్తము.—

వ్రాలిభకారమునుఁ భభజవంబులతో
లాలితకీర్తి ! దిశాయతి జలంధర యౌ. 14

లోలావృత్తము.—

భూతేశా ! మసమంబుల్ పొందంగా భగగంబుల్
స్వాతంత్ర్యక్షితిభృ ద్విశ్రామం బొందును లోలన్. 15

కమలవిలసితవృత్తము.—

కమలవిలసితము కలయతితోడఁ
గ్రమమున నననగగములు గూడన్. 16

అతిశక్వరీఛందమునందు:—

మాలినీవృత్తము.—

ననమయయయుతంబు న్నాగవిశ్రాంత మై యు
ట్లనుపమ మగు మాలిన్యాహ్వయం బయ్యె ధాత్రిన్. 17

మణిగణనికరవృత్తము.—

మనులఘుగురుకము మణిగణనికరం
బనఁ జను నెనిమిది యగునెడ యతిగాన్. 18

[1]శాంతివృత్తము.—

ఒందుగా రజద్వయంబు లొప్పు రేఫతో జనా
నందకారి శాంతి యయ్యె నాగవిశ్రమంబుతో. 19

సుకేసరవృత్తము.—

హరినిభమూర్తి ! సత్కవిజనాశ్రయా ! సుకే
సర మగు దిగ్యతి న్నజభజంబు రేఫతో. 20

మనోజ్ఞవృత్తము.—

నజజభరప్రకరంబున న్నిధివిశ్రమం
బజితమనోజ్ఞ మగుఁ నయం బొనఁగూడఁగాన్. 21

మాలతీవృత్తము;—

కరటివిరతి నారకాంత యాయుక్తితోడఁ
మరిగి తిరిగి చెప్ప మాలతీవృత్త మయ్యెన్. 22

ప్రభద్రకవృత్తము.—

రజనిచరాన్వవాయహర ! రామ ! రాఘవా !
నజభజరల్ ప్రభద్రకము నవ్యదిగ్యతిన్. 23

1 అప్పకవీయములో దీనికే సుగంధి యని పే రున్నది.

చంద్రరేఖావృత్తము.—

సారం బై చంద్రరేఖ జంచన్మ రేఫల్ మయూసం
చాతంబుం జెంది పొందుఁ సప్తోదయద్విశ్రమం బై .24

హంసయానావృత్తము.—

ఆనతారిరేచ ! హంసయాన కొప్పుఁ గుంజర
స్థానవిశ్రమంబుగా రజద్వయంబు రేఫతో. 25

ఆకృతిచ్ఛందమందు:—

విచికిలస్తబకవృత్తము.—

శబరవికృతిధర ! పురహర ! సవిత్రృవిరతి విచికిల
స్తబకమున నిరువదిలఘువులు చస లగ మొగిఁ బెనఁగున్.[1]

వికృతిచ్ఛందంబునందు:—

పద్మనాభవృత్తము.—

ఎన్నంగ నీతం డనాద్యంతుఁ డంచుం బ
రీక్షింతు రెవ్వాని వాఁ డెల్లనాఁడుఁ
న న్నేలు నా నర్కవిశ్రామ మై పద్మ
నాభం బగుఁ సప్తతంబుల్ గగంబున్. 27

మత్తాక్రీడితవృత్తము.—

మత్తాక్రీడితం బగు వృత్తం బొఁ ద్రిదశయతి
మయమననననవముల్.[2] 28

---

1 ద్వితీయపాదమందు యతి చెడినది.- 2 యతి చెడినది. మత్తాక్రీడాఖ్యం బెంపారు స్మమతనననననమహిత మగుచు ర,త్నొత్త్రబహ్మాక్రాంతం బ్గ్రిం బై (అప్పకవీయము).

కవిజనాశ్రయము

గ్రంథానుక్రమణిక

అలంపూరు శిథిలములు.



కర్త :

గడియారం రామకృష్ణశర్మ.

నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు
అలంపూరు శాఖ ప్రచురణ ౧

అలంపూరు శిథిలములు.

కర్త
గడియారం రామకృష్ణ శర్మ

గ్రంథ సహాయకులు
శ్రీయుత దుంపలి రామిరెడ్డిగారు, ఉండవెల్లి.

వ్యయ సం॥ చైత్రము

1946

 వెల 0-12-0

గ్రంథ సహాయకులు



శ్రీ దుంపల రామిరెడ్డిగారు.
ఉండవెల్లి.

కృతిసమర్పణము.

సీ॥ శ్రీల దనరారు దుర్గయమూలకంబు
తాగ్రమహితంబు రెడ్డిసంఘంబునందు
పరహితార్థకంబయి పరగుచుండు
దుంపలి కులంబు సత్క్రియా ధూర్వహంబు।

ఉ॥ ఆకుల మందు కల్గిన గుణాఢ్యులలో మనశాయిరెడ్డి సు
శ్లోకుడు తంతువుగాఁ గాంచె నతిలోకగుణుర్ హనుమంతరెడ్డి నా
శ్రీకలితుండు తిమ్మమను జేకొని గాంచె గుణానురాగు వి
ద్యా కమనీయ కాయుని వదాన్యుని గణ్యుని రామిరెడ్డినిన్॥

సీ॥ ప్రథితసరస్వతీ గ్రంథాలయంబును
మించిన ప్రీతి నిర్మించె నెవడు
బహుదాతలను గూడి పవమానసుతుని జీ
ర్ణించిన గుడి నుద్ధరించె నెవడు
బుధరంజనీ భాష్య భూషితంబగు శివ
పంచస్తవికృతి బడసె నెవడు
చారిత్రిక పురాణజాలంబు గాలించి
వంశవృత్తంబుల వ్రాసె నెవడు

గీ॥ ధర్మసంస్థలకెల్ల లేదనక నొసగి
గుప్తదాతగ విఖ్యాతి గొనె నెవండు
ఉరుగుణాకల్పుడట్టి పుణ్యుండు నాకు
నెచ్చెలిగ నేర్పడుట దైవనియతి కాదె

క॥ సంతానార్థము మూగుర। కాంతల జేపట్టి ఫలము గానని నీకున్
సంతతి సమిదు కృతి కన్యక। సంతాపం బడచి కీర్తి సంతానమునన్

ఆ॥ దాతలకు విశేష ధనవృద్ధి యగుగాత। యెన్న బడును గాత మీచరిత్ర
దుంపలాన్వయంబు గుంఫులైవరలుత। రామిరెడ్డి సుకృతరాశి యగుత

శ్రీ శ్రీ శ్రీ

పీఠిక.

ఆంధ్రదేశమునకు మండనంబై దక్షిణ కైలాస మనంబడు శ్రీశైలముయొక్క చతుర్ద్వారములలోఁ బశ్చిమద్వార మనంబరగుచు తుంగభద్రానదీతీరమునఁ గృష్ణాతుంగభద్రల సంగమస్థానమునకించుక పశ్చిమమున నీయలంపూరు పవిత్రక్షేత్రము శ్రీజోగుళాంబా బాలబ్రహ్మేశ్వరాది దేవతల కధిష్ఠానమై నిరంతరము దన యసాధారణ మహిమచేఁ దైర్థికకోటి నాకర్షించుచున్నది.

ఈపుణ్యభూమిఁగూర్చి పూర్వాచార ప్రకార మొకస్థలపురాణ మేర్పడినది. గాని యందీక్షేత్రముయొక్క చరిత్రము దెలియు నవకాశములంతగాఁ గాన్పింపవు. ఇట్టి యీకొఱంతను దీర్చు నుద్దేశమున నామిత్రుఁడు శ్రీయుత గడియారము రామకృష్ణశర్మ చిరకాలముగా నీప్రదేశమునంతయుఁ బరిశీలించి యిచ్చటి శాసనాద్యాధారముల నెల్లఁ గైకొని యీచిన్ని పుస్తకమును సిద్ధపఱిచి చరిత్రప్రియులగు నేటియాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రుఁడైనాఁడు. మఱియు దర్శనీయములయిన యిందలి ఘట్టములన్నింటిని నిటుఁ జక్కఁగాఁ బొందుపఱిచి యాత్రాపరులకును గొప్ప సాహాయ్యము చేసిన వాడయ్యెను.

చారిత్రికముగా నీక్షేత్రముయొక్క పూర్వవృత్తము ప్రదర్శించు మొదటిశాసనము పశ్చిమ చాళుక్య సమ్రాట్టులలో నొకఁడగు విజయాదిత్య పృథ్వీవల్లభుని శాశ. ౬౨౬ నాఁటి (క్రీ శ 704) శిలాశాసనమై యున్నది. విజయాదిత్యుని ప్రపితామహుఁడగు రెండవ పులకేశి వల్లభుని (క్రీ. శ. 606-640) మునిమనుమఁడు గావున నాకాలమున నిస్సంశయ [illegible] యశమంతయు బౌద్ధము [illegible] వ్యాపారములలో

మండెనని తెలియుచున్నది. ఇతనియొక్కయు నీతని పితృపితామహులయొక్కయు శాసనములు పెక్కు లీక్షేత్రమున కత్యంత సన్నిహితమైన కర్నూలు మండలమున దొరకియున్నవి. క్రీ॥ శ॥ 753 ప్రాంతమున నీబాదామీచాళుక్య రాజ్య మస్తమించి రాష్ట్రకూటుల ప్రభుత్వమారంభమైనది. కాని యారాజుల శాసనములెవ్వియు నీక్షేత్రమునఁ గాని దీని సన్నిహిత దేశమునఁగాని నేఁటివఱకును గాన్పింపలేదు,

మరల క్రీ. శ. 998 ప్రాంతమున రాష్ట్రకూటుల జయించి మొదటి వంశమునకుఁ జెందిన మొదటి తైలపు డీదేశమునంతయు పరిపాలించెను వీరిరాజధాని యగు కల్యాణపురము మనయీ యలంపురు క్షేత్రమునకు రమారమి 150 మైళ్లలో వాయవ్య దిశ యందున్నది. కావుననే యీ తెగకుఁజేరిన రాజులందఱును నీపుణ్య భూమిని సేవించి తద్వైభవమును పెక్కువిధములఁ బెంపొందించిరి. ఇందుకు సాక్ష్యముగా శా. శ 912 (క్రీ శ. 990)నాఁటి త్రైలోకమల్ల బిరుదాంకితుఁడగు నా మొదటి తైలపునిమంత్రిశాసనమే యీక్షేత్రమున గన్పట్టుచున్నది. ఈవంశపురాజులలోఁ గడపటి వాఁడగు మూఁడవతైలపుని కాలపు శా. శ ౧౦౭౫ (క్రీ. శ. 1153) నాఁటి శాసనముగూడ నిందుఁగలదు క్రీ. శ. 1155 ప్రాంతమునఁ గడపటి తైలపుని ఁతసి సేనాధిపతియగు కలచురి బిజ్జలుఁడు యుద్ధమున జయించి కల్యాణము నాక్రమించెను. బిజ్జలుని కొడుకగు భుజబల మల్లవీర సోమిదేవుని పాలనమును దెలుపు శాసనములుగూడ, గొన్ని యిందున్నవి. అటుపిమ్మట నీప్రదేశమంతయుఁ గాకతీయ రాజ్యములోఁ జేరిపోయెననుట కీయలంపూరు తాలూకాలోనిచ్చటి కతి నిమాజములో నున్న భీమవరమునందుఁ గానవచ్చు మొదట

ప్రతాపరుద్రుఁడనఁబడురుద్రదేవుని శిలాశాసనము సాక్ష్యమిచ్చుచున్నది ఈవంశములో గడపటి వాఁడగు ప్రతాపరుద్ర చక్రవర్తి రాజ్యకాలమున ననఁగా క్రీ. శ. 1299 లో వేయఁబడిన తత్పాలిత ప్రజల శాసనముగూడ నొకటి యున్నది. తరువాత క్రీ. శ. 1353 లో (విజయనగర సామ్రాజ్య వ్యాప్తికాలమున) మహామండలేశ్వర అంత్యం బరగండ పెర్మాడిరాయని మంత్రి అయితరాజ ప్రధాని యిందుఁ గామాక్షీదేవిని బ్రతిష్ఠించి సత్లోక శాసనము దెలుపుచున్నది. ఈకాలములో గుల్బర్గా రాజధానిగా నేర్పడిన బహమనీ రాజ్యమున్నదిగాని రెండవ హరిహరరాయని యంత్యకాలము వఱకును (క్రీ. 1404) నీతురుష్క రాజ్య మీప్రాంతములకు వ్యాపింపలేదు. 1420 ప్రాంతమున బహమనీ రాజగు ఫిరోజిషా సుల్తాను గతించి యాతని తమ్ముఁడగు నహమ్మదుషా రాజ్యమునకు వచ్చెను. 2వ హరిహరరాయని పిమ్మట నతని యిద్దరు కుమారులలో నంతఃకలహములు జనించినట్లూహించుట కాధారములు గలవు ఈకాలముననే "ఖాజాబందేనవాజ్" అనునతడు గుల్బర్గా నగరమునకు వచ్చినట్లును నతని అల్లుఁడైన "షా అలీ" యనుసాధు లీప్రదేశమున జేరి కొంతకాలము అలంపూరునందు నివసించి యచ్చటనే మరణించినట్లును నీపుస్తకముయొక్క 20,21 వ పేజీలలో సవిస్తరముగ వ్రాయబడియున్నది ఇతనిని గూర్చియు నీతని మరణమును గూర్చియు గ్రంథకర్త కొన్ని విషయముల నిందు వ్రాసియున్నాడు నాయుద్దేశములో నీతని సాధుత్వమెట్లున్నను గుల్బర్గా మహమ్మదీయ రాజ్యవ్యాప్తి కీతని యలంపూరు ప్రవేశమొక సాక్షి యనియు నీతని మరణము ప్రౌఢదేవరాయని రాజ్యారంభకాలములో ననగా 1423 కు పిమ్మట నాతని శ్రీశైలయాత్రా సన్నిహిత కాలమున జరిగియుండుననియు నైయున్నది. ఇందుకాతని శిరఃకబం

ధముల చరిత్రమే కొంతవరకాధారము కావచ్చును. ఇతని మరణముతో తురకల నీప్రదేశము హైందవరాజుల పాలనములోనికివచ్చి క్రీ శ 1614 ప్రాంతమున మరణించిన వెంకటపతిరాయల రాజ్యాంతమువరకును వారిపాలనములోనే యుండినదని నిశ్చయింపవచ్చును. శ్రీకృష్ణదేవరాయల ప్రభుత్వకాలమున నీక్షేత్రము కొంత యున్నతస్థితికి వచ్చెననుట కాధారములీ పుస్తకమునందే కొన్ని చూపబడినవి. 1614 మొదలుకొని నేటివరకును నిది మహమ్మదీయ ప్రభువుల పాలనమునందే యున్నదని ఖండితముగా జెప్పవచ్చును.

ఈగ్రంధకర్త ఈపవిత్రక్షేత్రము నన్ని విధముల శోధించి తనపరిశ్రమ కెన్నియో విఘ్నములు ప్రత్యక్షములగుచున్నను వానిని లెక్కింపక ఈపుస్తకమును సిద్ధపరచినందుల కాంధ్రలోకమంతయు సంతసింపవలసియున్నది. చరిత్ర ప్రసిద్ధివలననైననేమి పవిత్రతవలననైననేమి ఈక్షేత్ర మాంధ్రులకు పరమపూజ్యమైనది. అందును పశ్చిమాంధ్రుల కిదియొక యైతిహాసిక ఖనిగా భావింపదగియున్నది. గ్రంధకర్త ఇందుసూచింపబడిన శాసనములన్నింటియొక్కయు పూర్తి వృత్తాంతములను వివరించి వానినన్నింటిని యధాస్వరూపమున ముందుముందు ప్రకటింపదలచియున్నాడు. ఆకార్యము నెరవేరి చో నిప్పటికి ప్రకటితములుకాని పశ్చిమాంధ్రదేశ చరిత్రాంశము లెన్నియో వెలువడగలవు.

శ్రీ బాలబ్రహ్మేశ్వరస్వామి ఈయువకునకు దీర్ఘాయురారోగ్యైశ్వర్యముల నిచ్చి తనకును దననివాసస్థానమైన పశ్చిమాంధ్ర దేశమునకును నత్యంతోపకారము గలుగజేయువల్లనుగ్రహించుగాక యని యాదేవుని పెక్కువిధముల ప్రార్థించుచున్నాను.

17-4-46 | ఇట్లు బుధజనవిధేయుడు,
కర్నూలు | **అనుముల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి.**

కృతజ్ఞత.


వ్రాతయనిన జడ్డగించు నన్ను ప్రేరేపించి ఈపుస్తకమీరూపము నొందుటకు ముఖ్యకారకులై అల్పజ్ఞతచే అడుగడుగునకును నాకు కలుగు సందేహములను దీర్చుచు అవధి ఆరోగ్యము చాలినంత లేకున్నను అత్యాదరముతో పీఠికను వ్రాసి యిచ్చిన శ్రీపూజ్యపాదులగు అనుముల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారికిని,

వ్రాసిన గ్రంధము వెలుగు జూచుటెట్లా యను ప్రతిరచయితయు పడు దైన్యమునకు నన్ను పాల్గానీక గ్రంధరచనా సమయమున ననేక పరామర్శ గ్రంధముల నిచ్చి ఈకృతినిట్లు దిద్దించి వెలుగు జూపించిన వదాన్య శేఖరులును నా చిరకాల మిత్రులునగు శ్రీ దుంపల రామిరెడ్డి గారికిని,

ఉద్యోగ భారముచే తీరిక లేకున్నను శ్రమవహించి నాకోరికను మన్నించి వచ్చి అలంపూరు దేవాలయ శిల్పముల ఫోటోలను దీసి బ్లాకులు దీయించి పుస్తకము నందముగ జేయుటకు తోడ్పడిన సుహృన్మణి శ్రీ కే. యస్. పోల్కిస్ గారికిని,

హృదయపూర్వకములగు కృతజ్ఞతావందన సహస్రముల నర్పించుచున్నాను.

గ్రంధకర్త.



నగార ఖానా
పడమర
ప్రవేశద్వారము
కామాక్షి
దర్గా
అశ్వత్థ
వేదిక
తోట
తూర్పు

పరదేవతాయై నమః.

౧ అలంపూరు.

ద్రోణాచలం సికింద్రాబాదు రైలుమార్గమున 'అలంపూరు రోడ్డు, స్టేషనునందు దిగినచో నందుండి గుఱ్ఱపుబండ్లపై 6 మైళ్ళ దూరమునగల అలంపూరుగ్రామమును జేరవచ్చును. ఇది నైజాం రాజ్యమునకు జెందిన రాయచూరుజిల్లాలో నొక తాలూకా ముఖ్యస్థానము. తుంగభద్రాతీరమున నుండుటచే గొప్ప తీర్థముగాను శ్రీజోగుళాంబా బ్రహ్మేశ్వరు లుండుటచే దక్షిణకాశీక్షేత్రముగాను ప్రసిద్ధికెక్కినది. ఇందలి చారిత్రిక ధార్మిక విశేషములను జూచుటకై వచ్చు యాత్రికులు దిగుటకు ఆలయముననే పెక్కు బసలున్నవి. సర్కారువారి ముసాఫిర్ బంగళా ఒకటున్నది.

అలంపూరు తాలూకా నిజాంరాష్ట్రమున మిక్కిలి చిన్న తాలూకా. ఇది మదరాసురాష్ట్రము నంటి యున్నది. ఈ తాలూకాలో మొత్తము గ్రామములు (48) అందులో (6) గ్రామములు బేచిరాగులైనవి (1) గ్రామము జాగీరుగ్రామము 1941 సంవత్సరపు గవర్నమెంటు సెన్సస్‌రిపోర్టులో 63 గ్రామములనియు. ఆంధ్ర విజ్ఞానసర్వస్వము 2 వ సంపుటములో 43 గ్రామములనియు పొరపాటుగ వ్రాయబడియున్నది.

ఈ తాలూకాను ప్రాగ్దక్షిణములలో తుంగభద్రానదియు ఉత్తరమున కృష్ణానదియు చుట్టిప్రవహించుచు నీశాన్యభాగమున

పరదేవతాయై నమః.

౧ అలంపూరు.

ద్రోణాచలం సికింద్రాబాదు రైలుమార్గమున 'అలంపూరు రోడ్డు, స్టేషనునందు దిగినచో నందుండి గుఱ్ఱపుబండ్లపై 6 మైళ్ళ దూరమునగల అలంపూరుగ్రామమును జేరవచ్చును. ఇది నైజాం రాజ్యమునకు జెందిన రాయచూరుజిల్లాలో నొక తాలూకా ముఖ్యస్థానము. తుంగభద్రాతీరమున నుండుటచే గొప్ప తీర్థముగాను శ్రీజోగుళాంబా బ్రహ్మేశ్వరు లుండుటచే దక్షిణకాశీక్షేత్రముగాను ప్రసిద్ధికెక్కినది. ఇందలి చారిత్రిక ధార్మిక విశేషములను జూచుటకై వచ్చు యాత్రికులు దిగుటకు ఆలయమునందే పెక్కు బసలున్నవి. సర్కారువారి ముసాఫిర్ బంగళా ఒకటున్నది.

అలంపూరు తాలూకా నిజాంరాష్ట్రమున మిక్కిలి చిన్న తాలూకా. ఇది మదరాసురాష్ట్రము నంటి యున్నది. ఈ తాలూకాలో మొత్తము గ్రామములు (48) అందులో (6) గ్రామములు బేచిరాగులైనవి (1) గ్రామము జాగీరుగ్రామము 1941 సంవత్సరపు గవర్నమెంటు సెన్సస్‌రిపోర్టులో 53 గ్రామములనియు. ఆంధ్ర విజ్ఞానసర్వస్వము 2 వ సంపుటములో 43 గ్రామములనియు పొరబాటుగ వ్రాయబడియున్నది.

ఈ తాలూకాను ప్రాగ్దక్షిణములలో తుంగభద్రానదియు ఉత్తరమున కృష్ణానదియు చుట్టిప్రవహించుచు నీశాన్యభాగమున

నందికొట్కూరు తాలూకాయును కలవు. ముఖ్యస్థానమగు అలంపూరు ఉత్తర వాహినియగు తుంగభద్రాతీరమున నున్నది. ఇది పూర్వము సుప్రసిద్ధరాజధానియై పవిత్రక్షేత్రమై వన్నెకెక్కినది.

౨ ఇందలి ధార్మిక విశేషములు.

ఇచ్చట వ్యవహారమునందే గాక పూర్వవాఙ్మయమందును శిలాలేఖనములందును అలంపూరు దక్షిణవారణాసి యనియు భాస్కరక్షేత్రమనియు, శ్రీశైల పశ్చిమద్వారమనియు ప్రసిద్ధిగన్నది. వ్యవహారమాత్రమే కాక కాశీక్షేత్రమునకును దీనికిని చాలపోలికలును గలవు. అది గంగాతీరమున నున్నది. ఇది తుంగభద్రాతీరమున నున్నది. అందు తీరమున 64 ఘట్టములున్నవి. ఇందును 64 ఘట్టములున్నవి. అక్కడ ప్రధానదైవము విశ్వేశ్వరుడు. ఇక్కడ బ్రహ్మేశ్వరుడు. అట ముఖ్యదేవీపీఠము విశాలాక్షికి. ఇట జోగుళాంబది. అచట దుంఢిగణేశకాలభైరవులున్నారు. ఇచటను గలరు. అందలి ప్రధానాలయము వరణ అసి నదుల మధ్యమున నున్నది. ఇందలి ఆలయము వేదావతి నాదవతీ నదుల సంగమమునున్నది దానికి సమీపమున గంగాయమునా సంగమమున్న దీనికి దగ్గరగా కృష్ణా తుంగభద్రా సంగమమున్నది. ఇట్లీ ఎన్నో సాదృశ్యములు దక్షిణకాశీ అనుటకు తగి నేటికిని నష్టావశిష్టములై యున్నవి

బ్రహ్మేశ్వరాలయమునందు రేణుకా విగ్రహమున్నది. స్థలపురాణములో నొక పెద్దగాథయున్నది పరశురాముడు పిత్రాజ్ఞచే రేణుకాదేవి తలనరుకుటయు ప్రసన్నుడగు తండ్రితో మాతృదేవిని బ్రతికించుమని వేడుటయు ఖండింపబడిన శీర్షము చండాలవాటికలో పడుటచే నామె బ్రతుకజాలదనియు ఆశీర్షము నిమ్నజాతులచే పూజింపబడునని జమదగ్ని చెప్పుటయు మొదలగు విష

యములు సవిస్తరముగనందు వ్రాయబడియున్నవి. ఆశిరమునకే యెల్లమ్మ అనిపేరు. ఇప్పటికిని యీతాలూకాలో యెల్లమ్మ పలుతావుల పూజింపబడుచున్నది. మహారాష్ట్రము నందలి చిపళూణ అను ప్రదేశమునందును, కర్ణాటకమునందున్న సవదత్తియందును, యీయెల్లమ్మ ప్రధానదేవతయై అర్చింపబడుచున్నది. ఆ స్థానిక గాథలును యెల్లమ్మను రేణుకాదేవిగా వాకొనుచున్నవి. అలంపూరు తాలూకాలోని వుండవెల్లి యను గ్రామమున యెల్లమ్మకు సంస్కృత రూపమగు హేమలానామముతో నొక పెద్ద శీర్షము ఆరాధింపబడుచున్నది. యీఆలయముకూడా చాలా ప్రాచీనమైనదే. కబంధము మాత్రము దిగంబరముగా నుండి రేణుకాభూదేవులను పేరుతో కొల్వబడుచున్నది. చిత్రమేమనగా తుంగభద్రా తీరమునందలి ప్రతిక్షేత్రమునందును, యిట్టి నగ్నకబంధములు కనబడుచున్నవి. అలంపూరు తాలూకాలోనే యివి మూడు చోటుల నున్నవి, అలంపూరులో మూడు పరశురామ విగ్రహములున్నవి. ఈవిషయమింకను శోధింపవలసియున్నది.

అలంపూరు నందును తాలూకాలోని ప్రతిపల్లెయందును నాగమూర్తులు చాలకనబడును. ఈప్రాంతములలో బౌద్ధయుగమునకు ముందునుండియే నాగారాధన ప్రారంభమై యుండవచ్చును. ఒకొక గ్రామములో విశేషరూపములతో నాగ విగ్రహములు చెక్కబడియున్నవి. అన్ని మతముల వారికి సంబంధించిన దేవాలయములును కలవు. సామాన్యముగా నిందులేని విగ్రహమే యొకచోట లేదు. స్కాందపురాణమున బ్రహ్మేశ్వరస్తుతిగలదు. పవిత్రమైన శ్రీశైలక్షేత్రపు నాలుగు ద్వారములలోనిది పశ్చిమద్వారమని గణుతికెక్కినది. పూర్వకాలమున నీస్థలము జైనబౌద్ధములకు విహారస్థానమై యుండినటుల కొన్ని గుర్తులను బట్టి యూహించుకొన వచ్చును.

అలంపూరునకు 8 మైళ్లదూరమున కృష్ణా-తుంగభద్రా సంగమమున్నది. అక్కడను పెద్ద ఆలయముకలదు. అదికూడా భాస్కరక్షేత్రమే-ఆప్రశాంతస్థలమందలి ప్రకృతి దృశ్యముల నాలోకించుటకై దూరదేశ యాత్రికులు పలువురు పోవుచుందురు. శివరాత్రిసమయమున బ్రహ్మేశ్వరస్వామికి బ్రహ్మోత్సవరథోత్సవములు జరుగును.

కాశికి వలెనే ఇక్కడికిని బహుదూరదేశములనుండి అస్థులు గలుపుటకై యాత్రికులువచ్చుచుందురు. ప్రతిపర్వకాలమందును తైర్థికావళి విశేషముగ నుండును. ఈక్షేత్రమున కోటిలింగము లున్నవని ప్రతీతికలదు.

ఇందు లకులేశ్వర విగ్రహముకలదు. బసవేశ్వరునకుముందు శైవము నాలుగుశాఖలుగా నుండెను. అవి పాశుపత, కాపాలిక, కాలాముఖ లకులీశములను పేరబరగుచుండెను. ఈలకులీశ శైవము క్రీస్తుశక ప్రథమ శతాబ్దమున వ్యాప్తిగాంచినది. దీనికి ఉత్తరభారతమునందలి భరుకచ్ఛము మాతృభూమి. అందుండి ఈసాంప్రదాయము అఖిలభారతమునందును వ్యాపించెను. ఈసిద్ధాంతము ననుసరించి మహేశ్వరునకు నగ్నత్వ గదాధరత్వములు ప్రధాన చిహ్నములుగా పరిగణింపబడుచున్నవి. ఇందలి విగ్రహము చతుర్భుజత్రినేత్రము సవ్యహస్తములయందు, గదాత్రిశూలములును వామహస్తములయందు డమరుకమానవ కంకాళములును ధరించినగ్నముగా నిలబడియుండునట్లు చెక్కబడి ఈవిగ్రహము మిక్కిలి మనోహరముగా నున్నది. ఈమూర్తి నేడు జలలింగేశ్వర ఘట్టమునందున్నది బ్రాహ్మణవీధిలోని రేవులో నీకుట్టముకలదు.

శ్రీ చిలుకూరు నారాయణరావు పంతులుగారు తమపండితారాధ్యచరిత్ర పీఠికలో లకులేశ్వర శైవ సాంప్రదాయము నితర ప్రాంతములలో నిరూపించి ఆంధ్రదేశమున లేవట్లుశంకించిరి. నిజాం రాష్ట్రమునందలి తెలంగాణమునకు చేరిన మాదిగొడ్డికుంట శాసనములో కాకతిప్రోలరాజు గురువగు రామేశ్వరదీక్షితుడు లకులేశ్వరాగమవేదియని చెక్కబడియున్నది. ఈశాసనము శ్రీకంభంపాటి అప్పన్నశాస్త్రిగారిచే ప్రకటింపబడిన "వేయిస్తంభాలగుడి శాసన"మను గ్రంథమందు ఉద్ధరింపబడినది. 12 శతాబ్దాంతమందుండిన పాల్కురికి సోమనాథమహాకవి తనపండితారాధ్యచరిత్రమున నీక్షేత్రమందు లకులేశ్వరమను నొకతీర్థమున్నట్లు వ్రాసియున్నారు. బహుశః శ్రీపంతులుగారి సూక్ష్మదృష్టిలోనిది పడియుండ లేదనుకొనెదను.

ఈఆలయముల నిర్మాణమునకుపయోగపడిన యెఱ్ఱరాయి కర్నూలున కేడుమైళ్లదూరములోనున్న జగన్నాథంగుట్టలోనిది. ఈ ఆలయమునకై త్రవ్వినగనులలో నిప్పుడొక పుష్కరిణియు ఆలయమంటపాదులును ఏర్పడి ఆప్రదేశముకూడ యాత్రాస్థలమైనది.

3 అలంపూరుయొక్క ప్రాచీనత.

అలంపూరునందును పరిసరప్రాంతములందును ప్రాచీనఇతిహాసయుగ చిహ్నములగు వస్తువులు అప్పుడప్పుడు దొరుకుచున్నవి ఈజిల్లా కేంద్రమగు రాయచూరికి సమీపమున నశోకుని ధర్మశాసనములు బయల్పడినవి.

ఇప్పటికిని ఆంధ్రచక్రవర్తులగు శాతవాహనుల కాలపు రాగినాణెము లీప్రాంతములలో లభించుచున్నవి. క్రీస్తుశకారంభమున నీప్రాంతమంతయు బౌద్ధమునకు తర్వాత జైనమునకును క్రీడాస్థలమై యుండెను. ఇదే తాలూకాలోని తక్కసిల, ఉండవెల్లి అను గ్రామములును అలంపూరికి ఆరుమైళ్ళలోనున్న శాతనకోట

యు బౌద్ధసంబంధమును జాటుచున్నవి. ఎక్కడనో ఉత్తర భారతమున గల తక్కసిల, విశ్వవిద్యాలయమై జగద్విఖ్యాతిగాంచినది. తక్షశిల దీని సాంస్కృతిక రూపమే. పంజాబులో నుండిన, "పండేలి" కూడా బౌద్ధస్థానమే. నేటికిని బెజవాడకు సమీపమునగల ఉండవల్లిలోని బౌద్ధగుహాలు ప్రసిద్ధినొందియున్నవి. ఈ పేరులుగల గ్రామము లీప్రాంతమున గనపడుట గమనింపదగినది. బళ్ళారి జిల్లాలోని "హిరేహడగల్లి" యందు దొరకిన తామ్రశాసనమును బట్టి ఆప్రాంతములకు "సాతాహానిరట్ట" "సాతాహానిహారం" అను పేరుండెనని తెలిసికొనవచ్చును. అది అలంపూరికి 50 మైళ్ళ దూరమునన్నది. ఇక్కడి కారుమైళ్ళదూరములో "శాతాహానకోట" పూర్తిగాశిధిలమై అదే పేరుగల చిన్నపల్లెతో నిప్పటికిని తుంగభద్రాతీరమున నున్నది. వీనినిబట్టి క్రీస్తుశక తృతీయశతాబ్దమువరకు అమరావతి ధాన్యకటకములు రాజధానులుగా దక్షిణాపథమంతయు పాలించిన ఆంధ్ర చక్రవర్తులకుకాని తద్వంశశాఖలలో నొకదానికి సంబంధించిన రాజులకుగాని యీప్రాంతములన్నియు లోబడియుండెనని స్పష్టముగా తెలిసికొనవచ్చును. వీరు బౌద్ధమతము బోషించిరి. వీరినే శాతవాహనులందురు. ఏకారణముననో యీప్రాంతములలో బౌద్ధావశేషము లొక్కటియులేకుండ బోయినవి. కేవలమీగ్రామములు మాత్రము మిగిలి ప్రాచీనేతిహాసమును స్మృతికి దెచ్చుచున్నవి. తుంగభద్రలో జోగుళాంబవాగు కలియుచోట వాగు ఒడ్డున నొకజీర్ణ మంటపమున్నది. అందు అజంతా చిత్రములను బోలిన యొక స్త్రీ మూర్తి పడియున్నది. అదిబౌద్ధశిల్పమనుటకు సందేహములేదు


బౌద్ధముతర్వాత జైనము బాగుగా నీప్రదేశములలో వ్యాపించినది ఇందలి ఆలయనిర్మాణము దాక్షిణాత్యశిల్పపద్ధతితోగాక బుద్ధగయ భువనేశ్వరముల గోపురమువంటి గోపురములుగల ఔత్తరీయ పద్ధతితో నివి నిర్మింపబడియున్నవి. ఈప్రాంతములందున్న జైనులను పారద్రోలి శైవులు విజృంభించిరి ఆజైనులవెంటనున్న ఔత్తరీయశిల్పుల చేతనే ఈఆలయనిర్మాణము చేయించిరి. ఇందలి దేవీమూర్తి జోగుళాంబాఅని ప్రసిద్ధికెక్కినది. ఈజోగుళా బశబ్దము సంస్కృతముగాదు. యోగిశబ్దమునకు వికృతిగా జోగిశబ్దమొకటియున్నది. ఇదే తెలంగాణమున జోగిపేట అను పూర్వపు జైనస్థానమున్నది. జోగిణి అను దేవత పూర్వగ్రంథములలో కనబడుచున్నది. ఆజోగిణికిని ఈజోగుళాంబకు నేదైన సంబాధమున్నదేమో. శైవులీ విగ్రహమునుగూడ భిన్నముచేసియున్నారు. కాని ఈప్రాంతములలో జోగుళాంబకే యెక్కువ పలుకుబడి యున్నందున మరల నామెను పరాశక్తిగ బరివర్తింప జేసికొని బ్రహ్మేశ్వరునకు ముడిపెట్టియున్నారు. ఇప్పటికిని శ్రీజోగుళాంబా బ్రహ్మేశ్వరులకు కల్యాణోత్సవములు జరుగుచున్నవి. ఇందలి జైన చిహ్నములుగూడ నిశ్శేషముగ బోయినవి. అలంపూరికి 25 మైళ్ళదూరమున నున్న పూడూరను గ్రామము గద్వాల ఇలాకాలో చేరియున్నది. అందు గొప్ప జైనతీర్థంకరుల విగ్రహములును శాసనములును గలవు. ఆశాసనములలోని రాజులకు "అలంపూరు రిపుభుజంగ వైయాకరణం" అనువిశేషణమున్నది. ఆరాజుపేరు హల్లకరసు ఇతడు త్రిభువనమల్ల దేవుని సామంతమండలేశ్వరుడుగా పూడూరును పాలించినాడు.


ఈఆలయములెప్పుడు నిర్మింపబడెనో తెలుపగల ఆధారములింతవర కొకటియును దొరకలేదు. దేవద్రోణిలో కోటగోడకు వేయబడి ఒక శాసనమున్నది. ఈశాసనమే ఇక్కడి శిలాలేఖనములలో ప్రాచీనమైనది. ఇది 7 శతాబ్దాంతమున నున్న విజయాదిత్యుడను బాదామీచాళుక్య సార్వభౌముడీ ఆలయములకు ప్రాకారము గట్టించెనని తెల్పుచున్నది. ఈశాసనపు చివరిభాగమున బెంగాలీలిపిలో నొక లేఖనమున్నది. సంపూర్ణాంధ్ర ప్రదేశముగు నీ చోట బెంగాలీలిపి యెట్లువచ్చెనో పరిశోధింప వలసియున్నది

౪ అలంపూరు సంక్షిప్త చరిత్ర.

స్థలపురాణములో నలంపూరు హేమలాపురమనియు శాసనాదులలో హతంపురమనియు, నలంపూరనియు, పేర్కొనబడియున్నది. ఇందొక దేవత యల్లమ్మ, అని పూర్వమునుండి పూజింపబడుచున్నది, ఈ యల్లమ్మకే సంస్కృతమున హేమలాంబాపము నిచ్చియున్నారు, ఈ ప్రాంతమునందలి ప్రాచీన దేవత యెల్లమ్మయే వెనుకటి ౨వ ప్రకరణములో నీమెనుగూర్చి చెప్పించియున్నాను ఈ దేవతపేరనే 'యల్లమపురి'యై రానురాను అల్లమపురి, అలంపురి అలంపూరు, గామారి యుండును. హతంపురమని యెట్లు పేరు వచ్చెనో సరిగా తెలియుటలేదు. "వాఖ్యాతెమస్లికత్ బిజాపూర్" అను బ్రహ్మాండ ఉరుదూ చరిత్రగ్రంథమును వ్రాసిన బషీరుద్దీన్ సాబు "షాఅలీ" అను మహాత్ముని పేరితో నీగ్రామమునకు 'షాఅలీపూర'ని అల్పార నివ్యవహారముకలిగి అలంపూరను పేరిరూపమేర్పడి యుండెనని' వ్రాసియున్నాడు. కాని పై 'షాఅలీపాదుషా' 15 శతాబ్దమున బిజాపురం సుల్తానుల కాలములో వచ్చినవాడు. పూడూరునందున్న 9 శతాబ్దపు శాసనములలోను అలంపూరునందలి 10 శతాబ్దపు శాసనములలోను అలంపూరు శబ్దము కనబడుచున్నది. నిన్న మొన్నటి 'షాఅలీపాదుషా'కును ప్రాచీన నామమగు అలంపూరునకును సంబంధ మేమాత్రమును లేదు. ఎప్పుడో జైన శైవ సంఘర్షణలచే పాడైన తరువాత హతంపురమని పిలువబడెనేమో?

ఇదే రాయచూరుజిల్లాలో నశోకధర్మశాసనములు బయలుపడుటచే నీప్రాంతమంతయు నాకాలమున మౌర్యసామ్రాజ్యమునకు జెందియుండెనని యూహింపవచ్చును పిమ్మట క్రీస్తుశకారంభమునుండి 3 శతాబ్దములవరకు ఆంధ్ర చక్రవర్తులగు సాతవాహనులకు లోబడి యుండెనని యిక్కడికి సమీపమునగల శాతసకోట,





అన్నసత్రము

సాక్ష్యమిచ్చుచున్నది. అలంపూరికి సమీపముననున్న కర్నూలు బళ్ళారి మండలములా కాలమున మౌర్యసాతవాహన సామ్రాజ్యములకు చెందియుండెనని ఆమాండలిక చరిత్రములు చెప్పుచున్నవి.

సాతవాహనుల తరువాత దక్షిణ ప్రాంతమంతయు పల్లవ కదంబులకు లోబడియుండెనని హిందూదేశ చరిత్రలుచెప్పుచున్నవి

వీరి పిమ్మట (౨)పులకేశి విక్రమాదిత్యులను బాదామీ చాళుక్య సార్వభౌములు పల్లవకదంబుల నోడించి దక్షిణాపథమంతయు నేలిరి. ఈవిక్రమాదిత్యుని కుమారుడు వినయాదిత్యుడు దక్షిణ యాత్రలనన్నిటిని చేసి ఎన్నో క్షేత్రములకు దానము లిచ్చియున్నాడు. వినయాదిత్యుని తామ్రశాసనములు హంపీక్షేత్రమునందును కర్నూలుమండలమునందునుఎక్కువగా దొరికి ప్రభుత్వము చేత రక్షింపబడుచున్నవి. ఈబాదామి చాళుక్యుల పూర్వులు రాయలసీమలోని వారనియు అక్కడి నుండియే పైకిబోయి బాదామి రాజధానిగా దక్షిణాపథ సామ్రాజ్యము నేలిరనియు శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు ధాత సంవత్సర భారతిలో వివరించి యున్నారు. అందువలననే ప్రాచీన చాళుక్యుల శాసనములు విరివిగా కర్నూలు బళ్ళారి అనంతపురం కడపజిల్లాలలో దొరుకుచున్నవి. పశ్చిమాంధ్రము నందలి చారిత్రిక సామగ్రిని సంపాదించి ఎవరైన పరిశోధక మహాశయులు వ్రాయగడగినచో బ్రహ్మాండమైన చరిత్ర మగును. పైవినయాదిత్యునికుమారుడగు విజయాదిత్యుడే అలంపూరి దేవాలయ ప్రాకారమును గట్టించినవాడు. ఇతడు క్రీ॥ శ॥ 697–733 ప్రాంతములలో రాజ్యమేలెను ఇతని శాసనము దేవద్రోణిలో కోటగోడకు వేయబడి యున్నది. అందు శకవర్షంబులు 626 అని యున్నది. అది క్రీ॥ శ॥ 704సంవత్సరమగును.

ఈచాళుక్యులు బాదామీనగరమునుండి పాలించిరి. వారిలో కీర్తివర్మతనయుడు క్రీ॥ శ॥ 600 సంవత్సర ప్రాంతమున వేంగీదేశపాలకుడై తూర్పు చాళుక్యుల మూలపురుషుడయ్యెను. బాదామీ చాళుక్యులు 9 వ శతాబ్దమువరకును అవిచ్ఛిన్నముగా సార్వభౌములుగ నుండిరి. అనంతరము రాష్ట్రకూటులువిజృభించి బాదామీ చాళుక్య సామ్రాజ్యమును కబళించిరి. దక్షిణమునుండి చోళుల ఒత్తిడిచే వితాకు చెందియున్న చాళుక్యులను మాన్యఖేట పాలకులగు రాష్ట్రకూటులు సులభముగ నిర్జించిరి. అందుచే తరువాత చాళుక్యరాజుల పేరులు అంతగా చరిత్రలో కనబడకున్నవి. మరల 10 శతాబ్దమున రెండవ తైలపుడు కల్యాణిలోనుండి పాలనమారంభించెను. ఈతని పిదప ప్రథమ సోమేశ్వరుడు పరాక్రమశాలియై జారిపోయిన సార్వభౌమత్వమును నిలబెట్టెను వీరినేపశ్చిమ చాళుక్యులనెదరు.

బాదామీ చాళుక్యులును కాంచీచోళులును ఎడతెగక యుద్ధముసేయుచుండిరి. 11 శతాబ్దారంభమున చోళరాజగు రాజాధిరాజు కల్యాణిని స్వాధీనము చేసికొనగా ప్రథమసోమేశ్వరుడు రాజాధిరాజునుజంపి పశ్చిమ చాళుక్య సామ్రాజ్యమును విస్తరింపజేసెను. చోళులకు తూర్పు చాళుక్యులతో బాంధవ్యము కలిసెను. ఆంధ్రభారత నిర్మాతయగు రాజరాజనరేంద్రుని తండ్రి విమలాధిత్యుడు వేంగీ చాళుక్యసార్వభౌముడు. ఇతడు చోళసామ్రాజ్య ధురంధరుడగు రాజేంద్ర దేవుని కుమార్తె కుందమాంబను వివాహమాడెను. ఈరాజేంద్రచోళుని కుమారుడే గంగైకొండ చోడదేవుడు. ఇతడు నిర్వక్రపరాక్రమ శాలియని పేరు వహించెను. ఇతనికి ఇరుమడి చోళుడనికూడ బిరుదమున్నది. ఇతడు త్రైలోక్యమల్లుని

కాలమునాడు. బ్రహ్మేశ్వరాలయమునందలి యొక శాసనములో త్రైలోక్య మల్లుని సామంతమండలేశ్వరుడగు నిరుగని చోళుడు కనబడుచున్నాడు. ఈయిరువురు నొకరేనై యుందురా? గంగైకొండ చోడదేవుని కుమార్తెను వివాహమాడి రాజరాజనరేంద్రునికుమారుడు చోళ తూర్పుచాళుక్య సామ్రాజ్యములు రెంటిని కాంచీనగరమునుండియే పాలించెను. ఇతనిపేరు కులోత్తుంగ చోడదేవుడు ఈకులోత్తుంగుని శాసనములు శ్రీశైలమునందును నందికోటూరు తాలూకా యందలి సిద్ధేశ్వరమునందును గలవు. ఇతని కొడుకు విక్రమ చోళుడు ఈప్రాంతములకు ప్రతినిధిగా నియమింపబడియుండెను ఇతని శాసనములు నందికొటుకూరు రామళ్ళకోట తాలూకాలలో గనబడుచున్నవి.

కల్యాణీనగరమునుండి విజృంభించిన పశ్చిమచాళుక్యులు చోడుల ఔద్ధత్యమునడంచి తమప్రదేశములన్నిటిని సాధించిరి. 6వ విక్రమమాదిత్యుని కాలమున కులోత్తుంగ చోడదేవునితో తీవ్ర యుద్ధములు సాగుచుండెను. కులోత్తుంగుని తరువాత వానికి సామంతులుగ నున్న తెలుగు చోడులు కల్యాణీచాళుక్యులకు సామంతమండలేశ్వరులై వారిసామ్రాజ్యసౌధమునకు దృఢస్తంభములైవన్నెకెక్కిరి. తెలుగు చోడులలో కందూరిచోడులు వెలనాటిచోడులు ఉదయగిరి చోళులు కొణిదెనచోడులు అను పలుశాఖలవారున్నారు. వీరందరును పశ్చిమ చాళుక్య సామంతులై వాఙ్మయమునకును ధర్మమునకును సేవచేసి చరిత్ర ప్రసిద్ధిని గసినారు. ఆతరువాత నీప్రాంతములలో చోళుల ప్రతాప మడుగంటెను.

పాశ్చాత్యచాళుక్యులలో ప్రథమ సోమేశ్వరుని కాలము నుండియే కల్యాణి చాళుక్య సామ్రాజ్యసౌధమునకు దృఢమగు

ఈసమయమున దక్షిణదేశమల్ల కల్లోలముగ నుండెను. హైందవ సామ్రాజ్యము లస్తమించుటయు మతపు పిచ్చిగల మహమ్మదీయులు వెంటాడుచుండుటయు సహింపలేక హిందువులు సమర్థుడగు నాయకుని కొరకు నిరీక్షించుచుండిరి ఇంతలో హరిహరరాయ బుక్కరాయలనువారు నడుముకట్టిరి వైదికధర్మ రక్షకాచార్యుడగు మాధవవిద్యారణ్యస్వామి వీరికితోడయ్యెను, విజయనగర సామ్రాజ్యమునకు రాజధానీమతల్లియగు విద్యానగరము 1336 సంవత్సరమున నిర్మింపబడెను. దక్కన్ ప్రాంతములకు మరల సూర్యోదయమయ్యెను.

విజయనగర రాజులొకవంకను బహమనీరాజులు వేరొకవంకను తమతమరాజ్యములను వ్యాపింపజేసి కొనదొడగిరి ఈసందర్భమున కృష్ణానది సరిహద్దుగా నేర్పడి హిందూమహమ్మదీయులకు కురుక్షేత్రమగుచుండెడిది.

తైలపుని జయించి కల్యాణి నాక్రమించిన కలచురి బిజ్జలుడు చాలకాలమందు రాజ్యము సేయజాలకపోయెను. అతని దండనాథుడగు బసవేశ్వరుడు లేవదీసిన వీరశైవమత విప్లవము కలచురి వంశమును రూపుమాపెను. ఈసమయమున నీప్రాంతములనుకూడ కలచుర్యులు లోబరుచుకొనియుండిరి. ఇందు కలచుర్యచక్రవర్తి భుజబలమల్లుని కాలపు శాసనములున్నవి. కాలచుర్యుల తరువాత మతకలహములచే కొన్నియేండ్లుగ చీకాకొందిన కల్యాణిని నాలుగవ చాళుక్య సోమేశ్వరుడు స్వాధీనము చేసికొని కల్లోలముల నణచివేసెను. ఇతని వంశజులు కొలదికాలము మాత్రమే కల్యాణి నేలిరి. ఈవంశజుడగు పెర్మాడిరాయని మంత్రి అయితరాజు వర్ధిభాని అలంపూరికివచ్చి 1353 సంవత్సరమున బ్రహ్మేశ్వరాలయ

పశ్చిమద్వారమునందున్న కామాక్షిని ప్రతిష్ఠించెను. తరువాత కొంతకాలమునకు కల్యాణిలో హైందవపాలన మడుగంటి బహమనీ రాజ్యమున గలసిపోయెను 1320 నుండి 1520 సంవత్సరము వరకు నీప్రాంతములు స్థిరముగా నొకని పాలనకు లోబడియుండక నెన్నోఅవస్థల ననుభవించెను. ఈసమయముననే 1412 సంవత్సరమున ఢిల్లీనుండి ఖ్వాజాబందెనవాజ్ గేసుదరాజ్ అనుసాధువు గుల్బర్గానగరమునకు వచ్చెనని దక్కన్ చరిత్ర చెప్పుచున్నది. అప్పుడు ఫిరోజషా బహమనీ అనునతడు పాలకుడుగానుండెను. పైసాధువునకు అల్లుడగు షాఅలీషాదుషా తరువాత నెప్పుడో అలంపూరికి వచ్చిచేరెను.

తురుష్కుల అత్యాచారములచే మథింపబడిన దక్షిణాపథ రత్నాకరమునుండి విజయనగరసామ్రాజ్య సుధాకరు డుదయించెను బుక్కరాయ రెండవహరిహరరాయ దేవరాయల కాలములలో నీసామ్రాజ్యము నలుమూలల వ్యాపించి పేరెన్నికగాంచెను. శ్రీమదాంధ్రరాజాధిరాజపరమేశ్వర శ్రీకృష్ణదేవరాయలు సింహాసనారూఢుడగుటతో దక్షిణదేశ చారిత్రిక ప్రపంచమున స్వర్ణయుగము ప్రారంభమయ్యెను. ఈమూరురాయరగండడు 1520 సంవత్సరమున రాయచూరును సాధించి అలంపూరికివచ్చి ఈసీమకు మహామండలేశ్వర బసవరాజును ప్రతినిధిగానిలిపి వెడలిపోయెను. నరసింహాలయావరణములోని పెద్ద ఎర్రరాతిశాసన మీవిషయమును సవిస్తరముగా చెప్పుచున్నది. అది 1521 సంవత్సరమునాటిది. బ్రహ్మేశ్వరాలయములోని శాసనముకూడా ఈవిషయమును చెప్పును అలంపూరు తాలూకాలో చెన్నిపాడు గ్రామమున కృష్ణరాయలకాలపు రెండుశాసనములున్నవి.

ప్రాచీన తాళపత్రగ్రంథమగు తిప్పన్న చరిత్రమునుబట్టి ఇప్పుడు కర్నూలుకుసమీపముననున్న ఉళిందకొండ నేలిన తిప్పన్న అను దండనాయకుడు 1545 సంవత్సరప్రాంతములో నీప్రదేశములకు కావలికాడుగా నుండెనని తెలియుచున్నది.

బహామనీ రాజ్యము 1482 లో మహమూద్‌షా బహామనీ కాలము ౧ బీదర్ ౨ బిరార్ 3 బిజాపురం ౪ అహమ్మద్‌నగర్ ౫ గోలకొండ అను అయిదు చీలికలుగా విడిపోయెను.

మహోన్నతదశ ననుభవించిన విజయనగర సామ్రాజ్యము 1565 సంవత్సరమున తాళికోట యుద్ధముతో పతనమయ్యెను.

ఈసామ్రాజ్య పతనానంతరం బీజాపురం పాదుషా కర్నూలు బళ్ళారిజిల్లాలలోని కొన్నిముఖ్యప్రాంతముల వరకును స్వాధీనమొనరించికొని యేలదొడగెను.

అలంపూరు కందనోలి సీమలకు సర్‌నాడగౌడు సర్‌దేశాయి బిరుదములతో బిజాపుర పాదుషాకు లోబడి బిజ్జుల పెదతిమ్మభూపాలుడు పాలకుడుగానుండెను. అలంపూరు ప్రాగుటూరు నగరములు అప్పుడు ముఖ్యస్థానములై యుండెను. ఈబిజ్జులవారు మోటాటిరెడ్డి శాఖకుచెందినవారు వీరు భూమిశిస్తును గుత్తకు దీసికొను కౌలుదారులు వీరికాలములోనే 1686 సంవత్సరమున బిజాపుర రాజ్యము మొగ్గలాయి ప్రవాహమున గలసిపోయెను. అకాలపు డిల్లీశ్వరుడగు ఔరంగజేబ్ దుష్పరిపాలనము దక్షిణాపథమనుగూడ తపింపజేయమొదలుపెట్టెను. ఎన్నో హిందూరాజ్యములు కూలిపోయెను. కృష్ణానదికి దక్షిణమునగల ప్రదేశము

నంతయును స్వాధీనము చేసికొనుటకై గయాసుద్దీఖాన్ పంపబడెను. అతడేకధాటిగా దాడిసాగించి కర్నూలును పట్టుకొనెను. అతనికాలముననే కర్నూలుకు ఖమర్నగరమని పేరుపెట్టబడెను. తరువాత బిజ్జులవారు కర్నూలు సీమనుగూడ గుత్తకుదీసికొని దీనికిని నాడగౌడులైరి వీరికి నాడగౌడు సర్‌దేశాయి బిరుదములు ఐదవ పురుషుడగు నారసింహారెడ్డిగారి వరకు నుండెను. ఇంతలో చండశాసనుడగు ఆలంగీరు మరణించుటచే దక్కను సుబేదారుగానున్న నిజాముల్‌ముల్క్ ఆసఫ్జా 1724 సంవత్సరమున స్వతంత్రుడై ఈప్రాంతములకు రాజయ్యెను. తరువాత బిజ్జులవారి అధికారములోపించెను. ఇప్పుడు వీరు పల్లెపాడు జాగీర్దారులుగాను మారామునగాల క్యాతూరు గ్రామములలో భూస్వాములుగాను ఉన్నారు.

1821 సంవత్సరమున అలంపూరుగ్రామము షాయూరుల్‌ముల్క్, అనువానికి జాగీరుగా నీబడెను. ఇతని తరువాత రౌనఖలీఖాన్ కొన్నాళ్ళనుభవించెను. ఏకారణముననో 1851 సంవత్సరమున మరల నిజాం సర్కారులో గలసిపోయెను. నదీతీరముననున్న ముసాఫిర్ బంగళా వీరికాలమున గట్టబడినది. ఈవంశస్థులిప్పటికిని హైదరాబాదులోనున్నారు.

1854 సంవత్సరము రాయచూరు జిల్లానంతయు బ్రిటిషువారి సైనికవ్యయములకై ఇచ్చియుండిరి. 1857లో జరిగిన సిపాయి విప్లవములో సాయము జేసినందుకై 1860 సంవత్సరమున మరల ఇంగ్లీషువారు నైజామునకే జిల్లా నిచ్చివేసిరి. అప్పటినుండి నేటివరకును ఈప్రదేశము నిజాంసర్కారు పాలనలో నున్నది.

౫ చూడతగిన విశేషములు.

ప్రాచీనాలయముల చేతను కోటకందకముల చేతను అలంపురు మతవిశ్వాసముగలవారికిని వైజ్ఞానికులకును యాత్రాస్థలమైనది. ముఖ్యముగ నీప్రదేశములు చూడతగినవి.

1. కోట-ఇదితుంగభద్రాతీరమున గట్టబడియున్నది. దీనినెవరు ఎప్పుడు కట్టిరో తెలియనగు ఆధారము ఇంతవరకును దొరకలేదు ఆలయములకు విజయాదిత్యుని కాలములో 8 శతాబ్దారంభమున ప్రాకారముకట్టబడెను. నేడది కానరాదు కోటగోడలలో ఆలయ శిల్ప శిథిలములెన్నో కానవచ్చుచున్నవి. వీటినిబట్టి ప్రాకారము ధ్వంసమైన తరువాతనే ఈకోటకట్టబడియుండెనని ఊహించవచ్చును ప్రాకారమెందుకు ఎవరిచే ధ్వంసమయ్యెనో భావిపరిశోధనలచే తెలియవలయును. చక్కని భారతగాథలను సుందర విగ్రహముల న్నీ కోట గోడలలో అమర్చబడియుండుటనుబట్టి దీనిని మహమ్మదీయులు కట్టలేదని నిశ్చయించవచ్చును. తూర్పువైపున నగరిలోనికి 5 ద్వారములున్నవి. పశ్చిమద్వారమే దుర్గముఖద్వారము ఇందునాల్గు కక్ష్యలు గడచి కోటలో ప్రవేశింపవలయును. ఉత్తరమున నొక ద్వారము గలదు. ప్రసిద్ధాలయములన్నియు కోటలో నున్నవి. చుట్టునున్న కందకమును కొందరాక్రమించికొని యున్నారు.

2. జుమ్మామసీదు-కోటలో కడపటిద్వారము దాటిన వెంటనే ఎడమచేతి వైపున దోవనానుకొని ఉన్నది. ప్రధానద్వారముపై 1229 హిజిరీ సంవత్సరమున వేయబడిన పార్సీ శిలాలేఖనమున్నది పైహిజరీశకము 1810 క్రీ॥ శ॥ వర్షములో సమానమగును. ఈసంవత్సరమున పాయారుల్ ముల్కు అనురాజబంధువు దీనిని కట్టించి

నాడు. ఇతడే నదీతీరములో నున్న బంగళాకట్టినవాడు. ఈయనకు 1821 సంవత్సరమున నీగ్రామము జాగీరుగా ఈబడెను. మసీదు చాల పెద్దగానున్నది. తూర్పుగోడ వెలుపలి భాగమున నొకరాతి స్తంభము గోటలో వేయబడియున్నది. దానిపైసంస్కృతాక్షరములతో నొకవ్రాతఉన్నది. అదిమరాటి భాషగా తోచుచున్నది.

3. డుంఠిగణపతి-బ్రాహ్మణవీధిలో రాగిచెట్టు అరుగున కెదురుగా నున్నది. ఇప్పుడిది పూజాదికమునకు వెలియైపడియున్నది. ఇది దక్షిణకాశీ అనుటకు డుంఠిగణేశు డొకప్రమాణము ఈస్వామికి కొందరు యువక భక్తులు మాత్రము భాద్రపద శు॥ గినాడు మాత్రము పూజ చేసి ఉత్సవమును ఊరేగింపును జరిపెదరు.

4. కామాక్షీదేవి-బ్రహ్మేశ్వరాలయ పశ్చిమద్వారమున నున్నది. దీనిని 1353 సంవత్సరమున పెర్మాడికాయని మంత్రి అయిత రాజు ప్రధాని కట్టించినాడు ఈద్వారమునందలి గోడలలో పూర్వ చాళుక్య శాసనములెన్నో యున్నవి. కామాక్షి కెదురుగా ఏకామ్రేశ్వరుడున్నాడు ఇవిరెండును ఏకకాలమున నిర్మింపబడి యుండును.

5. దర్గాథడ్ ముబారక్-కామాక్షిగుడిని దాటినవెంటనే కుడివైపున నీదర్గాకలదు. చుట్టును మహమ్మదీయుల గోరీలు కలవు. ఇదొక మహమ్మదీయ మహాత్ముని సమాధి ఈయనను షాఅలీ పాదుషా అనెదరు. ఇతడు ఉత్తరహిందూస్థానమువాడు క్రీ॥ శ॥ 1412 సంవత్సరమున ఢిల్లీనుండి గుల్బర్గానగరమునకు ఫిరోజుషా బహమనీ కాలములో వచ్చిన ఖాజాబందెనవాజ్ గేసుదరాజ్ అను

సాధువుకీ షాఅలీపాదుషా అల్లుడు మామమరణించినతరువాతనో ముందో మతవ్యాప్తికై రాయచూరికివచ్చి అక్కడినుండి అలంపూరు చేరినాడు. 1320 సంవత్సరమున ప్రతాపరుద్రుడు మరణించిన తరువాత ఆంధ్ర సామ్రాజ్యము పతనమయ్యెను. అప్పుడీ ప్రాంతముల రాజకస్థితిలో నుండెను. కొత్తగాస్థాపింబడి మెల్లమెల్లగా విజృంభించుచున్న బిజాపూరనవాబులు స్వైరవిహారము సేయుచు స్వప్రాంతములను చీకాకుపరచుచున్న రోజులవి. ఈయనను గురించి సప్రామాణిక చరిత్రాధారము లేవియు కనబడకున్నవి. కాని కపోలకల్పిత అభూత విషయములచే జనాబ్ బషీరుద్దీన్ సాబు తన "వాఖ్యాతేమమ్లికత్ బిజాపూర్" అనుచరిత్ర గ్రంధమున నీయనను గురించియు అలంపూరును గురించియు అరేబియన్ నైట్సు కథలు వ్రాసియున్నాడు. తాను జిల్లాఅధికారిగానుండియు తనకు సంబంధింపని చారిత్రిక శాఖలో నింతమాత్రమైన శ్రద్ధవహించి మనతాలూకా చరిత్రను విసిన దానిని విసనక్లే గ్రంధస్థము చేసి భావి చరిత్ర కారులకు మార్గదర్శకుడైన జనాబ్ బషీరుద్దీన్ సాబుకు మనము కృతజ్ఞులముగా నుండకతప్పదు. ఎన్నోఏండ్లనుండి దేవాలయ ద్రవ్యముతో కుండలు పెంచుకొన్న పూజారులుగాని ధర్మకర్తలుగాని సరియైన ఇతిహాసమును వ్రాయించిన పాపమున బోలేదు. ఈదైవద్రోహులకంటె మన చరిత్రకారుడగు తాలూక్దారుసాబునకు మనమందరము ఋణపడియున్నాము.

షాఅలీపాదుషాను గురించి ఈప్రాంతములలో ననేక గాథలు వాడుకలోనున్నవి. వానిలో సమంజసమగుదాని నిందువ్రాయుచున్నాను

వాడుకలోనున్నది వానిలో సమంజసమగు దానినిందు వ్రాయుచున్నాను. 1 కాకతీయసామ్రాజ్య పతనానంతరము ఢిల్లీసుల్తానులును బహమనీరాజులును ఈ ప్రాంతములలో చాలనత్యాచారములు చేసియున్నారు. అప్పుడే యీప్రదేశములందు మహమ్మదీయ మతవ్యాప్తికి అంకురములు వేయబడినవి. ఈసంధికాలమునందే ఉత్తరభారతమునుంచి గుల్బర్గా నగరమునకు "ఖాజాబ దెనవాజ్" అను సాధువు తనకుటుంబముతో 1412 సంవత్సరమున వచ్చెను. ఈయన అల్లుడగు షా అలీపాదుషా ఆతరువాత రాయచూరుమీదుగ అలంపూరునకువచ్చెను. ఇతడు ఆజన్మ బ్రహ్మచారి. ఈయన సత్ప్రవర్తనకు ఇక్కడి హైందవులు దాసులైరి. నిష్పక్షపాతబుద్ధిగలవాడై ఈ మహాత్ముడు సాకారనిరాకారోపాసనలు చేయుచు హిందూ మహమ్మదీయులకు పూజనీయుడై లోకాంతరగతుడయ్యెను. ఈయనయందు భక్తిభావముగల హిందూశిష్యులు దహించుటకును - మహమ్మదీయులు సమాధిచేయుటకును కలహించిరి - అల్పసంఖ్యాకులుగానున్న మహమ్మదీయులు శిరమునైన దీసికొనిపోయి సమాధి చేసికొందుమని కొనిపోయి బహిర్ పేటలో స్థాపించుకొనిరి దానినే శిర్ముబార్క్ అనినేడు పిలుచుచున్నారు. ముఖ్యాంగమగు శీర్షములేని కబంధమును దహించుటకు మనసొప్పక హిందువులు తమపట్టుదలను మానుకొనిరి. ఇంతలో నీ అరాజకప్రదేశముల నల్లకల్లోలము చేయవచ్చిన బిజాపూరుసైనీకులు మహమ్మదీయులకు తోడ్పడి ఇప్పుడు దర్గా ఉన్నచోట మొండెమును స్థాపితముచేసిపోయిరి. ఈమహాత్ముని పైనున్న భక్తిచే శాంతించిన హైందవులీ కార్యమునకు తోడ్పడియుందురు. ఈదర్గాలో సమాధినానుకొని లింగముకూడా కలదు. నేటికిని సమాధికి టెంకాయలు కొట్టిపూజించెదరు. ఈప్రాంతములలోని హిందూ మహమ్మదీయులు కలసిమెలసి అన్నదమ్ముల

పరినున్నారు. ఈయనకు జిలిఖాత్ నెలలో ఉరుసు జరుగును. అనేక దూరప్రదేశములనుండి ప్రజలువచ్చెదరు. గుల్బర్గాలో ఖాజాబందె వాజ్ ఉరుసుజరిగిన 8 దినములకు ఇక్కడ ఉరుసగును అక్కడినుండి కొందరు ఫకీరులు గంధమును తెచ్చి ఈసమాధి నర్చింతురు. ఇందొక లేఖనము గూడలేదు.

కొందరు ఈమహాత్ముని "పాలీపెల్వాన్" అనెదరు-కొన్ని గాధలలో ఈయన యిక్కడి హిందూరాజులతో యుద్ధముచేసి మహమ్మదీయ విజయధ్వజము నిందుస్థాపించెనను పుక్కిటి పురాణములును గలవు - సత్యము పరిశీలించినచో నీతడు ఆధ్యాత్మిక శక్తి గల మహాత్ముడేగాని పాశవిక దేహశక్తిగల పైల్వాన్ మాత్రముగాడని గ్రహించవచ్చును. అప్పుడీ ప్రాంతము లరాజకస్థితియందున్నవి. హిందూరాజొక్కడును లేడు. ఇతడెవరితోడను కలహింపనూలేదు ఈయన అనంతరమే పైవిధముగా జగడము సంభవించినది. సమాధిపై నిప్పుడున్న దర్గా నెవరుకట్టిరో తెలియదు దర్గాకు ఈశాన్యముననున్న ఇప్పటి బాలఖిల్లా మసీదొక దేవాలయము. తరువాత నెప్పుడో ఆదేవాలయము మహమ్మదీయు దౌర్జన్యములకు గురియై మసీదుగామారియుండును దానిపై గూడ నేవియు లేఖనములులేవు. శ్రీమారేమండ రామారావుగారు యువ సంవత్సరపు ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలో నీమసీదుపై కొన్ని లేఖనములున్నవని వ్రాసియున్నారు కాని ఇది పొరబాటు. దీనిప్రక్కనేయున్న వీరబ్రహ్మాలయ కుడ్యముపైన స్పష్టలేఖనములున్నవి.

6. నవబ్రహ్మాలు ఇక్కడ నవబ్రహ్మాలయములున్నవి. పురాణములలో గనబడుచున్న నవబ్రహ్మాలకును వీటికిని ఏమియు

సంబంధములేదు. అన్నియు శివలింగములే. వీటికి నవబ్రహ్మాలని యేలపేరు వచ్చెనో తెలియదు వీటినీపేరులతో బిలిచెదరు.

౧	బాలబ్రహ్మ	నేటి ప్రధానదైవము
౨	గరుడబ్రహ్మ	వెంకటేశ్వరాలయముప్రక్కననున్నది
3	స్వర్గబ్రహ్మ	దక్షిణపుతోట ముందరనున్నది
౪	పద్మబ్రహ్మ	దక్షిణపు తోటలోనుండిపోవలయును
౫	తారకబ్రహ్మ	రామలక్ష్మణ లింగములదగ్గరమూలలోనున్నది

ఈతారక బ్రహ్మాలయము నేడు దర్గాకెదురుగా కిస్తీ నానుకొని శిథిలమైపడియున్నది

౬	అర్కబ్రహ్మ	ఉత్తరముద్వారము దాటినచో రాగిచెట్టునకెదురుగా తూర్పుదిశననున్నది. ఈలింగమున్న గుడియే నేటి బాలఖిల్లా మసీదు.
౭	కుమారబ్రహ్మ	అశ్వద్ధముకట్టకు ఉత్తరముననున్నది.
౮	వీరబ్రహ్మ	మసీదునకు ఉత్తరముగా తోటలోనున్నవి
౯	విశ్వబ్రహ్మ	

శ్రీ మారేమండ రామారావుగారును శ్రీ బషీరుద్దీన్ సాహెబుగారును తమ గ్రంధములలో నీ నవబ్రహ్మాలను తప్పుగావ్రాసియున్నారు మారేమండవారు ఉన్నవాటినివదలి కొత్తబ్రహ్మలను సృష్టించియున్నారు. సుప్రసిద్ధ చరిత్రశోధకులగువీరు సరిగా పరిశీలింపక ఇష్టమువచ్చినట్లు వ్రాయుట శోచనీయము.

7. జోగుళాంబా - ఈ క్షేత్రాధిదేవత ఈమెయే. ఈఅంబ పూర్వము ప్రధానగర్భాలయములోనుండినది. శైవులీమెనులాగివైచి ఆచోట బ్రహ్మేశ్వరుని ప్రతిష్ఠించియున్నారు. ఇట్లూహించుటకు మనకు ప్రబలాధారమున్నది. బ్రహ్మేశ్వరునకు రెండుప్రక్కలను చండికా ముండికలున్నారు. అని అన్నివిధముల జోగుళాంబ ఆకృతిగలవై ద్వారపాలికలుగానున్నవి. ప్రధానదైవము పురుషుడైనచో స్త్రీలు ద్వారపాలికలుగానుండుట ఆగమసంప్రదాయ విరుద్ధము లింగమునేర్పాటుచేసిన పిదప నూతనముగా రెండు పురుష విగ్రహములను నందికిరువైపులను నిలిపియున్నారు. దీనిని బట్టి ఒకప్పుడీ గర్భాలయములో స్త్రీ మూర్తి ఉండియుండునని ఊహించవచ్చును. ఈప్రాంతములలో జోగుళాంబకే యెక్కువ పలుకుబడియున్నందున నీమెనుగూడ తరువాత నొకమూల ప్రతిష్ఠించి పరాశక్తిగా పరివర్తింపజేసికొనియుండవచ్చును. ఇప్పుడీ యంబ ఉన్న మొగసాలలో ననేకవిగ్రహములున్నవి స్తంభములపైనెన్నియో శాసనములు సున్నపు మెత్తులలో అఘోరించుచున్నవి.

8. రసాసిద్ధుడు - బ్రహ్మేశ్వరాలయ ద్వితీయద్వారము దాటి వెంటనే కుడివైపున నొకమూల కొందరు ఋషులున్నారు వారిలో యోగపట్టెతో కూరుచుండియున్న ఋషిని రసాసిద్ధుడందురు. ఇతడే ఈ ఆలయములన్నిటిని కట్టించెనని స్థలపురాణము విశేషకథతో జెప్పుచున్నది ఇతని యోగపట్టెపై పశ్చిమచాళుక్యలిపిలోనొక లేఖనమున్నది. చివర శకవర్షము ౧౦౮౧ అనియున్నది. దీనినిబట్టి ఈవిగ్రహమెవరో రాజగురువో దేవాలయ ధర్మకర్తలలో నొకడో అయియుండునని ఊహించుచున్నాను. మిక్కిలి ప్రాచీనములగు నీదేవాలయములను 12 శతాబ్దమునఁనుండిన ఈమునినాథుడు కట్టించెననుట నమ్మరానిది.

9. బ్రహ్మేశ్వరుడు - ఇప్పటి ప్రధానదైవము - స్థలపురాణములోనిది జ్యోతిర్లింగమని వ్యవహరింపబడియున్నది. ఇందలి పానివట్టముపై "ఆకాశబాణ" అనివ్రాయబడియున్నది. ఇది దురూహ్యాగానున్నది. భారతదేశమునగల సుప్రసిద్ధమగు ద్వాదశ జ్యోతిర్లింగములలో నీ లింగము పేరులేదు ఇది శిలకాదు. సాలగ్రామరుద్రాక్షలపై అట్టిముతో చేయబడిన అంగము. ఇదికొన్నియేండ్లకు కరిగిపోవుచుండుటయు మరల వేయుచుండుటయు పరిపాటి. ఇప్పటికి మూడు పాళ్ళు కరిగిపోయి సాలగ్రామ రుద్రాక్షలు బయటపడినవి ఇంకొక విశేషమున్నది ఎన్ని వేల కడవల నీళ్లతో అభిషేకముచేసినను ఒక చుక్కయైన బయటికిరాదు. ఎక్కడికిపోవునో తెలియదు.

10 వెంకటేశ్వరాలయము=బ్రహ్మేశ్వరాలయమునకు దక్షిణభాగమున నూరేండ్లక్రిందట నరసింగరావను మధ్వ బ్రాహ్మణునిచే కట్టబడినదీ ఆలయము. ఇందనేక సుందర విగ్రహములున్నవి. ఈ స్వామికి శరన్నవరాత్రిములలో కల్యాణోత్సవమును ఊరేగింపును జరుగును.

11. దత్తాత్రేయస్వామి — ఇది బ్రాహ్మణవీధిలోనున్నది— పూర్వము దీనికి నాగేశ్వరాలయమని పేరు ఇటీవల శ్రీబాలయ్యగారు కాశీనుండి దత్తాత్రేయ విగ్రహమును తెచ్చి ప్రతిష్ఠించినప్పటినుండియు ఈస్వామిపేరనే వ్యవహరింపబడుచున్నది. ఈవిగ్రహము మిక్కిలి సుందరముగానున్నది.

12. నరసింహాలయము — కోటలో దక్షిణభాగమున నీగుడి కలదు—దీనినెవరు కట్టించిరో తెలియదు - ఇందలి లక్ష్మీవిగ్రహమునున్న లేఖనము చాళుక్య ఈగుడిని జీర్ణోద్ధారముచ… చెప్పు

చున్నది - ఈచాకమ్మ బ్రహ్మేశ్వరాలయ సంస్థానపు తలారి బమ్మ యనాయకుని పుత్రిక. పూడూరు హల్లకర సుప్రతీహారి నాగదేవ నాయుని భార్య - ఈ విషయమీ ఆలయమందున్న శాసనములను బట్టి తెలిసికొనవచ్చును - ఇందలి విగ్రహములన్నియు చాల మనోహరముగానున్నవి. ఇందలి లక్ష్మీవిగ్రహము సామాన్యముగా ప్రతిచోటనుండు ఆదిలక్ష్మిగాక చెంచులక్ష్మీవిగ్రహము - అరణ్యక వేషము బాగుగా ప్రతిఫలించినది, ప్రాచీనలేఖనములలోని స్వామి "మాధవదేవర" అని వ్యవహరింపబడినాడు - ఈ స్వామికి వైశాఖ మాసములో ఉత్సవాదికము జరుగును. విజయదశమినాడు దేవుని ఊరేగింపు జరుగును.

13 కోటమీది ఆంజనేయస్వామి - ఇది దక్షిణపుకోట గోడమీదనున్నది మొన్నటివరకును పూర్తిగా శిథిలమైయుండ శ్రీనివాసులు అను సంగీతజ్ఞుడు తన స్వార్జిత ద్రవ్యముచే జీర్ణోద్ధారము చేసియున్నాడు. ఇందలిమూర్తి "హృదయమును జీల్చి సీతారాములను జూపుచున్న మారుతి. ఈయనను ఆత్మారామాంజనేయస్వామి అనెదరు అలంపూరు ఆంధ్ర యువజన నాట్యమండలివారికీ స్వామి ఆరాధ్యదైవము - కార్తీకమాసములో పూజలును శ్రీరామ నవమికి ఊరేగింపు జరుగును. ఈగుడిసమీపమున కోటగోడలో నొక శివాలయమున్నది.

14 సూర్యనారాయణస్వామి-బ్రాహ్మణవీధిలోని రాగిచెట్టరుగునకు దక్షిణపుత్రోవలో పోయినచో నీ స్వామిగుడి ఉన్నది ఇదియును చాలప్రాచీనమైనది. గుడిలో నొకస్తంభముపై కలచుర్య చక్రవర్తి భుజబలమల్లునికాలపు శాసనమొకటికలదు. ఇందలి శిల్ప

ము మిక్కిలి మనోహరమైనది. నందీశ్వర-విఘ్నేశ్వర-పరశురామ విగ్రహములు దర్శనీయములైయున్నవి. ఈస్వామికి రథసప్తమినాడు ఉత్సవాదికము జరుగును.

15. బసవేశ్వరాలయము = కోటలోనుండి పోస్టాఫీసునకు పోవు సందులోనున్నది. ఒక వేదికపై నంది ప్రతిష్ఠింపబడియున్నది. బసవదండనాయకుని అనంతరము వీరశైవ మతము విజృంభించెను. తత్ఫలితముగ నీబసవేశ్వరారాధన ప్రారంభమైయుండును. ఇందలి నంది నల్లరాతితో చెక్కబడి సుందరముగనున్నది.

16. నీలకంఠేశ్వరుడు - పైగుడికి సమీపముననే ప్రాఙ్ముఖముగా నీఆలయమున్నది ఇందును చక్కని శిల్పముగలదు. దీని వ్యవహారమంతయు అలంపూరు వైశ్యసంఘమువారి యాజమాన్యమున జరుగును. పూర్వమీస్వామికి ఉత్సవాదికము వైభవముగనే జరుగుచుండెడిది కాని ఇప్పటి వైశ్యుల అనేకత్వాలు బద్ధత్వములవలన నీస్వామి అగతికుడై పడియున్నాడు.

17 శిరమ్ముబారక్ - ఈదర్గా బహర్ పేటలోనున్నది. షా అలీపాదుషాయొక్క శిరమిందునిక్షిప్తమైనది. ఇది యెప్పుడు కట్టబడెనో తెలియదు. దీనివాకిలిపై అరబ్బీ పార్శీ లేఖనములున్నవి ద్వారబంధము మధ్యకాలమున శిథిలమైయుండ 1807 క్రీ॥ శ॥ వర్షమున నీద్వారమును కట్టించినవారు వేయించిన శాసనమది ఈదర్గా ప్రక్కనే పెద్దమసీదుకలదు. దీనిని 1811 క్రీ॥ శ॥ సంవత్సరమున అబ్దుల్ అలీఖాఁ మండోజి అనునతడు కట్టించెనని ఇందలి పార్శీ లేఖనమువల్ల తెలియుచున్నది.

6 శాసనములు — వీరగల్లులు.


(౧) శా॥ శ 626 సంవత్సరము బాదామీ చాళుక్య సార్వభౌముడు విజయాదిత్యుని శాసనము. దేవద్రోణిలో కోటగోడకు వేయుబడియున్నది. ఇదే శిలపై బెంగాలీ లేఖనమున్నది,

(౨) శా॥శ 912, శార్వారి సంవత్సరము త్రైలోక్యమల్లుని కాలములో ప్రెగ్గడ దేవపయ్య కుక్కుటేశ్వరము లోకాభరణపండితునకు చేసిన దానమును తెలుపును. ఊరిబయటనున్న జంగమ మఠమునందలి స్తంభముపైనున్నది.


(౩) శా॥శ 976 జయ సంవత్సరము బ్రహ్మేశ్వర దేవర మహాస్థానాధిపతి సోమేశ్వర రాసిభట్టారకుని కాలపుది. అసంపూర్ణముగానున్నది. హళెగన్నడ భాష - బ్రహ్మేశ్వరాలయ పశ్చిమద్వారముననున్న ప్రథమ శాసనము.

(౪) శా॥శ 998 నల సంవత్సరము భువనైకమల్ల దేవరకాలములో వడ్డేరావుల దండనాయక నారసోమయ్య బ్రహ్మరాసి భట్టారకునకు చేసిన దానమును తెలుపును. బ్రహ్మేశ్వరాలయ ద్వారపార్శ్వముననున్న శాసనములలో నొకటి ఇవి నేలలో పూడియున్నవి,

(౫) శా॥శ 978 సంవత్సరమున త్రైలోక్యమల్లుని కాలములో నిరుగసీచోళ మహారాజ ప్రధానామాత్యుడు సుంక ప్రెగ్గడ చేసినదానమును తెల్పును, నందిముందరి పెద్దశాసనము నేలలో బూడియున్నది.



జగజంపా వీరగల్లు.



లకులేశ్వరుడు.

(౬) శ్రీమత్ భువనైకమల్లి దేవుడు బంకాపురములో రాజ్యము చేయుచుండిన నాటిశాసనము - నందిసుందరి కొండవశాసనము పూర్తిగా బూడియున్నది,

(౭) చాళుక్య విక్రమ శకము ౨ కాళయుక్తి సంవత్సరము త్రిభువనమల్లుని కాలములో మహామండలేశ్వర కల్కుడేవురవరేశ్వర మల్లమహారాజు సోమేశ్వరరాసి భట్టారకునకు చేసిన దానమును తెలుపును. బ్రిహ్మేశ్వరాలయ ద్వారపార్శ్వమునందో కలదు.

(౮) చా॥ వి॥ శ॥ 13 సంవత్సరము త్రిభువనమల్లుని కాలములో నొక పెగ్గడ చేసిన దానమును తెలుపును. బ్రిహ్మేశ్వరాలయ ద్వారమునానుకొని అడ్డముగా చెక్కబడి సగము నేలలో బూడియున్నది.

(౯) చా॥ వి॥ శ॥ 31 వ్యయ సంవత్సరము త్రిభువనమల్లునికాలములో అశేషమహాజనులు మాధవదేవరకు చేసిన దానమును తెలుపును. నరసింహాలయములో ప్రవేశద్వారముకడనున్న నల్లరాతి చిన్న శాసనము ఇందు శకవర్షము 13 అని చెక్కబడియున్నది కాని ఇది ప్రమాదము. చాళుక్య విక్రమ శకపురుషుడగు త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు 1076 క్రీ॥ శ॥ నల సంవత్సరమున కల్యాణి సింహాసనమెక్కెను. నాటినుండియే యీ శకము వ్యవహారములోనికి వచ్చినది. నల నుండి వ్యయ వరకు లెక్కించినచో 31 సంఖ్య వచ్చును. శాసనము చెక్కినవాడు 31 కి బదులు పొరబాటున 13 అని చెక్కియున్నాడని వ్యయ సంవత్సరము సాక్ష్యమిచ్చుచున్నది.

(పై 2 వ నెంబరు శాసనము చా॥ వి॥ శ॥ ౨ కాళయుక్తి సంవత్సరమునాటిది. అదియు నీవిషయమునకు ప్రమాణము గానున్నది.)

(౧౦) చా॥ వి॥ శ॥ 3౨ శ్రీమత్త్రిభువనమల్లుని విశాలవక్షస్థల నివాసిని. అభినవ సరస్వతి చేసిన దానమును తెలుపును. బ్రహ్మేశ్వరాలయ ద్వారము ప్రక్కనున్న వాటిలో నొకటి.

(౧౧) శా॥ శ॥ 1075 ప్రజోత్పత్తి సంవత్సరము త్రిభువనమల్లుని కాలములో మహామండలేశ్వర మల్లకరసు ప్రతిహారి నాగదేవనాయుని భార్య చాకమ్మ చేసిన దానమును తెలుపును నరసింహాలయములో వంటశాలముందరి హాలులో నొకస్తంభముపై నున్నది.

(౧౨) శ్రీమత్కలచుర్య చక్రవర్తి భుజబలమల్లదేవర ౮ రాజ్యవర్గమున వీరబణిజ ధర్మప్రతిపాలకులు చేసిన కార్యములను తెలుపును. సూర్యనారాయణ స్వామిగుడిలో నొకస్తంభముపై నున్నది.

(౧౩) శా॥ శ॥ 1221 వికారి సంవత్సరము ఓరుగంటి కాకతీయ ప్రతాప రుద్రదేవుని కాలములో కొందరు వైశ్యులు చేసిన దానమును తెలుపును బ్రహ్మేశ్వరాలయ ద్వారపార్శ్వమున నున్నది.

(౧౪) శా॥ శ॥ 1275 విజయ సంవత్సరము మహామండలేశ్వర అంత్యంబరగండ పెర్మాడిరాయుని మంత్రి అయిత రాజప్రధాని

కామాక్షిని ప్రతిష్ఠించెనని చెప్పుచున్నది - కామాక్షిగుడి ద్వారబంధముపై నున్నది.

(౧౫) మహామండలేశ్వర అంత్యంబరగండ రాయిదేవ మహారాజు శాసనం నరసింహాలయములో ఆంజనేయుని గుడిప్రక్కనున్న మెట్లకు వేయబడియున్నది. దీనిని చదువురాని వడ్డెవాడు చెక్కినందున ఎక్కువతప్పులతో నుండి చదువుట కష్టముగా నున్నది. ఇందుశకము లేదు.

(౧౬) శా॥ శ॥ 1443 వృష సంవత్సరము శ్రీకృష్ణదేవరాయలు రాయచూరును సాధించి అలంపూరికివచ్చి ఈ సీమకు గౌరదణ్ణాయకర బసవయ్యను పాలకుడుగా నియమించెను. ఈసందర్భములో బసవయ్య ఆజ్ఞచే నారాయణయ్య భైరవపురములో గొంతభూమిని నరసింహస్వామికి దానముచేసెనని తెలుపుచున్నది. నరసింహాలయ ప్రవేశద్వారము కడనున్న ఎర్రరాతి పెద్ద శాసనము.

ఇంకను పెక్కుశాసనములున్నవి - వీటినన్నిటిని సంపూర్ణ వ్యాఖ్యలతో ప్రత్యేకముగా "అలంపూరు శిలాలేఖనములు" అను పేర ప్రకటించెదను. ఇందలి కొన్నిశాసనములు లక్ష్మణరాయేతిహాస పరిశోధకమండలివారిచే తప్పులుగా ప్రకటింపబడియున్నవి. శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు విజయాదిత్యుని శాసనమును చక్కగా ప్రకటించియున్నారు - శ్రీ మారేమండ రామారావుగారు గద్వాల చరిత్రను వ్రాయుమిషతోవచ్చి - సరిగా పరిశీలింపక ఊరకుడు కథలనువిని ఆంధ్రపత్రిక యువసంవత్సరాది సంచికలో ఇష్టము వచ్చినట్లు కృత్యము చేసియున్నారు - వారు ప్రకటించెదనని చెప్పకొనిన అలంపూరు శాసనము అంతవరకును ప్రకటించలేదు.

ఎఱ్ఱరాతిపై చెక్కబడినవగుటచే చాలశాసనములు ఎండ వానలకు గూపు మాయుచున్నవి. ఇప్పటిధర్మకర్తలగు బ్రహ్మశ్రీ బాలసుబ్బయ్యగారి అనాదరణముచే కొన్నిశాసనములు క్రొత్తగా కట్టిన బండల్క్రింద నిక్షిప్తములైనవి. కొన్నిశాసనములు తంగ బద్దలలో జలాధివాసము చేయుచున్నవి కొన్ని సున్నపుపూతలలో దాగుడుమూతలాడుచున్నవి. వీరికి శాసనములపై సవతితల్లి ప్రేమ గలదు. నేనెన్నిసారులో స్వయముగ మొరపెట్టితిని స్థానికపత్రికలలో నాందోళనచేసితిని. ధర్మకర్తలకుగాని ప్రభుత్వమువారికిగాని దయ రాలేదు సర్కారువారి ఆసారకదీమాశాఖవారు గోళ్ళు గిల్లుకొనుచుండిరేకాని వారి అశ్రద్ధచేనెంత ఐతిహాసికసామగ్రి నాశనమగుచున్నదో వారుగమనించుటలేదు. ఇకనైన ప్రభుత్వమువారి అర్కియాలజీశాఖ శ్రద్ధవహించి ఈప్రదేశములో పాడగుచున్న ప్రాచీనేతిహాసమును భద్రపరుపవలెనని ప్రార్థించుచున్నాను. ఇక్కడ తప్పక నొకమ్యూజియము నేర్పాటుచేయుట అత్యవసరము.

వీరగల్లులు.

(౧) బ్రహ్మేశ్వరాలయ ప్రవేశద్వారమున నగారాఖానాగోడ నానుకొని ఒక ఎఱ్ఱరాతి వీరగల్లుపడియున్నది. ఇది శిథిలమై యున్నది. ఇందలి లేఖనము కలచుర్య చక్రవర్తి భుజబలమల్లుని 13వ రాజ్యవర్షమున మారమయ్య కొడుకు యుద్ధమున మరణించెనని చెప్పుచున్నది. ఇందే! సోవిదేవరసు, పేరుకూడా కనబడుచున్నది. ఈతడు కలచురి బిజ్జలుని కుమారుడు మురారి సోవిదేవుడై యుండును. యుద్ధమెవరితో నెందుకుజరిగెనో తెలియదు. ఈ చరిత్ర కాలగర్భమున నడగియున్నది.

(౨) బ్రహ్మేశ్వరాలయ పశ్చిమద్వారమున కామాక్షిగుడి ప్రక్కన ముగ్గురు యోధులు సాయుధులుగా చెక్కబడియున్న వీరగల్లు పడియున్నది. ఇద్దరియోధుల డాళ్ళపైనున్న అక్షరములరిగిపోయినవి. మూడవవాని డాలుపై "ఇమ్మడిలకుమిదేవండు" అని వ్రాయబడియున్నది. ఇతడెవడో విచారింతము. పండరిపురమునకు సమీపమునగల 'మంగళవేఢ' ప్రాంతమున దొరికిన శాసనములలో మురారిసోవిదేవుని దండనాథుడగు నొకలఖమదేవుడు కనబడుచున్నాడు. 1173 సంవత్సరపు శాసనములలో నీతనిగురించివ్రాయబడి యున్నది. ఇతడీప్రదేశములకు వచ్చెనాయను విషయము చర్చింతము.

తిక్కనవ్రాసిన నిర్వచనోత్తర రామాయణ పీఠికలో మనుమసిద్ధితండ్రియగు తిక్కరాజును వర్ణించుఘట్టమునందు,

"లకుమయు గురుములూరికి నెత్తివచ్చిన గొండె అహవమున ఘోటకముల" అని వ్రాయబడియున్నది - ఇంతవరకును ఆంధ్రచరిత్రకారులీలకుమయను గూర్చి కొంచెమైనను చెప్పక వదలియున్నారు. నిర్వచనోత్తర రామాయణ పీఠికలో నిదేసందర్భమున తిక్కరాజును గురించి

"కమలాప్తప్రతిమానమూర్తియగు నాకర్ణాటసోమేశు దు
ర్దమదోర్దర్పము రూపుమాపి నిజదర్పంబుం బ్రతిష్ఠించి లీ
లమెయిం జోళుంభూమిపై నిలిపి చోళస్థాపనాచార్యనా
మము దక్కంగొనితిక్కభూవిభుడు సామర్థ్యంబుచెల్లింపడే"

అనివ్రాయబడియున్నది. దీనినిబట్టి మనుమసిద్ధి తండ్రియగు తిక్కరాజు కర్ణాటసోమేశ్వరుని జయించినట్లు తెలిసికొనవచ్చును. ఈగ్రా

శ్వరుడు శ్రీచిలుకూరు వీరభద్రరావుగారు తమ ఆంధ్రుల చరిత్ర ద్వితీయ భాగమున వ్రాసినట్లు హోయిసల వీరసోమేశ్వరుడు గాక కలచురి బిజ్జలునికొడుకు సోమేశ్వరుడై యుండును. ఇతడు క్రీ॥శ॥1165 సం॥ మొదలుకొని 1176 సం॥వరకు కల్యాణినేలినవాడు - ఇతనికే రారి సోవిదేవుడను నామాంతరముగలదు ఇతని దండనాథుడే లక్షయదేవుడు. పైపద్యమున బ్రసక్తుడయిన చోళుడు మూడవకులోత్తుంగుని తరువాత సింహాసనమెక్కిన మూడవరాజరాజచోళుడు - ఇతడసమర్థుడ ఋనందున చోళులలో రెండుకక్షలు బయలుదేరెను. ఒక కక్షకు సునుమ సిద్ధితంత్రి తిక్కరాజును వేరొక కక్షకు మురారి సోమేశ్వరుడును - ఆశ్రయులై యుద్ధము చేసియున్నారు. ఈయుద్ధములోనే కర్ణాటసోమేశుడు పరాజితుడై యుండును. అతని దండనాథుడగు లక్షయదేవునోడించి ఆతని గుఱ్ఱములను తిక్కరాజుగైకొనియుండును. ఈతిక్కరాజు 1170-1234 సంవత్సరముల మధ్యనుండినవాడు. లక్షయదేవుని అపభ్రంశమేలకుమయు, గావచ్చును. ఈలకుమయ యెత్తివచ్చిన గుఱ్ఱములూ రెచటనున్నవో కనబడినచో మనచిక్కు మరింతసులభముగ విడిపోయెడిది. దాని భవిష్యత్పరిశోధనలకు విడచి ప్రకృతము ననుసరింతము. కాంచీనగరమున తిక్కరాజుచే నోడిపోయి స్వదేశమునకుబోవుచు నిలకుమదేవుడు ఆనాటికే సుప్రసిద్ధక్షేత్రమై చాళుక్యసార్వభౌములకును వారిమండలేశ్వర దండనాయకులకును యాత్రాస్థలమైయుండిన యీక్షేత్రమునకు వచ్చియుండును. అప్పటికీప్రాంతములలో గల చుర్యుల కలుకుబడి కూడనుండెను. కలచుర్యచక్రవర్తి భుజబల మల్లుని శాసనములిందుగానవచ్చుచున్నవి. ఎవరైన యోధులు మరణించినచోట వీరగల్లును ప్రతిష్ఠించి వారిపేరులనందు లిఖించుట కాలపుటాచారము. ఈసంప్రదాయమునుబట్టి లకుమదేవుడును

నతని అనుచరులును ఇందుమరణించి యుండవచ్చునని ఊహించుచున్నాను. ఏసందర్భమున మరణించిరో భావిపరిశోధనలచే దేలవలయును. మొదటవీరగల్లుపైనున్న సోవిదేవునిబట్టి ఇతడుకస్సక లక్షయదేవుడనుటకు సందేహములేదు.

(౨) బ్రహ్మేశ్వరాలయమునందలి రేణుకాదేవి గుడివానుకొని తూర్పుదిశ నొకనల్లరాతి వీరగల్లున్నది అందొక యోధుడు బల్లెముతో నొక గజారూఢుని నెదుర్కొనుచున్నట్లును, పైభాగమున నిరువురు స్త్రీలతోగలసి యొకపురుషుడు విమానారూఢుడై పోవుచున్నట్లును సుందరముగా జెక్కబడియున్నది. ఈరాతిమీద శక వర్షము 950 విభవ సంవత్సరమును శ్రీజయసింహవల్లభ దండనాథుక అని మాత్రము స్పష్టముగానుండి తక్కినది అస్పష్టమైనదిగా అర్థముగాకున్నది. శా॥ శ॥ 950 సంవత్సరమునకు క్రీ॥ శ॥ 1028 సం॥ సమానమగును కల్యాణివలన చాళుక్యసార్వభౌములలో ఆహవమల్ల త్రైలోక్యమల్ల బిరుదాంచితుడగు ప్రథమసోమేశ్వరుని తండ్రియు జగదేకమల్ల బిరుదాంచితుడునగు జయసింహవల్లభుడొకడున్నాడు. ఇతడు క్రీ॥ శ॥ 1018 సం॥ మొదలుకొని 1040 సం॥ వరకును పాలించినవాడు. ఈవీరగల్లుపైనున్న కాలము సరిపోవుచుండుటచే నీజయసింహవల్లభుడు జగదేకమల్లుడేయని యూహింపవచ్చును. ఒకగజారోహకు నెదిరించి ఇతడు మరణించియుండును అతడెవడో యుద్ధమెక్కడ నెందుకుజరిగెనో మొదలగువిషయములు కాలగర్భమున నణగియున్నవి.

(౩) బ్రాహ్మణవీధిలోనున్న దత్తాత్రేయుని గుడి ముఖమంటప కుడ్యములలో మూడు వీరగల్లులు బూడియున్నవి. దక్షిణప్ర

వీరగల్లు నందొక యోధుడు డాలుపట్టుకొనియున్నాడు - పైభాగమున నొకశిలావ పురుషుడు స్త్రీద్వయముతో విమానమున బోవుచున్నాడు - సామాన్యముగ ప్రతి వీరగల్లుపైనను ఇట్టి చిత్రములుండును. యుద్ధమున మరణించినవారికి వీరస్వర్గము లభించునని చెప్పు పురాణ గాథలననుసరించి యీవిధముగ చెక్కుచుందురు. ఇందలిముఖ్యమైన అక్షరములు పూర్తిగా నరిగి పోయినవి. డాలుపైమాత్రము "శ్రీరంగధీర మల్లయ్యాను" అను కన్నడ అక్షరములున్నవి. ఇతడెవడో యీప్రాంతముల కెట్టిసంబంధముగలవాడో తెలియదు. ఉత్తర ప్రక్క గోడలో రెండువీరగల్లులున్నవి. ఒకటొక దానియందిరువురు యోధులు మల్ల యుద్ధము చేయునట్లు చెక్కబడియున్నవి. అరుగులో బూడియున్నందున నందలి అక్షరములు చదువుటకు వీలుపడలేదు.

(గ) గరుడబ్రహ్మాలయ గర్భగృహ ద్వారముప్రక్కన నొక ఋషి విగ్రహమున్నది. దానిక్రింద మహామండలేశ్వర పూండూరహల్లిము పరిహారనాగదేవ అనునక్షరములున్నని ఈనాగదేవుడు సరసి హళ్లయ జీర్ణోద్ధారకురాలైన చాకమ్మభర్త హల్లరసు పూమూ పాలకుడగు హల్లకరసు అనుట కెట్టి ఆక్షేపమునులేదు. ఈ నాగదేవుని పేరీవిగ్రహముపై నేలవచ్చెనో తెలియదు. మెడలోని యజ్ఞోపవీతమునుబట్టి ఈఋషి ద్విజుడని తలపవచ్చును ఈవిగ్రహమునకును ఈఆలయములకు నేమిసంబంధముగలదో విచారణీయము.

7 అష్టాదశ తీర్థములు - అరువదినాలుగు ఘట్టములు.

(౧) ...గర్భ...గ.. - ఇది శింగవరమునకు సమీపమునన్నది. దీనిచుట్టను గల వాగునకు భోగావతి అనుపేరుండెనని స్థలపురాణము

చెప్పుచున్నవి. ఇందొక పుష్కరిణి మధురనిర్మల జలపూరితమై యున్నది. దీనిగట్టున చిన్నలింగముగలదు ప్రక్కన నేదియోశక్తి విగ్రహమున్నది దీనికి పూజాదికము జరుగుచున్నది.

(౨) పాపనాశిని - పై తీర్థమునకు ఉత్తరమున 6 ఫర్లాంగుల దూరములోనున్నది. ఇది ఇందలి తీర్థములన్నిటిలో పెద్దది. ముఖ్యమైనది. ఈఆలయావరణములో నెన్నియో గుడులు కలవు. ఇందు గదాధరుడుండుటనుబట్టి యాత్రికులిందు తీర్థశ్రాద్ధములు చేయు చుందురు. పెద్దముఖమంటపముగల గర్భగృహములో నీపాపనాశేశ్వరలింగమున్నది. విగ్రహము చాల పెద్దది. ముఖమంటప స్తంభములలో నొకదానిపై త్రైలోక్య మల్లునికాలపు శాసనమొకటి కలదు. ఇందు సప్తమాతృకలును గణేశ్వరుడు మహిషాసురమర్దనియును గలరు. ప్రక్కనున్న యొకయాలయము శిథిలమై యున్నది. ఇందు విరిగిపడియున్న విగ్రహములను గాంచి పాషాణహృదయులైనను కన్నీరువిడువక నుండలేదు. గణేశ్వరాలయము వెనుకనున్న ఇరుకుత్రోవన బోయినచో నాకు దోటనానుకొని యున్న గుడిలో హిరణ్యకశిపుని జీల్చుచున్న నృసింహుడును - అగ్నికుండమున గాలు పెట్టుకొనియున్న బిందుమాధవుడును కలరు - ఈవిగ్రహములు సుందరములుగానున్నవి. ముఖమంటపమందును ప్రక్కనున్న శిథిలమందిరమునకును దశావతారములు దిక్పాలకులు చెక్కియున్న పరుపు బండలు పైకప్పుగా వేసియున్నారు. దీనికి నిత్యపూజ నైవేద్యములు సాగుచున్నవి

[3] ప్రథమబ్రహ్మ తీర్థము	}	పాపనాశిని తీర్థము ముందర నదీ తీరములలో సోపానములకు దిక్షిణముగ లింగములున్నవి.
(౪) ఛాయామల్లికార్జునము	}	

పీటిపై మంటపములుండి యుండును ఎలేరువచ్చినప్పుడు కూలిపోయి యుండును ఈతీర్థమున స్నాతులై మొదలీలింగముల నర్చించి పిదప పాపనాశీశ్వరుని పూజింపవలయును.

(౫) వేదాసంగమ తీర్థము:—ఊరిలోనుండి పాపనాశికిబోవు త్రోవలోనున్న వాగుబడ్డున త్రోవకుపశ్చిమమున నీ తీర్థమున్నది. ఇందలి లింగము కాలప్రవాహమున గలసిపోయినది. నేడిదిచాకి రేవుగా నుపయోగింప బడుచున్నది.

(౬) గణికాసిద్ధేశ్వరము } పైతీర్థమునకు తూర్పున తుంగభద్రా
(౭) మోక్షేశ్వరము } తీరమున గల సవల్ తోటలోనున్నవి.

ఇప్పుడీప్రదేశమును ఆకుతోటలుగా సాగుచేయుటచే పూజాదికము జరుగుటలేదు.

(౮) భుజంగ తీర్థము:—పైగుడులకు ఉత్తరముగ త్రోవనానుకొని ఈగుడి కలదు. ఇప్పుడీప్రదేశమును నాగాతోట అని వ్యవహరించుచున్నారు. గుడిచుట్టను నాగమూర్తులున్నవి పూజలేక శిథిలావస్థలోనున్నది.

(౯) బ్రహ్మనారాయణ తీర్థము:—తుంగభద్రా తీరముమీద భుజంగ తీర్థమునకు ఈశాన్యభాగమున సమీపముననే రెండు గుడులుగా కట్టబడియున్నది. ఒకదానియందు లింగమును, వేరొక గుడియందు రుద్రపాదములను కలవు ద్విజులుసమీప ప్రదేశమున శవములనుదహించి స్నాతులై ఈస్వామిని దర్శించి గృహములకేగెదరు.

(౧౦) మణికర్ణిక:—పైతీర్థమునకుసరిగా వెనుకభాగమున కాల

బాటనానుకొని యొకమందిరమును పుష్కరిణియుగలవు. ఈతీర్థము ముందునున్న మైదానములో ద్విజులు శవదహనము చేయుదురు. పుష్కరిణి నదీజలమునకు ౨౦ గజముల ఎత్తున నున్నప్పటికిని ఇందు సర్వకాలములందును జలముండును. ఇందును పూజలేదు.

(౧౧) ప్రయాగమాధవ తీర్థము:—ఇది నరసింహాలయమునుండి నదిలోనికి దిగుద్వారమున కెదురుగానున్నది మంటపములో మాధవస్వామిగలడు. దీనికి పూజాదికము లేదు.

(౧౨) దేవద్రోణి:—బ్రహ్మేశ్వరాలయమునుండి నదిలోనికి దిగినచో నీతీర్థము కనబడును ఇందలి సోపానములు శిథిలమైయుండ నిటీవల ఈతాలూకాకుచేరిన తుల్లూరు గ్రామస్థులగు శ్రీ చల్లా వెంకట రామరెడ్డిగారు తమ తండ్రిగారిస్మారక చిహ్నముగా నిప్పుడున్న సోపానములను కట్టించియున్నారు. ఒకేసారి నూరుమంది స్నానముచేయుటకు వీలుగనున్నది. సోపానములమధ్య నొకపెద్ద లింగముకలదు. మొదలీ లింగమునర్చించి బ్రహ్మేశ్వరుని పూజింపవలయును.

(౧౩) అగ్నీశ్వరము:—ఈతీర్థము పూర్వము నదీతీరముననే యుండి యుండును నడుమ కోటగోడవచ్చుటచే బ్రహ్మేశ్వరాలయావరణములో జేరిపోయినది ఇప్పుడు కుమారశాస్త్రులుగారి సమాధికి దక్షిణమున చింతచెట్టుక్రింద నున్నది. చుట్టునున్న ప్రదేశ మొకప్పుడు వరదలచే బూడి యున్నందున నీగుడి తగ్గులోనున్నది. ఇప్పుడు పూజాదికములేక పడియున్నది.

(౧౪) శుక్రేశ్వరము:—ఇది గుందిమళ్ళకు పోవుత్రోవలోనున్న అనుగొండ తోటలో నదిపైపున నున్నది. పూజాలేదు.

(౧౫) నాగభోగేశ్వరము:—పైతీర్థమునకు ఉత్తరమున మిక్కిలి దగ్గరగా నదీతీరమున నున్నది. ఇందు లింగముగాక త్రిముఖ చతుర్భుజ శంకర విగ్రహమున్నది ఇందలి ద్వారబంధమును ఈవిగ్రహమును నల్లరాతితో చేయబడి చాలమనోహరముగ నున్నవి.

(౧౬) సోమసిద్ధేశ్వరము:—పైగుడికి ఉత్తరమున గొందిమళ్ళకు పోవుత్రోవలోనున్న బుగ్గరాజు వెనకయ్యగుడికి దక్షిణముననున్నది బ్రహ్మేశ్వరాలయముతప్ప నింతపెద్ద గోపురము తక్కినతీర్థములకు లేదు. దీనినీనాడు కొండారెడ్డి దేవాలయమని పిలుచుచున్నారు. అలంపూరి నాడగౌడులలో నొకకొండారెడ్డి బిజ్జల కుటుంబమున నున్నాడు. ఈయన పేరటనే కర్నూలు బస్సుస్టాండునొద్ద పెద్దబురుజు కొండారెడ్డి బురుజని వ్యవహరింప బడుచున్నది. ఇతడీ ఆలయమునకు గచ్చువేయించి బాగుచేసి యున్నందున నీయనపేర పిలువబడుచున్నది, నదిలోనికి దిగుసోపానములు శిథిలములై యున్నవి.

(౧౭) నాదా సంగమేశ్వరము:—బైరనపల్లికి ఉత్తరమున నదీకూలముమీద నీగుడికలదు. పూర్వము ఎలేర్లు వచ్చినప్పుడు గుడి కూలిపోయినది. ఇందు లింగముగాక చతుర్భుజ మహేశ్వరవిగ్రహమున్నది. నాదావతి తుంగభద్రలో కలియుచోటునకు సమీపముననున్నది. బుగ్గరాజు వెనకయ్య గుడినిదాటిన వెంటనేవచ్చు వాగునకే నాడు నాదావతిఅను పేరుండెను.

(౧౮) కలకలేశ్వరము:—పైతీర్థమునకు ౩౦ గజములదూరములో వెనుకభాగమున నీతీర్థమున్నది. మందిరముపూర్తిగా భ్రష్టమైనది. ఇందు నల్లరాతితో చెక్కబడిన కాలభైరవమూర్తి శిథిలము గాకుండ పడియున్నది. ఈభైరవుని బట్టియే సమీపగ్రామమునకు

భైరనిపల్లిఅను పేరువచ్చియుండును. ఈరెండుతీర్థములకు చుట్టును కోటగోడయు నాలుగువైపుల నాల్గుబురుజులును పడిపోయి కనబడుచున్నవి పూర్వమీప్రదేశముననే బైరనిపల్లి యుండి యుండును. వరదలధాటికి కోటనువదలి కొంచెముదూరముగా కట్టుకొని యున్నారు.

అలంపూరు స్థలపురాణములో నీ అష్టాదశ తీర్థములు మహామహిమోపేతములుగా వర్ణింపబడియున్నవి. 12 శతాబ్దాంతమున నున్న పాల్కురికి సోమనాథమహాకవి రచించిన పండితారాధ్య చరిత్రయందలి పర్వత ప్రకరణములో శ్రీశైల వర్ణనాఘట్టమున పశ్చిమద్వారమగు బ్రహ్మేశ్వర క్షేత్రవర్ణన మున్నది. అందుముఖ్యముగ నాకవి ఏకాదశ తీర్థములనే పేర్కొన్నాడు పండితారాధ్య చరిత్రయు స్థలపురాణమును కొన్నిచోట్ల భేదించుచున్నవి. సోమనాథుడు త్రిపురాంతకమున నుండి తనపండితారాధ్య చరిత్రను వ్రాసియున్నాడని కొందరు చరిత్రశోధకులు తలచుచున్నారు. ఇక్కడికి అలంపూరు మిక్కిలిదూరముగాదు. ఇంతేగాక శ్రీపర్వతమునకు త్రిపురాంతకము పూర్వద్వారమైనట్లే అలంపూరు పశ్చిమద్వారమని చాల ప్రాచీనకాలమునుండియు ప్రసిద్ధిగన్నది. సోమనాథ మహాకవి స్వయముగ అలంపూరికిరాక కర్ణాకర్ణిగవినిన వృత్తాంతములను తనపండితారాధ్య చరిత్రయందు వ్రాసికొని యున్నాడని నిర్ణయించుట కెన్నో ఆధారములందున్నవి.

64 ఘట్టములు.

ఈఘట్టములన్నియు కర్నూలు తాలూకాకుచేరిన పంచలింగాలనుండి కూడలి సంగమేశ్వరము వరకును గల మధ్యప్రదేశ

మున తుంగభద్రా తీరముననున్నవి. వాటిపేరులు క్రింద వ్రాయుచున్నాము. ఇవి వరుసగా లేవు పండితారాధ్య చరిత్రయందును స్థలపురాణమునను వరుసగ నీ తీర్థములు వ్రాయబడియుండలేదు.

1 పంచలింగములు	20 ధర్మేశ్వరము	41 పాతాళేశ్వరము
2 దక్షిణేశ్వరము	21 కుక్కుటేశ్వరము	42 మార్కండేశ్వరం
3 ఆదిసిద్ధేశ్వరము	22 రాజరాజేశ్వరము	43 దేవద్రోణి
4 మాయూరేశ్వరం	23 సప్తకోటీశ్వరము	44 నాగద్రోణి
5 పంచరాక్షేశ్వరము	24 సకలేశ్వరము	45 సాక్షేశ్వరము
6 అగస్త్యేశ్వరము	25 ప్రయాగమాధవం	46 సిద్ధేశ్వరము
7 జనార్ధనేశ్వరము	26 అనలేశ్వరము	47 త్రిపురాంతకము
8 అంతర్గంగ	27 జలలింగేశ్వరము	48 వారుణేశ్వరం
9 పాపనాశిని	28 లకులేశ్వరము	49 ఆదిదుర్గేశ్వరం
10 ప్రథమబ్రహ్మతీర్థం	29 నాగేశ్వరము	50 వారాహము
11 ఛాయామల్లికార్జునము	30 కపోతేశ్వరం	51 బలభద్రేశ్వరం
	31 కర్ణేశ్వరం	52 కమలేశ్వరం
12 వేదాసంగమము	32 బ్రహ్మేశ్వరం	53 యోగేశ్వరం
13 గణికాసిద్ధేశ్వరము	33 ఇంద్రేశ్వరం	54 శుక్రేశ్వరం
14 మోక్షేశ్వరము	34 వ్యాసేశ్వరము	55 నాగభోగేశ్వరం
15 భుజంగేశ్వరము	35 నారదేశ్వరము	56 సోమసిద్ధేశ్వరము
16 బిందుమాధవము	36 చండికేశ్వరము	57 నాదాసంగమము
17 బ్రహ్మనారాయణము	37 పరశురామేశ్వరం	58 కలకలేశ్వరము
	38 రామేశ్వరము	59 అశ్వమేధేశ్వరము
18 రుద్రపాదము	39 అగ్నేశ్వరము	60 ధవళేశ్వరము
19 మణికర్ణిక	40 మలక్షయేశ్వరము	61 ఏలేశ్వరము

62 కంఠేశ్వరము 63 భస్మేశ్వరము 64 సంగమేశ్వరము

ఈఘట్టములలో చాల భాగము శిథిలమై పోయి యున్నవి.

ఆలయజీర్ణోద్ధారము - అన్నదాన సంస్థ

పురాతనములగు నీఆలయములు రానురాను జీర్ణావస్థకు వచ్చెను. ఇక్కడికి వచ్చుచుండిన యాత్రికులకును భోజనవసతులు లేక ఇబ్బందులు కలుగుచుండెను. ఈవిషయములను గురించి ఈప్రాంతము వారెవరును శ్రద్ధతీసికొన్న పాపమున బోలేదు. దైవికముగ 1892 సంవత్సరమునకు సరియగు విజయ సంవత్సరమున నెల్లూరినుండి శ్రీ గండ్రకోట కుమారస్వామిశాస్త్రిగారు అలంపూరికివచ్చిరి వీరుబ్రహ్మచారులు ప్రౌఢసరస్వతీ బిరుద భూషితులు. ఈక్షేత్రముచే నాకర్షింపబడి వీరు జీవితాంతమువరకు నిందే గడపిరి వీరువచ్చిన నాడే వైదేశికులకు గలుగు ఇబ్బందులను గ్రహించి మరునాటినుండి యేభిక్షపాత్రను ధరించి తెచ్చిన ధాన్యమును యాత్రికుల కొసగుచు అన్నదాన సత్రమునకు బునాది వేసిరి. వీరి నిరంతరకృషిచే చందాలమూలముగ కొంతధనమును ధాన్యమును వసూలగుచుండెను. ఈమహాశయులు రాకకు 8 సంవత్సరములముందు పల్లెపాడు జాగీరుదారులగు శ్రీ బిజ్జుల వెంకటధర్మారెడ్డిగారొక ధర్మసత్రము నిందు కట్టించియుండిరి. దీనిని శ్రీశాస్త్రిగారు స్వాధీనము చేసికొని ఇందే తన అన్నసత్రమును ప్రారంభించిరి 1892 క్రీ॥ విజయసంవత్సరం ఆశ్వీజమాసముననే వీ బ్రహ్మేశదాన సంస్థానమును స్థాపించిరి. ఈసంస్థయొక్క ఉద్దేశములారు. (౧) నిత్యదేవపూజా నైవేద్య దీపారాధనలు (౨) బ్రాహ్మణబాలు

లకు పదిమందికి అన్న-వస్త్ర-పుస్తక విద్యాదానములు (3) గోరక్షణ (4) సార్వవర్ణికాన్న దానసత్రము (5) బ్రహ్మవిద్యావిలాస పుస్తకభాండాగార వృద్ధి (6) నవరాత్రోత్సవములు అనునవి. ఈ పవిత్రోద్దేశ్యములతో నీసంస్థ వారున్నంతవరకు సక్రమముగ జరిగెను. దీనికి ధనరూపముగ ధాన్యరూపముగ నైజాం-బ్రిటిషు ప్రాంతములలో నుండిన దాతలెందరో సహాయము చేయుచుండిరి. శ్రీ శాస్త్రి మహోదయులు ప్రకటించిన 1910 సం॥ నివేదికలో వార్షికాదాయము 2200-0-0 రూ॥లవరకుండెనని వ్రాసియున్నారు. పై ఆదాయమునుబట్టి ఈసంస్థప్రజలలో నెంతపలుకుబడి సంపాదించెనో విదితముకాగలదు. వీరిట్లు పవిత్రోద్దేశ్యములతో నడుపుచున్నను, వీరికి సాయముచేయువారు లేకపోగా వ్యతిరేకులుగూడ నీయూరిలోనుండిరి. శ్రీ శాస్త్రిగారి ప్రకటనలో నెవరో దుష్టచతుష్టయమని పేర్కొనబడినారు. వీరిపికటతాండవములను సహింపలేక శ్రీ శాస్త్రిగారు అలంపూరు విడిచి కర్నూలుకు సరిగా యేటి యీవలిఒడ్డున నున్న తాండ్రపాడులో గొన్నాళ్ళుండిరి. కాని తాము స్థాపించిన సంస్థ నాశనమాయునని చింతించి మరల ప్రముఖుల ప్రార్థనలచే నలంపూరికి వచ్చిరి. ఈసంస్థకు 1893 సం॥ అలంపూరు నివాసులగు శ్రీ దయాళు శేషాచార్యులను మధ్వబ్రాహ్మణ మహాశయులు తనకు సంతానము లేనందున నించుమించు రెండువందల యకరములభూమిని తనయింటిని దానము చేసిపోయిరి. కాని దుష్టచతుష్టయములో జేరిన అప్పటి అలంపూరు గ్రామాధికారులు తమరిపోర్టులో నియాస్తిని "బేవారస్" అని వ్రాయుటచే నీభూములన్నియు నిజాం సర్కారులో గలిసిపోయెను. శ్రీ శాస్త్రిగారు భగీరథ ప్రయత్నమును నొనరించి రాయచూరులో నుండిన శ్రీ బావణ పక్కీరప్ప అలంపూరు నాగన్నగౌడు గారల

దక్షిణ్యసహాయముచేతను శ్రీకృష్ణరావు, శ్రీగిరిరావు, శ్రీవాసుదేవ నాయకు, శ్రీకేశవరావు మహాశయుల వ్యవహార సహాయమువలనను సివిలుప్రకరణమున నేడేండ్లకు యావదాస్తిని సాధించిరి. తరువాత నితర మహాశయులును గొంత భూమిని సంస్థకు దానము చేసియున్నారు. 1910 సంవత్సరము నాటికీ క్రింది ఆస్తి ఈసంస్థకు సమకూరియుండెను.

గ్రామము	స్థిర ద్రవ్యము	సర్వే నంబరు	య॥ కుం॥	శిస్తు	దాత
అలంపూరు	1302ఫ ఇల్లు				శ్రీదయాళు
,,	ఖుష్కీ పట్టు	326	14-32	23-6-0	శేషాచార్యులు
,,	,,	915	15-7	25-8-0	,,
ఇమాంపూరు	,,	6	10-34	17-0-0	,,
,,	,,	19-1	17-32	30-5-4	,,
షేరాపురం	,,	96	11-18	14-14-0	,,
పుల్లూరు	,,	347	8-18	6-14-0	,,
ఉండవెల్లి	,,	65	15-1	17-0-0	,,
సిద్ధిపోతలపాడు	,,	63	7-9	11-11-0	,,
కొంకూరు	,,	158	8-5	5-3-0	,,
చెన్నిపాడు	,,	135	9-34	14-14-0	,,
గోకులపాడు	,,	54-3	10-1	12-12-0	,,
మానవపాడు	,,	181	13-39	22-5-0	,,
చందాపురం	,,	20	7-7	16-10-0	,,
ఇటిక్యాలపాడు	,,	65	8-17	13-13-0	,,
తక్కసీల	,,	94	12-35	10-10-0	,,
,,	,,	207	15-39	15-15-0	,,
,,	,,	250	4-21	6-6-0	,,
,,	,,	372	6-3	6-14-6	,,
,,	,,	394	5-6	3-3-0	,,

గ్రామము.	స్థిర ద్రవ్యము	సర్వే నెంబరు	యా॥ కుం॥	శిస్తు	దాత
కంచుపాడు	ఖుష్కిపట్టా	33	7-25	10-10-0	,,
,,	,,	98-2	5-32	6-6-0	,,
,,	,,	142	6-7	6-14-6	,,
అముదాలపాడు	,,	25	8-21	7-14-6	,,
,,	,,	192	6-28	6-14-6	,,
బూడిదపాడు	1307 ఫ	43	12-14	20-2-0	సుబ్బయ్య
,,	1308 ఫ	2	10-10	10-10-0	శేషయ్యగారు
ఇటిక్యాలపాడు	,,	64	7-10	12-12-0	వేమారెడ్డిగారు
బుక్కాపురం	1309 ఫ	133	13-0	20-3-0	నరసింహాచా

ఇంగ్లీషు ఇలాఖా కర్నూలు తాలూకా

కల్లూరు	(1895)	346	16-1	22-6-0	టెంపుల్ కమిటి వారి ధర్మం
పోలకల్లు	ఇనాంఖుష్కి 1907) పట్టాఖుష్కి	290	5-66	10-2-0	కరణం సంజీవ రావు గారు
గోపాలసింగవరం	ఇనాం తరి	409-1	0-42	3-3-0	వనపర్తి అంబక్క
,,	,,	410	3-86	3-1-6	,,
,,	,,	459	1-71	1-8-0	,,

శ్రీశాస్త్రి పాదులీ సంస్థ శాశ్వతముగ తమ అనంతరముగూడ నడుచునట్టి విధముగ పెద్దఆస్తిని సమకూర్చిపోయి యున్నారు. ఈఉత్తమసంస్థ కొట్టిలోటులేకుండ సక్రమముగ జరుపుచు 1916 సం॥ జనవరి 1 తేదీకి సరియగు రాక్షస సంవత్సర పుష్య బ॥ 3 దినమున స్వర్గధామము చేరికొనిరి. వీరి సమాధిపై నొకలింగము ప్రతిష్ఠింప ఒడి సత్రమునకు తూర్పున నున్నది.

వీరు తమ జీవితకాలముననే యొకబండపై తాము వచ్చిన తేదీయును తమ మరణపు తేదీయును చెక్కించికొనిరి. సరిగా ఆనాడే పరమపదించిరి. శ్రీ బాలసుబ్బయ్యగారెందుకో ఈబండను గూడ పూడ్చియున్నారు.

తమ మరణమునకు గొన్నాళ్ళముందు శ్రీవారు క్రిందకనబరచిన వ్యక్తులను ట్రస్టీలుగా నేర్పరచి ఈసంస్థను శాశ్వతముగ నడుపునట్లు వాగ్దానము తీసికొనియుండిరి. శ్రీవారు వ్రాసిఇచ్చిన మరణశాసనం కడపట ప్రకటింపబడుచున్నది.

శ్రీ పి. కిషన్‌రావుగారు వకీలు రాయచూరు ౧
శ్రీ సురవరం రామకృష్ణారెడ్డిగారు జల్లాపురం ౨
శ్రీ రెడ్డిగారి రామిరెడ్డిగారు తాండ్రపాడు ౩
శ్రీ ఇంద్రకంటి నరసింహయ్యగారు కర్నూలు ౪
శ్రీ బ్రహ్మయ్యగారి బాలసుబ్బయ్యగారు ఆలంపూరు ౫
శ్రీ కోడుమూరు పుల్లారెడ్డిగారు జల్లాపురం ౬

ఈట్రస్టీలతో నేర్పడిన కమిటీ కొన్నాళ్ళవరకు పనిచేసినది. పైకమిటిలోనుండిన 1-2-3-4 సంఖ్యలవారు మరణించియున్నారు. శ్రీ కోడుమూరు పుల్లారెడ్డిగారు మిక్కిలి వృద్ధులై మరణశయ్యమీదనున్నారు. మిగిలిన శ్రీ బాలసుబ్బయ్యగారు మరల నొక కమిటీ నేర్పరచక తామే స్వతంత్రాధికారులై ప్రవర్తించుచున్నారు. ఈసంస్థయొక్క ఆరు ఉద్దేశములును క్రిందివిధముగ నిప్పుడు జరుగుచున్నవి. (౧) నిత్యసేవపూజాదులు టెంపుల్ కమిటీవారి ద్రవ్యముతో జరుగుచున్నవి. (౨) పదిమంది బ్రాహ్మణ బాలురకు అన్న

వస్త్ర విద్యాదానములకు కొన్నాళ్ళు పాఠశాలను వెలిగించి మగల తీసివేసిరి. తిండివసతులు లేక విద్యార్థులు కాందిశీకులైరి. ఇంతలో ఈనాటకము సమాప్తమయ్యెను. (3)గోరక్షణ రెండు మూడావులు సరియైన పోషణలేక ఏచేలలోనో మేసి ఏటినీళ్ళుత్రాగి ఏగుడిసెలలోనో కాలము గడుపుచున్నవి. (4) సార్వవర్ణికాన్నదానసత్రము కొన్నాళ్ళు బ్రాహ్మణులకు మాత్రమే అన్నము వేసెదమని కొంత తంతు జరుపబడెను. ఇప్పుడు శాశ్వతముగ సత్రపు కవాటములు మూసికొని పోయినవి (5) నవరాత్రోత్సవములు టెంపుల్ కమిటీ వారిద్రవ్యముతోను కొందరి దానధర్మములవలనను జరుగుచున్నవి (6) బ్రహ్మవిద్యా విలాస భాండాగారము ఈపేరుతో శ్రీ శాస్త్రి గారు సంపాదించియుండిన 191 అమూల్యగ్రంథములన్నియు విశేషముగ నానావిధముల భ్రష్టమైనవి. ఈవిధముగ బ్రహ్మేశదాన సంస్థానము శ్రీవారితోనే అంతరించినది.

ఇంతలో పారంపర్యముగ నీఆలయార్చకపదవి ననుభవించుచుండిన తంబళి శరభయ్య నిస్సంతానముగ మరణించినందున దేవాలయ భూములన్నియు జప్తుకాబడెను. ఆకాలమున రాయచూరు జిల్లా కలెక్టరుగా నుండిన జనాబ్ మాల్వీ గౌసు యార్ జంగ్ బహద్దరుగారు ధర్మబుద్ధిగలవారై దేవస్థానమును అన్నసత్రమును కలిపి ఒకకమిటీ నేర్పరచి ఆకమిటివారికి ఆలయమును, సత్రమును, రెండిటి భూములను వక్ఫుజాయదాదుగా స్వాధీనముచేసి సరియైన వ్యవస్థ నేర్పరచి యున్నారు. నేటికిని ఒకనామకార్థపు కమిటీ ఉన్నదట ఆలీజనాబ్ అవ్వల్ తాలూకాదారుసాబుగారు నియమించిన కమిటీ ఈవిధముగ నుండెను.

1. శ్రీ సోమాగౌడు పుల్లయ్యగారు — ప్రెసిడెంటు
2. శ్రీ రాఘవేంద్రరావు జజ్జుగారు — వైస్ ప్రెసిడెంటు
3. శ్రీ టి. కృష్ణశర్మగారు — శెక్రిటరీ

శ్రీ బ్రహ్మయ్యగారి బాలసుబ్బయ్యగారు.	పూజారి
శ్రీ కట్టా శివయ్యగారు.	మెంబర్లు
శ్రీ కరణం సుబ్బయ్యగారు.	,,
శ్రీ గన్నమరాజు మోహన్‌రావుగారు.	,,
శ్రీ పి యస్. బింసు డాక్టర్‌గారు.	,,

పైనలుగురు మెంబరలోనొకరు స్థానికపట్వారీగారును ఒకరు మొఖామీ హిందూఆఫీసర్‌గా రెవరైనను ఉండితీరవలయును. ఈకమిటీ మొఖాకు తహసీల్దారుసాబు పర్యవేక్షణలో పనిచేయుచుండును. దీనిని బాబె హుకుమత్ (నైజాంపార్లమెంటు) వారు అంగీకరించి యున్నారు ఈకమిటీ కొంతవరకు ఆలయజీర్ణోద్ధారము చేసినది.

ఇందులోని బాలసుబ్బయ్యగారి నిరంకుశ ప్రవర్తనవలన ఈకమిటీలోనుండిన ప్రసిడెంటు-గౌడు పుల్లయ్యగారును-రాఘవేంద్ర రావుగారును టి. కృష్ణశర్మగారును కొన్నాళ్ళకే రాజీనామా లీ తప్పినది కాదు. డాక్టరుగారు మారిపోయిరి. కొందరు మహాశయులు మరణించిరి. ఈకారణములచే కమిటీలో మార్పులు జరిగెను. బా. సుబ్బయ్యగారే స్వతంత్రించి తనకు తోచిన కొందరివ్యక్తులతో విధముగా నొక కమిటీ నేర్పరచుకొని యున్నారు. ప్రసిడెంటుగా రాజీనామా నిచ్చుటతో తామే ఆపదవిని అధిష్ఠించిరి.

శ్రీ బాలసుబ్బయ్యగారు. — ప్రెసిడెంటు & పూజారి సెక్రెటరీ E. T. C.
శ్రీ కొడుమూరు పుల్లారెడ్డిగారు — వైస్ ప్రెసిడెంటు
శ్రీ నారాయణరావుగారు వకీలు — మెంబర్లు
శ్రీ గన్నమరాజు రామేశ్వరరావుగారు — ,,
శ్రీ గొందిమళ్ళ వీరయ్యగారు — ,,
శ్రీ రాజకన్నయ్యగారు — ,,

ఈకమిటీలో పట్వారిగారున్నారుగాని మొఖామీహిందూ ఆఫీసరుగా రెవరును చేర్చబడలేదు.

వీరు కొందరు మహాశయులచే ఖర్చుపెట్టించి ఆలయములో కొంతవరకు జీర్ణోద్ధారముచేయించి యున్నారు. యాత్రికులు దిగుటకు వీరిపుణ్యమున కొంతవరకు మంచిసౌకర్యములు కలిగిన వనవచ్చును. కాని శిలాలేఖనములనుపూడ్చి బండలు పరపించుటచేతను సున్నము, ఎర్రమన్ను, రంగులు, పూయించి సుందరశిల్పములను భ్రష్టముచేయుటచేతను. ఇతిహాసము విజ్ఞానము పూర్తిగాపాడైనది. వీరివలన జరిగిన కొద్ది ఉపకారమునకంటె జరిగిన అపకారము యెక్కువగ నుండుటచే వీరివర్తనము క్షమార్హముగాదు.

దేవాలయము యొక్కయు సత్రముయొక్కయు భూములన్నిటిని ఈకమిటీవారే సాగుచేయించి వచ్చిన ఆదాయమును నేషనల్బ్యాంకు నందుంచవలెను. తమకు కావలసిన బడ్జెటును తమ కమిటీలో పాస్ చేయించి తహసీల్దారుసాబు ద్వారా జిల్లా కలెక్టరుగారి మంజూరీ తీసికొని వ్యయము చేయవలయును. ఈఆ

చారమిపుడు అమలులో నున్నట్లు లేదు ఈకమిటీ ఏమిచేయుచున్నదో ఇట్టి కమిటీ ఒకటున్న విషయముగూడ ప్రజలలో నూటికి 95 మందికి తెలియదు.

దేవాలయ భూములు మాత్రము కమిటీవారు సాగుచేయుచున్నారు గాని సత్రపు భూములు శ్రీబాలసుబ్బయ్యగారు సొంతఆస్తిగా నైజాం ఇంగ్లీషు ఇలాకాలలో సాగుచేసికొని తినుచున్నారు. ఇంతేగాక శేషాచార్యులుగారు సత్రమునకు దానమిచ్చిన ఇంటిని గూడ ఆక్రమించుకొని యున్నారు. కొన్నాళ్ళ క్రిందట క్యాతూరులోని భూమి సత్రమునకు సంబంధించిన దానిని అమ్మియున్నారు. తక్కిన భూములనుగూడ అమ్ముకొనుచున్నారని తెలియుచున్నది. ఈయింటిని శ్రీ కుమారస్వామి శాస్త్రిగారు బాలసుబ్బయ్యగారికి 1 సంవత్సరమునకు 10-8-0 రూ. ఖరారుతో బాడుగకుఇచ్చినట్లు తమరిపోర్టులో ప్రకటించినారు. ఇప్పుడు వీరు 40 ఏండ్లనుండి ఆయింటిలో కాపురము చేయుచున్నారు కాని బాడుగను కమిటీవారికి చెల్లించినట్లు కనబడదు. ఇంకను ఒకకమిటీ ఉన్నగదా వసూలు చేయుటకు.

గవర్నమెంటువారి ఉమ్మూర్ మజహబీవారుగాని రెవిన్యూవారుగాని శ్రద్ధవహించి మౌల్వీ గౌసుయార్ జంగ్ బహద్దరుగారు ఏర్పరచిన నిబంధనల ననుసరించి పలుకుబడి ఉత్సాహముగల వ్యక్తులతో నొక కమిటీ నేర్పరచి సత్రము శాశ్వతముగ నడుచునట్లును దేవాలయ వ్యవహారములు సక్రమముగ నడుచునట్లును చేసి రాష్ట్రములోని హిందువుల కృతజ్ఞతకు పాత్రులుగావలెనని ప్రార్థించుచున్నాను. ఆలసించినచో సత్రముభూములన్నియు అమ్ముడుపోవును

ఏదియెట్లున్నను నిజాం సర్కారువారి "ఆశార్ఖేకదీమా" శాఖవారు ఇంకనైన మేల్కొని ఈప్రాంతములలో నింతవరకు ప్రాచీన చారిత్రక సామాగ్రినుద్ధరించియు క్రొత్త పరిశోధనలుజరిపి ఇతర వాస్తవిశేషములను ప్రకటించవలెననియు మరిమరి అర్థింపబడుచున్నారు.

ఓం తత్ సత్.

రాయలసీమ ముద్రాక్షరశాల, కర్నూలు. కా॥ 1000.

శ్రీ కుమారస్వామిశాస్త్రిగారు వ్రాసి యిచ్చిన వీలునామా.

తా॥ ౨౫ బహమన్ సన్ ౧౩౨౫ ఫసలికి సరియైన రాక్షస నామ సం॥ర మార్గశిర బ॥ ౭ లు కసబా అలంపూరు గ్రామం శ్రీబాలబ్రహ్మేశ్వరస్వామి దేవాలయం అన్నదాన సత్రాధికారి శ్రీశంకరకుమారస్వామిశాస్త్రి ప్రౌఢసరస్వతీ బ్రహ్మచారిగారు స్వగ్రామం నివాసస్థుడైన.

౧. బ్రహ్మయ్యగారి శీనయ్య కొమారుడు బాలసుబ్బయ్య, ప్రెసిడెంటు.

౨. పతికి కిషన్‌రావు సాహెబు వకీల్ జిల్లా రాయిచూరు.

3. యిందిరికంటి నరసింహయ్య అవధాని సాకిన్ కర్నూలు

౪. సురవరం రామకృష్ణారెడ్డి సాకిన్ యిటిక్యాలపాడు

౫. కోడుమూరు పుల్లారెడ్డి సాకిన్ జల్లాపురం.

యీ అయిదుమందిని ధర్మకర్తలుగా యేర్పాటుచేసి వారికి యిచ్చి యిచ్చిన వసీయతునామా యేమంటే నాకు యీతాలూకాలో తా॥ ౨౫ ఫర్వర్దిన్ సన్ ౧౩౦౫ ఫసలి ద్వారా స్వార్జితముగా దయాజీఆశేషాచారి వగైరాలవల్ల అన్నదాన సత్రమునకుగాను ధారాగ్రహీతయగా సంపాదించిన యావత్తు స్థిరాస్తులు అనగా అలంపూరు-యిమాంపూరు వగైరా (౧౭) గ్రామములలో యుండిన భూములయొక్క వివరము.

గ్రామం పేరు	సర్వే నెం.	య-శె	రూపాయలు	చేనిపేరు
1. అలంపూరు	389	14-32	24	నక్కలాత్రిభావిచేను
,,	967	15-7	26	దాసంభొట్లచేను
2. అమిద్యాలపాడు	25	౪-21	6	మా[illegible]సుల [illegible]ను
,,	[illegible]	[illegible]	[illegible]	[illegible] గడ్డ

3. యిటిక్యాలపాడు	64	7-10	15	వాగుపంపు
,,	65	8-17	16	దూర్వాసులచేను
4. యిమాంపూరు	6	10-34	20	దాసంభొట్లచేను
,,	18	18-36	34	ఆరెళ్లవాగుచేను
5. వుండవెల్లి	67	15-1	18	దూర్వాసులచేను
6. కంచుపాడు	38	7 25	12	దుక్కిచేను
,,	118	5-37	8	మూర్తిగానిచేను
,,	162	6-7	12	కత్తులగుంత
7. గోకులపాడు	57	10-1	13	మాన్యంచేను
8. చెన్నిపాడు	141	10-5	18	దూర్వాసులచేను
9. చందాపురం	20	7-7	13	కుమ్మరికుంట
10. తక్కశిల	94	12 35	12	రాళ్లగడ్డ
,,	209	15-39	16	రామయ్యబర్క
,,	253	4-21	7	మాదక్క పంపు
,,	357	5-6	2-8	మిట్టపాడు
,,	360	6-3	7	,,
11. ఖుల్లూరు	355	8- 0	5	శాస్త్రులచేను
12. పెద్దపోతులపాడు	69	7-9	14	కుచ్చం
13. శేరాపురం	105	11-18	16	చలందరగడ్డ
14. బుక్కాపురం	143	13-6	27	కుంటకిందిచేను
15. బూడ్దిపాడు	2	8-10	23	బిందికుంట
,,	47	12-14	23	రామళ్లకోటచేను
16. బొమ్మకూరు	162	8-5	5	అయబార్లచేను
17. మానవపాడు	187	13-29	26	యినాంచేను

18 అలంపూరు గ్రామంలో యుండే యిల్లు

యీ ప్రకారం చతుస్సీమకులోనైన నేటివరకు నా పేరవుండి నా అధీన అనుభవములో వుండిన భూములున్నూ, బుక్కాపురం గ్రామంలో నరసింహాచార్ల పేర పట్టా వుండి నా అధీన అనుభవములో యుండే భూమిన్ని, కసబా అలంపూరులో వుండే యిల్లున్ను యావత్తు స్థిరాస్తులకు ౧-టో ధర్మకర్త యగు బాలసుబ్బయ్య అయిన నిన్ను

ప్రెసిడెంటుగా యేర్పాటు చేసినాను. నీ స్వాధీనము చేసుకునేది. సదరు భూములయొక్క పట్టాలు యీవశీయతునామా ఆధారము పైన నీ పేరట చేయించుక శ్రీ జోగుళాంబా—బాలబ్రహ్మేశ్వర నిత్యపూజాభిషేక నైవేద్య బ్రాహ్మణ అన్నదానాది కార్యములు యీక్రింద వివరించిన ప్రకారము జరుపగలందులకు నీకు అధికారము యివ్వడమైనది.

౧. ప్రెసిడెంటు అయిన నీకు నా చేత స్వాధీనము చేయబడిన భూములుపైకి బహుకాలముగా నా పోష్యవర్గమునందువుండి నా శిష్యుడైన అంకా వెంకటరామశర్మ మైనరు సంరక్షణకర్త తల్లి శిచ్చమ్మకు మైనరుయొక్క విద్యాభివృద్ధి కొరకు సం॥నం ౧కి సర్కారు పన్ను వగైరా పోను రు. ౧౫౦ లు గాడీలు ఆదాయము రాబడు భూములను ముందు నళసంవత్సరం లాగాయతు అయిదు సంవత్సరములవరకు అయన స్వాధీనము చేయవలసినది. ఆరోసంవత్సరం సదరు వెంకటరామశర్మ మైనరు తీరి శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వరాభిషేక అర్చన పనులను స్వతఃకాని రెండోవారివల్ల కాని జరుపుటకు వప్పుకున్న యడల పైన యివ్వబడిన రు ౧౫౦ లు భూమికాక అధికం సం॥నం ౧కి రు. ౫౦ లు రాబడు భూమిని అనగా ప్రతి సం॥నం రు. ౨౦౦ లు అతనికి చెందులాగునను కసబా అలంపూరులో వుండు యిల్లుసహా అతని స్వాధీనముచేసి పైఅభిషేక అర్చనవగైరా పనులు అతనివల్ల వంశపారంపరేణా జరుపించవలసినది.

౨. అన్నదాన సత్రపరిచర్య చేయుటకుగాను నా తాతావున బహుకాలమునుంచి వుండిన కోటముని స్వామి అను వతనికి కసబా అలంపూరు గ్రామములో సర్వేనంబరు ౯౬౭ యి॥ ౧౪-౭ రు ౨-లు దాసంభొట్లచేను అను నంబరు అతని స్వాధీనముచేసి సత్రము యొక్క పనులు అతనివల్ల వంశపారంపరేణా జరుపించవలసినది.

౩. ప్రెసిడెంటు అయిన నీవు ౧-౨ ధర్మకర్తలకు యివ్వబడిన భూములుతప్ప యితర యావత్తు భూములను సాగుచేసి సర్కారి రకం వజాపోను మిగతరకమునుంచి బ్రాహ్మణ అన్నదాన కార్యములు శ్రీజోగుళాంబా బాలబ్రహ్మేశ్వర నిత్యనైవేద్యము సత్రము నుంచి నీయిష్టమువచ్చినవారిని యేర్పాటుచేసుక సార్వకాలము అన్నదానము జరుపుతూ నీవు సర్వాధికారిగా వుండవలసినది.

౧ టో ధర్మకర్త మైనారటీ అయిన సం॥రములు మైనరు తీరేవరకు శ్రీజోగుళాంబా బాలబ్రహ్మేశ్వర నిత్యాభిషేకార్చన నిత్యనైవేద్యము వగైరా నీజిమ్మేదారివల్ల నిర్విఘ్నముగా జరుపవలసినది. పై ౧ టో ధర్మకర్త అయిన సం॥రం అనంతరావచ్చి పైధర్మకార్యములు జరిపించుటకు యిచ్ఛయించనియెడల అతణి స్వాధీనము చేయబడిన యావత్తు భూములకు రెండో ధర్మకర్తను యేర్పాటుచేయుటకు పై ౨-౩-౪-౫ ధర్మకర్తల మెజారిటి అభిప్రాయము ప్రకారము యేర్పాటుచేసి పనులు జరిపించవలసినది. పై ౨ ధర్మకర్తలు పైఅగుపరచిన ధర్మకార్యములు జరుపుటయందు ప్రెసిడెంటుయొక్క ఆజ్ఞాబద్ధులై యుండవలసినది.

౪. ౧-౨ ధర్మకర్తలుగాని సర్వాధికారియగు ప్రెసిడెంటుగాని పైన అగుపరచిన అన్నదానాది ధర్మకార్యములు జరుపుటయందు అశ్రద్ధచేసి జరుపనియెడల యీద్రవ్యమును యితర ధర్మకార్యములయందు వినియోగపెట్టతలచినను అనివార్యలోపములు వీరలవల్ల తటస్థించినయెడల ౨ ౩-౪-౫ ధర్మకర్తలు వారిని తొలగించి రెండోయేర్పాటుచేయుటకు అన్నదానాది ధర్మకార్యములు సార్వకాలముగా జరుపుటకు సర్వస్వతంత్రులైయుండవలసినది. పైన అగుపరచిన భూములు వగైరాలను దాన-విక్రయ భోగ్యములు చేయుటకు ధర్మకర్తలకుగాని ధర్మభర్తలకుగాని ప్రెసిడెంటుకుగాని

స్వతంత్రములేదు. యీధర్మసంబంధమైన యావత్తు ఖానగివసరా-రి రికార్డులు ప్రెసిడెంటు స్వాధీనము చేయడమైనది

౫, పైధర్మకర్తలు వ ప్రెసిడెంటుగా యేర్పాడుచెయబడిన వారలలో యెవ్వరైన యేకారణములవల్లనేకాని తమఅధికారము నుంచి తొలగిపోయినయెడల ఆజాగాపైన రెండోవారిని భర్తి చేయుటకు ధర్మకర్తలమెజారిటి అభిప్రాయప్రకారము ధర్మకర్తలకే వుండవలసినది. యిందుకుముందు నాకుశరీరము జబ్బుగానుండి నేను కొందరికి ధర్మకార్యములు జరుపుటకు వీలునామాలు వ్రాయించి యుంటిని. ఆలాటికాయిదపత్రములు యెవ్వరితావునవుండినను యీ దినమువరకు రద్దుపరచి యీవశీయతునామా స్థిరపరచి నామనః పూర్తిగా స్థిరచిత్తములతో ఆచంద్రార్కస్థాయిగా ధర్మకార్యములు జరుపుటకుగాను స్థిరపరచి వ్రాయించియిచ్చిన వశీయతునామా

సాక్ష్యులు

౧	౧ కుసుకుంద రాఘవేంద్రరావు
౧ రంగస్వామి	౧ కే శ్రీనివాసయ్యర్
౧ దేశాయి సుబ్బరావు	౧ పూజారి శరభయ్య
౧ మల్లభట్టి శేషాచార్లు	౧ రాఘవేంద్రరావు ములసబదార్
౧ ఆకుమళ్ల సుబ్బయ్య	౧ ఆకుమళ్ల కోదండరామయ్య
౧ గొందిమళ్ల శేషన్న	౧ కరణం సుబ్బయ్య

టక్కలాం చర్వ్యాపల్లి [illegible]

(నోటు:-) వీలునామా అస్సలులో చకుబాది [illegible]షానమూదు యున్నది. యిందున అవిమాత్రను అనవసరమని అగుపరచలేదు.

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
పీఠిక.			
1	19	౬౨	౩౫౬
2	5	మూరభ	ఘూదంభ
3	5	మడలేశ్వర	మండలేశ్వర
3	17	లీవ్రదేశము	ఏప్రిదేశము
3	19	గూభయు	గూర్భియు
3	22	రాజ్మవ్యాప్తి	రాజ్యవ్యాప్తి
3	23	పౌ్రఢదేనిరాయ	ప్రౌఢదేవరాయ
గ్రంథము			
2	19	పురాణము తో	పురాణములో
4	7	దూరదేశము	దూరదేశము
8	20	సశ్లోక	సశ్లోక
8	24	శాతసకోట	శాతపకోట
9	16	వలననే	వలననే
11	2	కస	కజ
11	8	నందును	నందును
16	6	కాలము	కాలములో
16	20	అకాలపు	ఆకాలపు
21	1	ఈపంక్తి అనవసరము	
21	4	ప్రదేశము	ప్రదేశము
21	7	కుట్టుంబము	కుటుంబము
21	18	లేవి	లేని
21	22	శాంతించివ	శాంతించిన

పట	పంక్తి	తప్పు	ఒప్పు
22	6	పాలీఫెల్వార్	పాలీపైల్వార
22	7	గాలథలో	గాథలలో
22	13	సంభ^చినది	సంభవించినది
22	21	పైన స్పష్ట	పై నిష్ట
24	5	అని	అవి
25	6	అంగము	లింగము
25	10	ఎక్కకే	ఎక్కడికి
26	14	యున్నాదు	యున్నాడు
26	20	సూర్యనారాణస్వామి	సూర్యనారాయణస్వామి
27	13	ఆనేకత్వ	అనేకత్వ
28	14	శార్వారి	శార్వరి
28	12	భువసైకమల్ల	భువనైకమల్ల
31	24	అంతవరకు	లింతవరకు
32	12	ఈపి దేశము	ఈప్రదేశము
33	19	ర్థముదోర్దర్ప	ర్దమదోర్దప్ప
34	5	వరారి	మురారి
35	13	వలన	నేలిన
35	21	పణగి	నణగి
36	6	పొన	మైన
36	9	తపుగోడ	రపుగోడ
37	1	చెప్పుచున్నది	చెప్పుచున్నది
38	9	నవల్ తోదలో	నవలతోటలో
38	11	ంగలో	శిఖంగా

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
38	21	కాల	కాలి
39	10	తుల్లూరు	పుల్లూరు
40	7	రాలయముతప్ప	రాలయమునతప్ప
42	5	కుక్కుటీశ్వరము	కుక్కుటేశ్వరము
42	11	జలలింశగ్వేరము	జలలింగేశ్వరము
43	22	నిత్రు	నిత్య
44	2	సార్యవరికాన్న	సార్వవర్ణికాన్న
44	10	పవిదోిద్దేశ్యము	పవిత్రోద్దేశము
44	19	మధ్యబాహ్మణ	మధ్వబ్రాహ్మణ
44	25	బావణి	ఛావణి
49	9	మెంబరలో	మెంబర్లలో
49	11	మొఖాకు	మొఖామీ
50	15	ఆపకారము	అపకారము
వీలునామా			
1	14	దయాజీల	దయాళు
1	15	ధారాగహితయగా	ధారాగృహీతముగా
8	9	అంకా	లంకా
5	17	మల్లభట్ట	మల్లిభట్టి
5	17	ములసబదార్	మన్సబ్ దార్

పాఠక మహాశయులు ముందుగా నీపట్టిక ననుసరించి తప్పులను దిద్దికొని తరువాత గ్రంథమును చదువుకొనవలెనని మనవి.



END OF
TITLE